ఆశ్చర్య రామాయణము

ఉత్తరకాండము

లక్కావఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రి



తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి


ఆశ్చర్య రామాయణము

ఉత్తరకాండము

(ఆంధ్ర తాత్పర్య సహితము)

రామాయణకేసరి, రామాయణతీర్థ

లక్కావఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రి



ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

2005


ASCHARYA RAMAYANAMU
Uttara Kanda

Author
Lakkavajjha a Venkata Kr shna Sastry

TTD Re ig ous Pub cat ons Ser es No 683
TTD F rst Ed t on : 2005
Cop es . 1000

Pub shed by
Sri A P V N Sharma, I A.S ,
Execut ve Officer,
T ruma a T rupat Devasthanams,
T rupat - 517 501.

D.T P. By
Keerth Offset,
T rupati.



Pr nted at ·
Nageswara B nd ng Works
Kovvur - 534 350
on beha f of T.T.D s

ముందు మాట

హైందవ సంస్కృతీ సాహిత్యంలో ఇతిహాస పురాణాల్లో రామాయణ భారత, భాగవతాలు ముఖ్యమైనవి. అందు రామాయణ మెంత మొదటిదో ప్రాచీనమైందో అంతగా మార్గదర్శకమైంది కూడ. మానవజీవితంలో ఆదరింపవలసిన ఆచరింపదగిన అనేక ధర్మాలలో ఉత్తమోత్తమ ధర్మాన్ని నిరూపించింది రామాయణ మొక్కటే. అందుకే రామోవిగ్రహవాన్ ధర్మః అన్నారు పెద్దలు. అట్లే రామునివలె నడుచుకో, రావణునివలె నడుచుకోవద్దు అని కూడా నీతిని బోధించారు మనకు.

కాగా అట్టి రామాయణాన్ని ఆనాటి ఆదికవి వాల్మీకి మొదలు నేటి కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణవరకు అనేకులు అనేక భాషల్లో అనేకకాలాల్లో అనేక పద్య గద్య ద్విపద నాటక యక్షగాన జానపద బుఱ్ఱకథ గేయకథ పాటలు మొదలుగా అనేక ప్రక్రియల్లో రచించిన వారున్నారు. అట్లే సంపూర్ణ కథనేగాక ఆయా ముఖ్య రసవత్తర సన్నివేశాల ప్రధానంగా కూడా రచనలు చేసిన వారున్నారు. ఇంకా రచింపబడవచ్చును కూడా. అంతటి ఆదరణ, మహిమ, అవకాశం వున్న కథాభాగం రామాయణమని చెప్పక తప్పదు. పైగా వుపాసకులకు వుపయోగపడే గాయత్రీ మొదలగు అనేక మంత్రాలలో రామతారకమంత్రంవలె అందివచ్చిన చిన్నమంత్రం మరొక్కటి లేదు. కాబట్టి వాల్మీకి ఆ రామనామ జపంతోనే మునియై రామాయణ రచయిత అంతటివాడు కాగలిగినాడు.

ఇక గ్రంథం రచననుబట్టి ఒక్క సంస్కృతంలోనే సుమారు నలభైవరకు రామాయణాలున్నట్లు తెలుపబడింది. అయితే మూలకథ వొకటే యైనా కొన్ని సన్నివేశాలతో భావాలతో అంతో యింతో భేదాలుండవచ్చుగాక. ప్రధానమైన మూలకథలో ధర్మబోధనలోమాత్రం ఏమాత్రం మార్పు లేకపోవడంతో ఆ అన్ని రామాయణాలూ నేటికి నిలిచివున్నాయి. లేకుంటే భారతీయ సంస్కృతిలో వాటికి మనుగడయే వుండే అవకాశమే లేదు.


ప్రస్తుతం ఈ ఆశ్చర్య రామాయణ గ్రంథకర్త సంస్కృత భాషాధ్యాపకులెగాక బహుముఖంగా బహుపురాణ శాస్త్ర పండితులు కూడా.

పైగా తనకాలానికే రామాయణ కేసరి, రామాయణ తీర్థ మొదలగు బిరుదాంకితులు **శ్రీమాన్ లక్కావఝ్ఝల వేంకటకృష్ణశాస్త్రి** గారు, విజయవాడ వాస్తవ్యులు. సరళమైన సంస్కృతభాషలో శ్లోకరూపంగా సుమారు పైచెప్పబడిన నలుబది రామాయణాల సంగ్రహ స్వరూపాన్ని ఆశ్చర్యరామాయణమనే పేరుతో లోకాని కందించి ఎంతో మేలు చేశారు. మూలం సంస్కృతంలో వున్నా దానికి తెలుగు వచనంలో తాత్పర్యం కూడా తానే రచించి సాధారణ పాఠకులకుకూడా దీన్ని చదివి ఆనందించడంలో ఎంతో అనుకూలం కల్పించారు. కాకుంటే ఈ గ్రంథరచనాకాలం బహుశః గడచిన 3వ దశాబ్దం కావడంతో తెలుగు కూడా గ్రాంథికభాషలో సాగింది. అయినా అది కూడా సరళంగానే వుందనడంలో సందేహంలేదు. రచయితా పాఠకులూ ఇద్దరూ లాభపడ్డారు. ధన్యులయ్యారు మరి.

ఇక ఈ ముద్రణ ప్రచార విషయంలో రచయితచే యిప్పటికే రెండు మూడు సార్లు ముద్రింపబడి లోకంలో బహుళ ప్రచారంలో వున్న గ్రంథమిది. వారి అనంతరం వారి కుమారులు లక్కావఝ్ఝల రామచంద్రరావుగారు దీని ముద్రణకు తిరుమల తిరుపతి దేవస్థానంవారికి అందజేశారు. రామాయణ ప్రాశస్త్యాన్ని బట్టి దానియొక్క బహుముఖ ప్రయోజనాన్ని ఆదరించి పౌరాణిక గ్రంథంగా దీన్ని ప్రస్తుతం ప్రచురించడం జరిగింది. ఈ సంస్థయొక్క ధార్మిక ప్రచార ప్రణాళికలో యిది కూడా ఒక భాగమే కాన దీనిని కూడా ప్రజలు ఆదరించి శ్రీ వేంకటేశ్వరస్వామివారి కృపకు పాత్రు లగుదురుగాక యని ఆశిస్తున్నాం.

ఇట్లు
కార్యనిర్వహణాధికారి
తి.తి. దేవస్థానములు, తిరుపతి.

కృతిసమర్పణము



శ్లో॥ శ్రీభద్రాచలరామచంద్ర! చరణద్వంద్వే త్వదీయే మయా
లక్కావఝ్ఝల కృష్ణనామక భవద్దాసేన సంగుంభితమ్।
భక్త్యాచాంకితరూపతో ఉర్పిత మిదం త్వాశ్చర్య రామాయణం
జీయా దారవిచంద్రతారకమలం మచ్ఛ్రేయసే భూయసే॥

విజ్ఞప్తిః

భో! భో! రామభక్తాగ్రేసరాః మదీయా మిమాం విజ్ఞప్తి మవధారయంతు
తత్రభవంతో మహాంతో భవంతః. న హి నాయికానాయకయో స్తచ్చరితస్య
వా బహువారం సంశ్లాఘనం తు పౌనరుక్త్యాపాదకం భవే దితి తద్విషయే
కించి త్ప్రస్తూయతే. యస్తావ దనుపమ సూర్యవంశముక్తాఫలభూతా ద్దశరథాత్
కౌసల్యాజఠ రే జనన మభిగృహ్య స్వధర్మాచరణేన పితృవాక్పాలనాదీ న్ధర్మాన్లోకానా
ముపదిష్టవాన్, తస్య పరమ కారుణికస్య భగవత శ్శ్రీరామచంద్రస్య, యా
నామ స్వాచరణేన దిక్తో దిగంతరం పతిభక్తిం నివేదయామాస. యస్యా ఏవ
జననపరిగ్రహో ధరణ్యాం మానవీనాం పాతివ్రత్య శిక్షాఫలకః, తస్యా
స్సతీలలామభూతాయా స్సీతాయాశ్చ తయో ర్ద్వయో శ్చరిత్రం పవిత్ర మశ్రుణ్వ
న్జన ఏవ నాస్తీతి నిశ్శంకం సర్వై రప్యూరీకృత మేవ. కించైకై కాక్షర శ్రవణ
కృతామపి మహాఫలప్రదం సంసారతారకం రామాయణా దన్యన్నహి దరీదృశ్యతే.
తాదృశం రామచరితమనేకే త్వనేకధా వర్ణయంతిస్మ. ఏవంసతి
మాదృశస్యాల్పమేధస స్తత్సమాలోచనే యత్నః కేవల ముపహాసాయైవ, తథాఽపి
బలవ ద్వాసనా వాసితాంతఃకరణస్య స్వాధికార మవిచారయతో మహతా
మపి దురవగాహే కర్మణి ప్రవృత్తస్య మమానుష్ఠాన మిదం న హి
మద్విచారసహమ్, తథాఽపి నవ్యకథావిశేషవిలసత స్సాంధ్రతాత్పర్యా దస్మా
దపి మహ త్ప్రయోజన మాంధ్ర దేశస్య భవే దితి, తతో దేశసేవా సంభవేదితి,
తత శ్శ్రీరామచంద్రప్రసాదో భవిష్యతీతి, తస్మా దైహికాముష్మికశ్రేయాం స్యప్యహం
ప్రాప్నువా నీతి చైతత్కార్య మాదా వారబ్ధవా నహం.

అంతరేఽంతరే విఘ్నసంభవేఽప్యారబ్ధకార్యపరిసమాప్తే శ్శ్రీరామానుగ్రహో
మయి సమగ్రతోఽస్తీతి విశ్వసిమి. అస్మిన్నష్టమ సంపుటేఽపి ప్రయోజనీయ
ననేకా న్నవ్యా న్కథా విశేషా నేకత్ర సంగ్రథ్యాఽ ధ్రతాత్పర్యం చ విలిఖ్య
సులభయా శైల్యా విరచితోఽయం గ్రంథ స్సర్వేషా మాదరణీయో భవే
దిత్యహ మభిప్రైమి. పత్రికాదౌర్లభ్య సమయే ముద్రాపణకార్యస్య దుస్సాధతేఽపి
శ్రీరామానుగ్రహేణ కృతిపోషకసహాయేన చైతన్ముద్రాపణం సంబభూవేతి

కథనస్యకో౽పి ద్వాపరః. గ్రంథే౽స్మి న్యత్రకుత్రచి త్ర్పమాద స్సహృదయైః క్షంతవ్య ఏవే త్యహ మభ్యర్థయే - కృతిరచయితు స్తత్పోషకాణాం చ శ్రీరామచంద్ర ప్రసాదేనాయురారోగ్యైశ్వర్యాభివృద్ధి ర్భూయా దితి శ్రీరామచంద్రం సప్రణామ మహ మభ్యర్థయే.

ఇత్థం గ్రంథరచయితా,
లక్ష్మావఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రీ.

(అనువాదం)

రామ భక్తాగ్రేసరులారా! నాదు చిన్న విన్నపమును బూజ్యులయిన మీర లాలకింపుడు. నాయికా నాయకులను గూర్చి యనేక పర్యాయములు ప్రస్తావించినను నది పునరుక్తములోఁ జేరదు గాన వారలను గూర్చి యొకింత ప్రస్తావింపబడుచున్నది. ఏ మహాత్ముడు నిరుపమాన మయిన సూర్యవంశమునకు ముక్తాఫలము వంటి (ముత్తెమువంటి) దశరథునకుఁ గౌసల్యా గర్భమున జన్మించి స్వధర్మాచరణముచేఁ బిత్రాజ్ఞా పరిపాలనాది ధర్మములను లోకముల కుపదేశించెనో ఆ పరమ కారుణికుడును భగవంతుడు నగు శ్రీ రామచంద్రుని యొక్కయు ఏ రమణీమణి స్వధర్మాచరణముచే. దిక్కు దిక్కులకుఁ దన పతిభక్తిని వెల్లడిచేసెనో, ఏ స్త్రీరత్నము యొక్క జననము మానవస్త్రీలకుఁ బాతివ్రత్యమును శిక్షించుటయే ఫలము గలదియో, అట్టి పతివ్రతా తిలకమగు సీత యొక్కయు - ఇట్లు వారలిరువురి యొక్క పవిత్రచరిత్రను వినని వాడు భూమండలమున నొక్కడయిన నుండడని యందఱు నంగీకరించిన విషయమే. ఒక్కొక యక్షరమును శ్రవణముచేయుట చేతను గూడ మహాఫలము నిచ్చునదియును, సంసార తారకమునగు నదియును రామాయణముకంటె వేఱొక్కటి గన్పడదు. అట్టి రామచరితమును వాల్మీకి మొదలగు వార లనేక విధముల వర్ణించిరి. ఇట్లుండ నావంటి యల్పు డిట్టి కావ్యమున బ్రయత్నించుట కేవలము పరిహాసపాత్రుడ నగుటకేయని చెప్ప నొప్పును. అట్లయినను బలవద్వాసనావాసిత మయిన యంతఃకరణము గలవాడనై నా యధికారమును నేను గుర్తింపలేక మహాత్ములకుగూడ దురవగాహమయిన యీ కార్యమున నెట్లు ప్రవర్తించితినో నా కే తోచుట లేదు.

అయినను నూతనకథా విశేషములచే విలసిల్లుచు నాంధ్ర తాత్పర్య సహితముగా వ్రాయబడిన నాయీ గ్రంథమువలన నాంధ్రదేశమునకుఁ గొంత బ్రయోజన ముండుననియు, ఈ రూపముగ దేశమునకుఁ గొంత బ్రయోజన ముండుననియు, ఈ రూపముగ దేశసేవా భాగ్యము నాకు లభించుననియు, అందువలన శ్రీ రామానుగ్రహము గూడ గలుగు ననియు, అందువలన నైహికాముష్మిక సుఖములను నేను బొందగల ననియు నాలోచించి యీకార్యమును నేను మొదట నారంభించిన ఈ కార్యము పరిసమాప్త మగుటచే శ్రీరామానుగ్రహము నాయందుఁ బరిపూర్ణముగ గలదనియే నమ్ముచుంటిని. ఈ యుత్తరకాండము గూడఁ బ్రయోజన కరము లయిన యనేకములగు నూతన కథా విశేషములను సమకూర్చి యాంధ్ర తాత్పర్యమును గూడ వ్రాసి సులభశైలిలో రచింపబడినదిగాన గ్రంథ మాస్తికుల కందఱకు నాదరణీయమై యుండు నని యభిప్రాయపడుచుంటిని. కాగితము దుర్లభమైన యీ కాలమున గ్రంథముద్రాపణకార్యము సాధ్యము కానిదయినను శ్రీరామానుగ్రహము చేతను కృతిపోషక సహాయముచేతను ముద్రాపణ కార్యము జరిగిన దనుటకు సంశయము లేదు.

ఈ గ్రంథమునం దెచ్చట నైనను ప్రమాదములు గనపడినను సహృదయులు క్షమింపవలయునని యభ్యర్థన.

కృతిరచయితకును కృతిపోషకునకు గూడ శ్రీరామచంద్రుని యనుగ్రహముచే నాయురారోగ్యైశ్వర్యాభివృద్ధులు గలుగు గాత యని శ్రీరామచంద్రమూర్తిని బ్రార్థించుచున్నాను.

ఇట్లు గ్రంథరచయిత,

లక్కావఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రి.



శ్రీమత్పరదేవతాయైనమః

పండితాభిప్రాయములు

బ్ర.శ్రీ. కింకవీంద్ర ఘటా పంచానన, కలాప్రపూర్ణ, బాలసరస్వతీత్యాది బిరుదాంకితులును, శతావధానులు నగు

చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు

ఆశ్చర్యరామాయణము

దీని కీ నామము సార్థకము. రామాయణము లనేకము లున్నట్లు మనకు--- అధ్యాత్మ రామాయణము లోనైనవి తెల్పుచున్నవి. ఇవి యేమియు సామాన్యకవులు రచించినవి కావు. ఋషిపుంగవులచే రచింపఁబడినవి. స్వల్పభేదములు గలిగియున్నను, ప్రధానాంశమునం దేకవాక్యత కల్గియే యుండును. ప్రస్తుత రామాయణ గ్రంథకర్త శ్రీయుతులు లక్కావఝ్ఝల వేంకటకృష్ణశాస్త్రిగారు. వీరు సుప్రసిద్ధ నైయాయికుల శుశ్రూషచేసి తర్కమును సాధించిరి. జ్యోతి శ్శాస్త్రము వీరికి కులక్రమాగతమగు విద్య. వీరిసాహిత్య మిప్పటి నవీనసాహిత్యముల వంటిది కాదు. తగినంత పిండికలది. వీరి రచన తర్కపండితుల రచనవలె నుండక చాలమృదువుగా నుండుటయేకాక యే మాత్రము సంస్కృతమునందుఁ బ్రవేశమున్నను సమన్వయించును. కనుక వసంతతిలకభాణములోని---

శ్లో. తర్కేషు కర్కశతరా... మృదవః కవితాసువాచః||

అను శ్లోకార్థమున కుదాహరణముగా నుండును. ఉదాహరించు నెడల యావద్గ్రంథముగూడ నుదాహరించవలసి వచ్చునని మిన్నకుంటిని. నేటికాలములో సలక్షణముగా నాంధ్ర కవిత్వమును రచించువారే కవులఁ గడుంగడు నరుదుగాఁ గన్పట్టుచున్నారు. అట్టిస్థితిలో నీ వేంకటకృష్ణశాస్త్రిగారు గీర్వాణ భాషలోఁ గొన్నివేల శ్లోకములు గల సలక్షణగ్రంథమును రచించి ప్రచురించుట కేపండితులేని యాశ్చర్య పడవలసినదే.

శాస్త్రుల వారితరకారణములను బురస్కరించుకొని తన రామాయణమునకు

'ఆశ్చర్య' విశేషణమును బెట్టుకొన్నను నేను పైనిజూపిన కారణమువలనఁ గూడ నట్టి విశేషణమున కిది తగియున్న దనుకొనుచుంటిని. ఆ యీ రామాయణమునందు వాల్మీకమునందు లేని యనేక నూతనవిషయములు కలవు. వీనిలో నేదిగాని శాస్త్రిగారి స్వకపోలకల్పితము గాక ప్రాచీనగ్రంథస్థము లగు ప్రమాణములకు లోఁబడి యున్నదియే. అట్టి ప్రమాణములను సేకరించుటకు గ్రంథకర్త చేసిన కృషి యింత యని చెప్ప నలవికాదు ఆ యీ మహాకవి మహావిద్వాంసుఁడు నివురుగప్పిన నిప్పువలెఁ జాల నిరాడమ్బరజీవిగా నుండును. ఈ యలఘుఁ డు లోకములో నెవరికో కొందఱికిఁ గారణము నప్రతిగ్రహీతృత్వమే - యని నే ననుకొంటిని. ఆప్తులబలవంతముచేఁ గొలఁది కాల ముపాధ్యాయత్వమును - బెజవాడ హైస్కూలులో చేసినట్లు వింటిని. దానివలన రాఁ దగు యశస్సంతగా నుండదు - పండితులలో- లేదా? కవులలో-లేదా! పండితకవులలో నిట్టి - నప్రతిగ్రహీతలు కడుంగడు మృగ్యులు, ఆ యీ హేతువుఁ బట్టియే.

శ్లో॥ "అధీతం భాష్యాన్తం పఠిత మథబాధాన్త మపి మే
ఘనం దేయం విప్రాదిత ఇతి వదన్తః ప్రతినరమ్,
న యాచన్తే యేవా తవ జనని! కారుణ్యవశతః
కృతిభ్యస్తేభ్యస్స్యా త్సతతసుకృతిభ్యో నతి రియమ్."

అని కాశీసహస్రములోనిది పేర్కొనవలసివచ్చినది. అందలి లక్షణములు ప్రస్తుత గ్రంథకర్తగారి యందు సమగ్రముగా నుండుటచే నియ్యలఘునకు నేను నమస్కరింపవలసియున్నను వయస్సుచే నొకటి రెండువత్సరములు మాత్రమే గాక యిరువది వత్సరములవఱకుఁ బెద్దనగుటంజేసియు, గ్రంథకర్తకోరిక ననుసరించియు నాశీర్వదించుచు దీనిని ముగించుచున్నాను -

ఉ. వేంకట కృష్ణశాస్త్రి కడువిజ్ఞుఁడు మేటిగృహస్థు సత్సభా
లంకృతి కర్తమైన విపులంబగు కావ్య మొనర్చి లోకమం
దింకని సద్యశమ్ముఁ-గొనె నీ యనఘాత్ముని బ్రోచుఁ గాత మే
యంకము లేని యాయు విడి యమ్మహనీయుఁడు రాముఁ డాదృతిన్

॥"నా ఽనృషిః కురుతే కావ్యమ్"॥

అనుటం బట్టియేకాక పండితలోక మి మ్మహనీయుని ఋషిగా గౌరవించఁ దగు లక్షణములు పెక్కు లీ యలఘుని యందుఁగలవు. దీనిఁ బట్టి ఆ యాగ్రంథము నందలి ప్రయోగములకు ఋషిప్రోక్త గ్రంథప్రయోగములఁ కున్నంత గౌరవ మీ వచ్చునని నా దృఢాభిప్రాయము -

(సం) వేం॥ శా॥ శతావధాని,

క్షీరసాగరం - 18-10-45.

బెజవాడ.



కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు, ఎం., ఏ.
ఎస్. ఆర్. ఆర్. కాలేజీ పండితులు.

రామాయ ప్రభవే విద్వాన్ లక్కావఝ్ఝుల చంద్రమాః,
శ్లాఘతే కృష్ణశాస్త్రీ చ రామాయణకథా స్మరాత్.

అతి సర్వా నాధునికాన్
కవీన్ లక్కావఝ్ఝులాబ్ధిహిమాంశుః,
గైర్వాణ్యాం రామకథా
నిర్మాతాన్యః కవి రపి నా స్త్యధునా

ఈ నా టికి రామకథా
స్థానము లంశము లనేక సంశయబాధా
ధీనము లైనవి. యీకృతి
వాని నిరాకరణ చేయ వచ్చిన దననా.

ఇది తెలుఁ గర్థముతోడన్
గదియించుటచే మహోపకారక మవుఁ బో!
బ్రదుకు చరితార్థమై చనుఁ
గద, లక్కావఝ్ఝులాబ్ధి కైరవహితుఁ డున్

(సం) విశ్వనాథ సత్యనారాయణ




విషయాను క్రమణిక





ఆశ్చర్యరామాయణము
ఉత్తరకాండము



ధ్యానశ్లోకాః

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్|
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే||

సంసారతాప యుక్తానాం జంతూనాం హతచేతసామ్|
శ్రీమద్రామాయణాఖ్యాన పీయూషం భేషజం స్మృతమ్||

కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్|
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకి కోకిలమ్||

మనోజవం మారుత తుల్యవేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్,
వాతాత్మజం వానరయూథ ముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి||

శ్రీరాఘవం దశరథాత్మజ మప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపమ్|
ఆజానుబాహు మరవిందదళాయతాక్షం
రామం నిశాచర వినాశకరం నమామి||

మాతా రామో మత్పితా రామభద్రో
భ్రాతా రామో మత్సఖా రాఘవేశః|
సర్వస్వం మే రామచంద్రో దయాళు
ర్నాన్యం దైవం నైవ జానే న జానే||

శ్రీరామచంద్ర శ్శ్రితపారిజాత
స్సమస్తకల్యాణ గుణాభిరామః|
సీతాముఖాంభోరుహ చంచరీకో
నిరంతరం మంగళ మాతనోతు||

శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః

ఆశ్చర్య రామాయణే ఉత్తరకాండే

ప్రథమస్సర్గః

ఉత్తరకాండమున ప్రథమసర్గ ప్రారంభము

శ్రీ భద్రాచలరామచంద్రచరణద్వంద్వం ప్రణమ్యాత్మనా
నానాచిత్రకథావిశేషవిలస త్యాశ్చర్యరామాయణే,
కాండం సప్తమ ముత్తరాభిధ మహం కుర్వే విశేషాన్వితమ్
గ్రంథోఽయం జయతా చ్చిరంతు భవతాన్మోదాయ లోకే సతామ్. 1

శ్రీ భద్రాచల రామచంద్ర పాదారవింద యుగళమును నమస్కరించి యనేక చిత్రకథా విశేషములచే విలసిల్లుచున్న యాశ్చర్యరామాయణమునందలి యుత్తరకాండమును విశేషములతో నే నిపుడు రచింపఁబూనితిని. నాచే రచింపబడెడి యీ గ్రంథము భక్తజనుల కామోదము నొనగూర్చుచుఁ జిరకాలము వర్ధిల్లుచుండు గాత.

నత్వా జాతు గిరీశపాదయుగళం ప్రాహైవ మార్యా పతిమ్
నాథ! త్వన్ముఖతః పురా రఘుపతే శ్చారిత్ర మత్యుత్తమమ్,
అశ్రౌషం బహువార మీశ్వర! న మే తృప్తిస్తథాఽప్యాత్మనో
భూయ స్తస్య కథాం దశాననవధా దానంతరీం మే వద. 2

ఒకప్పుడు పార్వతి పరమేశ్వరుని పాదములకుఁ బ్రణమిల్లి యీ విధముగఁ బ్రశ్నించెను. (ఏమన) నాథా! అత్యుత్తమ మయిన రామచరిత్రము నీవలన నే ననేక పర్యాయములు వింటిని. కాని నా మనస్సునకుఁ తృప్తి లేకుండెను. కావున మఱియు నొకమాఱు రామకథను నాకు విన్పింపుము. నీ విపుడు చెప్పబోవు కథ రావణ సంహారానంతరము జరిగిన కథగా నుండవలెను.

ఏవం తద్గిరిజార్థితః పశుపతిః ప్రాహైవ మార్యాం తదా
ధన్యాఽ సి త్వ మధీశ్వరస్య జగతాం చారిత్ర మత్యద్భుతమ్
శ్రోతుం య న్మనుషేఽపి చా హమధికం ధన్యోఽ స్మి సంస్మారిత
స్తచ్చారిత్ర కథావిశేష కథనాయాలంకృతార్థ స్తథా. 3

ఇవ్విధముగా, పార్వతి శంకరునిఁ బ్రార్థింపగా, శంకరుడు నామెతో నిట్లు పలికెను. ఓ ప్రేయసీ! జగత్ర్పభువగు శ్రీరామచంద్రుని యత్యద్భుత చరిత్రమును నీవు వినఁ గుతూహలపడుచుండుటవలన నీవు కడు ధన్యాత్మురాలవు. ఇదియునుం గాక, శ్రీరామకథా విశేషములను జెప్పుటకు నీచేఁ బ్రేరేపింపబడిన నేనును మిక్కిలి ధన్యుడను కృతార్థుడను గూడ నయితిని.

పురా త్వయాఽ శ్రుతా న్యేవ కథయిష్యామి తేఽధునా,
సీతయా శక్తిరూపిణ్యా శతకంఠవధం కృతమ్.
తీర్థయాత్రాగతిం చాపి సీతారాఘవయో స్తథా,
సహస్రకంఠనిధనం విలాసా న్రాఘవస్య చ.
సీతాత్యాగకథాం జన్మ కుశస్య చ లవస్య చ,
రామాశ్వమేధవృత్తాంతం పున స్సీతాసమాగమమ్,
బాలకల్యాణవృత్తాంతం వదామి క్రమశ శ్శృణు. 4-6½

ప్రేయసీ! నీవింతకుఁ బూర్వము వినని కథలనే యిపుడు నేను చెప్పఁ బూనితిని. శక్తిస్వరూపిణి యగు సీత శతకంఠరావణుని వధించిన వృత్తాంతమును, సీతారాములు తీర్థయాత్రలు చేసిన విధానమును, సహస్రకంఠరావణవధ వృత్తాంతమును, శ్రీరాముని విలాసములను, సీతను రామచంద్రమూర్తి యడవికిఁ బంపిన సమాచారమును కుశలవుల జన్మకాండమును, రామాశ్వమేధకథను, తిరిగి సీత రాముని గలిసిన విధానమును, కుశలవుల కల్యాణమును క్రమముగా నీకుఁ జెప్పెదను వినుము.

శ్రుత్వా తద్వచనం తస్య గిరిజా ప్రాహ శంకరమ్,
స్త్రీకథాశ్రవణే వాంఛా భవే త్స్త్రీణాం విశేషతః.
సీతావిజయవృత్తాంతం ప్రథమం కథయ ప్రభో!
కో నామ శతకంఠోఽయం కస్య సూను రయం పునః.
రామే సతి కుత స్సీతా శతకంఠం జఘాన తమ్,
జననాదికథాం తస్య కథయాఽ దౌ గిరీశ మే. 7-9½

ఇట్లు శంకరుడు చెప్పగా, పార్వతి పరమేశ్వరునితోఁ దిరిగి యిటులఁ బలికెను. నాథా! స్త్రీలకు నెక్కుడుగ స్త్రీలకథలనే వినుటకు వాంఛ యుండును. కాన శతకంఠుని సీత యెట్లు వధించెనో, సీతావిజయ వృత్తాంతమును మొదట నాకు విన్పింపుము. నాథా! యీశతకంఠుడన నెవ్వడు? వీ డెవ్వని కొడుకు? రామచంద్రమూర్తి యుండగా సీత యేల వానినిఁ జంపవలసి వచ్చెను? పరమేశా! శతకంఠుని జననము మొదలు వాని చరిత్రమును విన్పింపుము.

ఇత్యుక్త శ్శంకర స్తుష్ట శ్శతకంఠకథాం పునః,
వక్తు మారబ్ధవా నేవం పార్వతీ మాదిత స్తతః. 10½

పార్వతి పైవిధముగా జెప్పగా, విని శంకరుడు సంతసించి శతకంఠుని కథ నీక్రింది విధముగఁ బార్వతికిఁ జెప్ప నారంభించెను.

పులస్త్యబ్రహ్మణః పూర్వం విశ్రవా అశ్రమ స్తథా,
ఆత్మజాతౌ ప్రసూతౌ ద్వౌ పశ్చా ద్విశ్రవసః పునః,
దశాస్యః కుంభకర్ణ శ్చ పశ్చా జ్జాతా విభీషణః. 11 - 12

ప్రేయసీ! పూర్వము పులస్త్య బ్రహ్మకు విశ్రవసు డనియు, అశ్రము డనియు, నిరువురు పుత్రులుండిరి. పిదప విశ్రవసునకు రావణ కుంభకర్ణ విభీషణు లను ముువ్వురు కుమారులు జన్మించిరి.

అశ్రమ స్స్వాగ్రజస్యాథ పుత్రోత్పత్తిం నిరీక్ష్య సః,
ఆత్మనోఽపుత్రతాం వీక్ష్య తప స్తప్తుం వనం గతః. 13

విశ్రవసుని తమ్ముడయిన అశ్రముడు తన యన్నకు ముగ్గురు సుతులు కలుగుటకును, తనకు సంతానము లేకపోవుటకును విచారము నొంది సంతానార్థియై తపస్సు చేసికొనుటకై వనమున కేగెను.

నిద్రాహారవిహీన స్స స్సహస్రం హాయనాని సః,
సూర్యంప్రతి తప స్తేపే పశ్చా త్సూర్యప్రసాదతః.
చిత్రగంధ్యాం స్వజాయాయాం శతశీర్షం సుతం పునః,
జనయామాస తం పశ్చా ద్ధనుర్విద్యాసు పండితమ్.
కారయిత్వా పితా పశ్చా త్ప్రార్థయిత్వా చ వారిధిమ్,
తన్మధ్యే కాంచి దవనిం సంపాద్య చ తతః పరం.

మయేన కారయామాస దశాననపురా దపి,
పురీ మతిశయోపేతాం సువిశాలాం హిరణ్మయీమ్.
ఉద్యానవనసంపూర్ణాం రత్నదీపవిరాజితామ్,
జలయంత్ర సమాయుక్తాం స్వర్ణసౌధాది సంయుతామ్.
నిర్మాప్యైవం పితా తస్యా మభిషించ్య సుతం పునః,
తపస్తప్తుం వనం శీఘ్రం గతవా నశ్రమస్తతః. 14-19

ఇట్లతడు వనమున కేగి వెయ్యిసంవత్సరములు సూర్యునిగూర్చి తపస్సు చేయగా, సూర్యుడు ప్రసన్నుడయి పుత్రుడు కలుగునట్లు వరమిచ్చెను. పిదప,తన భార్యయయిన చిత్రగంధియందు అశ్రముడు పుత్రసంతానమును బడసెను. ఆ పిల్లవాడే శతకంఠుడు. పిమ్మట తండ్రి శతకంఠుని సమస్త విద్యలయందును ధనుర్విద్యయందునను పండితునిగా జేయించి సముద్రుని బ్రార్థించి సముద్ర మధ్యమమున గొంతభూమిని సంపాదించి (అనగా లంకను సంపాదించి) యచ్చట మయునిచేత నొకపురమునుగూడ నిర్మింప జేసెను. ఆ పట్టణమునకే ప్రతాపలంక యని పేరు ప్రసిద్ధి కెక్కెను. ఆ ప్రతాపలంక రావణుని లంకకంటెను అంద మయినదియును, విశాల మయినదియును, సువర్ణమయ మయినదియును, ఉద్యానవనములచే నిండియున్నదియును, రత్నదీపములచే విరాజిల్లుచున్నదియును, జలయంత్రములతో గూడినదియును, బంగరు మేడలచే విరాజిల్లుచున్నదియును అయియుండెను. ఇట్టి పురమును అశ్రముడు మయునిచే నిర్మింపజేసి యాపురమునందు గుమారుడయిన శతకంఠుని బట్టాభిషిక్తుని జేసి పిమ్మట తపస్సు చేసికొనుటకై యడవి కేగెను.

శతకంఠోఽపి మహతా వైభవేన సమన్వితః,
కదాచి ద్వందిభి ర్గేహే స్తూయమానోఽవస త్తదా.
సంకీర్తయ న్హ రే ర్నామ నారద స్సముపాగతః,
సమాగతం మునిం వీక్ష్య శతకంఠ స్సముత్థితః.
ఉపవేశ్య స్వయం స్వర్ణే దేవర్షిం త్వాసనే శుభే,
తదాజ్ఞయాఽఽసనాసీనో దేవర్షిం ప్రాహ రాక్షసః. 20-22

శతకంఠుడును పిదప గొప్పవైభవముతో గూడినవాడై యొకప్పుడు వందిమాగధులచే స్తుతింపబడుచు గృహములో నున్న సమయమున నారదుడు హరినామసంకీర్తనము చేసికొనుచు బ్రతాపలంకకు వచ్చి శతకంఠుని

జూచుటకు రాగా, శతకంఠుడు నారదుని(జూచి యాసనమునుండి లేచి మహర్షిని (దీసికొనివచ్చి బంగరుపీటమీద గూర్చుండబెట్టి తానుగూడ నతని యానతిచే(బిదప కూర్చుండి నారదుని (గిందివిధముగ((బశ్నించెను.

మునీంద్ర! కుత ఆయాసి కుత్ర గచ్ఛసి సువ్రత!
విశేషాః కే నవనవాః మయా యోద్ధుం సమో భువి,
స్థిత శ్చే ద్యత్ర కుత్రాపి వద మే మునిసత్తమ! 23½

ఓ మునీంద్రా! నీ వెచ్చటనుండి వచ్చుచుంటివి? నీవెచ్చటకు(బోవుచుంటివి? క్రొత్తవిశేషము లేమయిన నున్నవా? నాతో సమముగా యుద్ధము చేయజాలిన బలశాలి యెందైన గలడా? నాయందు దయయుంచి చెప్పుమని యడిగెను.

ఇత్యుక్తో నారదః ప్రాహ సస్మిత శ్శతకంధరమ్,
త్వత్పితృవ్యసుతం వేద్మి దశానన మహం భృశమ్,
స తు ప్రాణసఖో౽భూ న్మే ద్రష్టుం తం చ తదా తదా.
వ్రజ న్నేవ స్థిత స్తస్య మరణస్యా ప్యనంతరమ్,
త్వయా మైత్రీ సమభవ న్మహాం స్తోషో౽ద్య జాయతే. 24-26

ఇట్లు శతకంఠు డనుటతోడనే నారదుడు మందహాసము చేయుచు వానితో నిట్లనెను. శతకంఠుడా! నీ పెత్తండ్రి కొడుకయిన రావణుని నేను బాగుగా నెఱుగుదును. అతడు నాకు(బ్రాణస్నేహితుడు. అప్పుడప్పుడు రావణుని(జూచుటకై నేను వెళ్ళుచుండెడివాడను. అతడు మృతి నొందిన పిదప నీతో నాకు మైత్రి చేకూరినందుకు మిక్కలి సంతోషముగా నున్నది.

పరాక్రమే వైభవే వా విజ్ఞానే వా దశాననాత్,
గుణై ర్నవభి ర్న్యూన మధిక స్త్వం న సంశయః. 27

శతకంఠా! శిరస్సులలోనే కాక పరాక్రమములోను, రావణుని కంటెను తొంబదిరెట్లు నీవు గొప్పవాడ వనుటకు సందియము లేదు.

తథా౽పి కిం ఫలం జ్ఞాతిశత్రౌ జీవతి రాఘవే,
దశాననం సహామాత్యం సపుత్త్రం సహరాక్షసమ్.
హత్వా స్వజాయయా రామో జానక్యా నగరం నిజమ్,
గతో౽భిషిక్త స్సుసుఖం పాలయం స్తిష్ఠతి క్షితిమ్. 28-29

అయినను ఫలమేమి? (ఏలనన) నీ జ్ఞాతిశత్రువగు రాముడు జీవించియుండ నీ వెంత ప్రబలుడవయి యున్నను ఫలము లేదు. నీపెత్తండ్రి కొడుకయిన రావణుని పుత్ర మిత్ర పరివార సహితముగా, రాముడు చంపివేసి సీతను లంకనుండి విడిపించుకొని తన యయోధ్యాపురమున కేగి పట్టాభిషిక్తుడై సుఖముగ రాజ్యమును బరిపాలించుచుండెను.

త్వజ్ఞాతిశత్రౌ ప్రబలే రాజ్యం పాలయతి ప్రభో!
శత్రో శ్శేష మకృత్వాద్య నశ్శేషం తవ తిష్ఠతః,
సుఖం కిమస్తి తే నామ న జానాతి ధ్రువం తు సః
నోచే త్త్వామపి హన్యా ద్వై రాఘవో నాత్ర సంశయః. 30

నీ జ్ఞాతిశత్రువు ప్రబలుడై రాజ్యమును బాలించుచు నుండగా, శత్రుశేషము లేకుండ జేసికొనకుండగా నున్న నీకుగాని నీప్రజలకుగాని సుఖమేమి యుండును? నీపేరు రామునకుఁ దెలియక పోబట్టి కాని తెలిసియున్నచో నిన్నుగూడ నింతకుఁ బూర్వమే చంపివేసెడివాడు. ఇందునకు సందియము లేదు.

త్వద్జ్ఞాతిశత్రు స్తు భవే త్తవాపి
శత్రు ర్నకిం చింతయ మానసే త్వం న
ననిక్షిపే చ్ఛత్రవశేష మగ్నే
శ్శేషం యథేతి ప్రవదంతి సంతః. 31

శతకంఠా! నీ జ్ఞాతిశత్రువు నీకు మాత్రము శత్రువు కాడా? నీవు మనస్సులో బాగుగా నాలోచించు ము. ఇదియుం గాక అగ్ని శేషమును, శత్రుశేషమును, ఋణశేషము నుంచ గూడదని పెద్దలు చెప్పుచుందురు గదా.

నూనం రాక్షసకంటకో రఘుపతి ర్యుద్ధే హత శ్చేత్త్వయా
త్వద్రాజ్యస్య తవాపి సౌఖ్య మధికం స్యాచ్చేన్న సౌఖ్యం న హి,
కీర్తి శ్చాప్యతులా భవేత్తవ తదా భాగ్యం చ తే స్యాత్స్థిరమ్
ఇత్యుక్త శ్శతకంధరోఽవద దిదం వాక్యం సురర్షిం పునః. 32

శతకంఠా! రాక్షసకంటకు డగు రఘురాముని నీవు యుద్ధములో జంపినపుడే నీకును నీ రాజ్యమునకును సౌఖ్యము చేకూరునుగాని లేనియెడల నీకును నీ రాజ్యమునకు సౌఖ్యము లేని మాట నిజము. రాముని నీవు చంపితివేని లోకములో గొప్ప కీర్తిగూడ నీకు లభించును. నీ సంపదకూడ అప్పుడే

స్థిరమని చెప్పవలయును- అని యిట్లు నారదుడు పలుకగా, శతకంఠుడు నారదునితో నిట్లు పలికెను.

విచారితే రావణకుంభకర్మయోః
పురః కియా న్దాశరథి ర్మునే ధ్రువమ్,
విభీషణ శ్శత్రు ముపాశ్రిత స్తయోః
రహస్య ముక్త్వారిపుణా త్వమారయత్. 33

మునీంద్రా! నిజముగ విచారించినచో, రావణకుంభకర్ణులముందు రాముడన నెంత? కాని విభీషణుడు శత్రుపక్షములో జేరి గుట్టంతయు రామునకుఁ జెప్పి యన్నలను రామునిచేఁ జంపించెను, లేకపోతే రాముడు రావణ కుంభకర్ణులను జంపగలడా?

అహో రాజ్యకాంక్షా బలీయ స్యభూ త్సా
మునే భ్రాతరౌ తౌ వృథా రాఘవేణ,
పురాఽమారయ త్తన్నిజభ్రాతృ హంతా
న కాంక్షేత కిం మే మునే సంపదం చ. 34

మునీంద్రా! రాజ్యకాంక్ష యెంత బలవత్తరమయినదో యాలోచింపుము. రాజ్యకాంక్షచేతనే కదా విభీషణుడు తన సహోదరులను గూడ శత్రువుచేఁ జంపించెను. రాజ్యాపేక్షచే భ్రాతృహంతకు డయిన విభీషణుడు నాయైశ్వర్యములకు మాత్ర మాశపడకుండ నుండునా? నన్ను మాత్రము చంపింపఁ బ్రయత్నము చేయకుండ నుండునా?

తతో రాఘవం చాఽశరేశానుజం
తం నహన్యా మహం చే త్సుతో నాశ్రమస్య,
న చాహం దశాస్యో ధ్రువం తే
పురస్తా త్ప్రతిజ్ఞాం కరోమి ద్రుతం తద్వధార్థమ్. 35

అందువలన రామునే కాక విభీషణుని గూడ నేను దెగటార్పక పోయినచో, నేనశ్రముని కొడుకునుగాను. నేను దశకంఠుడనుగాను, శతకంఠుడను సుమా! రాముని విభీషణుని గూడ సమూలకముగా వధించుటకు నేడు నీ ముందే ప్రతిన చేయుచుంటిని.

జనయిత్వా శతాస్యస్య క్రోధ మేవం తతో మునిః,
సమాపృచ్ఛ్య శతాస్యం తం దేవలోకం ముదాయయౌ. 36

ఇవ్విధముగా నారదుడు శతకంఠునకు కోపము కలుగజేసి యతని నడిగి యచ్చటనుండి బయలుదేరి సంతోషముతో దేవలోకమున కేగెను.

పశ్చాత్తచ్ఛతకంధరోఽపి విజనం గత్వా వనం సత్వరమ్
బ్రహ్మాణం ప్రతి తత్ర దారుణతమం తేపే తపః కించ సః,
ప్రజ్వాల్యానల మాత్మశీర్షనిచయం త్వేకావశిష్టం తదా
ఛిత్వా తత్ర జుహావ తేన ముదిత స్సాక్షాద్బభువాఽత్మభూః. 37

పిదప శతకంఠుడు నిర్జనవనము కేగి బ్రహ్మనుగూర్చి ఘోరమయిన తపస్సును జేయుటయే కాక బ్రహ్మ ప్రత్యక్షము కానందున, అగ్నిని బ్రజ్వలింపజేసి క్రమముగా తన శిరస్సులను స్వయముగ ఛేదించి హోమము చేయుచుండెను. తొంబదితొమ్మిది తలలు నరికి హోమము చేసినను బ్రహ్మ ప్రత్యక్షము కానందున నూరవతలనుగూడ ఛేదించుకొను సమయమున బ్రహ్మ ప్రత్యక్ష మయ్యెను.

దత్వా దర్శన మాశరాయ విధివ త్సంపూజిత స్తేన వై
బ్రహ్మ ప్రాహ శతాననం తవతపో దృష్ట్వా ప్రసన్నోఽస్మ్యహమ్,
త్రీ నిష్టా న్వృణుతా ద్వరాన్ శతముఖేత్యుక్తో విధిం తుష్టహృత్,
ప్రాహైవం శతకంధరోఽంజలియుత స్స్వాభీష్ట మాత్మస్థితమ్. 38

ఇట్లు బ్రహ్మదేవుడు శతకంఠునకు దర్శన మిచ్చి యిట్లు చెప్పెను. శతకంఠా! నీతపస్సునకు నేను మెచ్చితిని. అభీష్టమయిన మూడువరములను నీవు కోరుకొనుము. ఇచ్చెదనని బ్రహ్మచెప్పగా, శతముఖుడును సంతోషించి చేతులు జోడించి తన మనస్సులో నున్న కోరికలను క్రింది విధముగా గోరెను.

బ్రహ్మ న్నిర్జరయక్షకిన్నరనరై స్సిద్ధై స్తథా వానరైః
రక్షోభి ర్గరుడైశ్చ పన్నగముఖైః పుంస్త్వాన్వితై ర్మే యథా,
మృత్యు ర్నైవ భవే త్తథా వితరతా దాద్యం వరం మే భవాన్
పాత శ్చే దసృజః క్షితౌ మమ తదా స్యు ర్మాదృశోఽన్యే శతమ్. 39

ఓ చతురాననా! దేవతలవలనను, నరులవలనను, వానరులవలనను కిన్నరులవలనను; సిద్ధులు, యక్షులు, చారణులు, రాక్షసులు, గరుడులు, నాగులు మొదలగు వారివలనను పైజాతులలో పురుషులవలన నాకు మృత్యువు లేకుండగ వరములిమ్ము. ఇది మూడువరములలో మొదటివరము. నా రక్తబిందువు భూమియందుఁ బడినచో నొక్కొక బిందువునకు నూరు శతకంఠరావణులు నావంటి వారలు జన్మించునట్లు వరమునిమ్ము. ఇది నారెండవ వరము.

యుద్ధే శ్రమో దయా భీతి ర్యథా మే న భవే త్తథా
తృతీయం దేహి మే బ్రహ్మ న్ప్రసన్న స్త్వం యది ప్రభో. 40

ఓ పితామహా! యుద్ధములో శ్రమ, దయ, భయము, లేకుండునట్లు వరము నిమ్ము. ఇదియే నామూడవవరము.

తస్మై కంజభవో వితీర్యతు వరాం స్త్రీ న్సత్యలోకం గతః
పశ్చా త్త చ్ఛతకంధరోఽపి నగరం స్వీయం గత స్తద్దినే,
కృత్వా వై మహతీం సభాం నిజవరా నుక్త్వా మహద్భ్యస్తథా
మంత్రిభ్యోఽప్యథ తానువాచ సకలా న్దూతా న్వచస్తుష్టహృత్. 41

ఇట్లు పైవిధముగ శతకంఠుడు మూడువరములను గోరగా, బ్రహ్మయు నటులనే యతనికి మూడువరముల నిచ్చి సత్యలోకమున కేగెను. పిమ్మట శతకంఠుడును తన ప్రతాపలంకకు వెళ్లి యాదినముననే గొప్ప సభ నేర్పాటు చేసి పెద్దలను బిలువనంపి యా నిండుసభలో మంత్రులు మొదలగు వారలకుఁ దనవరముల సంగతిని, జెప్పి పిమ్మట తన దూతల కిటుల నాజ్ఞాపించెను.

గత్వా యూయ మరం తపోనిధివనా న్యాబధ్యతాం స్తత్ర వై
మూత్రోత్సర్జన మారచయ్య మల మప్యుత్సృజ్య తద్గోచయమ్,
హత్వా తచ్ఛపలాక్షిపీడన మలంకృత్వా ద్రుతం మేఽంతికమ్
ఆయాతేతి శతాననేన విభునా ప్రోక్తా ముదా తే యయుః. 42.

ఓ దూతలారా! మీరలు తొందరగా తపోవనముల కేగి యచ్చటచ్చట తపోవనములలో తపస్సు చేసికొనుచున్న మునులను బంధించి బాధించియు, వారి హోమకుండములయందు మలమూత్రాదుల నింపవలయును. మఱియు

వారి హోమధేనువులను జంపవలయును. వారి స్త్రీలను జెఱపట్టవలయును. నేను జెప్పిన పనులను శీఘ్రముగ జక్కపెట్టి నాయొద్దకు వేగిరముగ రండని శతకంఠుడు చెప్పగా, వాని యనుచరులును గొప్ప సంతోషముతో తపోవనములకు బయలుదేరి వెళ్ళిరి.

గత్వాఽఽశ్రమాం స్తాపసానాం బహుధాఽఽపీడయ న్మునీన్,
హోమకుండేషు తేషాం తే మలమూత్రాణి తత్యజుః.
మునిపత్నీ స్తు బహుధా పీడయంతిస్మ తేఽసురాః,
ప్రభూక్తా ద్విగుణం చక్రు శ్శతాస్యానుచరాః పునః. 43-44

ఇట్లు శతకంఠుని యనుచరులు మహర్షు లెచ్చటెచ్చట తపస్సును జేసి కొనుచుండిరో, అచ్చటచ్చటకు వెళ్లి మునులను పరిపరివిధముల బాధించి వారలు హోమము చేసికొను హోమకుండములయందు మలమూత్రాదులను విడిచిపెట్టియు, మునిపత్నులను బాధించియు, తమ ప్రభువు చెప్పిన దానికంటె ద్విగుణముగ కార్యమును జక్కబెట్టిరి.

మునయోఽగతికా స్తూర్ణం నివేదయితు మంజసా,
రాఘవం ప్రతి నిర్గగ్ము స్తత్తదాశ్రమవాసినః. 45

తపోవనముల యందలి తాపసులు దిక్కు లేనివారలయి తమ కష్టములను రామచంద్రమూర్తికిఁ దెల్పుకొనుటకై వేగముగ నయోధ్యాపురమునకుఁ బయనమై పోయిరి.

శతాస్యానుచరా స్తేఽపి గతా స్తస్యాంతికం ప్రభోః,
మున్యాశ్రమేషు బహుధా ప్రాహు రాత్మకృతాన్యథో. 46

శతకంఠుని యనుచరులును తిరిగి తమ ప్రభువయిన శతకంఠుని సమీపమునకుఁ బోయి తాపసాశ్రమములలో తాము చేసిన ఘనకార్యముల నన్నిటిని సవివరముగా శతకంఠునకు విన్నవించిరి.

ఆశ్చర్య రామాయణే ఉత్తర కాండే ప్రథమ స్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున, ఉత్తరకాండమున మొదటి సర్గ సమాప్తము.

ద్వితీయసర్గః - ద్వితీయసర్గ

శ్రీరామేఽనుజబాంధవై శ్చ సచివై స్సంసేవ్యమానే సద
స్సంస్థే జాతుమహర్షయస్తు బహవ స్తత్రాఽగతా స్తా న్మునః,
దృష్ట్వా భూమిసుతాపతి ర్మునివరా నుత్థాయ నత్వా చ తాన్
సంపూజ్యైవ మువాచ వాక్య మనఘు స్తాం స్తాపసేంద్రా న్ప్రతి. 1

శ్రీరామచంద్రమూర్తి యొకప్పుడు సోదరులతో బందుగులతో మంత్రి పరివారములతో గూడి నిండుసభయం దుండగా, మహర్షు లనేకులు శ్రీరామచంద్రుని దర్శించుటకు రాగా, వారలను జూచి సీతాపతియును దిగ్గన లేచి వారలకు నమస్కరించి యర్ఘ్యపాద్యాది విధులచే పూజించి పిదప తాపసోత్తములతో నిటులఁ బలికెను.

తూష్ణీం నైవ సమేతి తాపసచయ స్తస్మా ద్విశేషో మహాన్
నూనం తిష్ఠతి తాపసాః కుశలినో యూయం పురేవాద్య కిమ్,
నిప్రత్యూహతయా పురేవ భవతాం యజ్ఞా శ్చలం త్యద్య కిమ్
బాధా కాచన నాస్తి కిన్ను భవతాం రక్షోగణాద్వాఽన్యతః. 2

ఓ మునీంద్రులారా! నిజముగ తాపస సమూహము నే డిచ్చట కూరక రాలేదు. మీ రాకకు నేదియో గొప్ప విశేషముండి యుండును. మహర్షుల కందఱకుఁ బూర్వమునందువలెఁ గుశలమే గదా? పూర్వమువలె మీక్రతువులు నిర్విఘ్నముగ నడుచుచున్నవా? రక్కసుల వలనగాని లేక యితరులవలన గాని మీకేవిధమయిన బాధలు లేవు గదా? (అని రామచంద్రమూర్తి మునులను బ్రశ్నించెను).

శ్రుత్వా తద్వచనం తు తాపసవరాః ప్రాహు ర్మహీజాపతిమ్
నూనం తద్దశకంధరస్య నిధనా దూర్ధ్వం భవ త్పాలనే,
పీడా కాచన నో సహస్రశరదాం మధ్యే మునీనాం ధ్రువమ్
జానీమో న శుచం వయం రఘుపతే రాత్రించరేభ్యో భయమ్. 3

ఆ మాటలు విని మహర్షులు శ్రీరామచంద్రమూర్తితో నిటులఁ బలికిరి. "రామచంద్రా! రావణసంహారానంతరము వెయ్యిసంవత్సరముల లోపల నీ పరిపాలన కాలములో రక్కసులవలన మునుల కెట్టి భయము గాని దుఃఖముగాని లేని మాట నిజము.

భూయోఽప్యద్య శతాననా త్సమభవ ద్భీతి ర్దశాస్యా ద్యథా
తప్త్వా చాఽత్మభువం సురాసురనరాదిభ్యోఽప్యవధ్యాత్మతామ్,
సంప్రాప్యాఽత్మభువో వరం బహువిధం లోకానలం బాధతే
నోపేక్ష్యోహి తతోఽసుర శ్శతముఖః కార్యం త్వయా చింత్యతామ్. 4

రామచంద్రా! నాటికి నేడు తిరిగి పూర్వము దశముఖునివలన మాకు భయము గలిగినటుల శతముఖునివలన భయము సంప్రాప్త మయినది. ఆ శతముఖుడు బ్రహ్మను గూర్చి ఘోరమయిన తపస్సును జేసి సురాసుర నరవానరకిన్నరులు మొదలగు వారిలో పురుషులవలన తనకు మృత్యువు లేకుండ వరములను బొంది గర్వితుడై పలువిధముల మునులను బాధించుచున్నాడు. కావున నతని నుపేక్షింపగూడదు. వాని వధోపాయము నాలోచింపవలయును.

సమేత్య శతకంఠస్య దూతా రాత్రించరాః పునః,
తాపసా న్పీడయంతిస్మ మునిపత్నీ రపీడయన్.
మునీనాం హోమకుండేషు మలమూత్రాదికా న్యలమ్,
వ్యకిర న్కించ తద్ధేనూ ర్హింసంతిస్మ పదేపదే.
తదాశరకృతా బాధా వక్తుం చాపి న శక్యతే,
ఇత్యుక్త్వా శతకంఠస్య జన్మకర్మపరాక్రమాన్.
పుంజాతిభి రవధ్యత్వం వర మాత్మభువ స్తథా,
స్థితిం ప్రతాపలంకాయాం జాలార్ణవమహీతలే,
నిగద్యాఽత్మావనం తస్మి న్న్యక్షిప న్రాఘవే తదా. 5-8½

రామచంద్రా! శతకంఠుని యనుచరులగు రక్కసులు తపోవనముల దిరుగుచుఁ మునులను బహువిధముల బాధించుచున్నారు. మునిపత్నులను బీడించుచున్నారు. మునుల హోమకుండము నందు మలమూత్రాదులనుఁ జిమ్ముచున్నారు. మునులను హోమధేనువులను హింసించుచున్నారు. అడుగడుగునకు రక్కసులు పెట్టు బాధలు చెప్ప నలవి కాకుండ నున్నవి.

అని యిట్లు చెప్పి పిదప శతకంఠుని జన్మవృత్తాంతమును, వాని చేతలను, వాని పరాక్రమమును, పురుషులవలన వానికి మృత్యువు లేకపోవుటను, బ్రహ్మ యిచ్చిన వరముల సంగతిని, సప్తసముద్రముల యవతల ప్రతాపలంకలో వాని నివాసమును జెప్పి తమ రక్షణభారమును రామచంద్రునియందుఁ బెట్టిరి.

శ్రీరామోఽపి నిశమ్య తాపసవచ స్తా న్సాంత్వయిత్వా భృశం
హంతుం తచ్ఛతకంధరం తు పురత స్తేషాం ప్రతిజ్ఞాయ సః,
దత్త్వా చాభయ ముత్తమాపచితి మప్యాధాయ తేషాం క్రమాత్
పశ్చా త్ప్రేషయతిస్మ తాపసవరాం స్తాం స్తా న్నిజా నాశ్రమాన్. 9½

మహర్షులు చెప్పిన సంగతులను విని రామచంద్రమూర్తియు వారల నోదార్చి శతకంఠునిఁ బరిమార్చెద నని వారల ముందు ప్రతిన జేసెను. మఱియు, వారల కభయ మిచ్చి మిక్కిలి వారలను గౌరవించి వారలను తమ తమ యాశ్రమములకుఁ బంపెను.

పశ్చాల్లక్ష్మణ మేవ మాహ మహిజాజాని ర్మునీనాం వచ
స్సర్వై రద్య పున శ్శ్రుతం హి సదసి ప్రాయ శ్శ్రమోఽద్యాపి మే,
సర్వేషాం చ నివర్తతేస్మ నహి తత్పంక్త్యాస్యవిధ్వంసనా
జ్జాతోఽస్మా దధికోఽసుర శ్శతశిరా భూయో మునీ న్బాధతే. 10½

పిమ్మట శ్రీరామచంద్రమూర్తి లక్ష్మణునితో నిటులఁ బలికెను. లక్ష్మణా! మునులు చెప్పిన మాటలను మీరందఱు నిపుడు వినియే యుంటిరి. రావణుని జంపుటకు మనమందఱము పడిన శ్రమ యిప్పటికి దీరలేదు. అతనికంటె ఘను డీశతకంఠు డొకడు మఱల బయలుదేరి మునులను వానికంటె నెక్కుడుగ బాధించుచుండెనట.

కరోతి గోవధం నిత్యం మునిపత్నీ శ్చ బాధతే,
మునీ న్హినస్తి బహుధా వరా న్ప్రాప్య బహూ న్విధేః. 11½

ప్రతినిత్యము గోహింస చేయునట, మునిపత్నులను బాధించునట, మునులను హింసించుచున్నవాడట, ఇది యింతయు బ్రహ్మవలన వరములను వాడు పొంది గర్వితుడై చేయుపని.

లవణేక్షుసురాసర్పిదధిక్షీరజలార్ణవాన్.
తీర్త్వా వయం కథం తస్య ప్రాప్స్యామో వసతిం పునః,
అవిచార్య మహర్షీణాం దత్తం చాభూన్మయా భయమ్. 13

ఇట్టివాని నుపేక్షింపను వీలులేదు. వానిని జంపుటయా కష్టసాధ్యముగా నున్నది (ఏలనన) లవణేక్షుసురాసర్పిర్దధిక్షీర జలార్ణవములను సప్తసముద్రములను మనము దాటుట యెట్లు? వానిని జయించుట యెట్లు? వాని స్థానమును మనము చేరుట యెట్లు? నాకేమియు తోచుటలేదు. ఆలోచింపకుండగ మహర్షుల కభయ మిచ్చితిని - అని యిట్లు తన విచారమును రామచంద్రమూర్తి లక్ష్మణునకుఁ జెప్పెను.

శ్రుత్వా తస్య వచో విచారసహితం సౌమిత్రి రుత్సాహకృత్
ప్రాహైవం రఘునందనం శతముఖే తే చింతయాఽలం విభో,
భ్రాతః కిం న దహే న్మహాంత మపివా తూలౌఘ మల్పోఽనల
స్తేజోఽగ్ని శతకంధరోఽపి చ కియాం స్తే స్యా న్మహాన ప్యహో. 14

శ్రీరాముని విచారపు మాటలను విని లక్ష్మణుడు శ్రీరామున కుత్సాహమును గలుగజేయుచు నిటుల బలికెను. అన్నా! శతకంఠుని విషయమై యింత యాలోచన మేల? దూదిరాశి యెంత గొప్పదిగా నున్నను స్వల్పమయిన యగ్నికణముగూడ దానిని దహింపగలదు గదా! అటులనే వా డెంత గొప్పవాడైనను నీ తేజస్సు అనియెడి యగ్నిచే వాడు భస్మమగుట నిజము.

ఆజ్ఞాం దేహి మమాధునా రఘుపతే హత్వాఽహ మేకోఽసురమ్
ప్రాప్స్యా మ్యంతిక మాశు తేఽపి చ భవే చ్ఛక్తోనిహంతుం చ తమ్,
శత్రుఘ్నోఽపి చ వాయుసూను రపి తం హంతుం సమర్థో భవేత్
తద్రాత్రించరమారణేఽద్య మహతా తేఽలం విచారేణ వై. 15

అన్నా! దీనికింత విచారమేల? నా కాజ్ఞ నొసగుము. నేనొక్కడనే వెళ్లి శతకంఠుని దెగటార్చి వచ్చెదను. శత్రుఘ్నుడు లేడా? అతడు కూడా శతకంఠుని బరిమార్ప సమర్థుడే. ఇంత యేల? మన హనుమంతు నొకని పంపినచో వానిని సమూలముగా నాశనముచేసి వచ్చును. ఆ యల్పుడగు శతకంఠుని విషయమై యింతగొప్ప యాలోచన మేల యని యనెను.

ఇత్యుక్తో రఘునందనోఽపి నితరాం ధైర్యం సమాలంబ్య తమ్
సస్మారాఽత్మని వాయుసూను మచలే తిష్ఠంత మబ్ధేస్తటే,
సామీరి శ్చ సమేత్య రామనికటం హృష్టా న్మనోవేగవాన్
నత్వా తత్పదకంజయుగ్మ మనఘ స్తుత్వా చ తం ప్రాహ సః. 16

ఇట్లు లక్ష్మణుడు చెప్పుటతోడనే రామచంద్రమూర్తియును ధైర్యమూని వెంటనే దక్షిణసముద్రతీరమున గంధమాదన పర్వతమునఁ దపము చేయుచున్న హనుమంతుని తన మనస్సులో స్మరించెను. హనుమంతుడును శ్రీరామచంద్రమూర్తి తనను స్మరించిన సంగతినిఁ దెలిసికొని మనోవేగమున నప్పటి కప్పుడే యయోధ్య కేతెంచి శ్రీరాముని సమీపించి వారి పదకంజములకుఁ బ్రణమిల్లి బహువిధముల స్తుతించుచు నిట్లు పలికెను.

నమో నమః పాపవిభంజన ప్రభో!
నమో నమో భక్తజనానురంజన!,
సురాధిపత్యా దధికం భవే ద్ధ్రువం
త్వదీయపాదాంబుజ సేవనం విభో! 17

ఓపాపభంజనా! రామచంద్రప్రభూ! నీకు నమస్కారము. ఓ భక్తజనరంజనా! నీకుఁబ్రణామము. నీ పాదారవిందసౌభాగ్యము త్రిలోకాధిపత్యభాగ్యము కంటెను నిజముగ గొప్పది యని తలచెదను.

త్వన్నామామృతసేవనేన యది వా త్వత్పాదసంసేవయా
సంప్రాప్తాధికవిక్రమోఽహ మవనిం యద్వాఽ చలాన్వా ధ్రువమ్,
శక్తః క్షోదయితుం భవా మ్యహ మలం యద్వా త్వదీయాజ్ఞయా,
బద్ధ్వా దండధరం తవాంతికమిహానేతుం క్షమేఽహం ప్రభో. 18

రామచంద్రా! నీ నామామృతమును సేవించుటచే గాని లేక నీ పాదారవిందసేవన మహిమచేఁగాని సంప్రాప్తమయిన భుజపరాక్రమము గల నేను పనిపడినచో భూమినిగాని, పర్వతములనుగాని చూర్ణము చేసివేయగలను. నీ యాజ్ఞ యైనచో మృత్యుదేవతనుగూడ నీడ్చికొని తీసికొనివచ్చి నీ ముందుంచగలను.

పశ్చాత్ప్రాహ మరుత్సుతం రఘుపతి స్త్వత్సాహ్యతోఽహం పురా
పఙ్క్తాస్యం సుతబంధుమిత్రసహితం చానాశయంహి ధ్రువమ్,
తస్మాద ప్యధికో మహా న్నవతిభి ర్జ్ఞానం గుణై స్సర్వథా
నామ్నాఽభూ చ్ఛతకంధరోఽసురపతి స్సాధూ న్వృథా బాధతే. 19

ఇట్లు పలుకుచున్న హనుమంతుని స్తుతించుచు రామచంద్రమూర్తి యిటులఁ బలికెను. హనుమంతా! నీ వంతటివాడ వగుదువు. నీ సహాయ సంపదవలననే కదా రావణునిఁ బుత్త్రమిత్ర బంధుపరివార సహితముగా నేను నశింపఁ జేయగలిగితిని. కాని యిపుడు వాని తాత మఱియొక డిపుడు బయలుదేరినాడు. వాడు తొంబదిరెట్లు సర్వవిధముల రావణుని కంటె గొప్పవాడు. వ్యర్థముగ సాధువులను బాధించుచున్నాడు.

దేవ కిన్నర గంధర్వ నర వానర పన్నగాన్,
కారాకుటుంబిన స్సర్వా నకరో ద్బాధతే మునీన్. 20

దేవతలను కిన్నరులను గంధర్వులను నరవానరులను నాగులను కారాగారమున బంధించుటయేకాక మునుల నెక్కువగ బాధించుచున్నాడు.

నామ్నా ప్రతాపలంకాఽస్తి జలార్ణవ సమీపగా,
తస్యాం నివాస మకరో చ్ఛతకంఠోఽసురాధిపః. 21

సప్తసముద్రములు దాటి వెళ్లవలయును. ప్రతాపలంక యనునది వాని నివాసస్థానము. అచ్చట శతకంఠుడు నివాస మేర్పఱచుకొనియెను.

కథం సప్తార్ణవాం స్తీర్త్వా శతకంఠవధం త్వహమ్
కరిష్యామీతి చిత్తం మే వికలం వర్తతేఽధునా,
మతిమాం స్త్వ ముపాయం మే కథయిష్యసి సాధ్వితి
స్మృతవాం స్త్వా మహం నూనం సమాలోచయ సాధనమ్. 22-23

సప్తసముద్రముల నెట్లు దాటి శతకంఠుని వధింపగల ననియే మనస్సు వ్యాకులముగా నున్నది. కావుననే బుద్ధిమంతుడవు, నీవు తగిన యుపాయమును నాకుఁ జెప్పెద వని నిన్ను స్మరించితిని. నిజముగా తగిన యుపాయము నాలోచింపవలయును.

తద్రామస్య వచో నిశమ్య హనుమాం స్తుష్టోఽబ్రవీ ద్రాఘవమ్
దేవాఽజ్ఞా యది తేఽహ మద్య గతవా న్బద్ధ్వా శతాస్యం తథా,
పూర్వం తస్య వరప్రదం విధిమపి ప్రాణావశిష్టం యథా
బద్ధ్వాఽఽనీయ తవాఽగ్రతో రఘుపతే సంస్థాపయిష్యా మ్యరమ్. 24

ఇట్లు రామచంద్రమూర్తి చెప్పగా విని హనుమంతుడు సంతోషపడి శ్రీరామచంద్రునితో నిటులఁ బలికెను. రామచంద్రప్రభూ! దీని కింత యాలోచన మేల? నీ యాజ్ఞ యైనచో నే నిపుడే వెళ్లి శతముఖుని బంధించి తీసికొనివచ్చి నీముందు పెట్టెదను.

దేవ! త్వం హృదయే స్థితో యది మమ ప్రాయ శ్శతాస్యోఽథవా
తత్తాతోఽపి మమ ధ్రువం తు మశకప్రాయో భవే న్మాం పునః,
శీఘ్రం ప్రేషయ తద్వధాయ మహిజాజానే! శతాస్యం పునః
సామాత్యం ససుతం నిహత్య దనుజం క్షిప్రం సమేష్యా మ్యహమ్. 25

ఓ రామప్రభూ! నీవు నా హృదయకమలమున నివసించి యుండినచో, శతముఖుడే కాక వాని తాతయైనను నాకు మశకప్రాయుడు. (దోమతో సమానుడు) వానిని హతమార్చుటకు రామచంద్రా! వెంటనే నన్నుఁ బంపుము. శతముఖుని పుత్ర మిత్ర పరివార సహితముగా జంపి వచ్చెదను.

శ్రీరామ! మామకశరీర మిదం మహద్వై
పశ్యే త్యుదీర్య హృదయే మరుదాత్మజ స్తమ్,
ధ్యాత్వా స్వదేహ మభివర్ధయతిస్మ సత్య
లోకాంత మాశు రఘురామపదాబ్జభృంగః. 26

రామచంద్రా! మహత్తర మయిన నా శరీరము నెప్పుడును నీవు చూచి యుండలేదు. నా శరీరమును బెంచెదను జూడుమని చెప్పి హనుమంతుడు తన హృదయమునందు శ్రీరామచంద్రుని ధ్యానించి తన దేహమును సత్యలోకము వరకు పెంచెను. ఇట్లు హనుమంతుడు చేయగలుగుట యనునది శ్రీరామచంద్ర పాదారవింద సేవాఫలమే యని తెలియదగినది.

ఉద్ధృతం తస్య లాంగూలం యథా సూర్యరథధ్వజః,
తదా విరాజిత మభూ త్స్మారయంతం త్రివిక్రమమ్.
నిరీక్ష్య తం హనూమంతం విస్మితో రఘునందనః,
తత్ర స్థితా స్సుమంత్రాద్యా స్సదస్యాస్తు నిజేఽక్షిణీ,
నిమీల్య న్యవస న్భీత్యా త మశక్తా నిరీక్షితుమ్. 27-28½

హనుమంతుడు తన తోకనుగూడ బెంచి పైకెత్తగా సూర్యుని రథముపైని జెండావలె నుండెను. అపుడు హనుమంతుడు త్రివిక్రమావతారమును జ్ఞాపకముచేసెను. శ్రీరాముని సభలో నున్నవారలు సుమంత్రుడు మొదలగు వారలును హనుమంతుని గొప్పశరీరమును జూచి భయపడి యతనివంక చూడలేక కన్నులు మూసికొని యుండిరి.

తతో భరతశత్రుఘ్న సుమిత్రానందనాదయః,
స్మృతిం ప్రాప్య తు సామీరం స్తుత్వాఽఽహు ర్వచనం మహత్.
అహో భవా నీదృశః కిం మహద్రూపం నిరీక్ష్య తే,
వయం పవిత్రా ధన్యాశ్చ త్వన్మాలాదేవ రాక్షసమ్.
జేష్యామో నాత్ర సందేహ స్త్వద్రూపం వీక్షితుం జనాః,
బిభ్యతిస్మ భవాన్ శాంతిం ప్రాప్నోతు పవనాత్మజ. 29-31½

పిమ్మట భరతుడు, శత్రుఘ్నుడు, లక్ష్మణుడు మొదలగు వారలు తెలివి నొంది హనుమంతుని బలువిధముల నిట్లు స్తుతించిరి. హనుమంతా! నీ వింతవాడవా యని పొగడి నాయనా! నీ మహత్తర మయిన యీరూపమును జూచుటవలన మేము పవిత్రులము, ధన్యులముకూడ నయితిమి. నీ సహాయముచే శతకంఠుని బరిమార్పగలము. ఇందునకు సందియము లేదు. నాయనా! నీరూపమును జూచుటకు జనులు భయపడుచుండిరి కాన నీరూపమును మరలించి శాంతినొందు మనిరి.

శ్రుత్వా తద్వచనం తతో రఘుపతిం ప్రాహానిలస్యాత్మజో
దేవాఽజ్ఞాం వితర త్వమద్య సహిత శ్శాఖామృగేంద్రైరహమ్,
గత్వా తచ్ఛతకంధరం సహసుతం సామాత్య రాత్రించరమ్
హత్వా తేఽంతిక మావ్రజేయ మధునా తచ్చింతయాలం తవ. 32½

ఆ మాటలు విని హనుమంతుడు రామచంద్రమూర్తితో నిట్లు పలికెను. రామచంద్రప్రభూ! నీవు నా కాజ్ఞ నిచ్చెదవేని వానరులతో గూడ వెళ్ళి

శతకంఠుని పుత్రమిత్ర సహితముగాఁ జంపి నీయొద్దకు వచ్చెదను. ఆ విషయములో విచారింపకుము.

కించైత చ్ఛృణు రామచంద్ర! బలినో నైకే ప్లవంగాః స్థితాః
సుగ్రీవో ఒంగదనీలమైందగవయాః జ్యోతిర్ముఖో వై గజః,
ఋక్షేశః పనస స్సుషేణశరభౌ స్స్వామి న్గవాక్ష స్తథా
ఏకైకో ఒపి శతాననస్య హననే శక్తో త్యలం చింతయా. 33½

రామచంద్రా! ఇంకను జెప్పెదను వినుము. బలవంతు లయిన వానరోత్తములు నాచేతిక్రింద ననేకులున్నారు. (వారెవరన) అంగదుడు, నీలుడు, నలుడు, మైందుడు, గవయుడు, జ్యోతిర్ముఖుడు, గజుడు, జాంబవంతుడు, పనసుడు, సుషేణుడు, శరభుడు, గవాక్షుడు మొదలగు వానరవీరు లున్నారు. పైవారిలో నొక్కొక్కడుకూడ శతకంఠుని జంప సమర్థుడే కాన చింత నుడుగుము.

ఇత్యుక్తో రాఘవః ప్రాహ పావనిం మధురం వచః,
ధ్రువం సర్వే త్వదుక్తాస్తు సమర్థాః ప్లవగాః పునః.
అత్యల్ప మపిదండేన మహతై వోరగం పునః,
తాడయే న్మతిమా నేవం ప్రవదంతి మనీషిణః,
తస్మా దస్మాభి రధునా యత్నః కార్యో మహా న్ధ్రువమ్. 34-36

ఇట్లు చెప్పిన పిదప శ్రీరామచంద్రమూర్తి సుగ్రీవునితో నిట్లు ప్రియముగఁ బలికెను. సుగ్రీవ! నీవు చెప్పిన పైవానరు లందఱును సమర్థులే; సందియము లేదు. కాని, చిన్నపాము నైనను పెద్దకఱ్ఱతోఁ గొట్టవలయునని కదా పెద్దలు చెప్పుదురు. కావున మనము శతకంఠునిమీదికి దండయాత్ర చేయుటకై పెద్దప్రయత్నమును జేయుటయే మంచిపని.

ఇత్యుక్త్వా ఒథ మరుత్సుతం రఘుపతి స్స్వాదృత్య తం ప్రోక్తవాన్
జానాత్యేవ విభీషణ శ్శతముఖం తద్బంధుతాహేతునా,
తస్మా దేకపదే విభీషణ మిహా ఒనేతుం గతస్త్వం ద్రుతం
రక్షస్సైన్యసమేత మానయతు మే సంశ్రావ్యచాజ్ఞాం భవాన్. 37

ఇట్లు చెప్పి పిదప రామచంద్రమూర్తి హనుమంతు నాదరించి యిట్లు పలికెను. "హనుమంతా! విభీషణుడు శతముఖరావణునకు బంధు వగుటచే

నతని నెరిగియే యుండును. అందువలన నొకయడుగులో నీవు వెళ్ళి రాక్షససైన్యసహితముగా నత డిచటకు వచ్చునట్లు నా యానతిని(జెప్పి యతనిని సైన్యసహితునిగా నీవు తీసికొనిరావలయును.

ఇత్యుక్తో మరుదాత్మజో௨ంబరపథే వా௨గత్య లంకాపురీమ్
సంశ్రావ్యా௨శరనాయకానుజ మరం శ్రీరాఘవాజ్ఞాం తతః,
నిర్గంతుం చ నిశాటసైన్యమఖిలం సాకేత రామాంతికమ్
సజ్జీకృత్య విభీషణం భుజయుగే త్వారోప్య చాగాత్పునః. 38

ఇట్లు శ్రీరామచంద్రమూర్తి చెప్పుటతోడనే హనుమంతుడు గగన మార్గమున లంకాపురమునకు వచ్చి శ్రీరామచంద్రుని యానతిని విభీషణునకు వినిపించి యయోధ్యకు సమస్తరాక్షససైన్యమును ప్రయాణము చేయించి విభీషణుని తనభుజాలమీద నెక్కించుకొని తిరిగి తా నయోధ్యకు వచ్చెను.

ఆగత్యా௨థ విభీషణో రఘుపతేః పాదరవిందద్వయం
నత్వా ప్రాహ యతో௨హమద్య కృపయా దేవ! త్వయా௨௨హ్వానిత,
ధన్యో௨ భూవ మతో௨హ మాశరకృతా బాధా మమాప్యస్త్యత
స్తే௨హం వేదితు మిచ్ఛయా రఘుపతే త్వాగంతుకామ స్థ్సితః. 39

విభీషణు డిటుల వచ్చి శ్రీరాముని పాదారవిందములకు నమస్కరించి యిటుల(బలికెను. రామచంద్రా! నీవు కృపచే న న్నాహ్వానించుటచే నేను ధన్యుడను. శతముఖునివలని బాధ నాకును గలదు. నాకు వానివలన గలుగుచున్న కష్టమును నీకు(దెల్పుటకై నేనే నీ సమీపమునకు వచ్చుటకు(గోరికతో నుండగా, నీవే వర్తమాన మంపితివి.

త్వత్పక్ష మాశ్రితో௨భూవ మహ మిత్యాశరాధిపః,
శతకంఠ స్తు బహుధా సంతర్జయతి మాం విభో. 40

శతముఖుడు న న్నెందులకై బాధించుచుండె ననఁగా, నీ పక్షములో నే నున్నవాడననియే వాడు నన్ను బహువిధముల(బీడించుచున్నాడు.

తద్వ్యధాయా௨సురీం సేనాం సజ్జీకృత్యా௨గతో௨స్మ్యహమ్,
శ్వో వా௨థవా పరశ్వో వా సమేష్యతి చమూర్మమ. 41


రామచంద్రా! వానిని వధించుటకై నేను గూడ దగిన రాక్షస సైన్యమును సిద్ధముచేసియే నేనిచటకు వచ్చితిని. నా సైన్య మంతయు రేపటిదినము కాని, యెల్లుండి కాని యిచ్చటకుఁ జేరగలదు.

ఇత్యుక్తో రాఘవ స్తుష్ట స్సమాహూయ మరుత్సుతమ్,
ప్రాహైవం మారుతే గత్వా సుగ్రీవం సహ వానరైః.
సమానయేతి కథితో మరుత్సూను ర్గతో ద్రుతమ్,
సంశ్రావ్య రాఘవస్యాజ్ఞాం సజ్జీకృత్య చ వానరాన్.
ఆరోప్య తం నిజస్కంధే సాకేతం పునరాయయౌ,
సుగ్రీవో రాఘవం నత్వా సాంజలిః పురత స్థితః. 42-44

ఇట్లు విభీషణుడు చెప్పగా రామచంద్రమూర్తి సంతోషించి, పిదప హనుమంతుని బిలిచి యిట్లు పలికెను. "హనుమంతా! నీవు శీఘ్రముగఁ బోయి సుగ్రీవుని వానరసహితముగా నిచటకుఁ దీసికొని రమ్ము- అని చెప్పగా హనుమంతుడు గగనమార్గముగ వాయువేగమునఁ గిష్కింధకు వెళ్లి శ్రీరామాజ్ఞను సుగ్రీవునకు విన్పించి వారల నందఱను అయోధ్యకు బయనముచేసి సుగ్రీవుని తన మూపురము మీదను గూర్చుండ బెట్టుకొని తిరిగి యయోధ్యాపురమునకు వచ్చెను. సుగ్రీవుడును రామచంద్రమూర్తికి నమస్కరించి యంజలి ఘటించి శ్రీరామునిముందు నిల్వబడెను.

దృష్ట్వా తం రాఘవ స్తుష్టః పరిష్వ జ్యార్కనందనమ్,
ప్రాహైవం త్వద్వశా న్మానం దశాస్యం జితవా నహమ్.
శతాస్య మపి తే సాహ్యా జ్జేష్యా మ్యత్ర న సంశయః,
ఇత్యుక్త్వా భరతం హృష్టా త్సమాహూయ రఘూద్వహః.
ప్రాహ తం సకలా భూపా స్సామంతాస్తు ద్రుతం త్వయా,
ఆహ్వానితా భవం త్వద్య చతురంగబలాన్వితాః.
ఇత్యుక్తో భరతస్యాపి చతుర్దిక్షు స్థితా న్నృపాన్,
సమానేతుం ద్రుతగతీ న్ప్రేషయామాస సత్వరమ్. 45-48

సుగ్రీవుని జూచి రామచంద్రమూర్తి సంతోషించి యతనిని గౌగిలించుకొని యిటులఁ బలికెను. "సుగ్రీవా! నీ మూలకముగానే కదా నేను రావణుని జయింపగలిగితిని. శతముఖునిగూడ నీ సహాయమువలన తప్పక జయింపగలను. సందియము లేదు" అని చెప్పి పిదప భరతునిఁ బిలిచి రామచంద్రమూర్తి



యిటులఁ బలికెను. భరతా! సామంతరాజు లందఱును సైన్యసమేతులయి వెంటనే యిచటకు వచ్చునట్లు వర్తమాన మంపవలయునని చెప్పగా భరతుడును వెంటనే నలుదిక్కుల యందున్న రాజులను బిలుచుకొని వచ్చుటకై వేగముగఁ బోవునట్టి దూతలను బంపించెను.

శ్రీరామోఽపి విభీష ణార్కతనయౌ సమ్మాన్య చాపృచ్ఛ్య తౌ
స్వీయం సౌధ ముపాగతోఽవనిజయా గాథాం శతాస్యస్య సః,
ప్రోక్త్వా చానుజసైన్యమిత్రసచివై ర్లంకాప్రయాణం తథా
సీతాయై సమువాచ సాఽపి నితరాం తుష్టాఽఽహ తం రాఘవమ్. 49

శ్రీరామచంద్రమూర్తి విభీషణుని, సుగ్రీవుని బాగుగా గౌరవించి వారల నడిగి తాన తవ దివ్యభవనమున కేగి శతముఖుని వృత్తాంతమును సీతకుఁ జెప్పి, తాను తన తమ్ములతోడను చతురంగ సైన్యములతోడను శతముఖుడు నివసించిన బ్రతాపలంకకు ప్రయాణమై పోవునట్టి సంగతినిగూడ జెప్పఁగా, సీత విని సంతోషించినదై శ్రీరామునితో నిటులఁ బలికెను.

నాథ! త్వం శతకంధస్య నగరీం చాఽఽనీయ మాం గచ్ఛతాత్
ద్రష్టుం తత్సమరం మమాపి మహతీ వాంఛాఽస్తి తే చ శ్రమమ్,
నోకుర్యా మహ మిత్యథాఽవనిజయాఽత్యభ్యర్థితో రాఘవః,
ప్రాహైవం జనకాత్మజాం ప్రతి పున ర్వాక్యం విచింత్యాఽఽత్మనా. 50

నాథా! శతకంఠుని నగరమునకు నీవు పోవునపుడు నన్నుగూడ నీవు తీసికొనిపోవలయును. (ఎందుకనగా) నీవు శతకంఠునితో యుద్ధము చేయునపుడు చూడవలయు నని కుతూహలము నాకుఁ గలుగుచున్నది. నీ వెంట వచ్చి శ్రమ పెట్టను సుమా! అని సీత ప్రార్థింపగా శ్రీరామచంద్రమూర్తి దూర మాలోచించి సీతతో నిటులఁ బలికెను.

పూర్వం ప్రేయసి! తే నిశమ్య వచనం త్వాం కాననం నీతవా
న్నానాకష్టగతోఽహ మద్య భవతీ భూయోఽపి మాం బాధతే
గంతవ్యం రిపుపత్తనం జలనిధిం స్తీర్త్వాఽధునా సప్త త
న్మాకాంక్షీ ర్గమనం తతో జనకజే నిర్బంధయ త్వం చ మా. 51

ప్రేయసి! పూర్వ మిట్లే నీ మాటలు విని యడవికి నిన్ను దీసికొని పోయి నేను నానాకష్టముల పాలయితిని. ఇప్పుడు తిరిగి నన్ను నీవు బాధించుచుంటివి. పోవలసిన స్థలము సమీపములో నున్నదని తలంచితి వేమో! సప్తసముద్రములను దాటి పోవలయును. కావున నీవు నాతో రావలయు నని కోరకుము. జానకి! నన్ను నిర్బంధింపకుము.

ఇత్యుక్తా జానకీ ప్రాహ రాఘవం ప్రాంజలి స్తదా,
మదాగమనమూలా త్తే పురా కీర్తిర్మహ త్యలమ్.
సమాగతా త్రిలోక్యాం చ దశాననవధోద్భవా,
అద్య వా భవితా నూనం మన్మూలా దేవ తే జయః.
త్వయా వినా క్షణం నాహం నివసేయ మిహ ప్రభో,
ఇతి నిర్బంధయంతీం తాం నేతు మంగీచకార సః. 52-54

ఇట్లు శ్రీరామచంద్రమూర్తి చెప్పగా, సీత చేతులు జోడించి యిటులఁ దిరిగి పలికెను. నాథా! పూర్వము నేను నీవెంట వచ్చుట వలననేకదా ముల్లోకములలోగూడ గొప్ప కీర్తి (రావణసంహారము చేసితి వను కీర్తి) నీకు సమకూరినది. ఇప్పుడైనను నామూలకముగా నీకు విజయము తప్పక చేకూరును. ఇదియునుంగాక నిన్ను విడవాడి క్షణమైనను నే నుండలేను. అని యిట్లు తనను సీత నిర్బంధింపగా, ఆమెనుగూడ నచటకుఁ దీసికొనిపోవుటకు రామచంద్రమూర్తి తుదకంగీకరించెను.

ఆశ్చర్యరామాయణే ఉత్తరకాండే ద్వితీయ స్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున ఉత్తరకాండమున రెండవసర్గ సమాప్తము.



తృతీయ స్సర్గః - తృతీయసర్గ

సామంతా భరతేన దూతముఖత స్త్వాహ్వానితా భూమిపా
స్సర్వే స్వీయబలై రుతా ద్రుత మగుః పశ్చాదయోధ్యాపురీమ్,
రక్షస్సైన్య ముపాగతం చ బహుళం శాఖామృగాణాం బలం
దృష్ట్వాఽపారబలాని భూమితనయాజాని ర్ముదం ప్రాప్తవాన్. 1

పిదప భరతుడు దూతలద్వారా సామంతరాజుల నందఱును పిలిపింపగా, వార లందఱును తమతమ సైన్యములతోఁ గూడి యయోధ్యా పురమునకుఁ జేరిరి. విభీషణుని సంబంధికులగు రాక్షసుల సైన్యము, వానరసైన్యము కూడ శీఘ్రములోనే యయోధ్యకు వచ్చెను. ఈ యపారమయిన సైన్యములను రామచంద్రమూర్తి చూచి సంతసము నొందెను.

ఆహూయ భరతం పశ్చా త్త్వాహైవం రఘునందనః,
ద్రుతం వానర సైన్యస్య రక్షసాం తు బలస్య చ.
సామంతానా మనీకస్య తథాఽస్మాకం బలస్య చ,
సింధుతీరం సమాయాతుమాజ్ఞాం వితరతా ద్భవాన్. 2-3

పిమ్మట రామచంద్రమూర్తి భరతునిఁ బిలిచి యీ విధముగఁ బలికెను. భరతా! విభీషణుని సంబంధమగు రాక్షససైన్యము, సుగ్రీవుని సంబంధ మగు వానరసైన్యము, సామంతరాజుల సైన్యము, మన సైన్యము, మొదలగు సైన్యము లన్నియు సముద్రతీరమునకుఁ జేరున ట్లాజ్ఞాపింపుము.

ఇత్యుక్తో భరతోఽర్కజాంగదమరుత్సూన్వాదికా న్వానరాన్
రక్షోఽధీశవిభీషణాది నికషోద్భూతాం స్తథాఽన్యా న్నృపాన్,
నిర్గంతుం శతకంధరస్య నగరీ మాజ్ఞాం దదౌ తే క్రమాత్
నిర్జగ్మూరథ మత్తవారణహయారూఢా స్తదోత్సాహినః. 4

ఇట్లు చెప్పుటతోడనే భరతుడు, సుగ్రీవుడు, అంగదుడు, హనుమంతుడు మొదలగు వానరులను, రాక్షసరాజగు విభీషణుడు మొదలగు రాక్షసులను, సామంతరాజులను శతకంతుని నివాసమునకు బయలుదేరుటకై యాజ్ఞాపింపగా,

వారలందఱును రథములమీదను, గుఱ్ఱములమీదను, ఏనుగులమీదను, ఎక్కినవారలయి క్రమముగా బయలువెడలిరి.

పశ్చా త్తత్రరఘునందనః పరదినే ప్రాతః పున స్స్నాతవాన్
ధృత్వా కాంచనచేల మాశు విహితా న్యాధాయ కర్మాణ్యపి,
మాతృభ్యో గురవేఽభివంద్య చ తదాశీర్వాద మాదాయ చ
సీతాలక్ష్మణ కైకయీసుతముఖై రారుహ్య యానం యయౌ. 5

పిమ్మట రామచంద్రమూర్తి మఱుదినమున ప్రాతఃకాలముననే స్నానముచేసి పీతాంబరమును ధరించి నిత్యకృత్యములను దీర్చికొని తల్లులకును గురువునకును వందన మాచరించి తదాశీర్వాదముల నొంది, సీతాలక్ష్మణ భరతశత్రుఘ్నాదులతో వాహనము నెక్కి బయలుదేరి వెళ్ళుచుండెను.

ఏవం రఘుపతి ర్భార్యాసహోదరయుత స్తదా,
దివ్యం రథం సమారుహ్య సింధుతీరం ప్రవిష్టవాన్. 6

ఇవ్విధముగా, రామచంద్రమూర్తి సీతాలక్ష్మణ భరతశత్రుఘ్నాదులతో దివ్యరథము నెక్కి వెళ్లి సముద్రతీరమునఁ బ్రవేశించెను.

చతురంగబలై ర్యుక్తా స్సామంతా శ్చ నృపాః క్రమాత్,
రక్షసాం చ చమూ శ్చాపి వానరాణాం చమూ స్తథా.
క్రమా త్సముద్రతీరం తు ప్రవిష్టాశ్చ యథాక్రమమ్,
బాభాతిస్మ చమూ స్తత్ర ద్వితీయ ఇవ సాగరః. 7-8

సామంతరాజులును, సుగ్రీవాది వానరులును, విభీషణుడు మొదలగు వారలును చతురంగ సైన్యములతో గూడి వెళ్ళుచు క్రమముగ సముద్రతీరమునకు జేరిరి. ఈ సైన్యము లన్నియు నచట గలిసి రెండవ సముద్రమువలె నొప్పుచుండెను.

రాఘవోఽపి హనూమంతం సమాహూయాఽహ సాదరమ్,
అశీతియోజనయామా వార్ధితీరే స్థితా చమూః.
కథం తరే దియం సేనా సముద్రా స్సప్త మారుతే,
త్వత్సహాయం వినా సేనా తర్తుం శక్నోతి నాంబుధీన్. 9-10

రామచంద్రమూర్తి హనుమంతునిఁబిలిచి యిటుల సాదరముగఁ బలికెను. హనుమంతా! ఈ సైన్య మంతయు సముద్రతీరమున ఎనుబది యామడల పొడవున నున్నది. సప్తసముద్రముల నెట్లు సైన్యమంతయు దాటగలదు? నీ సహాయము లేకుండగ సైన్యము సముద్రముల నిన్నిటిని దాటలే దనుట నిక్కము.

ఇత్యుక్తో మారుతి శ్చాపి ప్రాహైవం రఘునందనమ్,
విచారం మాగమో రామ! సర్వా న్లంకా మిమా నహమ్.
ప్రవేశయేయ మద్యైవ శతకంధరసంశ్రితామ్,
ఇత్యుక్త్వా మరుత స్సూను స్స్వదేహం త్వభ్యవర్ధయత్.
ధ్రువమండలపర్యంతం కులపర్వతసన్నిభమ్,
స్వదేహం వర్ధయిత్వైవం రామచంద్ర మథాఽఽహ తమ్. 11-13

ఇట్లు రామచంద్రమూర్తి పలుకుటతోడనే హనుమంతుడు తిరిగి రామచంద్రమూర్తితో నిటులఁ బలికెను. రామచంద్రా! యీ విషయమున నీవు విచారమును బొందకుము. వీరల నందరిని నేను శతకంఠుని లంకకుఁ జేర్పగలను- అని చెప్పి హనుమంతుడు తన దేహమును బెంప నారంభించెను. ధ్రువమండల పర్యంతము కులపర్వతములతో సమాన మగునటుల నిట్లు దేహమును బెంచి రామచంద్రమూర్తితో నిట్లు పలికెను.

ప్రతాపలంకావధిసంస్థి తేఽస్మి
న్మదీయవాలే సువిశాలభూతే,
సమస్తసైన్యా న్యధునా ప్రయాంతు
సవాహనా యాంతు తథా భవంతః. 14

రామచంద్రా! నా వాలమును ప్రతాపలంకపర్యంతము వ్యాపింప జేసెదను. మిక్కిలి విశాలముగా నుండిన యీ నావాలము (తోక) మీదుగా సమస్త సైన్యములు వాహనాదులతో గూడ బోవచ్చు ననియెను.

ఇత్యుక్తో రఘురామ స్తం సమాలింగ్యాఽఽహ సాదరమ్,
శతకంఠం వికంఠం తు కర్తుం తే సాహ్యాత స్త్వహమ్.
ధ్రువం శక్నోమి సందేహో నాస్తి మారుతనందన,
ధ్రువం సాధయితుం కార్యం లోకే శక్త స్త్వమేవ మే. 15-16

ఇట్లు చెప్పగా, రామచంద్రమూర్తి సాదరముగ హనుమంతునిఁ గౌగిలించుకొని యిట్లు పలికెను. హనుమంతా! శతకంఠు నిక విగతకంఠునిగా నీ సహాయముచేఁ జేయగలను. సందియము లేదు. నిశ్చయముగా కార్యమును సాధించుటకు నీవే సమర్థుడవు.

ఇత్యుక్తః ప్రాహ సామీరి ర్మహిజాపతి మాదృతః,
విలంబో మాఽస్తు సర్వేఽపి వాలమార్గే సవాహనాః.
రాజమార్గే యథా యాంతు సర్వేషాం గమనా త్వరమ్,
ఆగచ్ఛేయ మహం రామ! దేయాఽఽజ్ఞా భవతాఽఖిలాన్. 17-18

ఇట్లు రామచంద్రమూర్తి పలుకగా, హనుమంతుడు తిరిగి రామచంద్రమూర్తితో నిటులఁ జెప్పెను. రామచంద్రా! యిక నాలస్యమేల? వెంటనే జనులందఱు తమతమ వాహనములతోఁగూడ రాజమార్గమున బోవునట్లు నా వాలముమీద నడిచి పోవుదురు గాక. అందఱు వెళ్ళినపిదప నేను రాగలను. కాన వెంటనే యాజ్ఞాపింపుము.

ఇత్యుక్తో రాఘవ స్తుష్టో వాలమార్గేణ తా న్జనాన్,
గంతు మాజ్ఞాం దదౌ సర్వే క్రమా ద్గంతుం వినిర్గతాః. 19

ఇట్లు హనుమంతుడు చెప్పుటతోడనే రామచంద్రమూర్తి సంతోషించినవాడై సమస్త సైన్యములను వాలమార్గముగఁ బోవునటుల నాజ్ఞాపించెను. పిదపఁ గ్రమముగా వారలందఱును వాల మార్గమున (తోక మీదుగా) బయలు దేరిరి.

హయైః కేచి ద్గజైః కేచి ద్రథైః కేచి జ్జనా స్తదా,
వానరా రాక్షసా శ్చాపి వాలమార్గేణ నిర్గతాః.
రాఘవోఽపి మహీజాతా సౌమిత్రిప్రముఖాన్వితః,
రథారూఢోఽతివిస్తీర్ణవాలమార్గేణ సోఽప్యాగాత్. 20-21

వారిలోఁ గొందఱు ఏనుగులమీదను, మఱికొందఱు గుఱ్ఱముల మీదను, మఱికొందఱు రథములమీదను బయలుదేరి పోవుచుండిరి. రామచంద్రమూర్తియును సీతాలక్ష్మణ భరతశత్రుఘ్నాదులతోఁగూడి రథారూఢుడై వాలమార్గముననే పోవుచుండెను.

పావని: క్రమశ స్సర్వా న్ధనాన్కతిపయై ర్దినైః,
ప్రతాపలంకానికటం నినాయ స్వీయవాలతః.
పశ్చా న్మరుత్సుత శ్చాపి శతాస్యస్య పురీం పునః,
పదే నైకేన గత్వాఽథ నిజరూపం సమాశ్రితః
రాఘవస్య పదద్వంద్వం ప్రణనామ కృతాంజలిః. 22-23½

హనుమంతుడు క్రమక్రమముగాఁ గొన్ని దినములలో ఁదన వాలమార్గమున నందరిని ప్రతాపలంకకుఁ జేర్చి పిదపఁ దానును నొక గంతులో ఁబ్రతాపలంకకు జేర్రి నిజరూపము నాశ్రయించి కృతాంజలియై రామచంద్రమూర్తి పాదములకుఁ బ్రణమిల్లెను.

పశ్చా ద్రామసమాగతిం శతముఖ స్సైన్యైః కపీనాం సమమ్
శ్రుత్వా మంత్రిముఖై ర్విచార్య సహసా కార్యం వినిశ్చిత్య చ,
ప్రాగా న్మాతృసమీప మాశరపతి ర్వక్తుం జనన్యై గతో
నత్వా ప్రాహ శతాననోఽథ జననీ మేత ద్వచ స్సాంజలిః. 24½

పిమ్మట శతకంఠుడు రామచంద్రమూర్తి వానరసైన్యములతో గూడి తన ప్రతాపలంకకు వచ్చినట్లు చారులవలన విని మంత్రులు మొదలగు వారితో నాలోచించి కర్తవ్యమును నిశ్చయించుకొని యీ సంగతిని జెప్పుటకై తల్లికడ కేగి నమస్కరించి కృతాంజలియై యిట్లు తల్లితోఁ జెప్పెను.

మాత స్త్వం శృణుతా ద్విచిత్రవిషయం శ్రీరామనామా నరః
కశ్చిద్యోద్ధుమనా స్సమం చ కపిభి సీర్త్వాచ సప్తాంబుధీన్,
ఆగా త్పత్తన మేత దద్య సమరం కర్తుం ద్రుతం యా మ్యహమ్
హత్వా రాఘవ మాహవే పున రహం ప్రాప్స్యామి తే సన్నిధిమ్. 25½

తల్లీ! యొక చిత్రమయిన విషయమును జెప్పెదను వినుము. రాముడను నొక మానవుడు నాతో యుద్ధము చేయుటకై వానరులతో గూడ సప్తసముద్రములను వాటి మన పురమునకు వచ్చియున్నాడు. ఇప్పుడు యుద్ధము చేయుటకై నేను వెళ్లి రాముని సపరివారముగా హతము చేసి, తిరిగి నీ సన్నిధికి రాగలను. (అని శతకంఠుడు తల్లితో ఁజెప్పెను).

శ్రుత్వా భియా విహ్వాలతాం గతా
సా కుమార మాహైవమథో శతాస్యమ్,
కుమార! రామో ఽవతతార నూనం
రక్షోవినాశాయ మహీతలే ఽస్మిన్. 26½

శతకంఠుని మాటలు విని తల్లి భయపడినదై తన కుమారుడగు శతకంఠునితో నిటులఁ బలికెను. కుమారా! రాము డనగా సామాన్య మానవుడని నీవు తలంచుచుంటివి కాబోలు. అతడు సాక్షాద్వైకుంఠవాసి యగు భగవంతుడే. రాక్షససంహారమునకై భూమిపై రాముడుగా నవతరించెను.

శ్రీరాఘవస్యాఽ ప్రకృతిం విధాయ దశానన స్సాత్మజ బంధు మిత్రః,
నాశం గత స్త్వత్పితృబంధుభూత ఇత్యేవ మాకర్ణితవా న్భవాం శ్చ. 27½

శ్రీరాముని కపకారము చేసి దశాననుడు (రావణుడు) పుత్రమిత్ర పరివారముతోఁగూడ నశించె నని నీవు వినియుంటివి గదా!

సాక్షా న్మాధవ మేవ భూమితనయాజానిం భవా న్వేత్తు తమ్
వైరం సంత్యజ పుత్ర! రామవిభునా మైత్రీం కురు త్వం పునః,
నో చేత్తే ఽపి దశాననస్య తు గతి శ్శీఘ్రం భవిష్య త్యత
స్త్యక్త్వా తేన విరోధభావ మధునా త్వం జీవతాద్వై చిరమ్. 28½

కావున రాముని సామాన్యమానవునిగాఁ దలంపక సాక్షాచ్ఛ్రీపతినిగాఁ దెలిసికొనుము. అతనితో మాత్రము నీవు కలహింపకుము. కుమారా! నీ వతనితో మైత్రిని సంపాదించుకొనుము. లేకపోయినచో అతనితో నిగ్రహించినచో రావణుని గతియే నీకు గూడ బట్టును. కావున విరోధభావమును నీవు విడిచి చిరకాలము భూమియందు వర్ధిల్లుము.

కిం చ త్వం శ్రుణుతా ద్రహస్య మపరం జ్యోతిర్మయీ యాపరా
శక్తి స్సృష్టికరీ తథాఽవనకరీ సంహారకారి ణ్యభూత్,
లోకానాం త్వ మవేహి తాం జనకజాం రామప్రియా మాత్మజ!
త్వం తావ ద్విరమాద్య మూలనికషా దస్మాత్తు దుష్టోద్యమాత్. 29½

ఇదియునుం గాక రహస్యమును జెప్పెదను వినుము. పదునాల్గు లోకములను సృష్టించుటకును, రక్షించుటకును, లయము చేయుటకునుగూడ సమర్థురాలగు నే పరాశక్తి కలదో, ఆ పరాశక్తియే రామునిభార్య యగు సీత యని కూడఁ దెలిసికొనుము. కుమారా! సర్వనాశకర మయిన యీ యుద్యమమునుండి (రామునితో యుద్ధ ప్రయత్నమునుండి) విరమింపుము.

ఏవం తత్పరికీర్తిత శ్శతముఖః ప్రాహాత్మనో మాతరమ్
మాభైషీ స్త్వ మహం పితామహవరా న్మానం పరై ర్దుర్జయః,
యన్నామశ్రవణేన బిభ్యతి సురా శ్శక్రాదయోఽ పీదృశే
మయ్యంబ! ధ్రువ మాహ వావనిగతే స్థాతా మదగ్రే తు కః. 30½

ఇవ్విధముగా తన తల్లి బోధింపగా విని శతకంఠుడు తల్లితో నిటులఁ బలికెను. తల్లీ! నీవు స్త్రీస్వభావముచే భయపడుచుంటివి కాని భయపడకుము. నేను బ్రహ్మవలన గొప్ప వరములను బొందియుండుటచే శత్రువులకు దుర్జయుడనై యుంటిని. నా పేరు వినినమాత్రముననే దేవతలుగూడ భయపడుదురు. ఇట్టి నేను యుద్ధభూమిలో నిలబడినప్పుడు నాముందు నిలబడువా డెవ్వ డుండును?

ఇత్యుక్త్వా సాంత్వయిత్వా తాం సమేత్య చ సభాం పునః,
యుద్ధాయాఽశర సైన్యాని సజ్జీకుర్వ న్నువాస సః,
చతురంగబలం యోద్ధుం సంసిద్ధ మభవ త్తతః. 31-32

ఇట్లు చెప్పి తల్లి నోదార్చి తిరిగి సభాస్థలమునకు వచ్చి శతకంఠుడు రాక్షససైన్యములను యుద్ధమునకై సిద్ధము చేయుచుండెను. చతురంగ సైన్యమంతయు యుద్ధమున కాయత్తుడై యుండెను.

ఆశ్చర్య రామాయణే ఉత్తరకాండే తృతీయ స్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున ఉత్తరకాండమున మూడవ సర్గము సమాప్తము.



చతుర్థస్సర్గః - నాల్గవసర్గ

పశ్చా ద్విభీషణమతం త్వవలంబ్య రామో
వాతాత్మజం ప్రతి జగాద వచః కృపాళుః,
త్వత్తో౽ద్య భావ్య మవశిష్ట మువాస చైకం
తచ్చాపి కార్యమధునా భవతైవ గత్వా. 1

పిమ్మట శ్రీరామచంద్రమూర్తి విభీషణుని మతము ననుసరించి హనుమంతునితో నిటులఁ జెప్పెను. హనుమంతా! నీ వలన కార్యము లన్నియుఁ బూర్తియయ్యెను. కాని యింకొకటి నీవలనఁ గాదగినది మిగిలి యున్నది. అదికూడా నీవు వెళ్ళి చక్కబెట్టుకొని రావలయును.

అధునా శతకంఠస్య మతిః కీదృగ్విధా స్థితా,
జ్ఞాత్వా త్వం మద్వచ శ్చాపి నిగద్యోత్తర మాశు మే,
బ్రూహి భూయో మరుత్సూనో వచ్మ్యహం శ్రుణు మే వచః 2½

అది యేదనగా, నీవు శతకంఠుని సమీపమున కేగి యతని బుద్ధి యే మైనను మార్పుచెందినదో లేదో తెలిసికొని నేను జెప్పబోవు మాట లతనికిఁజెప్పి ప్రత్యుత్తరమేమి చెప్పునో వెంటనే వచ్చి నాకుఁ జెప్పుము. నేను జెప్పెడి వాక్యములను వినుము.

బ్రహ్మప్రాప్తవరం పురా రఘుపతిః కిం మాం విధాస్య త్యయమ్
గర్వం త్వీదృశ ముత్సృజేతి వదతా త్త్వద్బాంధవో రావణః,
లబ్ధ్వైవం పరమేష్ఠినో వర మథో మత్తో మృతో౽భూ న్న కిమ్
పుంసో మే మృతి రస్తి నేతి హృది తే గర్వో౽స్తి చే త్త్యజ్యతామ్. 3½

నీవు శతకంఠునితో నేనిట్లు చెప్పినటులఁ జెప్పుము. పూర్వము బ్రహ్మవలన వరములను బొందియున్న వన్ను రాముడేమి చేయగలడు? అని గర్వముతో నుంటివేమో, యాగర్వమును విడువుమని చెప్పవలెను. పూర్వము నీ బంధువగు రావణుడుకూడ బ్రహ్మవలన ననేకము లయిన వరములను బొందినవాడే

కదా? అట్టివాడు నాచేతిలో మృతి నొందలేదా? నాకుఁ బురుమునివలన మృతి లేకుండునట్లు వరము గలదని కూడ గర్వింపకుము. నావెంట నా భార్యకూడ వచ్చియున్నది. (ఆమెయే నిన్ను జంపునని భావము)

రాఘవం శరణం ప్రాప్త స్స్వయం యది శతాననః,
విస్మృత్యాఖిలదోషాం స్తే రక్షిష్యతి రఘూద్వహః,
ఇతి మద్వచనం వాచ్యం త్వయా తస్మై మరుత్సుత! 4-5

శతకంఠుడు స్వయముగ వచ్చి రాముని శరణు పొందినచో శ్రీరామచంద్రమూర్తి నీతప్పుల నన్నిటిని మరచి నిన్ను రక్షించుననికూడా నేను జెప్పినట్లు చెప్పుము.

ఇత్యుక్తో మారుతి ర్నత్వా రామచంద్రం కృతాంజలిః,
శతాస్యనగరం ప్రాప క్షణేనాంబర మాశ్రితః. 6

ఇట్లు రామచంద్రమూర్తి చెప్పగా, హనుమంతుడు కృతాంజలియై శ్రీరామునకు నమస్కరించి యచ్చటనుండి బయలుదేరి గగనమార్గముగా క్షణములో శతకంఠుని నగరమునకు వచ్చెను.

ప్రాకారా న్నవ సామీరి స్తీర్త్వాఽదృశ్య శ్శతాననమ్,
గతో భయంకరాకారం సంవర్ధ్య గతభీ స్తదా.
సంవేష్ట్య నిజవాలం తు సమాసీనో యథాసనే,
నిరీక్ష్య శతకంఠ స్తం వచనం త్వేత దుక్తవాన్. 7 - 8

హనుమంతుడు శతకంఠుని పట్టణమునకు జుట్టునున్న నవప్రాకారములను నెవ్వరికిఁ గన్పడకుండగ దాటి శతకంఠుని సమీపమునకు వచ్చి భయంకరముగ తన దేహమును బెంచి నిర్భయుడై తన వాలమును పెద్దచుట్టగా జుట్టి యా తోకచుట్టయం దాసనమున గూర్చుండినట్లు గూర్చుండెను. నిర్భయముగ నటులఁ గూర్చుండిన హనుమంతుని శతకంఠుడు చూచి యాశ్చర్యపడుచు నిటులఁ బలికెను.

శాఖామృగాధమ త్వం తు ప్రాకారాం స్తీర్త్వా న్కథం
కథ మత్రాగతోఽసి త్వం ప్రవిష్టోఽపి భవా న్కథమ్
నిర్భయ స్థిృతవా న్మేఽగ్రే మమాశ్చర్యం భవ త్యలమ్
కేన సంప్రేషితోఽత్ర త్వం సమాగా స్తవ నామ కిమ్. 9-10

ఓరీ వానరాధమా! నీవు తొమ్మిది ప్రాకారముల నెట్లు దాటగలిగితివి? ఇచ్చటికి నెట్లు రాగలిగితివి? లోపలికిఁ బ్రవేశించినను నాముందు నిర్భయముగ నెట్లుంటివి? ఇదంతయు జూడ నా కాశ్చర్యముగా నున్నది. నీవెవ్వడు పంపగా నిచటకు వచ్చితివి? నీ పేరేమి? (అని శతకంఠుడు హనుమంతు నడిగెను)

ఇత్యుక్తో మరుదాత్మజో ఽవద దిదం వాక్యం శతాస్యం ప్రతి
త్వం జానాసి న కిం రఘూత్తమ మహో పఙ్క్త్యాస్యసంహారకమ్,
దూతో ఽహం రఘునందనస్య తు మరుత్సూను ర్హనూమానహమ్
నూనం బోధయితుం తవా ఽద్య సుమతిం తత్ప్రేషితో ఽత్రాగతః. 11

పై విధముగ శతకంఠునిచే నడుగబడి హనుమంతు డీ క్రింది విధముగ వానితోఁ జెప్పదొడగెను. శతకంఠా? రావణుని సంహరించిన శ్రీరామచంద్రమూర్తిని నీవెరుగవా? శ్రీరామచంద్రుని దూతను నేను. మఱియు, వాయుపుత్త్రుడను, హనుమంతుడను పేరుగలవాడను. ఆ రామచంద్రమూర్తి నీకు బుద్ధిచెప్పుమని నీ కడకు నన్నుఁ బంపెను.

శ్రీరామ స్సహ సీతయా వనచరై స్సాకం సమాగా దిహ
ప్రాణైః కంఠగతై రపి ధ్రువ మముం త్వాం న త్యజే ద్రాఘవః,
రామం విష్ణ్వవతార మాదిరహితం నిత్యం జగద్రక్షకం,
జ్ఞాత్వా త్వం కుమతిం విసృజ్య శరణం ప్రాప్నో త్వరం తం భవాన్. 12

శ్రీ రామచంద్రమూర్తి సీతాలక్ష్మణాదులతోడను వానరులతోడను గూడి యిచటకు వచ్చియున్నాడు. ప్రాణములతో నిన్ను రామచంద్రమూర్తి విడిచిపెట్టడు. రామచంద్రమూర్తి యన సాక్షాద్విష్ణ్వంశ సంభూతుడును, ఆదిపురుషుడును, జగద్రక్షకుడును, నాశరహితుడు నని నీవు తెలిసికొని కుబుద్ధిని విడిచి బ్రతుకదలచితివేని వెంటనే రాముని శరణు పొందుము.

శ్రుత్వా తద్వచనం క్రుద్ధ శ్శతాస్య స్త ముువాచ సః
భవా నల్పం కథం స్తౌతి మదగ్రే వానరాధమ!,
రామో యది మహావిష్ణు స్సాకేతే సంస్థితో ధ్రువం
కిమర్థం మాం న హతవాన్ కి మత్రా ఽగతికారణమ్. 13-14

హనుమంతుని మాటలు విని శతకంతు డతిక్రుద్ధుడై యతనితో నిటులఁ బలికెను. ఓరీ వానరా! నాముందొక యల్పమానవుని నెట్లు స్తుతించుచుంటివి? నీవు చెప్పెడి రాముడు మహావిష్ణువేయైన పక్షమున తన యయోధ్యాపట్టణముననే యుండి నన్నేందుకుఁ జంపలేదు? ఇచ్చటకు వచ్చుటకుఁ గారణమే యుండదు.

ఇత్యుక్తో మారుతిః ప్రాహ శతకంఠ మిదం వచః,
శతకంఠ! దశాస్యోఽపి యథా త్వం రాఘవం పునః,
సందూష్య నాశం గతవాన్ తథైవ త్వం భవిష్యసి. 15½

ఇట్లు శతకంతుడు పలుకగా, హనుమంతుడు తిరిగి వానితో నిట్లు చెప్పెను. శతకంఠా! నీవలెనే పూర్వము దశాననుడుకూడ రాముని దూషించి సమూలముగా నశించెను. ఆ విధముననే నీవును తొందరగనే నాశన మగుదువు.

వరోఽస్తి బ్రహ్మణో భీ ర్మే నేతి వాచ్యం త్వయా న చ,
వర స్తస్య రఘూత్తంసం ప్రతిబధ్నాతి తం న హి,
యత్పాదకమలద్వంద్వసేవకః పద్మభూ స్తు యః. 16 - 17

నాకు బ్రహ్మయిచ్చిన వరమున్నది. నాకేమి భయము లేదని యనకుము. బ్రహ్మవరము శ్రీరాముని ప్రతిబంధింపదు. ఏల ననగా, ఏ బ్రహ్మ నీకు వరముల నిచ్చెనో, ఆబ్రహ్మ శ్రీరాముని పాదకమలములను నిత్యము సేవించువాడు కదా! (అందుచే బ్రహ్మవరము శ్రీరాముని కడ్డుపడదు.)

సారం వచ్మి శతాస్య! తే హితకరం శ్రావ్యం మదీయం వచః
తస్మా త్త్వం చిరజీవిత స్తు భవితాస్యేవాన్యథా నో ధ్రువమ్,
శ్రీరామప్రభుపాదమూల మధునైవాగచ్ఛతా ద్వైభవాన్
యాసి త్వం శరణం తు చే ద్రఘుపతిం జీవిష్యసి త్వం చిరమ్. 18

శతకంఠా! నీకు మేలు గలుగజేయు సారాంశమును జెప్పెదను. నా మాట వినుము. నా మాట వినినచో నీవు చిరకాలము బ్రతుక గలవు. వినకపోయినచో వెంటనే నీకు మృత్యువు తప్పదు. నీకిపుడు చేయవలసిన పని యేమనినచో, రామచంద్రుని పాదములకడకు బొమ్ము. వెళ్లినమాత్రమునఁ బ్రయోజనము లేదు. అయనను శరణు బొందుము. అప్పుడు నీవు కొంతకాలము బ్రతుకగలవు.

అన్యథా గోద్విజాదీనాం పీడనా త్ఫల ముత్థితమ్,
సద్యో భోక్ష్యసి రే మూఢ మాగమ స్త్వం వృథా మృతిమ్. 19

నేను జెప్పినట్లు నీవు చేయకపోతివేని పూర్వము నీవు చేయించిన గోహింస మునిహింస మొదలగు హింసాకృత్యముల ఫలమును వెంటనే యిపుడనుభవించెదవు. మూఢా! వ్యర్థముగా మృతి నొందకుము.

శ్రుత్వా త ద్వచనం క్రుద్ధ శ్శతాస్యస్త మువాచ సః,
అకృత్వాఽత్ర ప్రలాపం త్వం దూరతో గచ్ఛ వానర!
నోచే త్త్వాం ముష్టినైకేన హనిష్యామి ద్రుతం కపే! 20½

హనుమంతుని మాటలను విని శతకంతుడు మిక్కిలి యాగ్రహము గలవాడై హనుమంతునితో నిటులఁ బలికెను. ఓరీ! యిచ్చట నతిప్రలాపము చేయక, నీవు దూరముగఁ బొమ్ము; లేని యెడల నిన్నొక పిడికిలిపోటుతో వెంటనే చంపివేయుదును.

ఇత్యుక్తః పవనాత్మజో నిజతనుం సంవర్ధ్య శైలాకృతిమ్
రక్షోఽధీశ శిరోవిభూషణ మరం త్వాకృష్య హస్తేన సః,
సంతాడ్యాఽథ తలేన మూర్ధని తత స్తస్యోరసి క్రుద్ధవాన్
ఏకేన దృఢముష్టినా నిహతవాం స్తం మూర్ఛితం చాకరోత్. 21½

ఇట్లు శతకంతుడు పలుకుటతోడనే హనుమంతుడు తనదేహము నింకను గొప్పగఁ బెంచి శతకంతుని శిరోభూషణమగు కిరీటమును చేతిలో లాగి క్రింద పడవేసి వానితలల మీద నొక దెబ్బ కొట్టి యింకను కోపము నాపుకొనలేక యొకపిడికిలితో వాని వక్షస్థలమునఁ బొడిచి వానిని మూర్ఛితునిగాఁ జేసెను.

నాసాపుటేభ్య స్సర్వేభ్య స్సుస్రావ రుధిరం బహు,
గృహీత్వా తత్కిరీటం తు చూర్ణీకృత్య తదాసనమ్.
శతాస్యానుచరాం శ్చాపి వాలే నైవతు కాంశ్చన,
నిహత్య రామనికటం ద్రుత మేత్య ప్రణమ్య తమ్.
శతాస్యస్య కిరీటం తత్పాదమూలే సమర్ప్య చ,
గతం తత్రాఖిలం ప్రాహ రామచంద్రాయ మారుతిః. 22-24½

అప్పుడు శతకంతుని నాసారంధ్రములనుండి రక్తము స్రవింపసాగెను. హనుమంతుడును క్రిందపడవేసిన రత్నకిరీటమును జేతితోఁ దీసికొని శతకంతుని

సింహాసనమును నుగ్గునుగ్గుగఁ జేసి తన కడ్డము వచ్చిన శతకంఠుని యనుచరులను తోకతోనే చితుకగొట్టి క్షణములో రామచంద్రుని సమీపమునకు వచ్చి నమస్కరించి శతకంఠుని కిరీటమును రామపాదములందర్పించి జరిగిన వృత్తాంతము నంతను రామచంద్రమూర్తికిఁ జెప్పెను.

కించైవ మాహ సామీరి స్సీతాపతి మరిందమమ్,
రామచంద్ర! కృపాసాంద్ర! సామ్నా లాభో ఽస్తి నాత్ర తత్,
దండోపాయః ప్రయోక్తవ్య స్సమరాయాఖిలా న్ధనాన్
ప్రేరయాద్య మహావీరా నిత్యుక్తో ఽంగీచకార సః. 25 - 26½

మఱియు హనుమంతుడు శత్రుంజయు డగు రామచంద్రమూర్తితో నిటులఁ జెప్పెను. రామచంద్రా! దయాసాంద్రా! సామముచేఁ జక్కబడు నేమో యని తలచితివి. కాని శతకంఠుని విషయమై సామోపాయము లాభము లేదు. దండోపాయమునే ప్రయోగింపవలయును. కావున మహావీరు లగు సమస్తవానరులను సామంతరాజులను యుద్ధమునకై ప్రేరేపింపవలయు నని చెప్పగా, రామచంద్రమూర్తియును తథాస్తని యంగీకరించెను.

తత్ర సంమూర్ఛితః పశ్చా దాశరో ఽపి క్రమా త్తతః,
సముత్థాయ నిజం రత్నసింహాసన మపి క్షితౌ,
చూర్ణీకృతం నిరీక్ష్యాథ కిరీట మనిరీక్ష్య చ,
నిష్పిష్టోరస్స్థలః ఖిన్నః ప్రాహైవం దనుజాం స్తదా. 27 - 28½

అచ్చట శతకంఠుడును మూర్ఛనుండి కొంచెము తప్పరిల్లి, లేచి యిటు నటు చూచి నేలమీద ముక్కముక్కలుగ విరుగఁగొట్టబడి యున్న తన రత్నసింహాసనమును జూచియు,తన కిరీటము కన్పడనందున తన వక్షః స్థలము పిండిపిండి యగుటచేతను, మనస్సులో నెక్కువగ ఖేదపడి చేయునది లేక యచట నున్న రక్కసులతో నిటులఁ బలికెను.

యః కశ్చి త్కపి రాగత్య కర్మైతాదృ క్చకార హా,
తస్మి న్నవసరే యూయం సంస్థితాః కుత్ర రాక్షసాః.
గ్రహీతుం కపి మల్పం వా భవంతో శక్తతాం గతాః,
మహాబలైః కోటిభి స్తు వానరై స్సమరం కథమ్.
విధాతుం శక్నువం త్యస్మా ద్వాపరో మమ జాయతే,
ఇత్యుక్తా రాక్షసాః ప్రాహు శ్శతానన మిదం వచః. 29 - 31½

ఓ రక్కసులారా! యెవ్వడో యొక వానరుడు వచ్చి యింత పనిచేసి పోవుచుండ నా సమయమున మీరందఱు నెచ్చట నుండితిరి? ఒక కోతినిఁ బట్టుకొని చావ చితుకకొట్టుట కశక్తులయిన మీరలు మహాబలశాలు రగు కోట్లకొలది వానరులతో నేమి యుద్ధము చేయగలరు? నాకు సందియముగానే యున్నది అని శతకంఠుడు పలుకగా, రక్కసు లిట్లు శతకంఠునితోఁ బలికిరి.

వివాదః ప్రాయశ స్తుల్యైః కృత శ్చే చ్ఛోభతే తదా,
ఇతి మత్వా వయం తూష్ణీం స్థితా స్సర్వే శతానన.
ఇదానీ మనుజానీహి విధాతుం సమరం తు నః,
ఇత్యుక్తో రాక్షసైః హృష్ట శ్చతాస్యోపి ముదం గతః.
భావికర్మానుసారేణ యోద్ధు మాజ్ఞాం దదౌ తదా. 32 - 34

మహాప్రభూ! మే మాకోతిని బట్టుకొని చావచితుకకొట్ట లేక యుపేక్షింప లేదు. ఇక నేమనగా, వివాదము సమానులతోఁ బెట్టుకొనినచో నది శోభించును. కాని యీ యల్పవానరునితో వివాద మేమిటి యని యుపేక్షించితిమి. నీకు సందియ ముండినచో నిప్పుడు మాకు యుద్ధమునకై యనుజ్ఞ నిమ్ము. క్షణములో నందఱిని నాశనము చేసి వచ్చెద మనగా, శతకంఠుడును సంతసమంది భావికర్మానుసారముగ యుద్ధమునకై రక్కసుల కనుజ్ఞ నిచ్చెను.

ఆశ్చర్యరామాయణే ఉత్తరకాండే చతుర్థస్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున ఉత్తరకాండమున నాల్గవసర్గము సమాప్తము.



పంచమస్సర్గః - పంచమసర్గ

శ్రీరామచంద్రానుమతేః ప్లవంగమాః
వైభీషణా రాత్రిచరా నృపా స్తతః,
శ్రీరామచంద్ర ప్రభవే జయోఽస్త్వితి
సంకీర్తయంత స్సమరాయ నిర్యయుః. 1

శ్రీరామచంద్రుని యనుమతిమీద వానరులును విభీషణుని సంబంధికులగు రాక్షసులును, సామంతరాజులును రామచంద్ర మహాప్రభువునకు జయధ్వనులు చేయుచు యుద్ధమునకై బయలుదేరిరి.

కేచి న్మహీరుహాన్కేచి చ్ఛిలాశ్చ మహతీ స్తదా,
కేచి త్పరశ్వథా న్కేచి ద్భిండివాలాం శ్చ తోమరాన్.
నానాప్రహరణాన్యన్యే ధృత్వా సద్యోవినిర్గతాః,
సింహనాదాన్ప్రకుర్వాణా న్యరుంధ న్నగరీం పునః. 2-3

కొందఱు చెట్లను ధరించియు, మఱికొందఱు గొప్పబండలను ధరించియు, కొందఱు గండ్రగొడ్డళ్లను, మఱికొందఱు భిండివాలములను నాయుధములను, కొందఱు తోమరములను నాయుధములను, మఱికొందఱు నానావిధములయిన యాయుధములను ధరించి సింహనాదములను జేయుచు శతకంఠుని రాజధాని యగు మాయాపురమును జుట్టడించిరి.

తేషాం కోలాహలం శ్రుత్వా కాలకేయాదిరాక్షసాః,
చోదితా శ్శతకంఠేన చతురంగబలై ర్యుతాః,
శస్త్రాస్త్రజాలసహితా స్సమరం కర్తు మాగతాః. 4½

వారల కోలాహలమును విని శతకంఠుని పురమునకు రక్షకులుగా నున్న కాలకేయాది రాక్షసులు శతకంఠునిచేఁ బ్రేరేపింపబడిన వారలయి చతురంగ సైన్యములతోడను శస్త్రాస్త్రములతోడను గూడి యుద్ధమునకు వచ్చిరి.

ఏవం రాత్రిచరా స్సర్వే ద్వారేభ్యః క్రోధమూర్ఛితాః,
వినిర్గితా భిండివాలై శ్శూలై శ్చాపి పరశ్వధైః.
శతఘ్నీభి స్తథా కుంతై శ్శక్తిభి స్సహితా రణే,
శాఖామృగా న్నిజఘ్ను స్తే మహాకాయా మహాబలాః. 5-6½

ఇవ్విధముగా మహాబలశాలు రగు కాలకేయాది రక్కసు లందఱును పురద్వారములనుండి మహాక్రోధముతో బయలుదేరి వానరులమీదను గలియబడి భిండివాలములు, శూలములు, గండ్రగొడ్డళ్ళు, శతఘ్నులు, బల్లెములు శక్తియను నాయుధములు మొదలగు పరికరములతో వానరులను హతము చేయుచుండిరి.

నిశాచరాం స్తథా జఘ్నుః ప్లవంగాశ్చ మహాబలాః,
మహీరుహైః పర్వతాగ్రై ర్ముష్టిభిః కరతాడనైః,
ఏవం పరస్పరం చక్రు ర్యుద్ధం వానరరాక్షసాః. 7-8

మహాబలశాలురగు వానరులు సైతము వెనుదీయక వృక్షములతోను పర్వతశిఖరములతోను రక్కసులను బాది హతమ్ము బు చేయుచుండిరి. మఱికొందరు వానరులు పిడికిలిపోట్లతో రక్కసులను గూల్చుచుండిరి. మఱికొందఱు వానరులు చేతులతో బాది రక్కసులను రూపుమాపుచుండిరి. ఇవ్విధముగా వానరులును రక్కసులును పరస్పరము యుద్ధము చేయుచుండిరి.

అంగదాది ప్లవంగాం స్తా న్కాలకేయో మహాబలః,
చతురంగబలై ర్యుక్త స్తీక్ష్ణై ర్నానావిధైశ్శరైః,
సంతాడ్య సింహనాదం తు చకార పరమాస్త్రవిత్. 8½

కాలకేయుడు చతురంగబలముతో గూడి అంగదుడు మొదలగు వారిమీదను తీక్ష్ణము లయిన బాణములను బ్రయోగించి బాణములతో గొట్టి సింహనాదమును జేసెను.

అథ తద్విక్రమం సోఢు మశక్తో వాయునందనః,
గత్వా ద్రుతం సముత్పాట్య భూరుహం త్వేక ముత్తమమ్.
తేన తం తాడయామాస జయశబ్దముదీరయన్,
తదాఘాతాదాశరో ఽపి మమార పతితో భువి. 10-11½

పిమ్మట అంగదుడు కాలకేయుని పరాక్రమమును సహింపలేక వెంటనే వెళ్లి యొక గొప్ప చెట్టును బెకలించి తెచ్చి దానితో వానిని జావ జితుకఁగొట్టెను. శ్రీరామచంద్ర మహారాజునకు 'జై' యని జయశబ్దమును జేయుచుండెను. అంగదునిచే గొట్టబడి కాలకేయుడు భూమిపైఁబడి మృతినొందెను.

తదీయానుచరా స్సర్వే వాయుపుత్రేణ తాడితాః,
వాలేన నిహతాః కేచి ద్ధతశేషాః ప్రదుద్రువుః. 12½

కాలకేయుని యనుచరులను హనుమంతుడు తనతోక మడతబెట్టి దానితో గొట్టగా వారలందరు మృతి నొందిరి. చావగా మిగిలిన వారలు నలుదిశలకుఁ బారిపోయిరి.

తలైః కేచి ద్ధతాః కేచి న్ముష్టిభి ర్జానుభిః పరే,
వృక్షై రన్యే హతాః కేచిత్ వానరై రాశరా హతాః. 13½

శతకంఠునిచేఁ బంపబడిన రక్కసులలో గొందరు వానరులు చేత్రి చఱపులతోనె మడియజేసిరి. కొందఱిని పిడికిలిపోట్లతో హతము చేసిరి. మఱికొందఱిని మోకాళ్ళపోట్లతో జంపిరి. కొందఱినిఁ జెట్లతో బాది నుగ్గుజేసిరి. ఇవ్విధముగా వానరులు రక్కసుల నందఱిని హతముచేసిరి.

శతకంఠో உపి నిహతా న్రాక్షసాన్బలినో உఖిలాన్,
ఆకర్ణ్య పరమోదగ్ర మాగ్రహం మానసే వహన్.
సాక్షా ద్రుద్ర ఇవాఖిలః కరైర్ధృత్వా ధనూం ష్యరం,
పార్శ్వే శరవ్యా న్నిక్షిప్య చతురంగబలై ర్యుతః.
సమరావని మగాత్తం నిరీక్ష్య రఘునందనః,
విస్మయం గతవానాసీ ద్భీకరాకారసంయుతమ్. 14-15-16

మహాబలశాలు రగు రక్కకసుల నందఱిని వానరులు చంపినట్లు శతకంఠుడు విని గొప్ప యాగ్రహము గలవాడై సాక్షాత్ప్రళయకాల రుద్రునివలె మండిపడుచు నూరుచేతులతో ధనుస్సులను దీసికొని యమ్ముల పొదులను ప్రక్కను గట్టుకొని చతురంగ బలములతో గూడి యుద్ధభూమికి వచ్చెను. ఇట్లు యుద్ధభూమికి వచ్చుచున్న భీకరాకారము గల శతకంఠుని రామచంద్రమూర్తి చూచి యాశ్చర్యపడెను.

కథ మేతం వధిష్యామి శతాస్య మితి మానసే
క్షణం విచిన్త్య రామోఽపి దదర్శ పవనాత్మజమ్. 17½

రామచంద్రమూర్తి నూరుతలలు, రెండువందల చేతులు కల వికృతాకారముతో నున్న యాశతకంఠుని వధించుట యెట్లని కొంచెము మనమున విచారించి పిదప హనుమంతుని వంక జూచెను.

హనూమా నాశయం తస్య విదిత్వా ప్రాహ సాంజలిః,
స్వామి న్నల్పో నిశాటోఽయం కియా న్మమ భుజద్వయే,
ఉపవిశ్య భవా న్యుద్ధం తేన కృత్వాఽఽశు మారయేత్. 18-19

హనుమంతుడు రామచంద్రమూర్తి యభిప్రాయమును దెలిసికొని చేతులు జోడించి శ్రీరామునితో నిటులఁ బలికెను. స్వామి! ఈ యల్పరాక్షసుని విషయమయి నీ కింత యాలోచన మేల? నా భుజములమీదను గూర్చొని వానితో యుద్ధము చేసి వెంటనే వానిని జంపుము.

ఇత్యుక్త్వా హనుమాన్సద్య స్స్వదేహం త్వభ్యవర్ధయత్,
సూర్యాచంద్రమసౌ తస్య శిరః పుష్పే యథా స్థితౌ,
ధూమకేతు రివాకాశే తస్య వాలోఽ ప్యరాజత 20½

ఇట్లు చెప్పి హనుమంతుడు తన దేహమును బెంపుజేసెను. ఇట్లు వృద్ధి నొందిన హనుమంతుని శిరమునకు సూర్యచంద్రులు పుష్పముల వలె నుండిరి. హనుమంతుని తోక యాకసమున ధూమ కేతువువలె నొప్పుచుండెను.

సింహనాదం ప్రకుర్వాణ శ్శతకంఠ ముజాచ సః,
శతకంఠ! పరం శుంఠ! త్వా మహం యమసన్నిధేః.
అతిథిం ప్రేషయా మ్యద్య పశ్య మే విక్రమం త్వితి,
ఉదీర్య ముష్టినా తస్య నిష్పిష్టం కృతవా నురః. 22½

పిదప యుద్ధభూమికి వచ్చియున్న శతకంఠుని జూచి హనుమంతు డివ్విధముగఁ బలికెను. ఓరి శతకంఠా! పరమశుంఠా! ని న్నిప్పుడే యముని కతిథినిగాఁ బంపెదను. నాపరాక్రమమును జూడుము అని చెప్పుచుఁ దనదృఢముష్టితో పిడికిలితో వాని వక్షస్స్థలమున గట్టిగ నొకపోటు పొడిచెను. ఆ పిడికిలిపోటుతో శతకంఠుని యురము నుగ్గునుగ్గయ్యెను.

తేన నాసాపుటేభ్యశ్చ ముఖేభ్యశ్చ విశేషతః,
వమ న్రుధిరసంపాతం పపాత భువి మూర్ఛితః.
క్షణేనైవ పున స్సోఽపి సముత్థాయ శతాననః,
ద్విగుణీకృతరోషస్స న్ధృత్వా శూలం హనూమతః,
ముఖే చిక్షేప సామీరి ర్నచచాల తతో మహాన్. 23 - 25

ఆ పిడికిలి పోటుచే ముక్కులవెంటను నోటివెంటను గూడ శతకంఠుడు రక్తమును వెడలగ్రక్కుచు భూమిపై మూర్ఛితుడై పడెను. కాని క్షణములోనే తిరిగి శతకంఠుడు మూర్ఛనుండి తెప్పరిలి లేచి రెట్టింపు రోషము గలవాడయి శూలము చేతపట్టికొని హనుమంతుని ముఖముమీద విసరివేసెను. కాని హనుమంతు డెంత మాత్రము చలింపకపోయెను.

తతోఽకుంతక్రుధా యుక్తః కరవాలం శతాననః,
పరిగృహ్య మరుత్సూనో స్తేన చిచ్ఛేద వై శిరః.
తతో మూర్ఛాం గతః కించి త్పునశ్చైతన్య మాప్తవాన్,
ధ్యాత్వా రామం క్షణం చిత్తే తత స్స్వాస్థ్యం గతః పునః.
ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదాం,
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్.
ఆపదుద్ధారకస్తోత్రం పఠిత్వైవం తతోభృశం,
మహాబలయుత శ్శీఘ్రం సముత్ప్లుత్య నభః పునః.
శతాననశిర స్స్వాశు పపాత శతకంధరః
తేన భూమ్యాం పపాతాశు ఛిన్నపక్షాద్రివ ద్భువి. 26-30

పిమ్మట శతకంఠుడు తీవ్రమయిన క్రోధము గలవాడై కరవాలమును (కత్తిని) చేతఁబట్టి యా కత్తితో హనుమంతుని శిరముమీదను గొట్టగా, హనుమంతుడు శిరస్సుపై తెగినందున కొంతమూర్ఛనొంది తిరిగి వెంటనే చైతన్యము గలవాడై రామచంద్రమూర్తిని క్షణకాలము మనమునందు ధ్యానించి స్వస్థత నొందినవాడై యాపదుద్ధారకస్తోత్రమును నీవిధముగఁబఠించెను. (ఏమన?) సకలమయిన యాపదలను దొలగించువాడును, సకల సంపదల నొసగువాడును, లోకాభిరాముడునగు శ్రీరామునకు నా నమస్కారము" అనియెడి స్తోత్రమును బఠించి యట్లు పఠించుటచే దిరిగి మహాబల పరాక్రమశాలియై శీఘ్రముగ

గగనమున కెగిరి శతకంఠుని శిరములమీదికి దుమికెను. ఆదెబ్బకు తాళజాలక నఱుకబడిన తెక్కలు గల పర్వతము భూమిపైఁ గూలినట్లు శతకంఠుడు కూలెను.

పశ్చా న్మారుతనందనోఽపి నితరాం ముష్టిప్రహారై స్తథా
పాదాభ్యాంచ తలై శ్చతానన మలం నిష్పిష్టదేహం పునః,
కుర్వన్వక్షసి సంస్థిత స్తదను సోఽప్యుత్థాయ ధృత్వా గదాం
సంతాడ్యాశుతయా సమీరణసుతం చోచ్చై ర్ననాదాశరః. 31

పిదప హనుమంతుడు నంతటితో వదలక క్రిందఁబడిన శతకంఠునిఁ బిడికిలి పోట్టుతోను, కాలి తన్నులతోను, చేతిచఱపులతోను, క్షుణ్ణము చేయుచు వాని ఱొమ్ము మీద నెక్కి త్రొక్కుచుండెను. కాని శతకంఠుడు హనుమంతుని దెబ్బలను లక్ష్యముచేయక వెంటనే లేచి గదను దీసికొని యా గదతో హనుమంతుని గట్టిగాఁ గొట్టి సింహనాదము చేసెను.

తదదాఘాతతో భూమ్యాం పతితో మూర్ఛితస్తదా,
పపాత పావని స్సద్యో రామచంద్రో దదర్శ తమ్.
నిరీక్ష్య క్రోధతామ్రాక్ష స్త్వాకర్ణాంతం నిజం ధనుః,
సగుణం చ చకర్షాథ రాఘవ స్తన్నినాదతః.

దిశః ప్రతినదంతిస్మ సముద్రా స్సప్త ఘూర్ణితాః,
కించ రాత్రించరాణాం తు భిన్నాని హృదయా న్యలమ్. 32-34

ఆ గదాఘాతముచే హనుమంతుడు మూర్ఛితుడై భూమిపై బడగా, సమీపములో నున్న రామచంద్రమూర్తి క్రింద బడిన హనుమంతుని జూచి మిక్కిలి క్రోధముచే గన్ను లెఱ్ఱచేసి ధనుస్సు నాకర్ణాంతము లాగి ధనుష్టంకారము చేసెను. (ధనువునందలి నారిత్రాడు నాకర్ణాంతము లాగెను). ఆ చప్పుడుకు దిక్కు లన్నియు ప్రతిధ్వని చేసినవి. సముద్రములు ఘూర్ణిల్లెను. రక్కసుల గుండె లవిసెను.

ఏవం గుణధ్వనిం కృత్వా బాణవర్షం వవర్ష సః,
శతకంఠోఽట్టహాసం తు కుర్వ న్నాహ రఘూత్తమమ్.
త్రిమూర్తి ష్వాగతే ష్వైక్యా న్నమే భీ రస్తి రాఘవ!
ఏవం స్థితే రామచంద్ర త్వం కియా న్మేఽగ్రతో ధ్రువమ్.
చిరా న్నృపలలాపేక్షా మమాస్తి సఫలా భవేత్,
అద్యైవ భక్షయిష్యామి రాఘవ! త్వాం న సంశయః. 35-37

పిదప రామచంద్రమూర్తి శతకంతుని మీదను బాణవర్షమును వర్షించుచుండగా,శతకంతుడు శ్రీరామునితో నిట్టట్టహాసము చేయుచుఁ బలికెను. ఓ రామా! నీ వొక్కడవే కాదు. త్రిమూర్తు లేకమయి వచ్చినను నాకేమాత్రము భయము లేదు. ఇట్లుండ నీవు నాముందెంత? చిరకాలమునుండి నరమాంసము భక్షింపవలయు నని నా కపేక్ష గలదు. నేటికి సఫల మయ్యెను. ఇప్పుడే నిన్ను భక్షించెదనని శతకంతుడు పలికెను.

ఇత్యుక్త్వా శతచాపాని ధృత్వా తేషు శరాన్క్రమాత్,
సంధాయ ప్రయుయోజాశు రామే పుంఖానుపుంఖతః. 38

ఇట్లు పలుకుచు శతకంతుడు నూరుచేతులతో నూరు ధనుస్సులను ధరించి వానియందుఁ గ్రమముగా బాణములను సంధించి పుంఖాను పుంఖములుగా రామునిమీద నా బాణములను విడుచుచుండెను.

రామచంద్రోఽ ప్యమర్షేణ శరవర్షే శతాననమ్,
నిమగ్న మకరో దేవం శ్రీ రాఘవశతాననౌ.
యథా మృగేంద్రౌ యుధ్యంతౌ మేరుమందరపర్వతౌ,
యథాతథా ప్రదృష్టౌ ద్వౌ సంగరేఽమిత విక్రమౌ. 39 - 40

రామచంద్రమూర్తియును శతకంతుని మీద శరపరంపరలను బ్రయోగించుచుండెను. శ్రీరాముడును శతకంతుడను వీర లిరువురును పోరాడు చుండ రెండు సింహములు పోరాడుచున్నట్లును, మేరుమందరపర్వతములు రెండును పోరాడుచున్నట్లును గన్పడుచుండిరి.

ప్రయుక్తే శతకంతేన దైవతాస్త్రేతు రాఘవః,
తదస్త్రేణైవ తచ్చా స్త్ర ముపశాంతం చకార సః.
గాంధర్వాస్త్రం శతాస్యేన ప్రయుక్తం రాఘవః పునః,
అస్త్రేణ బ్రహ్మశీర్షేణ వ్యనివారయ దాశు సః. 41-42

పిదప శతకంతుడు దైవతాస్త్రమును బ్రయోగింపగా రామచంద్రమూర్తి యాదైవతాస్త్రముచేతనే దాని నుపశమింపజేసెను. పిమ్మట శతకంతుడు గాంధర్వాస్త్రమును బ్రయోగింపగా, బ్రహ్మశిరోనామక మయిన యస్త్రముచే రామచంద్రమూర్తి దానిని మరలించెను.

ప్రయుక్తే రాక్షసాస్త్రే తు శతకంఠేన తత్పునః,
వైష్ణవాస్త్రేణ చిచ్ఛేద రాఘవః పరమాస్త్రవిత్. 43

పిమ్మట శతకంఠుడు రాక్షసాస్త్రమును బ్రయోగింప సకలాస్త్రవిదుడైన రామచంద్రమూర్తి వైష్ణవాస్త్రముచే దానినిఁ దుత్తునియలు చేసెను.

నాగాస్త్రే శతకంధరేణ తు తత స్స్వస్మి న్ప్రయుక్తేసతి
శ్రీరామో గరుడాస్త్రత స్తదపి తచ్ఛాంతం చకారాశు సః,
తత్యాజాశు శతాననోపరి తతో రామోఽనలాస్త్రం పున
శ్చిచ్ఛేదాశు శతాననోఽపి మహతా తద్వారుణాస్త్రేణ సః. 44

పిమ్మట శతకంఠుడు నాగాస్త్రమును బ్రయోగింపగా, శ్రీరామచంద్రమూర్తి గారుడాస్త్రముచే దానిని శాంతింపజేసెను. పిదప వెంటనే శతకంఠునిమీద రామచంద్రమూర్తి యాగ్నేయాస్త్రమును బ్రయోగింపగా శతకంఠుడును గొప్పదయిన వారుణాస్త్రముచే దానిని శాంతింపఁజేసెను.

హ్యా చ్ఛతానన శ్శూలం త్యక్త్వా న్రాఘవోపరి,
ఘంటారవాభిధాం శక్తి మింద్రదత్తాం రఘూద్వహః,
ప్రయుజ్య తద్ద్రుతం మధ్యే తయైవ వ్యనివారయత్. 45 ½

పిమ్మట శతకంఠుడు శూలమును రామచంద్రమూర్తిమీదికి విసరగా, రామచంద్రమూర్తి పూర్వము తన కింద్రు డిచ్చిన ఘంటారవ మనుశక్తినిఁ బ్రయోగించి శూలమును మధ్యయందే నివారింపఁజేసెను.

తత శ్శతాననః క్రుద్ధ శ్శరవర్షై రఘూద్వహమ్,
నిమగ్నమకరో న్మధ్యే రాఘవో నిశితైశ్శరైః.
చిచ్ఛేద తచ్ఛరాసారా న్పావనిస్తు తదంతరే,
సుగ్రీవాద్యైః కపిశ్రేష్ఠై ర్విచార్య బహుధా తతః.
శతాస్యనగరీం సర్వాం వానరై స్సహితో గతః,
అద్రిభి ర్భూరుహై శ్చాపి వినాశ మనయ త్క్షణే.
తథాఽపి తత్పురీ సద్యః పూర్వవ త్సంస్థితాఽభవత్,
నిరీక్ష్య వానరా స్సర్వే శోభమానాం పురేవ తామ్.
విస్మితా స్సముపే త్యాశు రామ మూచు ర్గతం పునః. 46-50

పిమ్మట శతకంతుడు మిక్కిలి క్రుద్ధుడై రామచంద్రమూర్తిని శరవర్షమున ముంచివేసెను. రామచంద్రమూర్తియు వానిచేఁ బ్రయోగింపబడిన శరపరంపరలను మధ్యమధ్యనే తన బాణములచే, దుత్తునియలు చేయుచుండెను. ఈ లోపల హనుమంతుడు సుగ్రీవుడు మొదలగువారితో సంప్రదించి వానరవీరులతో వెళ్ళి శతకంతుని నివాసమగు ప్రతాపలంకనంతను కొండలతో చెట్లతో రాళ్ళతో నింపి రూపుమాపెను. కాని వెంటనే యా పట్టణము పూర్వమువలె నుండెను. వానరు లా యద్భుతమును జూచి విస్మితులయి వచ్చి రామునితో జెప్పిరి.

సౌమిత్రిప్రముఖా స్సర్వే శతాస్యేన సమంతతః,
శరాసారం తు వర్షంత స్సమరం చక్రు రద్భుతమ్. 51

పిమ్మట లక్ష్మణుడు మొదలగు వారలు శతకంతునితో యుద్ధము చేయుచు శరవర్షమును వానిమీద వర్షించుచుండిరి.

సర్వై రపి ప్రయుక్తాం శ్చ శరా నేక శ్శతాననః,
శరైస్తు కోటిభి ర్మధ్యే చిచ్ఛే దామితవిక్రమః. 52

శతకంతుడు వారలందరు కలిసి తనమీద బ్రయోగించిన బాణముల నన్నింటిని మధ్యమధ్యనే కోట్లకొలది బాణములను బ్రయోగించి భేదించి వైచెను.

కిం చ లక్ష్మణశత్రుఘ్నభరతాదీన్ శతాననః
వికలా నకరో త్సద్య శ్శరై ర్నానావిధై ర్యుధి 53

ఇదియునుం గాక శతకంతుడు లక్ష్మణభరతశత్రుఘ్నులను బలువిధములయిన బాణములచే వ్యాకులత నొందించెను.

సస్మార రామచంద్రోఽథ పుష్పకం తత్‌క్షణే పునః,
సమాగా ద్రామచంద్రస్య సన్నిధిం పుష్పకం తదా. 54

పిదప రామచంద్రమూర్తి పుష్పకవిమానమును స్మరింపగా, ఆ విమానము స్మరణమాత్రముచే నచటకు తత్క్షణము వచ్చెను. (రామచంద్రుని సమీపమునకు వచ్చెను)

శ్రీ రామో మహిజాసహోదరముఖై రారుహ్య తత్పుష్పకం
దేహం తచ్ఛ్రుతకంధరస్య వివిధై ర్వ్యాళోపమై రాశుగైః,
సంభిన్నం త్వకరో ద్విభీషణముఖా శ్చస్త్రాస్త్రజాలై స్తదా
దేహం జర్ఝరితం తదీయ మవశం చక్రుస్తదానీం పునః. 55

శ్రీరామచంద్రమూర్తి సీతాలక్ష్మణాదులతో బుష్పకవిమానము నెక్కి సర్పసదృశము లయిన బాణములను బెక్కింటిని శతకంఠుని దేహమునకుఁ దగులునట్లు ప్రయోగింపగా, ఆ బాణఘాతములచే శతకంఠుని దేహమున గాయము లేర్పడెను. ఇంతలో విభీషణుడు మొదలగువారలు నొక్కుమ్మడి వానిమీద పుంఖానుపుంఖములుగా బాణములను బ్రయోగించుటచే శతకంఠుని దేహమంతయు తూట్లు పడినదివలె నుండెను.

శతాననస్య దేహాద్వై ర క్తధారా వినిర్గతాః,
ప్రవాహరూపతో భూమ్యాం యావంతో రక్తబిందవః.
పతితాశ్చ సముద్భూతా స్తావత్సంఖ్యా శ్శతాననాః,
శతం సహస్ర మయుతం కోటిశ స్తే వినిర్గతాః.
వానరాన్భక్షయంతశ్చ యుధ్యంతశ్చ శరైః పునః,
సందృష్టాస్తత్ర తాన్వీక్ష్య రాఘవో ఽపి భయం గతః. 56-58

శతకంఠుని దేహమునుండి యప్పుడు రక్తధారలు ప్రవాహముగా బయలుదేరెను. శతకంఠుని దేహమునుండి యెన్ని రక్తబిందువులు భూమిపైఁ బడుచున్నవో, అందఱు శతకంఠులు పుట్టుచు వారలందఱును నూరులు, వేలు, పదివేలు, లక్షలు, కోట్లుగా బయలుదేరి వానరులను విఱుచుకొని తినుచుండిరి. కొందఱు బాణములతో యుద్ధము చేయుచుండిరి. ఆ శతకంఠుల నందఱును జూచి రామచంద్రమూర్తియే భయపడుచుండెను.

అంతరిక్షే విమానేషు సంస్థితా స్త్రిదశా అపి,
భియా విహ్వలతాం గత్వా దూరతస్తే ప్రదుద్రువుః. 59

ఆకసమున విమానములయందుండి చూచుచున్న దేవతలు సహితము కోట్ల శతకంఠులను జూచి భయపడి పరవశులయి దూరదూరముగఁ బారిపోవుచుండిరి.

హనుమా న్క్రమశస్తాం న్మాయికాం స్త్ర శతాననాన్,
గృహీత్వా తా న్విదళయ న్నాశం ప్రాపయతిస్మ సః. 60

హనుమంతుడు నిర్భయుడై క్రమముగా మాయికులగు శతకంఠుల నొక్కొక్క శతకంఠుని గాలిక్రింద బెట్టి చీల్చి చెండాడి వేయుచుండెను.

తథా ప్యనేకే సంభూతా శ్శతాస్యాస్తు పదేపదే,
నానాప్రహరణై స్సర్వా న్వికలాంగా న్విధాయతే,
సింహనాదా న్ప్రకుర్వాణా స్సంస్థితా స్సమరావనౌ. 61½

కాని యెప్పటి కప్పుడే క్రొత్తక్రొత్త శతకంఠులు పుట్టుకొని వచ్చుచుండిరి. వార లందఱును అనేకము లయిన శస్త్రాస్త్రములతో నందఱిని వికలాంగులనుగాఁ జేయుచు సింహనాదములను జేయుచు యుద్ధభూమియందు తాండవ మాడుచుండిరి.

తదంత మనిరీక్ష్యాథ శ్రీరామో భయకంపితః,
మత్తో మృతిం ధ్రువం నాయం ప్రాప్స్యతీతి విచింత్య సః.
సీతాం దదర్శ సాకూతం జ్ఞాత్వా సాఽపి తదాశయమ్,
కేశపాశం దృఢం బద్ధ్వా చేలం చ సశరం ధనుః.
రామహస్తా ద్గృహీత్వాశు యోద్ధుం సిద్ధా స్థితా తదా,
రాఘవోఽ ప్యాత్మశక్తింతు తస్యాం నిక్షిప్తవా నభూత్. 62-64½

శతకంఠున కంతము కన్పడనందున రామచంద్రమూర్తి కూడ భయపడి "నా వలన వీనికి మృత్యువు కన్పడదు" అని మనంబునఁ దలపోసి సమీపమున నున్న సీతవంక సాభిప్రాయముగాఁ జూడగా, సీతయును రామచంద్రమూర్తి యభిప్రాయమును దెలిసికొని వెంటనే కేశపాశమును సవరించుకొని చీర బాగుగ బిగించుకొని రామచంద్రమూర్తి చేతిలో నున్న ధనుర్బాణములను దాను దీసికొని యుద్ధమునకు సన్నద్ధురాలయి యుండెను. ఆ సమయమున రామచంద్రమూర్తియును, దన శక్తినంతను సీత యందు బ్రవేశపెట్టెను.

ఆశ్చర్యరామాయణే ఉత్తరకాండే పంచమస్సర్గః సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున ఉత్తరకాండమున నైదవసర్గము సమాప్తము.



షష్ఠసర్గః - ఆఱవసర్గ

పశ్చా త్సా జనకాత్మజా రఘుపతిం కృత్వాంజలిం ప్రాహ తమ్
నాథ! త్వం క్షణ మద్య విశ్రమగత స్తిష్ఠ త్వదర్థేఽరిణా,
యోత్స్యామి క్షణమేవ తే ప్రతినిధి ర్భూత్వాఽహమప్యాహవే
ఇత్యుక్తో రఘునందనోఽపి ముముదే తత్సాహస స్యాత్మని. 1

పిమ్మట సీతాదేవి యంజలి ఘటించి రామచంద్రమూర్తితో నిటులఁ బలికెను. "నాథా! నీవు క్షణకాలము విశ్రమింపుము. నీ బదులుగ నేను శత్రువుతో క్షణకాలము యుద్ధము చేసెదను" అని చెప్పగా, రామచంద్రమూర్తియును సీతయొక్క సాహసమునకు లోలోపల సంతసము నొందెను.

పశ్చా దనుమతిం ప్రాప్య పత్యు ర్జనకజా పునః,
జయశ్రీ రివ సాకారా శత్రో రభిముఖే తదా.
ప్రత్యాలీఢపదాభ్యాం తు స్థితా కృత్వా గుణధ్వనిమ్
పుంఖానుపుంఖతో బాణా న్ప్రయుంజానాఽరిణాసయం
చకార సమరం చిత్రం శతకంఠోఽపి విస్మితః. 2 - 3½

పిమ్మట భర్తయనుమతినిఁ బొంది సీత యాకారమును ధరించి జయలక్ష్మివలె నొప్పుచు శతకంఠున కభిముఖముగా ప్రత్యాలీఢపాదముతో నిలబడి (ఎడమకాలు ముందఱికి చాఁచి కుడికాలు వెనుక నుండునట్లు నిలబడి) ధనుష్టంకారమునుఁ జేసి బాణములను ధనువునందు సంధించి వెంటవెంట పరంపరలుగా బాణములను బ్రయోగించుచు శత్రువుతో సమముగా విచిత్రముగ యుద్ధము చేయచుండ శతకంఠుడు కూడ విస్మయము నొందెను.

నారీ త్యుపేక్షణీ యేయం న చే త్యాత్మని చింతయన్,
తత స్తదుపరి క్షిప్రం శరాసారం వవర్ష సః.
శతకంఠప్రయుక్తానాం శరాణాం జనకాత్మజా,
ప్రయుంజానా ప్రతిశరాన్నభ శ్శరమయం తదా.
చకార తస్మిన్కాలే తు మహోత్పాతా విశేషతః,
ప్రాదుర్భూతా శ్శతాస్యస్య ద్యోతయంతో యథా మృతిమ్. 4 - 6½

పిదప శతకంఠుడు తన మనమునం దిట్లు తలంచెను. (ఏమన) స్త్రీ కదా యని సామాన్యురాలినిగా నీమెను దలంచితిని కాని యీామె చేయు యుద్ధము చూఁగగా సామాన్య స్త్రీగా భావించి యుపేక్షింప గూడ దని తన మనమునఁ దలపోసి పిమ్మట శరవర్షమును నామెమీఁదఁ గురిపించుచుండెను. శతకంఠుడు బ్రయోగించుచున్న బాణముల కన్నింటికిఁ దిరిగి ప్రతిబాణములను బ్రయోగించుచు వానినిఁ దుత్తునియలు చేయుటయే కాక యాకసమును శరమయముగాఁ జేసి వేయుచుండెను. ఆ సమయమున శతకంఠునకు మృత్యువును సూచించెడి యుత్పాతములు బయలుదేరెను.

నిరీక్ష్య తు మహోత్పాతాన్ శతకంఠో భయాఽన్వితః,
ధైర్యం తదనుసంప్రాప్య భూమిజాయా ముఖోపరి,
నిశితాం స్త్రీన్శరా న్సద్యః ప్రయుయోజ రణాంగణే. 7 - 8

ఆ మహోత్పాతములను (ధూమకేతువు మొదలగు నుత్పాతములను) జూచి శతకంఠుడు భయపడినను వెంటనే ధైర్య మొంది తీక్ష్ణములయిన మూడుబాణములను ధనువునందు సంధించి సీతయొక్క నుదుటికి దగులునట్లు వానినిఁ బ్రయోగించెను.

భృశం తచ్ఛరఘాతేన పీడితాఽపి మహీసుతా,
బభూవ ద్విగుణం క్రుద్ధా కుర్వంతీ భ్రుకుటీ ర్ముహుః.
అక్షిభ్యాం వికిరంతీ సా కణా నగ్నేర్ముహు ర్ముహుః,
విశ్వస్వరూపిణీ భూత్వా దంతా న్కటకటాప్య చ.
దుర్నిరీక్ష్యాత్మరసనాం తదా కటమి వావనౌ,
ప్రసార్య శతకంఠస్య యథా రక్తం మహీతలే.
న పతేచ్చ తథా కృత్వా రసనాం బహుళాం పునః,
స్వశరాఘాతనిర్భిన్న శతకంఠతనూద్భవమ్.
రక్తం రసనయై వాశు పిబంతీ ప్రాణినాం తదా,
దుర్నిరీక్ష్యాచ గంధర్వ దేవదానవ రక్షసామ్,
జనయంతీ భయం భర్తు రానందం జనయం త్యథః,
ప్రయుజ్య దివ్యనారాచా న్కోటిశ శ్శతకంధరాన్.

మాయికా న్నాశయిత్వా చ బ్రహ్మాస్త్రం ధనుషిద్రుతమ్,
సంధాయైనం ప్రతిజ్ఞాం తు చకార ప్రాంజలి స్తదా. 9-15

శతకంఠునిచేఁ బ్రయోగింపబడిన మూడు బాణములు సీతయొక్క ముఖమునకు గట్టిగఁ దగులుటచే మఱింత కోపము గలదియై సీత బొమముడిని విఱుచుచుఁ, గన్నుల వెంట నగ్నికణములను గురిపించుచు, దంతములను గొరుకుచు, విశ్వరూపధారిణియై యితరులకుఁ జూడ నలవికానిదియై, శతకంఠుని రక్తబిందువులు క్రిందఁబడకుండ నుండునట్లు తన నాలుకను జాపఁపఱచినట్లు గొప్పగ నేలమీదను చాచి శరపరంపరలచే మాయికులగు శతకంఠుల నందఱను హతమార్చి శతకంఠుని దేహమునుండి బయలువెడలుచున్న రక్తబిందువులను క్రిందబడకుండ నాలుకతో ద్రాగుచు, దేవ గంధర్వయక్షరాక్షసాదుల కందఱకు భయమును గలుగజేయుచు, భర్తకు మాత్ర మానందమును బుట్టించుచు తుదకు ధనువునందు బ్రహ్మాస్త్రమును సంధించి యిట్లు ప్రతిజ్ఞాపూర్వకముగఁ బలికెను.

నూనం స్యాం యది సత్యహం రఘుపతి స్స్యా త్సత్యసంధో యది,
బ్రహ్మాస్త్రం శతకంఠకంఠనిచయచ్ఛేదం కరో త్విత్యలమ్,
ప్రోక్త్వైవం తు ముమోచ తచ్చ నితరా మస్త్రం జ్వల చ్చాగ్నివత్,
దేవాద్యై ర్జయశబ్దపూర్వక మలం సంస్తూయమానం యయౌ. 16

"బ్రహ్మాస్త్రమా! నేను పతివ్రతనేయైన పక్షమున, రామచంద్రమూర్తి సత్యసంధుడే యైన పక్షముననను నీవు వెళ్ళి శతకంఠుని కంఠములను ఛేదించెదవు గాక" యని పలుకుచు బ్రహ్మాస్త్రమును శతకంఠుని మీదికి విడిచిపెట్టెను. ఆ బ్రహ్మాస్త్రమును ప్రళయాగ్నివలె మండిపడుచు నాకసము నందున్న దేవతలచే జయశబ్దములచే స్తుతింపబడుచు శతకంఠుని మీదికి బయలు దేరెను.

గత్వా తచ్ఛతకంఠముక్తవిశిఖవ్రాతం తు భిత్వా తత
శ్ఛిత్త్వా తద్ధృదయం ప్రవిశ్య తదసూ న్భుక్త్వా పునర్నిర్గతమ్,
సీతాపాణితలే వివేశ మహిజాకాంతాఽథ శాంతా సతీ
చాపం తచ్ఛరసంచయం రఘుపతేః ప్రత్యర్పయామాస సా. 17

ఇట్లా బ్రహ్మాస్త్రము బయలుదేరి పోవుచు, దన ప్రాణములను రక్షించుకొనుటకై శతకంఠుడు ప్రయోగించుచున్న శరపరంపరలను మధ్యనే భేదించుచుఁ బోయి శతకంఠుని హృదయమును భేదించి, యందుఁబ్రవేశించి వాని ప్రాణములను బలిగొని, వెంటనే తిరిగి బయలుదేరి వచ్చి, సీతయొక్క పాణితలమునఁ బ్రవేశించెను. పిదప సీత కొంత శాంతించి తన చేతిలోని ధనుర్బాణములను రామచంద్రమూర్తి చేతికిఁ దిరిగి యిచ్చెను.

ఏవం తచ్ఛతకంఠసంహృతవతీం సీతాం ప్రశాంతాం భృశం
కర్తుం దేవమహర్షిచారణముఖా స్తాం తుష్టువు ర్నైకధా,
భర్తారం చ తదీయ మాశు కుసుమాసారం వవర్షు స్తయోః
కిం చ ప్రాంజలయః ప్రణామ మపి తే చక్రుర్జగు స్తద్గుణాన్. **18**

ఇవ్విధముగ శతకంఠుని సంహరించిన సీతను ప్రశాంతను జేయుటకై దేవతలు మహర్షులు చారణులు సిద్ధులు మొదలగు వారలు పలువిధము స్తోత్రములను జేయుచుండిరి. మఱియు రామచంద్రమూర్తిని గూడ స్తుతించి పుష్పవర్షములు గూడ వారలపయి వర్షించిరి. మఱియు దేవతలు ప్రాంజలులయి వారలకు నమస్కారములను జేయుచుండిరి. గంధర్వులు వారి గుణములను గానము చేయుచుండిరి.

బ్రహ్మాద్యాశ్చ సురా ముహుర్ముహు రథో స్తుత్వా చ జాయాపతీ
సీతా దాశరథీ రనుమతిం గత్వా యయు స్తే క్రమాత్,
శ్రీరామో విజయం గతో జనకజాం స్తుత్వా సుధావృష్టితః
ప్రాయ స్తత్ర మృతా న్ప్లవంగమముఖా న్సంజీవయామాస సః. **19**

బ్రహ్మాది దేవతలు మాటిమాటికి సీతారాములను స్తుతించి వారల యానతి నొంది క్రమముగాఁ దమతమ తావుల కేగిరి. శ్రీరామచంద్రమూర్తి యిట్లు విజయము నొంది సీతను బలువిధముల గొనియాడి పిదప నమృతవర్షమును గురిపించి యుద్ధములో మృతి నొందిన వానరులు మొదలగు వారలందఱిని బ్రతికించెను.

హత్వా త్తచ్ఛతకంఠసూను రధికం భిత్వా నిజై ర్బంధుభి
స్సంయుక్తో రఘునందనస్య నికటం సంప్రాప్య నత్వా చ తమ్,
దత్వోపాయనసంచయం రఘుపతిం తుష్టావ చైవం తత
స్స్వామి న్దీనదయాపరోఽవతు భవా న్దత్వాఽభయం మాం ద్రుతమ్.**20**

పిదప శతకంఠుని కొడుకయిన నీలకేతుడు భయపడి తనబందుగులను వెంట నిడుకొని రామచంద్రమూర్తి సమీపమునకు వచ్చి ప్రణమిల్లి విశేషముగ కానుకలను గూడ సమర్పించి చేతులు జోడించి యిట్లు ప్రార్థించెను. "రామచంద్ర! శరణనిన వారలను రక్షించెదనని వ్రతము గల నీవు శరణార్థినై వచ్చిన నా కభయ మిచ్చి రక్షింపు"మని వేడెను.

ఇత్యుక్తో రఘునందనో ఽభయ మరం తన్నీలకేతోః పున
ర్దత్వా ప్రాహ విభీషణార్కతనయౌ సౌమిత్రిముఖ్యాంస్తథా,
గత్వా యూయ మరం శతాననపురం మాయాపురం తత్సుతం
తత్రైతం త్వభిషిచ్య శీఘ్ర మధునై వాయాత మత్సన్నిధిమ్. 21

ఇట్లు నీలకేతుడు తనను బ్రార్థింపగా, రామచంద్రమూర్తి వెంటనే వాని కభయ మిచ్చి పిదప సుగ్రీవుని, విభీషణుని, లక్ష్మణుని హనుమంతుడు మొదలగు వారలను రామచంద్రమూర్తి పిలిచి "మీరలందఱు నీలకేతుని వెంటబెట్టుకొనిపోయి యితనిని పట్టాభిషిక్తుని జేసి వెంటనే రం"డని యాజ్ఞాపించెను.

ఇత్యుక్తో ఽథ విభీషణార్కజమరుత్పూన్వాదిభి ర్లక్ష్మణ
స్తం చానీయ శతాస్యసూను మతులం మాయాపురం ప్రాప్య సః,
సౌధే స్వర్ణమయే శతాస్యభవనే శ్రీరత్నసింహాసనే
ప్రావేశ్యాబ్ధిజలై శ్శతాస్యతనయం తత్రాభ్యషించత్క్రమాత్. 22

ఇట్లు రామచంద్రమూర్తి చెప్పగా, సుగ్రీవ విభీషణహనుమదాదులను లక్ష్మణుడు వెంటబెట్టుకొని నీలకేతునిగూడ దీసికొని నిరుపమానమయిన మాయాపురమును (శతకంఠుని పురమును) బ్రవేశించి శతకంఠుని బంగరుమేడలోనికి వెళ్లి నీలకేతుని రత్నసింహాసమున గూర్చుండబెట్టి సముద్రోదకముచే నతని నభిషిక్తుని జేసిరి.

సౌమిత్రిప్రముఖా స్సర్వే సత్కృతా నీలకేతునా,
సహితా స్తేన చాజగ్ము శ్శ్రీరామనికటం పునః.
నీలకేతుః ప్రణమ్యాథ రాఘవం ప్రాహ సాంజలిః,
అహో తే భక్తవాత్సల్యం వర్ణితుం నహి శక్యతే,
ఇత్యుక్త్వా ప్రణతో భూత్వా తదగ్రే సాంజలి స్స్థితః. 23 - 24½

పిదప లక్ష్మణుడు మొదలగు వారలందఱు నీలకేతునిచే సత్కరింపఁబడిన వారలయి నీలకేతునితో గూడి బయలుదేరి తిరిగి రామచంద్రమూర్తి సమీపమునకు వచ్చిరి. అనంతరము నీలకేతుడు శ్రీరాముని పాదములకుఁ బ్రణమిల్లి చేతుల జోడించి "రామచంద్రా! నీభక్త వాత్సల్యమును వర్ణించుటకు నెవ్వరికిని శక్యము కాదు" అని స్తుతించి నమస్కరించియు రామచంద్రమూర్తి యెదుట నిల్వఁబడియుండెను.

హృష్టా ద్రామోఽ ప్యవనిజాం సంస్తు త్యాత్మగళస్థితమ్,
రత్నహారం విముచ్యాశు సీతాకంఠే వ్యనిక్షిపత్. 25½

పిమ్మట రామచంద్రమూర్తియు సీతను పలువిధముల గొనియాడి తన మెడలో నున్న రత్నహారమును దీసి యామె కంఠమున వేసెను.

తతో జనకజా ప్రాహ రాఘవం ప్రాంజలి ర్వచః,
ఏతాదృశీం బహుమతిం ప్రాప్తుం త్వ దహ ముత్తమామ్.
ఘనకార్యం కృతవతీ కి మభూవం రఘూత్తమ!,
శతాస్య మేకమేవాహం జఘాన హనుమా న్పునః.
శతాననా న్కోటి సంఖ్యా న్హతవాం స్తదసృగ్భవాన్,
మత్త శ్శతగుణం శ్రేయాన్ హనుమాం స్తవ సత్కృతేః.
యోగ్యో భవతి తద్రత్నహారం తస్మై దదామ్యహమ్,
ఇత్యుక్త్వా రత్నహారం తు తద్గళేఽనిక్షిప ద్ద్రుతమ్,
రామచంద్రోఽపి సంతుష్ట శ్శ్లాఘయామాస భూమిజాం. 26-30

పిదప సీత చేతులు జోడించి రామచంద్రమూర్తితో నిటులఁ బలికెను. నాథా! యిట్టి యుత్తమసత్కారమును నీవలన నేను బొందుట కేమంత ఘనకార్యమును చేసితిని? శతకంఠుని ద్రుంచితి ననియెద వేమో, నేనొక్క శతకంఠునే చంపితిని. శతకంఠుని రక్తబిందువులు భూమియందు బడుటవలన బయలుదేరిన కోట్లకొలది శతకంఠులను హనుమంతుడు చంపివేసెను. కావున నాకంటె నూరు రెట్లు హనుమంతు డెక్కువవాడు గాన నత డీసత్కారమును బొందుట కర్హుడగును. కావున రత్నహారమును హనుమంతునకు సమర్పించుచున్న దాన నని చెప్పి వెంటనే రత్నహారమును హనుమంతుని కంఠము నందుంచెను. రామచంద్రమూర్తియును సీత చేసిన పనికి సంతోషించి యామెను గొనియాడెను.

తతో మరుత్సుతం ప్రాహ రాఘవ స్సస్మితో వచః,
అస్మా న్పున రయోధ్యాం త్వం యథాపూర్వం నయ ద్రుతమ్.
ఇత్యుక్తః పావని స్తూర్ణం స్వదేహం త్వభ్యవర్ధయత్,
రామచంద్ర మథ ప్రాహ మారుతి ర్వినయాన్వితః.
ప్రతాపలంకా మారభ్య సాకేతనగరావధి,
వాలో ఽభివర్ధిత స్తస్మాత్తేన మార్గేణ పూర్వవత్,
సర్వే సవాహనా యాంతు దినైః కతిపయైః పునః. 31-33½

పిదప శ్రీరామచంద్రమూర్తి హనుమంతునితో మందహాసము చేయుచు "హనుమంతా! పూర్వమునందు వలె మమ్ముల నందఱను మా నివాసములకు (అయోధ్యాపురమునకు) చేర్చు భారము నీయందున్నది. కాన వెంటనే యయోధ్యకు మమ్ములను జేర్పు" మని చెప్పగా హనుమంతుడును తన దేహమును బెంచి శ్రీరామచంద్రునితో నిటుల జెప్పెను. "రామచంద్రా! యీపర్యాయ మీ ప్రతాపలంక మొదలుకొని యయోధ్యాపుర పర్యంతము నావాలమును బెంచితిని. వాలమార్గమున పూర్వమువలె నందఱను కొలది దినములలో వాహనారూఢులయి యయోధ్యకుఁ జేరెదరు గాక" యని చెప్పెను.

ఇత్యుక్తో రాఘవ స్తేషాం గంతు మాజ్ఞాం దదౌ తతః,
సుగ్రీవాంగదముఖ్యాస్తే వానరాః కోటిశ స్తదా.
వాలమార్గేణ నిష్క్రాంతా యాంతిస్మ తదనంతరమ్,
రామచంద్రోపి భూజాతాసౌమిత్రి ప్రముఖాన్వితః,
వినిర్గత స్త్వయోధ్యాయాం ప్రవివేశాఖిలైః క్రమాత్. 34 - 35

ఇట్లు హనుమంతుడు చెప్పుటతోడనే రామచంద్రమూర్తియు నందఱకును బయలుదేరుటకై యాజ్ఞ నిచ్చెను. పిదప సుగ్రీవుడు, అంగదుడు మొదలగు వారలందఱును కోట్లకొలది జనము వాలమార్గముగ బయలు దేరి యయోధ్యకుఁ బోవుచుండిరి. పిదప రామచంద్రమూర్తియు సీతా లక్ష్మణ భరత శత్రుఘ్నాదులతో వాహనారూఢుండై బయలుదేరి యందఱితో నయోధ్యకుఁ గ్రమముగాఁ జేరెను.

గత్వైవం రఘునందనో నిజపురం మాతౄ స్తథా మంత్రిణః
వృద్ధాంశ్చాపి గురూన్నృపతి ప్రముదితః ప్రాహాఖిలం వై గతిమ్,
శ్రీమన్మారుతిసాహసం చ నితరాం ప్రోక్త్వాఽఖిలాం స్తాన్జనాన్
సంతోషాంబుధిమగ్న మానసయుతాం స్తాం స్తాం శ్చకార క్రమాత్. 37

శ్రీరామచంద్రమూర్తి యిట్లయోధ్యలోఁ బ్రవేశించి తన తల్లులకును, మంత్రులకును, వృద్ధులకును, గురువులకును జరిగిన వృత్తాంతమునంతను సవిస్తరముగాఁ జెప్పుటయేకాక హనుమంతుని సాహసవిక్రమాదులను గూడ వార లందఱకును జెప్పి వారిని సంతుష్టాంతరంగులను జేసెను.

విభీషణ మథాహూయ సుగ్రీవం చ రఘూద్వహః,
ప్రాహైవం రాఘవ స్తుష్ట స్సత్కృత్య బహుధా తదా.
యువయో స్సాహ్యతో నూనం శతకంఠో హతో ఽభవత్,
యువయో రుపకారస్య మారుతేశ్చ విశేషతః.
ఋణీ భవా మ్యహం నూనం న హ్యత్ర ద్వాపరో ధ్రువమ్,
యతః ప్రత్యుపకారం తు న హి కర్తు మహం క్షమః. 38 - 40

పిదప రామచంద్రమూర్తి సుగ్రీవవిభీషణులను బిలిచి సంతోషముతో వారలను గౌరవించి యిటులఁ బలికెను. మీ యిర్వురి సహాయముతో శతకంఠుడు హతు డయ్యెను. మీరును హనుమంతుడును జేసిన యుపకారమునకుఁ బ్రత్యుపకారమును జేయలేనందున మీ ముగ్వురికి నేను ఋణస్థుడనే యగుచుంటిని. ఇందునకు సందియము లేదు.

ఇత్యుక్త్వా తౌ సుసత్కృత్య వానరా న్రాక్షసాం స్తథా,
సన్మాన్య బహుధా తేషాం గంతు మాజ్ఞాం దదౌ తతః. 41

ఇట్లు చెప్పి వారిని గౌరవించి పిదప వానరులను, విభీషణుని, సంబంధికులగు రక్కసులను, సామంతరాజులను గూడ ననేక విధముల సత్కరించి వారలు తమతమ నివాసములకుఁ దిరిగి వెళ్ళుట కనుజ్ఞ నిచ్చెను.

సర్వే ఽపి వానరాః హృష్టా ద్రాక్షసా శ్చ నృపాస్తతః,
క్రమా ద్వినిర్గతా స్స్వం స్వం పదం ప్రాపు స్తతః పరమ్. 42

పిదప వానరు లందఱును రక్కసులును సామంతరాజులును తమ తమ బలములతో బయలుదేరి క్రమముగాఁ దమతమ తావుల కేగిరి.

హనూమా నపి భూజాతాం రాఘవం చ ప్రణమ్య సః,
రాఘవాజ్ఞా మనుప్రాప్య గంధమాదనపర్వతమ్.
సంప్రాప్య చ తప స్తత్ర కుర్వ న్నాసీ త్తతః పునః,
రాఘవో ఽపి మహీజాతా సౌమిత్రిప్రముఖై స్సహ.

భుంజాన స్సకలా న్భోగా న్ధర్మేణ పృథివీ మిమామ్
*పాలయ న్రంజయ న్సర్వా నయోధ్యాయా మువాస సః. 43-45

*హనుమంతుడును సీతారాములకుఁ బ్రణమిల్లి వారి యనుజ్ఞ నొంది గంధమాదన పర్వతమున కేగి యచ్చట తపస్సు చేసి కొనుచుండెను. శ్రీరామచంద్రమూర్తియు సీతా లక్ష్మణ భరత శత్రఘ్నాదులతో గూడ సమస్త భోగముల ననుభవించుచు, ధర్మముగ భూమినిఁ బరిపాలించుచు సమస్తజనులను రంజింపజేయుచు నయోధ్యలో నుండెను.

---

*వ్యా. అత్రేద మవధేయం— శతకంఠ రామాయణ కథా వసిష్ఠకృతరామాయణో త్తరకాండస్థితా- -తత్రకశ్యపాద్దనునామ్న్యాం శతకంఠ స్సముద్భూత ఇతి వర్తతే. కించ శాకద్వీపే దధిసముద్రాంతర్గత లంకాయాం మాయాపురే శతకంఠో నివాస మకరో దితి చ వర్తతే. ఏవం కథాభాగే త్వీషద్భేదే సత్యపి ఉభయధాపి బ్రహ్మపౌత్రత్వం తుల్యమేవ, శక్తిరూపిణ్యా సీతయైవ శతకంఠ స్సంహృత ఇత్యత్ర సర్వేషా మాశయస్త్వేక ఏవ, పరస్పర స్వల్పవిరోధస్తు కల్పభేదేన తద్భేద ఇతి సమాధానేన పరిహరణీయ ఇతి వేద్యమ్.

* ఇచ్చట నిది గమనింపదగినది-- (ఏమన) శతకంఠరావణకథ కల్పితము కాదనియు. వసిష్ఠునిచే రచింపబడిన వాసిష్ఠ రామాయణోత్తరకాండ యందున్న దనియు గ్రహింపదగును. కాని యచ్చట కథాభాగములో శతకంఠుడు కశ్యపునకు దనువను భార్యయందు పుట్టినట్లున్నది. మఱియు శాకద్వీపములో దధిసముద్రాంతర్గతమైన లంకలో మాయాపురమున శతకంఠుడు నివసించినట్లున్నది. ఇవ్విధముగ కథాభాగమునఁ గొంచెము భేదము కన్పడినను బ్రహ్మకు నెవ్విధమునఁ జూచినను పౌత్రుడనుట తుల్యము. శక్తి స్వరూపధారిణియగు సీతచే శతకంఠుడు హతు డయ్యె ననుటలో నందఱి యభిప్రాయ మొక్కవిధముగనే కన్పడుచున్నది. ఏ స్వల్పముగనో కథాభాగములో భేదము కన్పడినను గల్పభేదముచే తద్భేదమని సమాధానము చెప్పికొనినచో స్వల్పవిరోధము గూడ పరిహృత మగునని తెలియదగినది.

ఆశ్చర్య రామాయణే ఉత్తరకాండే షష్ఠస్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున ఉత్తరకాండమున ఆఱవ సర్గము సమాప్తము.



సప్తమసర్గః - సప్తమసర్గ

శ్రీరామ శ్శతకంధరం నిహతవా నేవం తతో వై నిజమ్
రాజ్యం పాలయతిస్మ శత్రు రహితం సాకేతపుర్యాం స్థితః,
సత్కర్మాణి సదాచర న్విమలహృ ద్దేశియవార్తా స్సదా
జాన న్గూఢచరైః ప్రజాసుఖ మలం పశ్యన్సుఖం త్వాత్మనః 1

శ్రీరామచంద్రమూర్తి యివ్విధముగ శతకంఠుని సంహరించి పిదప నయోధ్యలో నుండి కోసలరాజ్యమును నిష్కంటకముగఁ బరిపాలించుచుండెను రామచంద్రమూర్తి సత్కర్మలను జేయుచు నిర్మల మనస్కుడై ప్రజల సౌఖ్యమునే తన సుఖముగాఁ జూచుకొనుచు గూఢచారులవలన నేమి జరుగుచుండెనో దేశవార్తలను గూడ తెలిసికొనుచుండెను

ప్రేమానువృత్త్యా భూజాతా సాధ్వీ భర్తుర్మనోహరా,
హ్రియా బియా చ సంయుక్తా సేవయంతీ పతిం సదా.
భావజ్ఞా రంజయంతీ తం బర్తారం సంశ్రితా స్థితా. 2½

మహాపతివ్రత యయిన సీతాదేవియును ప్రేమానుబంధముతో భర్తమనస్సును రంజింపజేయుచు లజ్జాభయములు గలదియై భర్తృసేవ చేయుచు శ్రీరాముని మనోభావములు గనిపెట్టి సంచరించుచు భర్తను రంజింపజేయుచుండెను

న్యాయే నావనిపాలకే రఘుపతౌ దుర్భిక్ష బాధాఽథవా
చౌర్యం వాఽపమృతిస్తు వా న హి తదా వ్యాది ర్న చింతా న చ
భిక్షార్థీ న హి దృశ్యతే క్వచి దపి ప్రాయోఽథవా పాపకృత్
న క్రోధీ న కృతఘ్నకో రఘుపతౌ రాజ్యం ప్రశాస త్యలమ్. 3½

రామచంద్రమూర్తి న్యాయముగ భూమినిఁ బాలించుచుండగా దుర్భిక్షబాధ కాని, దొంగతనముకాని యపమృత్యువులు కాని యెచ్చటను గన్పడవు మఱియు వ్యాధులు విచారములు ప్రజలకు లేనే లేవు శ్రీరాముడు కోసలదేశమును బాలించునపుడు ఆదేశములో భిక్షాటనము చేయువాడుకాని, పాపము చేయువాడు కాని కన్పడడు క్రోధము గలవాడును కృతఘ్నుడు మచ్చుకైన లేడని చెప్పవచ్చును

ఏవం స్థితే రఘుపతౌ గూఢచారీ తు కశ్చన,
కదాచి దాగతో నత్వా ప్రాంజలి స్సమ్ముఖే స్థితః.
దృష్ట్వా తం రాఘవ శ్చారం విశేషా న్పరిపృష్టవాన్,
సోஉపి సర్వాన్నిగద్యైకం వక్తుం సందిగ్ధమానసః,
ఉవాస తన్ముఖం వీక్ష్య ప్రాహైవం రఘునందనః. 4-6

రామచంద్రమూర్తి యివ్విధముగ రాజ్యపాలనము చేయుచుండ నొక దినమున గూఢచారి యొకడు రాముని దర్శనముకై వచ్చి నమస్కరించి చేతులు జోడించి సమ్ముఖమున నిలబడియుండ వానిని జూచి విశేషములను జెప్పుమని రామచంద్రమూర్తి యడుగగా, దేశములోని వార్త లన్నిటినిఁ జెప్పి యొకసంగతినిఁ జెప్పుటకు సంశయ పడుచుండగా, వాని ముఖవైఖరినిఁ గనిపెట్టి రామచంద్రమూర్తి వానితో నిటులఁ బలికెను.

యత్ర యత్ర గతం యద్య న్నిర్భయేన త్వయా పునః,
వక్తవ్యం గూఢచారాత్ర నచ సందిహ్యతాం త్వయా.
రాఘవస్య వచ శ్శ్రుత్వా ప్రాంజలిః ప్రాహ భీతవత్,
రామ! రాజీవపత్రాక్ష! గంగాతీరస్థితం శుభమ్.
త్వదీయ మన్నసత్రం తు ముని రేక స్సమాగతః,
తత్రత్యై స్తావకై ర్భృత్యై రాతిథ్యాయ ప్రచోదితః,
నిష్ఠురం వచనం ప్రాహ త్వా ముద్దిశ్య తు తచ్ఛృణు. 7-9½

"ఓ గూఢచారీ! యెచ్చ టెచ్చట నే దేది జరిగినదో నీవు దాపక దానినంతయు నాకుఁ జెప్పుము. నీవు సందేహింపకు" మని పలుకగా, గూఢచారియును శ్రీరాముని మాటప్రకారము చేతులు జోడించి యిట్లు చెప్ప దొడగెను. రామచంద్రా! గంగాతీరమున మీచే నెలకొల్పబడిన యన్నసత్రమునకు నొక ముని రాగా, సత్రములో నున్న నీ పరిచారకులు వచ్చిన మునిని భోజనమున కాహ్వానింపగా, ఆ మునీశ్వరుడు నిన్ను గూర్చి కఠినముగా నీక్రిందివిధముగఁ బలికెను.

పాపినా రామచంద్రేణ స్థాపితేஉన్ననికేతనే,
న మయా భుజ్యతే కించి త్పీయతేஉత్ర న చోదకమ్,
తత్కారణ మహం వచ్మి దూతా శ్శృణుత మే వచః. 10-11

(అది యేమనగా) "రామచంద్రమూర్తి పాపాత్ముడు. ఆయనచే స్థాపింపబడిన యీ యన్నసత్రములో నేను భోజనము చేయను. మంచి తీర్థమును గూడ బుచ్చుకొనను. దాని కారణమును దూతలారా! చెప్పెదను వినుడు.

సాక్షాద్బ్రహ్మకులోద్భవో దశముఖ స్తత్పౌత్రభూత స్తథా
సామాత్య స్ససుతః పురా వినిహతో ఽభూ ద్యేన రామేణ హా,
తేనైవాఘకృతాఽఘనిష్కృతికృతే సంస్థాపితేఽస్మి న్పున
స్సత్రేక స్సుజనో భున క్త్యనశన స్థాస్య త్యసూ న్వా త్యజేత్. 12

సాక్షాద్బ్రహ్మవంశము నందు జన్మించుటయేకాక బ్రహ్మకు సాక్షాత్పౌత్రుడగు రావణుని పుత్ర మిత్ర మంత్రి పరివారములతో గూడ సమూలకముగా నాశనము చేసి బ్రహ్మహత్యాదోషమును సంపాదించుకొని తత్పాపనివృత్తికై సత్రమును నెలకొల్పిన శ్రీరాముని యన్న సత్రమునందలి యన్నమును దెలిసినా డెవ్వడు భుజించును? తిండి లేకుండగ నుండిన నుందును. ప్రాణముల నైనను విడుచునుగాని తెలిసివా డీ యన్నమును దినడు.

*రాఘవేణ కృతం పాపం బ్రహ్మహత్యాత్మకం పురా,
తథైవాపి త్పున స్తేన శతకంఠ వధాత్మకమ్.
బభూవ సంచితం పాపం తత్తత్పాప నివృత్తయే,
తీర్థయాత్రాఽపి న కృతా నాశ్వమేధోఽథవా కృతః.
కథం పాపనివృత్తి స్స్యాత్ పాపం యేన కృతం భవేత్,
తస్య పాపం తదన్నం తు సమాశ్రిత్య వసే చ్చిరమ్.
తస్మా దన్నం రాఘవస్య భుజ్యతేఽత్ర మయా న హి,
ఇత్యుక్త్వా ధర్మసత్రేఽన్న మభుక్త్వా గతవా న్విభో. 13-14-15-16

---

*అత్రేద మవధేయం. శ్రీరామచంద్రోఽపి దశాననాది హననద్వారా పాపం కృతవా నితి కథితవతో మునే రాశయోఽయమితి వేద్యమ్. యది శ్రీరామచంద్ర మహ మదూషయం తత్పురిజనా గతా మద్వచః కథయిష్యంతి, తేన దేశ రామచంద్రోఽపి తీర్థయాత్రాం విధాతు మరం నిర్గమిష్యతి, తేన దేశస్థితానాం జనానాం తద్దర్శనభాగ్యం కారయితవాన్భవిష్యామీతి. కించాశ్వమేధయాగకరణేఽపి వత్సరపర్యంతం మృష్టాన్నప్రాప్తి స్సర్వేషాం సంభవిష్యతీ త్యాశయేన తథా బహి ర్దూషితవాన్మని, నత్వంతరాత్మనేతి వేద్యమ్.

ఇచ్చట నిది గమనింప దగినది.

* మునీశ్వరుడు రామునియందు దోషారోపణము చేయుటలోని భావ మిట్లు తెలియదగినది.

* శ్రీరామచంద్రమూర్తి పూర్వము రావణవధ చేసి సంపాదించిన *పాప మట్లనే యున్నది. తిరిగి శతకంఠునిగూడ వధించి పాపమును సంపాదించుకొనెను. పోనిమ్ము. పాపము చేసినను పాపపరిహారమునకై తీర్థయాత్రాటనము నైనను జేసెనా? చేయలేదు. అశ్వమేధముల నైనను జేసెనా? వానిని జేయకపోయెను. పాపమెట్లు పరిహార మగును? యజమాని చేసిన పాపము వాని యన్నము నాశ్రయించి యుండును. కావున నేను రాముని యన్నసత్రములోని యన్నము భుజింప నని యామునీశ్వరుడు వెళ్ళిపోయెను.

శ్రీరామచంద్ర! తవ పాదయుగం ప్రమాణమ్
తేనోక్త మేవ కథితం చ మయా తవాద్య,
శ్రుత్వా తదీయవచనం రఘునందనోఽపి
సంతప్తవా న్షణ మభూ ద్హృది తాపసోక్తైః. 17

"శ్రీ రామచంద్రా! ఇందుకు నీ పాదారవింద యుగళమే ప్రమాణము. ఆ మునీంద్రుడు చెప్పిన మాటలనే నేను జెప్పితిని" అని గూఢచారి చెప్పగా, ఆ మాటలు విని రామచంద్రమూర్తి యా మునివచనములకు మనమునందుఁ బరితాపము గలవాడయ్యెను.

ద్వారపాలం సమాహూయ ప్రాహైవం రాఘవ స్తతః,
గత స్త్వం లక్ష్మణాయాశు నిగద్యాఽజ్ఞాం మమ ద్రుతమ్.
ఆనయేహ మదుద్యోగం తస్మై వక్ష్యా మ్యహం తతః,
ప్రమాణం భవదీయాఽజ్ఞా రామదే వేత్యుదీర్య సః.
నత్వా గత్వా ద్రుతం తస్మై రాఘవాజ్ఞాం న్యవేదయత్. 18-19½

ద్వారపాలకుని బిలిచి రామచంద్రమూర్తి "ద్వారపాలకుడా! నీవు వెళ్ళి నా యాజ్ఞను లక్ష్మణునకుఁ జెప్పి యిచటకు వెంటనే తీసికొనిరమ్ము" అని

నేను రామచంద్రమూర్తి నివ్విధముగ దూషించితి నని యిచ్చటి పరిచారకులు వెళ్ళి నా మాటలను రామచంద్రమూర్తికిఁ జెప్పగలరనియు, అందువలన శ్రీరాముడు తీర్థయాత్రలకు వెంటనే బయలుదేరు ననియు, అందువలన దేశదేశములయందున్న ప్రజలకును శ్రీరాముని సందర్శించుట యను మహాభాగ్యమును గలుగఁజేసినవాడగు దుననియు, మఱియు, శ్రీరామచంద్రమూర్తి యశ్వమేధ యాగములను జేయమొదలిడినను సంవత్సరకాలము జనుల కందఱకును మృష్టాన్నము సంభవింపగలదనియు మనమున నాలోచించి పై కిట్లు దూషించెను. కాని యంతరాత్మచే దూషింపలే దని తెలియదగును.

చెప్పగా, ద్వారపాలుడును చిత్త మని చెప్పి నమస్కరించి వెంటనే వెళ్ళి లక్ష్మణునకు శ్రీరామాజ్ఞను దెలియఁ జేసెను.

సౌమిత్రి రాగత శ్శీఘ్రం నత్వా రాఘవ మబ్రవీత్,
ఆజ్ఞాపయ విభో! కార్యం కరిష్యామి న సంశయః. 20½

పిదప లక్ష్మణుడు వెంటనే రాముని సన్నిధికి వచ్చి నమస్కరించి యిట్లు పలికెను. "ఆర్యా! నేను జేయవలసిన పని యేదైన నుండినచో వెంటనే యాజ్ఞాపింపుము. చేసెదను. సందియము లేదు"

శ్రుత్వా త ద్వచనం రామ స్తీర్థయాత్రాసముద్యమమ్,
ఆత్మనః ప్రాహ సౌమిత్రే స్తథాఽస్త్వితి జగాద సః. 21½

ఆ మాటను విని రామచంద్రమూర్తి తనకు తీర్థయాత్రలకుఁబోవలయునని సంకల్పము కలిగిన విషయమును లక్ష్మణునకుఁ జెప్పగా లక్ష్మణుడుకూడా తథా స్తని పలికెను.

తతో దూతా న్సమాహూయ సౌమిత్రిః ప్రాహ తాన్నృతి,
హే దూతా శ్శృణుత క్షిప్రం నానాకర్మసు నైష్ఠికాన్.
తక్షకా నిష్ఠికాకారాన్ లోహచర్మకరాం స్తథా,
పటగేహవిదగ్ధాం శ్చ క్రయవిక్రయకారిణః,
ఆజ్ఞాపయంతు త్వరితం గచ్ఛంత్వగ్రే జనాస్తు తే. 22-24

పిమ్మట లక్ష్మణుడు దూతలను వెంటనే పిలిచి వారలతో నిటులఁ జెప్పెను. ఓ దూతలారా! నా మాటలు వినుడు. రామచంద్రమూర్తి కాశి, గయ, ప్రయాగ మొదలగు తీర్థయాత్రలను సేవించుటకై బయలుదేరును గాన పనివాండ్ర నందఱిని ముందు మార్గమును బాగుచేయుటకై పంపుడు. వడ్రంగులు, ఇటుకపని చేయువారలు, లోహపుపని చేయువారలు, చర్మపుపని చేయువారలు, డేరాలు వేయువారలు, క్రయవిక్రయములను జేయువారలు మొదలగువారలను ముందు వెడలున ట్లాజ్ఞాపింపుడు. పై వార లందఱును త్వరితముగా ముందు వెళ్ళెదరు గాక.

గయా వారాణసీ ముఖ్య తీర్థయాత్రాకృతే ప్రభుః,
నిర్గమిష్యతి మే భ్రాతా పరివారసమన్వితః.
నిమ్నా మహీ సమా కార్య క్షితి రుచ్చా సమా తథా,

కార్యా పథి స్థితా వృక్షా శ్ఛిద్యంతాం పరిచారకైః.
శోధనీయాః ప్రయత్నేన వాపీకూపాదయ స్తథా,
నిర్జలేషు వనే ష్వాశు, ఖనిత్వా వాపికాః పునః,
సతోయాని వనా న్యాశు తాని కార్యాణి తజ్ఞనైః. 25-27½

మా యన్నయగు రామచంద్రమూర్తి బంధుపరివారములతో గూడ కాశీ గయా ప్రయాగాది పుణ్యతీర్థములకు వెంటనే బయలుదేరుచున్నాడు. వెళ్ళు మార్గములో గోతు లున్నయెడల సమముగాఁ జేయింపవలయును. ఎత్తుగా నున్న ప్రదేశములను సమముగా జేయింపవలయును. మఱియు మార్గములో నున్న చెట్లను నరికింపవలయును. నూతులు, దిగుడుబావులు, తటాకములు మొదలగు వానిని బరిశోధన చేయవలయును. నీరు లేకుండ నుండిన యడవులలో నీరుండు నట్లు నూతులు మొదలగు వానిని ద్రవ్వింపవలయును.

ఇత్యుక్తా స్తే ద్రుతం గత్వా జనా నాజ్ఞాప్య సత్వరమ్,
తదుక్తేన ప్రకారేణ కారయామాసు రాశు తే. 28 ½

ఇట్లు చెప్పుటతోడనే వారలు వెళ్ళి యా యా పనులకుఁ దగిన మనుష్యులను నియమించి లక్ష్మణుడు చెప్పిన ప్రకార మన్ని పనులు గ్రమముగఁ జేయించిరి.

రామోఽపి సీతయా సాకం నిగద్య స్వీయ ముద్యమమ్,
కౌసల్యాభవనం గత్వా ప్రాహోద్యోగం తదాఽఽత్మనః.
తయాఽభినందితః ప్రాగా త్సుమిత్రాం కైకయీం క్రమాత్,
నిగద్య చ తయో ర్యాత్రాగతిం సర్వా స్స్వచోదయత్. 29-30½

పిదప శ్రీరామచంద్రమూర్తి సీతతో తన యాత్రాప్రయత్నమును జెప్పి కౌసల్య మొదలగు తల్లుల యిండ్ల కేగి వారలకుఁగూడ తన యుద్యమమునుఁ జెప్పి వారల నందఱనుగూడఁ బ్రయాణాభిముఖులనుగా జేసెను.

పశ్చా ద్రామవిభుః ప్రాత స్సముత్థాయాఽహ్నికం పునః,
నిర్వర్త్య బ్రాహ్మణేభ్యోఽపి దత్వా దానా న్యనేకశః.
గోపాలనామకం విప్రం మౌహూర్తిక మథాఽహ సః,
యాత్రార్థం గంతు మిచ్ఛామి సమ్య గ్బుద్ధ్యా విచార్య తు.
ముహూర్త నిర్ణయః కార్యో భవతేతి సమీరితః,
పంచాంగ మపి సంవీక్ష్య ప్రాహైవం రాఘవం తు సః. 31-33½

పిమ్మట రామచంద్రమూర్తి మఱుదినముననే లేచి స్నాన సంధ్యాద్యనుష్ఠానములను జేసికొని బ్రాహ్మణులకు దానముల నిచ్చి యా బ్రాహ్మణులలో జ్యోతిష్కు డయిన గోపాలమూర్తి యనియెడు బ్రాహ్మణునితో రామచంద్రమూర్తి యిటులఁ బలికెను. కార్తాంతికా! నేను తీర్థయాత్రలను జేయుటకుఁ గోరికతో నుంటిని గాన మీరలు విచారించి చక్కని ముహూర్తమును నిర్ణయింపవలయు ననగా, ఆ జ్యౌతిషికుడును పంచాంగమును జూచి రామచంద్రమూర్తితో నిటులఁ బలికెను.

అస్మి న్దినే పుష్యభసంయుతే త్వం
నిర్గచ్ఛతా త్తీర్థనిషేవణాయ,
వక్తవ్య మేత ద్గురవే మదీయం
వాక్యం త్వయా రామ శుభం తత స్స్యాత్. 34 ½

రామచంద్రప్రభూ! నేడు పుష్యమినక్షత్రము కావున నీకు సంపత్తార యగును. కావున తీర్థయాత్రలకై బయలుదేరుట శుభప్రదమైనది. నేను జెప్పిన ముహూర్తమును మీ గురు వగు వసిష్ఠునకు గూడ జెప్పుము. నేడు బయలుదేరినచో నీకు శుభము చేకూరును.

శ్రుత్వా తస్య వచోఽబ్రవీ ద్రఘుపతి స్సౌమిత్రి మేవం తత
స్సేనానిర్గమనాయ దుందుభిముఖైః కార్యో ధ్వని స్సత్వరమ్,
శీఘ్రం త్వానయతా ద్గురుం చ సకలా న్ప్రస్థాపయ త్వం ద్రుతం
మాతౄ ర్బంధుజనాంస్తథా పరిజనా న్కార్యో విలంబో న చ. 35½

ఆ జ్యౌతిషికుని మాట విని రామచంద్రమూర్తి లక్ష్మణునితో నిటుల బలికెను. "లక్ష్మణా! నేడే మంచిదని యీ బ్రాహ్మణుడు చెప్పుచుండుటవలన నీవు మనవెంట వచ్చు సైన్యము బయలుదేరుటకై నావెంటనే దుందుభి మొదలయిన వాద్యములను మ్రోగించునటుల నాజ్ఞాపింపుము. ఇదియునుం గాక వశిష్ఠుని నొక్క పర్యాయ మిచ్చటకుఁ దీసికొనిరమ్ము. మనవారల నందఱను బ్రయాణసంసిద్ధులను జేయుము. తల్లులను, బంధుగులనుగూడ ప్రయాణాభిముఖులనుగా జేయుము. అలస్యము కూడదు"

లక్ష్మణోఽపి తతో గత్వా భూమిజాం జననీ స్తథా,
ప్రయాణాభిముఖీః కృత్వా వసిష్ఠానయనాయ సః.
స్వయమేవ రథారూఢో గత స్త మపి సత్వరమ్,
ఆనీయ రామనికటం పున రాగా త్క్షణే పునః. 36 - 37 ½

లక్ష్మణుఁడుగూడ వెంటనే వెళ్ళి సీతను కౌసల్య మొదలగు తల్లులను ప్రయాణాభిముఖలనుగాఁజేసి తాను వసిష్ఠుని దీసికొని వచ్చుటకై రథారూఢుడై తొందరగ వెళ్ళి, వసిష్ఠుని వెంటబెట్టుకొని తిరిగి రామచంద్రుని సమీపమునకు క్షణములో తిరిగి వచ్చెను.

సమాగతం వసిష్ఠం తం ప్రణమ్యాఽఽహ రఘూత్తమః,
తీర్థయాత్రాం విధాతుం మే యతో మే త్వరతే మనః,
అద్యైవ నిఖిలై స్సాకం గంతు మిచ్ఛామి సువ్రత. 38 - 39

ఇట్లు తన సమీపమునకు వచ్చిన వసిష్ఠునకు రామచంద్రమూర్తి ప్రణమిల్లి కృతాంజలియై యిట్లు పలికెను. "గురువర్యా! నా మనస్సు తీర్థయాత్రలను సేవించుటకై త్వరపడుచున్నది. కావున నేడు మంచి ముహూర్తమని చెప్పినందున సీతతోడను, సోదరులతోడను, తల్లులతోడను, బంధుగులతోడను నేడే ప్రయాణము చేయదలచితి" ననెను.

ఇత్యుక్తో రాఘవం ప్రాహ వసిష్ఠోఽపి ముదాఽన్వితః,
ధర్మారణ్యం చ గంతవ్యం త్వయా రాఘవ! పుణ్యదమ్,
నైమిశారణ్య మప్యాద్య! త్వయా గంతవ్య మేవ హి. 40½

ఇట్లు రామచంద్రమూర్తి చెప్పగా, వసిష్ఠుడును సంతోషించినవాడై యిట్లు పలికెను. "రామచంద్రా! పుణ్యతీర్థములను సేవించునపుడు పవిత్రమును పాపహరమును నగు ధర్మారణ్యమునకును, నైమిశారణ్యమునకును గూడ వెళ్ళి రావలసినది".

ఇత్యుక్తో రాఘవ స్తుష్ట స్తథేతి చ నిగద్య తమ్,
పూజయిత్వా విశేషేణ తదాశిష మవాప్య చ,
వసిష్ఠం ప్రేషయామాస తదాశ్రమతలం పునః. 41 - 42

ఇట్లు వసిష్ఠుడు చెప్పగా, రామచంద్రమూర్తియును సంతోషించి యట్లనే పోవుదునని చెప్పి వసిష్ఠుని బహువిధములఁ బూజించి వారి యాశీర్వాదమును బొంది తిరిగి వసిష్ఠుని వారి యాశ్రమమునకుఁ బంపెను.

ఆశ్చర్య రామయణే ఉత్తరకాండే సప్తమస్సర్గః సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున ఉత్తరకాండమున ఏడవసర్గము సమాప్తము.



అష్టమస్సర్గః - ఎనిమిదవసర్గ

శ్రీరామో జనకాత్మజాత్మజననీ సౌమిత్రిముఖ్యై ర్యుతో
నిర్గత్యాఖిల తీర్థ సేవనకృతే పశ్చా ద్విమానేన సః,
ఆదౌ తీర్థపతిం జగామ సహసా యత్ర త్రివేణీ స్థితా
గత్వా పుష్పకతోఽ వరుహ్యా విధినా స్నాతుం సమాగాన్నదీమ్. 1

పిమ్మట శ్రీరామచంద్రమూర్తి సీతాలక్ష్మణులు మొదలగు వారితో గూడి తీర్థయాత్రలకై విమానముమీద బయలుదేరి మొట్ట మొదలు తీర్థరాజమయిన ప్రయాగ క్షేత్రమునకు వెళ్ళి త్రివేణి సమీపమున పుష్పకమునుండి దిగి గంగా యమునా సరస్వతీనదులు కలిసిన త్రివేణిలో స్నానము చేయుటకై నదీతీరమునకు నందఱితో వచ్చెను.

స్నాత్వా భూమిజయా సమం రఘుపతి స్తాన్స్నాపయి త్వాఽనుజాన్
సౌమిత్రిప్రముఖా నథాఽత్మజననీ ర్బంధూ న్ద్విజేభ్య స్తతః,
దానా న్యప్యధికం విధాయ చ ఫలం దత్వా త్రివేణ్యై పునః
సంఛిద్య స్వయమేవ కేశనిచయం భూమ్యాత్మజాయా దదౌ. 2

ఇట్లు శ్రీరామచంద్రమూర్తి వచ్చి సీతాదేవితో గూడఁ దాను త్రివేణిలో ముందుగ స్నానము చేసి లక్ష్మణుడు మొదలగు సోదరులను వారి దారలతో గూడ స్నానము చేయించి పిదప తల్లులను బంధుగులను గూడ స్నానము చేయించి యచ్చట నున్న బ్రాహ్మణులకు దానములను గూడ నధికముగఁజేసి త్రివేణికి నారికేళఫలమును సమర్పించి సీతయొక్క కేశపాశమును నాలుగు వ్రేళ్ళ పొడవున స్వయముగ కత్తిరించి త్రివేణికి వేణీదానము గూడ జేసెను.

తస్మి న్దినే రఘుపతి ర్విధాయో పోషణం తతః,
శ్రాద్ధం పరదినే సాక మనుజైః కృతవా నభూత్. 3

ఆ దినమున రామచంద్రమూర్తి యుపవాసము చేసి పిదప పరదినమున తీర్థశ్రాద్ధమును తన తమ్ములతో గలిసి చేసెను.

అష్టతీర్థాని గత్వాఽథ రాఘవోఽనుజసంయుతః,
తత్ర దానా న్యనేకాని కృత్వాఽ క్షయతరుం లయే.
నిద్రాస్థానం నిజం ప్రాప్య పూజయిత్వా తతః పరమ్,
స్వర్ణకుంభా న్పూరయిత్వా శుద్ధగంగాజలై స్తతః.
సంస్థాపయిత్వా కలశా న్యానే తీర్థపురోహితాన్
సంపూజ్యాపృచ్ఛ్య తా న్విప్రాన్విమానేనాఽఖిలైర్యుతః
వింధ్యాచల మవాపాఽశు యత్ర దుర్గా విరాజతే. 4 - 6½

అనంతరము రామచంద్రమూర్తి సీతాలక్ష్మణాదులతో గూడి అష్టతీర్థముల కేగి యచ్చటచ్చట ననేకదానములను, జేసి అక్షయవటమునకు వచ్చెను. ఏ యక్షయవటము ప్రళయకాలములోఁ దన నిద్రాస్థానముగా నుండెనో, ఆ యక్షయవటమును (మఱ్ఱిచెట్టును) జక్కగ రామచంద్రమూర్తి పూజించి పిమ్మట శుద్ధగంగను సువర్ణకలశములలో నింపి యాకలశములను విమానముమీదఁ బెట్టించి పిదప తీర్థ పురోహితులను బూజించి వారి యొద్ద సెలవు తీసికొని తిరిగి స్వీయజనముతో విమానము నెక్కి దుర్గాదేవి నివసించిన వింధ్యాచలమునకు వేగముగ వచ్చెను.

తద్వింధ్యాచలవాసినీం పరశివాం సంపూజ్య తస్మాద్గిరే
ర్నిర్గత్యాఽశు విమానతోఽంబరపథేనాఽగా చ్చ వారాణసీమ్,
శ్రీరామోఽవనిజాసహోదరముఖై రాగా త్స్వకాశీ మితి,
జ్ఞాత్వాఽథో గిరిశోఽపి తం గిరిజయా ప్రత్యుజ్జగామ స్వయమ్. 7½

ఇట్లు రామచంద్రమూర్తి పరివారముతో వింధ్యాచలమునకు వచ్చి యచ్చట నున్న పరాశక్తిని బూజించి యచ్చటనుండి బయలుదేరి గగనమార్గమున విమానముతో సపరివారముగా వారణాసికి (కాశికి) క్షణములో వచ్చెను. రామచంద్రమూర్తి సీతాలక్ష్మణాదులతో గూడ తన కాశికి వచ్చినట్లు విశ్వేశ్వరుడు తెలిసికొని వెంటనే పార్వతితో గూడ వృషభ వాహనారూఢుడయి శ్రీరామచంద్రునకు స్వయముగ దర్శన మిచ్చెను.

శ్రీరామో గిరిజాన్వితం పశుపతిం సంవీక్ష్య సంపూజ్య తమ్
సాష్టాంగం ప్రణనామ భూమిసుతయా సాకం తు విశ్వేశ్వరమ్,

సోఽప్యాలింగ్య రఘూద్వహం ప్రతి సమర్ప్యోపాయనం రాఘవాత్,
భూయ స్సత్కృతి మాప్తవా న్రఘుపతిం స్తుత్వా తతోఽన్తర్దధే. 8½

శ్రీరామచంద్రమూర్తియును విశ్వేశ్వరుడు పార్వతితోగూడ వృషభ వాహనారూఢుడై వచ్చుచున్నట్లు చూచి యెదురేగి వారిని బూజించి సీతాసమేతుడయి వారికిఁ బ్రణమిల్లెను. విశ్వేశ్వరుడును శ్రీరామచంద్రుని గౌగిలించుకొని కానుకలను గూడ సమర్పించి శ్రీరాముని వలనఁ దిరిగి తాను సత్కరింపబడి సీతారాముని బహువిధముల స్తుతించి పిదప నంతర్ధాన మొందెను.

పశ్చాద్దాశరథి స్సీతాజననీసోదరాన్వితః,
పాదచారేణ నిర్గత్య సమాగా న్మణికర్ణికామ్.
సీతయా సహితో రామ శ్చక్రపుష్కరిణీజలే,
సమర్ప్య శ్రీఫలం తత్ర సచేలస్నాన మాచరత్,
సౌమిత్రిప్రముఖా స్తత్ర స్నానం చక్రు స్తతః పరమ్. 9-11

పిమ్మట రామచంద్రమూర్తి సీతతోడను కౌసల్యా సుమిత్రా కైకేయిలతోడను సోదరులతోడను గూడి పాదచారియై బయలుదేరి మణికర్ణికకు వచ్చెను. ఇట్లు వచ్చి రామచంద్రమూర్తి సీతాదేవితో గూడ చక్రపుష్కరిణీ జలములో స్నానము చేయుటకుఁ బూర్వము శ్రీ ఫలమును సమర్పించి పిదప సచేలస్నానము చేసెను. పిమ్మట లక్ష్మణుడు మొదలగు వారలును తల్లులు బంధుగులు మొదలగు వారలును స్నానము చేసిరి.

స్నాత్వైవం రఘునందనోఽనుజముఖై స్త్రైర్నిత్యయాత్రాంతతః
కృత్వా భూమిజయా హ్యుపోష్య చ దినే తస్మి న్పరస్మి న్దినే,
కృత్వా తీర్థవిధిం* చతుర్దశ తతో యాత్రా శ్చ గత్వా తతః
శ్రుత్వా తత్ఫల మాచర ద్బహు తదా దానాన్యనేకాని సః. 12

---

* చతుర్దశ యాత్రా ఇతి–1. అంతర్గృహయాత్రా 2. మహాయాత్రా, 3-4. మానసయాత్రే ద్వే, 5. ద్విచత్వా రింశ ల్లింగయాత్రా, 6. అష్టలింగయాత్రా 7.షట్పంచాశద్గణపతియాత్రా, 8.అష్టభైరవయాత్రా, 9. చతుష్షష్టియోగినీ యాత్రా, 10. నవదేవీయాత్రా, 11. అష్టదిక్పాలకయాత్రా, 12. నవగ్రహయాత్రా, 13. క్షేత్రప్రదక్షిణయాత్రా, 14. పంచక్రోశయాత్రా చేతి చతుర్దశ యాత్రా ఇత్యానంద రామాయణాదిషు పరిదృశ్యతే.

ఇవ్విధముగ శ్రీరామచంద్రమూర్తి స్నానము చేసి సోదరులు మొదలగు వారలతో గూడ బయలుదేరి నిత్యయాత్ర చేసి యా దినమున నుపవసించి పరదినమునందు తీర్థవిధిని బెట్టి పిదప* పదునాలుగు యాత్రలకు వెళ్ళి యాత్రాఫలమును తీరవాసులవలన విని వారల కనేకము లయిన దానములను జేసెను.

వాయవ్యాత్మవిది శ్యథో రఘుపతి శ్శ్రీరామలింగేశ్వరం
లింగం స్థాపయతిస్మ భూమిసుతయా యుక్తోఽపి చ స్వాఖ్యయా,
గంగాయాం చ తదైకతీర్థం మకరో దేవం స్థితే రాఘవం
కాశీక్షేత్రసమాగతం పవనజ శ్శ్రుత్వా సమాగా ద్ద్రుతమ్. 13

పిదప శ్రీరామచంద్రమూర్తి సీతాసహితుడై కాశీక్షేత్రమునకు వాయవ్యదిక్కున రామలింగేశ్వరలింగమును బ్రతిష్ఠించెను. ఇదియునుం గాక, శ్రీరామచంద్రమూర్తి తన పేరుతో నొక తీర్థము గూడ నచటఁ గల్పించెను. ఇట్టి స్థితిలో నుండ, శ్రీరామచంద్రమూర్తి సపరివారముగ యాత్రార్థము కాశివచ్చినట్లు హనుమంతుడు కర్ణాకర్ణిగ విని వెంటనే తానుగూడ గంధమాదన పర్వతమునుండి క్షణములో కాశికి వచ్చెను.

సీతాదాశరథీ ప్రణమ్య మరుతస్సూను స్తతో మజ్జనం
కృత్వా గాంగజలే స్వనామవిలస త్తీర్థం చ తత్రాకరోత్,
తత్తీరేఽపి చ ఘట్టమేక మకరో త్స్వీయాఖ్యయా త్ర్యైష్టికం
శ్రీరామోఽప్యకరోత్తదైకమతులం ఘట్టం స్వనామ్నా తతః. 14

పిమ్మట హనుమంతుడు సీతారాములకు నమస్కరించి యనంతరము గంగలో స్నానము చేసి తనపేరుతో నొకతీర్థము నచ్చటఁ గల్పించెను. ఇదియునుం గాక గంగాతీరమున తన పేరుతో రాళ్ళతో నొక ఘట్టము

* పదునాలుగు యాత్రలు–1.అంతర్గృహయాత్ర, 2. మహాయాత్ర, 3,4.మానసయాత్రలు రెండు 5. నలుబది రెండు లింగములను గూర్చి చేయు యాత్ర, 6.అష్టలింగయాత్ర, 7.ఏబదియాఱు గణపతులను గూర్చి చేయు యాత్ర, 8. అష్ట భైరవులను గూర్చి చేయుయాత్ర, 9.అఱువది నలుగురు యోగినులను గూర్చి చేయు యాత్ర, 10. నవదేవీయాత్ర, 11.అష్టదిక్పాలకులను గూర్చి చేయు యాత్ర, 12. నవగ్రహయాత్ర, 13. క్షేత్రప్రదక్షిణయాత్ర, 14.పంచక్రోశయాత్ర, ఈయాత్రలు పదునాలుగని యానందరామాయణాదిగ్రంథములలో గన్పడుచున్నది.

నేర్పఱచెను. (దానికే హనుమాన్ ఘట్ట మని పేరు) శ్రీరామచంద్రమూర్తియు తన పేరుతో నొక నిరుపమాన మయిన ఘట్టము నేర్పరచెను.

తత్తీర్థవాసినాం నిత్యం దత్వా దానాని రాఘవః,
మృష్టాన్నదానై స్తత్రత్యాం స్తర్పయామాస నైకధా. 15

శ్రీరామచంద్రమూర్తి తీర్థవాసులకు గోభూమి హిరణ్యావస్త్రదానములను విశేషముగాఁ జేసి మృష్టాన్నములచే తీరవాసులను, ఇతరులను గూడఁ దృప్తిపరచెను.

ఏవం తత్రస్థితో రామః కాశీవిశ్వేశ్వరం తథా,
అన్నపూర్ణాం గణేశం చ దండపాణి చ భైరవం.
దృష్ట్వా స్తుత్వా చ నత్వా చ ప్రత్యహం రాఘవః పునః,
సంపూజ్య చైకమాసం తు సీతయాఽగమయ త్సుఖమ్,
హనుమా న్ప్రాప్య రామాజ్ఞాం తప స్తప్తుం పున ర్యయౌ. 16-17

శ్రీరామచంద్రమూర్తి సపరివారుడై కాశీక్షేత్రమున నొకమాసము నివసించి ప్రతినిత్యము విశ్వేశ్వరుని, అన్నపూర్ణాదేవిని, డుండిగణపతిని, కాలభైరవుని దండపాణిని సేవించుచు, స్తుతించుచు, వందన మాచరించుచు బూజించుచు సుఖముగ సీతాలక్ష్మణాదులతో గాలము గడిపెను. హనుమంతుడు శ్రీరాముని యాజ్ఞ గైకొని తపస్సు చేసికొనుటకై వెళ్ళెను.

పశ్చా ద్విశ్వేశ్వరానుజ్ఞాం సంప్రాప్య రఘునందనః,
సకలై స్సహ నిర్గత్య విమానేన తతః పరమ్.
కర్మనాశనదీం ప్రాప్య స్నాత్వా తత్ర తతః క్రమాత్,
చ్యవనస్యాశ్రమం గత్వా ముద్గలాశ్రమ మప్యథో.
సంప్రాప్య తన్మహర్షిభ్యాం పూజిత స్తదనంతరమ్,
గంగాశోణాసంగమం చ గండకీసంగమం తథా.
ఏవమాదీని పుణ్యాని తీర్థాని క్రమశో గతః,
గయాం సంప్రాప్తవా న్రామో భూమిజాది సమన్వితః. 18-21½

పిమ్మట శ్రీరామచంద్రమూర్తి విశ్వేశ్వరుని యనుజ్ఞ నొంది యందఱితో విమానారూఢుడై బయలుదేరి యచ్చటనుండి కర్మనాశనదికి వచ్చి, యచ్చట స్నానము చేసి, యచటనుండి ముద్గలాశ్రమమునకు వెళ్ళి ముద్గల మహర్షిచే

బూజితుడై, యచ్చేటనుండి చ్యవనమహర్షి యాశ్రమమునకు వచ్చి యమ్మునిచేఁ బూజింపబడి, పిదప గంగాశోణభద్రా సంగమమునకును, అచ్చట నుండి గంగాగండకీ సంగమమునకును వెళ్ళి, యటులనే మఱికొన్ని పుణ్యతీర్థములకును గ్రమముగ వెళ్ళి పిమ్మట శ్రీరాముడు సీతాలక్ష్మణాదులతో గూడి క్రమముగా గయా క్షేత్రమునకు వచ్చెను.

స్నాత్వా ఫల్గునదీజలే రఘుపతి ర్భూజాతయా సంయుతః
పశ్చాత్తీర్థవిధిం విధాయ చ తతః ప్రేతాచలం ప్రాప్తవాన్,
ఆరుహ్యాప్యచలం పితౄ న్ప్రతి తతః పిండా న్దదౌ రాఘవః
పిండా న్స్వవ్యకరేణ పూర్వవ దరం జగ్రాహ నో తత్పితా. 22½

పిదప రామచంద్రమూర్తి సీతాసమేతుడై ఫల్గునీనదిలో స్నానము చేసి పిమ్మట తీర్థవిధినిఁజేసి, యనంతరము ప్రేతపర్వతమునకు వెళ్ళి, యా పర్వతముమీద నెక్కి యచ్చట పితృదేవతలను నుద్దేశించి పిండప్రదానము చేయగా, పూర్వమునందువలె దశరథుడు వచ్చి కుడిచేతితో పిండముల నందుకొనలేదు. (పూర్వము పితృదేవతలు స్వయముగ నదృశ్యులయి చేతినిమాత్రము చాచి చేతితో పిండములను గ్రహించువారలని తెలియుచున్నది.)

పితుః కర మదృష్ట్వా తు పిండదానే పురేవ సః,
తత్కారణం తు తత్రత్యా న్పప్రచ్ఛ రఘునందనః.
నచ విజ్ఞాయతేఽస్మాభిః కారణం త్వితి తైః పునః,
సమీరితో రఘుపతిః పప్రచ్ఛావనిజాం తతః. 23 - 24½

పిండప్రదాన సమయమున దశరథుడు పిండములను గ్రహింపనట్లు కన్పడుచుండుటచే శ్రీరామచంద్రమూర్తి కారణమేమై యుండునని యిచ్చట తీర్థవాసుల నడిగెను. కాని వారలు కారణము తమకు దెలియదని చెప్పగా, రామచంద్రమూర్తి సీతను బ్రశ్నించెను.

ప్రాంజలిః ప్రాహ భూజాతా రాఘవం భయకంపితా,
మయాఽపరాధితం కించి త్క్షమస్వ రఘునందన! 25½

పిమ్మట సీత చేతులు జోడించి భయపడుచు శ్రీరామునితో నిటుల జెప్పెను. నాథా! నేను గొంచె మపరాధము చేసితిని. దానిని నీవు క్షమింపుము.

కౌతుకా త్ఫల్గునీనద్యాం సైకతేన మయా కృతాన్,
పిండా న్సవ్యకరేణా ఽశు జగ్రాహ త్వత్పితా ద్రుతమ్,
తస్య హస్తో మయా దృష్టః నాథ! త్వం క్షంతుమర్హసి. 26-27

(అది యేమనగా) నేను ఫల్గునీ నదిలో స్నానము చేయునపుడు విలాసముగా, ఇసుకతో పిండములను జేసి యచ్చట నుంపగా, మీతండ్రి వచ్చి కుడిచేతితో వానిని గ్రహించెను. మీతండ్రి యగుపడకపోయినను చెయ్యిమాత్రము నాకుఁ గనబడెను. నా యపరాధమును దీనిని క్షమింపుమని సీత వేడెను.

ఇత్యుక్తః ప్రాహ తాం భూయో మహిజాం రఘునందనః,
సాక్ష్యం కి మస్తి వచనే తవే త్యుక్తా త మాహ సా.
తత్ర స్థితో రసాలో ఽస్తి పృచ్ఛతా త్త్వం తరుం విభో!
తత స్సీతాసమాయుక్తో గత స్స ర్రఘునందనః.
పప్రచ్ఛ చూతవృక్షం తం న జ్ఞాతం తన్మయేతి సః,
ప్రాహ తం భూమిజా క్రుద్ధా శశాపైవం తరుం తు తం.
త్వత్ఫలే కీటకా స్సంతు నిష్ఫలో ఽస్తు భవా న్పునః,
ఇతి శప్త్వా తతః ప్రాహ రాఘవం సాంజలి స్తతః. 28- 31

ఇట్లు పైవిధముగ సీత చెప్పుటతోడనే రామచంద్రమూర్తి సీతతో నిటులఁ బలికెను. సైకతపిండములను దశరథుడు వచ్చి తీసికొనినట్లు సాక్ష్య మేమయిన నుండెనా? యని యడుగగా సీత యిట్లు చెప్పెను. నాథా! అచ్చటనే యొక మామిడిచెట్టుండెను. దానిని నీవడిగినచో నిజము తెలగల దనియెను. పిదప రామచంద్రమూర్తి సీతతోగూడ చూత వృక్షమును సమీపించి పై విషయము నడిగెను. తనకేమియు తెలియదని చూతవృక్షము అనృతమును బలుకగా, సీత కోపముతో మామిడిచెట్టు నీ క్రింది విధముగ శపించెను. (ఏమనగా) చూత వృక్షమా! నీవనృతమును జెప్పుటవలన నీపండ్లలో పురుగులు పుట్టుగాక, మఱియు నీవు ఫలింపకుండ గూడ నుండెదవుగాక, యని శపించి తిరిగి రామచంద్రమూర్తితో సీత యిట్లు పలకెను.

ఫల్గు రేషా నదీ సాక్ష్యం తవ దాస్యతి తాం నదీమ్,
పృచ్ఛతా దితి త ద్వాక్యం శ్రుత్వా పప్రచ్ఛ తాం తు సః.
న జ్ఞాతం త న్మయేత్యుక్తిం తస్యా శ్శ్రుత్వా మహీసుతా,

ఫల్గుం శశాప భవతీ మృషా యస్మా దవీవదత్,
అంతర్ముఖా భవ త్వాశు భవతీ త్యశప న్నదీమ్. 32 - 33½

నాథా! యీ ఫల్గునీ నదియుగూడ నాకు సాక్షియే యని చెప్పగా, రామచంద్రమూర్తి యానది నడిగెను. ఆ నదికూడ చూత వృక్షము చెప్పినట్లే తనకేమియు దెలియదని యనృతమును చెప్పగా, సీత కోపించి నది నీ క్రిందివిధముగ శపించెను. ఓ ఫల్గునీ నదీ! నీవు బయటికి ప్రవాహము లేక భూమిలోపలనే ప్రవహించుచు నంతర్ముఖియై యుండెదవుగాక.

పశ్చా ద్భూమిసుతా ప్రాహ రాఘవం భయకంపితా,
నివాసినో ఽత్ర మే నాథ! సాక్షిణ స్సంతి నైకశః.
ఇత్యుక్తో రాఘవ శ్చాథ పృష్టవాం స్తీరవాసినః,
న జానీమో వయ మితి ప్రోక్త స్తైరథ రాఘవః.
శ్రుత్వా త ద్వచనం సీతా తీర్థవాసాం స్తతో ఽశపత్,
భవతా మత్ర సంతృప్తి ర్ద్రవ్యేన భవతా న్న చ,
ధనార్థినో భవంత స్తు దేశదేశా న్భ్రమం త్వితి. 34-37

సీత శ్రీరామచంద్రమూర్తితో నిచ్చటి తీర్థవాసులు తనకు సాక్షులని చెప్పెను. ఇట్లు చెప్పగా, రామచంద్రమూర్తి తీర్థవాసుల నడిగెను. తీర్థవాసులుకూడా తమకేమియు తెలియదని చెప్పగా, సీత యాగ్రహించి వారలను నిటుల శపించెను. ఓ తీర్థవాసులారా! మీర లనృతమును జెప్పినందున మీరలు తృప్తి లేనివారలయి ధనము కొఱకై దేశదేశములను దిరుగుచుందురుగాక

దత్వా శాపం పునః ప్రాహ రాఘవం ప్రాంజలి స్తతః,
మార్జాలో ఽస్తి విభో సాక్షీ మమేత్యుక్తో రఘూద్వహః.
పప్రచ్ఛ తం న చాప్యాఽహ న మయా జ్ఞాత మిత్యథో,
క్రుద్ధా మహీసుతా త్వోతుం శశాపైవం తతఃపరం.
మృషా సమీరితం యస్మా ద్భవతైవం తతో భవాన్,
పుచ్ఛే త్వస్పృశ్యతాం యాతు శప్త్వైవం తదనంతరమ్
గౌరస్తి సాక్షిభూతేయ మిత్యుక్తో రఘునందనః. 38 - 40½

తీర్థ వాసులను బైవిధముగ శపించి పిదప సీత రామచంద్రమూర్తితో మార్జాలము సాక్షి యని చెప్పగా, రామచంద్రమూర్తి మార్జాలమును గూడ పై

విషయము నడిగెను. మార్జాలముకూడ (పిల్లి కూడ) పైవానివలె తనకేమియుఁ దెలియదని చెప్పగా, సీత కోపించి "నీ తోక యస్పృశ్యముగా నుండుగాక" యని శపించెను. ఇట్లు శపించి సీత శ్రీరామచంద్రమూర్తితో గోవు సాక్ష్యమని చెప్పెను.

పప్రచ్ఛ తాం న చ జ్ఞాత మితి సాఽపి జగాద తమ్,
క్రుద్ధా సా జానకీ తాం చ శశాపైవం త్వయా యతః.
మృషా సమీరితం త త్త్వా మపవిత్రా ముఖే భవ,
ఇతి శప్త్వా తతః ప్రాహ భూమిజా రాఘవం పునః.
ప్రభాకరోఽస్తి మే సాక్షీ పృచ్ఛతా దితి సీతయా,
సమీరితో రఘుపితః పప్రచ్ఛాఽర్యమణం తు సః.
రామమాహ మహీజాతా దత్తసైకతపిండభుక్
పితా తే తృప్తిమా న్భాయో నాఽగత స్తవ సన్నిధిమ్. 41-44½

శ్రీరాముడు గోవునుగూడ పై విషయము నడుగ, పైవానివలె గోవు గూడ నాకేమియు దెలియదని చెప్పెను. సీత కోపించి గోవును కూడ శపించెను. (ఏమన) గోవా! నీ ముఖ మపవిత్ర మగుగాక! యని యిట్లు గోవును శపించి పిదప శ్రీరామచంద్రమూర్తితో సీత "సూర్యుడు సాక్షియని చెప్పగా, రామచంద్రమూర్తి సూర్యునిగూడ నడిగెను. అప్పుడు సూర్యుడు రామచంద్రమూర్తితో నిటులఁ జెప్పెను. రామచంద్రా! సీత విలాసముగ నిచ్చిన సైకతపిండములను దశరథుడు స్వయముగ చేతితో నందుకొని భుజించి తృప్తి నొందినది నిజము. అందువలననే తిరిగి నీ సమీపమునకు దశరథుడు వచ్చియుండ లేదని సూర్యుడు చెప్పెను.

ఏతస్మి న్సమయే తత్ర విమానేనాఽగతః పితా,
రామం దశరథః ప్రాహ గయా శ్రాద్ధే సుత ధ్రువమ్.
జాయంతే బహవో విఘ్నా ఇతి భూసుతయా పునః,
ప్రదత్తా న్సైకతా నేవ భుక్త్వా పిండా నహం పునః,
పరాం తృప్తిం తు గతవాన్ కవ్యం దేహి మమాధునా. 45-47

ఇట్టి సమయమున దశరథుడు స్వర్గమునుండి విమానము మీద నచటకు వచ్చి శ్రీరామచంద్రమూర్తితో నిటులఁ జెప్పెను. రామచంద్రా! గయాశ్రాద్ధమునకు విఘ్నములు బహుళములుగా నుండును. కావున సీత

యిచ్చిన సైకతపిండములను నేను భుజించి తృప్తి నొందితిని. ఇంక హవ్యముతో పనిలేదు. కవ్యమును కొంచెముగ నిమ్ము- (అని దశరథుడు పలికెను)

ఇత్యుక్తో రామచంద్రో௨పి ప్రణమ్య పితరం తతః,
దత్వా కవ్యం తత స్స్తుత్వా ప్రీణయామాస నైకధా,
పశ్చా ద్దశరథశ్చాపి విమానేన దివం యయౌ. 48½

ఇట్లు దశరథుడు చెప్పగా, రామచంద్రమూర్తి తండ్రికి నమస్కరించి దశరథుని కోరిక ప్రకారము కవ్యమును మాత్రమిచ్చి బహువిధములఁ దండ్రిని స్తుతించి సంతోషపెట్టగా, పిదప దశరథుడును విమానములో తిరిగి స్వర్గమునకుఁ బోయెను.

గయాయాం ధర్మపృష్ఠే చ సదసి బ్రహ్మణ స్తతః,
*గయశీర్షే వటే కృత్వా పిండదానం తు రాఘవః,
పితౄణా మక్షయఫలం దాపయామాస కర్మణః. 49 - 50

పిదప రామచంద్రమూర్తి ధర్మశిలయందును, బ్రహ్మ యజ్ఞము చేసిన ప్రదేశమునను *గయుని శిరస్సునందునను, అక్షయవటము నందునను పిండప్రదానమును జేసి పితరులకు కర్మవలననే యక్షయఫలమును గలుగఁజేసెను.

* గయశీర్షఇతి - కోయం గయః తస్య శిరసి పిండప్రదాన కరణే పితౄణా మక్షయఫలం కథం సంభవే దితి, ధర్మపృష్ఠం నామ కిమ్, తస్మి న్పింద ప్రదానకరణే కథం పితౄణాం ముక్తిరితి చాశంకా సముదేష్యతి. తత స్తదాశంకా పరిహారాయ పురాణగాథేయ మత్రా௨నుసంధేయా. తథాహి-పురా గయో నామ మహా నసురః వింశ త్యుత్తర శతయోజనాయత స్థ్సితః స తు చిరం బ్రహ్మాణంప్రతి పరై ర్విధాతు మశక్యం మహత్తపస్తేపే. చిరాయాత్మభూ రపి సాక్షాద్భూయ త్వదభీష్టం వరం వృణుతా దితి గయ మవోచత్, స చాపి చిర మాత్మని విచింత్యైవ మాత్మభువ మవోచత్, యది మయి ప్రసన్నో భవాం స్తర్హి సార్ధ త్రికోటిపుణ్యాతీర్థమహిమాపి మయి యథా సంభవేత్తథా వరం వితరతా దితి తేన యాచిత స్సో௨ ప్యాత్మభూ రప్యవిచార్యైవ వితీర్య వరం సత్యలోకం గతవాన్ - తతస్తద్వర ప్రభావజనిత సకలతీర్థ మహిమాన్వితస్య తస్య దర్శనమాత్రేణై వాఘకృతా మపి నిరస్తసమస్త కిల్బిషత్వా ద్యమలోక గమనాభావేన యమో௨పి స్వకర్తవ్య కార్యాంతరాభావేన దండం ముద్రాం చ పరిగృహ్య వేధస స్స్వాధికారప్రదస్య నికటముపేత్య తేన పురా௨ధిపత్య ప్రదానసమయే త్వాత్మనే వితీర్ణేతే ద్వేపి తస్మై వితీర్ణవాన్. తద్వితరణకారణం చ సవిస్తర మాదిత స్తస్మై నిజగాద వైవస్వతః తతో బ్రహ్మాపి భృశం పరితప్య యమ మాశ్వాస్య తం తదీయలోకం సంప్రేష్య తద్గయస్య నిర్వాపణ మంతరా

యమస్య తదాధిపత్యం న భవే దిత్యాలోచ్య చ స్వయం విప్రవేషేణ గయాసుర ముపే త్యైవ మయాచత. చిరా దహం కంచన యాగం విధాతు మపేక్షయా స్థితః. పరంతు పవిత్రస్థలాసంభవేనైవైతావ త్తద్యాగకరణం నాసిద్ధ్యదేవ. త్వా మహం సకలపుణ్యతీర్థ మహిమాన్విత మతీవ మేధ్యభూత మాకర్ణ్య యాగప్రదేశార్థం భవదీయదేహం యాచితు మాగా మితి తేన నిగదితో గయో ఽపి తథాఽస్త్వి త్యూరీకృతవాన్.

తత శ్చతురానన స్సకలపరికరాన్విత స్సమస్త బృందారక బృందసమన్విత శ్చ సమాగత్య భూమిశయనస్య వింశత్యు త్తరశతయోజనపర్యంతం ప్రసారితం చరణస్య తస్య దేహే యజతిస్మ-సర్వ దేవపాదఘట్టనే నేతస్తత స్తదాకుంచనప్రసారణాదిభి రుత్తానీకృతే ష్వఖిలేషు సత్సు విరించి ర్విష్టరశ్రవసా విచింత్య ధర్మశిలో మానాయ్య పంచక్రోశపరిమితే తచ్ఛిరసి తదసంచలనాయ పాతయామాస-తథాపి తస్మిన్సంచలతి విరించి ర్భగవంతం రమాకాంత మనేకధా తత్సంచలననిరోధాయ ప్రార్థయామాస. తతశ్శ్రియఃపతి రపి స్వయ మాదిగదాధరావతార మాశ్రిత్య వామపాదం మక్కానామక తురుష్కపుణ్యక్షేత్రే సంస్థాప్య సవ్యపాదం గయశిరసి దృఢం నిక్షిప్య తం పున స్సంచలనరహిత మకరోత్. గయో ఽపి భగవంత మేవ మవోచత్. నిరపరాధ మపి మా మేవం ధర్మశిలో భగవాన్నిహంతుం నార్హతీతి కథితో రమాపతి రపి దయాళుస్త మేవ మవోచత్. తవాభీష్టం వరం వృణోతు భవా ని త్యుక్తో గయో ఽ ప్యాత్మనా సంచిత్య స్వస్మి న్పిండప్రదాన కరణేన పితౄణాం శాశ్వతఫల ప్రాప్తి రూపం వరం వృతవాన్. సో ఽపి తథా స్త్వి త్యంగీచకారేతి. పంచక్రోశం గయాశిర ఇతి వచనేన పంచక్రోశపరిమితే తచ్ఛిరసి వా మిథిలాపురసమీప స్థితజాజిపుర స్థిత గయనాభిప్రదేశే వా. తత్పాదవిన్యాస ప్రదేశ భూత పీఠికాపుర స్థిత పాద గయాయాం వా పిండప్రదాన కృతా మక్షయఫలావాప్తి ర్భవిష్య తీతి పురాణప్రసిద్ధి రస్తీతి వేద్యమ్.

ధర్మశిలావృత్తాంత స్త్వన్యత్ర ప్రపంచితో ఽయ మత్రా ఽనుసంధేయః తథాహి-వైవస్వతస్య సుతా కాచి దస్తి. సా చ సకల విద్యాపారంగతా మహాతపస్వినీ చ. తస్యా స్సదృశవ రాసంభవేన చిర మపి బ్రహ్మచారిణీ భూత్వా స్థితా. వై వస్వతో ఽపి కదాచన స్వసుతా మేవ మవదత్. పుత్రి బహుధా మృగ్యమాణో ఽపి తవానురూపో వరో న దృష్టః తత స్త్వమే వానురూపం వరం విచింత్య వృణీ ష్వేతి. తదుక్తా స్వానురూపం పతి మన్వేషయంతీ తత్ర తపోవనేషు తపస్యత స్తాపసా న్సంవీక్షయంతీ కుత్రచి ద్బ్రహ్మమానసపుత్ర మతీవ తపస్వినం సకలశాస్త్ర పారదృశ్వాన మవేక్ష్య స్వస్యాః పతిత్వేన తంచకమే. స చాప్యేవ మవదత్. త్వా మద్యైవ జాయాత్వేన పరిగ్రహిష్యామి. కిం తు త్వత్పరిగ్రహః ప్రతిజ్ఞాపూర్వక ఏవ భవిష్యతి. సా కేత్యుక్తే యావత్ భవతీ మమావ్యతిరేకిణీ స్థాస్యతి తావదేవ త్వయా సంసృతి స్తత స్త్వావయో ర్వియోగ ఏవేతి నిగద్య స్వవచనస్య తా మంగీకారయిత్వా తత స్తాం పరిణీతవాన్మని శ్చిరంతయా సంసృతః స్థితః. ఏవం స్థితే కస్మింశ్చిద్దినే విరించి రప్యాత్మసుత స్నుషాసందర్శన కుతూహలేన తదాశ్రమ మాగతః.

పరంతు తస్మి న్నవసరే ముని రపి స్వశిర స్స్వాత్మగృహిణ్యా ఊరుతలే నిక్షిప్య గాఢం నిద్రాతిస్మ. తజ్జాయా త్వాత్మభువం నిరీక్ష్య ధర్మసంశయ దోలికా దోలాయమానమానసా బభూవ. అద్యోత్థాయ శ్వశురస్య పాద్యాది ప్రదానం మమ ధర్మః. ఆహోస్వి త్తతో భర్తుర్నిద్రాభంగ సంభవేనానుత్థాన మేవ ధర్మ ఇతి కించి త్సందిహ్యా తతస్త్వేవం మనసి నిశ్చికాయ. భర్తు ర్గురుత్వే౽పి శ్వశురస్య తస్యాపి గురుత్వా త్తచ్ఛుశ్రూషణ మేవ పరమధర్మ ఇత్యంతతో నిశ్చిత్య స్వభర్తృశిర శ్శనై రూరుతలా దుద్ధృత్య మహీతలే నిక్షిప్య శ్వశురాయార్ఘ్యదానాదికం కృతవతీం బభూవ. ఏతస్మి న్నేవ సమయే తద్భర్తా ప్యుత్థాయ స్వపితురాగమన మనభిజ్ఞాయ స్వజాయాచరితాత్మశిరో మహీనిక్షేపణరూపా త్తదపరాధా దతీవ క్రుద్ధ స్తా మాత్మగృహిణీం శిలారూపిణీం శశాప. సా చ భర్తు ర్యథాతథం వృత్తాంతం వినివేద్య స్వాపరాధాభావం ప్రకటీచకార. తదా౽పి నిష్ఫలా సాంతతో బ్రహ్మాణా మేవం ప్రార్థయామాస. పితామహా! మయి పిండదానేన పితౄణా మక్షయఫలం భవ త్వితి. సో౽పి తథైవాంగీచకార. పూర్వదత్త వరానురోధేన తాం ధర్మశిలా మానాయ్య సకల పుణ్యతీర్థ మహిమాన్వితస్య గయస్య శిరసి విధి రపి సంస్థాప యామాసేతి కథా౽త్రానుసంధేయా—

* గయుని శిరస్సునందునను—ఈ గయుడెవ్వడు? వాని శిరస్సునందు పిండప్రదానము చేసినచో పితృదేవతలకు మోక్షమెట్లు సంభవించును? అని యాశంక గలుగును. మఱియు, ధర్మశిలయన బూర్వమెవ్వతె? దానియందుఁ బిండప్రదానము చేసినచో పితృదేవతలకు ముక్తి యెట్లు చేకూరును? అనియు నాశంక గలుగును. ఆయాశంకల నివారణమునకై యీక్రింది పురాణగాథ యిచ్చట ననుసంధానము చేసికొనదగి యున్నది. (ఎట్లన) పూర్వమునందు గయుడను గొప్ప రక్కసు డొక్కడుండెను. అతడు నూటయిరువది యామడల పొడవు గలవాడును పదియామడల వెడల్పు గలవాడుగా నుండెను. అతడొకప్పుడు చిరకాలము బ్రహ్మను గూర్చి తపస్సును జేసెను. అతడు చేసిన తపము నితరులెవ్వరును జేయలేరని చెప్పుట కూడ నతిశయోక్తి కానేరదు. ఇట్లతడు గొప్ప తపస్సు చేయగా కొంతకాలమునకు బ్రహ్మ ప్రత్యక్షమయి వరమును గోరుకొనుమని గయునితో జెప్పగా, గయు డీక్రింది విధముగఁ బ్రార్థించెను. పితామహా! నాయందు నీకు నిజముగ ననుగ్రహము గలిగినచో, మూడు కోట్ల యేబదిలక్షల పుణ్యతీర్థములయందుగల మహిమ నాయందు గలుగునట్లు వరము నిమ్మని యాచింపగా, బ్రహ్మయు విచారింప కుండగనే యతడు కోరిన ప్రకారము వరము నిచ్చి సత్యలోకమునకు వెళ్ళెను.

అందువలన బ్రహ్మవరప్రభావముచే సకల పుణ్యతీర్థముల మహిమయు తన యందే గలవాడై గయుడుండెను. అతనిని జూచిన మాత్రముననే పాపాత్ముల పాపము లన్నియు నశించిపోవుచుండుట వలన యమలోకమునకుఁ బోవువారలే లేకపోవుటచే యమధర్మరాజునకు బని లేక పోవుటచే, యముడు వెంటనే యమదండమును ముద్రనుఁ (శిలును) తీసికొని,

పూర్వము తన కధికార మిచ్చినపుడు బ్రహ్మయొద్దకు వెళ్ళి తనకు యమలోకమున కధికార మిచ్చిన బ్రహ్మ యిచ్చిన దండమును ముద్రను రెండింటిని బ్రహ్మకిచ్చి యిట్లు తిరిగి వాని నిచ్చుటకు గలకారణమును గూడ వివరించి చెప్పెను. గయునకుఁ దానిచ్చిన వరముచే నిట్లు యమలోకము పాడుపడినదని మిక్కిలి పరితాపపడి బ్రహ్మదేవుడు యముని సామవాక్యములచేఁ జక్కపరచి యతనిని దిరిగి యమలోకమునకుఁ బంపి గయు నేవిధముగా నైనను బరిమార్చినకాని యముని ప్రభుత్వము నిలువదని యాలోచించి పిదప గయుని యొద్దకు బ్రహ్మ బ్రాహ్మణవేషముతో వెళ్ళి యీక్రింది విధముగ దానశీలుడయిన యతనిని యాచించెను. (ఏమన) గయుడా! నేను చిరకాలము నుండి యొక క్రతువును జేయవలయు ననియెడి యభిలాషతో నుంటిని. కాని యందుసకుఁ దగిన పవిత్రస్థలము సంభవింపనందున క్రతువు చేయుట సిద్ధింపలేదు. నీవు సకల పుణ్యతీర్థముల యందలి మహిమ గలవాడని తెలిసికొని యజ్ఞము చేసికొనుటకు మహాపవిత్రమయిన నీ దేహమును యాచించుటకై నే నిచటకు వచ్చితినని బ్రాహ్మణ వేషముతో వచ్చిన బ్రహ్మ యాచింపగా, తథాస్తని గయుం డంగీకరించెను. పిదప బ్రహ్మ దేవుడు సకల పరికరములతోడను సకల దేవతలతోను క్రతువు జేయుటకు రాగా, గయుడు మహాదానశీలు డగుటచే దనను మోసగించుట కిట్లు బ్రహ్మ చేయుచుండెనని తెలిసియు వెంటనే తాను భూమిపైఁ బరుండెను. పదియామడల వెడల్పు నూటయిరువది యామడల పొడవుగల గయుని దేహమున దేవతలందఱును గూర్చుండి యెక్కి త్రొక్కుచుండిరి.

బ్రహ్మ యిట్లు తనమీద యాగము చేయుచున్నపుడు గయుడు ఇటునటు కదలుటచే నతని దేహమునందుఁ గూర్చుండిన వారలు తలక్రిందు లగుచు క్రిందఁబడుచుండిరి. పిమ్మట బ్రహ్మదేవుడు విష్ణుమూర్తితో నాలోచించి యడవిలో నున్న ధర్మశిలను దెప్పించి పంచక్రోశపరిమితమగు గయుని శిరముమీఁద నతఁడు కదలకుండ నుండుటకై పడవేయించెను. అట్లు చేయించినను గూడ గయుఁడు కదలుచునే యుండెను. పిదప బ్రహ్మదేవుడు భగవంతుడగు రమాకాంతుని ననేక విధముల గయుడు కదల లేకుండగ జేయు మని ప్రార్థింపగా, శ్రీహరియు బ్రహ్మయొక్క ప్రార్థన ననుసరించి గొప్ప యాదిగదాధరావతారమును ధరించి తన యెడమ పాదమును తురకల పుణ్యక్షేత్రమని యిప్పుడు చెప్పబడుచున్న మక్కా యందుంచి, తన కుడికాలును గయుని శిరమునందుంచి త్రొక్కి పెట్టి గయుని కదలకుండ జేసెను. గయుడును శ్రీహరితో నిటులఁ బలికెను. "శ్రీహరీ! నిరపరాధి నగు నన్నీవిధముగ ధర్మశీలుడవైన నీవు హతము చేయుట ధర్మము గాదు". భగవంతుడును కృపారసమును జూపు గయునితో నిట్లు పలికెను. గయుడా! జరిగిన దానికి వగవక యభీష్టమయిన వరమును నీవు కోరుకొనుమని చెప్పగా, గయుడును తన మనమున నాలోచించి యిట్లు శ్రీహరిని గోరెను. "ఆదిగదాధర! నాయందు పిండప్రదానము చేసినచో పితృదేవతలకు ముక్తి గలుగునట్లు వరమిని" మ్మని కోరగా, గదాధరుడును తథాస్తని యంగీకరించెను." గయుని శిరస్సు పంచక్రోశ పరిమితమను వచనానుసారము పంచక్రోశపరిమితమగు గయుని శిరఃప్రదేశమునగాని మిథిలాపుర సమీపములో నున్న జాజిపూర్ లో నున్న గయుని నాభిప్రదేశమున గాని, పిఠాపురమునందున్న పాదగయలోగాని

పితరుల నుద్దేశించి పిండప్రదానము చేయుటవలన పితృదేవతలకు మోక్షఫలము గలుగునని పురాణప్రసిద్ధికూడ గలదని తెలియదగినది.

ధర్మశిలావృత్తాంతముకూడ నితర పురాణాదులయందు విస్తృతముగా నున్నది. దాని నిచట ననుసంధానము చేసికొనదగినది. (ఏమన) యమధర్మరాజునకు కొమరిత యొకతె యుండెను. అమె సకల విద్యాపారంగతురాలును, సుందరియును మహాతపస్వినిగూడ నైయుండెను. అమెకుఁ దగిన వరుడు దొరకక పోవుటచే చిరకాలము బ్రహ్మచారిణి గానే యుండెను. యము డొకదినమున దన పుత్రికను బిలిచి యిట్లు చెప్పెను. పుత్రీ! నీకు దగినవరుడు నాకు గన్పడనందున నీవే తగిన వరుని జూచుకొని వివాహము చేసికొనుమని చెప్పగా, అమె యనేక తాపసాశ్రమముల కేగి తగిన వరుని వెదకుచుండగా నొకానొక యాశ్రమమున బ్రహ్మమానసికపుత్రు డయిన యొక మునినిఁ జూచి యతడు సకల విద్యాపారంగతుడని, తనకుఁ దగిన వరుడని నిశ్చయించుకొని తనను వివాహము చేసికొనుమని యమ్మునినిఁ గోరగా, ఆ మునియు నామెను వివాహము చేసుకొనుట కిష్టపడెను. కాని యామెతో నిట్లు ప్రతిన జేసికొనెను. (ఏమనగా) "ఓ కాంతా! నిన్ను వివాహమాడెదను గాని నాకు వ్యతిరేకముగా నీవు ప్రవర్తించినట్లు కన్పడినచో వెంటనే నిన్ను విసర్జించెదను. మన యిరువురకు వియోగము నాటితో గలుగు"నని చెప్పి వివాహమాడెను.

కొంత కాల పర్యంతము భర్తృమనోభీష్టము ననుసరించియే యామె ప్రవర్తించుచుండెను. ఇట్లుండ నొకదినమున నమ్మహర్షి భార్యతొడమీదను తనతలను పెట్టు కొని నిద్రించుచుండగా, అసమయమున బ్రహ్మదేవుడు తన కొడుకును కోడలిని జూచుటకై యమ్మునియాశ్రమమునకు రాగా, బ్రహ్మదేవునిజూచి యమునికూతరు పరిపరివిధముల మనమున ధర్మ సందేహము పడుచుండెను. (ఏమన) ఇప్పుడు నేను లేచి మామగారగు బ్రహ్మకు అర్ఘ్యపాద్యాదుల నిచ్చుట ధర్మమా! లేక లేచినచో నాభర్తకు నిద్రాభంగమును జేసినదాన నగుదును గాన లేవకుండ నుండుటయే ధర్మమా? యని కొంతసందేహించి నాభర్త నాకు గురువయినను అతని తండ్రియయిన బ్రహ్మ యతనికి గూడ గురువు కావున బ్రహ్మ కర్ఘ్యపాద్యాదుల నిచ్చి సేవచేయుటయే పరమధర్మమని తుదకు నిశ్చయించి తన తొడమీదనున్న తన భర్తృశిరమును మెల్లగాఁగ్రిందనుంచి తాను లేచి బ్రహ్మకర్ఘ్యపాద్యాదుల నిచ్చి పూజించుచుండెను. ఇంతలో నమ్ముని లేచి తన తండ్రియయిన బ్రహ్మ యచటకు వచ్చినట్లు తెలియక తనభార్య తన శిరస్సును నేలమీదనుబెట్టి వెళ్ళినదను నాగ్రహముచే తనభార్యను శిలారూపిణి యగునట్లు శపించెను. పిదప నామె తన భర్తకు జరిగిన సమాచారము నంతయు జెప్పి తనతప్పులే దని నిరూపించెనుగాని ప్రయోజనము లేకపోయెను.

పిదప నామె బ్రహ్మ నివ్విధముగా బ్రార్థించెను. జరిగినదానికి వగవను. నా కొక వరము నిమ్ము- అదియేదనగా శిలారూపిణియగు నాయందు పిండప్రదానము చేసినచో పితృదేవతల కక్షయఫలము కలుగునట్లు వరము నిమ్మని ప్రార్థింపగా, బ్రహ్మయు నటులనే యగుగాక యని వరము నిచ్చెను. పై కారణముచేతనే ధర్మశిలయని పేరుతో గొప్పబండయై యామె యడవియందుండగా, బ్రహ్మ దానిని దెప్పించి సకల పుణ్యతీర్థ మహిమాన్వితు డగు గయుని శిరమునందు పడవేయించె ననియెడి కథ యిచట ననుసంధేయము.

*ధర్మారణ్యం తతో గత్వా జీర్ణోద్ధారం విధాయ సః,
శ్రీ మాతరం చ సంపూజ్య స్వకులస్వామినం రవిమ్.
ప్రతిష్ఠాప్య తతో రామో గ్రామా న్దత్వా బహూన్మునః,
తద్రక్షాయై మరుత్సూనుం నియమ్య చ తతః పరమ్,
సీతాపురం వినిర్మాప్య తతో గంతుం సముద్యతః. 51-52½

పిదప రామచంద్రమూర్తి *ధర్మారణ్యమను పుణ్యక్షేత్రమునకు వెళ్ళి జీర్ణోద్ధారము చేసి ధర్మారణ్యమున కధిదేవత యగు శ్రీమాతను నచట బ్రతిష్ఠించి పూజించి తన కులమునకు మూలపురుషుడు, నధిపతియు నగు సూర్యభగవానుని గూడ నచట బ్రతిష్ఠించి పిదప బ్రాహ్మణులకు ననేక గ్రామముల నిచ్చి వారి రక్షణమునకై హనుమంతుని నియమించి సీతపేరుతో నొక పురమునుగూడ నిర్మింపించి యచటనుండి బయలుదేరుట కుద్యమించెను.

*ధర్మారణ్య మితి--శ్రీ రామచంద్ర కృత ధర్మారణ్య యాత్రావృత్తాంతస్తు స్కాంద మహాపురాణే బ్రహ్మఖండే విశేషతః ప్రపంచితం. త దత్ర సంక్షేపతః ప్రతిపాద్యతే. తథాహి--రామేణ రావణాది బ్రాహ్మణ రాక్షసాది హత్యాదోష నివృత్త్యయే తీర్థయాత్రాకరణాయ నిర్గతేన సమాపృష్టో వసిష్ఠోఽపి ధర్మారణ్యస్య సర్వపాపహరత్వం సర్వోత్తమత్వం చోక్తవాన్. తత శ్శ్రీరామచంద్రేణ గంగాది సర్వతీర్థ యాత్రాగమన పూర్వకం ధర్మారణ్య తీర్థయాత్రాకరణం. తత్ర మాండలిక పురం గత్వా తత్ర వాహనం త్యక్త్వా స్వయం స్వపరివారై స్సహ యాత్రావిధిం విధాయ శ్రీరామేశ్వర కామేశ్వరాభిఖ్య శివలింగే సంస్థాప్య కృతకృత్యతాం సమాసాద్య స్వస్థతయా నదీతీరే స్వపరివారై స్సహశయనం. తత్రార్ధరాత్రి సమయేఽకస్మా త్కస్యా శ్చి న్నార్యా రోదనం శ్రుత్వా తస్యావృత్తం విజ్ఞాతుం తత్సమీపం ప్రతి నిజదూతప్రేషణం;అథ తయా స్వయం తదాగమనే నిజవృత్తం నివేదయిష్యా మీతి దూతా న్ప్రతి కథనమ్; తతో దూతై శ్శ్రీరామసమీప మాగత్య తద్వచన కథనం. తత శ్శ్రీరామేణ స్వయం తదంతికం గతేన రోదనకారణే పృష్టేసతి తయా ధర్మారణ్యాధిదేవతయా శ్రీ మాత్రా దేవ్యా శ్రీరామప్రశంసాపూర్వకం లోహాసురకృత ధర్మారణ్య నిర్జనత్వరూప నిజదుఃఖ నివేదన పూర్వకం ధర్మారణ్యే పునః పూర్వవ ద్బ్రాహ్మణాది సర్వజన సదాచార కులాచార సంస్థాపన ప్రవృత్త్యు దేశేన శ్రీరామం ప్రతి ప్రార్థనా కరణమ్. తత శ్శ్రీమాతృదేవీవచనం శ్రుత్వా శ్రీరామేణ ధర్మారణ్యస్య పునః పూర్వ వత్సత్య మందిర నగరస్థితి స్థాపనార్థం జగన్మాతు స్సమీపే ప్రతిజ్ఞాం విధాయ ద్రుతం నిజదూతా న్సంప్రేష్య తద్ద్వారా యత్ర తత్ర స్థితాం స్తత్రత్యాన్సర్వబ్రాహ్మణాన్సుతి ప్రార్థనాపూర్వకం మహతా సత్కారేణాఽనీయ తేషాం పూజాసత్కారం విధాయ తేషాం వస్త్రాలంకార ధనప్రభృతి బహువిధ దానప్రదానమ్

అథ శ్రీరామేణ తేషాం తత్క్షేత్రనివాసినాం బ్రాహ్మణానాం పురతో ధర్మారణ్యక్షేత్రస్య జీర్ణోద్ధారం కృత్వా యజ్ఞపూర్వకం దాన ప్రదానార్థం ప్రార్థనాకరణం. తత స్తై స్సర్వై రపి బ్రాహ్మణైర్మిళిత్వా సమంత్ర్య శ్రీరామం ప్రతి స్వేషాం ప్రతిగ్రహ పరాఙ్ముఖత్వరూపస్వధర్మ కథన పూర్వక బ్రహ్మ విష్ణు మహేశ్వరాజ్ఞావర్తిత్వ వర్ణనం. తత శ్శ్రీరామేణ బ్రహ్మవిష్ణుశివాది సమస్త దేవతానాం స్మరణం. శ్రీరామస్య స్మరణమాత్రేణ బ్రహ్మాది సమస్త దేవానా మాగమనం. శ్రీరామేణ తేషాం పూజాదినా సత్కారకరణం. తత స్తై శ్శ్రీరామచంద్రస్య ధర్మారణ్య క్షేత్ర జీర్ణోద్ధారేఛ్ఛాం దృష్ట్వా ప్రశంసాకరణం. తత శ్శ్రీరామచంద్రేణ తేషా మనుజ్ఞామాదాయ ధర్మారణ్య క్షేత్రస్య జీర్ణోద్ధార కార్యారంభం విధాయ వివిధబహుశాలా గృహశాలా బ్రహ్మశాలానాం నిర్మాపణం కృత్వా తాసు సర్వాసు వివిధ ధనధాన్య ధేను రత్న వస్తుసంభారా న్సంపూర్య చతుశ్చత్వారింశ చ్ఛతగ్రామాణాం బ్రాహ్మణేభ్యః ప్రదానకరణమ్. షట్త్రింశ త్సహస్ర వణిగ్భ్య శ్శ్వేతాశ్వ చామరఖడ్గ ప్రదాన పూర్వకం బ్రాహ్మణానాం శుశ్రూషాకరణాయాజ్ఞాకరణం తత స్స్వకులస్వామి సూర్యప్రతిష్ఠాం కృత్వా బ్రహ్మదేవ శ్రీ మాతృదేవ్యాది దేవతాస్థాపన పూర్వకం దుర్గకుండ ధర్మవాపీ కూప ప్రభృతి నగరోపయోగి వ్యవస్థాం విధాయ తామ్రపట్టేజ్యఖండశాసనం విలిఖ్య బ్రాహ్మణేభ్యః ప్రదాయ తస్య ధర్మారణ్యక్షేత్రస్య తన్నివాసినాం బ్రాహ్మణానాం వణిజాంచ నిరంతరం రక్షార్థం మారుతే రాజ్ఞాకరణం. ఏవం జీర్ణోద్ధారం కృత్వా కృతకృ త్యేన శ్రీరామేణ శ్రీమాతరం సంపూజ్య ప్రణమ్య దేవేభ్యో ద్విజేభ్యశ్చాజ్ఞగ్రహణం. తతో దాశరథి స్సీతాసమన్వితో మహర్షిభిః బ్రాహ్మణేభ్య షోడశమహా దానకరణ పూర్వకం పంచపంచాశ ద్గ్రామానపి దదౌ. సీతానామ్నా సీతాపుర మిత్యేకం పురమపి నిర్మాపితవా నితిగాథాఽత్రాఽధేయా.

*ధర్మారణ్యమను పుణ్యక్షేత్రమునకు వెళ్ళి - శ్రీరామచంద్రమూర్తి ధర్మారణ్యమునకు యాత్రార్థము వెళ్ళిన వృత్తాంతము స్కాందమహాపురాణమున బ్రహ్మఖండమున విస్తృతముగ వర్ణింపబడినది. ఇచ్చట సంక్షేపముగ నదియే చెప్పఁబడుచున్నది. (ఎట్లన) శ్రీరామచంద్రమూర్తి రావణుడు మొదలగు బ్రాహ్మణరాక్షసులను వధించుటవలన గలిగిన హత్యాదిదోషములు పోవుటకై తీర్థయాత్రలు సేయుటకు బయలుదేరు సమయమున నేయే తీర్థములు గొప్పవని యడిగినట్లును వసిష్ఠుడు ధర్మారణ్యము సర్వపాపహరము సర్వోత్తమ మయినదని చెప్పినట్లును పిదప శ్రీరాచంద్రమూర్తి ముందుగ గంగాది పుణ్యతీర్థములను గొన్నింటిని సేవించి పిదప ధర్మారణ్యమునకు వెళ్ళినట్లును, అచట నున్న మాండలికనగరము నుండియే వాహనమును విడిచి తన పరివారములో యాత్రజేసి రామేశ్వర కామేశ్వర లింగములను రెంటిని నచట స్థాపించి తనను గృతార్థునిగాఁ దలుచుకొనుచు సుఖముగ నారాత్రి నదీతీరమున పరివారముతో గూడ శయనించినట్లు చెప్పబడినది.

మఱియు శ్రీరామచంద్రమూర్తి యారాత్రి నదీతీరమున శయనించియుండగా అర్ధరాత్రి సమయమున నొక స్త్రీ యేడ్చుచుండెను. ఆమె యొక్క రోదనమును రామచంద్రమూర్తి విని రోదనకారణమును దెలిసికొని రండని దూతలను బంపగా వారలు వెళ్ళి దుఃఖించుటకు గారణ మేమని యా స్త్రీని బ్రశ్నించిరి. కాని శ్రీరామచంద్రమూర్తి స్వయముగ నిచటకు

వచ్చినచో నాదుఃఖకారణమును దెల్పెదనని యాస్త్రీ చెప్పగా దూతలు తిరిగి శ్రీరామచంద్రమూర్తి యొద్దకు వచ్చి యా స్త్రీ జెప్పిన సంగతిని జెప్పగా, పిదప శ్రీరామచంద్రమూర్తియే స్వయముగ స్త్రీయొద్దకు వెళ్ళి రోదనము చేయుటకుఁగల కారణము నడుగగా ధర్మారణ్యమున కధిదేవత అయిన శ్రీ మాతయయిన యా స్త్రీ శ్రీరాముని బ్రస్తుతించి యిట్లు చెప్పదొడఁగెను. 'రామచంద్రా! నేను ధర్మారణ్యమున కధిదేవతయగు శ్రీమాతను. నే నేడ్వఁ గారణ మేమనగా లోహాసురుడు వేలకొలది బ్రాహ్మణక్షత్రియాదివర్ణములచే నలరారుచున్న యీ ధర్మారణ్యమునంతను నిర్జనముగా జేసివేసిన కారణముచే నేను దుఃఖపడుచుంటిని. ఈ ధర్మారణ్యమున దిరిగి బ్రాహ్మణాది వర్ణముల వారల నందఱిని నెలకొల్పి వర్ణాశ్రమధర్మ వ్యవస్థలను, కులాచారములను, సదాచారములను నీవు స్థాపించవలయు నని నిన్ను బ్రార్థించుచుంటిని" అని శ్రీమాత చెప్పెను.

ఆమె వచనములను విని శ్రీరామచంద్రమూర్తి తిరిగి యిచ్చట నగరమును భవనములను క్రొత్తగ నిర్మింపజేసి పూర్వమునందు వలె జేసెదనని జగన్మాతయగు శ్రీమాత సమక్షమున దాను బ్రతినజేసి వెంటనే దూతలను బిలిచి, వారల ద్వారా అచ్చటచ్చట నున్న మహర్షులను ప్రార్థనా పూర్వకముగా పిలిపించి, వారలను స్వయముగఁ బూజించి, వస్త్రాలంకారాదుల నిచ్చి, ధనమిచ్చి, పిదప శ్రీరామచంద్రమూర్తి క్షేత్రవాసులయిన యా బ్రాహ్మణులముందే జీర్ణమయిన ధర్మారణ్యము నంతను బాగుచేయించి దానముల నిచ్చెదనని యా బ్రాహ్మణులను ప్రార్థింపగా; ఆ బ్రాహ్మణు లందఱును గలసి యాలోచించి తాము ప్రతిగ్రహము పట్టమని పరాఙ్ముఖత్వమును జూపి స్వధర్మమును జెప్పి బ్రహ్మవిష్ణుశివాత్మకు లగు త్రిమూర్తుల యాజ్ఞావశమున తాము ప్రతిగ్రహము చేయకపోవుటను జెప్పిరి.

పిదప శ్రీరామచంద్రమూర్తి బ్రహ్మ విష్ణ్వాదిసమస్తదేవతలను స్మరింపగా, శ్రీరాముని స్మరణమాత్రముననే బ్రహ్మాది సమస్తదేవతలు రాగా, శ్రీ రామచంద్రమూర్తి వారలను సత్కరించెను. పిదప జీర్ణమయిన ధర్మారణ్యమును దిరిగి యుద్ధరింపవలయు ననియెడి శ్రీరాముని కోరికలను వారలు కనిపెట్టి బ్రహ్మాదిదేవతలుకూడ శ్రీరాముని గొనియాడిరి. శ్రీరామచంద్రమూర్తియును వారల యనుజ్ఞను బడసి జీర్ణోద్ధార కార్యము నారంభించి బహిశ్శాలలు, గృహశాలలు, బ్రహ్మశాలలు, మొదలగు వానిని నిర్మింపజేసి యాశాల లన్నింటిలో వివిధము లయిన ధనధాన్యరత్నవస్తు సంభారములనుగూడ నింపి నూట నలుబది గ్రామములను బ్రాహ్మణులకు దానముచేసెను. ముప్పదియారువేల వైశ్యులకు శ్వేతాశ్వములను చామరములను ఖడ్గములను రామచంద్రమూర్తి యిచ్చి వారలను బ్రాహ్మణులకు శుశ్రూష చేయునట్లు నియమించెను. పిదప శ్రీరామచంద్రమూర్తి తమకులమునకు మూలపురుష డయిన సూర్యభగవానుని గూడ నచటఁబ్రతిష్ఠించెను. మఱియు ధర్మ కుండము, ధర్మకూపము, ధర్మవాపి మొదలగు నగరోపయోగకరము లగు బావులు మొదలగువాని నేర్పరచి రాగిఫలకమున నఖండశాసనమును లిఖించి యా బ్రాహ్మణుల కిచ్చి ధర్మారణ్యమున నివసించు బ్రాహ్మణులు మొదలగు వారలను రక్షించుటకై హనుమంతుని నాజ్ఞాపించెను.

ఇవ్విధముగ జీర్ణోద్ధారమును జేసి శ్రీరామచంద్రమూర్తి కృతకృత్యుడై శ్రీమాతను బూజించి నమస్కరించి దేవతలవలనను, బ్రాహ్మణుల వలనను ఆశీర్వాదమును బొంది పిదప సీతాసమన్వితుడయి రామచంద్రమూర్తి మహర్షులతో గలసి యొకయజ్ఞమునుగూడ నచటఁ జేసి యజ్ఞాంతమున సీత చెప్పగా బ్రాహ్మణులకు షోడశమహాదానముల నిచ్చుటయే కాక యేబదియైదు గ్రామములనుగూడ నిచ్చి సీతపేరుతో సీతాపురమను నొక పురమును గూడ నిర్మింపించె ననియెడి కథ యిచట ననుసంధేయము.

వృత్త్రయో రామచంద్రేణ వితీర్ణాస్తు ద్విజన్మనామ్,
కుంభీపాల నృపాలేన నాశితా అపి మారుతేః,
*కక్షరోమ ప్రభావేణ రక్షితా స్సుస్థిరా స్తతః. 53 - 54

శ్రీ రామచంద్రమూర్తి చేతను బ్రాహ్మణుల కివ్వబడిన వృత్తులు చిరకాలమున వారలకు భోగ్యములయి యుండి కాలక్రమమున కుంభీపాలుడను రాజుచే నపహరింపబడినను హనుమంతుని రోమ ప్రభావముచే బ్రాహ్మణవృత్తు లన్నియు దిరిగి సురక్షితములయి స్థిరము లయ్యెను.

---

* కక్షరోమప్రభావేణేతి—అత్రాపీయం పురాణ గాథాఽనుసంధేయా- ఆమభూపాల ఇతి కశ్చన రాజా త్యాసీత్. రత్నగంగానామ్నీ తస్య దుహితా క్షపణకై ర్మోహితతయా జైనధర్మపరాయణాఽభూత్, తతః బ్రహ్మావర్తాధిపతయే కుంభీపాలాయామభూపాలో నిజకన్యకాం దత్తవాన్. తద్వివాహకాలే ఆమభూపేన జామాత్రే ధర్మారణ్య నికటస్థిత మోహేరకపు రముపదదౌ. తతః కుంభీపాలోఽపి నిజపుర ముత్సృజ్య ధర్మారణ్యం సమాగతః. మోహేరకపురం నిజరాజధానీం విధాయ సర్వతో జైనధర్మా న్ప్రపంచయతిస్మ శ్రీరామచంద్ర సకాశతో లబ్ధ శాసనపత్రాణాం బ్రాహ్మణానాం వృత్తిలోపే సతి సర్వేఽపి బాడబా మిళిత్వా కాన్యకుబ్జదేశే సార్వభౌమ మామభూపతిం గత్వా రామదత్త శాసనపత్ర వృత్తాంతం నివేద్య తజ్జామాతృకృత నిజవృత్తిలోప వృత్తాంత మప్యనివేదయన్- తత స్తద్ద్విజద్వారా సోఽపి జామాత్రే రామ శాసనపాలనాయాఽజ్ఞాం ప్రేషితవాన్ - సత్యామపి శ్వశు రాజ్ఞాయాం రామశాసనానాదరం కృత్వా బ్రాహ్మణేభ్యో వృత్తిహరణార్థ ముద్యమ్య నాస్తికవాదేన మారుతేరానయనేన ప్రత్యయో దీయతా మితి బ్రాహ్మణా న్ప్రతి కథిత వాన్కుంభీపాలః. తత స్సర్వే సేతుబంధే స్థితం మారుతిం ప్రత్యానేతుం రామేశ్వరం ప్రతిగతా స్త్రీ సహస్రబ్రాహ్మణా. మధ్యేమార్గ మతిశ్రమఖిన్నానాం తేషాం సమీపే శ్రీరామప్రేరణయా మారుతి శ్చ వృద్ధబ్రాహ్మణరూపేణాఽగతవాన్. తా న్బ్రాహ్మణా న్బహుధా పరీక్ష్యాఽంతతో నిజరూపం దర్శయిత్వా హనుమాం స్తా న్సేతుబంధ మప్యానీయ రామలింగేశ్వరదర్శనం కారయిత్వా బహుధా సన్మానిత వాన్- తత స్తేఽపి బాడబాః బహుధా తం తుష్టువుః, స్వాగమనకారణం చ ప్రాహుః. తేన తుష్టో మారుతి ర్ద్విజేభ్యోఽభిజ్ఞానార్థం కక్ష ద్వయస్థరోమ్ణాం పృథ క్పృథ గ్రోమద్వయం ప్రదాయ క్రమేణ రాజ్ఞః సమగ్రైశ్వర్య దహనార్థం చ పునరుజ్జీవనార్థం చ రాజద్వారే ప్రక్షేపణాయాఽజ్ఞాం దత్త వాన్. తత స్తద్రోమ ద్వయం సమాదాయ గంతు ముద్యుక్తేషు తేషు పరమకృపాళుర్భగవా న్మారుతి స్తా న్దశ యోజన విస్తీర్ణశిలాయాం స్థాపయిత్వా శయనాయ విజ్ఞప్తిం కృతవాన్. తత స్తేషు నిద్రాణేషు మారుతి ర్నిజపితు ర్వాయోర్ద్వారా తాం చ శిలాం ధర్మారణ్యం ప్రాపితవాన్.

అథ తేఽపి సముత్థితా విస్మితాః ప్రభాతే పౌర్వాహ్ణిక కర్మసమాప్త్యనంతరం రాజసభాంగతాః నిజగ్రామవృత్తి ప్రదానాయ మారుతిసందేశం రాజ్ఞే నివేదయామాసుః, తద్బ్రాహ్మణోదిత మారుతి సందేశం శ్రుత్వా కుంభీపాలేన తదనాదరణే క్రియమాణే తేఽపి మారుతిప్రదత్త కక్ష రోమద్వయ మధ్యత ఏకస్య వామకక్షస్థరోమ్ణః రాజద్వారే ప్రక్షేపణం చక్రుః, తేన ప్రక్షేపణమాత్రేణ తత్కాలమేవ

తస్య కుంభిపాలస్య రాజ్ఞ స్సమస్త స్త్రీ పుత్రగజాశ్వాదివైభవం దగ్ధ మభూత్. రాజా కుంభిపాల స్తదీయాః క్షపణకాశ్చాఽగ్ని ప్రకోపేనాతీవ దుర్దశాం ప్రాపుః తతః కుంభిపాలః క్షపణకాశ్చ బ్రాహ్మణానేవాఽగతికా శ్శరణ మాపుః. కృపాళవో బ్రాహ్మణాశ్చ తస్మై భూపతయే శ్రీమారుతిప్రదత్తదక్షిణ కక్షరోమ దదుః. తస్మిన్ రాజద్వారే ప్రక్షిప్తమాత్రే రాజ్ఞః పున స్సమస్త స్త్రీ పుత్ర గజాశ్వాది వైభవసంజీవన పురస్సర సర్వశాంతి ప్రాప్తి రభూత్- తత స్సంజాత శ్రీరామ మారుతి ప్రభావప్రత్యయః కుంభిపాలోఽపి విప్రేభ్యః పురేవ నవీనం వృత్తిశాసన పత్రం దదా వితి స్కాందపురాణగాథాఽ త్రానుసంధేయా.

* హనుంతుని రోమప్రభావముచే- ఇచ్చటగూడ నీ క్రింది పురాణగాథ యనుసంధేయము - ఆమభూపాలుడును నొకరాజు గలడు. అతనికి రత్నగంగ యను కొమరియొక్కతెయుండెను. ఆమె జైనుల మతప్రబోధములచే మోహింపబడి జైనమతమును స్వీకరించెను. పిమ్మట ఆమభూపాలుడు తన కూతురయిన రత్నగంగను బ్రహ్మవర్తదేశపు రాజయిన కుంభిపాలు డను జైనమతావలంబికె యిచ్చి వివాహము చేసెను. వివాహకాలమున ఆమభూపాలుడు తన యల్లునకు ధర్మారణ్య సమీపమునందలి మోహేరకపురమును కట్నముగా నిచ్చిన కారణమున కుంభిపాలుడు తనపురమును విడిచి మోహేరక పురమునే రాజధానిగా జేసికొని యచ్చట నుండుచుండెను. అచ్చటనుండి యా కుంభిపాలుడు జైనధర్మములను వ్యాపింపజేయ మొదలిడెను.

శ్రీరామచంద్రునివలన పొందబడిన శాసనపత్రములు గల బ్రాహ్మణుల వృత్తులన కుంభిపాలు డపహరింప మొదలిడగా. బ్రాహ్మణు లందఱు కలసి కుంభిపాలుని మామయయిన కాన్యకుబ్జ దేశ సార్వభౌము డయిన యామభూపతియొక్క సమీపమునకు వెళ్ళి శ్రీరామచంద్రమూర్తి తమ కిచ్చిన శాసనపత్రముల వృత్తాంతమును జెప్పగా. ఆమభూపాలుడు తనయొద్దకు వచ్చిన బ్రాహ్మణులద్వారా తనయల్లునకు బ్రాహ్మణవృత్తుల నపహరింప వద్దని వర్తమాన మంపెను. కాని కుంభిపాలుడు తనమామయొక్క మాటయందునను; రామ శాసనమునందుననుగూడ ననాదరమును గన్పరచి బ్రాహ్మణవృత్తుల నపహరించుటకే యుద్యమించి బ్రాహ్మణులతో నాస్తికవాదము చేసి మీకు. రక్షణకై హనుమంతుని రాము డేర్పరచెనుగదా. హనుమంతుని నిచటకుఁదీసికొని వచ్చినచో నేను నమ్మెదనని కుంభిపాలుడు బ్రాహ్మణులతో చెప్పగా; బ్రాహ్మణులందఱు కలసి యాలోచించి మూడువేల బ్రాహ్మణులు రామేశ్వర సేతుబంధమువద్ద తపస్సు చేసికొనుచున్న హనుమంతుని సమీపమునకు బయలుదేరి వెళ్ళిరి.

మధ్యమార్గములో శ్రమపడి యిట్లు తనసమీపమునకు వచ్చుచున్న బ్రాహ్మణులయొద్దకు హనుమంతుడు వృద్ధబ్రాహ్మణ వేషముతో నెదురుగవెళ్ళి యా బ్రాహ్మణులను బహువిధముల బరీక్షించి పిదప నిజరూపమును జూపి వారలను సేతుబంధమునకుఁ దీసికొనివచ్చి రామలింగేశ్వరదర్శనమును గూడ వెంటనుండి చేయించి యనేకవిధముల వారలను సన్మానించెను. బ్రాహ్మణులుగూడ హనుమంతుని స్తుతించి తమకష్టములను జెప్పగా. హనుమంతుడు వారలయం దనుగ్రహము గలవాడై గుర్తునకై తన రెండు చంకలలోనున్న రోమములలో వేఱువేఱుగ రెండిటి నిచ్చి యిట్లు వారలతోఁ జెప్పెను. ఓ బ్రాహ్మణులారా ఈ రెండురోమములలో

పశ్చా ద్రఘుపతి స్సీతాలక్ష్మణాద్యై స్సమన్వితః,
విమానేనా ఽఖిలై స్సార్ధం నైమిశారణ్య మాగతః.
తత్రత్యాం స్తాపసా న్నామ స్సంపూజ్య మునిభిః పునః,
సంస్తుతః పూజిత శ్చాగా త్తీర్థం కనఖలం తతః.
స్నాత్వా కనఖలే తీర్థే కుశావర్తం రఘూద్వహః,
సంసేవ్య సకలై స్సాకం హృషీకేశం సమాగతః. 53-55½

నెడమచంకలోని రోమమును రాజద్వారములో మీరు పడవేసినచో రాజుయొక్క సకల మయిన యైశ్వర్యము దగ్ధము కాగలదు. కుడిచంకలోని రోమమును రాజద్వారమున బడవేసినచో మఱల దగ్ధమయిన వాని సంపద యంతయు దిరిగి రాగలదని గుర్తుచెప్పి రెండురోమములను హనుమంతుడు బ్రాహ్మణుల కివ్వగా. ఆ రెండురోమములను దీసికొని యా బ్రాహ్మణులు తిరిగి వెళ్ళుట కుద్యమింపగా పరమకృపాళు డగు హనుమంతుడు వారలను నడిచి వెళ్ళవద్దని చెప్పి యారాత్రి సమయమున పదియామడ పొడవుగల శిల నొకదానిని దెచ్చి దానిమీదను పరుండమని చెప్పెను. ఆ బ్రాహ్మణులును హనుమంతుని యాజ్ఞాప్రకారము ఆశిలపైఁ బరుండి నిద్రించుచుండ నర్ధరాత్రిసమయమున హనుమంతుడు తనతండ్రి యయిన వాయుదేవునిద్వారా బ్రాహ్మణులు పరుండిన యాశిలను ధర్మారణ్యమునకుఁ బంపెను.

పిదప ప్రాతఃకాలమున బ్రాహ్మణులు లేచి చూచుసరికి ధర్మారణ్యములోఁ దాముండగా వార లత్యాశ్చర్యమును బొంది ప్రాతఃకృత్యములను దీర్చికొని రాజసభకు వారలు వెళ్ళి తమవృత్తులను దమ కిప్పింప హనుమంతుని యాజ్ఞ యయ్యెనని రాజుతో జెప్పగా. బ్రాహ్మణులు చెప్పిన హనుమత్సం దేశమును కుంభిపాలుడు విని యనాదరమును జూపింపగా. బ్రాహ్మణులు చేయునదిలేక వెంటనే హనుమంతు డిచ్చిన రెండురోమములలో నతని యెడమచంకలోని రోమమును రాజద్వారమునందుఁ బడవేసిరి. ఆరోమమును బడవేయుటతోడనే వెంటనే కుంభిపాలుడను రాజుయొక్క భార్య, పుత్రులు, చతురంగబలము, సంపదయు, నంతయు గూడ దగ్ధమయ్యెను. రాజును రాజునకు మిత్రులగు జైనులుగూడా దుర్దశకు పాలయిరి. పిమ్మట కుంభిపాలుడును అతని మిత్రులగు బౌద్ధులుకూడ భయపడి గతిలేక యాబ్రాహ్మణునే శరణుపొందిరి. కృపాస్వభావము గల యా బ్రాహ్మణులుకూడ కనికరించి మారుతి తమ కిచ్చిన హనుమంతుని కుడిచంకలోని రోమమును రాజు చేతిలో బ్రాహ్మణు లుంచి రాజద్వారమున బడవేయింపగా, రాజుయొక్క దారపుత్రాదులు, చతురంగబలము, అతని యైశ్వర్యము అంతయు దిరిగి జీవించెను. (యథాప్రకారముగా నుండెను) పిదప కుంభిపాలుడు శ్రీరామునియందును హనుమంతుని ప్రభావమునందుఁగూడ నమ్మిక గలవాడై బ్రాహ్మణులకు నూతనముగ దానుగూడ నూతనశాసనపత్రములు వ్రాయించి యిప్పించె ననియెడి స్కాందపురాణ గాథ యిచట ననుసంధేయము.

పిదప రామచంద్రమూర్తి సీతాలక్ష్మణాదులతో ధర్మారణ్యమునుండి విమానము మీద బయలుదేరి నైమిశారణ్యమునకు వెంటనే వచ్చి యచ్చటనున్న మునులను బూజించి మునులచే స్తుతింపబడియు పూజింపబడియు నచటనుండి బయలుదేరి క్రమముగ కనఖలతీర్థమునకు వచ్చి యచ్చట స్నానముచేసి కుశావర్తమును సేవించి యచ్చట నుండి యందఱితో గూడి విమానమార్గమున హృషీకేశమునకు వచ్చెను.

దేవప్రయాగ మగమ త్తతో రామోఽఖిలై స్సమమ్,
తతో నిర్గత్య సహసా నరనారాయణాశ్రమమ్.
గతోఽవనిసుతాద్యైస్తు మానసం చ గత స్సరః,
తతో బ్రహ్మసరో గత్వా గంగోత్పత్తిపదం తతః,
సంసేవ్య నిరగా ద్భూయో రామచంద్రోఽఖిలై స్సమమ్. 57-58

శ్రీరామచంద్రమూర్తి యచటనుండి యందఱితో దేవప్రయాగకు వెళ్ళి యచ్చటనుండి వెంటనే బదరికాశ్రమమునకు వెళ్ళి నరనారాయణులను సేవించి యచ్చటనుండి బయలుదేరి మానససరస్సునకు బ్రహ్మసరస్సునకు వెళ్ళి యచ్చట నుండి గంగోత్తర, యమునోత్తరల కేగి యచ్చటనుండి యందఱితో విమానముమీద వెనుకకు బయలుదేరెను.

కామేశ్వరం తతో గత్వా శ్రీరామో భైరవేశ్వరమ్,
యోగీశ్వరం చ గౌరీశం సిద్ధేశం సంగమేశ్వరమ్.
కుంభీశ్వరం విచిత్రేశం గరుడేశ్వర మప్యథో,
భార్గవేశం వృషేశం చ పులహేశ్వర మప్యథ.
సోమేశ్వరం జంబుకేశ మచలేశం క్రమా ద్గతః,
విమానేనాఽఖిలై స్సాకం సంసేవ్య నిరగా త్తతః. 59 - 61

పిదప శ్రీరామచంద్రమూర్తి కామేశ్వరుని, భైరవేశ్వరుని, యోగీశ్వరుని, సిద్ధేశ్వరుని, గౌరీశ్వరుని, సంగమేశ్వరుని, కుంభీశ్వరుని, విచిత్రేశ్వరుని, గరుడేశ్వరుని. భార్గవేశ్వరుని. వృషభేశ్వరుని, పులహేశ్వరుని, సోమేశ్వరుని, జంబుకేశ్వరుని సేవించి క్రమముగ విమానము నెక్కి యందఱితో నచటనుండి బయలుదేరెను.

శివగంగాం తత స్సర్వై శ్చక్రతీర్థం చ రాఘవః,
శంఖతీర్థం శుక్రతీర్థం సంసేవ్య నిఖిలై స్సమమ్.
తీర్థం చ భార్గవాభిఖ్య మగ్నితీర్థం క్రమాద్గతః,
సంసేవ్య హంసతీర్థం చ కోటితీర్థం తతో గతః.
పక్షితీర్థం గత స్తస్మా ద్రామేశ్వర మథాఽగతః. 62 - 63½

పిదప శ్రీరామచంద్రమూర్తి యందఱితో బయలుదేరి శివగంగకు, వెళ్ళి యచటనుండి శంఖతీర్థమును, చక్రతీర్థమును, శుక్రతీర్థమును సేవించి, యచ్చట; నుండి భార్గవతీర్థమునకును, అచ్చట నుండి యగ్నితీర్థమునకును వెళ్ళి, యచ్చటనుండి హంసతీర్థమును, కోటితీర్థమును సేవించి యచ్చటనుండి పక్షితీర్థమునకు వెళ్ళి పిదప రామేశ్వరమునకు వెళ్ళెను.

సేతుబంధే తత స్స్నాత్వా వైద్యనాథం సమాగతః,
విమానేనాఽఖిలై స్సాకం మధ్యార్జున మపి క్రమాత్,
సంసేవ్య రాఘవ స్సర్వై రరుణాచల మాగతః. 65

శ్రీ రామచంద్రమూర్తి పిదప సేతుస్నానము చేసి, వైద్యనాథమునకు వచ్చి వైద్యనాథేశ్వరుని సేవించి, యచటనుండి విమానారూఢుడై యందరితో మధ్యార్జునమునకు వచ్చి స్వామిని సేవించి, పిదప నందఱితో, అరుణాచలమునకు వచ్చెను.

శ్రీరంగేశం తతో గత్వా విమానేన తతః పరమ్,
నదీం వేగవతీం గత్వా కావేరీం చ మహానదీ.
స్నాత్వా పుణ్యజలే పశ్చా చ్ఛేషాచల ముపాగతః,
సంసేవ్య వేంకటేశం చ కాళహస్తీశ్వరం తథా,
శ్వేతారణ్యం తతో గత్వా వేదారణ్యం తతో గతః. 66 - 67

అరుణాచలమునుండి శ్రీరామచంద్రమూర్తి యందఱితో శ్రీరంగమునకు విమానముమీదను వెళ్ళి స్వామిని సేవించి, వేగవతీ నదియందునను కావేరీనదియందునను పుణ్యజలములలో స్నానముచేసి, పిమ్మట, శేషాచలమునకు వచ్చి వేంకటేశ్వరుని సేవించి కాళహస్తికి వచ్చి స్వామిని సేవించి శ్వేతారణ్యా వేదారణ్యములకు వెళ్ళెను.

కృష్ణవేణీ మథాఽగత్య స్నాత్వా దానా న్యనేకశః,
కృత్వా లక్ష్మణముఖ్యైస్తు సహితో రఘునందనః,
గోదావరీ మథాఽగత్య స్నాత్వా తస్మి న్దినేఽవసత్. 68-69

అచ్చటనుండి శ్రీరామచంద్రమూర్తి బయలుదేరి, కృష్ణానదికివచ్చి స్నానము చేసి యచ్చట ననేకదానములను జేసి, సీతా లక్ష్మణులు మొదలగు వారితో గూడ నచటనుండి గోదావరికి వెళ్ళి యచ్చటి శుభజలములలో స్నానము చేసి యాదినమునం దచట నుండెను.

ఏవం దాశరథి స్థ్సలాని బహుశో గత్వా పవిత్రాణ్యరమ్
నానాపుణ్యతలేషు చాన్నవసతీః కృత్వా చ లింగా న్యపి.
సంస్థాప్యాఽ వనిజాత్మజననీమిత్రాదిభిస్సంయుతం
సాకేతం పుర మాజగామ సచివై స్సర్వత్ర చాలంకృతమ్. 70

ఇవ్విధముగ శ్రీరామచంద్రమూర్తి యనేక పుణ్యతీర్థముల కేగి యనేకపుణ్యస్థలములలో అన్నవసతుల నేర్పరచి యనేక లింగములను గూడ బ్రతిష్ఠించి పిదప సీతాలక్ష్మణులు మొదలగు వారితోడను, తనతల్లుల తోడను, తన మంత్రులతోడను గూడి తిరిగి యయోధ్యాపురమునకు వచ్చెను. శ్రీ రామచంద్రమూర్తి వచ్చుచున్నట్లు తెలిసికొని పురమును మంత్రులు నలంకరింపఁ జేసిరి.

నానానూతనరత్నతోరణయుతాం శ్రీగంధసిక్తాపణాం
నానాచిత్ర విచిత్ర దీపనివహై స్సంశోభితాం సర్వతః,
సంప్రాప్యాత్మపురీం తతో రఘుపతి స్సర్వై స్సమం సత్వరం
యానా త్సోఽ ప్యవరుహ్యామంత్రిభిరలం సంపూజ్యమానస్తతః.

నానా వాద్యనినాద వారవనితాసంగీత నృత్యాదిభిః
కిం చ బ్రాహ్మణ వేదమంత్ర నినదై ర్నిర్గత్య సర్వై స్సమమ్
శ్రీరామ స్సరయూం గతో విధివిధానేనాఽశు తస్యా పున
స్స్నాత్వా చాఽత్మగృహం వివేశ నిఖిలై స్సాకం తత స్తుష్టహృత్. 71-72

మఱియు నూతన రత్నతోరణములచే నలంకరింపబడినదియును. మంచిగంధపు జలముచేఁ దడుపబడిన రాజవీథులు గలదియును,అనేక విధము లయిన చిత్రవిచిత్ర దీపములచే విరాజిల్లు చున్నదియు నగు తన

యయోధ్యాపురమునకు శ్రీరామచంద్రమూర్తి యందఱితోడను వచ్చి విమానమునుండి దిగి మంత్రులు మొదలగు వారిచేఁ బూజింపబడెను. మఱియు, అనేక వాద్యఘోషములు, వేశ్యల సంగీతము నృత్యము మొదలగు వానితోడను, బ్రాహ్మణుల వేదఘోషముల తోడను, బయలుదేరి యందఱితో శ్రీరామచంద్రమూర్తి సరయూనదికి వచ్చి విధివిధానముగ నచట స్నానము చేసి సంతోషముతో పిదప నందఱితో దనగృహమునఁ బ్రవేశించెను.

వాసిష్ఠోక్తివిధానతో రఘుపతి స్తస్మిన్దినే ఽభోజనః
కృత్వోపోషణ మప్యథో పరదినే సౌమిత్రి ముఖ్యై స్తదా,
సంయుక్తో దధినామకం తు విధినా శ్రాద్ధం చ కృత్వా తదా
దానా న్యప్యమితాని బాడబచయాయాఽదా న్ముదా ధర్మవిత్. 73

పిదప వసిష్ఠుడు చెప్పినట్లు ధర్మవిదుడగు శ్రీరామచంద్రమూర్తి యా దినమున భోజనము చేయక యుపవాసము చేసి పిమ్మట పరదినమునందు లక్ష్మణుడు మొదలగు వారలతో గలసి దధిశ్రాద్ధమును జేసి యనేక దానములను గూడ బ్రాహ్మణుల కొసగెను.

సచ్చింతామణి కామధేనుకృపయా శ్రీరామచంద్రప్రభు
ర్దివ్యాన్నై శ్చ రసైః పురస్థితజనా నన్యాంశ్చ సర్వా నథో,
సంతర్ప్యాఽపి చ వస్త్రభూషణముఖై రభ్యర్చ్య సర్వై స్స్తుత
స్సాకేతే నిజమందిరేఽవనిసుతాయుక్త స్సుఖేనాఽవసత్. 74

పిమ్మట శ్రీరామచంద్రమూర్తి కామధేనువు చింతామణుల కృపచే భక్ష్య భోజ్యాది సకల పదార్థములను సృష్టింపఁజేసి పురజనులకే కాక దేశ దేశములయందలి ప్రజల కందఱకును గూడ సంతర్పణములను జేసి యందఱిని వస్త్రభూషణాదులతో సత్కరించి యఖిలజనులచే గొనియాడబడుచు సీతాసమేతుడై తన దివ్యభవనమున సుఖముగ నుండెను.

యే శృణ్వంతి జనా రఘూత్తమవిభో ర్యాత్రా కథాం తే పున
స్తత్తీర్థఫలం వ్రజేయు రపి చాసత్పాతకేభ్యోఽప్యరమ్
ముక్తా స్స్వర్భువి యే వ్రజంతి సుజనా యాత్రాస్స్వయం కిం పున
శ్శుద్ధా స్తే స్యు రితి ధ్రువం రఘుపతి స్తేషు ప్రసన్నో భవేత్. 75

శ్రీ సీతారాముల తీర్థయాత్రాకథలను ఏ జనులు వినెదరో, వారలు తీర్థయాత్రలను సేవించిన ఫలమును బొందెదరు. మఱియు సర్వపాపవిముక్తు లగుదురని వేఱుగ జెప్పున దేమి? వారల విషయమై శ్రీరామచంద్రమూర్తి ప్రసన్ను డగును.

ఆశ్చర్యరామాయణే ఉత్తరకాండే అష్టమస్సర్గ స్సమాప్తః

ఆశ్చర్యరామాయణమున ఉత్తరకాండమున నెనిమిదపసర్గము సమాప్తము.



నవమసర్గః - తొమ్మిదవసర్గ

శ్రీరామే పరిపాలయ త్యథ మహీం జాతు ద్విజన్మా పునః
కశ్చి జ్జానపదో మృతం నిజసుతం త్వాదాయ సీతాపతేః,
సింహద్వార ముపాగతో రఘుపతిం తూద్దిశ్య తత్ర స్థితాన్
ప్రాహైవం మనుజా న్వచాంసి కఠినా న్యేవా విచార్య ద్రుతమ్. 1

శ్రీరామచంద్రమూర్తి భూమినిఁ బరిపాలించుచుండ నొకప్పు డొక పల్లెటూరు బ్రాహ్మణుడు మృతపుత్రుని భుజముమీద బెట్టుకొని రామచంద్రమూర్తి యొక్క సింహద్వారమువద్దకు వచ్చి నిలబడి యచ్చట నున్న మనుష్యులలో రామచంద్రమూర్తి నుద్దేశించి కఠినోక్తుల నవిచారితముగా నిట్లు పలికెను.

శ్రీరామప్రభుదుష్కృతా న్మమ సుతో ఽభుక్త్వైవ భోగాన్పున
ర్బాలో ఽయం త్వవిధాయ పైతృక మపి ప్రాపాపమృత్యుం వృథా,
వ్యక్తం రాఘవ దుష్కృతం య దధునా బాలో మామాగా న్మృతిమ్,
కించై తావ దముష్య పాలనవిధౌ నైవం పురా ఽభూ ద్ధ్రువమ్. 2

ఓ మానవులారా! శ్రీ రామచంద్రమూర్తి యొక్క దుష్కృతము వలన నా బాలుడు విషయభోగములను భుజింపకయే పితృకర్మ చేయకయే బాల్యముననే యపమృత్యువుపాలయ్యెను. నాకొకడే పుత్రుడు. అత డపమృత్యువు పాలగుటచే శ్రీరాముని దుష్కృతము వ్యక్తమగుచుండెను. ఇంతవరకు పూర్వమెన్నడును రామరాజ్యమున తండ్రి జీవించియుండ పుత్రుని మరణ మెచ్చటను సంభవింపలేదు.

న చైకా బాలహత్యైవ నావిశ ద్రఘునందనమ్,
కింతు స్త్రీ బ్రహ్మహత్యాపి ప్రవేక్ష్యతి మృతిం గతే.
స భార్యే మయ్యరం నూన మితి తద్ద్విజభాషితమ్,
కర్ణాకర్ణికయా శ్రుత్వా గత్వా తం రఘునందనః,
సాంత్వయిత్వా ద్విజం పశ్చా త్తత్రత్యం గురు మబ్రవీత్. 3-4 ½

శ్రీరామచంద్రమూర్తి కీ బాలహత్య యొక్కటియే సంభవింప లేదు. పుత్రవియోగముచే తలిదండ్రుల మయిన మేమును మరణింప సిద్ధముగా నున్నందున స్త్రీహత్యయు బ్రహ్మహత్యయు గూడ శీఘ్రములో సంభవింప నున్నవని యా బ్రాహ్మణుడు మాట్లాడుచుండగా ఆ బ్రాహ్మణుని దుర్భాషణములను కర్ణాకర్ణికగా శ్రీరామచంద్రమూర్తి కూడ విని వెంటనే యా బ్రాహ్మణుని యొద్దకు వచ్చి సామవచనములతో ననునయించి తీసికొనివచ్చి కూర్చుండ బెట్టి పిదప వసిష్ఠునితో నిటుల బలికెను.

కిం కార్యం త్వధునా మయాఽద్య భవతాఽప్యాకర్ణితం త ద్వచః,
ప్రాణత్యాగకృతే యతేఽహ మధునా నోచే ద్గురో తద్వచః,
శ్రుత్వా శుద్ధి ముపై మ్యహం కథ మితి శ్రుత్వా తదీయం వచః
ప్రాహైవం రఘునందనంప్రతి వచ స్తత్ర స్థితో నారదః. 5½

గురువర్యా! నే నిపుడు చేయవలసిన దేదియో తోచకుండెను. మీరుకూడ బ్రాహ్మణుని మాటలు వినియుంటిరి కదా! ప్రాణములను వదలుట కిక ప్రయత్నించెదను. అట్లు చేయని పక్షమున నాకు శుద్ధి యెట్లు కలుగును? అని రామచంద్రమూర్తి చెప్పుచుండ నచ్చట సభలో నున్న నారదుడు రామచంద్రమూర్తితో నిటులఁ బలికెను.

శ్రావ్యం మద్వచనం త్వయా కృతయుగే శ్రీరామ! విప్రాత్పరః
కశ్చి న్నైవ తపశ్చకార చ తత స్సర్వే చిరంజీవినః,
త్రేతాయాం తు నృప శ్చకార చ తపో వైశ్య స్తృతీయే యుగే
ప్రాయ స్తప్త మలం యతేత చ తప శ్శూద్ర శ్చతుర్థే యుగే. 6½

శ్రీరామచంద్రా! నేను జెప్పెడి మాటను వినుడు. పూర్వము కృతయుగమున బ్రాహ్మణునికంటె నితరు డెవ్వడును తపస్సును జేసి యుండలేదు. అందువలననే యా కాలపువార లందరును చిరంజీవులుగా నుండిరి. త్రేతాయుగమున బ్రాహ్మణుడేకాక క్షత్రియుడు కూడ తపము చేయుచుండెను. ద్వాపరయుగమున బ్రహ్మక్షత్రియులే కాక వైశ్యులుకూడ తపము చేయగలరు. కలియుగమున శూద్రులు కూడ తపమును జేయఁ బ్రయత్నించెదరు.

దేశే తవ మహారాజ! శూద్ర స్తూగ్రతమం తపః,
కరోతి తేన పాపేన బాలో ఽయం మృతి మాప్తవాన్. 7 ½

రామచంద్రప్రభూ! ప్రకృతమున నీ దేశమున నొక శూద్రుడు ఉగ్రమైన తపస్సును జేయుచున్నాడు. ఆ పాపముచేతను ఈ బ్రాహ్మణుని పుత్రుడు అపమృత్యువును బొందెను. (అనగా రాష్ట్రములో నెచ్చట పాపము సంభవించినను రాజునకే చుట్టుకొనును గాన రాజ పాపమువలన బ్రాహ్మణపుత్రుడు మరణించె ననుట నిజమని తెలియదగినది.)

యస్య దేశే త్వధర్మం వా తథా ఽకార్యం నరః పునః,
కరిష్యతి నృప స్సోఽపి నిరయం శాశ్వతం వ్రజేత్.
తత స్త్వం నిర్గతః క్షిప్రం గత్వా తం వినివారయ,
తస్మా త్తే ధర్మవృద్ధిశ్చ జీవనం బాలకస్య చ.
భవిష్యతి న సందేహ ఇతి నారదభాషితమ్,
శ్రుత్వా ప్రహర్ష మాపన్న స్సౌమిత్రిం ప్రాహ రాఘవః. 8-10½

రామచంద్రా! యే రాజు దేశములో అధర్మమును కాని యకార్యమును గాని మనుష్యుడు చేయునో, ఆ రాజుకూడ వానిపాపముచే శాశ్వతముగా నరకమును బొందవలసినదే, కావున నీవు బయలు వేరి వెళ్ళి యుగ్రతపస్సు చేయుచున్న యా శూద్రుని నివారింపుము. అట్లు చేయుటవలన నీకు ధర్మవృద్ధియును, బ్రాహ్మణపుత్రుడు తిరిగి జీవించుటయుగూడ సంభవించునని నారదుడు చెప్పగా, రామచంద్రమూర్తి సంతసించి పిదప లక్ష్మణునితో నిటులం బలికెను.

విప్రబాలశరీరం తు తైలద్రోణ్యాం నిధాపయ,
యథా న శీర్యతే బాల స్తథా సౌమ్య విధీయతామ్,
సందిశ్యైవం తతో రామస్స్మృతవా న్పుష్పకం పునః. 11-12

లక్ష్మణా! బ్రాహ్మణబాలకుని శరీరము చెడకుండగ నూనెతొట్టెలో బెట్టింపుము. నీ వటుల జేయింపు మని లక్ష్మణున కాజ్ఞ నిచ్చి పిదప రామచంద్రమూర్తి పుష్పకవిమానమును స్మరించెను.

కామగం పుష్పకం దివ్య ముహూర్తా దాజగామ తత్,
తతో రామో ధనుర్బాణా న్ధృత్వా నత్వా మునీం స్తతః.
ఆరుహ్య పుష్పకం ప్రాచీం దిశం పశ్యం స్తతః పరమ్,
దక్షిణాశాం సమాశ్రిత్య పశ్యన్ శైలస్య సన్నిధౌ.
సరస్తీరే తు తప్య తం తాపసం భీకరం తపః,
శూద్రస్యావిహితం శాస్త్రే లంబమాన మధోముఖమ్,
నిరీక్ష్య వచనం ప్రాహ సర్వదా ధర్మతత్పరః. 13-15½

సంకల్పమాత్రముచే నా పుష్పకవిమాన మచ్చటకు ముహూర్త మాత్రములో వచ్చెను. పిదప రామచంద్రమూర్తి ధనుర్బాణములను ధరించి యచ్చట మహర్షులకు నమస్కరించి యాశీస్సుల నొంది పిదప పుష్పక విమానము నెక్కి తూర్పుదిశను జూచుకొనుచు క్రమముగా దక్షిణదిశకు వెళ్ళి యా దిశలో నొక పర్వత సమీపమునందున్న సరస్తీరమున శాస్త్రమున శూద్రునకు జెప్పబడని యుగ్రతపస్సును జేయుచున్న యొక తాపసుని జూచి ధర్మతత్పరుడయిన శ్రీరామచంద్రమూర్తి యాతపస్వితో నిటులఁ బలికెను.

నూనం తాపస! కిం తప శ్చరసి తేఽ భీష్టం తు కిం బ్రూహి మే
కిం చ త్వం త్వసి వాఽగ్రజో వద నచ త్వం క్షత్రియో వాఽథవా,
వైశ్యో వా వృషలోఽథవా వదతు మే సత్యం భవా న్సత్వరం,
పృచ్ఛా మ్యద్య కుతూహలా త్తవ పున ర్వేత్తుం ప్రవృత్తిం త్వహమ్. 16½

ఓ తాపసుడా! నిజముగ నీ వెందులకై తపమును జేయుచుంటివో, నీ యభీష్ట మేదియో, నాకు జెప్పుము. ఇదియునుగాక నీవు బ్రాహ్మణుడవా? లేక క్షత్రియుడవా? లేక వైశ్యుడవా? లేక శూద్రుడవా? నిజము చెప్పుము. నీ వృత్తాంతమును దెలిసికొనగోరి కుతూహలముతో నిన్నడుగుచుంటిని.

అహం దాశరథి ర్భూపో దేశోఽయం మమ తాపస,
తత స్త్వాం ప్రష్టు మర్హోఽహం వదతా త్సత్వరం భవాన్. 17½

నే నెవ్వరినో చెప్పెదను వినుము. నేను దశరథమహారాజు పుత్రుడనగు శ్రీరాముడను. తాపసుడా! నాదేశ మిది, అందువలన నిన్ను నే నడుగుట కర్హుడను కాన వెంటనే నే నడిగిన వానికి సమాధానమును చెప్పుము.

లోకేఽస్తి త్రివిధం తపస్తు సతరాం లోకోపకృత్యై భవే
దాద్యం సాత్త్వికమేత దగ్రకులజే సంధృశ్యతేఽన్య త్త్రపో,
రౌద్రం రాజని రాజసం నిగదితం దృష్టే తప స్యద్య తే
ప్రాయ స్త్వాసుర మిత్యవైమి వదతా త్సత్యం భవాం స్తాపస! 18½

ఓ తాపసా! లోకములో తపస్సు మూడు విధములుగ నుండును. అందులో మొదటిది సాత్త్వికతప స్సనబడును. ఆతపస్సు లోకోపకారమునకై యేర్పడును. ఆ సాత్త్వికతపస్సు బ్రాహ్మణునియందే కన్పడుచున్నది. రెండవది రాజస తపస్సనబడును. ఆ రాజస తపస్సు రాజునకే చెప్పబడెను. మూడవది యాసురము. నీ తపస్సును జూడగా అసురతపస్సుగా గన్పడుచున్నది. నీవు నిజమును జెప్పుము.

కించైత చ్ఛృణుతా ద్భవా న్మమపుర స్సత్యం వచ శ్చే ద్వదే
త్సిద్ధి స్యా త్తపసో న చే త్తవ భవే న్నో జీవితం చ ధ్రువమ్,
ఇత్యుక్తే వృషలోఽవద ద్రఘుపతిం నత్వా తదాఽవాక్ఛిరాః
దృష్టోఽస్యద్య చిరాయ రాఘవ మయా త్వం తేఽస్త్విదం స్వాగతమ్.19½

తాపసా! యింకను వినుము. నీవు నా ముందు యథార్థమును జెప్పితివేని నీ తపస్సునకు సిద్ధి కలుగును. లేనిచో నీకు జీవితాశకూడా నుండదని రామచంద్రమూర్తి పలుకగా, శంబూకు డనియెడి యా శూద్రతాపసుడు శ్రీరామచంద్రమూర్తికి నమస్కరించి యధోముఖుడుగనే యుండి యిట్లు పలికెను. రామచంద్రా! చిరకాలమునకు ఈ దర్శనభాగ్యము నాకు లభించినది. నీకు స్వాగత మగుగాక.

యస్య తే విషయే త్వేవం సిద్ధి మిచ్ఛంతి తాపసాః,
తపసా త్వం మదీయేన సిద్ధి మాప్నుహి రాఘవ!
తత్ర భాగోఽస్తి తేచాపి పూర్వం సృష్ట స్స్వయంభువా,
శూద్రయోనిప్రసూతోఽహం తప ఉగ్రం సమాస్థితః.
దేవత్వం ప్రార్థయే రామ స్వశరీరేణ సువ్రత!
న మిథ్యాహం వదా మ్యద్య శంబూకం నామ నామతః,
శూద్రం మాం విద్ధి కాకుత్స్థ శూద్రస్యావిహితం తపః.
కరోమి స్వశరీరేణ స్వర్గం ప్రాప్తుమనా విభో
క్షమస్వ చాపరాధం మే దోషో యది మమాత్రచేత్. 20-24

రామచంద్రా! యే నీ దేశమున తాపసు లిట్లు సిద్ధినిగోరుచు దపము చేయుచుండిరో, ఆ నీవు నేను జేసిన తపస్సులో నాలవభాగము గల వాడవేకాన నీవుకూడ సిద్ధిని బొందుము. నీ వెవ్వడవని నన్ను నీవడిగితివి. నేను శూద్రుడనే కాని స్వశరీరముతో స్వర్గమును బొందదలచి దేవత్వమును గోరి యిట్లు మహోగ్రమయిన తపమును జేయుచుంటిని. నేను నిజము చెప్పితిని. నాపేరు శంబూకు డనియెదరు. శూద్రునకు విహితముగాని తపస్సును జేయుచుంటి ననికూడ నాకుఁ దెలియును కాని స్వర్గకామనచే నిట్లు చేయుచుంటిని. ఈ విషయమున నాది దోషమే యైన పక్షమున దానిని నీవు క్షమింపుము.

ఇత్యుక్తో రఘునందనోఽపి వృషలం శంబూక మేవం తతః
ప్రావోచ త్కుమతే! త్వయా కృత మిదం తూగ్రం తప శ్శాస్త్రతః
శూద్రస్యావిహితం వి దన్య దకరో న్నూనంభవా న్మే పున,
ర్దండ్యోఽభూ దిహ శుద్ధి రస్తి యది తే సౌఖ్యం పరత్రాఽస్తు తే. 25

ఇట్లు శంబూకుడు పలుకగా రామచంద్రమూర్తి వానితో నిటులఁ బలికెను. ఓ దుర్మతీ! నీవు చేయుచున్న తపస్సు మహోగ్ర మయిన దనియు, శాస్త్రనిషిద్ధ మనియు దెలిసియుండి కూడ నీవు చేసితివి కాన నిన్ను దండింపవలసినదే. నీకిచ్చట ప్రాయశ్చిత్తము కలిగినయెడల పరలోకమున సౌఖ్యము గలుగును. (నీ కిచ్చట శుద్ధి కలుగని యెడల నరకము తప్పదని భావము)

ఇత్యుక్త్వా రాఘవ స్స్వాంతే *విచార్య చ పునః పునః,
తచ్ఛ్రేయసే ద్రుతం కోశా త్ఖడ్గ మాకృష్య తచ్ఛిరః.
**తేన చిచ్ఛేద రామేణ నిహతో దివ్యరూపధృత్,
సంస్తుత్య రాఘవం సోఽపి విమానేన దివం యయౌ. 26-27

ఇట్లు శంబూకునితోఁ జెప్పి రామచంద్రమూర్తి తన మనమునందు* బాగుగ నాలోచించి వాని శ్రేయస్సునకై వెంటనే తన యొఱనుండి ఖడ్గమును లాగి దానితో శంబూకుని శిరస్సును ఛేదించెను. **ఇట్లు శ్రీరామునిచే హతు డయి వెంటనే దివ్యరూపమును ధరించి శ్రీరాముని స్తుతించి విమానారూఢుడై స్వర్గమున కేగెను.

* విచార్యేతి- శ్రీరామచంద్రేణ కి మాలోచిత మితిచే చ్ఛంబూకేన స్వవర్ణావిహితకర్మాచరణా ద్విహితకర్మత్యాగాచ్చ పరత్ర నిరయ ఏవానుభోక్తవ్యో భవేత్, అపిచ తేన విరుద్ధోగ్రతపః కరణా న్మృతో విప్రబాలకోఽపి తద్ధనన మంతరా న జీవే దితి చ సంచింతిత మితి వేద్యం.

*బాగుగ నాలోచించి - శ్రీరామచంద్రమూర్తి తన మనమునందు బాగుగ నాలోచించిన దే మనగా, శంబూకుడు తన వర్ణమునకు విహితముకాని తపస్సును జేసినందునను, విహితమయిన దానిని బరిత్యజించుటవలనను పరమునందు నరకమునే యనుభవింపవలయు ననియు, విరుద్ధమైన యుగ్రతపస్సును జేయుటవలన మృతుడైన విప్రబాలకుడు కూడ వీనిని జంపిన కాని జీవింపడనియు నాలోచించెనని తెలియదగును.

*తేఽచిచ్ఛే దేతి - నను శ్రీరామచంద్రకృతం శంబూకవధాత్మకం కర్మాఽసంగత మితి ప్రతిభాతి-శూద్రస్యాని తపఃకరణే నిషేధాభావాత్- యది తస్య తపోనిషిద్ధ మితి చే త్సత్యం తపోదానం తపోయజ్ఞం తప ఇతి శ్రుత్యా యజ్ఞదానసత్యాదీనా మపి తపస్త్వేన తేషాం తస్మిన్నపి సందృశ్యమానత్వాన్న తపోనిషేధ ఇతి. కిం చ చతుర్విధపురుషార్థానాం సంపాదనాయ సర్వేషా మప్యధికారిత్వేన పరమపురుషార్థస్య తపః కరణ మంతరాఽసంభావ్యత్వేన చ న తపోనిషేధ స్తస్యేతి వక్తుం శక్యతే. ఏవం స్థితే, శంబూకస్య తపఃకరణ మధర్మ్య మితిచ కైశ్చి దాశంక్యతే. ఏవ మత్ర సమాధేయం -

శూద్రస్యాపి తపస్సద్భావే సర్వేషా మపీష్టాపత్తి రేవ. కింతు "తపఉగ్రంసమాస్థిత" ఇతి పద్మపురాణవచనేన తస్యోగ్రతపసో నిషేధాత్ తాదృశనిషిద్ధోగ్రతపఃకరణే నైవ శంబూకస్యాధర్మస్యప్రాప్తి రితివేద్యమ్- "శంబూకోనామ ధూమప ఇతి" భవభూతివచనేన చ ధూమపాయినా తేన తపః కృత మిత్యవగమ్యతే. తాదృశ స్తపస స్తస్యనిషిద్ధ త్వేన శ్రీరామచంద్ర స్తథాఽకరో దితి వేద్యం. యథా వర్ణాశ్రమాది భేదేన కర్మభేద స్తథా వర్ణాశ్రమాదిభేదేన తపోభేదశ్చ సర్వై రంగీకర్తవ్య ఏవ. యథా బ్రాహ్మణస్య విహితం వాజపేయపౌండరీకాదికం యాగాధికారిణోపి క్షత్రియస్య నిషిద్ధం, తథైవ క్షత్రియ స్యైవ విహితం రాజసూయాశ్వ మేధాదికం యాగాధికారిణోఽపి బ్రాహ్మణస్య నిషిద్ధ మిత్యనుభవ స్సార్వజనీన ఏవ - తథైవ ప్రకృతే బ్రాహ్మణమాత్ర విహితస్య ఊర్ధ్వపాదావాఙ్ముఖత్వ రూపస్యోగ్రతపో విశేషస్య తప స్సామాన్యాధికారిణోఽపి శూద్రస్య నిషిద్ధత్వేన నిషిద్ధకర్మాచరణేనైవ శంబూకస్యాధర్మ ప్రాప్తిస్సంబభూవేతి వేద్యమ్ -

ఏవమపి స్వల్పశిక్షా మకృత్వా రామచంద్రో హ్యుగ్రదండనం తస్యకథం దదా వితిచే దుచ్యతే - ఏతాదృశాధర్మకర్తు స్తత్కాలదృష్ట్యా విచారణే తద్వధ మంతరా శుద్ధే రసంభవేన తత్కాలీన శాస్త్రమర్యాదా మనుసృత్యైవ శ్రీరామచంద్ర స్తథాఽకరోత్. న తు ద్వేషబుద్ధ్యేతి వేద్యం. కిం చ శ్రీరామకృత శంబూక వధస్య అధర్మత్వే మృతస్య విప్రబాలకస్య పునస్సంజీవతాప్రాప్తే రసంభవాత్. అపి చ శంబూకకృత తపసోధర్మ్యతాపక్షే విప్రబాలకమృతే రేవాసంభవాచ్చేతి వేద్యం- ఏవం చ యత్కాలే యదాచరితం తత్కాలదృష్ట్యైవ తద్విచారణీయం. స తు కాలాంతర దృష్ట్యా. తత స్త్రేతాయుగే రామచంద్రేణ కృతం శంబూకవధ స్తత్కాలదృష్ట్యా విచారణే ధర్మ్యమేవేతి వేద్యమ్ -

కేచిదనభిజ్ఞా ఏవ మామనంతి. శూద్రేణ తపఃకరణ మసహమానై ర్బ్రాహ్మణైః కల్పితైవాంతరే తత్కథేతి. తదవిచారితరమణీయ మేవేతి కంఠరవేణ వక్తుం శక్యతే. కుత ఇతి చే ద్వాల్మీకికృతోత్త రామాయణే అధ్యాత్మరామాయణే వేదవ్యాసకృత పాద్మమహాపురాణే చ తచ్చరిత్రస్య సందృశ్య మానత్వేన సర్వసమబుద్ధీనాం వ్యాస వాల్మీకిప్రభృతీనాం పక్షపాతాసంభవేన తేష్వపి దోషారోపణాన్మహాపాపమన్య న్నాస్తీతి వేద్యం హి చ. ధర్మసంస్థాపనాయాఽవతీవర్ణేన భగవతా శ్రీరామచంద్రేణ శంబూకవధాత్మకోఽ ధర్మః కృత ఇతి కథనం సుతరా మసంగతమేవ-తతస్తత్కాలీన శంబూకవధవృత్తాంతస్తు తత్కాలదృష్టిం విహాయ కలికాల దృష్ట్యా న విమర్శనీయ ఇత్యాధునికా నహ మభ్యర్థయే. అనేన స్వవర్ణాశ్రమ విహితధర్మకర్మతపాంస్యేవ స్వేన స్వేన వర్ణే నాఽచరణీయానీతి. అన్యధర్మాద్యాచరణేన విరుద్ధధర్మాద్యాచరణేన వా ప్రాణాత్యయ ఏవేతి ధర్మస్సూచితః.

* శంబూకుని శిరస్సును ఛేదించెను - శ్రీరామచంద్రమూర్తిచే జేయబడిన శంబూకవధ రూపమయిన పని బాగుండలేదు. (ఏలనన) శూద్రుడు తపస్సును జేయుటలో నిషేధము లేనందువలన. శూద్రునకు తపస్సు నిషిద్ధ మనినచో, నదియు వలనుపడదు. (ఏలనన) " సత్యము తపస్సు'దానము తపస్సు, యజ్ఞము తపస్సే" యను శ్రుతి వాక్యమును విచారించినచో సత్యము దానము యజ్ఞము మొదలగునవికూడ తపస్సులలో జేరినవే కాన పై సత్యదాన యజ్ఞాదులు శూద్రునకు గూడ నుండుటవలన తపోనిషేధము శూద్రునకు గన్పడదు.

మఱియు చతుర్విధ పురుషార్థములను సంపాదించుటకు నన్ని వర్ణముల వారికి నధికార ముండుటవలన పరమపురుషార్థమును సాధింపవలయు ననిన తపస్సు నిషిద్ధమని చెప్పుటకు వలనుపడదు. ఇట్లుండ శంబూకుడు తపస్సు చేయుట యధర్మమని రామచంద్రమూర్తి యెట్లు తలంచెను? ఎట్లు శంబూకుని వధించెను? అనియు, శ్రీరామచంద్రమూర్తి చేసిన పని యధర్మ మనియుఁగొంద ఱాశంకించెదరు. (ఈ పైదంతయు పూర్వ పక్షము) పై యీ శంకకు సమాధానమిట్లు గ్రహింపదగినది.

(ఎట్లన) శూద్రునకు తపస్సున్న దనుటలో నందఱకు నిష్టమే. ఇక నేమనగా," శంబూకుడు ఉగ్రతపస్సును జేసెను" అను పద్మపురాణ వచనమును విచారించినచో, ఉగ్రతపస్సును శంబూకుడు చేయుట నిషిద్ధము -- అట్టి నిషిద్ధమయిన యుగ్రతపస్సును శంబూకుడు చేయుటవలననే యధర్మము ప్రాప్తించెనని తెలియదగును. భవభూతి మహాకవికూడ శంబూకుడు ధూమపానము చేయుచుఁదపము చేసినట్లు వర్ణించి యుండెను. అట్టి ధూమపాయియై చేయు తపస్సు నిషిద్ధ మయినది. కావుననే శ్రీరామచంద్రమూర్తి యిటులఁజేసెను.

వర్ణాశ్రమముల భేదమునుబట్టి కర్మలుకూడ భిన్నభిన్నములుగా నుండును. అటులనే వర్ణాశ్రమ భేదములనుబట్టి తపస్సులుకూడ భిన్నభిన్నములుగా నుండు నని యందఱు నంగీకరింపవలసిన విషయమే. (ఎట్లనగా) బ్రాహ్మణునకు మాత్రమే శాస్త్రవిహితము లయిన వాజపేయ పౌండరీకాది యజ్ఞకర్మలు యజ్ఞాధికారము గల వారలయినను క్షత్రియులకు నిషిద్ధము లయినట్లును, అటులనే క్షత్రియులకు మాత్రమే విహితములయిన రాజసూయాశ్వమేధాది యాగములు

బ్రాహ్మణునకు నిషిద్ధ మయినట్లు మన యందఱుకును ననుభవసిద్ధ మయినదియే. అటులనే ప్రకృతమున బ్రాహ్మణునకు మాత్రమే విహితమైన యుగ్రతపస్సు (తల క్రిందుగ నుంచి పాదములు పైకిబెట్టి చేయు విశేషతపస్సు) సామాన్య తపస్సునందధికారముగల శూద్రునకు గూడ నిషిద్ధముగుటచే నిషిద్ధకర్మ నాచరించుట వలననే శంబూకున కధర్మము సంభవించెనని తెలియదగినది.

ఇట్టి యధర్మము శంబూకుడు చేసినను రామచంద్రమూర్తి యేస్వల్పదండనమో వానికివ్వక యింత మరణదండన మిచ్చుట మాత్రము బాగుండెనా? యని యాశంక కలుగవచ్చును. కాని దాని కీ క్రింది సమాధానము గమనింపదగి యున్నది. ఇట్టి యధర్మము చేసినవానికి త్రేతాయుగ కాలదృష్టితో విచారించినచో మరణదండనవలననే వానికి శుద్ధి సంభవించినందున ఆ కాలశాస్త్ర మర్యాద ననుసరించి శ్రీరామచంద్రమూర్తి వాని శ్రేయస్సు కొఱకే యటుల జేసెను. గాని ద్వేషబుద్ధితో జేసినపని కాదని తెలియదగును.

మఱియు, శంబూకుడు చేసిన తపస్సు ధర్మ్యమయిన విప్రబాలకుని మృతియే సంభవింపదనియు, శ్రీరామునిచే జేయబడిన శంబూకవధ యధర్మ మయిన పక్షమున మృతుడయిన బ్రాహ్మణబాలకుడు తిరిగి జీవించుటయే యసంభవ మనియు గ్రహింప వలయును. పైదానిని బట్టి గ్రహింపదగిన దేమనగా, ఏ కాలమున నే పని జరిగినదో, ఆ పనిని ఆ కాలపు దృష్టితోనే విచారింపలయునుగాని కాలాంతర దృష్టితో విచారింపగూడదు. అందువలన త్రేతాయుగకాలమున శ్రీరామచంద్రమూర్తిచేఁ జేయబడిన శంబూకవధ విషయమై యాత్రేతాయుగ కాలదృష్టితో విచారించినచో ధర్మముగానే కన్పడును.

శంబూకవధ కథాసందర్భమున కొందఱు చెప్పున దేమనగా శూద్రులు తపస్సు జేయుటను సహింపలేక బ్రాహ్మణు లీ శంబూక కథను మధ్యను రామాయణములో గల్పించి పెట్టినారని చెప్పెడి వారల మాటలు విచారించి చెప్పిన మాటలు కావని కంఠోక్తిగ జెప్పనొప్పును. (ఏలనన) ఈ కథాభాగము వాల్మీకి రామాయణమునను, అధ్యాత్మరామాయణమునను, వ్యాసకృత పాద్మమహాపురాణమునను గన్పడుచుండుటవలనను, సర్వసమబుద్ధి గల వ్యాసవాల్మీక్యాది మహర్షులకు పక్షపాత ముండనందునను, వారలయందుకూడ దోషారోపణము చేయుటకంటె మహాపాతకము వేఱుగ నుండదని గ్రహింపవలయును. మఱియు, ధర్మసంస్థాపనార్థమయి యవతరించిన భగవంతుడగు శ్రీరామచంద్రమూర్తి శంబూకవధా రూపమగు నధర్మమును జేసెనని చెప్పుట మఱింత యసంగతమని తెలియదగును. పై హేతువులచే పూర్వమెప్పుడో త్రేతాయుగ కాలమున జరిగిన శంబూవకవధా వృత్తాంతమును, ఆ కాలపు దృష్టితో విమర్శింపకుండగా, కలికాలపు దృష్టిలో విమర్శింపదగినది కాదని యాధునికులను నేను బ్రార్థించుచుంటిని. శంబూక కథవలన మనము తెలిసికొనదగిన నీతి యేమనగా, తమతమ వర్ణాశ్రమములకు విహితము లయిన ధర్మకర్మ తపస్సులనే యా యా వర్ణాశ్రమములవార లాచరింపవలయు ననియు, అన్య ధర్మకర్మాదులను గాని, విరుద్ధధర్మ కర్మాదులనుగాని యాచరించినచో ప్రాణాంతము వచ్చునని గ్రహింపఁదగియున్నది.

న విస్మయోఽత్ర కర్తవ్యో యస్య నామస్మర న్సకృత్,
గతాసు ర్దుర్జనో వాపి దివం ప్రాప్నోతి తాదృశమ్.
రామ మగ్రేస్థితం పశ్యన్ శంబూకో విసృజ న్నసూన్,
కథం దుర్గతి మాప్నోతి కింపున స్తచ్ఛ్రేయే మృతః 28-29

ఇట్టి యధర్మము నాచరించిన శంబూకుడుగూడ నెట్లు స్వర్గమును బొందెనని యాశ్చర్యమును బొంద నవసరము లేదు. (ఏలనన) ఎట్టి దుర్జనుడైనను నొక పర్యాయ మయినను అంతకాలమున ఏ శ్రీరామనామము నుచ్చరించిన మాత్రమున మృతినొందిన పిదప స్వర్గమును బొందగలుగుచుండెనో, అట్టి శ్రీరామచంద్రుని ముందుభాగమున ప్రత్యక్షముగ జూచుచు ప్రాణములను విడిచిపెట్టిన శంబూకుడు సద్గతిని బొందక దుర్గతి నెట్లు పొందును? మఱియు భగవంతుని చేతులలోనే చచ్చిన శంబూకునకు సద్గతి కలిగె ననుటలో ఆశ్చర్యము లేదు.

యస్మి న్ముహూర్తే శంబూకో రాఘవేణ నిపాతితః,
తస్మి న్ముహూర్తే సహసా విప్రబాలోఽపి జీవితః. 30

ఏ క్షణమున శ్రీరామచంద్రమూర్తిచే శంబూకుడు చంపబడెనో ఆ క్షణముననే యచ్చట నయోధ్యలో మృతుడై యున్న బ్రాహ్మణ బాలకుడు గూడ సజీవు డయ్యెను.

రాఘవోఽపి ద్రుతం గత్వా దృష్ట్వా తం జీవితం పునః,
విప్రబాలం తత స్తస్య జనకాయ సమర్ప్య తమ్.
స్వం కృతార్థం చ మన్వాన స్సర్వై స్సంపూజితోఽవసత్,
పశ్చాద్రఘుపతిం స్తుత్వా బ్రాహ్మణ స్ససుతో యయౌ. 31-32

పిదప రామచంద్రమూర్తి తిరిగి విమానారూఢుడై యయోధ్య కేగి సజీవుడయిన యా విప్రబాలకుని జూచి యానందించి యా బాలుని నతని తండ్రికి సమర్పించి తనను గృతార్థునిగా నపుడు తలంచుకొనెను. ఇట్టి మహాకార్యమును జేసిన రామచంద్రమూర్తిని ప్రజలందఱును బూజించిరి.

పిదప బ్రాహ్మణుడును రామచంద్రమూర్తిని బహువిధముల స్తుతించి తన పుత్రుని వెంటబెట్టుకొని స్వస్థలమునకు వెళ్ళెను.

ఆశ్చర్య రామాయణే ఉత్తరకాండే నవమ స్సర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున ఉత్తరకాండమున తొమ్మిదవ సర్గము సమాప్తము



దశమస్సర్గః - పదియవ సర్గ

హ్యా దేకదినే విభిన్న శిరసం రక్తోక్షితాంగై ర్యుతం
శ్వానం కంచన రాఘవాంతిక మరం గచ్ఛంత మన్వీక్ష్య తమ్,
సౌమిత్రిః పరిపృష్టవా న్శునక! తే మూర్ధ్నో ఽసృజ స్స్రాగతే
ర్హేతుం మే వదతా ధ్ధువా నితి తదాపృష్టోఽబ్రవీత్తం చ సః. 1

పిమ్మట నొకదినమున శిరస్సు పగిలి రక్తముచే తడుపబడిన శరీరము గల యొక శునకము (కుక్క) తన కష్టమును జెప్పుకొనుటకు రాముని సమీపమునకుఁ బోవుచుండగా లక్ష్మణుడు చూచి యా శునకము నిటులఁ బ్రశ్నించెను. ఓ శునకమా! శిరస్సునుండి రక్తమిట్లు స్రవించుటకు గల కారణములను జెప్పుమని యడుగగా శునకము లక్ష్మణునితో నిటులఁ బలికెను.

అగతీనాం గతే ర్వ్యానం రాఘవస్యైవ వచ్మ్యహమ్,
న చ తే కారణం వచ్మి మచ్ఛిరోభిన్నతాం ప్రతి. 2

నిజముగ దిక్కు లేనివారలకు దిక్కయిన రామచంద్రమూర్తికే నా కష్టమును జెప్పెదను. కాని నీకు కారణమును జెప్పను. నా శిరస్సు బ్రద్దలగుటకుఁ గారణము రామచంద్రమూర్తికే చెప్పెద ననియెను.

ఇత్యుక్త స్సోఽపి గత్వాఽఽశు రాఘవాయాఽహ తద్వచః,
రామోఽప్యువాచ తం శీఘ్రం గత స్త్వం త మిహాఽనయ. 3

ఇట్లు శునకము పలుకగా లక్ష్మణుడు వెళ్ళి రామచంద్రమూర్తికి శునకము పలికిన పలుకులను జెప్పగా, రామచంద్రమూర్తి లక్ష్మణునితో ఆ శునకము నిచటకు దీసికొని రమ్మని చెప్పెను.

నిశమ్య వచనం తస్య లక్ష్మణోఽపి గతో ద్రుతమ్,
రాఘవాజ్ఞాం శునే ప్రాహ సోఽప్యేవ మవద త్శునః.
మునిద్విజనృపై ర్యుక్తాం రాఘవస్య సభా మహమ్,
ప్రాప్తుం నేచ్ఛామి సౌమిత్రే పవిత్రాం పాపినాం వరః. 4-5

శ్రీ రాముడిట్లు చెప్పగా విని లక్ష్మణుడు వెంటనే వెళ్ళి శ్రీరాముని యాజ్ఞను శునకమునకుఁ జెప్పగా, శునకము తిరిగి లక్ష్మణునితో నిటుల బలికెను. "అయ్యా! మహర్షులు, బ్రాహ్మణులు, రాజులు మొదలగు వారలతో నిండియున్న పవిత్ర మయిన శ్రీరాముని సభలోనికి పాపాత్ముడ నగు నేను వచ్చుట కిష్టపడను"

శ్రుత్వా తద్వచనం భూయో రాఘవాంతిక మాగతః,
సౌమిత్రిః ప్రాహ తద్వాక్యం రాఘవం తు యథాతథమ్. 6

ఆ మాటలు విని లక్ష్మణుడు తిరిగి రాముని యొద్దకు వెళ్ళి శునకము చెప్పిన మాటల నున్న దున్నటుల జెప్పెను.

హశ్చా ద్రాఘవ ఏవ తస్య నికటం ప్రత్యాగతః ప్రాహ తమ్
హే త్వం కిం న్విహ చాఽఽగతోఽసి శునక త్వన్మూర్ధ్ని రక్తం తు కిమ్,
తద్ధేతుం తు వదేతి రామవిభునా పృష్ట స్తత శ్వాపి తం
నత్వా రాఘవ మేత దాహ వచనం కృత్వాంజలిం భక్తికృత్. 7

పిదప రామచంద్రమూర్తియే స్వయముగ కుక్కయొద్దకు వచ్చి దానితో "ఓ శునకమా! నీ విచట కేమి పనిమీద వచ్చితివి? నీ శిరస్సునం దిట్లు రక్తము కారుటకుఁ గారణ మేదియో నాకు జెప్పు" మని శ్రీరాము డడుగగా, కుక్కయు రామునకు నమస్కరించి భక్తితో జేతులు జోడించినట్లు పాదములు జోడించి యిట్లు పలికెను.

శ్రీమద్భాస్కరవంశభూషణ! నమస్తే రామచంద్రప్రభో!
కారుణ్యాంబునిధే! త్వదీయకరుణాం స్తోష్యామి కిం పాప్యహమ్,
భూపాలా న్సదసి స్థితాం శ్చ విబుధా న్దేవద్విజాం స్త్యం పున
స్త్యక్త్వా య త్కృపయాఽఽగతోఽసి నికటం క్షుద్రస్య మే రాఘవ! 8

ఓ సూర్యవంశభూషణమా! శ్రీరామచంద్రప్రభూ! ఓ దయాసాగరా! నీ యాశ్రితవాత్సల్యమునుగాని కృపావిశేషముగూర్చికాని పాపినైన దేవతలను బ్రాహ్మణులను రాజులను వారల నందఱను విడిచిపెట్టి క్షుద్రజంతువు నయిన నాయొక్క సమీపమునకు కృపావిశేషముచేతనే కదా వచ్చితిని.

మదుత్తమాంగా త్స్రవతోఽస్పృజ స్త్వహం
వదామి హేతుం శృణుతా ద్భవా న్నృనః,
తథైవమయ్యాగ్రవజతి ద్రుతం యతి
ర్వృథైవ దండేన బిబేద మచ్ఛిరః. 9

రామచంద్రప్రభూ! నా శిరమునుండి యిట్లు రక్తము కారుటకుఁ గల కారణమును జెప్పెదను వినుము నేను రాజమార్గముననే తొందరగ వచ్చుచుండగా ఆ మార్గమున వెళ్ళుచున్న యొక యతి తనచేతిలోని దండముతో వ్యర్థముగ (కారణము లేకయే) నా తల బ్రద్ద లగునటులఁ గొట్టెను

జితేంద్రియత్వేన యతి ర్వసే దితి
శ్రుతిప్రమాణేఽపి సతి క్రుధా వృథా,
అతాడయ ద్రాఘవ పామరో యథా
యదా ద్విధా మే బవితా శిరః పునః 10

సన్న్యాసిగా నుండువాడు జితేంద్రియుఁడై శమదమాది గుణములతో నుండవలయు నని శ్రుతిప్రమాణ మున్నను దాని నుల్లంఘించి కోపముతో నా తల రెండుచెక్క లగునటుల యతి (సన్న్యాసి) వ్యర్థముగ ద్విధముగఁ గొట్టెను.

తతో రామచంద్రప్రబో తద్యతిం తు
శిక్షయ త్వం న చే న్మాదృశాన్వై,
పునస్తాడయిష్య త్యరం ప్రేషయ త్వం
త మానేతు మద్య త్వదీయా న్జనాంస్తు. 11

రామచంద్రప్రభూ అందువలన వెంటనే యా యతిని రప్పించి శిక్షింపుము నీ విప్పు డతనిని శిక్షింపనిచో నతడింకను నావంటి నోరు లేని జంతువుల నిట్లే బాధించును కావున వెంటనే నీపరిచారకులను నతని నిచటకుఁ దీసికొని వచ్చుటకై పంపుము

ఇత్యుక్తో రఘునందనః పరిజనా నాహూయ తా న్ప్రాహ సః
గత్వా యూయ మరం యతింప్రతి నిగద్యాజ్ఞాం మదీయాం పునః,
శీఘ్రం త్వానయతేతి సేవకజనా నాజ్ఞాప్య చాఽప్రేషయ,
ద్గత్వా తేఽపి యతిం నిరీక్ష్య సహసా ధృత్వా సమాగుః పునః. 12

ఇట్లు శునకము చెప్పుటతోడనే రామచంద్రమూర్తియు తన భృత్యులను బిలిచి యిట్లు చెప్పెను. ఓ భృత్యులారా! మీరలు తొందరగ వెళ్ళి యాసన్న్యాసిని నిచటకుఁ దీసికొనిరండు. నా యాజ్ఞ యయ్యెనని చెప్పుడు అని చెప్పి వారలను బంప వెంటనే భృత్యులు వెళ్ళి సన్న్యాసిని బట్టుకొని రామచంద్రుని సమీపమునకు దీసికొని వచ్చిరి.

పశ్చా త్తద్యతి మాహ రాఘవవిభుః క్రోధః కి మాగా ద్యతే!
శున్యస్మి న్నకరోవ్వృథారా ఽస్య తు శిరో భిన్నం కిమర్థం భవాన్,
భిక్షుశ్చాపి భవా న్ద్విజో ఽపి నితరా మంతస్థ్సితాన్కిం రిపూన్
కామక్రోధముఖాం స్తు నైవ జితవా నేత ద్యతేర్నోచితమ్. 13

పిదప రామచంద్రమూర్తి సన్న్యాసితో నిటుల బలికెను. ఓ యతీశ్వరా! నీకు వ్యర్థముగ కుక్కమీద నింతకోప మేల వచ్చెను? దీనితలను బ్రద్దలగునట్లు నీ వేల గొట్టవలసివచ్చెను? నీవు బ్రాహ్మణమాత్రుడవేకాక సన్న్యాసివై కూడ కామక్రోధాదిరూపములయిన యంత శ్శత్రువులను జయించుకొనలేక పోతివి. ఇది నీకుఁ దగిన పని కాదు.

ఇత్యుక్తో రఘునందనం ప్రతి యతిః ప్రాహాథ వాక్యం త్విదమ్
శ్రీరామ! ప్రభుచంద్ర! మామకమపి శ్రావ్యం త్వయేదం వచః,
భిక్షార్థం మయి సంచర త్యధిప! మే మార్గేస్థిత శ్శ్వా ఽప్యయమ్
కించి న్నాపససార తత్పున రలం క్రోధ స్సమాగా న్మమ. 14

ఇట్లు రామచంద్రమూర్తి పలుకగా, యతి (సన్న్యాసి) శ్రీరామునితో నిట్లు పలికెను. "రామచంద్రప్రభూ! నామాటలను గూడ గొంచెము వినుము. మహాప్రభూ! ఆకలి బాధతో నేను భిక్షకు దిరుగుచుండగా మార్గములో, కుక్క యెదురై కొంచెమైనను తొలగకపోగా నాకు మిక్కిలి కోపము వచ్చిన మాట నిజము.

క్రోధేన మహతా ఽ ఽవిష్ట శ్శునకస్య శిర స్తతః,
దండేన తాడయిత్వా ఽహం పరత్ర గతవా న్విభో! 15

పిదప కోపావేశముచే కుక్కతలమీదను నాదండముతో గట్టిగ నొక దెబ్బకొట్టి మఱియొక చోటునకు వెళ్ళిపోతిని.

దృఢం సంతాడనా దస్య శిరో భిన్నం భవే దితి,
మన్యేஉహం రాఘవవిభో! యథార్థం శిక్షయాஉశు మామ్. 16

నేను గట్టిగ గొట్టుటవలన శిరస్సు బ్రద్దలయిన దని తలంచెదను. రామచంద్రా! యీ తప్పునకుఁ దగినట్లు నన్ను శిక్షింపవచ్చును."

ఇత్యుక్తో రాఘవశ్చాపి తచ్ఛిక్షావిధి మాత్మని
చింతయ న్సంస్థితః పశ్చా చ్ఛునకః ప్రాహ రాఘవమ్.
దేవ! కిం చిం తయ స్యద్య యతే రస్యోచితా మహమ్,
శిక్షాం బ్రవీమి భవతా తథాஉయం దండ్యతా మరమ్. 17-18

ఇట్లు చెప్పుటతోడనే రామచంద్రమూర్తి సన్న్యాసికిఁ దగిన శిక్ష యేమి విధింతునని యాలోచించు చుండగా, శునకము రామచంద్రమూర్తితో దిరిగి యిట్లు పలికెను. రామచంద్రా! దీని కింత యాలోచన మేల? నేను జెప్పెదను. అవ్విధముగ శిక్షను విధింపుము.

వదామి శిక్షాం శృణు రామచంద్ర!
యతిం త్విమం రాఘవ! యత్ర తత్ర,
కురుష్వ దేవాలయపాలకం త్వం
యతేస్తదీశత్వ మలం హ్యముష్య. 19

రామచంద్రా! యతికి దగిన శిక్ష యేదనగా నేను జెప్పెదను వినుము. దూరముగా నున్న దేవాలయమున కైనను ప్రభుత్వము నిప్పింపుము దేవాలయాధిపత్యరూప మయిన శిక్ష యీ యతికి జాలు ననియెను.

శ్రుత్వా తద్వచనం తతో రఘుపతిః కాలాంజనాద్రిస్థితే
దూరస్థేஉపి చ దేవసద్మని వితీర్యాధ్యక్షతాం తద్యతేః,
ఆరోప్యోత్తమ మత్తవారణ లసత్కుంభస్థలే తద్యతిం
సద్యః ప్రేషయతిస్మ తద్గిరివసద్దేవాలయం ప్రత్యథో. 20

ఆ కుక్క మాటలను విని రామచంద్రమూర్తి ఫక్కున నవ్వి యది చెప్పిన ప్రకారమే యోజనదూరములో నున్న కాలాంజనపర్వతము నందలి దేవాలయముమీద సర్వాధికారమును ఆ సన్న్యాసికి నొసగి యొక మదపుటేనుగు కుంభస్థలము మీద నతనిని గూర్చుండబెట్టించి భృత్యపరివారములతో నా దేవాలయమునకు బంపించెను.

హశ్చా త్తం రఘునందనం తు సచివాః ప్రాహు ర్విధాయాంజలిమ్,
రాజ న్దోషకృతో యతేరపి మహాదేవాలయాధ్య క్షతా,
దత్తా౽భూ ద్భవతా తతో౽త్ర నగరే సర్వే ద్విజా స్సంస్థితాః
కర్తుం దోష మతఃపరం రఘుపతే యత్నం కరిష్యంతి హ. 21

పిదప రామచంద్రమూర్తితో చేతులు జోడించి మంత్రు లిటుల బలికిరి. రామచంద్రప్రభూ! తమకు దెలియని ధర్మము లేదుగాని మే మొకసంగతిని మనవి చేయబూనితిమి. తప్పుచేసితి నని యొప్పుకొనిన సన్న్యాసికి గొప్పదేవళముమీద ప్రభుత్వ మొసగితివి. ఇంక దీ పట్టణములో నున్న బ్రాహ్మణు లందఱును తప్పుపనులు చేయుటకే యత్నించెదరు. (ఏలనన) ఇట్లే ప్రభుత్వము తమకు గూడ వచ్చు నని తప్పుపనులు చేయుదురు.

తతో౽ధునా కృతం రాజన్భవతా యతిదండనమ్,
నైవోచితం ధ్రువ మిదం శిక్షా స్యాత్కథ మీశతా. 22

రామచంద్రా! నీకుఁ గోపము వచ్చినను వచ్చుఁగాక. ఇప్పుడు నీవు చేసిన పనిమాత్రము యుక్తముగా మాకుఁ దోచుటలేదు. ఏలనన ప్రభుత్వ మిచ్చుట యెక్కడైనను శిక్ష యగునా? అని మంత్రులు పలికిరి.

శ్రుత్వా తద్వచనం హసన్రఘుపతిః ప్రాహాథ తా న్మంత్రిణో
నూనం మత్కృత మేత దుత్తమ మలం స్యాద్వా న వే త్యద్య తమ్.
శ్వానం పృచ్ఛత సో౽యు మద్య భవతాం వక్తీతి తద్భాషితం,
శ్రుత్వా తే శునకం తదీయవిషయం పప్రచ్ఛు రత్యుత్సుకాః. 23

ఆ మంత్రుల మాటలను విని రామచంద్రమూర్తి నవ్వి వారలతో నిటులఁ బలికెను. మంత్రులారా! నేను జేసిన పని మంచిదో కాదో యీ కుక్క నడిగినచో నది మీకుఁ జెప్పునని పలుకగా, మంత్రులు రామచంద్రమూర్తి చెప్పినట్లు ఆ విషయము శునకమునే యడిగిరి.

శునకో౽పి తతః ప్రాహ సచివా న్ప్రతి సత్వరమ్
యతే ర్దేవాలయాధ్యక్షపదవీదానతో౽ధికమ్.
దండనం వా పరం లోకే కి మస్తి శృణుతా౽ద్య మే,

పూర్వజన్మచరిత్రం తు సచివా స్తేన సంశయః.
నివారితో భవే న్నూనం భవతాం నాత్ర సంశయః,
ఇత్యుక్త్వా ఽ ఽత్మపురావృత్తం వక్తు మారబ్ధవా నితి. 24-26

శునకము మంత్రులతో వెంటనే యిటులఁ జెప్పెను. మంత్రులారా! యీ సన్న్యాసికి దేవళముమీద ప్రభుత్వ మిచ్చుట కంటె వేఱు గొప్పశిక్ష మఱియొకటి యేదియు లేనిమాట నిజము. నా పూర్వజన్మవృత్తాంతమును గొంచెము వినుడు. దానివలన మీ సందియము నివారణ మగును. ఇందులకు సందియుము లేదు అని చెప్పి తన పూర్వజన్మవృత్తాంతమును క్రిందివిధముగఁ జెప్ప నారంభించెను.

పురా ఽహం బాడబో నూనం దేవాలయసదేశతామ్,
సంప్రాప్య దేవవసు త ద్భుంజాన స్సంస్థిత శ్చిరమ్,
క్రమా న్మృతి మపి ప్రాప్య జన్మ న్యస్మి న్పురాకృతాత్,
దేవ! స్వానుభవా దేవ జాతో ఽహం శునకాత్మనా. 27-28

"మంత్రులారా! నేను పూర్వజన్మమున నొక బ్రాహ్మణుడను. కాలక్రమమున నొక దేవళమునకు సర్వాధికారి నైతిని. దేవద్రవ్యమును యథేష్టముగ ననుభవించుచుండెడి వాడను. ఇట్లు చిరకాలముండి నేను పిదప మృతినొంది దేవద్రవ్యము ననుభవించుటచే నీ జన్మమున కుక్కయై పుట్టితిని.

దేవాలయే స్థితో నూనం దేవద్రవ్యం హరే జ్జనః,
యత్కించిదపి వా తస్మా దధఃపతతి తత్ స్థితః.
కిం పున స్తదధీశస్తు స్వతంత్రో హరతీతి తత్,
తస్మా ద్దేవాలయాధ్యక్షపదవీస్థస్య తద్యతేః,
మద్గతిస్తు భవే న్నూన మవశ్యంభావినీ క్రమాత్. 29-30½

దేవళములో నుండినవాడు దేవద్రవ్యమును గొంచెముగనో, గొప్పగనో యపహరింపక మానడు. అందువలన నతడు అధఃపతితు డగును. దేవళమునకు సర్వాధికారిగా నుండువాడు స్వతంత్రుడే గనుక వాడు దేవద్రవ్యము నపహరించు నని వేఱు చెప్పున దేమి? అందువలన ప్రకృతములో మన యతికి దేవాలయాధ్యక్షపదవి నొసంగుటకంటె వేఱుదండన మవసర ముండదు. దీనివలన నతడు దుర్గతిపాలగును.

దేవద్రవ్యానుభూతేస్తు నీచజన్మాఽప్యహం సదా,
సాధుసేవావశా ద్దీనజనసంరక్షణాదపి.
జాతిస్మరోఽభవం కింతు యతి స్సోఽయం స్వభావతః,
కఠిన స్సజ్జనాదీనాం శిక్షకః క్రూరశేఖరః.
సన్మార్గదూరవర్తీచ దుర్గతిం తదధీశ్వరః,
వ్రజిష్యతీతి కిం వాచ్య మిత్యుక్త్వా రాఘవం పునః,
నమస్కృత్య తతః కాశీం గత్వా నిరశనవ్రతః.
శరీరం కృశతాం నీత్వా క్రమాత్సద్గతి మాప సః. 31-34

దేవద్రవ్యమును నే ననుభవించుటచే నీచజన్మ గలవాడ నయినను, సాధుసేవ నెప్పుడును జేసినందువలనను, దీనులను గాపాడినందునను పూర్వజన్మస్మృతి గలవాడ నైతిని. ఇంక నా యతి స్వభావముచేఁ గఠినుడును, సజ్జనులను బాధించువాడును, క్రూరులలో నగ్రేసరుడును గాన దేవళమున కాధిపత్యముచే దుర్గతులపా లగునని వేఱుగ జెప్పున దేమి?" అని యిట్లు చెప్పి శ్రీరామునకు నమస్కరించి వారి యనుజ్ఞ నొంది శునకము కాశికి వెళ్ళి నిరశనవ్రతము చేయుచు తన శరీరమును శుష్కింపజేసికొని క్రమముగ మృతినొంది సద్గతినిఁ జెందెను.

ఆశ్చర్యరామాయణే ఉత్తరకాండే దశమస్సర్గః సమాప్తః

ఆశ్చర్యరామాయణమున ఉత్తరకాండమున పదియవ సర్గము సమాప్తము.



ఏకాదశస్సర్గః - పదునొకటవ సర్గ

హ్యా ద్వ్యాసమునిం కదాచన పున స్సీతాపతిం వీక్షితుం
ఛాత్రై స్సాక ముపాగతం పరిజనా దృష్ట్వాఽఽహు రాత్మ ప్రభుమ్,
ప్రత్యుద్గమ్య తతః ప్రణమ్య చ నిజం గేహం చ నీత్వా విభు
శ్శ్రీరామోఽపచితం విధాయ బహుధా తుష్టావ తం తాపసమ్. 1

పిమ్మట నొకప్పుడు వ్యాసమహర్షి శ్రీరామచంద్రుని సందర్శించుటకు శిష్యులతో గూడ రాగా, శ్రీరామచంద్రమూర్తితో పరిచారకులు ముందుగ వెళ్ళి వ్యాసమహర్షియొక్క రాకను దెలిపిరి. శ్రీ రామచంద్రమూర్తియు నమ్మహర్షి నెదుర్కొని నమస్కరించి తన గృహమునకుఁ దీసికొని వెళ్ళి యర్ఘ్యపాద్యాది విధులచేఁ బూజించి బహువిధముల నమ్మహర్షిని స్తుతించెను.

పారాశర్యమునీశ్వరోఽపి కుశలం పృష్ట్వా తతః ప్రాహ తమ్
సత్యం వచ్మి జనాధిపాఽద్య భవతా రాజ్యం యథా పాల్యతే,
కేనాపి ప్రభుణాపురా రఘుపతే నో పాలితం వై తథా
కిం చాగ్రేఽధిప పాలయిష్యతి తథా రాజ్యం న కోఽపి ధ్రువమ్. 2

వ్యాసమహర్షియును శ్రీ రామచంద్రమూర్తిని కుశల మడిగి పిమ్మట నిటులఁ బలికెను. రామచంద్రప్రభూ! నీవు రాజ్యపరిపాలనమును జేసినట్లు పూర్వ మేరాజుకూడ పరిపాలించి యుండని మాట సత్యము. ఇక ముందుఁగూడ నిటుల నెవ్వడును బరిపాలింపలేడని నేను నిజముగాఁ జెప్పుచుంటిని.

ఇతి తస్య వచ శ్శ్రుత్వా కౌసల్యానందనోఽబ్రవీత్,
నియమా స్సంతి మే నూనం త్రిషు తాపససత్తమ!
ఏకపత్నీ వచో ప్యేకం శరశ్చైకో మమ ధ్రువమ్. 3½

ఇట్లు వ్యాసమహర్షి చెప్పగా విని రామచంద్రమూర్తి తిరిగి యమ్మునితో నిటులఁ బలికెను. వ్యాసమునీంద్రా! రాజ్యపాలనమున కేమికాని నాకు మూడు నియమము లున్నవి. (అవి యేవన) ఒకటేమాట, (2) ఒకటే బాణము, (3) ఒకటే భార్య. ఈ మూడు నియమములుమాత్రము రాజులకు దుర్లభము లయినవి.

కిం చైతం నియమం పరాశరతనూజాత శృణు త్వం మునే
భూజాతాంతు వినా ధ్రువం పరవధూ ర్మాత్రాసమాఽభూ న్మమ,
ప్రాయోఽహం మనసాఽపి నో పరవధూం స్వప్నేఽపి మన్యే ధ్రువమ్
శ్రుత్వా తద్వచనం మునీ రఘుపతిం ప్రత్యాహ వాక్యం పునః. 4½

ఓ వ్యాసమునీంద్రా! మఱియొక నియమమును జెప్పెదను వినుము. సీత తప్ప నితర స్త్రీ నాకుఁ గౌసల్యతో సమానురాలు. ఇది నిజము. నేను పరస్త్రీని గంటితోఁ జూడకపోవుటయేకాక మనస్సుచేకూడ స్వప్నమునందైనను దలంప నను మాట ముమ్మాటికి నిజము అని యిట్లు రామచంద్రమూర్తి చెప్పగా విని వ్యాసమహర్షి తిరిగి శ్రీరామునితో నిటులఁ బలికెను.

భావి న్యేకవధూవ్రతేన భవతో జన్మ న్యనేకా స్త్రియో
నూనం సంభవితార ఏవ మనుజాధీశ త్వయాఽప్రార్థితాః,
ఇత్యుక్తో రఘునందనోఽవద దిదం వాక్యం మహర్షిం పున
ర్యద్దానేన బహుస్త్రియో మమ మునే దానం తదాచక్ష్వ మే. 5½

రామచంద్రా! యీజన్మములో నీ యేకపత్నీ వ్రతమహిమముచే రాబోవు నవతారమునం దనేక భార్యలు నీకు సంభవించెదరు. నీవు కోరకపోయినను లభింతురు అని వ్యాసమునీంద్రుడు చెప్పగా, ఏ దానముచేత బహుస్త్రీలు లభింతురో నా కా దానమును జెప్పుమని శ్రీరామచంద్రమూర్తి వ్యాసమహర్షిని ప్రశ్నించెను.

శ్రుత్వా తద్వచనం వ్యాస స్సంతుష్టః ప్రాహ రాఘవమ్,
భూజాతాభారసౌవర్ణషోడశప్రతిమాః పృథక్.
కారయిత్వా నదీతీరే బ్రాహ్మణేభ్యో విశేషతః,
వస్త్రాలంకారయుక్తా స్త్వం దదాసి యది తాః పునః.
బహుపత్నీ ర్ధ్రువం పశ్చా దేష్యసి త్వం న సంశయః. 6-8

ఇట్లు శ్రీరామచంద్రమూర్తి ప్రశ్నింపగా వ్యాసుడు సంతసించి యిట్లు పలికెను. రామచంద్రా! సీత యెత్తు బంగారముతో నొక్కొక ప్రతిమ చొప్పున పదునారు బంగరుప్రతిమలను జేయించి నదీతీరమునందు బ్రాహ్మణులకు వస్త్రాలంకారాది పూర్వకముగా, ఆ పదునారు ప్రతిమలను దానము చేసినయెడల రాబోవు జన్మములో బహుభార్యలను నీవు తప్పక పొందగలవు, సందియము లేదు.

ఇత్యుక్తో రఘునందనోఽవద దిదం వాక్యం పునస్తాపసమ్
పారాశర్యమునే! త్వదు క్తవిధినా దానం కరిష్యా మ్యహమ్,
ఇత్యుక్త్వా ప్రతిమా స్తథా రఘుపతి స్తాః కారయిత్వా నదీ
తీరే షోడశతా దదౌ రఘుపతి స్స్వద్బ్రాహ్మణేభ్య స్తతః. 9

ఇట్లు వ్యాసమహర్షి చెప్పగా, రామచంద్రమూర్తితిరిగి వ్యాసునితో నిట్లు పలికెను. వ్యాసమునీంద్రా! నీవు చెప్పినరీతిగా నేను దానము వెంటనే చేసెద నని చెప్పి స్వర్ణకారులచే సీతయెత్తు బంగారముతో నొక్కొక్క ప్రతిమ చొప్పున పదునారు ప్రతిమలను జేయించి సరయూనదీ తీరమున బ్రాహ్మణులకు ప్రతిమలను దానము చేసెను.

ఏవం తత్సరయూతటే ఽవనిసుతానాథేన దత్తాస్తుతా
స్సంగృహ్య ప్రతిమా స్తతో రఘుపతిం ప్రాహుఃప్రసన్నాద్విజాః,
నూనం దాన మిదం సహస్రగుణితం తే భావికాలే భవే
దిత్యాశీర్వచనా ద్విజన్మవిహితా ద్రామో ఽపి మోదం గతః. 10

ఇవ్విధముగ సరయూతీరమున శ్రీరామచంద్రమూర్తిచే నివ్వబడిన సువర్ణప్రతిమలను బ్రాహ్మణులు దానము పుచ్చుకొని వారలు శ్రీరామచంద్రమూర్తి నిటుల నాశీర్వదించిరి. రామచంద్రప్రభూ! నీవు చేసిన ప్రతిమాదానమున కొక్కకదానికి వెయ్యిరెట్లు ఫలము గలుగును (అనగా పదునారు ప్రతిమల దానము చేయుట వలన ఒక్కొక్కదానము సహస్రగుణితమయి పదునారువేల భార్యలు రాబోవు జన్మములో గలుగుదురు) అని బ్రాహ్మణు లాశీర్వదింప శ్రీరామచంద్రమూర్తియు సంతసపడెను.

హత్వా త్వరాశరసుతః ప్రాహైవం రఘునందనమ్,
పునర్వారాణసీం గంతు మాజ్ఞాం దేహి విభో మమ. 11

పిదప వ్యాసమహర్షి శ్రీరామచంద్రమూర్తితో నిటులఁ బలికెను. రామచంద్రా! ఇక నాకు దిరిగి కాశికి వెళ్ళుటకై యనుజ్ఞ నిమ్ము, వెళ్ళెదను.

శ్రీరామచంద్ర భవతాఽద్య వితీర్ణ మేత
ద్దానం సహస్ర గుణితం భవితా పరత్ర,
తస్మాత్తు షోడశసహస్రవధూ సమేతో
భోగాంస్తు భోక్ష్యతి భవా న్ద్విజవాక్యరీత్యా. 12

రామచంద్రా! నీవిచ్చిన సువర్ణప్రతిమాదానము వెయ్యిరెట్లు ఫలమును ముందు జన్మములలో గలుగజేయుమాట వాస్తవికము. దానము పుచ్చుకొనిన బ్రాహ్మణులు చెప్పినట్లు రాబోవు జన్మములో పదునారు వేల భార్యలతో భోగముల ననుభవించెదవు.

ఇత్యుక్త్వా రాఘవం స్తుత్వా నిజశిష్యై స్సమన్వితః,
వారాణసీ మగా ద్వ్యాసో రామమే వానుచింతయన్. 13

ఇట్లు చెప్పిన రాముని స్తుతించి తన శిష్యులతో గూడ కాశికి రామచంద్రమూర్తి యొక్క గుణములనే కొనియాడుచు వెళ్ళెను.

హత్వా జ్ఞాతు సురస్త్రియోఽపి బహుధా శ్రుత్వా తదీయా న్గుణా
నేకస్యాం నిశి సంఘశో రఘుపతిం ద్రష్టుం వినిర్గత్య తాః,
సాకేతం పుర మాగతాశ్చ సరయూతీరే వసంతం వ్రతాత్
జ్ఞాత్వా రాఘవ మేకమేవ ముదితా జగ్ముర్ద్రుతం రాఘవమ్. 14

పిదప నొకప్పుడు దేవతా స్త్రీలు రామచంద్రమూర్తి గుణములను సౌందర్యమును విని యొక రాత్రిసమయమున సంఘముగా వారలందఱు శ్రీరాముని జూచుటకై బయలుదేరి యయోధ్యకు వచ్చి సరయూతీరమున పటగృహములో శ్రీరామచంద్రమూర్తి యొకడే యున్నట్లు తెలిసికొని సంతోషపడి యచటకు వెళ్ళిరి.

గత్వా తద్దివిజస్త్రియో రఘుపతే స్సౌందర్య మన్వీక్ష్య చ
ప్రాయః కామవశా బభూవు రమర స్త్రీ స్త్వా విద స్రాఘవః,
ప్రాహైవం దివిజాంగనాః నిశి పున ర్మత్సన్నిధే రాగతే
ర్హేతుం వో మమ వేదితుం యది మనోఽభీష్టం ద్రుతం బ్రూత మే. 15

ఇట్లు వెళ్ళి దేవతా స్త్రీలు శ్రీరాముని సౌందర్యమును జూచి కామవశు లయిరి. శ్రీరామచంద్రమూర్తియును తన వద్దకు వచ్చిన స్త్రీలు దేవతా స్త్రీలని తెలిసికొని వారలతో నిట్లు పలికెను. ఓ దేవాంగనలారా! యీ రాత్రి భాగమున నాయొద్దకు మీరు వచ్చిన కారణమును దెల్పుటకు మీ కిష్టమున్నయెడల నాకు జెప్పుడని యడిగెను.

ఇత్యుక్తా దివిజస్త్రియో రఘుపతిం ప్రాహూ ర్విధాయాంజలిం
జానాత్యేవ భవా న్ధ్రువం రఘుపతేఽస్మాకం మనస్సుస్థితమ్,
ఇత్యుక్తో రఘునందనోఽపి నితరా మాలోచ్య తాః ప్రాహ సః
జానా మ్యాత్మసుసంస్థితం ధ్రువ మహం యుష్మాక మద్యాశయమ్. 16

ఇట్లు శ్రీరామచంద్రమూర్తి పలుకగా, దేవతాస్త్రీలును చేతులు జోడించి యిట్లు విన్నవించిరి. రామచంద్రా! నీవు సర్వజ్ఞుడ వయి యుండియు మమ్ముల నడుగనేల? మా మనస్సులలోని యభిప్రాయము నీకే తెలిసియున్నది అని వారలు పలుకగా, శ్రీరామచంద్రమూర్తియు బాగుగా నాలోచించి వారలతో నిటులఁ బలికెను. దేవాంగనలారా! మీ మనస్సులలోని యభిప్రాయములను నేను దెలిసికొంటిని.

ఏకపత్నీవ్రతత్వా న్మే భవతీనాం మనోరథః,
సఫలో భవితా నైవ జన్మ న్యస్మి న్సురాంగనాః.
కృష్ణావతారకాలే తు దేవా నందాదయః క్రమాత్,
జనిష్యంతి తదా యూయం జాతాస్స్యుర్గోపికాత్మనా.
తదాఽహం కృష్ణరూపేణ ధరణ్యా మవతీర్య వః,
కరిష్యామి ధ్రువం కామం సఫలం నాత్ర సంశయః.
యూయ మద్య దివం యాత మావిలంబో స్త్విరితాః,
యథాగతం గతాః పశ్చాద్దివం దివిషదంగనాః. 17-20

ఓ దేవాంగనలారా! నేను ఏకపత్నీవ్రతము గలవాడ నగుటచే మీ కోరిక యీ జన్మమున సఫలము కానేరదు. నేను కృష్ణావతార మెత్తినపుడు దేవతలు నందుడు మొదలగు వారలుగా జన్మింపగలరు. అప్పుడు మీరును గోపికలుగా జన్మింపగలరు. నేను కృష్ణుడనుగా నపు డవతరింతునుగాన మీ కోరికలను సఫలము చేయగలను. మీర లిప్పుడు స్వర్గమునకు వెళ్ళుడు. ఆలస్యము వద్దని చెప్పగా, దేవాంగనలును వచ్చిన మార్గముననే స్వర్గమున కేగిరి.

సాకేతే రామసౌధస్య భవనేఽభిముఖే స్థితా,
పింగళానామ వారస్త్రీ స్సదా రాఘవదర్శనాత్.
తత్సౌందర్యేణ మహతా మోహితా రాఘవేణ సా,
సంగతిం కామయంతీ చ సమయం చ విచిన్వతీ.
స్థితై కస్మి న్దినే రాత్రౌ నిద్రాకాలే వినిర్గతా,
శ్రీరామభవనం గత్వా ద్వారపే నిద్రితే సతి.
సౌధోపరి సమారుహ్య భూమిజాసుప్త్యనంతరమ్,
మందం మందం తతో రామమంచకాంతిక మాయయౌ. 21-24

అయోధ్యాపట్టణమునందు శ్రీరామచంద్రమూర్తి సౌధమున కెదురుగ నుండు భవనమున పింగళ యను నొక వేశ్య యుండెను. ఆమె యెప్పుడును శ్రీరామచంద్రమూర్తిని జూచుచుండుటవలన శ్రీరామసౌందర్యముచే మోహింపబడి యెట్లయినను శ్రీరామచంద్రునితోఁ గలియవలయు నని కోరికతో సమయమునకు వేచియుండెను. ఇట్లుండ నొక దినమున రాత్రిభాగమున ద్వారపాలకుడు నిద్రించుచున్నట్లు తెలిసికొని శ్రీరామచంద్రమూర్తి యొక్క భవనమునకు వెళ్ళి మెల్లగా శ్రీరామచంద్రమూర్తి యొక్క సౌధముపై కెక్కి సీత నిద్రించుచున్నట్లు తెలిసికొని మెల్లమెల్లగా శ్రీ రామచంద్రుని మంచమువద్దకు వచ్చెను.

శ్రీరామేణ నిరీక్షి తాఽతిచకితా సా పింగళా రాఘవం
నత్వా ప్రాహ శనై ర్విభో రఘుపతే! నిత్యం భవద్దర్శనాత్,
త్వద్రూపేణ గుణైశ్చ తేఽహ మధికం సంమోహితా సంస్థితా
త్వత్సంగేఽపి చిరాద్ధృది ప్రభువర! ప్రాయోఽభిలాషాన్వితా. 25

ఇంతలో శ్రీరామచంద్రమూర్తి మేల్కొని పింగళను జూడగా నామె భయపడుచు రామచంద్రమూర్తికి నమస్కరించి మెల్లగా నిటులఁ బలికెను. రామచంద్రా! నిత్యము నిన్ను జూచుచుండుట వలనను, నీ సౌందర్యముచేతను, గుణములచేతను గూడ మిక్కిలి మోహితురాలనై నిన్ను గలియుటయందు చిరకాలమునుండియు నభిలాష గలదాననై యున్నాను.

తస్మాత్త్వదీయపరిరంభణమేకవారం
దత్వాఽవతా న్మదనబాణ హతాం భవా న్మామ్,
ఇత్యర్థితో రఘుపతి శ్శనకైస్త యాలం
నీత్వాతు తాం బహి రథాఽహ శనైస్తదానీమ్. 26

అందువలన రామచంద్రా! నీ వొక్క పర్యాయ మాలింగన భాగ్యమును నాకుఁ గలుగజేసి కామపీడితురాల నగు నన్ను రక్షింపుము. ఇట్లు పింగళ ప్రార్థింపగా రామచంద్రమూర్తి పింగళను మేడక్రింది భాగమునకు మెల్లగా మంచిమాటలతోఁ దీసికొనివచ్చి మెల్లగా దానితో నిట్లు పలికెను.

సీతా త్వాం యది పశ్యతి ధ్రువ మలం కష్టం భవేత్తే తథా
కష్టం స్యా న్మమ చాశు గచ్ఛతు భవ త్యత్ర క్షణం నో వసేత్,
అస్మి న్జన్మని నో పరస్త్రియ మహం స్వప్నేఽపి వా కామయే
వాచ్యం కిం పున రీదృశీం తు గణికాం నేచ్ఛా మ్యహం త్వా మితి. 27

ఓ పింగళా! సీత నిన్ను జూచినయెడల నీకు కష్టము సంభవించును. ఇంతియే కాక నాకును కష్టము గలుగును. కావున నీవు త్వరగా వెళ్ళుము. ఇచట నొక క్షణమైనను నుండగూడదు. ఈ జన్మమున పరస్త్రీని నేను స్వప్నమునగూడ కామింపను. ఇట్టి వేశ్య వగు నిన్ను కోరనని వేఱుగా చెప్పున దేమి?

కిం తు త్వం మమ సంగ మిచ్ఛసి యతః కృష్ణావతారే తతః
కామస్తే సఫలో భవే త్త్వ మపి మే కుబ్జాత్మనా సంగతిమ్,
జాతు ప్రాప్స్యసి తావదాత్మని తు మాం భూయ స్స్మరంతీ వసే
ద్వారస్థోఽపిచ బంధయేచ్చ భవతీం పశ్య ద్యది త్వాం తు సః. 28

పింగళా! నాతో సంబంధమును నీవు కోరుచుంటివి కాన నేను వచ్చే జన్మములో కృష్ణుడనుగా నవతరింపగలను. అప్పుడు నీవు కంసునకు దాసి యగు కుబ్జగాఁ బుట్టగలవు. అప్పు డొకానొకప్పుడు నాతోటి సంబంధమును బొందగలవు. నీ కోరిక సఫల మగును. నన్ను మనస్సులో స్మరించుచు నుండుము. ఇక నాలస్యము చేయకుము. ద్వారపాలకుడు నిన్నుఁ జూడకపోవుటచేగాని చూచినచో నిన్ను బంధించివైచును.

ప్రేషయిష్యామి భవతీం బహి రాగచ్ఛ సత్వరమ్,
ఇత్యుక్త్వా ద్వారపర్యంతం నీత్వా తాం రఘునందనః.
ప్రేషయిత్వా బహిః పశ్చాద్ద్వారపం బహుధా పునః,
సందూష్య సౌధ మారుహ్య సుషుప్తాం సంస్థితాం ప్రియామ్.
ప్రబోధ్య రాఘవ స్సర్వం వేశ్యావృత్తం న్యవేదయత్. 29-30

కావున నిన్ను బయటికిఁ బంపెదను. తొందరగ రమ్ము అని చెప్పి శ్రీరామచంద్రమూర్తి సింహద్వారపర్యంతము పింగళను దీసికొని వెళ్ళి బయటికి బంపి పిదప ద్వారపాలకుని మందలించి పిదప దన మేడపైకి వెళ్ళి నిద్రపోవుచున్న సీతను లేపి వేశ్యయొక్క వృత్తాంతమునంతను సీతకు జెప్పెను.

శ్రుత్వా తద్వచనం తతోఽవనిసుతా పర్యంక ముత్సృజ్య సా
రామం ప్రాహ రుషాఽన్వితా రఘుపతే సద్యస్త్వయా బోధితా,
నైవాఽభూవ మహం కథం తవ మృషాఽభూ దేకపత్నీ వ్రతమ్
భుక్త్వాదౌ గణికాం తతస్తు భవతా సంబోధితాఽహం ధ్రువమ్. 31½

సీతాదేవి యా వృత్తాంతమును విని వెంటనే శయ్యనుండి దిగి కోపముతో శ్రీరామచంద్రమూర్తితో నిట్లు పలికెను. రామచంద్రా! నీవు నన్ను వెంటనే యప్పుడే యేల లేపకపోతివి? నీ యేకపత్నీ వ్రతము మృషయే కదా! వేశ్యను భోగించి పిదప నన్ను లేపితివి.

జ్ఞాతం తే చరితం మయా రఘుపతే పూర్వం కదాచి న్మునే
రగ్రే త్వం తు యదుక్తవా న్పరవధూ ర్మాత్రా సమేతి ధ్రువమ్,
తత్తేఽ భూ దనృతం వచో మమ వచ శ్శ్రావ్యం త్వయేతఃపరం
వేశ్యాదూషితమంచకం త్విద మపి స్ప్రష్టుం న చేచ్ఛా మ్యహమ్. 32½

రామచంద్రా! నీ చరిత్ర తెలిసినది. పూర్వము వ్యాసమహర్షి నీయొద్దకు వచ్చినపుడు పరస్త్రీ నాకు తల్లితో సమాన మని యమ్మహర్షితోఁ జెప్పియుంటివి. అదంతయు నన్నృత మయ్యెగదా. ఇక నా మాట వినుము. 'వేశ్య ముట్టుకొనిన యా శయ్యను నేను తాకను.

> కించై తచ్ఛ్రుణుతా ద్భవా న్రఘుపతే స్ప్రష్టుం తు వా త్వా మహం,
> నేచ్ఛా మ్యంగ మిదం త్యజామి సరయూతీరే పతిత్వా ద్రుతమ్,
> వేశ్యాసక్త నృపస్య రాజ్య మపి నో తిష్ఠే చ్చిరం తే నమో
> వాకం చాపి కరో మ్యహం తు భవతా దేయాఽభ్యనుజ్ఞా మమ. 33½

ఇదియునుంగాక యింకొక సంగతిని జెప్పెదను వినుము. వేశ్యచే స్పృశింపబడిన నిన్ను గూడ నేను దాకుట కిష్టపడను. సరయూనదిలో పడి యీ నా దేహమునుగూడ విడిచిపెట్టెదను. వేశ్యాసక్తు డయిన రాజునకు రాజ్యముకూడ చిరకాల ముండనేరదు. నాకు నీతో మాట లేల? నీ కొక నమస్కారమును జేయుచున్నాను. ఇక నాకు ననుజ్ఞ నిమ్ము.

> ఇత్యుక్త్వాఽవనిజా ప్రణమ్య సహసా రామం తతో నిర్గతా
> దేహత్యాగకృతే తదా రఘుపతి ర్ధృత్వా మహీజాం పునః,
> ప్రాహైవం మహిజే కరోమి శపథం త్వత్ప్రియార్థం త్వహమ్
> దైవే వా త్వయి వా తథైవ మయి వా వక్తవ్య మేకం త్వయా. 34½

ఇట్లు చెప్పి సీత రామునకు నమస్కరించి యచ్చటనుండి దేహత్యాగమునకై బయలుదేరగా, రామచంద్రమూర్తి సీతను గట్టిగాఁ బట్టుకొని యిట్లు పలికెను. ప్రేయసి! నమ్మకమునకై దైవము మీద నైనను,లేక నీ మీద నైనను శపథముచేసి చెప్పెదను. నీవు చెప్పుమనియెను.

> ఇత్యుక్తాఽవనిజా తతో రఘుపతిం ప్రాహ ప్రసన్నా సతీ
> కుర్యా చ్చేచ్ఛపథం భవా న్యది గురౌ తే ప్రత్యయో మే భవేత్,
> నోచే త్ప్రత్యయ ఏవ నేతి కథితో రామ స్త థైవాకరోత్
> పశ్చాత్సా జనకాత్మజాపతి మువాచైవం త్రపాసంయుతా. 35½

ఇట్లు రామచంద్రమూర్తి చెప్పగా, సీత తిరిగి రామచంద్రమూర్తితో నిటులఁ బలికెను. నాథా! నీవు శపథము చేయదలచితివేని నీ గురువయిన వసిష్ఠుని మీదను శపథము జేసితివేని నేను నమ్మెదను. నీ వట్లు చేయకపోతివేని

నాకు నమ్మకము లేదు అని చెప్పగా, రామచంద్రమూర్తి సీత కోరిన ప్రకారము వసిష్ఠునిమీద శపథము చేయగా, సీత రామచంద్రమూర్తితో సిగ్గుపడి యిటులఁ బలికెను.

శుద్ధే త్వయ్యపరాధ మాచర మహం నాథ ప్రసన్నో భవ
త్వం చేతి ప్రియయాఽర్థితో రఘుపతి శ్చాపి ప్రసన్న స్తతః,
తా మాలింగ్య వచోభి రప్యనుపమై రాదృత్య తత్సంయుతః
పర్యంకం పున రేత్య రాఘవవిభు ర్నిద్రాం చకారాథ సః. 36½

నాథా! పాప మెరుగని నీ యందు దోషారోపణము చేసిన నన్ను గరుణింపు మని సీత ప్రార్థింపగా రామచంద్రమూర్తి సీతవిషయమై ప్రసన్నుడై యామెను గౌగిలించుకొని సామవాక్యములచే నాదరించి పిదప నామెనుగూడఁ దీసికొని శయనస్థలమున కేగి సుఖముగ నిద్రించెను.

నామ్నా సా గుణవ త్యధోక్షజరతిః పౌరాణికాద్బ్రాహ్మణాత్
చైత్రస్నానఫలం నిశమ్య సరయూతీర్థే తు సర్వోత్తమమ్,
హర్ద్వా దేకదినే మథౌ గతపతి స్స్నాతుం సరయ్వాం జలే
సాకేతం సముపాగతా ద్విజసుతా మాయాపురాత్కాచన. 37½

పిదప నొకదినమున గుణవతియని పేరు కలదియు, భక్తురాలు నగు నొక వితంతుబ్రాహ్మణి పురాణము చెప్పుచున్న యొక బ్రాహ్మణుని వలన చైత్రమాసమున సరయూనదీస్నానము మహాఫలప్రదమని విని యొక దినమున హరిద్వారమునుండి బయలుదేరి యయోధ్యాపురమునకు వచ్చెను.

ఏవం సా గుణవ త్యుపేత్య సరయూం శ్రీరామతీర్థే తత
స్స్నాత్వా రాఘవదర్శనాయ కతిచి త్థిత్వా దినా న్యేకదా,
స్నాతుం భూసుతయా సమం రఘుపతి స్తీర్థం సమాగా దితి
శ్రుత్వాఽఽనంద ముపేయుషీ పటగృహం తేనాఽఽశ్రితం ప్రావిశత్. 38½

ఇటుల నామె వచ్చి సరయూనదిలో రామతీర్థమను రేవులో స్నానము చేసి శ్రీరాముని దర్శించుటకుఁ గొన్నిదినము లచ్చట నుండి యొకప్పుడు శ్రీరామచంద్రమూర్తి సీతాసమేతుడై సరయూనదిలో రామతీర్థమునకు స్నానమునకు వచ్చినట్లు విని యానందముతో శ్రీరాముని దర్శించుటకు వారు నివసించిన పటకుటీరమునకు (డేరాకు) వచ్చెను.

సౌవర్ణే మణికంకణే చ కరయో ర్బాహ్వోస్తు కేయూరకే
కంఠే కౌస్తుభ మప్యనేకవివిధా న్హారాం స్తథా కర్ణయోః,
రత్నాలంకృత హేమకుండలవరే మూర్ధ్నా కిరీటం శుభమ్
బిభ్రంతం రఘునందనం ద్విజసుతా దృష్ట్వైవ నామాఽశు సా. 39½

చేతులయందు బంగారు మణికంకణములను, బాహువుల యందు కేయూరములను, కంఠమునందు కౌస్తుభమును, వివిధము లయిన రత్నహారములను, కర్ణములయందు రత్నములచే నలంకరింపబడిన సువర్ణకుండలములను, శిరస్సునందు రత్నకిరీటమును ధరించియున్న శ్రీరాచంద్రమూర్తిని జూచి వెంటనే నమస్కరించెను.

కించాథో మహిజాం ప్రణమ్య శిరసా సీతాపతీ తౌ పునః
పుష్పై ర్విప్రసుతా తత స్సుమనసా సంపూజ్య హర్షా న్నిజమ్,
వృత్తం త్వేవ మువాచ రాఘవ! పితా మే దేవశర్మాభిధ
స్సూర్యోపాసనతత్పర స్సకలవి చ్ఛాత్త్రైస్సదా సేవితః. 40½

మఱియు నామె సీతాదేవికిఁగూడ నమస్కరించి సీతారాములను బుష్పములతోఁబూజించి తనవృత్తాంతము నివ్విధముగాఁ జెప్పబూనెను. రామచంద్రా! నాతండ్రి దేవశర్మ యను పేరుగలవాడు పూర్వముండెను. అతడు సకల శాస్త్రవిదుడును, సూర్యోపాసకుడును, శిష్యులచే నెల్లపుడు సేవింపఁబడువాడునై యుండెను.

తాతో మేఽపి మదేకసంతతి రభూ చ్ఛ్రీచంద్రశర్మాభిధం
శిష్యం స్వీయ మవేక్ష్య సుజ్ఞ మధికం తస్మై దదౌ మాం పితా,
జామాతా శ్వశురశ్చ తౌ వనగతౌ ద్వౌ సంహృతౌరక్షసా
హర్షా న్మే జననీ మృతా రఘుపతే తస్మాదహం చాఽగతిః. 41½

మాతండ్రికి నేనొకతెయే సంతానము. నాతండ్రి యగు దేవశర్మ చంద్రశర్మయను తన శిష్యుడు మంచిపండితుడని యాలోచించి నన్ను చంద్రశర్మ కిచ్చి వివాహము చేసెను. మా తండ్రికిఁ బుత్రసంతానము

లేనందువలన జామాతను (అల్లుని) తనగృహమునందే యుంచుకొనెను. ఒకానొక దినమున మామయు నల్లుడును వనమునకు సమిధలు మొదలయినవి తెచ్చుకొనుటకుకై వెళ్ళగా, నచ్చట నొక రక్కసుడు నాతండ్రిని, నాభర్తనుగూడ సంహరించెను. పిదపఁ గొంతకాలమునకు నా తల్లియు మృతి నొందెను. ఇవ్విధముగా రామచంద్రా! నేను దిక్కు లేని దానను.

సాఽహం స్వోదరపోషణాయ నగరే భిక్షా మటంతీ సదా
త్వన్నామామృతసేవనేవ నితరాం కాలం నయం త్యేకదా
ఏతస్మి న్సరయూజలేఽధికఫలం స్నానా న్మధౌ స్యాదితి
శ్రుత్వా కస్యచి దాననా ద్విజవరస్యా త్రాఽగతా రాఘవ! 42½

రామచంద్రా! యట్టి దిక్కులేని నేను భిక్షాటనమును నగరములో జేసికొనుచు నుదరపోషణము చేయుచు నెల్లప్పుడు నీ నామామృతమును సేవించుచుఁ గాలము గడపుచు నుండి యొకదినమున, సరయూనదిలో చైత్రస్నానము మహా ఫలప్రదమని యొక పౌరాణికుని వలన నిచ్చటకు స్నానార్థమై వచ్చితిని.

యాత్రాపూర్తి రభూ న్మమాఽద్య భవత స్సందర్శనేన ధ్రువమ్
నాథాఽహం త్వగతి స్తతో రఘుపతే! దాసీషు తే మామపి,
త్వం తావ త్కురుతా దితఃపర మరం త్వేకా మహీజాపతే
ఏవం విప్రసుతార్థితో రఘుపతిః ప్రాహ ప్రసన్నో వచః. 43½

రామచంద్రా! నీ సందర్శనమువలన నాకు యాత్రాపూర్తి యయ్యెను. నాథా! దిక్కులేనిదాన నగుటచే నన్నుఁగూడ నీ దాసీలలో నొక దాసినిగా నంగీకరింపుమని బ్రాహ్మణ కన్యక తనను బ్రార్థింపగా శ్రీరామచంద్రమూర్తి ప్రసన్నుడై యిటులఁ బలికెను.

మత్సేవాం యది కర్తు మిచ్ఛతి భవ త్యద్యాఽవకాశో న తే
కించ బ్రాహ్మణపుత్రికా త్వ మధునా మాం సేవితుం నార్హతి
తస్మా త్త్వం శృణుతా దహం తు భవితాస్మి ద్వాపరే ద్వారకా
పుర్యాం కృష్ణసమాఖ్యయా తవపితా సత్రాజిదాఖ్యో భవేత్. 44½

ఓ బ్రాహ్మణి! నా సేవను నీవు చేయ నిశ్చయించితివేని యిప్పుడు మాత్రము నీ కవకాశము లేదు. ఇదియునుంగాక నీవు బ్రాహ్మణివి కావున నన్ను సేవించుటకుఁ దగవు (అనగా నాకు దాసిగా నుండదగవు). అందుచే నే చెప్పబోవు దానిని సమగ్రముగ వినుము. ద్వాపరయుగమున నేను కృష్ణుడనుగా నవతరించెదను. అప్పుడు నీ తండ్రియయిన దేవశర్మ సత్రాజిత్తుగాఁ బుట్టగలడు.

తస్య త్వం తనయా భవిష్యసి పున శ్శ్రీసత్యభామాభిధా
త్వం మే ప్రేమపదం భవిష్యసి మదీయాన్యాంగనాసు ధ్రువమ్,
తావ న్నామసదా మమ త్వ మధునా కుర్వం త్యపేక్షాం వినా
మత్పూజాకృతితత్పరా భవ సదాచారేణ కాలం నయ. 45½

ఆ సత్రాజిత్తునకు నీకు కొమరితవుగా బుట్టి సత్యభామ యను పేరు గలదానవై నాకు భార్యవై యందఱికంటెను నీవు నాకుఁ బరమ ప్రేమాస్పదురాలవు కాగలవు. అంతపర్యంతము నీవు నా నామమును జపించుచు నిష్కామముతో నన్ను బూజించుచు సదాచారము గలదానవై కాలమును గడుపుచుండుము.

ఇత్యుక్తా రఘునందనేన నితరాం స్తుత్వాఽథ తం బ్రాహ్మణీ
నత్వా తత్పదకంజయో రపి మహీజాయాశ్చ నిర్గత్య వై,
గత్వా స్వీయపురం రఘుపతిధ్యానార్చనాదౌ రతా
సంతుష్టాఽపి చ సత్కథాభి రనిశం కాలం నయంతీ స్థితా. 46½

ఇట్లు శ్రీరామచంద్రమూర్తి చెప్పగా, బ్రాహ్మణియగు నా గుణవతి మిక్కిలి సంతోషించి శ్రీరామచంద్రుని బహువిధముల స్తుతించి శ్రీరాముని పాదారవిందములకుఁ బ్రణమిల్లి పిదప సీతకును నమస్కరించి యచ్చటనుండి బయలుదేరి తన పట్టణమునకు వెళ్ళి శ్రీరామచంద్రుని ధ్యానించుచు, నర్చించుచు, మఱియు శ్రీరాముని కథలచే సంతోషించుచు కాలమును గడుపుచుండెను.

కృష్ణావతారకాలే తు సత్యభామాత్మనా చ సా
జనిత్వా వాసుదేవస్య ప్రేమాస్పదవధూర్భవేత్. 47½

ఆ బ్రాహ్మణి యగు గుణవతియే కృష్ణావతార కాలమున సత్యభామగాఁ బుట్టి కృష్ణపరమాత్మకుఁ బరమ ప్రేమాస్పదురా లయ్యెనని తెలియ వలయును.

ఆశ్చర్య రామాయణే ఉత్తరకాండే ఏకాదశ స్సర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున, ఉత్తరకాండమున పదునొకటవ సర్గము సమాప్తము.



ద్వాదశస్సర్గః - పండ్రెండవసర్గ

హ్యా దేకదినే నిజైః పరివృత శ్శిష్యై రగస్త్యో ముని
ర్ద్రష్టుం రాఘవ మాగతో రఘుపతి స్తంవీక్ష్య నత్వా మునిమ్,
ఏకస్మి న్నుపవేశ్య రత్నఖచితే సింహాసనే తం పునః
పాద్యార్ఘై రభిపూజ్య తత్కుశల మప్యాపృష్టవాంశ్చ క్రమాత్. 1

పిదప నొకదినమున తన శిష్యులతో గూడ బయలుదేరి యగస్త్య మహాముని శ్రీరామచంద్రమూర్తిని సందర్శించుటకు రాగా, శ్రీరామచంద్రమూర్తి యగస్త్యమహామునిని జూచి లేచి నమస్కరించి యొకరత్నఖచితమైన యాసనమునఁ గూర్చుండబెట్టి యర్ఘ్యపాద్యాదులచేఁబూజించి కుశలప్రశ్నల నడిగెను.

హ్యా త్తం రఘునందనం కలశజః ప్రావోచ దేవం మునిః
పూర్వం త్వం దశకంధరం తదనుజం హత్వా చ్ఛృతాస్యం తథా,
నూనం బ్రహ్మకులోద్భవానపి పరం లోకద్విష స్త్వాన్క్రమాత్
హత్వా వ్యాకులతాం ధ్రువం తు జగతాం హృత్వా యశః ప్రాప్తవాన్. 2

పిమ్మట శ్రీరామచంద్రమూర్తితో నిట్లగస్త్యమహాముని పలికెను. రామచంద్రా! నీవు పూర్వము దశకంధరుని (రావణుని), కుంభకర్ణుని, పిదప శతకంఠుని గూడ జంపి లోకమునకు మహోపకార మొనర్చితివి. పై రావణ కుంభకర్ణాదులు బ్రహ్మవంశీకులే. కాని లోకకంటకులు కాన వారలను జంపి ముల్లోకముల వ్యాకులతను దొలగించి గొప్ప కీర్తిని గడించితివి.

శ్రుత్వా తద్వచనం మునిం రఘుపతిః ఖిన్నో ఽబ్రవీత్కుంభజమ్
నూనం బ్రహ్మకులీనరావణముఖా న్హత్వా మునేఽహం పురా,
దోషం బ్రహ్మవధాత్మకం తు కృతవాం స్తద్దోషశాంతిః కథమ్
స్యాది త్యాత్మని చింతయాఽవస మితి శ్రుత్వా వచః ప్రాహ సః. 3

అగస్త్యు డిట్లు పలుకగా, శ్రీరామచంద్రమూర్తి మనస్సులో ఖేదము నొందుచు నగస్త్యునితో నిటులఁ బలికెను. మునీంద్రా! బ్రహ్మవంశీకులగు

రావణకుంభకర్ణాదులను నేను జంపుటచే బ్రహ్మహత్యాదోషము నాకు సంప్రాప్త మయ్యెను. ఆ దోష మెట్లు శాంతించునాయని యెల్లప్పుడు మనస్సులో విచారముతో నుంటిని అని రామచంద్రమూర్తి పలుకగా, తిరిగి యగస్త్యు డిట్లు పలికెను.

స్వామి న్నజ్ఞ ఇవ త్వ మేవ మవద స్త్వం రక్షితుం సజ్జనాన్
దుష్టా న్నిక్షయితుం చ జన్మ భువనే ప్రాప్తో ఽసి నూనం విభో,
త్వన్నామస్మరణేన రాఘవ మహాపాపాః క్షితౌ మానవాః
పూతా స్స్యుస్త దలం తవాఽద్య పరితాపే నేదృశా తం త్యజ. 4

రామచంద్రప్రభూ! పామరునివలె నీ విట్లేల పలుకుచుంటివి? నీవు శిష్టరక్షణమునకును, దుష్టశిక్షణమునకును లోకమున నవతరించిన పురాణపురుషుడవు, నీనామమును స్మరించిన మాత్రముననే పంచమహాపాతకులు సైతము పవిత్రు లగుచుండగా నీకు పాతకము లెట్లు సంభవించును? కావున నట్టి పరితాపమును విడువుము.

త్వం తావ త్ప్రకృతేః పర స్త్రి జగతాం కర్తా ఽవితా సాక్ష్యభూ,
ర్భూజాతా ఽపి చ రామచంద్ర! సమభూ త్సా బ్రహ్మవిద్యా పరా,
బ్రహ్మో ఽభూ త్పరమం భవాం స్తవపున ర్నామ స్మరంతో జనాః
ముక్తా స్సంసృతిబంధనా ద్రఘుపతే ముక్తిం గమిష్యంతి తే. 5

రామచంద్రా! నీవు ప్రకృతికంటె పరుడవు, ముల్లోకములకు కర్తవు, రక్షకుడవును, సాక్షి భూతుడవు నయియుంటివి. బ్రహ్మవిద్యయే సీత, నీవు పరబ్రహ్మవు. నీ నామమును స్మరించిన జనులు సంసార బంధమునుండి ముక్తులయి ముక్తిని బొందగలరు.

శ్రుత్వా తస్య వచోఽబ్రవీ త్కలశజం శ్రీరామచంద్రప్రభు
స్తూష్ణీం తాపస! మాం భవా న్పున రలం స్తౌ తీదృశ స్సద్గుణాః,
నో సంత్యేవ మయి ధ్రువం తదపి త ద్భోక్తవ్య మేవ ధ్రువం
యత్కర్మా ఽఽచరితం జనేన సుకృతం యద్వా భవే ద్దుష్కృతమ్. 6

అగస్త్యు డిట్లు చెప్పగా, శ్రీరామచంద్రప్రభువు అగస్త్యునితో తిరిగి యిటుల బలికెను. ఓ మునిపుంగవా! నా యందున్న కరుణచే నిటుల

నన్ను నీవు స్తుతించుచుంటివి కాని యట్టి గుణములు నిజముగ మచ్చుకైనను నాయందుఁ గన్పడవు. మనుష్యుడు సుకృతమునుగాని, దుష్కృతమునుగాని చేసినచో దాని నవశ్యము ననుభవింపవలసియే యుండును.

జ్ఞాతాజ్ఞాతవిభాగతో ధ్రువ మభూ త్పాపం ద్విధా తాపస!
జ్ఞాతం పాప మవశ్య మాశు మనుజై ర్భోక్తవ్యమేవ ధ్రువమ్,
ప్రాయశ్చి త్తవశా ద్వినశ్యతి పున స్త్వజ్ఞాతపాపం మునే
జ్ఞాతస్యాఽస్య మయా కృతస్య మహతః పాపస్య శాంతిర్న హి. 7

మునీంద్రా! పాపము జ్ఞాతమని, యజ్ఞాత మని రెండు విధములుగ నుండును. జ్ఞాతమను (తెలిసి చేసిన) పాపమును మనుష్యు లవశ్యము అనుభవింప వలసిదేగాని వేఱుగ నశింపదు. అజ్ఞాతమను (తెలియక చేసిన) పాపము మాత్రము ప్రాయశ్చిత్తము మొదలగు వానివలన నశించును. ఇప్పుడు నేను జేసిన బ్రహ్మహత్య రూపమగు పాపము జ్ఞాతము (తెలిసి చేసినదియే) కావున అవశ్యము దాని ఫలమును నే ననుభవింప వలసినదేగాని దానికి వేఱుగ శాంతి యెట్లు కలుగును?

యద్యస్తి సాధనం జ్ఞాతపాపస్యాపి నివారణే,
త న్నిగద్య మునే! మాం చ తారయ త్వ మఘాంబుధేః. 8

మునీంద్రా! తెలిసి చేసిన నా పాపమును గూడ బోగొట్టుకొనుటకు సాధన మేమయిన నుండిన యెడల నాకుఁ జెప్పి యీ పాపసముద్రమునుండి నన్నుద్ధరింపుమని (శ్రీరామచంద్రమూర్తి యడిగెను)

నిశమ్య వచనం తస్య కుంభజః ప్రాహ రాఘవమ్,
బ్రహ్మహత్య మమాఽస్తీతి సంశయో యది తే హృది.
అశ్వమేధక్రతుః కార్యో భవతా సర్వపాపహృత్,
ఇత్యుక్తో రామచంద్రోఽపి సంతుష్టః ప్రాహ తాపసమ్.
తథాచే దశ్వమేధానాం శతం కుర్యా మహం మునే,
కీదృక్షేయ స్తదీయాశ్వో యాగః కార్యః కథం మునే.
అశ్వః కేన ప్రకారేణ పూజనీయో మునే వద. 9-11½

శ్రీరామచంద్రుని మాటలను విని యగస్త్యుడు తిరిగి యిటుల శ్రీరామచంద్రమూర్తితో బలికెను. రామచంద్రా! నీకు బ్రహ్మహత్యాదోషము సంభవించెనని సంశయముండిన యెడల సర్వపాపములను బోగొట్టునట్టి యశ్వమేధక్రతువును నీవు చేయుటకై ప్రయత్నింపుము అని యగస్త్యుడు చెప్పగా, రామచంద్రమూర్తి సంతోషించినవాడై యిట్లు చెప్పెను. మునీంద్ర! అశ్వమేధమువలన పాపము లన్నియు నశించు పక్షమున నొక్కటియే కాక నూరశ్వమేధములనుగూడ చేయుదును. యాగాశ్వ మెట్టి లక్షణములు గలదిగా నుండవలెను? యాగము చేయువిధాన మేమి? యాగాశ్వమును ఎవ్విధముగం బూజింపవలయును?

ఇత్యుక్తః కుంభజః ప్రాహ వచనం రఘునందనమ్,
శ్యామకర్ణ శ్శ్వేతవర్ణః పీతవాలో రఘూత్తమ!.
స్థేయః పాటలమూర్ధా చ హ్రస్వకేశో హయ స్సదా,
శుభలక్షణసంయుక్తం మనోవేగం చ సర్వతః.
క్షమం సంచరితుం రామ హయ మేతాదృశం పునః,
వైశాఖ పూర్ణిమాయాంతు సంపూజ్య చ యథావిధి.
లిఖితస్వీయబిరుదం సౌవర్ణం ఫలకం ముఖే,
బద్ధ్వా విమోచయే దశ్వం శూర స్త్వేక స్తదాఽవితుమ్.
చతురంగబలై స్సాకం సంస్థయోఽశ్వేన సర్వదా,
యః కోపి తం నిబధ్నాతి యది చే త్తస్య రక్షకః.
యుద్ధ్వా తేన సమం జిత్వా తురగం పున రానయేత్,
ఏవం వత్సరపర్యంతం సర్వత్ర భువి తద్ధయః.
సంచార్య వత్సరాంతేతు యజ్ఞవాటం సమావ్రజేత్,
తావ ద్దీనాంధకృపణాం స్తోషయే ద్యజ్ఞకృ ద్ద్విజాన్.
అన్యా న్వర్ణా నపి ముదా మృష్టాన్నేన ధనేన చ. 12-19

ఇట్లు రామచంద్రమూర్తి యడుగుటతోడనే యగస్త్యుడిట్లు చెప్పెను. రామచంద్రా! యాగాశ్వము తెల్లనిరంగు గలదియై నల్లనిచెవులు పచ్చనితోకయు పాటలవర్ణము గల శిరస్సును గలిగి యుండవలయును. పొట్టివెండ్రుకలు గలిగి యుండవలయును. ఇటువంటి శుభలక్షణములు గలదియు, మనోవేగము గలదియు, అంతట దిరుగుటకు సమర్థ మైనదియు నగు యాగాశ్వమును

వైశాఖ పూర్ణిమ యథావిధిగఁ బూజించి తన బిరుద నామాక్షరములతో గూడిన బంగరు పట్టమును దాని ముఖమున గట్టి విడిచిపెట్టవలయును. శూరుడగు వాడొకడు యాగాశ్వమును గాపాడుటకై చతురంగ సైన్యముతో దానివెంట నెల్లప్పు డుండవలయును. ఒక వేళ నెవ్వడైనను యాగాశ్వమును బట్టుకొనినచో దానితో గూడ వెళ్లిన శూరుడు యుద్ధము చేసి వానిని జయించి యశ్వమును దీసికొని రావలయును. ఇవ్విధముగా సంవత్సరపర్యంతము యాగాశ్వము దాని యిష్టము వచ్చినట్లు తిరిగి సంవత్సరాంతమున యాగశాలకుఁ దిరిగి వచ్చియుండవలయును. ఈ సంవత్సరకాలము యాజమాని కుంటివాళ్ళకు, గ్రుడ్డివాళ్ళకు, దీనులకు, బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రాది వర్ణములవారి కందఱకును మృష్టాన్నము చేతను, ధనముచేతను కూడ సంతోషమును గలుగజేయవలయును.

యాగకర్తా కటౌ ధృత్వా హరిణస్య త్వచం పునః,
బ్రహ్మచర్యవ్రతేనైవ వత్సరాంతం వ సేద్ధ్రువమ్. 20

యాగము చేయు నతడు జింక చర్మమును కటియందు ధరింపవలయును. ఇదియునుంగాక యాగము చేయు నతడు సంవత్సరపర్యంతము బ్రహ్మ చర్యవ్రతముతోనే యుండవలయును.

యజ్ఞీయాశ్వో న దృష్ట శ్చే ద్యాగకర్తు ర్విప ద్భవేత్,
సుఖ మాయాతి చే దశ్వో యాగ స్సంపూర్ణతాం వ్రజేత్. 21

యాగాశ్వము కనబడకపోయినను, సంవత్సరాంతమునకుఁ దిరిగి యాగశాలకు రాకపోయినను యజమానికి కష్టము సంభవించును. సుఖముగ యాగాశ్వము యాగశాలకుఁ జేరినచో యాగము నిర్విఘ్నముగ సంపూర్ణ మగును.

శ్రీరామ! సుప్రయోగం తం కృత్వా కీర్తి మవాప్నుహి,
సర్వపాపక్షయ స్తస్మా ద్భవిష్యతి న సంశయః. 22

శ్రీరామచంద్రా! యాగమును సుప్రయోగముగజేసి కీర్తినిఁ బొందుము. అందువలన నీకు సర్వపాపక్షయము కాగలదు. సందియము లేదనెను.

ఇత్యుక్తః ప్రాహ రామోఽపి సాంజలిః కుంభజం మునిమ్,
వాజిశాలాం వయం గత్వా పశ్యేమాశ్వోఽస్తి వా న వా.
ఇత్యుక్త్వా తం తతోఽగస్త్యం వసిష్ఠాదీంశ్చ రాఘవః,
సమానీయ యయౌ వాజిశాలాం ద్రష్టుం తురంగమాన్. 23-24

ఇట్లు చెప్పగా, రామచంద్రమూర్తి ప్రాంజలియై యగస్త్యునితో నిటులఁ బలికెను. మునీంద్రా! మనయాగమునకు పనికివచ్చెడి గుఱ్ఱము మన గుఱ్ఱపుశాలలో నున్నదో లేదో ముందు మనము వెళ్ళి చూచెదము గాక యని చెప్పి శ్రీరామచంద్రమూర్తి యగస్త్యమహామునిని వసిష్ఠుడు మొదలగు వారిని వెంటనే వెంటబెట్టుకొని గుఱ్ఱములను జూచుటకై గుఱ్ఱపుశాలకు వెళ్ళెను.

నిరీక్ష్య తా స్తయా స్పృష్ట్వా చ్ఛుభలక్షణలక్షితాన్,
అగస్త్యో రాఘవం ప్రాహ యజ్ఞార్హా బహవ స్థ్సితాః.
ఏకస్యాపి నృపాలస్య నికటే చేదృశా హయాః,
పురా న దృష్టా లోకేశో భవా న్యస్మా త్త్వదంతికే.
తురంగా స్త్వీదృశ స్సంతి రామచంద్ర! న సంశయః. 25-26½

గుఱ్ఱపుశాలలోని శుభలక్షణములు గల గుఱ్ఱములను అగస్త్యుడు చూచి రామచంద్రమూర్తితో నిటులఁ బలికెను. రామచంద్రా! నేనొక రాజునొద్దగూడ నిట్టి శుభలక్షణములు గల యాగాశ్వములను బూర్వ మెన్నడును జూచియుండలేదు. నీవు సకలలోకేశ్వరుడవు గాన నీయొద్ద నిట్టి యశ్వము లున్న వనుటలో సందియము లేదు.

ఇత్యుక్తో రాఘవ శ్చాఽపి సంతుష్ట స్సానుజై స్తదా,
వసిష్ఠాది మునీంద్రైశ్చ సంయుత స్సరయూం నదీమ్.
గత స్తత్ర నదీతీరే లాంగలేన మహీం పునః,
సౌవర్ణేన తు సంస్కృత్య శంకుం సంస్థాప్య సత్వరమ్.
సంపూజ్య తాపసా న్విప్రా న్పున రాగత్య పత్తనమ్,
సమాహూయానుజం పశ్చాత్ ప్రాహైవం భరతం వచః. 27-29½

ఇట్లగస్త్యమహర్షి చెప్పగా, రామచంద్రమూర్తి సంతోషపడి పిదప సోదరులతోడను, వసిష్ఠాది మహర్షులతోడను శుభదినమున బయలుదేరి సరయూ నదీతీరమందలి భూమిని బంగరు నాగలితో దున్ని యచ్చట

యాగశాల వేయుటకు శంకుస్థాపనము చేసి యా సమయమున మునులను, బ్రాహ్మణులను జక్కఁగఁ బూజించి తిరిగి పట్టణమునకు వచ్చి పిమ్మట భరతుని బిలిచి యిట్లు చెప్పెను.

చతుర్యోజన విస్తీర్ణాం యాగశాలాం యథావిధి,
నిర్మాపయ ద్రుతం తస్యాః ప్రాకారాణాం చతుష్టయమ్.
నిర్మాపణీయం వీథీ శ్చ విశాలాః కారయే ద్భవాన్,
అన్నసత్రాణి వర్ణానాం చతుర్ణాం చ పృథ క్పృథక్.
స్థాపనీయాని యాగస్య వస్తుసంభార మప్యలమ్,
సజ్జీకురు యథా లోపో న స్యా త్త్వం తు తథా కురు. 30-32½

భరతా! నాలుగామడల పొడవు నంత వెడల్పు గల యాగశాలను శాస్త్రప్రకారము నిర్మింపఁజేయవలయును. ఆ యాగశాలకు నాలుగు ప్రాకారము లుండవలయును. విశాలము లయిన వీథుల నేర్పరుపవలయును. అన్ని వర్ణముల వారికి వేర్వేఱుగా అన్నసత్రముల నేర్పాటు చేయింపుము. అశ్వమేధమునకుఁ గావలసిన వస్తుసంభారముల నన్నిటిని లోపము లేకుండగ సిద్ధము చేయించుము.

కించాంగవంగకాళింగ మాళవాధీశ్వరాం స్తథా,
నేపాళమలయాళాది దేశపాలా న్నృపాం స్తథా.
సుగ్రీవప్రముఖాంశ్చాపి విభీషణముఖాం స్తథా,
జనకాద్యాత్మబంధూంశ్చ సమానేతుం ద్రుతం భవాన్,
దూతా న్ప్రేషయతా ద్యజ్ఞపత్రికాదానపూర్వకమ్. 33-35

సోదరా! ఇదియునుంగాక, అంగ వంగ కళింగ కాశ్మీర మాళవ దేశాధిపతులను, నేపాళ మలయాళాది దేశనాయకులను, సుగ్రీవుడు మొదలగు వానరోత్తములను, విభీషణుడు మొదలగు రాక్షసరాజులను, జనకుడు మొదలగు నాత్మబంధువులను దీసికొని వచ్చుటకై యాగశుభపత్రికల నిచ్చి దూతలను వెంటనే పంపుము.

ఇత్యాజ్ఞప్తో ద్రుతగతీ న్భరతోఽపి జనా న్నృపాన్,
తత్త దాహ్వానకరణే ప్రేషయామాస సత్వరమ్. 36

ఇట్లు శ్రీరామచంద్రమూర్తి యాజ్ఞాపింపగా, భరతుడు వెంటనే వేగముగఁ బోవునట్టి దూతలను, పైవారల నందఱను బిలుచుకొని వచ్చుటకై పంపెను.

హశ్చా ద్వసిష్ఠోఽపి ముని స్స్వకీయై, శ్శిష్యై రనేకైర్మునిపుంగవాం స్తాన్,
వాల్మీకిముఖ్యా న్శుభపత్రికా స్తు, సంప్రేషయా మాస శుభాంతరంగః. 37

పిదప వసిష్ఠమహర్షి శుభపత్రికలను తన శిష్యుల కిచ్చి వారలను బంపి వాల్మీకి మొదలగు మునిపుంగవులను శిష్యులచేఁ బిలిపించెను.

తతో రఘుపతి శ్చిత్తే స్మృతవా న్పావనిం పునః,
స్మరణా త్తస్య సామీరి ర్ద్రుత మాగా త్తదంతికమ్.
తేనాఽకారయతిస్మాఽశు సుగ్రీవం చ విభీషణమ్,
సర్వే నృపా స్సమాహూతా స్తదోపాయనపాణయః.
రాఘవాంతిక మాజగ్ము స్సుగ్రీవాద్యా శ్చ వానరాః.
విభీషణముఖాశ్చాపి సమాగుః క్రమశ స్తతః. 38 - 40

పిదప రామచంద్రమూర్తి తన మనమునందు హనుమంతుని స్మరింపగా, స్మరణమాత్రముననే హనుమంతుడు శ్రీరాముని సన్నిధికి వచ్చెను. శ్రీరామచంద్రమూర్తియును హనుమంతుని బంపి సుగ్రీవుని, విభీషణునిఁ బిలిపించెను. పిలువబడిన సామంతరాజులు మొదలగు వార లందఱును గానుకలను దీసికొని శ్రీరాముని సమీపమునకు క్రమముగ వచ్చిరి. సుగ్రీవుడు విభీషణుడు మొదలగు వారలుకూడ గ్రమముగ నయోధ్యకుఁ జేరిరి.

హశ్చా ద్గురూ రఘుపతిం సదసి స్థితం తమ్
దృష్ట్వాఽవద ద్రఘుపతే శృణుతా త్పరేఽహ్ని,
దీక్షార్థ మాశు సవనస్య ముహూర్తకాలో
నిర్ధారిత స్సకల మప్యభవ త్సుసిద్ధమ్. 41

పిదప గురువయిన వసిష్ఠుడు నిండుసభలో నున్న శ్రీరామచంద్రమూర్తితో నిటులఁ బలికెను. రామచంద్రా! నామాట నాలకింపుము. రేపటిదినముననే యాగదీక్షను బొందుటకు ముహూర్తము నిర్ణయింప బడినది. సకలవస్తు సంభారములు సిద్ధముగా నున్నవి.

ఇత్యుక్త్వా యజ్ఞశాలాయాం భావ్యా న్పరికరా నపి,
నిగద్య సహిత శ్శిష్యై రాశ్రమం గతవా న్మునిః,
వసిష్ఠేన సమాహూతా మునయో ఽపి సమాగతాః. 42½

ఇట్లు చెప్పి యజ్ఞశాలకుఁ గావలసిన పరికరములను గూడఁజెప్పి శిష్యులతో గూడ తన యాశ్రమమున కేగెను. వసిష్ఠునిచే శిష్యుల ద్వారా పిలువబడిన మునిపుంగవులు కూడ విచ్చేసిరి.

పశ్చా త్పరదినే ప్రాతః స్నాత్వా కృత్వాహ్నికం పునః,
పీతాంబరధర స్సీతాసమేతో రాఘవ స్తతః.
సమారుహ్య రథం పశ్చా దనుజై ర్మంత్రిభి స్తథా,
సుగ్రీవాంగదముఖ్యైశ్చ సామంతైః క్షితిపాలకైః.
విభీషణముఖై రన్యై ర్మునిభిః పరితో వృతః,
వందిమాగధముఖ్యైశ్చ స్తూయమానో వినిర్గతః.
పురస్త్రీభి స్స్వసౌధాగ్రసంస్థితాభి ర్ముహు ర్ముహుః
సంపూజిత స్సుమైరిష్ట్వై ర్యాగశాలాం క్రమా ద్యయౌ. 43-46

పిమ్మట పరదినమునందు రామచంద్రమూర్తి ప్రాతః కాలముననే స్నానము చేసి నిత్యకృత్యములను దీర్చికొని పీతాంబరధారియయి సీతతోకూడ బంగరు రథముమీద నెక్కి సోదరులతోడను మంత్రులతోడను, సామంతరాజులు మొదలగు వారితోడను, సుగ్రీవాది వానర పుంగవులతోడను, విభీషణాదులతోడను, మునిపుంగవులతోడను గూడి వందిమాగధులచే స్తుతింపబడుచు, యాగశాలకు వెళ్ళుచు మేడల పై భాగములయందున్న పుర స్త్రీలచే పుష్పములు చల్లబడుచుండ క్రమముగ యాగశాలను బ్రవేశించెను.

ఏవం తత్ర ప్రవిశ్యాథో రాఘవో ఽవనిజాయుతః,
గురుణా యాగదీక్షాయై ప్రేరితో ఽభూత్ క్రమాత్తతః. 47½

ఇట్లు రామచంద్రమూర్తి సీతాసమేతుడయి యాగశాలలోఁ బ్రవేశించి పిదప వసిష్ఠునిచే యాగదీక్షను బొందుటకై ప్రేరేపింపబడెను.

బ్రహ్మహత్యాపనోదార్థ మశ్వమేధం కరో మ్యహమ్,
ఇతి సంకల్ప్య తద్యాగ దీక్షాయాం ప్రవివేశ సః.
కట్యాం హరిణశృంగం చ బద్ధ్వా కృష్ణాజినం తథా,

ధృత్వా దండం చ భసితం లిప్త్వా దేహేఽభిత స్తదా.
శ్రీకంఠ ఇవ తద్యాగశాలయాం రాజతేస్మ సః. 48 - 50

బ్రహ్మహత్యా దోషనివృత్తికై యీ యశ్వమేధమును జేయనారంభించితినని శ్రీరామచంద్రమూర్తి సంకల్పము చేసి యాగదీక్షలోఁ బ్రవేశించెను. మొలయందు లేడికొమ్ము గట్టుకొని కృష్ణాజినమును ధరించి దండము చేతఁబట్టుకొని శరీరమునందంతట భస్మమును బూసికొని సాక్షాచ్ఛంకరునివలె శ్రీరామచంద్రమూర్తి యాగశాలయందు విరాజిల్లు చుండెను.

ఆచార్యోఽ భూద్వసిష్ఠస్తు బహ్మోఽభూ త్కుంభసంభవః,
వల్మీక ప్రభవోఽధ్వర్యుః కణ్వోఽభూ ద్వారపాలకః.
దేవలశ్చా ఽసిత స్తౌ ద్వౌ పూర్వద్వారతలే స్థితౌ,
కశ్యపాత్రీ మునీ ద్వౌ తౌ దక్షిణద్వారసంస్థితౌ.
జాబాలి ర్జాతుకర్ణ్యశ్చ పశ్చిమద్వారసంస్థితౌ,
ద్వితచైకత నామానౌ కుబేరదిశి సంస్థితౌ. 51- 53

శ్రీరామచంద్రమూర్తి చేయు యాగమునందు వసిష్ఠు డాచార్యుడుగను, అగస్త్యుడు బ్రహ్మగను, వాల్మీకి మహాముని యధ్వర్యుడుగను, కణ్వమహర్షి ద్వారపాలకుడుగ నుండిరి. దేవలుడు, అసితుడును, యాగశాలయొక్క తూర్పుద్వారమునం దుండిరి. కశ్యపుడు, అత్రియును దక్షిణద్వారమునం దుండిరి. జాబాలియు జాతుకర్ణుడును పశ్చిమద్వారమున నుండిరి. ద్వితచుడు నేకతుడును ఉత్తరద్వారమున నుండిరి.

ఆచార్యాదిమునీం స్తతో రఘుపతి స్సంపూజ్య వస్త్రాదిభిః
పశ్చా ల్లక్ష్మణ మేవ మాహ వచనం తత్కుంభజప్రేరితః,
సౌమిత్రే హయ మారచయ్య వివిధైస్స్వం భూషణై ర్భూషితం
శీఘ్రం త్వానయతా దిహేతి కథిత స్సోఽప్యశ్వశాలాం గతః. 54

పిమ్మట రామచంద్రమూర్తి యాచార్యుడు మొదలగు వారలను వస్త్రభూషణాదులచేఁబూజించి యనంతరము బ్రహ్మచేఁబ్రేరితుడై లక్ష్మణునితో నిటులఁ బలికెను. లక్ష్మణా! నీవు అశ్వశాలకు వెళ్ళి యాగాశ్వము నలంకరింపఁజేసి తొందరగ దాని నిచటకుఁ దీసికొని రమ్మని చెప్పగా, లక్ష్మణుడు వెంటనే యశ్వమును దీసికొని వచ్చుటకై యశ్వశాల కేగెను.

గత్వా తం భూషయిత్వా తు వాద్యఘోష పురస్సరమ్,
వైభవేనా ఽనయామాస యజ్ఞాశ్వం లక్ష్మణ స్తతః. 55½

ఇట్లు లక్ష్మణు డశ్వశాలకు వెళ్ళి వాద్యఘోష పురస్సరముగ మహావైభవముతో యాగాశ్వమును యజ్ఞశాలకుఁదీసికొని వచ్చెను.

వసిష్ఠప్రేరితో రామః పూజయామాస తం హయమ్,
సువాసిన్యో ఽపి తం పశ్చా ద్ధరిద్రాకుంకుమాదిభిః.
కుసుమై శ్చాపి సంపూజ్య వస్త్రై రాభరణైరపి,
అలంకృత్య తతో ధూపదీపనీరాజనాన్యపి.
దదు ర్వేశ్యాంగనా స్తత్ర ననృతు ర్గాయకాః పునః,
జగు శ్శ్రీరామచంద్రో ఽపి ముఖే ఽశ్వస్య తు పట్టికామ్.
సౌవర్ణీంతు బబంధైవం లిలేఖ గురు రప్యథో,
తత్పట్టే వర్ణమాలాంతు రామవిక్రమసూచికామ్. 56-59½

పిదప శ్రీరామచంద్రమూర్తి వసిష్ఠునిచేఁ బ్రేరేపింపఁ బడి యాగసంబంధ మయిన యశ్వమును షోడశోపచారములచేఁ బూజించెను. పిమ్మట బ్రాహ్మణ ముత్తయిదువులు యాగాశ్వమును పసుపు కుంకుమ పుష్పములచేఁ బూజించి వస్త్రాభరణాదులచే నలంకరించి ధూపదీపనీరాజనాదుల నిచ్చిరి. ఆ సమయమున వేశ్యలు నృత్యము చేయుచుండిరి, గాయకులు సంగీతము పాడుచుండిరి. పిమ్మట శ్రీరామచంద్రమూర్తి యశ్వము యొక్క ముఖమునందు సువర్ణపట్టమును గట్టగా, వసిష్ఠుడు బంగరు పట్టమునం గ్రిందివిధముగ నక్షరములను వ్రాసెను.

శ్రీసూర్యాన్వయదీపకో దశరథక్ష్మాపాలసూను స్తథా
కౌసల్యాతనయ స్సురార్చిత పదాంభోజో ధనుర్వేదవిత్,
శూరాగ్రేసరచక్రవ ర్త్యపి చ సత్త్రాతా ఽసతాం శిక్షక
శ్శ్రీరామో హయమేధ మాచరితు మేవాశ్వం ముమోచాధునా. 60

(ఏమన) సూర్య వంశదీపకుడును, దశరథచక్రవర్తికుమారుడును, కౌసల్యా గర్భరత్నమును, దేవతలచేకూడఁ బూజింపబడిన పాదపద్మములు గలవాడును, ధనుర్వేదవేత్తయును, శూరాగ్రేసర చక్రవర్తియును, సజ్జన రక్షకుడును, దుర్జన

శిక్షకుడు నగు శ్రీరామచంద్రప్రభువు అశ్వమేధ యాగము చేయ సమకట్టి యీ యశ్వమును భూమండలమున వదలిపెట్టెను.

శూరో యది వసే ల్లోకే క్షత్రియోఽశ్వ మిమం తు సః,
బధ్నాతు తచ్ఛ్రియా దేతం తురగం తు విమోచితుమ్
భరతః కైకయీపుత్త్ర స్సమాయాతి హయేన సః. 61½

లోకమునం దెవ్వడైనను శూరుడగు క్షత్రియు డుండినయెడల, ఈ యశ్వమును బట్టుకొనవచ్చును. అట్లు పట్టుకొనిన వానిచేతినుండి యీ గుఱ్ఱమును విడిపించుటకు భరతుడు శత్రుఘ్నసహితుడై వచ్చుచున్నాడు.

విలిఖ్యైవం వసిష్ఠస్తు సంకల్పం నిజమానసే,
ఏవం చకార సోఽశ్వోఽయం భువనే వాయువేగవాన్.
సంచార్య పున రాయాతు సమాంతే యాగవాటికామ్,
ఇతి సంకల్ప్య తురగం ముమోచ మునిపుంగవః. 62-63½

పై విధముగ వసిష్ఠుడు సువర్ణపట్టమున వ్రాసి పిదపఁ దనమనమున ఈ యశ్వము లోకమంతట వాయువేగము గలదియై సంచరించి సంవత్సరాంతమున కిచ్చటకు (యాగశాలకు) వచ్చుగాక యని సంకల్పించి గుఱ్ఱమును విడిచిపెట్టెను.

ఏవం తేన విముక్త మశ్వ మతులం సంవీక్ష్య తం రాఘవః
పశ్చాదేవ మువాచ వాక్య మనుజం తం కైకయీనందనమ్,
శత్రుఘ్నేన తథా చతుర్భి రమితై రంగై ర్బలై రన్వితో
గత్వాఽనేన సమం హయేన సహజ త్వం పాలయాశ్వం పునః. 64½

ఇవ్విధముగ విడువబడిన గుఱ్ఱమును రామచంద్రమూర్తి చూచి పిదప సోదరుడగు భరతునితో నిటులఁ బలికెను. భరతా! నీవు శత్రుఘ్నుని తోడను చతురంగబలములతోడను బయలుదేరి యీ యశ్వమువెంట వెళ్ళి దీనినిఁ గాపాడుము.

ఫాల్గుణాంతే భవా న్భూయ స్సమేతు సవనావనిమ్,
ఇత్యుక్తః కైకయీపుత్త్రో నత్వా రామం వినిర్గతః,
శత్రుఘ్నేన బలై స్సాక మనుసృత్య తురంగమమ్. 65-66

భరతా! సంవత్సరాంతమునకు నీవు యాగశాలకు గుఱ్ఱముతో గూడ రావలయును. అని రామచంద్రమూర్తి చెప్పగా, భరతుడు వెంటనే రామచంద్రమూర్తికి నమస్కరించి యాశీస్సును బొంది శత్రుఘ్నుని తోడను, చతురంగ బలముతోడను అశ్వమువెంట బయలుదేరెను.

ఏవం తద్భరతోఽనుజేన సకలై రంగై ర్వినిర్గత్య త
ద్యాగాశ్వేన సమం గతో మగధసౌవీరాదిదేశా న్నృపాన్,
తద్యాగాశ్వముఖస్థ పట్టలిఖిత శ్రీరామనామాదికం
దృష్ట్వా భీతి ముపేత్య కోఽపి తురగం జగ్రాహ నో భూమిపః. 67½

ఇవ్విధముగ భరతుడు తమ్మునితోడను, చతురంగ బలముతోడను యాగాశ్వము వెంట బయలుదేరి సౌవీర మాగధ కోసల శూర బాహ్లికాది బహుదేశములను గుఱ్ఱమువెంటఁ దిరిగెను. ఆ యా దేశాధిపతులగు రాజులు గుఱ్ఱముయొక్క ముఖమునందు గట్టబడియున్న బంగరు పట్టమునందు వ్రాయబడి యున్న శ్రీరామ విక్రమాదులను జదివి భయపడి యెవ్వరును గుఱ్ఱమును బట్టుకొనుటకు సాహసింపరైరి.

కిం చ తం భరతం చాపి శత్రుఘ్నం సదుపాయనైః,
అభ్యర్చ్య ప్రేషయామాసు స్తత్తద్దేశాధిపా స్తదా. 67½

ఇదియునుగాక, ఆయా దేశపు రాజులు భరతశత్రుఘ్నులను మంచి కానుక లిచ్చి పూజించి పంపించిరి.

శూరకోంకణ బాహ్లిక చోళకోసల కేకయాన్,
వంగపాండ్య పుళిందాంశ్చ సింధుసౌవీరమాగధాన్.
సవనాశ్వో గతః పశ్చా త్క్రమా దుత్తరవారిధేః,
జగామ తీర మతులం తతో ద్రుతగతిః పునః. 68-69½

యాగాశ్వము కోసల కొంకణ శూర బాహ్లిక చోళ కేకయ దేశములను, శూరపాండ్యపుళింద దేశములను, సింధు సౌవీర మగధ దేశములను దిరిగి క్రమముగా నుత్తర సముద్రతీరమునకుఁ జేరెను.

తత స్తే కైకయీపుత్ర శత్రుఘ్నా ద్యశ్వపాలకాః,
చతురంగబలై స్సాకం వార్ధితీర ముపాగతాః
విశ్రాంతి మగమ న్క్రించి ద్బహుశ్రమయుతా స్తదా. 71½

పిమ్మట భరతుడు శత్రుఘ్నుడు మొదలగు వారలు కూడ చతురంగ బలములతోఁ గూడ సముద్రతీరమునకు జేరి బడలికతో నున్నందున కొంచెము విశ్రాంతిని గైకొనిరి.

ఆశ్చర్యరామాయణే ఉత్తరకాండే ద్వాదశ స్సర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున ఉత్తరకాండమున పంద్రెండవ సర్గము సమాప్తము.



త్రయోదశస్సర్గః - పదుమూడవసర్గ

హ్వా త్పుష్కర నామకేతు నివస న్ద్వీపే సహస్రాననో
యానేనాఽభ్రపథా కుతూహలవశా ద్ద్రష్టుం సముద్రా న్నదీః,
దేశాం శ్చాపి సమంత్రికోఽంబుధితటం త్వాగత్య తత్ర స్థితం
యాగాశ్వం చతురంగసైన్య మపి చాపశ్య న్నిశాటాధిపః. 1

పిమ్మట పుష్కర ద్వీపమున నివసించియున్న సహస్రకంఠుడను రక్కసుడు నద నదీ సముద్రములను దేశములను జూడఁ గుతూహలముతో మంత్రసహితుడై విమానము నెక్కి గగనమార్గమున బయలుదేరి యచ్చటచ్చటఁ దిరుగుచు సనావశ్వ మున్న సముద్రతీరమునకు వచ్చి యాతీరమునందున్న యశ్వమేధాశ్వమును దానివెంట నున్న చతురంగ సైన్యమును జూచెను.

అదృశ్యకరణీవిద్యాబలేన తు తతఃపరమ్,
తురంగమస్య నికటం సంప్రాప్యాఽలక్షితః పరైః.
సహస్రవదనోఽశ్వస్య ముఖే సౌవర్ణపట్టికామ్,
నిరీక్ష్య వర్ణమాలాం చ పఠిత్వా తత్ర సంస్థితామ్.
లోహితాక్షాభిధం స్వీయం సచివం త్వేవ మూహ సః. 2 - 3½

పిదప సహస్రకంఠుడు, అదృశ్యకరణీ విద్యాబలముచే (అనగా ఇతరులకుఁ దాను గన్పడకుండ జేయునట్టి విద్యవలన) యాగాశ్వము యొక్క సమీపమునకు వెళ్ళి దాని ముఖమునందున్న బంగరు పట్టమును జూచి యాపట్టము నందలి యక్షరములను జదివి పిదపఁ దనమంత్రి యయిన లోహితాక్షునితో నిటుల జెప్పెను.

రే లోహితాక్ష! ద్రుత మేత మశ్వం
మాయాబలా ద్రాత్రితలేఽపహృత్య,
అస్మత్పురీం చిత్రవతీం నయ త్వం
గచ్ఛామి తిష్ఠ త్వ మిహాఽస్తు శం తే. 4½

ఓరీ లోహితాక్షా! నీవు మాయాబలముచే రాత్రివేళయందు సవనాశ్వమును హరించి మన చిత్రవతీ పురమునకు దీసికొని రావలయును. నేను వెళ్ళుచుంటిని, నీ విచ్చటనే యుండుము. నీకు శుభము గలుగుగాక యని దీవించెను.

ఇత్యుక్త్వాఽఽశరపో విమాన మతులం త్వారుహ్య శీఘ్రం నిజమ్,
నామ్నా చిత్రవతీం పురీ ముపగతోఽభూ ల్లోహితాక్షోఽప్యథో,
తద్రాత్రౌ పరవశ్యకృత్స్వవదనే ధృత్వాఽంజనం మోహకమ్,
చూర్ణం తేషు వికీర్య తా న్పరవశా న్కృత్వా జహారాఽశు తమ్. 5½

ఇట్లు సహస్రకంఠుడు తన మంత్రితోఁ జెప్పి నిరుపమాన మయిన తన విమానము నెక్కి తన చిత్రవతీ పురమునకు వెళ్ళెను. పిదప నతని మంత్రియు రాత్రి సమయమున పరులను వశ్యులనుగా జేయునట్టి యంజనమును (కాటుకను) తనముఖమున బెట్టుకొని భరతుడు మొదలగు వారలమీదను మచ్చుచల్లి వారలనందరను బరవశులనుగా జేసి యాగాశ్వమును అపహరించెను.

అపహృత్యాశ్వ మేవం తం లోహితాక్ష స్తతః పురమ్,
నీత్వా సహస్రకంఠాయ దత్త్వా న్మాయినాం వరః. 6½

ఇవ్విధముగా లోహితాక్షుడు యాగాశ్వము నపహరించి తనపురమునకు దీసికొని వెళ్ళి సహస్రకంఠునకు సమర్పించెను.

తతో భరతశత్రుఘ్న ప్రముఖా స్తే స్మృతిం గతాః,
అదృష్ట్వా సవనాశ్వం తం భృశం ఖేద ముపాగతాః.
హిమవ న్మేరు కైలాస ప్రముఖే ష్వచలే ష్వలమ్,
విచిత్య తం త్వపశ్యంతో విచారం బహుళం గతాః. 7-8½

పిదప భరత శత్రుఘ్నులు మొదలగువార లందఱు మోహమునుండి విముక్తులయి స్మృతి కలిగి సవనాశ్వము కన్పడనందున మిక్కిలి ఖేదపడి యచ్చట నుండి బయలుదేరి మేరుపర్వతము, హిమవత్పర్వతము, కైలాస పర్వతము మొదలగు పర్వతముల కేగి యచ్చటచ్చట సవనాశ్వమును వెదకినను గన్పడనందున మిక్కిలి విచారముతో నుండిరి.

పశ్చాత్క్రోధ ముపేయివాం స్తు భరతః పత్రం విలిఖ్యాఽథ తత్,
సంధాయాఽఽశు ధను ష్యలం సురపతే స్సంప్రేషయామాస సః,
దేవేంద్రోఽపి నిరీక్ష్య తచ్చ పతితం స్వాగ్రే పఠిత్వా భృశమ్,
నిర్విణ్ణో గురుసన్నిధిం ప్రతి గతః ప్రాహాఖిలం తం ప్రతి. 10

పిమ్మట భరతు డాగ్రహము గలవాడై యింద్రుడు హరించి యుండు నని తలచి యొక పత్రికను వ్రాసి దానిని ధనస్సునందు సంధించి దేవేంద్రుని ముందుఁ బడునట్లు విడువగా, దేవేంద్రుడును తనముందు బడిన యాపత్రికను జూచి దానిలోని యంశమును జదివి మిక్కిలి నిర్విణ్ణుడయి తనమీదికి వచ్చిన యపవాదమును బోగొట్టుకొను నుపాయము నాలోచింప గురుసన్నిధి కేగి యా బృహస్పతితో భరతుడు పంపిన యుత్తరములోని సంగతులను జెప్పెను.

గురుణా దివిజై స్స్వీయై ర్వినిర్గత్య సురాధిపః,
ద్వితీయసింధుతీరస్థం సమాగా ద్భరతం ప్రతి. 11

పిమ్మట దేవేంద్రుడు బృహస్పతిని మఱికొందరు దేవతలను వెంటబెట్టుకొని స్వర్గమునుండి విమానము మీద బయలుదేరి రెండవ సముద్ర తీరమునందున్న భరతుని వచ్చెను.

అగత్యైవ మువాచ తం భరత మధ్యక్ష స్సురాణాం వచః
కైకేయీసుత! వేద్మి యాగతురగం నాహం ధ్రువం తే వృథా,
కోపో మాస్తు మయి ప్రసీదతు భవా న్యాగాశ్వహృత్వా శఠః
కశ్చి త్సంస్థితవా న్గురుర్మమ పున స్తే వక్ష్యతి త్వం శృణు. 12

దేవేంద్రు డిట్లు వచ్చి భరతునితో నిటులఁ బలికెను. ఓ కైకేయినందనా! నీ యశ్వమేధాశ్వమును నే నెరుగను. వ్యర్థముగా నామీదను నీవు కోపము నుంపకుము. నా విషయమై నీవు ప్రసన్నతను జూపుము. యాగాశ్వమును హరించినవాడు రక్కసు డొక డున్నాడు నాగురువగు బృహస్పతి యావృత్తాంతమును జెప్పును, నీవు విను మనియెను.

హ్వా దాంగిరసః ప్రాహ భరతం సకలార్థవిత్,
శుద్ధోదకసముద్రాంతస్స్థితే చిత్రవతీపురే,
కశ్యపాత్మజదైతేయ స్సహస్రవదన స్థ్సితః. 13 ½

పిదప బృహస్పతి సర్వవిదుడు కావున భరతునితో నశ్వవృత్తాంతము నిట్లు చెప్పదొడంగెను. భరతా! శుద్ధోదక సముద్రము లోపల నొక లంకలో చిత్రవతి యను పురము గలదు. ఆ పురమునందు కశ్యపసుతుడగు సహస్రకంతు డను దానవు డున్నాడు.

భయంకరం తప స్తప్త్వా బ్రహ్మణః పరదుర్లభాన్,
వరా న్సంప్రాప్య దేవాదీ న్బాధతేస్మ సచాఽశరః
యాగాశ్వం మాయయా నూనం జహార దనుజాధిపః. 14 - 15 ½

ఆ సహస్రకంతుడు దారుణ మయిన తపస్సును జేసి బ్రహ్మను మెప్పించి యతని వలన నితరులకు దుర్లభమైన వరములను బొంది దేవతలు మొదలగు వారలను గూడ బాధించుచున్నాడు. ఆ రక్కసుడే నీ యాగాశ్వమును హరించెను. కాని యీ యింద్రు డేమియు నెరుగడు.

ఇత్యుక్తో భరత స్తదైవ మమితం నిర్వేద మాపాఽత్మని
ద్వీపం పుష్కరనామకం కథ మహం యాయాం సహస్రాననమ్,
హన్యాం వా కథ మాశరాధిప మహం యద్వా మహీజాపతే,
స్సన్నిధ్యం ప్రతివా కథం పున రహం ప్రాప్స్యామి ముక్త్వా హయమ్.16

ఇట్లు బృహస్పతి చెప్పగా, భరతుడు మనస్సులో మిక్కిలి విచారము నివ్విధముగా నొందెను (ఏమన) పుష్కరద్వీపమునకు నే నెట్లు పోగలను? వెళ్ళినను సహస్రకంతుని నే నెట్లు పరిమార్పగలను? తిరిగి రామచంద్రమూర్తి యొద్దకైనను సవనాశ్వమును బోగొట్టుకొని యెట్లు వెళ్లగలను? (అని విచారపడెను)

ఇత్యాలోచనకారిణం తు భరతం ప్రాహైవ మాంగిరసః
కైకేయీసుత మద్వచ శ్శృణు భవాంస్తద్ద్వీప మేకోఽధునా,
గంతుం న క్షమతే తతోఽద్య నగరీం గత్వా మహీజాపతిమ్
సుగ్రీవాది సమన్వితం త్వ మర మేవాఽనీయ గచ్ఛాఽశరమ్. 17

ఇట్లు పరి పరి విధముల నాలోచించుచున్న భరతుని జూచి బృహస్పతి యిట్లు భరతునితో బలికెను. భరతా! నామాట వినుము. నీ వొక్కడవు పుష్కరద్వీపమున కేగుటకు సమర్థుడవు గావు. అందువలన నిపుడు నీపట్టణమునకు దిరిగి వెళ్ళి శ్రీరామచంద్రమూర్తిని సుగ్రీవాది వానరులను వెంటబెట్టుకొని సహస్రకంతుని మీదికి యుద్ధమునకు బొమ్ము.

మదుక్తేన విధానేన గచ్ఛే ద్యది భవా న్పునః,
హత్వా సహస్రవదనం తురగం చాఽఽనయిష్యతి. 18

భరతా! నేను చెప్పినట్లు వారలను గూడ వెంటబెట్టుకొని యుద్ధమునకు వెళ్ళినచో సహస్రకంతుని దెగటార్చి తిరిగి సవనాశ్వమును దీసికొని రాగలవు.

వినా రామం న కోఽప్యన్య స్సహస్రవదనం పునః,
హంతుం వాఽలం భవే న్నూనం గచ్ఛ త్వం రాఘవాంతికమ్.
ఇత్యుక్త్వా గురురప్యాశు సురేంద్రాదిసమన్వితః,
విమానేన యయౌ స్వర్గ మాపృచ్ఛ్య భరతం పునః. 19-20

భరతా! మఱియొక సంగతిని జెప్పెదను వినుము. రాముడు తప్ప మఱెవ్వడును సహస్రకంతుని జంపుటకు సమర్థుడు కాడు. కాన నీవు వెంటనే శ్రీరాముని సమీపమునకు పొమ్ము అని చెప్పి బృహస్పతి యింద్రాది దేవతలను వెంటబెట్టుకొని భరతునియొద్ద ననుజ్ఞను బడసి స్వర్గమున కేగెను.

పశ్చాద్వై భరతోఽనుజేన సకలై స్సాకం బలై ర్నిర్గత
స్సాకేతం సమవాప్య పావనభువం గత్వా తతో రాఘవమ్,
నత్వా ప్రాంజలి రేవ మాహ సకలం యాగాశ్వవృత్తం పున
ర్నిర్విణ్ణో మునిపుంగవేషు చ తదా శృణ్వత్సు దీనాననః. 21

పిదప భరతుడును జేయునది లేక శత్రుఘ్నుడు మొదలగు వారల తోడను, చతురంగ బలముతోడను, గూడి యయోధ్యాపురమున కేగి యగ్ని శాలకు వెళ్ళి శ్రీరామచంద్రునకు నమస్కరించి చేతులు జోడించి యాగాశ్వము యొక్క వృత్తాంతమును మునిపుంగవు లందఱును వినుచుండగ నిట్లు చెప్పదొడగెను.

భ్రాత స్సహస్రకంఠస్తు మాయయాఽశ్వం జహార హా,
త్వయా వినా న కోఽప్యన్యో నిహంతుం తం యథార్థతః.
నాలంభవే దితి ప్రాహ మమ దేవగురుః పునః,
తస్మా త్తస్య వధోపాయ స్త్వయా సమ్య గ్విచార్య తామ్. 22-23

అన్నా! మన సవనాశ్వమును సహస్రకంఠుడు తన రాక్షస మాయాబలముచే నెవ్వరికి తెలియకుండగనే యపహరించెను. నీవు తప్ప నితరు డెవ్వడును వానిని జంపలేడని దేవగురువు చెప్పెను. ఇది యథార్థము. అందువలన వాని వధోపాయమును గూర్చి నీవు బాగుగ నాలోచింపుము.

శ్రుత్వా తద్వచనం రామః ప్రాహైవం ప్రాంజలి ర్మునీన్,
భరతస్య వచ స్త్వేత ద్యుష్మాభి శ్శ్రుత మేవ హి.
సవనాశ్వో హృత స్తేన రాక్షసేన ధ్రువం మయా,
కి మద్య కార్యం సంచింత్య వదంతు మునిపుంగవాః.
ప్రాయశ్చిత్తం యది భవే త్కారయంతు మయా ద్రుతమ్,
ప్రవర్తనీయో యజ్ఞోఽయం యథా భిన్నో భవే న్న చ.
ఇత్యుక్తా స్తాపసా స్సర్వే కర్తవ్యం ప్రతి కుంభజమ్,
ప్రేరయంతిస్మ మునిరా ట్సోఽపి తం ప్రాహ రాఘవమ్. 24-27

ఇట్లు భరతుడు చెప్పగా విని రామచంద్రమూర్తి పిదప చేతులు జోడించి మహర్షులతో నిటుల బలికెను. ఓమహర్షులారా! భరతుడు చెప్పిన సంగతిని మీరలు వినియుంటిరి. సహస్రకంఠుడను రాక్షసుడు సవనాశ్వమును హరించిన మాట నిశ్చయము. ఇప్పుడు నేను జేయదగిన దేమిటో యాలోచించి మీరలు చెప్పుదురుగాక! ఇందుల కేదయినను ప్రాయశ్చిత్త ముండిన యెడల నాచేతను మీరలు చేయించెదరుగాక. యజ్ఞము మాత్రము భిన్నము గాకుండ జరుగునట్లు చూడవలయునని రామచంద్రమూర్తి పలుకగా, మహర్షు లందఱు అగస్త్యుని వంక జూచి యమ్మునిని జెప్పుమని ప్రేరేపింపగా, అగస్త్యుడు రామచంద్రమూర్తితో నిటుల బలికెను.

రామచంద్ర! సహస్రాస్యనివాసః పుష్కరాభిధే,
ద్వీపేఽస్తి తత్పురం చిత్రవతీనామ్నా విరాజతే.
సప్తప్రాకారసంయుక్తం ద్వాత్రింశద్ద్వారసంయుతమ్,
హిరణ్మయకవాటం చ సురాణామపి దుర్గమమ్.

సహస్రాక్షానలాక్షాది ధిక్కుర్వ ద్రాక్షసాన్వితమ్,
శతాంగ మత్తమాతంగ తురంగాది విరాజితమ్,
జయలక్ష్మీ పదం తస్య పురం రామ న సంశయః. 28-30

రామచంద్రా! సహస్రముఖుని నివాసము పుష్కరద్వీపమున నున్నది. అతడు నివసించెడు పట్టణము చిత్రవతీపురము - ఆ పురమునకు సప్తప్రాకారములు గలవు. ముప్పదిరెండు రత్నద్వారములును, బంగరుతలుపులును గలిగి యా పురము దేవతలకు సైతము ప్రవేశింప శక్యము కానిదిగా నున్నది. సహస్రాక్షుడు ఫాలాక్షుడు మొదలగు వారలను గూడ ధిక్కరింపగల రక్కసులచేతను, శతాంగ మాతంగ తురంగాదుల చేతను చిత్రవతీ పురము విరాజిల్లు చున్నది. రామచంద్రా! వెయ్యిమాటలేల? ఆ పురము జయలక్ష్మికి కాపుర మనుటకు సందియము లేదు.

తత్ర రక్షోఽధిపో రామ సహస్రవదన స్థ్సితః,
బుద్ధే ర్బలం తథా దేహబలం మాయాబలం తథా,
విధే ర్వరబలం తస్య విద్యతేఽంగబలం తథా. 31 - 32

అచ్చటనే రాక్షసరాజగు సహస్రకంఠు డున్నాడు. వానికి బుద్ధిబలము, శరీరబలము, మాయాబలము, వరబలము, అంగబలము కూడ నున్నది.

పురందరాది దేవాంశ్చ జిత్వా చిత్రవతీపురే,
సహస్రవదనో నూనం యథేంద్రో దివి రాజతే. 33

ఆ సహస్రకంఠుడు మహేంద్రుడు మొదలగు దేవతలను సయితము జయించి చిత్రవతీపురమునందు, ఇంద్రుడు స్వర్గపట్టణమున నుండినట్లు విరాజిల్లుచున్నాడు.

ఏకదా ముక్తి కామ స్స న్సహస్రవదనః పురా,
హరిం ప్రతి తప స్తేపే దారుణం విష్టరశ్రవాః.
తతః ప్రసన్నో గరుడం సమారుహ్య తదంతికమ్
సమేత్య ప్రాహ తం రక్షోఽధ్యక్ష! త్వం వృణుతా ద్వరమ్,
ఇత్యుక్తః ప్రాహ తం శౌరిం సహస్రవదన స్తతః. 34 - 35½

ఒకప్పుడు సహస్రకంఠుడు ముక్తికాముడై శ్రీహరిగూర్చి తపస్సు చేయగా, శ్రీహరియును సతనియం దనుగ్రహము గలవాడై గరుడ వాహనారూఢుడై వాని యొద్దకు వచ్చి వానితో నిటుల బలికెను. ఓ రాక్షసరాజా! నీయభీష్టమైన వరమును నీవు కోరినచో నేనిచ్చెదనని విష్ణుమూర్తి చెప్పగా సహస్రకంఠుడు తిరిగి యిటుల౹ జెప్పెను.

కామనాఽన్యా న మే శ్రీశ! ముక్తి కామనయా త్వహ,
తపః కరోమి తే స్థానం మహ్యం దేహి జగత్ప్రభో!
ఇతి సంప్రార్థిత శ్శ్రీశః ప్రాహైవం రాక్షసేశ్వరమ్. 36-37

ఓ శ్రీహరీ! నాకు వేరుకోరిక ఏమియు లేదు. మోక్షకామనచేతనే నేను తపస్సును జేయుచుంటిని. ఓ జగత్ప్రభూ! నీ స్థానమును నాకు గూడ గలుగజేయు మని ప్రార్థింపగా, శ్రీహరి సహస్రకంఠునితో నిటుల జెప్పెను.

అహం దాశరథి ర్భూత్వా హత్వా త్వాం యుధి సంయుగే,
దాస్యామి మత్పదం తుభ్యం శేషరూపధరో భవాన్.
మమ పర్యంకభూత స్స స్థానం మే ప్రాప్స్యసి ధ్రువమ్,
ఇతి తస్మై వరం దత్వా హరి రంతర్దధే తతః. 38-39

నేను దశరథపుత్రుడ నయి యవతరించి నపుడు నిన్ను యుద్ధములో జంపి నాస్థానమును నీ కిప్పించెదను. నీవు శేషునిరూపమును ధరించి నాకు౹ బాన్పుగా నయి నాస్థానమును బొందగలవు. ఇట్లు వర మిచ్చి శ్రీహరి యంతర్ధానము నొందెను.

స ఏవ త్వం క్షితౌ జాతో రామరూపేణ రాఘవ!
పూర్వవాక్యానుసారేణ హత్వా త్వం యుధి తం పునః,
సహస్రవదనాయాఽశు దేహి ముక్తిం చ రాఘవ! 40½

ఓ రామచంద్రా! ఆవిష్ణుమూర్తివే నీవు. రామరూపమున నవతరించితివి. పూర్వము సహస్రకంఠుడు విష్ణురూపముతో జెప్పిన వాక్యము ననుసరించి నీవు యుద్ధములో వానిని జంపి సహస్రకంఠునకు ముక్తి నొసంగుము.

గచ్ఛ త్వం పుష్కరద్వీపం రాక్షసేశ స్త్వదాగతిమ్,
ధ్రువం కామయతే తస్మా త్సహితో వానరైస్తథా.
విభీషణముఖై రన్యై ర్నృపాలైః పరివేష్టితః,

పుష్పకం తు సమారుహ్య గచ్ఛతా త్వ్వం తదంతికమ్.
గత్వా తం సమరే హత్వా సవనాశ్వేన సంయుతః,
పున రాగచ్ఛ భద్రం తే మా విలంబో౽స్తు రాఘవ. 41-43½

రామచంద్రా! నీవింక నాలోచింపక వెంటనే పుష్కరద్వీపమునకు వెళ్ళుము. సహస్రకంఠుడు నీరాకకు ఎదురు చూచుచుండును. అందువలన నీవు సుగ్రీవాది వానరులతోడను, విభీషణాదుల తోడను, ఇతరులగు సామంతరాజులతోడను గూడ పుష్పక విమాన మెక్కి సహస్రకంఠుని యొద్దకు వెళ్ళుము. వానిని సమరములో జంపి సవనాశ్వముతో గూడి దిరిగి యిచటకు, రమ్ము. పొమ్ము నీకు శుభము గలుగుగాక, ఆలస్యము చేయకుము.

ఇత్యుక్తో రాఘవ స్తుష్ట స్సంస్మృతవా న్పుష్పకం తతః,
స్మరణా త్తస్య తచ్చా౽౽శు సమాగా త్పుష్పకం పునః.
రామచంద్ర స్తతో దివ్యై శ్శస్త్రా_స్త్రైస్సహిత స్తతః,
వసిష్ఠాదిమునీంద్రేభ్యో నమస్కృత్య తదాజ్ఞయా.
సుగ్రీవాది కపీంద్రైశ్చ విభీషణముఖై స్తథా,
అనుజైరపి సంయుక్తః పుష్పకం తు సమాశ్రితః.
పుష్కరద్వీప మాగత్య దృష్ట్వా చిత్రవతీపురమ్,
విమానా దవరుహ్యాశు మారుతిం ప్రాహ వై వచః. 44-47½

ఇట్లు కుంభముని (అగస్త్యుడు) చెప్పగా రామచంద్రమూర్తియు నంతసించి వెంటనే పుష్పకవిమానమును స్మరింపగా స్మరణమాత్రముననే యవ్విమానము శ్రీరాముని సన్నిధికి రాగా, వెంటనే యనుజ్ఞను బడసి దివ్యము లయిన శస్త్రాస్త్రములను ధరించి సుగ్రీవాది వానరులతోడను, విభీషణుడు మొదలగు వారితోడను, సోదరులతోడను గూడి పుష్పక విమానము నెక్కి పుష్కరద్వీపమునకు వచ్చి చిత్రవతీపురము కన్పడగా, విమానమునుండి యందరితో దిగి పిదప హనుమంతునితో నిటులఁ బలికెను.

సమీరణసుత! త్వం తు సహస్రవదనాంతికమ్,
గతో మద్వచసా త్వేవం వదతా త్తం నిశాచరమ్.
సవనాశ్వం విముం చేతి ప్రథమం వద తం ప్రతి,
అంగీకరోతిచే త్తస్య సహస్రవదనః పునః.
వినా యుద్ధేన కార్యస్య సిద్ధి ర్భవతి మే ధ్రువమ్,

యది నోరీకరో తీదం రాక్షసస్తు తదా పునః.
ఏవం మద్వచనం వాచ్యం సహస్రవదనం ప్రతి,
దర్శయిత్వా శరాసారరుచిం తే రఘునందనః.
మోచయిత్వాఽశ్వమేధాశ్వం యాస్య తీత్యసురం వద. 48-52

హనుమంతా! నీవు సహస్రకంఠుని సన్నిధికి వెళ్ళి నేను జెప్పినట్లు వానితో సవనాశ్వమును వదలిపెట్టుమని ముందుగఁజెప్పుము. వాడు దాని కంగీకరించినచో మనకు యుద్ధముతో బని లేకుండగ కార్యము సిద్ధించును. నామాటలను వాడంగీకరింపని పక్షమున వానితో నిట్లు నేను జెప్పినట్లు నీవుచెప్పుము. (ఏమనగా) రామచంద్రమూర్తి తనబాణముల రుచిని నీకుఁ జూపించి యశ్వమేధాశ్వమును విడిపించుకొని వెళ్ళును.

ఇత్యుక్తః పవనాత్మజో రఘుపతేః పాదారవిందద్వయం
నత్వాఽఽజ్ఞాం సమవాప్య తస్య గగనం తూత్ప్లుత్య వేగాన్వితః,
గత్వా చిత్రవతీపురం బహువిధ ప్రాకారజాలం తత
స్తీర్త్వా రామశుకాకృతి స్తదసురాధీ శాంతికం ప్రాప్తవాన్. 53

ఇట్లు శ్రీరామచంద్రమూర్తి చెప్పగా, హనుమంతుడు శ్రీరాముని పాదారవిందములకుఁ బ్రణమిల్లి గగనమున కెగిరి వేగముగ చిత్రవతీ పురమునకు వెళ్ళి పంచరంగుల చిలుక రూపముతో చిత్రము లయిన బహువిధములగు ప్రాకారములను దాటి సహస్రకంఠు డున్న మేడ మీదికి వెళ్ళెను.

ఆశ్చర్యరామాయణే ఉత్తరకాండే త్రయోదశ స్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున ఉత్తరకాండమున పదుమూడవ సర్గము సమాప్తము.



చతుర్దశస్సర్గః - పదునాల్గవ సర్గ

హ్స్వా ద్వీక్ష్య శుకం విచిత్ర మసురాధీశ స్సహస్రాననః
ప్రాహైవం సచివం శుకోఽయ మధునా కస్మా దిహాఽగా దహో,
కేనాప్రేష్యత పంచవర్ణ మహ మప్యేతావ దేతాదృశం
నాపశ్యం సచివాద్య కారణ మిహాఽఽ గంతుం భవా న్వే త్త్వరం. 1

పిదప రాక్షసరాజయిన సహస్రకంఠుడు చిత్రవిచిత్రమగు చిలుకను జూచి తన మంత్రితో నిటులఁ బలికెను. ఓ మంత్రిసత్తమా! యీ చిలుక యెచ్చటనుండి యిచటకు వచ్చెను? ఎవడు పంపగా వచ్చెను? ఇట్టి పంచవర్ణపు చిలుకను నేనెప్పుడు నింతదనుక చూచియుండలేదు. ఇది యిచ్చటకు వచ్చిన కారణమును నీవడిగి తెలిసికొను మని చెప్పెను.

ఇత్యుక్త స్సచివో ఽప్యవేక్ష్య తు శుకం పప్రచ్ఛ చైవం పునః
కస్మా త్త్వం కి మిహాఽగతోఽసి జనకః కోనామ తేఽత్రాధునా,
కేనాప్రేష్యత వై భవా న్వదతు మే తథ్యం తత స్తే నభీః,
ఇత్యుక్త స్సచివం తదాఽవద దిదం వాక్యం హసం స్తం శుకః. 2

ఇట్లు సహస్రకంఠుడు చెప్పగా మంత్రి యాచిలుకను జూచి యిట్లు ప్రశ్నించెను. ఓ చిలుకా! నీ వెచ్చటనుండి యెందులకై యిచటకు వచ్చితివి? నీ తండ్రి యెవడు? నీ పేరేమి? నిన్నెవ్వడు పంపెను? యథార్థమును జెప్పుము, నీవు భయపడకుము, చిలుక మందహాసము చేయుచు మంత్రితో నిటుల బలికెను.

న చాహ మాగతో నూనం భవతా భాషితుం త్విహ,
మదాగతేః కారణం తే పతింప్రతి వదా మ్యహమ్. 3

ఓ మంత్రీ! నేను నీతో సంభాషించుటకు నిచటకు రాలేదు. నా రాకకుఁ గల కారణమును నీ ప్రభువుతోనే జెప్పెదను.

ఇత్యుక్త్వా తదధీశ్వరస్య వదనం పశ్యన్ శుకః ప్రాహ తం
రే రక్ష శ్శతకంఠపఙ్క్తి వదనాద్యుత్కృష్టరాత్రించర,
వ్రాతచ్ఛే దకరస్య రాఘవవిభో ర్దూతో ఽహ మత్రా ఽగత
స్తేన ప్రేషితఏవ తే ఽంతిక మిదం శ్రావ్యం త్వయా మద్వచః. 4

ఇట్లు మంత్రితోఁ జెప్పి శుక రూపమును ధరించిన హనుమంతుడు సహస్రకంఠుని ముఖము జూచుచు నిట్టులఁ జెప్పఁదొడగెను. ఓరీ రాక్షసా! దశకంఠుడు శతకంఠుడు మొదలగు రక్కసులను నశింపఁజేసిన రామచంద్రప్రభువు పంపగా నేను నీ యొద్దకు వచ్చితిని. నేను జెప్పెదను. వినుము.

కించ త్వం శృణు సూర్యనందనవిభో ర్మంత్రీ ప్రధాన స్త్వహం
వాయో స్సూను రహం హనూమదభిధం ప్రాహు ర్బుధా మాం పున,
శ్రీ రామప్రభువర్య యాగతురగం త్వన్మంత్రిణా త్వాహృతమ్,
శ్రుత్వా వానరసంయుతో రఘుపతి స్త్వత్రా ఽగత స్సానుజః. 5

నేను సుగ్రీవునకు మంత్రిని, వాయుపుత్రుడను. నన్ను హనుమంతుడని పిలిచెదరు. శ్రీరామచంద్రమూర్తి తనయొక్క యాగాశ్వమును నీమంత్రి యపహరించినట్లు విని సుగ్రీవాది వానరసమేతుడై లక్ష్మణుడు మొదలగు సోదరులతో గూడిన వాడై యిచటకు వచ్చెను.

రాజేంద్రస్య భవా న్నిశాచరపతే శ్రీరామచంద్రప్రభో
ర్యాగాశ్వం న సమర్పయే ద్యది తదా దివ్యై శ్శరై స్తావకమ్,
ఛిత్వా త్వాశు సహస్రశీర్షనికరం తం మోచయిత్వా హయం
యాస్య త్యేవ నిజం పురం రఘుపతి ర్యాగాశ్వయుక్తో ధ్రువమ్. 6

ఓ రాక్షసరాజా! రాజాధిరాజగు రామచంద్రప్రభువు యొక్క యాగాశ్వమును వెంటనే నీవు తీసికొని వెళ్ళి శ్రీరామునకు సమర్పింపుము. నీవటుల సమర్పింపక పోతివేని శ్రీరామచంద్రమూర్తి వెంటనే నీ సహస్రకంఠములను బాణములచే ఛేదించి యాగాశ్వమును విడిపించి తనపురమునకు యాగాశ్వముతో గూడ వెళ్ళగలడు.

మదీయవచనం త్వేత చ్ఛ్రుతం చే ద్భవతాఽఽశర!
హితం తవ భవే న్నూనం జీవిష్యతి చిరం భవాన్. 7

ఓరీ రాక్షసా! నామాటను నీవు వినినచో నీకు మేలు కలుగును. మఱియు నీవు చిరకాలము జీవింపగలవు.

శ్రుత్వా తద్వచనం సహస్రవదనః క్రోధాతిరేకాన్విత
స్సామీరిం శుకరూప మేవ మవద ద్రే పక్షిరూపాధమ!,
శ్రీరామస్తు కియా న్పురో మమ పిధాయాఽస్యం కరేణ ద్రుతం,
గచ్ఛేత స్త్వ మధీశ్వరం ప్రతి తవ ప్రాణై స్సమం రాఘవమ్. 8

ఆ మాటలు విని సహస్రకంఠుడు క్రోధాతిశయము గలవాడై శుక రూపధారి యగు హనుమంతునితో నిట్లు పలికెను. ఓరీ పక్షీ! శ్రీరాముడన నాముందెంతవాడు? నోరు మూసికొని యిక నిచ్చట ప్రేలక ప్రాణములతో నీరామునియొద్దకు వెళ్ళుము.

ఇత్యుక్త్వా క్రోధతామ్రాక్షః ప్రాహైవం సచివాం స్తు సః,
పక్షిరూప మిమం యూయం బద్ధ్వా పాశైర్భృశం ముఖే,
సంతాడ్య సత్వరం దూరం నీత్వా ముంచత వై బహిః. 9½

ఇట్లు పలికి సహస్రకంఠుడు కోపముచేఁ గన్ను లెఱ్ఱచేసి తన మంత్రులతోఁ నిటులఁ బలికెను. మంత్రులారా! యీ పక్షిని త్రాళ్ళతో బంధించి చెంపమీదగొట్టి పురము వెలుపలికి దీసికొనిపోయి విడిచిపెట్టుడు. (అని పలికెను.)

శ్రుత్వా తద్వచనం సద్యః పావనిః ప్రజ్వల న్భృశమ్,
త్యక్త్వా కీరాకృతిం విశ్వరూపం ధృత్వా తతః పరమ్,
సముడ్డీయాఽంబరం సద్య స్సహస్రవదనోపరి,
నిపత్య తచ్ఛిర స్స్వాశు సంతాడ్య మకుటావళిమ్,
సమాకృష్య క్షితౌ తూర్ణం పాతయామాస దూరతః. 10-12

సహస్రకంఠుని మాటలను విని హనుమంతుడు మిక్కిలి యాగ్రహము గలిగి శుకరూపమును విడిచి వెంటనే విశ్వరూపమును ధరించినట్లు శరీరమును

బెంచి గగనమున కెగిరి సహస్రకంఠుని శిరస్సులమీదికి దుమికి శిరములమీద బాది యందున్న కిరీటములను లాగి దూరముగ నేలమీదఁ బడవేసెను.

స్వస్యోపరిగతాం స్తాం స్తా న్నిరీక్ష్య తు నిశాచరాన్,
సభా స్తంభ సముత్పాట్య తేన సంతాడ్య తా న్పునః.
సహస్రవదనం చాపి తాడయిత్వా విశేషతః,
లోహితాక్షం తు వాలేన సంవేష్ట్య పవనాత్మజః,
భ్రామయిత్వా ముహుః పశ్చా త్పాతయామాస భూతలే. 13-14½

పిమ్మటఁ దనపైకి వచ్చుచున్న రక్కసులను హనుమంతుడు చూచి యచ్చట నున్న సభాస్తంభమును బెల్లగించి యాస్తంభముతో నా రక్కసులను సహస్రకంఠుని గూడ చావచితు కఃగొట్టివాని మంత్రి యగు లోహితాక్షుని దనవాలమున జుట్టి గిఱ్ఱున ద్రిప్పి నేల మీదను బడవేసెను.

కాంశ్చి త్పలాయితా న్కృత్వా మారుతి ర్గగనం పునః,
సముడ్డీయ మహావేగో రాఘవాంతిక మాగతః,
నివేద్య సర్వం రామాయ కర్తవ్యం యుద్ధ మాహ సః. 15 - 16

ఇట్లు హనుమంతుడు నుగ్గునుగ్గుగ గొట్టగా, మిగిలిన రక్కసులు కొందఱు నలుదిక్కులకుఁ బరుగులిడిరి. పిదప హనుమంతుడు గగన మార్గముగ శ్రీరాముని సమీపమునకు వచ్చి యచట జరిగిన సమాచారము నంతను జెప్పి యుద్ధమే కర్తవ్యమని చెప్పెను.

రాఘవో ఒపి మరుత్సూనో ర్భక్తేశ్శక్తేశ్చ తుష్టవాన్,
సుగ్రీవాదీ న్సమాహూయ యోద్ధుం నిర్గమనం పునః,
చోదయామాస సహజై స్స్వయం సంసిద్ధ ఏవ సః. 17½

శ్రీరామచంద్రమూర్తి హనుమంతుని భక్తికి, నతని శక్తికి సంతసించి సుగ్రీవాదులను బిలిచి యుద్ధమునకు బయలుదేరుడని వారలను బ్రేరేపించి తాను గూడ సోదరులతోగూడ యుద్ధసన్నద్ధు డయ్యెను.

ఏవం రామసమాదిష్టా స్సుగ్రీవాద్యా స్తు వానరాః,
వృక్షా నద్రీ న్కరై ర్ధృత్వా సమరాయ వినిర్గతాః. 18½

ఇవ్విధముగ శ్రీరామునిచే నాజ్ఞాపింపబడి సుగ్రీవాది వానరు లందఱును వృక్షములను పెద్దపెద్ద బండలను పర్వతశిఖరములను జేతులతో నాయుధములనుగా దీసికొని యుద్ధమునకు బయలుదేరిరి.

శిలాభిః పరిఘాః కేచి త్పూరయంతిస్మ వానరాః,
బిభిదుశ్చ కవాటాంస్తు కేచి త్పరశుభి స్తదా.
ప్రాకారా న్బిభిదుః కేచి ద్ద్వారపా న్జఘ్ను రంజసా,
పురస్యాఽభ్యంతరే సర్వే వివిశు స్తే ప్లవంగమాః. 19 - 20½

వానరులలోఁ గొందఱు రాళ్ళచే కందకములను బూడ్చుచుండిరి. మఱికొందఱు గొడ్డళ్ళచే కోటతలుపులను బ్రద్దలు గొట్టు చుండిరి. మఱికొందరు ప్రాకారములను బడగొట్టుచుండిరి. కొందఱు ద్వారపాలకులుగా నున్న రక్కసులను చితుకగొట్టు చుండిరి. కొందఱు వానరులు ప్రాకారములను దూకి పురములో బ్రవేశించుచుండిరి.

సహస్రకంఠోఽపి నిశమ్య తేషాం నినాద మాభీల మవేక్ష్య సర్వాన్,
ప్లవంగమా న్క్రోధపరీతచేతా గదాం ప్రగృహ్యాఽఽశు వినిర్గతోఽభూత్.
21½

సహస్రకంఠుడు భయంకరమయిన వానరకోలాహలమును వినియు, లోపల బ్రవేశించిన వానరులను జూచియు, క్రోధావిష్టమయిన చిత్తము గలవాడై గదాపాణియై బయలుదేరెను.

వానరా న్గదయా కాంశ్చి ద్ఘాతయ న్కాంశ్చనాఽశరః,
ధృత్వా ముష్టిప్రహారేణ మారయ న్కాంశ్చన ద్రుతమ్,
పదాభ్యాం మర్దయం శ్చిత్రం విహారం కృతవాం స్తదా. 22 - 23

పిదప సహస్రకంఠుడు గదచే వానరులను జావగొట్టుచుఁ గొందఱు వానరులను తన కాళ్ళచే మర్దించుచు చిత్రవిహారమును జేసెను.

తస్య చిత్రవిహారేణ కేచి ద్భీతాః ప్లవంగమాః,
పలాయితాః పరే కేచి త్సింధౌ మగ్నా శ్చ కేచన,
సమాశ్రితా శ్చ గగనం కేచి దభ్యద్రవ న్దిశః. 24½

సహస్రకంఠుని చిత్రవిహారముచే వానరులు భయపడిన వారలయి కొందఱు దశదిశలకు పరుగు లిడిరి. కొందఱు సముద్రములో దాగిరి. కొందఱు గగనమున కెగిరి పారిపోయిరి.

ఏవ మంతః ప్రవిష్టాం స్తా న్వానరా న్రాక్షసేశ్వరః,
పలాయితా న్తతాన్కృత్వా సచివా నేవ మాహ సః.
రక్తాక్ష! వజ్రదంష్ట్రాఖ్య! జ్వాలాముఖనిశాచర!,
లోహితాస్య! ద్రుతం యూయం నిర్గతా బలసంయుతాః.
గత్వాऽऽహవభువం హత్వా నరవానర పుంగవాన్,
విజయం ప్రాప్య సమరే మమాయాత మదంతికమ్. 25-27½

ఇవ్విధముగ లోపల బ్రవేశించిన వానరుల నందఱిని సహస్రకంఠుడు పారదోలి పిదప మంత్రులతో నిటుల బలికెను. ఓ రక్తాక్షా! ఓ వజ్రదంష్ట్రా! ఓ జ్వాలాముఖా! ఓ లోహితాస్యా! మీమీ చతురంగ సైన్యములతో యుద్ధభూమికి వెళ్ళి వానరవీరులను హతము చేసి విజయమును బొంది పురమునకు నా సమీపమునకు రండని యాజ్ఞాపించెను.

ఇత్యుక్తాస్తు నిశాచరేంద్రసచివా స్సాకం బలై ర్నిర్గతాః
భేరీదుందుభి వాద్యపూర్వక మరం శస్త్రాస్త్రముఖ్యై స్సమమ్,
కుర్వంత శ్చ మృగేంద్రవాదసదృశా న్నాదా న్మహోత్సాహినో
గత్వా తే సమరావనిం కపివరా న్దఘ్ను శ్శరై ర్భూరిశః. 28½

ఇట్లు సహస్రకంఠుడు చెప్పగా, మంత్రులు తమ చతురంగ బలములతో బయలుదేరి భేరి దుందుభి వాద్య పూర్వకముగా, సకల శస్త్రాస్త్రపాణులయి సింహనాదములను జేయుచు మహోత్సాహముతో రణరంగమునకు వెళ్ళి శరవర్షము కురిపించుచు వానరులను హతము చేయుచుండిరి.

వానరా శ్చ మహోత్సాహా శ్శిలాభి స్తరుభి స్తథా,
దంతై ర్నఖై శ్చ దనుజా న్ఘాతయంతిస్మ నైకధా. 29½

వానరులును మహోత్సాహము గలవారలయి శిలలతోను చెట్లతోను రక్కసులను బాదుచుండిరి. మఱికొందఱు వానరులు పండ్లతో రక్కసులను కొరుకుచుండిరి. మఱికొందఱు గోళ్ళతో రక్కసులను జీల్చివేయుచుండిరి. ఇట్లు వానరులు రక్కసుల ననేకవిధములుగా హతము చేయుచుండిరి.

తతో ఽఖర్వగర్వాన్వితో వజ్రదంష్ట్రో ఽ
సితవ్యాల తుల్యా న్ప్రయుజ్యా ఽ ఽ శుగా న్వై,
విభిన్న ప్రతీకం చకారా ఽ శు నీలం
క్షణం మూర్ఛితో ఽ భూ త్స నీలః ప్రకామమ్. 30 ½

పిమ్మట వజ్రదంష్ట్రుడు మిక్కిలి గర్వముతో గూడినవాడై నల్లత్రాచుతో సమానములగు బాణములను బ్రయోగించి నీలుని శరీరమును బ్రద్దలగునట్లు కొట్టగా, క్షణకాలము నీలుడు మూర్ఛితు డయ్యెను.

తత స్తూత్థిత స్తత్కపీంద్రో గతస్స
న్సముత్పాట్య సాలం సమానీయ తేన,
ప్రతాడ్యా ఽ శరం తం హతంచా ఽ ఽ శకృత్వా
చకారాతిభీమం నినాదం తదానీమ్. 31½

పిమ్మట నీలుడు లేచి యెచ్చటికో వెళ్ళి యొక పెద్దచెట్టును బెల్లగించి తెచ్చి యాచెట్టుతో వజ్రదంష్ట్రుని బాది వానిని హతముచేసి భయంకరముగ సింహనాదము జేసెను.

రక్తాక్షం తు మరుత్సూను ర్ధృత్వా తస్య పదే పునః,
భ్రామయిత్వా ఽ వనౌ తూర్ణం పాతయిత్వా ఽ కరో ద్వ్యసుమ్.
లోహితాక్షస్య శిరసి నిపాత్య మహతీం శిలామ్,
ఘాతయామాస సుగ్రీవో జ్వాలాముఖమహాసురమ్.
ముష్టినా హతవాం స్తారానందనో యే ఽ ల్పరాక్షసాః,
కపిభి ర్నాశితా స్సర్వే కేచి చ్ఛిష్టాః పలాయితాః.
సహస్రకంఠవిభవే గత్వా సర్వం న్యవేదయన్. 32-35

రక్తాక్షునితో హనుమంతుడు యుద్ధము చేసి వాని కాళ్ళు పుచ్చుకొని గిరగిర త్రిప్పి నేలమీద వానిని బడవేసి విగతప్రాణునిగాఁ జేసెను. సుగ్రీవుడు లోహితాస్యుని నెత్తిమీదను పెద్దబండను విసరివేసి వానిని హతమార్చెను. అంగదుడు జ్వాలాముఖుని పిడికిలి పోటుతోనే చంపివేసెను. ఆ మంత్రులవెంట వచ్చిన యల్ప రాక్షసులను వానరులు నాశనము చేసిరి. చావగా మిగిలిన రక్కసులు నగరమునకు పరుగులిడి సమాచారము నంతను సహస్రకంఠునకుఁ జెప్పిరి.

ఆశ్చర్యరామాయణే ఉత్తరకాండే చతుర్దశ స్సర్గః సమాప్తః

ఆశ్చర్యరామాయణయమున ఉత్తరాకాండమున పదునాల్గవసర్గము సమాప్తము



పంచదశస్సర్గః - పదునైదవసర్గ

సహస్రకంధరః పశ్చాద్రోషభీషణతామ్రదృక్,
చతురంగబలోపేతో దివ్యం స్యందన మాశ్రితః.
భేరీ దుందుభి నిర్ఘోష పూర్వం యుద్ధావనిం ప్రతి,
వినిర్గతో మహావేగ స్సమేత్యాఽహవదుర్ధయః.
స్వసహస్రకరైర్ధృత్వా ధనూంషి విశిఖా న్పునః,
సంధాయ వానరానీకం వివ్యాధ బహుధా శరైః. 1-3

సహస్రకంఠుడు మంత్రుల మరణవార్తను విని కన్ను లెఱ్ఱజేసి మండిపడుచు చతురంగసైన్యముతో గూడ బయలుదేరి రథారూఢుడై సకలవాద్యఘోష పురస్సరముగ యుద్ధభూమికి బయలుదేరి మహావేగముతో వచ్చి వేయిచేతులతో ధనుస్సులను ధరించి యొక్క పెట్టున బాణములను పరంపరగా విడుచుచు వానరులను హతము చేయుచుండెను.

హత్వా త్సహస్రశిరసి త్వనలాత్మజోఽలం
తస్మి న్వవర్ష తు తరూ న్మహతోఽసురేంద్రః,
తా నాశు తీక్ష్ణవిశిఖై శ్శకలా న్విధాయ
దివ్యాశుగేన పతితం చ చకార నీలమ్. 4

పిదప నీలుడు సహస్రకంఠునిమీద గొప్ప చెట్లను వర్షముగా గురిపించుచుండెను. కాని సహస్రకంఠుడు వాని నన్నిటిని తన బాణములచే తుత్తునియలనుగా జేసి దివ్యాస్త్రముచే నీలుని గొట్టి పడవేసెను.

దృష్ట్వాఽవనౌ పతిత మగ్నిసుతం హనూమా
నాదాయ పర్వత మరం దనుజేంద్రమూర్ధ్ని
చిక్షేప సోఽపి శతదివ్యశరై స్త మద్రిం
చూర్ణం చకార విశిఖై రకరో త్త మార్తమ్. 5

ఇట్లు నీలుడు భూమిపైఁ బడగా, హనుమంతుడు చూచి యోర్వలేక ఒక గొప్ప కొండను బెల్లగించి తెచ్చి సహస్రకంఠుని మీదను బడవేయగా, ఆ పర్వతమును సహస్రకంఠుడు శరపరంపరలచే శకలములనుగా జేసి

వేయుటయే కాక హనుమంతుని గూడ తన బాణములచే బీడితునిగాఁ జేసెను.

హత్వా న్మారుతనందనోఽపి నితరాం క్రుద్ధోఽసురస్యోరసి
ప్రాయః ప్రాణహరై స్తు ముష్టిభి రలం సంతాడయామాస సః,
తన్ముష్టి ప్రహతిం విషహ్య దనుజాధీశ స్స్వయం ముష్టిభి
స్సంతాడ్యాఽశు సుమూర్ఛితం త మకరో ద్వాతాత్మజాతం తతః. 6

అనంతరము హనుమంతుడు మిక్కలి యాగ్రహించి వాని మీదఁ గలియబడి పిడికిలిపోట్లను వాని ఱొమ్ముమీదను బొడుచుచుండగా, వానిని సహించుచు సహస్రకంతుడుకూడ హనుమంతుని ఱొమ్ములో పిడికిలితో పొడిచి హనుమంతుని మూర్ఛితునిగా జేసెను.

సామీరిం పతితం నిరీక్ష్య తనయ స్సూర్యస్య రోషాన్విత
శ్శైలం కంచన తస్య మూర్ధని తత శ్చిక్షేప దూరా త్పునః,
సోఽప్యద్రిం శకలా న్విధాయ విశిఖై స్సంతాడ్య తీక్ష్ణై శ్శరై
స్తత్ఫాలే తదుర స్యపాతయ దరం సుగ్రీవ మ ప్యాహవే. 7

హనుమంతుడుగూడ మూర్ఛితుడై పడిపోవుటను సుగ్రీవుడు చూచి కోపావేశము గలవాడై యొక పర్వతము బెల్లగించి తెచ్చి దూరము నుండియే సహస్రకంతుని మీదికి విసిరిపడవేయగా, సహస్రకంతుడు తన బాణములచే పర్వతమును శకలములనుగాఁ జేయుటయే కాక వాడిబాణములచే సుగ్రీవుని నుదుటను ఱొమ్ముమీదను గొట్టి యతనినిఁగూడ రణరంగమునఁబడవేసెను.

త న్నిరీక్ష్య తు ఋక్షేశో మైందద్వివిదసోదరౌ,
శరభ శ్చ సుషేణ శ్చ కుముదో గంధమాదనః.
పనసాద్యాః కపివరా స్తరూ నద్రీ న్విశేషతః,
వవర్షు స్తా న్క్రమా ద్దైత్యరాజోఽప్యాశుగసత్తమైః.
తత్ప్రయుక్తా న్వినిర్భిద్య కపీంద్రానపి తాన్ శరైః,
అకరో న్మూర్ఛితా న్సద్య స్తా న్దృష్ట్వాఽన్యే పలాయితాః. 8-10.

అట్లు సుగ్రీవుడు కూడ పడిపోవుటను జూచి జాంబవంతుడు మైందద్వివిదులు శరభుడు సుషేణుడు కుముదుడు గంధమాదనుడు పనసుడు మొదలగు కపివీరులు పెద్ద పెద్ద చెట్లను దెచ్చి సహస్రకంతునిమీదను

వర్షముగ గురిపించుచుండ, సహస్రకంతుడును వారలచేఁ బ్రయోగింపబడుచున్న వృక్షములను బాణములచే శకలములనుగా జేయుచు తన వాడి బాణములచే వారలను గూడ మూర్ఛితులనుగాఁ జేసెను. ఇట్లు కపివీరులు మూర్ఛితులు కాగా, సామాన్యవానరు లందరును దశదిశలకు బారిపోయిరి.

స్థాతుం తత్రా ఽ క్షమా న్దూరం పలాయనకృతః కపీన్,
నిరీక్ష్య లక్ష్మణ స్సాకం విభీషణముఖై స్సమమ్.
నిర్గత్య దైత్య రాజేన సమం యోద్ధుం గత స్తతః,
విభీషణో ఽ తిరుష్ట స్స స్సహస్రవదనోపరి,
శరవర్షం వవర్షాథ లక్ష్మణాద్యా స్తథా ఽ ఽ చరన్. 11-12½

ఇట్లు రణరంగమున నిలువలేక పారిపోవుచున్న వానరులను జూచి వెంటనే లక్ష్మణుడు విభీషణుడు మొదలగు వారలతో గూడ బయలుదేరి సహస్రకంతుని మీదికి యుద్ధమునకై వెళ్ళెను. పిదప విభీషణుడు రోషముతో సహస్రకంతుని మీద శరవర్షము కురిపించెను. లక్ష్మణుడు మొదలగు వారలు కూడ నటులనే వాని మీద శరవర్షము కురిపించుచుండిరి.

సహస్రకంధరో ఽ ప్యాత్మ శరై ర్నిర్భిద్య తచ్ఛరాన్,
విభీషణం కరై ర్ధృత్వా ముష్టిభి ర్భిన్నవక్షసమ్,
విధాయ లక్ష్మణాదీం శ్శరై శ్రమజుషో ఽ కరోత్. 13-14

సహస్రకంతుడు తనవాడి శరములచే విభీషణాదులచేఁ బ్రయోగింపబడిన బాణములను శకలములనుగా జేసి వేయుటయే కాక విభీషణునిమీదను గలియబడి వానినిఁ జేతులతోఁ బట్టుకొని వాని యెదుఱ్ఱొమ్ముమీదను పిడికిలితోఁ బొడిచి మూర్ఛితునిగా జేసి పిదప లక్ష్మణుడు మొదలగు వారిని కూడ తన శరపరంపరలచే వికల మనస్కులను జేసెను.

మాయయా దైత్య రాజో ఽ పి శతయోజన మాయతః,
దశయోజనవిస్తీర్ణః ప్లవంగానాం భయావహః.
శరవర్షేణ సౌమిత్రిప్రముఖా నపి మూర్ఛితాన్,
విధాయ వానరానీకం ముష్టిభిశ్చ తలైరపి
విధాయ నిహతం పశ్చా ద్రాఘవం ప్రతి విద్రుతః. 15-16½

పిదప రాక్షసమాయచే సహస్రకంఠుడు నూరామడలపొడవు గలవాడై పదియామడల వెడల్పు గలవాడయి వానరులకు భయమును గలుగజేయుచు శరవర్షముచే లక్ష్మణుడు మొదలగు వారలను గూడ మూర్ఛితులనుగాఁజేసి వానరసైన్యమును తన చేతుల చఱపులతోనే హతము చేయుచు రాముని మీదికి యుద్ధమునకై పరుగిడెను.

కాలాగ్నివ జ్జ్వల న్రామో దనుజేశం నిరీక్ష్య తమ్,
శరవర్షం వవర్షాఽశు సోఽపి చిచ్ఛేద తచ్ఛరాన్.
ఆగ్నేయ ముత్ససర్జాస్త్రం రాఘవోఽథ నిశాచరే
వారుణాస్త్రేణ తచ్ఛాంతి మకరో ద్దానవాధిపః. 17 - 18½

సహస్రకంఠుడు తనపైకి దుముకుటను జూచి రామచంద్రమూర్తి కాలాగ్ని రుద్రునివలె మండిపడుచు వానిమీదను శరవర్షమును గురిపింపగా, సహస్రకంఠుడా బాణముల నన్నిటిని శకలములనుగా భేదించెను. పిదప రామచంద్రమూర్తి సహస్రకంఠుని మీద నాగ్నేయాస్త్రమును బ్రయోగింపగా సహస్రకంఠుడు వారుణాస్త్రముచే దానిని శాంతింపజేసెను.

బ్రహ్మాస్త్రం తు తతో రామ స్తస్మి న్నాశు ప్రయుక్తవాన్,
సోఽపి ప్రయుక్తవా నస్త్రం తదేవ రఘునందనే.
బ్రహ్మా స్త్రేణైవ తచ్చాస్త్ర ముపశాంత మభూ త్తదా,
శ్రీరామోఽపి శరాసార మవిచ్ఛిన్నం వవర్ష సః,
మధ్యత స్తంతు చిచ్ఛేద సహస్రవదనోఽపి సః. 19-21

ఇక నితరాస్త్రములతో లాభము లేదని తలచి రామచంద్రమూర్తి సహస్రకంఠునిమీదను బ్రహ్మాస్త్రమును బ్రయోగింపగా, అతడును బ్రహ్మాస్త్రముచే దానిని శాంతింపఁజేసెను. పిదప రామచంద్రమూర్తి వానిమీదను శరవర్షమును గురిపించుచుండ, సహస్రకంఠుడు రామబాణములను మధ్యనే శకలములనుగాఁ జేయుచుండెను.

దేవదానవయక్షా శ్చ సిద్ధా స్సాధ్యా మరుద్గణాః,
దేవర్షయ శ్చ సర్వేఽపి యుధ్యతో శ్చ జిగీషయా,
తయో ర్ముదా విమానస్థాః పశ్యంతిస్మ తదాఽంబరే. 22½

ఇట్లు సహస్రకంతుడును, శ్రీరామచంద్రమూర్తియును ఘోరముగ రణరంగమునఁ బోరాడుచుండ, వారల యుద్ధమును జూడఁ గుతూహలముతో దేవతలు దానవులు యక్షులు సిద్ధులు సాధ్యులు మరుద్గణములు దేవర్షులు మొదలగు వారలందఱును గగనమున విమానముల యందుండి చూచుచుండిరి.

వైష్ణవాస్త్రం తతో రామో దైత్యాధీశే ప్రయుక్తవాన్,

నిరీక్ష్య తజ్జ్వల చ్చాస్త్రం మాయయాఽంతరధాచ్చ సః. 23½

రామచంద్రమూర్తి యితరాస్త్రము లేవియు నుపయోగపడనందున వైష్ణవాస్త్రమును సహస్రకంతునిమీదఁ బ్రయోగింపగా, అయస్త్రము కాలాగ్నివలె మండిపడుచు సహస్రకంతునిమీదకు వచ్చుచుండగా, రాక్షసమాయచే వాడంతర్ధానము నొందెను.

సమంత్రకం తతో రామో బ్రహ్మాస్త్ర మభిమంత్ర్య సః,
ప్రయుక్తవాం స్తదస్త్రం తు సర్వ మాయా శ్చ రక్షసః.
నాశయిత్వా సహస్రాస్య శిరాం స్యచ్ఛిన దాశు తత్,
తతో రాక్షసరాజ్య శరీరం తు మహీతలే.
పపాత చ తదా శబ్దో మహా నుద్భూతవాం స్తతః,
దిశః ప్రతిధ్వనిం చక్రు స్సర్వే మూర్ఛాం గతాశ్చ తే.
సర్వేషాం పశ్యతాం సద్య స్తచ్ఛరీరా ద్వినిర్గతమ్,
దివ్యతేజో రామచంద్రే ప్రవివేశ మహాద్భుతమ్. 24-27½

వెంటనే రామచంద్రమూర్తి రాక్షసమాయా వినాశకరమగు బ్రహ్మాస్త్రమును బ్రయోగింపగా, ఆ బ్రహ్మాస్త్రము వెళ్ళి రాక్షసమాయను నశింపజేసి సహస్రకంతుని శిరస్సులను గూడ ఛేదించివైచెను. పిదప సహస్రకంతుని శరీరము భూమిపైఁబడగా, దిక్కు లన్నియు ప్రతిధ్వనించునట్లు గొప్పశబ్దము బయలుదేరినందున యుద్ధభూమిలో నున్న వారలు కొందఱు మూర్ఛితులుగూడ నయిరి. అనంతరము వాని శరీరములో నుండి యొక దివ్య తేజస్సు బయలుదేరి యందఱు చూచుచుండగనే రామచంద్రమూర్తిలోఁ బ్రవేశించెను.

కేచి ద్రాఘవపాదాబ్జే శరణం రాక్షసా గతాః,
రాఘవం దేవ గంధర్వసిద్ధసాధ్యాదయోఽఖిలాః.
బహుధా తుష్టువు ర్దైత్య సంహారక మధీశ్వరమ్.

వవర్షుః పుష్పవర్షం చ దివి దేవా ముదాఽన్వితాః,
శ్రీరామచరితం హృష్టా జ్జగు ర్గంధర్వసత్తమాః. 29-30

పిదప కొందఱు రక్కసులు శ్రీరాముని శరణు బొందిరి. చావగా మిగిలిన రక్కసులలో గొందఱు దశదిశలకుఁ బరుగులిడిరి. అప్పుడు దేవతలు, గంధర్వులు, సిద్ధులు, సాధ్యులు మొదలగువార లందఱు సహస్రకంఠుని సంహరించి రామచంద్రమూర్తిని బహువిధముల స్తుతించిరి. మఱియు, దేవతలు శ్రీరామచంద్రుని మీదను బుష్పవర్షమును గురిపించిరి. గంధర్వులు శ్రీరాముని చరితమును గానము చేసిరి.

సహస్రకంఠనార్యోఽపి శ్రుత్వా భర్తృమృతిం గతాః,
పతితం భువి నాథం తం వీక్ష్య చాఽత్మశిరాం స్యలమ్ం,
కరైస్సంతాడయంత్యశ్చ చక్రు స్తాః పరిదేవనమ్. 28

పిదప సహస్రకంఠుని భార్యలు భర్తృమరణమును విని భర్తశరీరము పడియున్న స్థలమునకు వారలు వచ్చి యచ్చట భూమిపై పడియున్న భర్తృకళేబరమును జూచి చేతులతో శిరము బాదుకొనుచు విలపించుచుండిరి.

రామాజ్ఞయా తతో గత్వా విభీషణముఖాః పునః,
సాంత్వయామాసు రత్యంతం శాంతివాక్యా న్యుదీర్య తే,
భావికృత్యాని తత్పుత్రా త్కారయామాసు రాశు తే. 32-23

పిమ్మట శ్రీరామునిచేఁ బంపబడిన వారలయి విభీషణుడు మొదలగు వారలు వెళ్ళి సహస్రకంఠుని భార్యలను శాంతివాక్యములచే నోదార్చిరి. భావికృత్యములను గూడ సహస్రకంఠుని పుత్రునిచే జేయించిరి.

సహస్రకంఠతనయం పుష్కరాక్షం విభీషణః,
ఆనీయ రామపాదాబ్జనికటం ప్రాహ రాఘవమ్. 34

పిమ్మట విభీషణుడు సహస్రకంఠుని పుత్రుడగు పుష్కరాక్షుని వెంటబెట్టుకొని తీసికొని వచ్చి శ్రీరాముని పాదములమీదను బడవేసి శ్రీరామచంద్రునితో నిటులఁ జెప్పెను.

దేవాయం తనయ స్తస్య పుష్కరాక్షో గుణాన్వితమ్,
త మేత మవతా ద్రామ! కృపయా సుగుణాన్వితమ్.

ఇత్యుక్త్వా పాతయామాస రామపాదాబ్జయోస్తు తమ్,
రాఘవో ఽప్యభయం తద్వా త్వభిషిక్తం చకార తమ్. 35-36

రామచంద్రా! ఇతడు సహస్రకంఠుని పుత్త్రుడగు పుష్కరాక్షుడు, మంచిగుణవంతుడు కావున వీనిని కృపతో రక్షింపు మని చెప్పి శ్రీరాముని పాదములమీదను పుష్కరాక్షుని బడవేయగా, శ్రీరామచంద్రమూర్తియు నతని కభయ మిచ్చి వెంటనే వాని నభిషిక్తునిగాఁ జేసెను.

అభిషిక్తః పుష్కరాక్షః సర్వమంత్రిజనై ర్వృతః,
పురస్కృత్యాశ్వమేధాశ్వం నానోపాయనం యుతః.
సమేత్య రాఘవాభ్యాశం సంపూజ్య రఘునందనమ్,
సమర్ప్యోపాయనా న్యాశు వస్త్రభూషాదిభి స్తతః,
సౌమిత్రిం భరతం చాపి శత్రుఘ్నం వానరాధిపమ్
విభీషణం హనూమంత మంగదం చాపరానపి,
యథాయోగ్యం చ సత్కృత్య వినీతో ఽవస దంతికే. 37-39½

ఇట్లు పుష్కరాక్షు డభిషిక్తుడై పిదప సర్వమంత్రి పరివారముతో గూడ బయలుదేరి యశ్వమేధాశ్వమును బురస్కరించుకొని కానుకలతో కూడ శ్రీరాముని సమీపమునకు వచ్చి పూజించి కానుకలను సమర్పించి యాగాశ్వమును కూడ సమర్పించి పిదప లక్ష్మణ భరత శత్రుఘ్నులను, విభీషణుని, సుగ్రీవుని, హనుమంతుని, అంగదుని యథాయోగ్యముగా వస్త్రభూషణాదులచే సత్కరించి వినీతుడై శ్రీరాముని సన్నిధియం దుండెను.

సహస్రకంఠసంహారకరం తం రఘునందనమ్,
ద్రష్టుం సమాగతా బ్రహ్మముఖా దేవా స్తదంతికమ్. 40½

సహస్రకంఠుని సంహరించిన శ్రీరాముని జూచుటకు బ్రహ్మాదిదేవతలు శ్రీరాముని సమీపమునకు వచ్చిరి.

సమేత్య తే బహువిధం సంస్తుత్య రఘునందనమ్,
తదాజ్ఞయా గతాః పశ్చా న్నిజలోకం క్రమా త్సురాః. 42

ఇట్లు బ్రహ్మాదిదేవతలు వచ్చి శ్రీరామచంద్రుని బహువిధముల స్తుతించి శ్రీరాముని యాజ్ఞనొంది తమ తమ లోకముల కేగిరి.

తతో రఘుపతి స్సద్య స్సహజై రఖిలై ర్జనైః,
సుగ్రీవాద్యై స్సమం హృా త్సమారుహ్యా తు పుష్పకమ్.
సప్తాబ్ధీం స్తు సముత్తీర్య సాకేతం పున రాగతః,
సమాప్య హయమేధాఖ్యం క్రతుం తం పరితుష్టవాన్.
విధాయాఽవభృథం సద్యో ద్వితీయం హయమేధికమ్,
సమారభ్యాఽకరో దేవ నవోత్తరనవ త్యథో.
సవనా న్యకరో త్తాని రంజయ న్సకలాః ప్రజాః,
విశ్రాంతికామ శ్చరమం సవనం నాకరోత్తదా,
రాజ్యపాలనకర్మైవ చకారాథో రఘూద్వహః. 43-46

పిమ్మట శ్రీరామచంద్రమూర్తి సమస్త జనులతోడను, సుగ్రీవాది వానరులతోడను పుష్పకవాహనము మీాద నెక్కి సప్తసముద్రములను సప్తద్వీపములను దాటి యయోధ్యాపురమునకు వచ్చెను. ఇట్లు వచ్చి శ్రీరామచంద్రమూర్తి యా యశ్వమేధమును బూర్తిచేసి యవభృథముచేసి సంతసించెను. పిదప క్రమముగా నొక దానివెంట నొకటి మొదలు పెట్టి తొంబదితొమ్మది యశ్వమేధములను జేసి సకలజనులను సంతోషపెట్టి నూరవయశ్వమేధమును నెప్పుడో యొకప్పుడు చేయవచ్చునని తలచి విశ్రాంతిని గోరి తుది యశ్వమేధమును జేయకుండుగ నాపి పూర్వమువలె రాజ్యపరిపాలన కర్మయందు నిమగ్నుడయ్యెను.

ఆశ్చర్యరామాయణే ఉత్తరకాండే పంచదశ స్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున ఉత్తరకాండమున పదునైదవ సర్గము సమాప్తము



షోడశస్సర్గః - పదునారవ సర్గ

జానక్యా సహితో రామ స్సాకేతే సర్వభోగభుక్,
ధర్మేణ పాలయ న్నాస త్స్వప్రజా స్స్వనురంజయన్. 1

పిదప శ్రీరామచంద్రమూర్తి యయోధ్యాపురమున సీతతో గూడ సర్వభోగముల ననుభవించుచు ప్రజలను సంతోషపెట్టుచు ధర్మముగ బరిపాలించుచుండెను.

సీతా దధార తద్వీర్యం మాసాః పంచాఽభవం స్తదా,
అత్యంతం శుశుభే దేవీ త్రయీవ పురుషంధరా. 2

ఇట్లుండ కొంతకాలమునకు సీత గర్భవతి యయ్యెను. అయిదు మాసములు గడచినవి. పరమ పురుషుని ధరించిన వేదత్రయివలె గర్భస్థ పురుషుని ధరించిన సీతకూడ మిక్కిలి ప్రకాశించుచుండెను.

కదాచి త్సమయే రామః పప్రచ్ఛ చ విదేహజమ్,
కీదృశో దోహద స్సాధ్వి మయా తే సాధ్యతే హి సః. 3

ఒకప్పుడు రామచంద్రమూర్తి రహస్యముగ నిట్లు సీతతోఁ బలికెను. ప్రేయసీ! గర్భవతులకు దేనిమీద నైనను కోరిక పుట్టుచుండుట సహజము గదా! నీకు దేనిమీద నైనఁ గోరిక యున్నచో నెరవేర్చెదను. చెప్పుమనియెను.

రహస్యే వస్తు సా పృష్టా త్రపమాణా పతిం సతీ.
లజ్జాగద్గద వా గ్రామం నిజగాద వచోఽమృతమ్. 4

ఇట్లు రహస్యముగ నడుగబడి సీత సిగ్గుపడుచు, ఆ సిగ్గువలననే గద్గద స్వరము కలదియై యమృతతుల్య మగు వాక్కును శ్రీరామచంద్రమూర్తితోఁ బలికెను.

త్వత్కృపాతో మయా సర్వం భుక్తం భోక్ష్యామి శోభనమ్,
న కశ్చి న్మానసే కాంత విషయో హ్యతిరిచ్యతే. 5

నాథా! నీ కృపవలన నేను సకలభోగముల ననుభవించితిని. ఇంక ననుభవింపగలను, నాథా! చెప్పదగినంత గొప్ప విషయ మేదియు లేదు కాని చిన్న విషయము కలదు.

చిరం జాతం మయా సత్యో లోపాముద్రాదికా స్త్రియః,
దృష్ట్వా స్వామి న్మనో ద్రష్టుం తా ఉత్కంఠతి సుందరీః. 6

(అది యేదన) లోపాముద్ర మొదలగు తాపసస్త్రీలను నేను జూచి చిరకాల మగుటచే నరణ్యమునందలి యా స్త్రీలను జూడ వేడుక కలుగుచున్నది. ఇదియే నా మనోరథ మనియెను.

ఇత్థ మాకర్ణ్య వచనం జానకీం ప్రాహ రాఘవః,
ధన్యాఽసి జానకి! ప్రాత ర్గమిష్యసి తపోధనాః. 7

ఇ వ్విధముగ సీత పలుకగా, రామచంద్రమూర్తి విని సీతతో నిటులఁ దిరిగి పలికెను. తాపసస్త్రీలను సందర్శింప నీకుఁగుతూహలము కలుగుటవలన నీవు కడు ధన్యాత్ముకురాలవు. ఱేపటిదినముననే తాపస స్త్రీలను జూడ నేగెదవు గాక, (అని రామచంద్రమూర్తి చెప్పెను).

అథ తన్నిశి రామేణ చారాః కీర్తిం నిజాం శ్రుతామ్,
ప్రేక్షితుం ప్రేషితా స్తేతు నిశిథేఽప్యగమం చ్ఛనైః. 8

పిమ్మట నా రాత్రి భాగమున శ్రీరామచంద్రమూర్తి గూఢచారులను లోకవార్తలను దెలిసికొని వచ్చుటకై పంపగా, ఆ చారులు మెల్లగా మాఱువేషములతో బురములోఁ దిరుగుచుండిరి.

కస్మింశ్చి ద్భవనే బాలం కాచి దాహ వచో మృదు
పిబ పుత్ర! యథేష్టం మే స్తన్యం తు సుమనోహరమ్,
పశ్చా త్తవ సుదుష్ప్రాపం భవిష్యతి మమాత్మజ!
రామపాలిత సాకేతజనానాం న పునర్భవః. 9 - 10

గూఢచారులు పురములో నిటుల రహస్యముగఁ దిరుగుచుండ నొక గృహములో యజమానురాలు తన చంటి పిల్లవానితో నిటులఁ బలుకుచుండెను. బాలకా! స్తన్యమును నీవు యథేష్టముగ ద్రాగుము. పుత్రకా! ఈ జన్మమున తప్ప పిదప స్తన్యము నీకు దుర్లభము. (ఏలనన) శ్రీ రామచంద్ర ప్రభువుచేఁ

బరిపాలింపబడుచుండిన యయోధ్య యందలి జనులకుఁ దిరిగి జన్మము స్తన్యపానము నీ కెట్లు తిరిగి సంభవించును? కాన నీ జన్మముననే స్తన్యమును యథేష్టముగ త్రాగు మనియెను.

జన్మాభావా త్కథం స్తన్యపానం చ భువి జాయతే,
ఇతి తద్వచనం శ్రుత్వా తే యయుః కస్య తద్గృహమ్.
తత్ర కాచి న్నిజం కాంతం ప్రాహైవం గృహిణీ వచః,
నాథ! త్వం పద్మపత్రాక్ష సాక్షా ద్రామ ఇవాసి మే.
శ్రుత్వా తద్వచనం ప్రాహ భార్యా మేవం పతిః పునః,
కాంతే క్వాహం మందభాగ్యః క్వ రామో భాగ్యవా న్మహాన్.
క్వచాహం కీటవ త్తుచ్ఛః క్వ బ్రహ్మాదిసురార్చితః,
ఇత్యాది వాక్యం సంశ్రుత్య గతా శ్చాన్యనివేశనమ్. 11-14

ఈ మాటలను శ్రీరామునిచే పంపబడిన గూఢచారులు విని సంతసించుచు మఱియొక గృహమున కేగగా, ఆగృహములో భార్య తన భర్తతో నిటుల సరసముగ మాట్లాడుచుండెను. నాథా! నీవు పద్మపత్రమువలె విశాల మయిన నేత్రములు గల వాడవు గాన సాక్షాద్రామునివలె నాకు గోచరించుచుంటివి" అని పలుకగా, భర్త తన బార్యతో నీ క్రింది విధముగఁ బలికెను. "ఓ ప్రేయసి! మందభాగ్యము గల నాకును లక్ష్మీపతి యగు శ్రీరామునకును పోలిక యెట్లుండును? తుట్టిపురుగువంటి నేనెక్కడ? బ్రహ్మాది దేవతలచే నారాధింపబడు శ్రీరామచంద్రమూర్తి యెక్కడ? మా యిరువురకును పోలిక యేమిటని పలుకుచుండ వారల సంభాషణమును గూఢచారులు బయటనుండి విని సంతసించుచు మఱియొక గృహసమీపమున కేగిరి.

కాచిదేవం పతిం ప్రాహ నాథ! భోగా ఇమే తు నౌ,
సర్వే రామకృపా ప్రాప్తా ఇతి మత్వోపభుంక్ష్వ తాన్,
ఇతి తద్వచనం శ్రుత్వా జగ్ము రన్యనివేశనమ్. 15 ½

ఇంటిలోని స్త్రీ తన భర్తతో నిటులఁ బలుకుచుండెను. నాథా! మనకుండిన యీ భోగము లన్నియును శ్రీరామానుగ్రహమువలన గలిగిన వని మనము తలచుచు వానిని ననుభవించు చుండవలయు నని పలుకగా, ఆమాటలను గూఢచారులు విని మఱియొక గృహమున కేగిరి.

రజకః క్రోధసంస్పృష్టో భార్యా మన్యగృహోషితామ్,
పదా సంతాడయామాస ధిక్కుర్వం చ్చోణనేత్రవాన్.
గచ్ఛ త్వం మద్గృహాత్తస్య గేహం యత్రోషితా దినమ్,
నాహం గృహ్ణామి భవతీం దుష్టాం వచనలంఘినీమ్.
తదాస్య జననీ ప్రాహ మా త్యజైనాం గృహాగతామ్,
మాతరం ప్రత్యువాచాథ రజకః క్రోధమూర్ఛితః. 16-18½

గూఢచారులు ప్రవేశించిన గృహము చాకలిది. ఆ గృహము యజమాని యగు చాకలి పరగృహమునకు వెళ్ళి యొకదిన మచట నుండి తిరిగి యింటికి వచ్చిన తన భార్యను కాళ్ళతో తన్నుచుఁ గన్ను లెఱ్ఱజేసి యిట్లు దూషించుచుండెను. దుర్మార్గురాలా! దినమంతయు నీ వెచ్చట నుంటివో, అచ్చటకే నీవు పోయి యుండుము. చెప్పిన మాట నుల్లంఘించి తిరుగునట్టి నిన్నిక నేను బరిగ్రహింపను. ఇట్లనుచుండ చాకలితో వానితల్లి యిటుల బలికెను. నాయనా! యిది యెచ్చటికి వెళ్ళితే యేమి? తిరిగి యింటికి వచ్చినది కాన, వచ్చిన దానినిఁ దిరిగి వెడలఁ గొట్టకు మని పలుకగా, చాకలి తనతల్లితో నిటులఁ బలికెను.

నాహం రామ ఇవ ప్రేష్ఠాం గృహ్ణా మ్యన్యగృహోషితామ్,
స్టరాజా యత్కరోత్యేవ తత్సర్వం నీతిమద్భవేత్.
పునః పున రువాచేదం నాహం రామో మహీశ్వరః,
యః పరస్య గృహే సంస్థాం జానకీం వై రరక్ష సః.
తే తద్భాషిత మాకర్ణ్య పరస్పర మమంత్రయన్,
న వాచ్యం రఘునాథాయావాచ్యం దుష్ట జనోదితమ్.
ఇతి సంమంత్ర్య తే గేహం గత్వా సుషుపు రుత్సుకాః,
ప్రాతా రాజ్ఞే ప్రశంసామ ఇతి బుద్ధ్యా వ్యవస్థితాః. 19-22½

తల్లీ! యితరుని యింటనుండి తిరిగి వచ్చిన దానిని శ్రీరామునివలె నేను బరిగ్రహించువాడను గాను, ప్రభువు లే పనిచేసినను నీతిగనే యుండును, కావున నీ వీ సంగతిమాత్రము చెప్పకుము. రక్కసుని యింటిలో సంవత్సరకాల ముండిన సీతను దెచ్చుకొని యింటిలోఁ బెట్టుకొనిన రాముడను గాను నేను - అని చాకలి మాట్లాడుచుండ వాని మాటలను గూఢచారులు విని పరస్పరము వారలిట్లు చెప్పుకొనిరి. మనలను లోకవార్త లేమి యని శ్రీరామచంద్రప్రభువు

ప్రశ్నించినపుడు చాకలి మాటలను మాత్రము చెప్పగూడదని వార లాలోచించి సంగతులు మఱుదినము శ్రీరామునకుఁ జెప్పవచ్చునని తమతమ గృహముల కేగి యారాత్రి సుఖముగ నిద్రించిరి.

అయయు స్తే నృపం ప్రాత ర్నమస్కర్తుం సభాస్థితమ్,
తా న్వక్తుకామా న్సంవీక్ష్య చారా న్నృపతి రాహ సః.
కథయంతు చారా మహ్యం యథాతథ్య మరిందమాః.
లోకా బ్రువంతి మాం కీదృ గ్భార్యాయా మమ కీదృశమ్,
ఇతి వాక్యం సమాకర్ణ్య చారా రామ మథాబ్రువన్. 23-25

మఱుదినము ప్రాతఃకాలమున గూఢచారులు సభాతలము నందున్న శ్రీరామచంద్ర ప్రభుని సమీపమునకు వచ్చి నమస్కరించి నిల్వబడ వారలను జూచి రాత్రి విశేషము లేమి? నన్ను గూర్చి కాని, నా భార్యను గూర్చి కాని లోకవార్త లేమి? నిజము చెప్పుడని శ్రీరామచంద్రమూర్తి ప్రశ్నింపగా, చారు లా మాటలు విని శ్రీరామచంద్రునితో నిటులఁ బలికిరి.

యాదృశ శ్చంద్రమా లోకే యాదృశీ జాహ్నవీ సరిత్,
తాదృక్త్వవచ సత్కీర్తిః ప్రకాశయతి భూతలమ్.
ఇత్యాది వాక్యం చారాణాం పంచానాం వీక్ష్య రాఘవః,
షష్ఠం పప్రచ్ఛ చారం తం విలక్షణముఖాంకితమ్,
శపామి త్వాంతు సత్యేన శంస సర్వం యథాతథమ్. 26-27½

మహాప్రభూ! చంద్రునివలె గంగవలె తెల్లనయిన నీ కీర్తి భూతలమున నంతటఁ బ్రకాశించుచుండ; వేఱుగ మిమ్ములను గూర్చి చెప్పున దేమి యుండునని యైదుగురు నొక్కరీతిగఁ జెప్పగా, విలక్షణముఖముతో గూడియున్న యాఱవ గూఢచారునితో శ్రీరామచంద్రమూర్తి యిటులఁ బలికెను. ఓ గూఢచారుడా! సత్యముమీద శపథము చేయుచుంటివి, యథార్థము చెప్పుమని యడిగెను.

ఇత్యుక్తః ప్రాహ చార స్తం రాఘవం వినయాన్వితమ్,
స్వామి న్సర్వత్ర తే కీర్తి ర్దశాననవధాదికా.
కారు రేకస్తు రజకో నిశీథే మహిళాం స్వకామ్,
అన్యగేహోషితాం దృష్ట్వా ధిక్కృత్వ న్సమతాడయత్.
పునః పునరువాచాసౌ నాహం రామో మహీపతిః,

యద్రాక్షసగృహే ఉధ్యుష్టాం సీతా మంగీచకార సః,
దుష్టోయ మన్నృతం ప్రాహ న హీదం తథ్య ముక్తవాన్,
ఆజ్ఞాపయసి చే ద్రామ సాంప్రతం మారయామి తమ్. 28-31½

ఇట్లు శ్రీరామచంద్రమూర్తి శపథపూర్వకముగఁ బలుకగా, గూఢచారుడు వినయవిధేయతలతో నిట్లు చెప్పెను. మహా ప్రభూ! నీకీర్తి యంతటను గొనియాడబడుచున్నది యని చెప్పుటకు సందియము లేదు. కాని యొక దురాత్ముడగు చాకలి యర్ధరాత్రి సమయమున పరగృహమునుండి వచ్చిన తన భార్యను దిట్టుచుఁ గొట్టుచు నిటుల ప్రేలెను. (ఏమన) రక్కసుని యింటఁ జిరకాలముండి తిరిగి వచ్చిన సీతను తిరిగి పరిగ్రహించిన రాముడను నేను గానని ప్రేలెను. చాకలి పొగరుపోతుగా నుండెను. వాని మాట యథార్థ మయినది కాదు. ఇ ట్లసత్యమాడిన వానిని సంహరింప నాకనుజ్ఞ నిచ్చినచో వెంటనే వానినిఁ జంపివేయుదును.

ఇతి వాక్యం సమాకర్ణ్య క్షణం సమ్మూర్ఛిత స్తతః,
స్మృతింతో ఉబ్రవీ ద్వాక్యం భరతం రజకేరితమ్.
వంశే వైవస్వతే రాజా న కశ్చి దయశః క్షతః,
మత్కీర్తి రద్య కలుషా గంగా యమునయా యథా. 32-33½

ఇటుల నాఅవగూఢచారుడు పలుకగా, శ్రీరామచంద్రమూర్తి క్షణకాలము మూర్ఛిల్లి తిరిగి తెలివినొంది భరతుని రప్పించి రజకు డాడిన మాటలను భరతునితో జెప్పి పిదప నిటులఁ బలికెను. తమ్ముడా! మనసూర్యవంశపు రాజులలో నింతదనుక యెవ్వడు నపకీర్తి పాలుకాలేదు. నేటికి నా కీర్తి యమునతోఁ గలిసిన గంగవలెఁ గలుష మయ్యెను. (అనగా శుద్ధగంగ తెల్లగ నుండును. యమునతోఁ గలియుటతోడనే స్వచ్ఛత తగ్గునని తెలియదగినది.)

యేషాం యశో నృణాం భూమౌ తేషా మేవ సుజీవితమ్,
అపకీర్తి క్షతానాం తు జీవితం మృతకై స్సమమ్.
కిమాత్మానం జహా మ్యద్య కి మేనాం జానకీం స్త్రియమ్,
తచ్ఛ్రుత్వా భరతః ప్రాహ రాఘవం క్రోధసంయుతః. 34-35½

సోదరా! యెవ్వరి కీర్తి నిష్కల్మషముగా నుండునో, వారల జీవితమే సుజీవితము నేను జీవితము విడిచిపెట్టుటయో, లేక సీతను విడిచిపెట్టుటయో

- ఈ రెంటిలో నేదియో యొకటి వెంటనే యిపుడు జరుగవలసినదే యని పలుకగా భరతుడు శ్రీరామునితో నిటులఁ బలికెను.

జిహ్వాచ్ఛేదం కరిష్యామి రజకస్య దురాత్మనః,
జానకీ వహ్ని సంశుద్ధా లంకాయాం వీరపూజితా.
బ్రహ్మ ఽబ్రవీ దియం శుద్ధా పితా దశరథ స్తతః,
బ్రహ్మాదిసంస్తుతా కీర్తి స్తవ లోకా న్పునాతి హి.
సా కథం రజకోక్త్యా తే కలుషా ద్య భవిష్యతి,
తస్మా త్త్యజ మహాదుఃఖం సీతావాక్య ముద్భవమ్. 36-38½

అన్నా! ఆ దురాత్ముడగు రజకుని నాలుకను నేను ఛేదించి వేసెదను. సీత యగ్నిప్రవేశము లంకలో చేసి తన పారిశుద్ధ్యమును లోకమునకు వెల్లడిచేసియుండెను. అప్పుడే బ్రహ్మాది దేవతలు వచ్చి సీత పరిశుద్ధురాలని నీకుఁ జెప్పియుండిరి. మఱియు మన తండ్రియగు దశరథుడకూడ దేవతలతో గూడ నచటకు వచ్చి సీత యొక్క సచ్చరితమును గొనియాడెను. ఇట్లు బ్రహ్మాదిదేవతలచేఁ గొనియాడబడుచు నీ కీర్తి లోకముల నన్నిటిని బవిత్రము చేయుచుండ, ముట్టుకట్టల నుతుకుకొని జీవించెడి చాకలియొక్క మాట చేతనే యట్టి నీ కీర్తి కలుష మెట్లు కాగలదు? కాన సీతను గూర్చి యాతుచ్చుడు పలికిన మాటవలనఁ గలిగిన సంతాపమును విడువుము.

ఇతి వాక్యం సమాకర్ణ్య ప్రాహైవం రాఘవో ఽనుజమ్,
యత్త్వం కథయసి భ్రాత స్తత్సర్వం ధర్మసంయుతమ్. 39½

ఇట్లు భరతుడు పలుకగా విని సోదరునితో నిట్లు పలికెను. సోదరా! నీ విపుడు చెప్పిన దంతయు న్యాయ్య మయినదే.

పరం యద్వచ్మ్యహం వాక్యం తత్కురుష్వ మమాజ్ఞయా,
జానా మ్యేనాం వహ్నిశుద్ధాం పవిత్రాం లోకపూజితామ్.
లోకాపవాదా ద్భీతో ఽహం త్యజామి స్వాంతు జానకీమ్,
శిర శ్ఛింద్యథవా జాయాం జానకీం ముంచ వై వనే,
శ్రుత్వా తద్వచనం సద్యో మూర్ఛితో భరతో ఽపతత్. 40-42

భరతా! సీత యగ్ని ప్రవేశము చేయుటచేఁ బరిశుద్ధురాలని పవిత్రురాలని లోకపూజితురాలని నాకుఁ దెలియును.కాని లోకాపవాదమునకై నేను వెరచెదను. కావున నేను జెప్పినట్లు నీవు నా యాజ్ఞాప్రకారము చేయుము. నా శిరమును ఛేదించుటకాని, సీతను దీసికొని యడవిలో విడిచిపెట్టి వచ్చుటకాని - యీ రెంటిలో నొక పనిని నీవు వెంటనే చేయు మనగా, ఆ మాట వినుటతోడనే భరతుడు మూర్ఛితుడై పడిపోయెను.

భరతం మూర్ఛితం దృష్ట్వా రఘునాథ స్సుదుఃఖితః,
శత్రుఘ్నంతు సమాహూయ రజకోక్తిం నిగద్య చ
సీతాసంత్యాగరూపం తు శ్రావయామాస నిశ్చితమ్. 43½

భరతు డిట్లు మూర్ఛితుడై పడిపోగా జూచి శ్రీరామచంద్రమూర్తి కూడ దుఃఖితుడయి పిదప శత్రుఘ్నుని బిలిపించి చాకలి మాటలను జెప్పి సీతను త్యాగము చేయుటకే నేను నిశ్చయించితి నని చెప్పెను.

నిశమ్య వచనం తస్య శత్రుఘ్నః ప్రాహ తం పునః,
కిమేత దుచ్యతే స్వామి న్జానకీంప్రతి దారుణమ్.
సూర్యో జగత్ప్రకాశాయ సముదేతి జగత్యహో,
ఉలూకానాం రుచికరో న భవే త్తత్ర కా క్షతిః,
తస్మా త్త్వ మేనాం గృహ్ణీష్వ మా త్యజానిందితాం స్త్రియమ్. 44-46

ఆ మాట విని శత్రుఘ్నుడు శ్రీరామచంద్రునితో నిటులఁ బలికెను. అన్నా! సీతను గూర్చి నీ వింత కఠినముగఁ బలుకుట ధర్మమా? సూర్యుడు లోకముల నన్నిటినిఁ బ్రకాశింపజేయుటకై యుదయించుచుండ నట్లు సూర్యు డుదయించుట గ్రుడ్లగూబలకు రుచింపనంతమాత్రమున వచ్చిన హాని యేమిటి? అట్లనే లోకపూజితురాలగు సీత విషయమై యొకచ్చు డేదియో యనెనని యనిందితురాలగు సీతను నీవు విడుచుట న్యాయము కాదనెను.

శత్రుఘ్నస్య వచ శ్శ్రుత్వా ప్రాహైవం సోఽపి తం పునః,
మన్నియోగ స్త్వయా కార్యో జానకీం ముంచ కాననే.
శ్రుత్వా తద్వచనం సద్య శ్శత్రుఘ్నో మూర్ఛితో ఽపతత్,
తత స్సౌమిత్రి మానేతుం ప్రేషయామాస కంచన.
స లక్ష్మణగృహం గత్వా గతవృత్తం న్యవేదయత్. 47-48½

ఇట్లు శత్రుఘ్నుడు పలుకగా, శ్రీరామచంద్రమూర్తి శత్రుఘ్నునితో నిటుల దిరిగి పలికెను శత్రుఘ్నా! నీవు నా యానతిని దాటక వెంటనే సీతను వనమున విడిచి రమ్ము అని పలుకగా, శత్రుఘ్నుడు మూర్ఛిల్లి పడిపోయెను. పిదప శత్రుఘ్నుని జూచి శ్రీరామచంద్రమూర్తి కొంతవడి విచారపడి, పిదప ద్వారపాలకునిఁ బిలిచి, లక్ష్మణుని బిలుచుకొని రమ్మని పంపగా నతడు వెళ్ళి లక్ష్మణునితో జరిగిన సమాచారము నంతయుఁ జెప్పి శ్రీరాముని యానతి యయినందున రావలసినదిగా విన్నవించెను.

దుఃఖిత స్సోఽ ప్యథాగత్య నత్వా తం ప్రాహ రాఘవమ్,
కిమేత ద్దారుణం రాజ న్దృశ్యతే మూర్ఛనాదికం. 49

ఆ సమాచారము విని లక్ష్మణుడు దుఃఖపడుచు సభలోనికి వచ్చి శ్రీరామచంద్రునకు నమస్కరించి యిట్లు పలికెను. అన్నా! భరతుడు మొదలగు వారలిట్లు మూర్ఛిల్లుట యేమిటి? ఈ ఘోరమేమిటి? అని పలికి మఱియు నీ క్రింది విధముగఁ బలికెను.

కిమర్థం త్యజ్యతే భీరుః పతివ్రతపరాయణా,
మనసా వచసా నాన్యం జానాతి జనకాత్మజా,
తస్మా దేనాం గృహాణ త్వం మా త్యజ జానకీమ్. 50 ½

అన్నా! మనస్సుచేతను వాక్కు చేతను పరపురుషు నెరుగనట్టి మహా పతివ్రతాశిరోమణి యగు సీతను నిష్కారణ మేల నడవులపాలు చేసెదవు? పరిశుద్ధురాలగు నీమెను వనమున విడిచిపెట్టించుట న్యాయము గాదు. చాకలి మాటను నిజముపట్టుకొని యట్లు చేయక యీమెను బరిగ్రహింపుము.

రామః :

లోకాపవాదా త్త్యక్ష్యేఽహం జాన న్నపి విపాపినీమ్
స్వయశఃకారణే సర్వం త్యజామి కిము మైథిలీమ్
త్యజైనాం విపినే సాధ్వీం మాం వా ఖడ్గేన ఘాతయ,
నిశమ్య వచనం తస్య లక్ష్మణః ప్రాహ సాంజలిః.
యత్త్వం వదసి తత్కుర్వే నాత్ర కార్యా విచారణా,
ఇత్థం భాషిత మాకర్ణ్య రాఘవః ప్రాహ లక్ష్మణమ్

అద్యైవ రాత్రౌ జానక్యా దోహద స్తాపసీ క్షణే,
తన్మి షేణ రథే సీతాం సంస్థాప్య విపినే పునః.
మోచయ త్వమితి ప్రోక్త స్తథే త్యుక్త్వా జగామ సః. 52-55½

ఇట్లు లక్ష్మణుడు పలుకగా శ్రీరామచంద్రమూర్తి తిరిగి యిట్లు పలికెను. సోదరా! సీత పవిత్రురాలని తెలిసియుండియు లోకాపవాదమునకై భయపడి యిటుల విడిచిపెట్టుటకై నిశ్చయించుకొంటిని. నా నిశ్చయమును వినుము. నా కీర్తికి భంగము కలుగునని తోచిన పక్షమున సర్వమును కూడ త్యాగము చేసెదను. అట్టి స్థితిలో సీతను విడుచుట కింత యాలోచనమేల? నీవు చేయవలసిన పని యేమన, ఖడ్గముతో నా శిరమును ఛేదింపుము. లేక సీతను కాననమున విడిచియైనను రమ్ము. ఆమాటలు విని లక్ష్మణుడు ప్రాంజలియై శ్రీరామునితో నిటులఁ బలికెను. అన్నా! నీ వెట్లు చెప్పిన నేనటులఁ జేయువాడనే కాని యాజ్ఞను మీఱువాడను గాను. ఇట్లు లక్ష్మణుడు పలుకగా, శ్రీరామచంద్రమూర్తి లక్ష్మణునితో నిటులఁ జెప్పెను. లక్ష్మణా! గడచిన రాత్రి సీత తాపసస్త్రీలను జూచుటకై తనకుఁ గోరిక కలిగెనని నాతో చెప్పియుండెను. కాన. ఆ మిషతో సీత నడవికిఁ దీసికొని పోయి విడిచిపెట్టి రమ్ము. అని పలుకగా, లక్ష్మణు డట్లనే చేయుదునని యంగీకరించి సీతయున్న భవనమునకు వెళ్ళెను.

సుమంత్రం తు సమాహూయ వచనం త మథాబ్రవీత్,
రథం మే కురు సజ్జం వై సదశ్వవరభూషితమ్.
నిశమ్య వచనం సోఽపి రథ మానీతవాం స్తదా. 56 - 57

పిదప లక్ష్మణుడు సుమంత్రునిఁ బిలిచి వానితో నిట్లు చెప్పెను. సుమంత్రా! యుత్తమాశ్వములచేఁ బూన్పబడిన రథము నాయత్తపరచి యిచటకుఁ దీసికొని రమ్మని చెప్పగా సుమంత్రుడు రథము నాయత్తము చేసి తీసికొని వచ్చెను.

గత్వా చాంతఃపురం భ్రాతా రామస్య మిథిలాత్మజామ్,
ప్రత్యూచే విశ్వస న్వాక్యం దుఃఖ పూరపరిప్లుతః.
మాత ర్జానకి రామేణ ప్రేషితో భవనం తవ,
తాపసీః ప్రతి యాహి త్వం దోహదప్రాప్తి హేతవే. 58 - 59

లక్ష్మణుడు లోపలకు వెళ్ళి లోపల దుఃఖపడుచు నిట్టూర్పు విడుచుచు సీతతో నిట్లు పలికెను. తల్లీ! జానకీ! నీ భవనమునకు రామచంద్రమూర్తి నన్ను బంపగా వచ్చితిని _ ఎందుకనగా, ఆరణ్యము నందున్న తాపసస్త్రీలను జూడ వేడుక నీకు గలిగినట్లును, నీ కోరికను దీర్చుటకై యడవికిఁ దీసికొని వెళ్ళవలసినది యని నన్నుఁ బంపెను.

ఇతి వాక్యం సమాకర్ణ్య లక్ష్మణం ప్రాహ మోదభాక్,
ధన్యాఽహం మైథిలీ రాజ్ఞీ రామస్య చరణస్మరా
యస్యా దోహదపూర్త్యర్థం ప్రేషయామాస లక్ష్మణమ్. 60½

ఆ మాట విని సీత సంతసించి లక్ష్మణునితో నిటుల బలికెను. ఏమన నాయొక్క కోరికను నెరవేర్పగలందులకు శ్రీరామచంద్రమూర్తి నిన్ను నాకడకు బంపుటచే, శ్రీ రామచరణములను సర్వదా స్మరించుచున్న నేను కడు ధన్యురాలను.

ఇత్యుక్త్వా రమ్యవస్త్రాణి మహార్హాభరణాని చ
గృహీత్వా తాపసీ ర్ద్రష్టు మారురోహ రథం ద్రుతమ్.
సుమంత్రం ప్రత్యువాచాసౌ చాలయాశ్వా న్మనోజవాన్,
ఆహతా స్తేన కశయా వాహా స్తస్యాపత న్భువి.
తదైవ పక్షిణః పుణ్యాః కుర్వంతి పరివర్తనమ్
సుమంత్రోఽపి తురంగాంస్తు కథంచి త్సమచాలయత్. 61-63

అని యిట్లు పలికి మంచి మంచి చీరలను, గొప్ప విలువ గల యాభరణములనుఁ గూడ దీసికొని తాపస స్త్రీలను జూడఁ గుతూహలముతో వెంటనే రథము నధిష్ఠించెను. పిదప లక్ష్మణుడు రథమును బోనిమ్మన సుమంత్రుడు మనోవేగము గల యాగుఱ్ఱముల నెంతదోలినను గదలక పోగా, కొరడాపెట్టి వానిని బలముకొలది కొట్టగా, భూమిపై గుఱ్ఱములు పడిపోయెను. పక్షులు పైభాగమున నమంగళముగ దిఱుగుచుండెను. పిదప సుమంత్రు డతికష్టముగ గుఱ్ఱముల నెట్లెట్లో రథమునఁ బూన్చి తోల నారంభించెను.

ఏవం పథి ప్రయాంత్యాభూద్దేవ్యా దృష్టా చ జాహ్నవీ,
రథా దవతతారాశు సీతా లక్ష్మణచోదితా.
అథ నావా సముత్తీర్య జాహ్నవీం లక్ష్మణ స్తదా,
జానకీం పరత స్తీరే హస్తే ధృత్వా వసం యయౌ.
లక్షణ స్తాం మహాఘోరే విపినే దుఃఖదాయిని,
ప్రవేశయామాస తదా రాఘవాజ్ఞావిధాయకః. 64-66½

ఇవ్విధముగ ప్రయాణమయి సీత రథారూఢురాలయి పోవుచుండ గంగానది గోచరించెను. గంగాతీరమునకు రథము చేరగనే లక్ష్మణునిచేఁ బ్రేరితురాలయి సీత రథమునుండి క్రిందికి దిగెను. పిదప లక్ష్మణుడు సీతను నావమీద నెక్కించి గంగను దాటించి సీతను వెంట నిడుకొని కాలినడకతో నడవికిఁ దీసికొని పోయి వాల్మీక్యాశ్రమ సమీపములో నున్న ఘోరమయిన దుఃఖప్రద మయిన యడవిలో శ్రీరామాజ్ఞానుసారము సీతను బ్రవేశపెట్టెను.

ఘోరం వనం ప్రవిష్టా సా భీతా లక్ష్మణ మబ్రవీత్,
వీరర్షి మునిసంసేవ్యా నాశ్రమా న్నేత్రసౌఖ్యదాన్.
నాహం పశ్యామి నో తేషాం పత్నీశ్చ సుతపోధనాః,
పశ్యామి కేవలం సాంద్రా న్భూరుహా న్ఘోరపక్షిణః. 67 - 68

ఇట్లు భయంకర మయిన వనములో లక్ష్మణునిచేఁ బ్రవేశపెట్టబడిన సీత భయపడి లక్ష్మణునితో నిటులఁ బలికెను. లక్ష్మణా! ఋష్యాశ్రమములు, కాని ఋషిపత్నులు కాని యిక్కడ నెచ్చటను గన్పింపరు. ఇచ్చట కేవలము ఘోరమయిన పక్షులు దట్టమైన వృక్షములు మాత్రమే యున్నవి. ఇచ్చటకుఁ దీసికొని వచ్చితివేమి?

శకునేతరసాహస్రం భవే న్మమ పదేపదే,
తన్మే మనసి భీ ర్జాతా కారణం వద మేఽనఘ.
ఇతి వాక్యం సమాకర్ణ్య నకించి త్ప్రాహ లక్ష్మణః,
తదా సాఽత్యంతనిర్బంధం చకార పరిపృచ్ఛతీ.
సీతాంప్రతి జగాదాథ త్యాగహేతుం తు లక్ష్మణః,
తద్వాక్యం పవినా తుల్యం శ్రుత్వా మూర్ఛాం గతాపతత్. 69-71½

నేను బయలుదేరినది మొదలు వేలకొలది దుశ్శకునములే కాని సుశకున మొక్కటికూడ గన్పించియుండనందున నాకు భయముగా నున్నది. నిజము చెప్పుమన, లక్ష్మణు డేమియు బలుకకుండగ నుండినందున సీత మఱింత భయపడుచు లక్ష్మణుని నిర్బంధించి యడుగగా లక్ష్మణుడు విధిలేక యడవిలో విడిచిపెట్టుటకుఁ గల కారణమును సీతతోఁ జెప్పెను. లక్ష్మణుడు చెప్పిన వజ్రతుల్య మయిన యా మాట విని సీత మూర్ఛిల్లి పడిపోయెను.

పునస్సంజ్ఞా మవాప్యైవం జగాద వచనం శుచా,
యో మదర్థే పయోరాశిం బద్ధ్వా న్వానరై ర్యుతః.
స కథం మాం మహావీరో నిష్పాపాం రజకోక్తితః,
త్యజిష్యతి మమైవాత్ర *పూర్వకర్మైవ కారణమ్.
మమైతద్వచనం బ్రూయా స్సమక్షం తపసాం నిధేః,
కల్యాణం తవ సర్వత్ర భూయా ద్వీరవరోత్తమ!
అహం తావ ద్వనే త్వాం హి స్మరంతీ ప్రాణధారికా,
భవే భవే భవానేవ పతిర్భూయా న్మహీపతే! 72-75½

కొంతసేపటికి సీత తెలివినొంది దుఃఖించుచు నిటుల లక్ష్మణునితోఁ బలికెను. ఏ శ్రీరామచంద్రమూర్తి వానరసహితుడై నా నిమిత్తము సముద్రమునకు సేతువును గట్టెనో, అట్టి శ్రీరామచంద్రమూర్తి చాకలిమాటను నమ్మి యే పాపమెరుగని నన్నెట్లు వనమున విడిచి పెట్టగలడు. ఈ విషయమున యాయన దోషమేమియు లేదు. నా పూర్వకర్మమే* యిందులకుఁ గారణము. లక్ష్మణా! నేను జెప్పబోవు మాటలను వసిష్ఠుని సమక్షమున మీ యన్నతో నిటుల జెప్పుము. (ఏమన) నాథా! నీకు సర్వత్ర శుభము కలుగుగాక! నన్ను నీవడవిలో విడిపించినను ఈ వనమునందుఁగూడ నిన్నే స్మరించుచు ప్రాణధారణము చేయుచుందును. ప్రతి జన్మమునందును నీవే నాకు భర్తవగుదువుగాత యని కోరుచుందును. (ఈ నామాటలను రామచంద్రమూర్తికి, జెప్పుమనియెను)

---

* పూర్వకర్మైవకారణమితి - వస్తుతస్తు విచార్యమాణే బాల్యే సీతయా సమాచరితం శుకీనిర్బంధనరూపం కర్మ తదేవ పతివియోగే బీజమితి దృశ్యతే-తథాహి పాద్మే పాతాళఖండే 57 అధ్యాయే" ఏకదా భూమిజోద్యానే ఖేలంతీ సుమనోహరం అపశ్య త్సుమనఃకాంతం శుకశుక్యో ర్యుగం వనే, పరస్పరం భాషమాణం స్నేహేన శుభయా గిరా, సముత్పత న్నగాగ్రే తు స్థితం శబ్దం

చకార తత్, రామో మహీపతి ర్భూమౌ భవిష్యతి మనోహరః, తస్య సీతేతి నామ్నాతు భవిష్యతి మహేళికా స తయా సహ వర్షాణాం సహస్రా ణ్యేకయు గ్దశ, రాజ్యం కరిష్యతే ధీమాన్ కర్త స్స్వామిపతీ నృలీ, ధన్యా సా జానకీదేవి ధన్యోஉసౌ రామసంజ్ఞితః ఇతి సంభాష్యమాణంతు శుకయుగ్మం తు మైథిలీ జ్ఞాత్వేదం దేవతాయుగ్మం వాణీం తస్య విలోక్య చ, మదీయాస్తు కథా రమ్యాః కురుతే శుకయోర్యుగం, ఏతద్గృహీత్వా పృచ్ఛామి సర్వం వాక్యం గతార్థకం, ఏవం విచార్య సా స్వీయా స్సఖీః ప్రతిజగాదహ, గృహ్ణం తు శనైరేత త్పక్షియుగ్మం మనోహరం. సఖ్య స్తా స్తద్గిరిం గత్వా గృహ్ణ న్పక్షియుగం వరం నివేదయామాసు రిదం స్వసఖ్యాః ప్రియకామ్యయా.

సీతా|| మాభైషాతాం యువాం రమ్యౌ కౌ యువాం కుత ఆగతౌ, కో రామః కా చ సా సీతా తజ్జ్ఞానంతు కుత స్స్మృతం, తత్సర్వం శంస తం క్షిప్రం మత్తో నో భవతో ర్భయం, ఇతి పృష్టం తయా పక్షియుగం సర్వం న్యవేదయత్.

సూర్యవంశధ్వజో రాజా ధీమా న్దశ్శరథో బలీ తత్సుతే ష్వగ్రజో రామ స్సాక్షా ద్విష్ణ్వంశ సంభవః యద్రూపం వీక్ష్య లలితా మనోహరవపుర్ధరా, లక్ష్మీర్ముమోహ భువి కా వర్తతే యా న మోహితా, మహాబలో మహావీర్యో మహామోహనరూపధృక్ కింవర్ణయామి శ్రీరామం సర్వై శ్వర్యగుణాన్వితం, ధన్యా సా జానకీదేవి మహామోహన రూపధృక్, రంస్యతే యేన సహితా వర్షాణా మయుతం ముదా, త్వం కాసి కింను నామాసి బత సుందరి యత్తుమాం పరిపృచ్ఛసి వైదగ్ధ్యా ద్రామకీర్తన మాతరాత్, ఏతద్వాక్యం సమాకర్ణ్య జానకీ పక్షిణో ర్యుగం, ఉవాచ జన్మలలితం శంసంతీ న్స్వమోహనం,యాత్వయా జానకీ ప్రోక్తా సాஉహం జనక పుత్రికా, స రామో మాం యదాభ్యేత్య ప్రాప్స్యతే సుమనో హరః , తదా వాం మోచయిష్యామి నాన్యథా వాక్యమోహితా లాలయామి సుఖే నాస్తాం మద్గేహే మధురాక్షరా, ఇత్యుక్త్రం ఇత్యుక్త్రం తత్సమాకర్ణ్య వేపథు ర్భయవిహ్వలౌ పరస్పరం ప్రక్షుభితౌ జానకీ మిత్యవోచతామ్. వయం వై పక్షిణ స్సాధ్వి వనస్థా వనగోచరాః, పరిభ్రమామ సర్వత్ర నో సుఖం నో భవేద్గృహే, అంతర్వత్నీ స్వకే స్థానే గత్వా సంసూయ పుత్రకాన్, త్వత్స్థాన మాగమిష్యామి సత్యమేవోదితం వచః, ఏవం ప్రోక్తా తయా సా తు న ముమోచ శుకీం స్వయం, తదా పతి స్తాం ప్రోవాచ వినీతవ దనుత్సుకః, సీతే ముంచ కథం భార్యాం రక్షసే మే మనోహరీం, అవాం గచ్ఛావ విపినే విచరావ స్సుఖం వనే.

అనేక విధవాక్యై స్సా బోధితా నాముచ త్తదా, కుపితా దుఃఖితా భార్యా శశాప జనకాత్మజాం, యథా త్వం భర్త్రుణా సాకం వియోజయసి మా మితః, తథా త్వమపి రామేణ వియుక్తాభవ గర్భిణీ, ఇత్యుక్తవత్యాం తస్యాం తు దుఃఖితాయాం పునః పునః, ప్రాణా నిరగమ న్దుఃఖా త్పతిదుః ఖేన పూరితాత్, తస్యాం మృతాయాం దుఃఖార్తో భర్తా తస్యా స్సపక్షి రాట్, పరమం దుఃఖమాపన్నో జాహ్నవ్యాం దుఃఖితోஉ పతత్, తథా భవామి రామస్య నగరే జనపూరితే, మద్వాక్యా దియ ముద్విగ్నా వియోగేన సుదుఃఖితా, ఇత్యుక్త్వా స పపాతోదే జాహ్నవ్యా భ్రమశోభితే, స ఏవ రజకో జాత స్సాకేతేஉద్యనసంశయః. భూమిజా రజకోక్త్యాஉసౌ నిందితా చ వియోగితా రజకస్య చ శాపేన వియుక్తాసా వనంగతేతి.

అపి చైతస్మి న్విషయే కారణాంతర మప్యస్తి. విష్ణోర్భృగుశాప ఏకో ఒస్తిన కిద్భశఇతి చే న్మమేవ తవాపి భార్యా వియోగ స్సంభవేదితి స్వభార్యాసంహృతవంతం విష్ణుం భృగుశ్శశాప. తాదృగ్భృగుశాప మప్యస్మిన్నే వావతారే శ్రీమహా విష్ణుభూతరామచంద్రేణ నివర్త్యమానత్వేన తచ్ఛాపాదేవ భార్యావియోగః శ్రీరామస్య పునస్సంబభూ వేతి చ వేద్యం--పురా సీతాయాః లంకానివాసకాలే నారదబృందాశాపయోరేవ నివృత్తి రభూదితి భృగుశాపనివృత్తి ర్నాభూదితి చ వేద్యమ్.

*నా పూర్వకర్మమే యిందునకుఁ గారణము -నిజముగ విచారించినచో, సీత బాల్యమున తాను జేసిన యాడుచిలుకను నిర్బంధించుట యను పూర్వకర్మమే యిప్పుడు భర్తృవియోగమునకుఁ గారణమయినట్లు పద్మపురాణమున పాతాళఖండమున ఏబదియేడవ యధ్యాయమున గల కథవలన గన్పడును. (ఎట్లన) ఒకప్పుడు సీత బాల్యములో ఉద్యానవనములో విహరించుచుండ ఒక శుకమిథునము కన్పడెను. ఆ శుకమిథునము (మగ చిలుకయు నాడచిలుకయు) పరస్పరము రామకథను సంభాషించుకొనుచుండెను. (ఏమన) శ్రీరాముడను రాజకుమారుడు కలడనియు అయనకు సీతయను పేరుగల కన్యక పట్టపురాణి కాగలదనియు ఆ సీతతో గూడ శ్రీరామచంద్రుడు పదునొకండు వేల సంవత్సరములు రాజ్యమును బరిపాలించగల డనియు ఆ శ్రీరాముడు మహాబలశాలియును. మహాబుద్ధిశాలియు ననియు. సకల భూమిపతులను జయింపగలడనియు. శ్రీరామచంద్రుడు చాలధన్యు డనియు. సీత కడు ధన్యాత్మురా లనియు - నిట్లు చిలుకల జంట రామాయణకథను గుట్టమీదను గూర్చొని చెప్పుకొనుచుండ. సీత వాని సంభాషణమును విని యా చిలుకలజంట దేవతామిథున మని భావించి. యీ చిలుకలు నాచరిత్రను రమ్యముగా వర్ణించుచుండెను గాన వీనినిఁబట్టుకొని యన్నివిషయముల నడిగి తెలిసికొనియెదనని తలచి తనయొద్ద చెలికత్తెలలో నిటులఁ బలికెను. ఓ సఖులారా! మీరు మెల్లగా వెళ్ళి యీ పక్షులజంటను బట్టి తీసికొని వచ్చెదరు గాక యని చెప్పగా. ఆ సఖురాండ్రు మెల్లగా వెళ్ళి యాచిలుకల జంటను బట్టుకొని తీసికొనివచ్చి సీతకుఁ దెలియజేసిరి.

పిదప సీత చిలుకలతో నిటులఁ బలికెను. ఓ చిలుకలారా! మీరు భయపడకుడు. మీర లెవ్వరు? ఇచ్చట కేల వచ్చితిరి? మీచే వర్ణింపబడిన రాము డెవడు? అట్లే మీ చేత నిపుడు వర్ణింపబడిన సీత యెవ్వతె? వారల సంగతి నంతయు విశదముగఁ జెప్పుడు; నా వలన మీరు భయపడకు డని పలుకగా, ఆ శుకమిథునము సీతతో నిట్లు చెప్ప నారంభించెను. సూర్యవంశమున కలంకారభూతుడగు దశరథుడను సార్వభౌముడు గలడు. ఆయనకు నలువురు కుమారులు గలరు. వారిలో పెద్దవాడు రాముడను పేరుగలవాడు. అయన సాక్షాద్విష్ణ్వంశ సంభూతుడు-ఎవ్వని దివ్యమంగళ విగ్రహమును జూచి భూదేవి, లక్ష్మీదేవియు గూడ మోహిత లయిరో, అట్టి రాముని జూచి మోహాతురాలు కాకుండెడి స్త్రీ యెవ్వతె యుండును? అతడు మహాబలశాలియును, మహావీర్యవంతుడును, మోహనాకారుడు నయి యుండెను. సర్వ గుణపరిపూర్ణుడగు శ్రీరామునినేమి నేను వర్ణింపఁగలను? సర్వమోహనకరమయిన దివ్యసౌందర్యము గల యే సీత రామచంద్రునితో పదివేలసంవత్సరములు సర్వభోగముల ననుభవించునో, ఆ సీతకూడ కడు ధన్యాత్మురాలు - ఓ కుమారి! నీ వెవ్వతెవు? నీ పేరేమి? రాముని గూర్చి నీ వింతగా నన్ను నాదరముతో నడుగుచుంటివి. నీ సమాచారము చెప్పు మని యడిగెను.

సీత తన సంగతిని౯ జెప్పదొడగెను. "ఓ శుకమా! నీ వేజానకిని వర్ణించితివో, ఆ జనక పుత్రికనగు సీతను నేనే యైయుంటిని. మీరు వర్ణించిన విధముగా రామచంద్రమూర్తి నన్ను వివాహము చేసికొనిన పిదప మిమ్ములను నేను విడిచిపెట్టెదను. మీ మాటలచే మోహితురాలనైతిని గాన మఱియొక విధముగ వదలిపెట్టను. అంతదనుక మీరలు సుఖముగ నా గృహమునందుండి శ్రావ్యముగ రామచరితను గానము చేయుచుందురు గాక" అని సీత పలుకగా, ఆ చిలుకల జంట భయపడినదై సీతతో నిట్లు పలికెను. "ఓ సాధ్వీ! మేము పక్షులముగాన వనములలో సంచరించు-చుండిన మాకు సుఖము గలుగును గాని యింటిలో నిర్బంధించియుంచి మాకు సుఖము గలుగదు. ఇదియునుం గాక నాభార్య గర్భవతికూడనై యున్నది. స్వస్థానమున కేగి యచ్చట ప్రసవించిన పిదప నీతావునకు వచ్చెదను నిజము చెప్పుచుంటిని" యని మగచిలుక చెప్పినను, సీత యాడుచిలుకను విడిచిపెట్టనందున తిరిగి సీతతో నిరుత్సాహముతో నిటుల మగచిలుక పలికెను. "ఓ జానకీ! నా ప్రియురాలిని విడిచి పెట్టుము. నాభార్యను నీ వెట్లు కాపాడెదవు? మే మిరువురము సుఖముగ నడవిలో సంచరించెదము. నిర్బంధము వలన మాకు సుఖముండ దని యెన్నివిధముల బోధించినను సీత యాడుచిలుకను విడిచిపెట్టకుండెను.

అప్పుడు ఆడచిలుక కోపించి సీతకు శాప మివ్విధముగ నిచ్చెను. " ఓ సీతా! గర్భిణియగు నాకు నీవు భర్తృవియోగమును గలుగజేసితివి కాన నీవు గర్భవతివిగా నున్నపుడు నీకు భర్తతో నెడబాటు గలుగుగాక యని శపించి యాడుచిలుక భర్తవియోగమునకు దుఃఖపడుచుండ దాని ప్రాణములు బొందినుండి లేచిపోయెను. ఇట్లు తన ప్రియురాలు మృతినొందగా మగచిలుక భార్యావియోగ దుఃఖమును సహింపలేక మిక్కిలి దుఃఖముతో గంగలో సుడిగుండములో దుమికెను. ఆ గంగలో పడునప్పుడు మగచిలుక తన మనమునం దిట్లు సంకల్పించి పడెను. (ఏమనగా) "నేను రాముని పట్టణములో బుట్టుదునుగాక!" యని మనస్సులో దలచి గంగలోపడి ప్రాణములను విడిచిపెట్టెను. ఆ మగచిలుకయే యయోధ్యాపట్టణములో చాకలియై పుట్టెను. సీతాదేవి ఆ చాకలిమాటలచే నిందింపబడి భర్తృవియోగము గలదియై యడవియందు విడిచి పెట్టబడెనని తెలియ దగును.

ఇదియునుం గాక యీ విషయమై కారణాంతరముకూడ నున్నది. (ఏమన) రక్కసులకు తన యాశ్రమమున నభయ మిచ్చి రక్షించిన భృగుపత్నిని విష్ణుమూర్తి చంపగా భృగుమహర్షి తన భార్యను జంపిన విష్ణువు నీ క్రిందివిధముగ శపించెను. "మాధవా! నా భార్యను జంపి నాకు భార్యావియోగమును గలుగజేసితివికాన నీకు గూడ నొకప్పుడు భార్యావియోగదుఃఖము సంభవించుగాక" యని శాపమిచ్చెను. ఆ శాప మీయవతారముననే విష్ణురూపుడగు శ్రీరామచంద్రమూర్తిచే నివర్తింపదగినది యగుటచే భృగుశాపముచేతనే భార్యావియోగము శ్రీరామచంద్రునకు దిరిగి కలిగె నని తెలియదగినది.

సీత లంకలో నున్నపుడు భృగుశాపనివృత్తి జరిగెనుకదా యని తలంపగూడదు. అప్పుడు నారదబృందాశాపములు రెండుమాత్రమే నివృత్తి యయ్యె ననియు భృగుశాపనివృత్తి కాలేదనియు తెలియదగినది.

సౌమిత్రే పరతంత్రేణ కృతం కార్యం త్వయా విభో,
గచ్ఛ త్వం రామసవిధే శివాః పంథాన ఏవ తే. 76½

"లక్ష్మణా! నీవు పరతంత్రుడవు. కావున నీ వీ పనిచేసితి వని నేను నిన్ను దూషింపను. నీవు సుఖముగా మా యన్న సమీపమునకుఁ బొమ్ము. నీకు మార్గము శుభప్రద మగుగాక" (అని సీత పలికెను)

ఇత్యుక్త స్తాం పరిక్రమ్య జగాద ప్రాంజలి ర్వచః,
సమీపే తే మునే రస్తి వాల్మీకే రాశ్రమో మహాన్,
ఇత్యుక్త్వా సాంత్వయిత్వా తాం జగామ స్యందనాంతికమ్. 77-78

నీవు వెళ్ళవలసినదని సీత యనుజ్ఞ నీయగా లక్ష్మణుడు సీతకుఁ బ్రదక్షిణ మాచరించి ప్రాంజలియై యిట్లు విన్నవించెను. "తల్లీ! జానకీ! నీకు సమీపములో వాల్మీకిమహర్షి యాశ్రమ మున్నది. నీకు భయము లేదని చెప్పి యోదార్చి తాను దిరిగి గంగానదీతీరమునకు దనరథ ముండిన చోటునకు వచ్చెను.

విలలాపాథ సా దేవీ రామరామేతి జల్పతీ,
తదా స్వశిష్యై ర్భగవా న్వాల్మీకి స్సంగతో వనమ్.
శుశ్రావ రుదితం తత్ర కరుణాస్వరభాషితమ్,
నిశమ్య రుదితం త్వాగా ద్వాల్మీకిస్తు తదంతికమ్. 79-80

పిదప సీత 'రామా' 'రామా' యని వనమున విలపించుచుండగా, శిష్యసహితుడై యావనముననే సంచరించుచున్న వాల్మీకిమహాముని కరుణారసభరిత మయిన యా స్త్రీరోదనము నాలకించి యామె సమీపమునకు వచ్చెను.

దృష్ట్వా తం తపసాం రాశిం ననామ జనకాత్మజా,
సీతయా వందిత స్సోఽపి ప్రాహాశీఃపూర్వకం వచః.
భర్త్రాసహ చిరంజీవ పుత్త్రా ప్రాప్నుహి శోభనే,
కాఽసి త్వం కిం వనే ఘోరే సంగతాఽసి కి మీదృశీ.
సర్వం మే శంస జానీయాం తవ దుఃఖస్య కారణమ్,
ఇత్యుక్తా జానకీ ప్రాహ వాల్మీకిం మునిపుంగవమ్. 81-83

తపోరాశిభూతు డయిన యా వాల్మీకి మునిపుంగవుని సీత చూచి వెంటనే యమ్మునికి వందన మాచరింప నమ్మునియు సీత నాశీర్వదించెను. (ఏమన) అమ్మా! నీవు భర్తతోఁగూడ చిరంజీవినివై వర్ధిల్లుము, నీకుఁ జిరంజీవులగు పుత్త్రులిరువురు కలుగుదురుగాక యని చెప్పి తిరిగి సీతతో నమ్ముని పలికెను. అమ్మా! నీ వెవ్వతెవు? ఇట్టి ఘోరారణ్యమున కేల వచ్చితివి? నీ విట్లేల దుఃఖించుచుంటివి? నీ దుఃఖకారణమును దెలిసికొన గోరుచుంటిని, కాన నంతయు జెప్పు మని యడిగెను-ఇట్లు ముని యడుగగా, సీత యమ్మునితో నిట్లు చెప్ప నారంభించెను.

జానీహి మాం భూమిపతే రఘునాథస్య సేవకీమ్,
అపరాధం వినా త్యక్తా న జానే తత్రకారణమ్.
ఇత్యుక్త్వాఽశ్రుకలాపూర్ణాం బిభ్రతీం ముఖపంకజమ్,
వాల్మీకి స్సాంత్వయిత్వాహ జానకీం కమలేక్షణామ్. 84 - 85

"ఓ మునిపుంగవా! నన్ను శ్రీరాముని సేవకురాలినిగాఁ దెలిసికొనుము- అపరాధము లేకుండగనే నన్ను నా భర్త యీ యడవిలో విడిపింపఁ జేసెను. ఇట్లు నన్ను త్యాగము చేయుటకు గల కారణ మేమియు నాకుఁ దెలియదు" అని చెప్పి కన్నులవెంట నీరు కార్చు చుండ, వాల్మీకిమహాముని యామె నోదార్చి యిట్లు పలికెను.

వాల్మీకిం మాం విజానీ హి పితు స్తవ గురుం మునిమ్,
దుఃఖం మా కురు వైదేహి త్వమాగచ్ఛ మమాశ్రమమ్. 86

అమ్మా! నేను నీ తండ్రికి గురువును. నన్ను వాల్మీకి యని పిలిచెదరు. నీవు దుఃఖింపకుము. నా యాశ్రమమునకు నీవు రమ్ము.

నిశమ్య వచనం తస్య కించిత్సుఖ మవాప సా,
వాల్మీకి స్సాంత్వయిత్వా తాం నినాయ స్వాశ్రమం ద్రుతమ్. 87

ఇట్లు వాల్మీకి యోదార్పగా, సీత కొంత యూరడిల్లెను. పిదప వాల్మీకి సీతను తన యాశ్రమమునకు దీసికొని వెళ్ళెను.

మునేరాశ్రమ మాసాద్య జానకీ తాపసీః పునః,
నమస్కృత్య తదాశీర్భిః పరిరంబ్దై ర్ముమోద సా. 88

సీత వాల్మీక్యాశ్రమమున కేగి యచ్చటి తాపస స్త్రీలకు నమస్కరించి వారల యాశీస్సులను వారి పరిరంభములను (కౌగిలింతలను) బొంద గలిగెను.

వాల్మీకి ర్నిజశిష్యాంస్తు ప్రత్యువాచ తపోనిధిః,
రచ్యతాం బత జానక్యాః పర్ణశాలా మనోరమా. 89

పిదప వాల్మీకి తన శిష్యులతో నిటులఁ జెప్పెను. ఓ శిష్యులారా! యీ సీతకొరక అందమైన పర్ణశాల నేర్పరపుడని యాజ్ఞాపించెను.

ఇత్యుక్తా స్తే ద్రుతం శిష్యా వాల్మీకే స్సుమనోహరామ్,
వ్యరచ న్నత్రకై శ్శాలాం దారుభిశ్చ దృఢం తతః. 90

ఇట్లు చెప్పుటతోడనే వాల్మీకి శిష్యులు చెట్లకొమ్మలను గొట్టుకొని వచ్చి యచ్చట పాతి, యాకులు పైన గప్పి మనోహరముగా పర్ణశాలను నిర్మించిరి.

ప్రవిశ్య తత్ర వైదేహీ పతివ్రతపరాయణా,
నినాయ దివసాం స్తత్ర మునిసేవాపరా సతీ. 91

పిదప మహాపతివ్రతయగు సీతాదేవి శుభముహూర్తమున నూతన పర్ణశాలలోఁ బ్రవేశించి మునిపత్నులచే నాదరింపఁబడుచు మునిపుంగవులకు సేవచేయుచు దినములను గడుపుచుండెను.

ఆశ్చర్య రామాయణే ఉత్తరకాండే షోడశ స్సర్గః స్సమాప్తః

ఆశ్చర్యరామాయణమున ఉత్తరకాండమున పదునారవ సర్గము సమాప్తము.



సప్తదశస్సర్గః - పదునేడవ సర్గ

కాలే సా ఉసూత పుత్త్రౌ ద్వౌ మనోహరవపుర్ధరౌ,
రామచంద్రప్రతినిధీ హ్యశ్వినావివ జానకీ. 1

పిమ్మట పదిమాసములు పూర్తియగు సమయమున సీతాదేవికి మనోహరాకారులగు పుత్త్రు లుదయించిరి. వారలు సాక్షాత్ రామచంద్రమూర్తి ప్రతిబింబమువలె నశ్వినీ కుమారులవలె నుండిరి.

తచ్ఛ్రుత్వా తు ముని ర్హృష్టో జానక్యాః పుత్త్రసంభవమ్,
చకార జాతకర్మాదిసంస్కారా న్మంత్రవిత్తమః. 2

సీతాదేవి పుత్రులను బ్రసవించె నను సంగతి వాల్మీకి విని సకలమంత్రవేత్త కావున జాతకర్మాది సంస్కారములను తానే జరిపెను.

కుశై ర్లవైశ్చ వాల్మీకి ర్మునిః కర్మాణి చాచరత్,
తన్నామ్నా పుత్రయోరాఖ్యా కుశో లవ ఇతి స్ఫుటా. 3

కుశలచేతను పల్లవములచేతను జాతకర్మాది సంస్కారములను పిల్లలకు జరుపుటవలన పిల్లలకు కుశుడని లవుడనియు నామకరణము కలిగెను.

తాపసీభి స్తత స్స్నాతా భూమిజాతా సుసత్కృతా,
అత్యంతం హృష్టచిత్తా సా బభూవ కమలేక్షణా. 4

వాల్మీకి మహాముని స్వస్తివాచనము మొదలగు శుభములను జక్కగ జరుపుటవలన, మునిపత్నులు మంగళస్నానము చేయించి సత్కరించుటవలనను నిర్విచారిణియై సీత సంతోషముగ నుండెను.

తద్దినే లవణం హత్వా శత్రుఘ్న స్స్వల్పసైనికః,
ఆగమ చ్చాశ్రమే చాస్య వాల్మీకి ర్నిశి శోభనే.
తదా వాల్మీకి నాశిష్ట శ్శత్రుఘ్నో రఘునాయకమ్,
మాశంస జానకీ పుత్త్రౌ కథయిష్యా మ్యహం పురః. 5-6

ఏ దినమున సీతాకుమారులకు జాతకర్మా ద్యుత్సవము మొదలగు శుభములు జరిగినవో, ఆదినమున శత్రఘ్నుడు లవణాసురుని జంపి స్వల్ప సైన్యముతో వాల్మీక్యాశ్రమమునకు రాత్రిభాగమున వచ్చెను. ఆసంగతి తెలిసికొని వాల్మీకి శత్రుఘ్నునితో సీతకు పుత్రోదయ మైనట్లు రామచంద్రమూర్తికిఁ జెప్పవద్దనియు చెప్పెను.

జానకీపుత్రికౌ తత్ర వవృధాతే మనోరమౌ,
కందమూలఫలైః పుష్టౌ వ్యదధా దున్మదౌ వరౌ.
శుక్లపక్షే శశివాధ్యపుత్రౌ వృద్ధిగతౌ క్రమాత్,
కాలేన సంస్కృతౌ జాతా వుపనీతౌ మనోహరౌ. 7-8

సీతాపుత్రు లిరువురును వాల్మీక్యా శ్రమమున నున్న వారల యందఱి మనస్సులను సంతోషపెట్టుచు దినదిన ప్రవర్ధమాను లయి యుండిరి. మఱియు నాబాలకులు కందమూల ఫలాదులను మునులతోబాటు తినుచు మంచి పుష్టిగలవార లయి శుక్లపక్షచంద్రునివలె క్రమముగా వృద్ధిజెందిన వారలయి యాయా విధ్యుక్తకాలముననే యుపనయనాది సంస్కారములు వాల్మీకిమహర్షిచేఁ జేయబడిరి.

ఉపనీయ ముని ర్వేదం సాంగ మధ్యాపయ త్సుతౌ,
సరహస్యం ధనుర్వేదం రామాయణ మపాఠయత్.
వాల్మీకినాచ ధనుషీ దత్తే స్వర్ణవిభూషితే,
అభేద్యే సగుణే శ్రేష్ఠే వైరిబృందవిదారణే.
ఇషుధీ బాణసంపూర్ణౌ అక్షయే కరవాలకే,
చర్మా ణ్యభేద్యాని దదౌ జానక్యాత్మజయోస్తదా. 9-10-11

ఇట్లు వాల్మీకి మహర్షి బాలుర కుపనయనాది సంస్కారములను జరిపి వెంటనే సాంగముగ వేదములను జెప్పి పిదప ధనుర్వేదమును సరహస్యముగ నుపదేశించి పిదప తాను జేసిన రామాయణమును కూడ వారలచేఁ బఠింపజేసెను. పిమ్మట సువర్ణాభూషితములగు రెండు దివ్యధనుస్సులను గూడ నిచ్చెను. అవి యభేద్యములును, శత్రుసంహారకము లయినవియు,

నారిత్రాడుతో గూడినవియును శ్రేష్ఠము లయినవియు నైయున్నవి. మఱియు బాణములతో నిండి యున్న రెండమ్ముల పొదులను, రెండుకత్తులను, అభేద్యములగు కవచములను గూడ సీతాపుత్రులకు వాల్మీకి మహాముని యిచ్చెను.

ధనుర్ధరౌ ధనుర్వేదపారగా వాశ్రమే ముదా,
చరంతౌ తత్ర రేజాతే అశ్వినా వివ శోభనౌ.
జానకీ వీక్ష్య పుత్రౌ ద్వౌ ఖడ్గచర్మధరౌ వరౌ,
పరమం హర్ష మాపన్నా విరహోద్భవ మత్యజత్. 12-13

ధనుర్వేదపారగులగు సీతాపుత్రులయిన కుశలవు లిరువురును ధనువులను ధరించి యాశ్రమములో సంతోషముగ దిరుగుచుండ వారలు సాక్షాదశ్వినీ కుమారుల వలె ప్రకాశించుచుండిరి. అట్టి పుత్రులు ధనుర్బాణములను ధరించి తిరుగుచుండుట జూచి పరమసంతోషము నొందుచు రామ వియోగజన్య మయిన దుఃఖమునంతను మరచి పోయెను.

ఆశ్చర్య రామాయణే ఉత్తరకాండే సప్తదశ స్సర్గః సమాప్తః
ఆశ్చర్యరామాయణమున ఉత్తరకాండమున పదునేడవ సర్గము సమాప్తము.



అష్టాదశ స్సర్గః - పదునెనిమిదవ సర్గ

అథ రామో౽వశిష్టం తం హయమేధక్రతుం పునః,
కర్తుం మనో దధే పశ్చా త్సీతాం హైమీ మకారయత్. 1

పిమ్మట నచ్చట శ్రీరామచంద్రమూర్తి మిగిలియున్న నూరవ యశ్వమేధమును జేయదలచి సీత సమీపములో లేనందువలన సీతకు బదులుగ బంగరు సీతను జేయించెను.

నవోత్తరనవత్యేవ క్రతవస్తు పురా కృతాః,
అధునా రామచంద్రేణ చరమః క్రియతే పునః. 2

ఇది వఱకు తొంబదితొమ్మిది యశ్వమేధములనే శ్రీరామచంద్రమూర్తి సీతతో గూడఁజేసెను. ఇప్పుడు మిగిలిన నూరవ యశ్వమేధమును శ్రీరామచంద్రమూర్తి చేయ సమకట్టెను.

యాగశాలాం సుమహతీం సరయ్వా సూత్తరే తటే,
కారయిత్వా వసిష్ఠాద్యై ర్యుక్త స్తత్ర ప్రవిశ్య చ.
సంకల్ప్య విధివద్యాగతురగం తు ముమోచ సః,
తురగస్య తు రక్షాయై శత్రుఘ్నాదీ న్యయోజయత్. 3-4

శ్రీరామచంద్రమూర్తి సరయూనదికి నుత్తరతీరమున విశాలమయిన యాగశాలను నిర్మింపఁజేసి వసిష్ఠాది మహర్షులతో గూడ యాగశాలలోఁ బ్రవేశించి యాగసంకల్పము చేసి యథావిధిగ సవనాశ్వమును వదిలిపెట్టి దానిని రక్షించుటకై శత్రుఘ్నుని నియమించెను.

తే౽పి పుష్పక మారుహ్య తురగేన సమం యయుః,
హనూమత్ప్రముఖై స్సాకం శత్రుఘ్నాద్యా నృపాత్మజాః.
*అహిచ్ఛత్రపురీముఖ్యదేశా న్గత్వా క్రమా ద్ధయః,
పురీం వీరమణేర్నామ్నా జగామ నృపతే స్తతః. 5 - 6

శత్రుఘ్నుడు మొదలగు వారలు సుగ్రీవుడు హనుమంతుడు మొదలగు వానర వీరులను వెంటనిడుకొని పుష్పకవాహనము నెక్కి సవనాశ్వము వెంట బయలుదేరిరి. ఆ సవనాశ్వము *అహిచ్ఛత్రపురము మొదలగు నానాస్థలములకు వెళ్ళి వీరమణియను రాజుయొక్క పురమునకు గ్రమముగ జేరెను.

* సవనాశ్వగమనవృత్తాంత స్త్వేవం వేద్యః-- పుష్కలాఖ్యస్య శత్రుఘ్నస్య చ పార్ష్ణిగ్రాహరూపేణ ప్రేషణాయ రామేణాజ్ఞాకరణం, శత్రుఘ్నస్య ప్రయాణకాలీన శుభశకునదర్శనపూర్వక నిర్గమనం యజ్ఞీ యాశ్వస్య పరిజనై స్సహ నగరా న్నిస్సృత్యాహిచ్ఛత్రపురీం ప్రత్యాగమనం, సుమతి నాఽహిచ్ఛత్రపురీవృత్తాంత కామాక్షీదేవిచరిత్ర వర్ణన పూర్వకం సుమదరాజచరిత్రవర్ణనం, తత్ర సుమదస్య తపః కుర్వత స్తపోభంగా యేంద్రేణ కామాయాజ్ఞాకరణం, రంభయా సహ కామస్య సుమదతపోవనం ప్రత్యాగమనం, సుమదస్య స్వర్యువతిం దృష్ట్వా చింతాకరణం, సుమదస్య కామాక్షీ దేవీ దర్శనం సుమదకృత దేవీస్తుతిః కామాక్షీదేవ్యా సుమదస్య వరప్రదానం సుమదస్య శత్రుఘ్నేన సహ సమాగమః అహిచ్ఛత్రపుర్యాం శత్రుఘ్నస్య ప్రవేశః సుమదేన శత్రుఘ్నస్య సర్వస్వ సమర్పణం, సుమదస్య శత్రుఘ్నేన సహ సంవాదః- అశ్వేనసహ శత్రుఘ్నస్య చ్యవనాశ్రమం ప్రతిగమనం, చ్యవనసుకన్యావృత్తాంతవర్ణనం తత్ర తపః కుర్వత శ్చ్యవనస్య సుకన్యాఖ్యయా మనుకన్యయా శలాకాభిరక్షిచ్ఛేదః, మనునా చ్యవనాయ సుకన్యాదానం, సుకన్యయా స్వపతిశుశ్రూషణం సంతుష్టాభ్యా మశ్వినీకుమారాభ్యాం చ్యవనస్య సురూప కరణం, సుకన్యయాసహ చ్యవనస్య విమానం నిర్మా యానేకవిధభోగానుభవః, శర్యాతియజ్ఞంప్రతి గతయో స్సుకన్యా చ్యవనయో శ్శర్యాతినా సుకన్యాభర్త్సనం, సుకన్యాపతి సురూపత్వవృత్తాంతవర్ణనం, శర్యాతికృతయజ్ఞే అశ్వినీకుమారయో శ్చ్యవనేన శక్రవజ్రస్తంభనపూర్వకం యజ్ఞభాగదానం, శత్రుఘ్నాశ్వస్య చ్యవనాశ్రమంప్రతి గమనం తదాశ్రమస్థ మహర్షి గణకృతరామప్రశంసా, శత్రుఘ్నేన హనూమద్ద్వారా చ్యవనం ప్రత్యయోధ్యాయాం ప్రేషణం రామేణ చ్యవనస్య స్వాగత కరణమ్-----

తత శ్శత్రుఘ్నస్యాశ్వేనసహ వాజీపురం ప్రతిగమనం, వాజీపురనరేశ్వరేణ విమలేన శత్రుఘ్నాయ సర్వస్వసమర్పణం.నీలపర్వతం ప్రతి గమనం నీలపర్వత మాహాత్మ్యప్రసంగే, రత్నగ్రీవేన కదాచి న్నీలగిరిం గత్వా తేన పురుషోత్తమస్తోత్ర కరణం, తస్య స్తోత్రకరణానంతరం కేనచి త్సన్న్యాసివేషేణ సమాగత్యాగామి దినే తస్మై భగవద్దర్శనకథనం, తస్మిన్దినే స్వప్నే రత్నగ్రీవేణ భగవద్దర్శనం అపరేద్యు ర్మధ్యాహ్నే సాక్షాద్భగవద్దర్శనం రత్నగ్రీవేణ భగవత్పూజాపూర్వకం స్తుతికరణమ్.

రత్నగ్రీవాయ. భగవత్ప్రసాదా చ్చతుర్భుజత్వ ప్రాప్తి వైకుంఠలోక ప్రాప్తి వర్ణనం, అశ్వస్య నీల పర్వతసమీప గమనోత్తరం శత్రుఘ్నేన భగవద్దర్శనం, తతో హయస్య సుబాహుపాలితచక్రాంకనగరం ప్రత్యాగమనం, సుబాహు రాజాత్మజేన దమనేనాశ్వబంధనం, ప్రతాపాగ్ర్యదమనయోర్యుద్ధం, దమనకృతప్రతాపాగ్ర్యవధః, తతో దమన పుష్కలయో ర్యుద్ధం, పుష్కలస్య విజయః, దమనపరాజయశ్రవణేన సుబాహో స్సైన్యేనసహ యుద్ధభూమిం ప్రత్యాగమనం, తత్సైన్యాధ్యక్షేణ నిజసైన్యానాం క్రౌంచవ్యూహవిన్యాస కరణం, శత్రుఘ్నంప్రతి సుమతినామ్నా మంత్రిణా సుబాహు రాజస్య బలపరాక్రమకథనం, లక్ష్మీనిధి సుకేత్వో ర్యుద్ధే సుకేతోర్వధః, చిత్రాంగపుష్కలయో ర్యుద్ధే చిత్రాంగపతనం చిత్రాంగపతనా త్సుబాహోః పుత్రశోకః, సుబాహుహనూమతో

ర్యుద్ధం, మూర్చాం గతస్య సుబాహురాజస్య రామభక్తస్య స్వప్నే శ్రీరామదర్శనం. సుబాహుతత్పుత్త్రయోశ్చ స్తుతిః , సుబాహుశత్రుఘ్నసమాగమః సుబాహునా సహాగ్రేఽశ్వస్య నానాదేశేషు ప్రయాణం.

అశ్వసమేధస్య శత్రుఘ్నస్య తేజఃపురంప్రతి గమనం, తత్ర త్వస్య ఋతంభరనృపస్య వృత్తాంతవర్ణనప్రసంగే తస్యాపత్య కామనయా జాబాలింప్రతి ప్రశ్నకరణే జాబాలినా గోపూజావిధి కథన పూర్వకం ఋతుపర్ణసమీపాగమనోపదేశః, తతస్తస్య ఋతుపర్ణేన సమాగమః, అజ్ఞానకృత గోహత్యాదోష శాంతిః కథం భవేన్మమేతి పృష్టేన తేన రామస్మరణేన తత్పాప నివృత్తిర్భవే దితి కథనం, రామనామ నిత్యం స్మరతా తేన సురభ్యాః పూజాకరణేన తుష్టాయా స్తస్యాః పుత్రవరప్రాప్తిః తత్పుత్రే సత్యవతి రాజ్యభారం విన్యస్య పితుః తపసే వన గమనం, తేజః పురాధీశస్య సత్యవత శ్శత్రుఘ్నస్య చ సమాగమః తేన సన్మానకరణం.

తతో విద్యున్మాలిరాక్షసేనాశ్వహరణం, పుష్కలవిద్యున్మాలినో ర్యుద్ధం, పుష్కలేన విద్యున్మాలినోర్వధః తతో రేవా తీరే అరణ్యా కాశ్రమేఽశ్వస్యాగమనం, అరణ్యకో స్వచరిత్ర వర్ణనపూర్వకం స్వస్మై లోమశమహర్షిప్రోక్తసమయ సమేత రామచరితవర్ణనం, తత స్తేనాయోధ్యా మాగత్య రామదర్శనం కృత్వా మహానందేన మస్తకస్ఫోటా న్ముక్తి వర్ణనం తతోఽశ్వస్య వీరమణిపురగమనం.

* సవనాశ్వమెచ్చటెచ్చటికి వెళ్ళినది ఆ వృత్తాంత మీక్రింది విధముగఁ దెలిసికొనదగినది -(ఎట్లన) పుష్కలుడను పేరుగల భరత పుత్త్రుడును, శత్రఘ్నుడును సవనాశ్వము వెంట వెళ్లుటకై శ్రీరామునిచే నాజ్ఞాపితులైరి.శత్రుఘ్నుడు మొదలగు వారలు సవనాశ్వము వెంట బయలుదేరునపుడు శుభశకునములు కూడ గలిగినవి. యాగాశ్వము పరిజనముతో గూడ అయోధ్యాపురమునుండి బయలుదేరి అహిచ్ఛత్రపురమునుఁ బ్రవేశించెను. సుమతియను మంత్రి శత్రుఘ్నున కహిచ్ఛత్రపురవృత్తాంతమును జెప్పు సందర్భమున, ఆపురము నందున్న కామాక్షీ దేవి చరిత్రను గూడ వర్ణించుటలో మహిచ్ఛత్ర పురాధిపతియగు సుమదుడను రాజుయొక్క చరిత్రనుగూడ నివ్విధముగఁ జెప్పెను.

శత్రుఘ్నమహారాజా! సుమదుడను రాజు తపస్సు చేయుచుండ, అతనికి తపోభంగము చేయుటకై యింద్రుడు మన్మథు నాజ్ఞాపింపగా, ఆ మన్మథుడు రంభయను నప్సరను వెంటనిడుకొని సుమదుడు తపస్సు చేయుస్థలమునకు రాగా, మన్మథుని వెంటవచ్చిన రంభను సుమదుడు చూచి తనతపస్సునకు భంగము గలుగునని విచారపడుచుండగా, కామాక్షిదేవి దర్శన మిచ్చుటయు, సుమదుడు బహువిధముల కామాక్షీదేవిని స్తుతించుటయు, నతని స్తోత్రమునకు నంతసించి వరము లిచ్చుటయు జరిగెను. కామాక్షి దేవియొక్క యనుగ్రహమునకు బాత్రుడయిన సుమదుడే యీ పురమున కధిపతియని చెప్పుచుండ సుమదుడు కూడ శ్రీరామసవనాశ్వము తన పురమునకు వచ్చినట్లును శత్రుఘ్నుడు దానివెంట వచ్చినట్లు విని తాను స్వయముగ శత్రుఘ్నుని యొద్దకువచ్చి శత్రుఘ్నుని గౌరవపూర్వకముగఁ దనపురమునకుఁ దీసికొని పోయి తన సర్వస్వమును శత్రుఘ్నునకు సమర్పించుటయు జరిగెను.

పిదప సవనాశ్వము చ్యవనాశ్రమమునకుఁ బోగా, శత్రుఘ్నుడు సుమదునిఁ గూడ వెంటనిడుకొని

తన పరివారముతో చ్యవనాశ్రమమునకు వెళ్ళగా, సుమతి చ్యవనమహర్షి యొక్క ప్రభావము నీ క్రింది విధముగ శత్రుఘ్నునకుఁ దెలిపెను. శత్రుఘ్న మహారాజా! పూర్వ మీ చ్యవనమహర్షి తపస్సు చేయుచుండగా నిమ్మునిపై పుట్టకూడ బయలుదేరెను. ఇట్టి స్థితిలో నొకప్పుడు సుకన్యయను శర్యాతి కన్యక తండ్రితో గూడ వనవిహారార్థమై వచ్చి తన సఖురాండ్రతో నొంటరిగా దిరుగుచుఁ బుట్టలోపల మెరయుచున్న చ్యవనమహర్షి యొక్క నేత్రములను దెలియక పుడకలతో సుకన్యయను రాజపుత్రిక పొడువగా, చ్యవనుని కన్నులు పోయినవి. మఱియు చ్యవనుని నేత్రములు వెంట స్రవించుచున్న రక్తధారను బట్టి పుట్టలోపల నొకముని తపము చేయుచున్నట్లు తెలిసికొని సుకన్య పరితాపము నొంది జరిగిన వృత్తాంతమును దనతండ్రికిఁ జెప్పగా, తండ్రియగు శర్యాతి తన కొమరితయగు సుకన్యను చ్యవనునకు శుశ్రూషచేయుటకై యిచ్చి వివాహము చేసెను. సుకన్య పతిశుశ్రూష చేయుచుండగా, ఆ మెయొక్క భర్తృశుశ్రూషకు మెచ్చి యశ్వినీదేవతలు వచ్చి చ్యవనమహర్షికి నేత్ర దృష్టి నను(గ్రహించి మఱియు చ్యవనమహర్షి దివ్యసుందరవిగ్రహుని గాను, యువకుని గాను కూడ వారలు చేసి తమ తావునకుఁ బోయిరి.

పిమ్మట సుకన్యయొక్క శుశ్రూషకు మెచ్చి దివ్యభోగముల నామెకు గలుగజేయు సంకల్పముతో తన యోగశక్తిచే సంకల్పమాత్రమున నన్నిదిశలకుఁ బోవునట్టి యొక విమానమును నిర్మించి దానిమీదను భార్యయు దాను నెక్కి సకలదేశములఁ దిరుగుచు సకలభోగముల ననుభవించుచు దన మామగారైన శర్యాతి యజ్ఞము చేయుచున్నట్లు తెలిసికొని యచటకు వారలు వెళ్ళిరి. శర్యాతి తన కొమరిత యగు సుకన్య పరపురుషునితో గూడినదని భ్రమించి తన కొమరితను దూషింపగా, సుకన్య తన భర్తయగు చ్యవన మహర్షియే యశ్వినీదేవతల యనుగ్రహముచే నిట్టి దివ్యరూపధరుడయ్యె నని వర్ణించి చెప్పగా శర్యాతి సంతసించెను. పిదప చ్యవనమహర్షి తనకు బూర్వముపకారము చేసిన యశ్వినీదేవతలకు దేవతలతో బాటు హవిర్భాగములను యజ్ఞములలో తన మామగారిచేత నిప్పింప సమకట్టగా, అశ్వినీదేవతలయందున్న ద్వేషముచే దేవేంద్రుడు తన వజ్రాయుధము నెత్తి హవిర్భాగమును గ్రహించుటకు వచ్చిన యశ్వినీ దేవతలను జంపుట కుద్యమింపగా, చ్యవనమహర్షి దేవేంద్రుని బాహువులను గదలకుండ స్తంభింపజేసెను. పిదప దేవేంద్రుడు చ్యవనమహర్షిని బ్రస్తుతించి యశ్వినీ దేవతలకు గూడఁ దమతోబాటు యజ్ఞములలో హవిర్భాగములను గ్రహింప నంగీకారమును తెలియ జేయగా, ఇంద్రుని చ్యవనమహర్షి రక్షించి యశ్వనీదేవతలకు హవిర్భాగముల నిచ్చియు నందఱిచేఁ గొనియాడబడెను. ఇట్లు సుమతి చ్యవన మహర్షి యొక్క ప్రభావమును జెప్పగా శత్రుఘ్నుడు సవనాశ్వము ప్రవేశించిన యా చ్యవనాశ్రమములోనికిఁ బోగా ఆ యాశ్రమవాసు లెల్లరును శ్రీరామచంద్రుని బహువిధముల గొనియాడిరి. శత్రుఘ్నుడు చ్యవనమహర్షిని సందర్శించి యమ్మహర్షిచే గౌరవించబడి చ్యవనమహర్షిని బ్రార్థించి హనుమంతుని ద్వారా శ్రీరాముని యాగశాలకు బంపుటయు శ్రీరామచంద్రమూర్తి చ్యవన మహర్షికి స్వాగత మిచ్చి పూజించుటయు జరిగెను.

పిదప సవనాశ్వ మచటనుండి వాజీపురమునకుఁబోగా, దాని వెంట శత్రుఘ్నుడు తన పరివారముతో నచటకు వెళ్ళెను. శ్రీరాముని సోదరుడగు శత్రుఘ్నుడు సవనాశ్వమువెంట వచ్చినట్లు తెలిసికొని వాజీపురాధిపతియగు విమలుడను రాజు శత్రుఘ్నునకు తన సర్వస్వమును సమర్పించి పూజించెను. పిదప సవనాశ్వము నీలపర్వతమును గూర్చి వెళ్ళెను. శత్రుఘ్నుడుకూడ

పరివారముతో నచటకు వెళ్ళిన పిదప సుమతి యను మంత్రి శత్రుఘ్నునితో నీలగిరి మాహాత్మ్యము నిట్లు చెప్పదొడగెను.

(ఏమన) రత్నగ్రీవు డొకప్పుడీ నీలగిరికి వచ్చి యీ నీలగిరియందున్న పురుషోత్తముని బహువిధముల స్తోత్రము చేసిన యనంతరమొక డెవడో సన్న్యాసివేషముతో రత్నగ్రీవుని యొద్దకు వచ్చి రత్నగ్రీవా! నీకు రేపటిదినమున భగవత్సాక్షాత్కారము గలుగునని చెప్పి వెళ్ళి పోవుటయు. ఆరాత్రియందు స్వప్నములో రత్నగ్రీవునకు మఱుదినమున మధ్యాహ్న సమయమున సాక్షాత్తుగ భగవద్దర్శనము గలుగుటయు. రత్నగ్రీవుడు పురుషోత్తముని బహువిధములఁ బూజించుటయు. రత్నగ్రీవునకు భగవదనుగ్రహమువలన చతుర్భుజములు కలుగుటయుఁ బిదప వైకుంఠప్రాప్తికూడ గలిగెనని నీలగిరియందలి పురుషోత్తమ మాహాత్మ్యమును సుమతి శత్రుఘ్నునకుఁ జెప్పగా. శత్రుఘ్నుడు కూడ నీలగిరిమీదికి వెళ్ళి పురుషోత్తముని సేవించుటయు జరిగెను.

పిదప సవనాశ్వ మచటి నుండి సుబాహువుచేఁ బరిపాలింపఁబడుచున్న చక్రాంకనగరమును గూర్చి రాగా. సుబాహురాజుయొక్క కొమరుడగు దమనుడు సవనాశ్వమును బంధింపగా. శత్రుఘ్నపరివారములోని ప్రతాపాగ్ర్యునకును సవనాశ్వమును బంధించిన సుబాహుపుత్రునకును గొప్ప యుద్ధము జరిగెను. ఆ యుద్ధములో దమనకుడే ప్రతాపాగ్ర్యుని సంహరించెను. పిదప భరతపుత్రు_డగు పుష్కలుడు దమనకునితో యుద్ధముచేసి దమనకుని మూర్ఛితునిగాఁజేసి పడగొట్టి జయమును బొందెను. తన కుమారుడు యుద్ధములోఁబడిపోయెనని విని సుబాహువు తన సైన్యమునంతను వెంటబెట్టుకొని యుద్ధభూమికి వచ్చెను. పిదప నతని సైన్యాధిపతి తన సైన్యముల నన్నిటిని క్రౌంచవ్యూహముగాఁ బన్నుటయు జరిగెను. పిదప శత్రుఘ్నుని మంత్రియగు సుమతి శత్రుఘ్నునితో సుబాహుని పరాక్రమాదులను వర్ణించి చెప్పెను. శత్రుఘ్నుని సైన్యములోని లక్ష్మీనిధికిని సుబాహుసైన్యములోని సుకేతువునకుఁగొంతయుద్ధము జరిగిన పిదప లక్ష్మీనిధిచే సుకేతుడు సంహరింపబడెను. సుబాహు పుత్త్రుడగు చిత్రాంగునకు భరతపుత్త్రుడగు పుష్కలునకును గొప్పయుద్ధము జరిగి పుష్కలునిచే సంహరింపబడగా. సుబాహునకుఁ బుత్త్ర దుఃఖము గలిగినను నతడు యుద్ధమునుండి మరలక హనుమంతునితో యుద్ధము చేసి హనుమంతుని పిడిగ్రుద్దులకు మూర్ఛనొంది పడియున్న రామభక్తుడగు సుబాహునకు స్వప్నములో శ్రీరామచంద్రమూర్తి దర్శన మిచ్చెను. పిదప సుబాహువు తత్పుత్త్రులుగూడ మూర్ఛనుండి విముక్తు లయిరి. సుబాహువు తన స్వామి సవనాశ్వమును బంధించుట పాపమని తలచి వెంటనే తన స్వామి సవనాశ్వమును బంధించుట పాపమని తలచి వెంటనే సవనాశ్వమును దెచ్చి శత్రుఘ్నునకు సమర్పించి గౌరవించెను. పిమ్మట సుబాహునిఁ గూడ వెంటబెట్టుకొని సవనాశ్వము వెంట వెంట నచ్చట నుండి బయలుదేరి తేజఃపురమునకు రాగా. శత్రుఘ్నుడు కూడ పరివారముతో తేజఃపురమునకు వచ్చెను.

సుమతి యను మంత్రి శత్రుఘ్నునకు తేజఃపురములో నున్న ఋతంభరుడనురాజు యొక్క చరిత్ర నీక్రిందివిధముగఁ జెప్పనారంభించెను.

రాజా! ఋతంభరుడను రాజు తనకు సంతానము లేనందున సంతాన కామనచే జాబాలిమునిని సంతానప్రాప్త్యుపాయముల నొకప్పుడు ప్రశ్నింపగా. గోపూజవలన సంతానము

గలుగునని జాబాలి ఋతుంభరరాజునకు జెప్పి ఋతుపర్ణుని యొద్దకు నీవు వెళ్ళినచో నీకతడు సదుపదేశమును జేయునని కూడ చెప్పగా, ఋతుంభరుడు ఋతుపర్ణుని సమీపమునకు వెళ్ళి యిట్లు చెప్పెను. "ఋతుపర్ణుడా! నే నజ్ఞానమువలన గోహత్యాదోషమును జేసితిని. నా పాపమెట్లు పోవు"నని పశ్చాత్తాప పూర్వకముగా ప్రశ్నింపగా, నిత్యము రామనామమును స్మరించుటవలన నీ పాపము తొలగునని చెప్పగా ఆ వ్విధముగనే నిత్యము ఋతంభరుడు రామనామమును స్మరించుచు, జాబాలి చెప్పినట్లుగా పూజను గూడ జేయుటవల్లను సురభి (గోవు) సంతుష్టురాలయి ఋతంభరునకు పుత్త్రుడు గలుగునట్లు వరమిచ్చెను. గోవరప్రసాదముచే ఋతంభరునకు పుత్రోత్పత్తి గలిగెను. ఆ పుత్రునకు సత్యవంతుడని పేరుపెట్టెను. క్రమముగ సత్యవంతుడు పెద్దవాడు కాగా రాజ్యభారమును సత్యవంతునియందుంచి తండ్రి యగు ఋతంభరుడు తపోవనమున కేగెను. ఈ తేజఃపురమునకు ప్రభువు ఋతంభరుని కొడుకగు సత్యవంతుడే యని మంత్రి శత్రుఘ్నునకు జెప్పెను.

పిదప తేజః పురాధిపతియగు సత్యవంతుడు శత్రుఘ్నునియొద్దకు వచ్చి శత్రుఘ్నుని బహువిధముల౽ బూజించెను.

అనంతరము సవనాశ్వ మచ్చటనుండి బయలుదేరి వెళ్ళుచుండగా, విద్యున్మాలి యను రాక్షసుడు సవనాశ్వము నపహరింపగా, భరతపుత్త్రుడగు పుష్కలుడు విద్యున్మాలితో యుద్ధముచేసి వానిని౽ జంపి యశ్వమును మరలించెను. పిమ్మట సవనాశ్వము అరణ్యకుడను మహర్షియొక్క యాశ్రమమునకు౽ బోగా, శత్రుఘ్నుడు పరివారముతోగూడ అరణ్యకుని యాశ్రమమునకు వెళ్లి యమ్మునిని సందర్శింపగా, అరణ్యకుడు లోమశమహర్షి తనకుజెప్పిన సమయము వచ్చిన దని తన చరిత్రను శత్రుఘ్నునితో జెప్పి యచ్చట నుండి యయోధ్యాపురమునకు అరణ్యముని వచ్చి శ్రీరామునిసందర్శించి శ్రీరామసందర్శనమువలన గలిగిన మహానందముచేతనే యమ్మునికపాలమోక్షము గలిగి వెంటనే ముక్తినొందెను.

పిదప సవనాశ్వము అరణ్యకాశ్రమమునుండి బయలుదేరి వీరమణి పురమునకు వెళ్ళెను.

ఆశ్చర్యరామాయణే ఉత్తరకాండే అష్టాదశ స్సర్గ సమాప్తః.

ఆశ్చర్య రామాయణమున ఉత్తరకాండమున పదునెనిమిదవ సర్గము సమాప్తము.



ఏకోనవింశస్సర్గః - పందొమ్మిదవ సర్గ

నినదత్సు మృదంగేషు వీణానాదేషు సర్వతః,
ముక్తో వాహో గతో దేవపురం దేవవినిర్మితమ్. 1

సమస్త వాద్యఘోషములతో నారణ్యకాశ్రమమునుండి బయలుదేరిన సవనాశ్వము క్రమముగా దేవతలచే నిర్మింపబడిన దేవపురమునకు జేరెను.

తత్ర వీరమణి రాజా ధార్మికే ష్వగ్రణీ ర్మహాన్,
రాజ్యం కరోతి విపులం సర్వభోగసమన్వితః. 2

ఆ దేవపురమునందు వీరమణి యనురాజు రాజ్యపాలనము చేయుచుండెను. ఆ రాజు ధార్మికుడును సర్వభోగముల ననుభవించువాడునై యుండెను.

తస్య పుత్రో మహాశూరో నామ్నా రుక్మాంగదో బలీ,
వనితాభిర్గతో దివ్య ముద్యానం క్రీడితుం పునః. 3

ఆ వీరమణి యను రాజునకు రుక్మాంగదుడను నొక కుమారు డుండెను. అతడు మహాబలశాలి. ఆ రుక్మాంగదుడు తన భార్యలతోగూడ నుద్యానవనమున విహరించుటకు బోయెను.

తదానీం తద్వనదేశం తు జగామ తురగోఽపి సః,
నిరీక్ష్య తురగం తస్య ముఖపత్రం సమీక్ష్య చ,
జగ్రాహ హయ మేకేన కరపద్మేన లీలయా. 4 ½

ఆ సమయముననే సవనాశ్వముకూడా రుక్మాంగదుడు వెళ్ళిన యుద్యానవనమునకుఁ బోగా అశ్వముయొక్క ముఖమునందుఁ గట్టబడిన పట్టమును జూచి తద్వర్ణమాలను చదివియు నవలీలగా నొకచేతితో సవనాశ్వమును తీసికొని వెళ్ళెను.

పిత్రే స కథయామాస హయం నీతం రఘోఃపతేః,
వాజిమేధాయ నిర్ముక్తం స్వచ్ఛందగతి మద్భుతమ్.
తచ్ఛ్రుత్వా శంకరః ప్రాహ తతో వీరమణిం వచః,
రాజ న్పుత్రేణ భవతః కృతం కర్మ మహాద్భుతమ్.
యో జహార మహావాహం రామచంద్రస్య ధీమతః,
అద్య యుద్ధం మహద్భాతి సురాసురవిమోహనమ్.
తథాఽపి భవతః కేన గృహ్యతేఽశ్వో మమావితుః,
శ్రుత్వా తద్వచనం రాజా జహర్ష సచివైస్సహ. 5 - 8½

పిమ్మట రుక్మాంగదుడు తన తండ్రి యగు వీరమణికిఁ దాను సవనాశ్వమును బట్టి తీసికొనివచ్చిన సంగతినిఁ జెప్పెను. ఆ వీరమణియొక్క పురమునకు గావలివాడుగా నున్న శంకరుడు వీరమణితో నిట్లు చెప్పెను. వీరమణీ! నీ కొడుకు తీసికొనివచ్చిన సవనాశ్వము శ్రీరామచంద్రమూర్తిది. కావున దేవదానవులను మోహింపజేయు గొప్పయుద్ధము మీకును వారలకును జరుగబోవునని తోచుచున్నది. అయినను రక్షకుడను నేనుండగా నెవ్వడు సవనాశ్వమును దిరిగిదీసికొని వెళ్ళగలడు? ఇట్లు శంకరుడు చెప్పగా విని వీరమణి సంతోషించెను.

శత్రుఘ్న స్సైన్యసహిత స్సమే త్యాథో తురంగమమ్,
ధృతం కేనాపి తం శ్రుత్వా శత్రుఘ్నః ప్రాహ మంత్రిణమ్.
కోఽత్ర రాజా నివసతి కథం వాహస్య సంగమః,
కియద్బలం భూమిపతే ర్యేన మేఽద్య ధృతో హయః. 9-10½

పిదప శత్రుఘ్నుడు సైన్యసమేతుడయి వచ్చి సవనాశ్వము నెవ్వడో పట్టుకొనినట్లు విని తనమంత్రి యగు సుమతితో నిట్లు పలికెను - సుమతీ! యచ్చటనున్న రాజెవడు? మనకు సవనాశ్వము తిరిగి యెట్లు లభించును? ఇచ్చట నిపుడు సవనాశ్వమును బట్టుకొనిన రాజుయొక్క బల మెట్టిది? దీని నంతయు నాకు జెప్పుమని శత్రుఘ్నుడు మంత్రి నడిగెను.

నిశమ్య వచనం తస్య సచివః ప్రాహ తం నృపమ్,
రాజ న్దేవపురం హ్యేత ద్దేవేనైవ వినిర్మితమ్.
అస్మి న్వీరమణీ రాజా మహాశూరోఽస్తి భూపతే,
చంద్రచూడ స్సభక్తస్య రక్షణార్థ మిహ స్థితః. 11- 12½

శత్రుఘ్నుని వచనములు విని సుమతి శత్రుఘ్నునితో నిట్లు చెప్పెను. రాజా! యీ దేవపురము దేవతలచే నిర్మింపబడినది. ఈ దేవపురము నందు వీరమణియను రాజున్నాడు. అతడు మహాశూరుడు, శివభక్తుడునై యున్నాడు. తన భక్తుడైన వీరమణియొక్క రక్షణకై పరమేశ్వరు డిచటఁ గావలియున్నాడు.

ఏతస్మి న్నంతరే తత్ర దేవర్షి స్సముపాగతః,
శత్రుఘ్నే నార్చిత స్సమ్య క్ప్రాహైవం వచనం నృపమ్.
అత్ర యుద్ధం మహ త్తే உద్య భవిష్యతి సుదారుణమ్,
జయ స్తే భవితా కృచ్ఛ్రా త్తవ శత్రుఘ్నభూపతే.
ఇత్యుక్త్వా உంతర్దధే విప్రో నభసి స్థితవాం స్తతః,
యుద్ధం సుదారుణం ద్రక్ష్య న్దేవదానవయోరివ,
రాజా వీరమణి స్సైన్యసహితో உగా ద్రణాంగణమ్. 13-16

ఇట్లు సుమతి శత్రుఘ్నునితో చెప్పుచున్న సమయమునకు నారదు డచటకు రాగా, శత్రుఘ్నునిచే పూజితుడై దేవర్షి యిట్లు బలికెను. శత్రుఘ్నా! నీ కిచ్చట దారుణయుద్ధము జరుగగలదు. కాని తుదకు కష్టముమీదను నీకే జయము కలుగును - అని జెప్పి నారదు డంతర్ధానము నొందెను. దేవ దానవుల యుద్ధమువంటి జరుగబోవు యుద్ధమును జూడదలచిన నారదుడు గగనముననే యుండెను. పిదప వీరమణి సైన్యసమేతు డయి రణాంగణమునకు వచ్చెను.

యుద్ధాయ తే సుసన్నద్ధా శ్శత్రుఘ్నస్య మహాబలాః,
యయు ర్వీరమణే స్సైన్యమధ్యే శౌర్యసమన్వితాః. 17

ఆ సైన్యమును జూచి శత్రుఘ్నుని సైనికులు యుద్ధసన్నద్ధులై వీరమణి సైన్య మధ్యమునకు వెళ్ళిరి.

రాజపుత్ర స్స్వసదృశం బలేన యశసా శ్రియా,
ఆహ్వాయామాస శత్రుఘ్నం భారతిం పుష్కలం బలీ. 18

వీరమణి కుమారుడయిన రుక్మాంగదుడు వయస్సులోను బలములోను యశస్సులోను సంపదలోను తనతో సమానుడగు భరతపుత్రుడగు పుష్కలుని యుద్ధమునకుఁ బిలిచెను.

ఉభౌ సమరసంరబ్ధా వుభావపి జయేషిణౌ,
అకరో త్పుష్కలో వీరో విరథం రాజపుత్త్రకమ్.
చతుర్భి శ్చతురో వాహా న్ద్వాభ్యాం సూత మపాతయత్,
సోఽపి మూర్ఛాంగతో బాణైః పపాత భువి తాడితః. 19 - 20

పిదప పుష్కలుడు రుక్మాంగదుడు నిరువురును, యుద్ధమునకై తారసిల్లిరి. ఆ యిరువురును జయకాములై యుండిరి. ఇట్లు పరస్పరము యుద్ధము చేయుచుండిరి.పుష్కలుడు కొంతసేపటికి రుక్మాంగదుని విరథునిగాఁ జేసి నాలుగు బాణములచే నాలుగు గుఱ్ఱములను బడగొట్టి రెండు బాణములచే సూతునిఁ బడవేసి రుక్మాంగదునికూడ మూర్ఛితుడై పడిపోవునట్లు చేసెను.

తస్మి న్నిపతితే భూమౌ హాహాకారో మహానభూత్,
తదా పుత్త్రస్య వై మూర్ఛాం దృష్ట్వా వీరమణి ర్నృపః.
ప్రాయా త్సమరమధ్యస్థం పుష్కలం కోపపూరితః,
సమాలక్ష్య కపీంద్రోఽపి హనూమాం స్త మధావత.
పుష్కల స్తం హనూమంతం ప్రాహైవం సస్మితం తతః,
కథం త్వం సమరే యోద్ధు మాగతోఽసి మహాకపే,
ఇత్యుక్తః ప్రాహ హనుమా న్పుష్కలంప్రతి సద్వచః. 21-23½

రుక్మాంగదుడు భూమి మీద పడినతోడనే హాహాకారము బయలుదేరెను -తన పుత్త్రుడు మూర్ఛ నొందినట్లు వీరమణి తెలిసికొని మహాకోపముతో పుష్కలుని మీదకు యుద్ధమునకై దుముకగా, హనుమంతుడు చూచి పుష్కలునికి సహాయముగా తాను బరుగిడెను. పిదప పుష్కలునకు సహాయము వచ్చిన హనుమంతునిఁ జూచి మందహాసముతో నిటులఁ బలికెను. హనుమంతా! నీవేల ఇచటకు యుద్ధమునకై వచ్చితివి? అని యడుగగా, హనుమంతుడు పుష్కలునితో నిట్లు పలికెను.

త్వం బాల స్థ్సవిరో భూప స్సర్వశస్త్రాస్త్రవిత్తమః,
అనేకే విజితా స్సంఖ్యే వీరా శ్శౌర్యసుశోభినః,
పార్శ్వరక్షాకరోఽహం స్యాం యద్వా యోత్స్యామ్యహం నృప! 24 - 25

పుష్కలుడా! నీవు చిన్నవాడవు. నీమీదికి యుద్ధము చేయుటకై వచ్చిన వీరమణి పెద్దవాడును, సకల శస్త్రాస్త్ర విదుడునై యున్నాడు. అనేకులయిన మహాశూరులు జయింపబడిరి. నీకు పార్శ్వరక్షణము నైనను జేయుదును లేక నేనుగూడ యుద్ధము నైనను జేయుదు ననియెను.

తతో వీరమణిః ప్రాహ పుష్కలం పుష్కరేక్షణమ్,
బాల! మాయా హి మాం క్రుద్ధం సంగ్రామే చండకోపనమ్. 26

పిదప వీరమణి పుష్కలునితో నిటుల బలికెను. ఓరీ బాలకా! మహాకోపముతో నున్న నాతో యుద్ధము చేయుటకై నీవు రాకుము.

గచ్ఛ ప్రాణపరిప్సాయై మా యుద్ధం కురుతా న్మయా,
చుకోప తద్వచ శ్రుత్వా భారతిస్తు త్రిభి శ్శరైః.
వివ్యాధ ఫాలే భూపాలం బాలః పుష్కలసంజ్ఞికః,
క్రుద్ధస్స న్నవభి ర్బాణైర్హృదయే పుష్కలం తతః.
వివ్యాధ తై స్సువ్యథితో రామం స్మృత్వా హృదా తదా,
బాణం ముమోచ రాజన్యే తేన మూర్ఛాంగతో నృపః.
నిరీక్ష్య పతితం భూమౌ భ్రాతరం తు మహామతిమ్,
వీరసింహ స్సమాయాతో యోద్ధుం తత్ర మహాబలః. 27-30

ఓరీ! పో పొమ్ము. ప్రాణములను దక్కించుకొనుము. నాతో మాత్రము యుద్ధమునకై సమకట్టకుము- అని యిట్లు వీరమణి పలుకగా, విని పుష్కలుడు మహాకోపము కలవాడై మూడు బాణములచే వీరమణి ఫాలభాగమున కొట్టగా, వీరమణి యాగ్రహము కలవాడై తొమ్మిది బాణములతో పుష్కలుని హృదయమునఁ గొట్టగా ఆ బాణఘాతముచే బాధింపబడియు పుష్కలుడు శ్రీరామచంద్రమూర్తిని మనస్సులో స్మరించి యొక దివ్యబాణము నెక్కు పెట్టి వీరమణినిఁ గొట్టగా ఆ బాణఘాతముచే వీరమణి మూర్ఛితుడై పడిపోగా, తన యన్న యగు వీరమణి మూర్ఛితుడై పడిపోవుటను జూచి తమ్ముడు వీరసింహుడు పుష్కలునిమీదికి యుద్ధమునకై వచ్చెను.

నిరీక్ష్య తం మహాకోపా న్ముష్టినా మరుత స్సుతః,
తాడయామాస తేనైవ పపాత భువి సోఽప్యరమ్,
పతితం తం సమాలోక్య పితృవ్యం సశుభాంగదః.

రుక్మాంగదోఽపి సంమూర్ఛాం త్యక్త్వాగా ద్రణమండలమ్,
పుష్కలేన శరై ర్విద్ధో మూర్ఛాం ప్రాప నృపాత్మజః. 31 - 32 ½

ఆ వీరసింహునిఁ జూచి హనుమంతుడు మహాకోపముతో పరుగిడుచు వచ్చి తన పిడికిలితో నొక్క పోటు పొడువగా, ఆ పిడికిలిపోటుతోనే వీరమణి తమ్ముడుకూడ మూర్ఛిల్లి పడిపోయెను.

మూర్ఛితా న్స్వజనా న్దృష్ట్వా భక్తార్తిఘ్నో మహేశ్వరః,
సగణ స్సపరీవారః కంపయ న్పృథివీం తతః,
సమాగతో వచః ప్రాహ శత్రుఘ్నం క్రోధపూరితః. 33 - 34

తన భక్తుడైన వీరమణి మొదలగువార లందఱును మూర్ఛితులు కాగా భక్తరక్షామణియగు శంకరుడు తప ప్రమథ గణములతో గూడ బయలుదేరి భూమినిఁ గంపింపఁజేయుచు యుద్ధభూమికి వచ్చిన వాడై మహాకోపముతో శత్రుఘ్నునితో నిటుల పలికెను.

అద్య క్వాస్తి పరో వీరః పుష్కలః పరమాస్త్రవిత్,
తం హత్వా సుఖ మాప్స్యామి సమరే భక్తపీడనమ్. 35

శత్రుఘ్నా! పరమాస్త్రవిదుడును శూరుడును నగు పుష్కలు డిపుడెక్కడుండునో నాకు జెప్పుము. యుద్ధములో నాభక్తులను బాధించిన యా పుష్కలుని జంపిన గాని నాకు సౌఖ్య ముండదు, నా కోపముకూడ శాంతింపదని పలికెను.

ఇత్యుక్త్వా వీరభద్రం తు ప్రేషయామాస పుష్కలమ్,
నందినం ప్రేషయామాస హనూమంతం మహాబలమ్.
కుశధ్వజం ప్రచండం తు భృంగిణం చ సుబాహుకమ్,
సుమదం చండనామానం గణం స్వీయం సమాదిశత్. 36 - 37

ఇట్లు శత్రుఘ్నునితోఁ బలికి పిదప వీరభద్రుని బుష్కలుని మీదకు యుద్ధమునకు బంపెను. నందీశ్వరుని హనుమంతుని మీదికిని, కుశధ్వజుని మీదకు ప్రచండుని, సుబాహువుమీదికి భృంగిని, సుమదుని మీదకు చండుని యుద్ధమునకై ప్రేరేపించి పంపెను.

వీరభద్రో బాహుయుద్ధం పుష్కలేన చకార సః,
అన్యోన్యం ముష్టిభిర్ఘ్నంతౌ వూరుభి ర్జానుభిస్తథా.
పరస్పరవధోద్యుక్తౌ పరస్పరజయైషిణౌ,
ఏవం చతుర్దిన మభూ ద్రాత్రిందివ మహీశయోః.
త్రిశూలేన చకర్తాథ శిరో జ్వలితకుండలమ్,
జగర్జ పుష్కలం హత్వా వీరభద్రో మహాబలః. 38 - 40

ఇట్లు శంకరునిచే ప్రేరేపింపబడి పుష్కలునితో యుద్ధము చేయుచుండెను. వార లిరువురును శస్త్రాస్త్రములతో యుద్ధము చేయుటయే గాక, బాహుయుద్ధము, ముష్టియుద్ధమును చేయుచుండిరి. పరస్పరము పిడికిళ్ళతో పొడుచుకొనుచుండిరి. మోకాళ్ళతో బొడుచుకొనుచుండిరి. ఒకరినొకరు జయింప నిచ్ఛగలవారయి యొకరినొకరు చంప నుద్యుక్తులయి రాత్రియని పగలని లేక నాలుగు దినములు వారలిరువురును ఘోరయుద్ధము చేసిరి. తుదకు వీరభద్రుడు త్రిశూలముతో కుండలములచే విరాజిల్లుచుండిన పుష్కలుని శిరమును ఛేదించి యిట్లు పుష్కలునిఁ జంపి గొప్పగ జయనాదమును జేసెను.

శ్రుత్వా తద్వ్యథితం ప్రాహ శత్రుఘ్నం వీక్ష్య శంకరః,
రే శత్రుఘ్న! రణే శోకం మాకృథా స్సుమహాబల! 41

ఇట్లు వీరభద్రునిచే పుష్కలుడు సంహరింపబడెనని శంకరుడు విని శత్రుఘ్నునితో నిట్లు పలికెను. ఓరీ శత్రుఘ్నుడా! మహాబలిశాలి యగు పుష్కలుని మరణమునకై నీవు దుఃఖింపకుము.

ధన్యో వీరః పుష్కలాఖ్యో యశ్చూరో దినపంచకమ్,
యుయుధే వీరభద్రేణ మహాప్రలయకారిణా.
యేన క్షణా ద్వినిహతో దక్షో మదవమానకృత్,
తస్మాద్యుధ్యస్వ రాజేంద్ర! శోకం త్యక్త్వా మహాబల. 42 - 43

ఏ మహాశూరుడు మహాప్రళయకారి యగు వీరభద్రునితో నైదుదినములు ఘోరముగ యుద్ధము చేసెనో, ఏ మహాశూరుడు మిక్కిలి సమర్థుడును నాభక్తుడు నగు వీరమణిని క్షణములోఁ బడఁగొట్టి సా కవమానమును గలుగజేసెనో ఆ మహాశూరుడగు పుష్కలుడు ధన్యాత్ముడు. అందువలన అతనికొరకై విచారపడక యుద్ధమునకై బయలుదేరు మనియెను.

శోకం సంత్యజ్య శత్రుఘ్నో తతః క్రోధం సమాశ్రితః,
అత్రసజ్యధనుర్బాణైః ప్రాహర త్స మహేశ్వరమ్.
శంకరస్యాపి నారాచా నైకే నభసి సంస్థితాః,
తద్బాణయుద్ధాం సంవీక్ష్య ప్రళయం మేనిరే సురాః.
ఏవ మేకాదశాహాని యుద్ధం వృత్తం పరస్పరమ్,
తతో విచార్య సహసా శరం తు జ్వలనోపమమ్.
నిచఖాన మహాదేవ శ్శత్రుఘ్నం ప్రతి దారుణమ్,
తేన బాణేన శత్రుఘ్నో మూర్ఛితో న్యపత ద్భువి. 44-47

పిమ్మట శత్రుఘ్నుడు దుఃఖమును విడిచి క్రోధము గల వాడయి ధనువు నెక్కుపెట్టి శరపరంపరలను బ్రయోగించి మహేశ్వరుని గొట్టుచుండెను. శంకరుడుగూడ బాణవర్షమును గురిపించు చుండ గగన మంతయు శరమయముగా నుండెను. అప్పుడు చూచుటకు వచ్చి గగనమందు విమానముల మీదనున్న దేవత లందఱును, ఆ బాణయుద్ధమును జూచి ప్రళయము కలుగునేమో యని తలచు చుండిరి. ఇవ్విధముగ శత్రుఘ్నుడును, మహేశ్వరుడును పదునొకండు దినములు ఘోరయుద్ధములు చేసిరి. పిదప శంకరుడు మహాదారుణ మయిన యాగ్నేయాస్త్రమును శత్రుఘ్నుని మీదను బ్రయోగింపగా, ఆ బాణముచేతను శత్రుఘ్నుడు మూర్ఛనొంది పడిపోయెను.

శత్రుఘ్నం పతితం వీక్ష్య యోద్ధుం మారుతనందనః,
సమాగత్యాబ్రవీ ద్దేవం శంకరం లోకశంకరమ్. 48

శత్రఘ్నుడు యుద్ధములోఁ బడిపోగాఁ జూచి హనుమంతుడు వచ్చి లోకశంకరుడగు (లోకమునకు సుఖ మొనగూర్చు) శంకరునితో నిటుల బలికెను.

మయా పురా శ్రుతం దేవఋషిభి ర్బహుధోదితమ్,
రఘునాథపదస్మారీ నిత్యం రుద్రః పినాకభృత్,
తత్సర్వంతు మృషా జాతం శత్రుఘ్నం ప్రతి యుధ్యతః. 49½

ఓ శంకరా! నీవు రామపాదారవిందముల నెల్లపుడు స్మరించు వాడవని (రామభక్తుడవని)' దేవతలు ఋషులు బహువిధముల గొనియాడుచుండ నేను వింటిని. నీ విటుల రామానుజు డగు శత్రుఘ్నునితో యుద్ధము చేసి యతనిని బడగొట్టుటవలన నేను వినిన దంతయు నన్పత మయ్యెను.

ఇత్యుక్తవంతం ప్లవంగం ప్రోవాచ స మహేశ్వరః,
ధన్యోఽసి వీరవర్య త్వం భవా న్వదతి నో మృషా,
యథాకథంచి ద్రక్ష్యోఽసౌ స్వాత్మా భక్త ఇతి స్మృతః. 50 - 51

ఇట్లు పలుకుచున్న హనుమంతునితో మహేశ్వరు డిట్లు పలికెను. హనుమంతా! నీవు రామభక్తుడ వగుట కడు ధన్యాత్ముడవు. నీ విపుడు పలికిన దంతయు యథార్థము. కాని యొక సంగతిని చెప్పెదను, వినుము. భక్తుడు నా యాత్మయే కాన నాత్మభూతుడగు భక్తు నెవ్విధముగ నైనను రక్షింపవలసిన భారము నా యందున్నది. (అందువలన భక్తుని నిమిత్తము శత్రుఘ్నునితో బోరాడవలసి వచ్చెనని భావము.)

ఏవం వదతి చండీశే హనూమా న్కుపితో భృశమ్,
శిలా మాదాయ మహతీం తాడయామాస తద్రథమ్.
శిలయా తాడిత స్సద్య స్తద్రథ శ్శకలీకృతః,
ససూత స్సహయః కేతుపతాకాభి స్సమన్వితః. 52 - 53

ఇట్లు శంకరుడు చెప్పగా హనుమంతుడు కోపగించిన వాడయి పెద్ద బండను దీసికొనివచ్చి చండీశ్వరుని రథముమీదను బడవేయగా, పెద్దశిలచేఁ గొట్టబడి చండీశ్వరుని రథమంతయు నుగ్గునుగ్గయ్యెను. ఇంతియే కాక రథసారథియు గుఱ్ఱములు ధ్వజములు మొదలగున వన్నియు శకలము లయ్యెను.

నభస్థా స్సర్వా దేవతా స్సర్వాః ప్రశశంసుః కపీశ్వరమ్,
వృషస్థితం భూతపతిం హనూమా న్కుపితో భృశమ్.
శిలా ముత్పాట్య తరసా ప్రాహన ద్ధృదయే తదా,
తదాహతో భూతపతి శ్శూలం తస్మి న్ప్రముక్తవాన్.
హస్తే గృహీత్వా సామీరి ర్బభంజ తిలశస్తు తత్,
కుపితో వ్యదధా ద్ఘోరం ముసలం కరయుగ్మకే.
ముసలం వీక్ష్య నిర్ముక్తం శివేన కుపితేన వై,
కీశ స్తం ద్వంచయామాస మహావేగా ద్ధరిం స్మరన్. 54 - 57

గగనమునందుఁ జూచుచున్న దేవత లందఱును హనుమంతుని బహువిధములఁ గొనియాడిరి. ఇదియునుగాక హనుమంతుడు పెద్దబండను దెచ్చి దానితో వృషభవాహనారూఢుడగు మహేశ్వరుని హృదయమునకుఁ దగులునట్లు గొట్టగా, ఆ దెబ్బకుఁ దాళజాలలేక కోపముతో శంకరుడు తన

త్రిశూలమును హనుమంతుని మీదఁ బ్రయోగింపగా, హనుమంతుడు తన పైకి వచ్చుచున్న త్రిశూలమును జేతులతోఁ బట్టుకొని ముక్కలుచేసి వైచెను. శంకరుడు మఱింత యాగ్రహము గలవాడై ముసలాయుధమును హనుమంతుని మీదను విడువగా, శంకరునిచేఁ బ్రయోగింపబడిన ముసలాయుధము తనపైకి వచ్చుచుండ, హనుమంతుడు శ్రీరామచంద్రుని మనసా స్మరించుచు దానిని నవలీలగా బట్టుకొని వంచివేసెను.

లాంగూలేన సంవేష్ట్య తాడయామాస భూతపమ్,
క్షణే క్షణే ప్రహారేణ శివో విహ్వలతాం గతః.
జగాద ప్లవగాధీశం తుష్టోఽహం విక్రమస్య తే,
తస్మాద్దాస్యామి తే నూనం వరం వరయ సువ్రత,
ఇత్యుక్తః ప్రార్థయామాస మారుతి స్తం వరం పునః. **58 - 59 ½**

పిమ్మట హనుమంతుడు మహేశ్వరునిఁ దనవాలముతో జుట్టి నేలమీదను వరుసవరుసగా గొట్టుచుండగా, ఆ దెబ్బలకు బరమేశ్వరుడు పరవశుడయి హనుమంతునితో నిటులఁ బలికెను. ఓ హనుమంతా! నీపరాక్రమమునకు నేను సంతసించితిని. నీకు వరము నిచ్చెదను, గోరుకొను మనియెను. ఇట్లు చెప్పుట తోడనే హనుమంతు డొక వరమును గోరెను.

యావ దింద్రగణం జిత్వా నయామి ద్రోణపర్వతమ్,
తావ దేతే హతా రక్ష్యా భూతేభ్యో భవతా విభో.
తచ్ఛ్రుత్వా గిరిశః ప్రాహ మృతాన్రక్షా మ్యహం వ్రజ,
ఇత్యుక్తః పావని ర్ద్రోణం జగామ క్షణమాత్రతః. **60 - 61 ½**

మహేశ్వరా! నేను ద్రోణాద్రికి వెళ్ళి యచ్చట గావలియున్న గంధర్వులద్దము వచ్చినను వారలను జయించి ద్రోణపర్వతము నిచ్చ టకు దీసికొని వచ్చి యుద్ధములో మూర్ఛనొంది పడియున్న వారలను బ్రతికించువఱకును, నీయనుచరులగు భూతప్రేత పిశాచాదులు యుద్ధములోఁ బడియున్న, శత్రుఘ్నుడు మొదలగు వారలను భక్షింపకుండగ నీవు కాపాడుచుండుము. ఇదియే నాకుఁ గావలసిన వరమని చెప్పగా, శంకరుడుకూడ నట్లనే మృతులైన వారలను నేను గాపాడు చుండుదునని యభయ మివ్వగా, క్షణమాత్రములో హనుమంతుడు ద్రోణగిరికి వెళ్ళెను.

లాంగూలే తం నిధాయాశు ప్రతస్థే రణమండలమ్ /
కంపమానంతు తం దృష్ట్వా తత్పాలా దేవతాగణాః,
ముంచైత మితి సామీరిం జఘ్ను శ్శస్త్రాస్త్రకోటిభిః. 62 - 63

ఇట్లు హనుమంతుడు ద్రోణగిరికి (సంజీవినీ పర్వతమునకు) వెళ్ళి యచ్చట నున్న యా సంజీవిపర్వతమును దన తోకతో జుట్టి పెల్లగించి తీసికొని రాబోవుచుండ దానిని గాపాడుచున్న దేవతాగణము పర్వతము కదలుచుండఁ జూచి "దీనిని విడువు" మని శాస్త్రాస్త్రములచే హనుమంతుని గొట్ట నారంభించిరి.

కేచి త్పదాహతాః కేచి త్కరేణైవ విమర్దితాః,
లాంగూ లేన హతాః కేచి త్కేచిచ్ఛృంగేణ చాహతాః,
కేచి న్నిపతితా భూమౌ కేచి న్నాశంగతా స్తదా. 64 ½

హనుమంతుడు కోపగించి పర్వతమును విడువకుండగనే రక్షకులగు నా దేవతల కొంధరను దనపాదములతో మర్దించుచుఁ గొందఱను జేతులతోఁ జరచుచుఁ గొందఱను పర్వతశిఖరములతో బాదుచుండఁ గొందఱు భూమిపైఁ బడిరి. కొందఱు నాశము చెందిరి.

కేచి త్పలాయితా స్సర్వం శక్రాయావేదయ ద్ద్రుతమ్,
ఇంద్రో ఽపి నిరగా ద్యోద్ధుం సమీరణసుతేన సః.
బృహస్పతి ర్నివార్యాహ మఘోనం ప్రతి సద్వచః,
నాయం వర్షశతై ర్జేయో భవతా మరుత స్సుతః. 65 - 66½

కొందఱు పాఱిపోయి తమ ప్రభువగు నింద్రునితోఁ జెప్పిరి, ఇంద్రుడు వెంటనే హనుమంతునితో యుద్ధమునకై బయలుదేరగా, మహేంద్రా! నీ వాలోచనము లేకుండగ హనుమంతుని మీదికి యుద్ధమునకై దూకుచుంటివి కాని యతనితో నూఱుసంవత్సరములు నీవు యుద్ధము చేసినను నతనిని నీవు జయింపలేవు. ఇది నిజము.

శక్ర స్తం ప్రేషయామాస గురుం తన్నికటం ప్రతి,
సమేత్య మరుతస్సూనుం ప్రాహైవం తం శనై ర్గురుః.
అజానద్భిః కృతం కర్మ దేవై స్తవ పరాక్రమమ్,
మృతసంజీవినీం తుభ్యం విశల్యకరణీం తథా,
సంధానకరణీం చాపి దాపయిష్యా మ్యహం పునః. 67 - 69

ఇట్లు తన గురువు చెప్పగా జేయునది లేక యింద్రుడు బృహస్పతినే హనుమంతుని కడకు శాంతి వాక్యములు చెప్పి రమ్మని పంపగా, బృహస్పతి హనుమంతుని యొద్దకు వెళ్ళి యిట్లు పలికెను. హనుమంతా! నీ పరాక్రమము తెలియక దేవతలు నీతోఁ గలహము పెట్టుకొనిరి. నీకుఁ గావలసిన సంజీవికరణి,సంధానకరణి, విశల్యకరణి మొదలగు నోషధులను నేను నీ కిప్పించెదను.

ఆదాయ తా ద్రుతం గచ్ఛ యాభి ర్జీవంతి తే మృతాః,
ఇత్యుక్త్వా దాపయిత్వాథ సాంత్వయిత్వా బృహస్పతిః,
సమాగత్య మహేంద్రాయ సర్వం తస్మై న్యవేదయత్. 70½

హనుమంతా! యే యోషధులచే మృతు లయిన వారలు జీవించెదరో ఆ యోషధులను మాత్రము తీసికొని వెళ్ళుమని చెప్పి యా సంజీవిని మొదలగు నోషధులను హనుమంతున కిప్పించి హనుమంతుని శాంతింపజేసి బృహస్పతి యచట నుండి వెళ్ళి దేవేంద్రునకు జరిగిన సమాచారము నంతయుఁ జెప్పెను.

హనూమా నోషధీ ర్నీత్వా జీవయామాస తాన్మృతాన్,
మూర్ఛితా న్పతితా నంగవికలాంశ్చాపి తత్క్షణే. 71½

హనుమంతుడు పిమ్మట నోషధులను దీసికొని వచ్చి యుద్ధములో మృతులయిన వారల నందఱను బ్రతికించుటయే గాక మూర్ఛితులను వికలాంగులను గూడ స్వస్థచిత్తులనుగా జేయగలిగెను.

శత్రుఘ్నః పుష్కలాద్యాశ్చ తత స్సుప్తోత్థితా యథా,
సముత్థాయ రణోద్యుక్తా శ్శంకరం పర్యవేష్టయన్.
అస్త్రప్రత్యస్త్ర సంఘాతై స్తాడనప్రతితాడనైః,
అన్యోన్యం సమరే జఘ్ను స్సమరే రణకోవిదాః. 72 - 73½

పిదప శత్రుఘ్నుడు మొదలగు వారలందఱును నిద్రనుండి లేచిన వారలవలె దిగ్గునలేచి యుద్ధోద్యుక్తులయి శంకరుని నలువైపులఁ జుట్టడించిరి. రణకోవిదులగు రెండు పక్షముల వారును నస్త్రప్రత్యస్త్రముల చేతను, తాడన ప్రతితాడనముల చేతను (వీరలను వారలు వీరు వారలను బరస్పరము కొట్టుకొనుటచే) పరస్పరము యుద్ధములో కొట్టుకొనుచుండిరి.

శంకరేణ సమం యుధ్యచ్ఛత్రుఘ్నో బహుభి శ్శరైః,
శివేన తాడితః ప్రాప్య ఖేదం సస్మార రాఘవమ్.
అనేకే దుఃఖపాథోధిం తీర్ణా రామ! తవాఖ్యయా,
మా మ ప్యుద్ధర దుఃఖస్థం రామ రామ కృపానిధే. 74 - 75½

శత్రుఘ్నుడు శంకరునితో యుద్ధము చేయుచుండెను. ఆ యుద్ధములో శంకరుడు బలిష్ఠమైన శరాఘాతముచే శత్రుఘ్నుని నొప్పింపగా శత్రుఘ్నుడధైర్యము నొంది శ్రీరామచంద్రమూర్తిని స్మరించెను. ఏమన రామచంద్రా! నీ నామస్మరణ మాత్రముననే యనేకులు దుఃఖసముద్రమును దాటగల్గిరి. రామా! రామా! కృపానిధీ! కష్టదశలో నున్న నన్ను గూడ నుద్ధరింపు మని శ్రీరాముని ధ్యానించెను.

ఇత్థం వక్తి యదా తావ ద్వీక్షితో రణమండలే,
నీలోత్పలదళశ్యామో రామో రాజీవలోచనః,
మృగశృంగం కటే ధృత్వా దీక్షితం వపురుద్వహన్. 76-77

ఇట్లెప్పుడు శత్రఘ్నుడు శ్రీరామచంద్రుని బైవిధముగా ధ్యానించెనో పద్మపత్రముల వలె విశాల నేత్రములు కలిగి లేడికొమ్మును మొలయందు ధరించి యాగదీక్షలో నున్న శరీరమును ధరించియున్న శ్రీరామచంద్రమూర్తి యుద్ధములో నప్పటికప్పుడు ప్రత్యక్ష మయ్యెను.

ఆగతం వీక్ష్య తం రామం శత్రుఘ్నః ప్రణతార్తిహరమ్,
భ్రాతరం సకలా ద్దుఃఖా న్ముక్తో ఒభూ త్సద్యఏవ సః. 78

భక్తుల దుఃఖమును దొలగించు శ్రీరామచంద్రమూర్తి యిటు రణరంగమునఁ బ్రత్యక్షము కాగా, శత్రుఘ్నుడు తన యన్న యగు శ్రీరాముని జూచుసరికి సకల దుఃఖములనుండి విముక్తు డయ్యెను.

హనూమా న్వీక్ష్య విభ్రాంతో రామస్య చరణౌ ముదా,
వవందే భక్తరక్షార్థ మాగతం నిజగాద చ,
స్వామిం స్తవైత ద్యుక్తం తు స్వభక్తపరిపాలనమ్. 79½

శ్రీరామమూర్తిని జూచి హనుమంతుడు కొంతసేపు విభ్రాంతిని బొంది శ్రీరాముని పాదారవిందములకు నమస్కరించి భక్తరక్షణమునకై వచ్చిన శ్రీరామచంద్రమూర్తితో హనుమంతు డిటుల బలికెను. స్వామి! భక్తపరిపాలనము నీకుఁ దగినదియే (యని పలికెను).

స్థాణు స్తదాగతం రామం యోగినాం ధ్యానగోచరమ్,
నమస్కృత్య గిరీశోఽపి జగా దైత ద్వచః పునః. 80½

అట్లు రణరంగమున నాకస్మికముగఁ బ్రత్యక్ష మయిన వాడును, యోగుల కగోచరుడును నగు శ్రీరామచంద్రుని శంకరుడు చూచి నమస్కరించి యిట్లు పలికెను.

ఏకఏవ త్రిధారూపం గృహ్ణాసి కుహకాన్వితః,
తవ యత్పరమేశస్య హయమేధ క్రతు క్రియా,
బ్రహ్మహత్యాపనోదాయ తద్విడంబన మద్భుతమ్. 81-82

రామచంద్రా! నీవొక్కడవే మూడురూపములను (బ్రహ్మవిష్ణు మహేశ్వరులను రూపములను) గుణభేదముచే ధరించుచుందువు. ఇట్టి పరమేశ్వరుడ వగు నీవు బ్రహ్మహత్యాపనోదనార్థమై యశ్వమేధమును జేయుట యనునది లోకవిడంబనము మాత్రమే యగును.

యత్పాదశౌచ మమలం గంగాఖ్యం శిరసోఽంతరా,
వహామి పాపశాంత్యర్థం తస్య తే పాతకం కుతః. 83

రామచంద్రా! ఏ నీపాదములను బ్రక్షాళనము చేయుటవలన బయలు దేరిన యుదకము గంగ కాగా, దానిని పాపనివృత్తికై నేను శిరము నందు ధరించుచుంటినో, ఏ నీ పాదోదకము సకలలోక పావన మమ్యెనో, అట్టి నీకు బాప మెట్లుండును?

కిం కరోమి మయా సత్యపాలనార్థ మిదం కృతమ్,
జాన న్ప్రభావం భవతో భక్తరక్షార్థ మాగతః. 84

రామచంద్రా! నేనేమి చేయుదును? సత్యపాలనమునకై నీ ప్రభావ మెరిగి యుండియు నిట్లు నే నాచరింపవలసివచ్చెను. నీ వెట్లు భక్తరక్షణమునకై వచ్చితివో, నేను నటులనే రావలసి వచ్చినది.

శ్రుత్వా తద్వచనం ప్రాహ రామచంద్ర శ్శివం ప్రతి,
యే భేదం విదధ త్యద్ధా ఆవయో రేకరూపయోః.
కుంభీపాకేషు పచ్యంతే నరాః కల్పసహస్రకమ్,
యే త్వద్భక్తా స్తఏవాస న్మద్భక్తా ధర్మసంయుతాః. 85-86

శ్రీరామచంద్రమూర్తి శంకరుని మాటలను విని పిదప నిట్లు పలికెను. ఏకరూపము గల మన యిరువురిలో భేదమును నెవరు తలతురో వారలు కుంబీపాకనరకములో బడి వేయికల్పములు తప్త లగుచుందురు.

ఇత్థం భాషిత మాకర్ణ్య శర్వో వీరమణిం నృపమ్,
మూర్ఛితం జీవయామాస కరస్పర్శాదినా ప్రభుః. 87

ఇట్లు శ్రీరామచంద్రమూర్తి పలుకగా శంకరుడు సంతసపడి మూర్ఛ నొందియున్న తన భక్తుడగు వీరమణిని కరస్పర్శముచే జీవింపజేసెను.

అన్యానపి సుతా నస్య మూర్ఛితాం చ్ఛరపీడితాన్,
జీవయామాస స మృడ స్సమర్థః ప్రభు రీశ్వరః. 88

మరియు సర్వసమర్థుడగు శంకరుడు బాణపీడితులై యున్న వీరమణి పుత్రులనుకూడ బ్రతికింపజేసెను.

సజ్జం విధాయ తం భూపం శ్రీరామపదయో ర్నతిమ్,
కారయామాస భూతేశః పుత్రపౌత్రైః పరీవృతమ్. 89

పిమ్మట శంకరుడు వీరమణిని పుత్రపౌత్ర పరివారముతో కూడ సంసిద్ధునిగా జేసి తీసికొనివచ్చి శ్రీరాముని పాదారవిందములకు నమస్కరింప జేసెను.

తతో రామో నుత స్సర్వై ర్వైరిభి ర్నిజసేవకైః,
రథే మణిమయే తిష్ఠ న్నభూవ స తిరోహితః.
అంతర్హితే రామభద్రే సర్వే ప్రాపు స్సువిస్మయమ్,
తతో ముక్తో హయ స్సర్వే సేవకా శ్చాన్వగుః క్రమాత్.
భూపో వీరమణి ర్ధ్యాయం చ్ఛ్రీ రామపదపంకజమ్,
శత్రుఘ్నేన యయౌ సాకం బలినా బలసంయుతః. 90 - 92

సువర్ణరథారూఢుడై రణరంగమున గోచరించుచున్న శ్రీరామచంద్రమూర్తిని వీరమణి మొదలగు విరోధివర్గములోని వారలును సేవకులునుకూడ స్తుతించుచుండి నంతలోనే శ్రీరామచంద్ర మూర్తి యంతర్ధానము నొందెను. ఇట్లు శ్రీరామచంద్రమూర్తి యంతర్ధాన మొందగా, రణరంగములోని వార

లందఱును నాశ్చర్యము బొందిరి. పిమ్మట సవనాశ్వమును విడిచి పెట్టిరి. సేవకు లందరును యాగాశ్వమును గురించి బయలుదేరిరి. వీరమణికూడ శ్రీరామచంద్రుని పాదారవిందములను ధ్యానించుచు శత్రుఘ్నునితో కూడఁ దనసైన్యమును వెంటబెట్టుకొని సవనాశ్వము వెంట బయలుదేరెను.

ఆశ్చర్య రామాయణే ఉత్తరకాండే ఏకోనవింశ స్సర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున ఉత్తరకాండమున పందొమ్మిదవ సర్గము సమాప్తము.



వింశస్సర్గః - ఇఱువదవ సర్గ

సురథస్య మహీపస్య పురీం కుండలనామకమ్,
సవనాశ్వః ప్రవిష్టోఽభూ త్సురథోఽపి దదర్శ తమ్. 1

పిమ్మట సవనాశ్వము సురథమహారాజు యొక్క కుండలపురమును బ్రవేశింపగా, సురథు డాసవనాశ్వమును జూచెను.

స రాజా ధార్మికో రామసేవకః పరయా ముదా,
గృహీత్వాఽశ్వం ప్రత్యువాచ సేవకాన్వారిసేవకాన్. 2

ఆ సురథమహారాజు ధార్మికుడును, రామభక్తుడునై యుండెను. అట్టి సురథరాజు శ్రీరాముని సవనాశ్వమును మిక్కిలి సంతసముతో బట్టుకొని రక్షకభటులతో నిటులఁ బలికెను.

మయా గృహీతో వాహోఽసౌ రాఘవస్య మహీపతేః,
సజ్జీభవంతు సర్వత్ర యూయం రణవిశారదాః. 3

రక్షకభటులారా! శ్రీరాముని సవనాశ్వమును నేను బట్టుకొంటిని. రణశూరులగు వారలందఱును యుద్ధసన్నద్ధు లగుదురుగాక యని చెప్పెను.

తస్య రాజ్ఞో దశసుతా స్సజ్జీభూతా రణాంగణే,
రాజాఽపి సంగరోత్సాహ స్సర్వసైన్య సమన్వితః,
ప్రతీక్షతేఽ రిసైన్యస్య సమాగతి మథో విభుః. 4½

ఆ సురథరాజునకు పదిమంది కుమారులు. వారలందఱును యుద్ధమునకు సంసిద్ధులయి యుండిరి. సురథమహారాజుకూడ రణోత్సాహియై సర్వసైన్య సమన్వితు డయి శత్రుసైన్యముయొక్క రాక కెదురు చూచుచుండెను.

అథ రామానుజో వేగా త్సమాగత్య స్వసేవకాన్,
పప్రచ్ఛ కుత్ర వాహోఽసౌ యాజ్ఞిక స్సుమనోహరః.
సురథేన హృతం త్వశ్వం ప్రాహు స్తే వినయాన్వితాః,

ఏవ ముక్తం సమాకర్ణ్య ప్రాహైవం సచివం తు సః.
కథ మత్ర ప్రవర్తవ్యం సమాలోచయతా ద్భవాన్,
ఇత్యుక్తః ప్రాహ శత్రుఘ్నం ప్రాంజలి స్సుమతి స్తతః. 5-7½

అనంతరము శత్రుఘ్నుడు వేగముగా, తనసైన్యముకడకు వచ్చి "సవనాశ్వ మెచ్చట నున్న" దని, తన సైనికులను బ్రశ్నించెను. అప్పుడు సైనికులు శత్రుఘ్నునితో నిటులఁ జెప్పిరి. "మహారాజా! సురథరాజు సవనాశ్వమును బంధించె"నని చెప్పగా విని శత్రుఘ్నుడు తన మంత్రి యగు సుమంతుని గ్రిందివిధముగఁబ్రశ్నించెను. సుమతీ! మనమిపుడు చేయవలసిన పనియేమి? నీవాలోచింపుమని చెప్పగా, సుమతిచేతులు జోడించి శత్రుఘ్నునితో నిట్లు చెప్పెను.

దూతః ప్రేష్యో మహారాజ! రాజానం ప్రతి వాగ్మికః,
యద్వాక్యేన సమాయాతి బలేన బలినాం వరః.
నోచే దజ్ఞానతో వాహో ధృత శ్చేత్త్యక్షతి ధ్రువమ్. 8-9

రాజా! మన మిపుడు మంచి వక్తయగు దూతను సురథుని కడకుఁ బంపుట మంచిపని. మన రాయబారి మాటలను విని యతడు యుద్ధమున కైనను వచ్చును.లేదా, తెలియక సవనాశ్వమును బట్టుకొనిన పక్షమున దానిని విడిచి పెట్టును. (అని చెప్పెను)

శ్రుత్వా తద్వచనం తుష్ట శ్శత్రుఘ్న స్త్వంగదం తతః,
సమాహూయాబ్రవీ దేవం వాగ్మినాం వర ముత్తమమ్. 10

ఆ మాటలు విని శత్రుఘ్నుడు సంతసించి వెంటనే వాచాలకు డయిన యంగదునిఁ బిలిచి యిట్లు పలికెను.

యాహి త్వం నికటం తూర్ణం సురథస్య మహామతే,
దూత భావేన గత్వా త్వం ప్రబ్రూహి వచనం మమ. 11

అంగదా! నీవు సురథుని సమీపమునకు దూతగా వెళ్ళి నేను జెప్పెడి వాక్యముల నతనికిఁ జెప్పుము.

త్వయా ధృతో రామవాహో జ్ఞానతోఽజ్ఞానతోఽపి వా,
అర్పయే త్తం భవా న్నోచే దాయాతు ప్రధనం ప్రతి. 12

ఓ సురథరాజా! నీవు తెలిసియో తెలియకయో,శ్రీరాముని సవనాశ్వమును బట్టుకొంటివి. దానిని నీవు తీసికొనివచ్చి సమర్పింపవలయును. లేదా, యుద్ధమునకు బయలుదేరి రమ్ము. (అని చెప్పుమనెను.)

ఏత చ్ఛ్రుత్వాఽంగదో వీర స్తథే త్యుక్త్వా నృపం తతః,
గత్వా దదర్శ సదసి సంస్థితం సురథం విభుమ్.
రామభద్రం రసనయా బ్రువంతం సైనికా న్ద్విజాన్,
తులసీమాలయా యుక్తం దృష్ట్వా తం విస్మయం గతః. 13 - 14

శత్రుఘ్నుని వచనములను విని యంగదు డటులనే చేయుదు నని చెప్పి సురథుని గూర్చి వెళ్ళి సభలో నున్న సురథునిఁ జూచి యచ్చెరువొందెను. (ఏలనన) సురథుడు నాలుకచే రామరామ యని జపము చేయుచునే, తులసిమాలికను జేతితోఁ ద్రిప్పుచునే యితరులతో సంభాషించుచుండెను.

రాజాఽపి దృష్ట్వా ప్లవగ మువాచైవం మనోహరమ్,
ప్లవగాధిప కస్మా త్త్వ మాగతోఽత్ర కథం భవాన్,
బ్రూహి మే కారణం సర్వం యథా జ్ఞాత్వా కరోమి తత్. 15 ½

సురథమహారాజు మనోహరాకారము గల వాలిపుత్రుని జూచి యిటులఁ బలికెను. ఓ వానరోత్తమా! నీ వెందునకై యిచ్చటకు వచ్చితివి? నీవు వచ్చిన కారణమును జెప్పితివేని, తెలిసికొని నీపనిని జక్క పెట్టెదను.

అంగదః :

జానీహి మాం నృపశ్రేష్ఠ! వాలిపుత్త్రం హరీశ్వరమ్,
శత్రుఘ్నేన తు దూతత్వే ప్రేషితో భవతోఽంతికమ్. 16 ½

సురుథు డిట్లు చెప్పగా విని యంగదుడు సురథునితో నీ క్రింది విధముగ బలికెను. సురథరాజా! నేను వాలి పుత్రుడ నయిన వానరోత్తముడను అంగదు డని నన్ను బిలిచెదరు. శత్రుఘ్నుడు నన్ను నీ యొద్దకు దూతనుగా బంపెను.

సైనికైః కైశ్చి దాగత్య ధృతోఽ శ్వో మమ సాంప్రతమ్,
అజ్ఞానతో మహాన్యాయం కుర్వద్భి స్సహసా నృప.
త మశ్వం సహరాజ్యేన సహపుత్త్రై ర్ముదాఽన్వితః,
శత్రుఘ్నం యాహి శరణం ప్రసన్న స్స భవిష్యతి. 17 - 18 ½

సురథరాజా! నీ సైనికులు శ్రీరాముని సవనాశ్వమును దెలియక పట్టుకొని తీసికొని వెళ్ళిరి. ఆ సవనాశ్వమును వెంటదీసికొని నీవు పుత్రపరివార సహితుడవై శత్రుఘ్నుని శరణు పొందెద వేని శత్రుఘ్నుడు ప్రసన్ను డగును.

నోచే చ్ఛత్రుఘ్న నిర్ముక్తనారాచైః క్షతవిగ్రహః,
పృథ్వీతల మలంకుర్వం చ్ఛయిష్యసి విశీర్షకః.
యేన లంకాపతి ర్నాశం ప్రాపితో లీలయా క్షణాత్,
తశ్యాశ్వం యాగయోగ్యం తు హృత్వా కుత్ర గమిష్యసి. 19 - 20 ½

నీ వటులఁ జేయవేని శత్రుఘ్నుని బాణఘాతములచే క్షతగాత్రుడ వగుటయే కాక భిన్న శిరస్సు గలవాడవై రణభూమి నలంకరింపగలవు.

రాజా :

మయా ధృతో మహా నశ్వో రామచంద్రస్య ధీమతః,
న మోక్ష్యే సర్వధా వాహం శత్రుఘ్నాది భయా దహమ్.
రామశ్చే త్స్వయ మాగత్య దర్శనం దాసయతే మమ,
త దహం చరణౌ నత్వా దాస్యామి సుతసంయుతః. 21 - 22 ½

అంగదుని మాటలను విని సురథు డిట్లు పలికెను.సవనాశ్వము శ్రీరామచంద్రునిది యని తెలిసియే నేను బట్టుకొంటిని. శత్రుఘ్నుని వలన భయముచే నేను సవనాశ్వమును విడిచి పెట్టను. శ్రీరామచంద్రమూర్తి స్వయముగ వచ్చి నాకు దర్శన మిచ్చినయెడల నేను పుత్రసహితముగ శ్రీరాముని పాదములకుఁ బ్రణమిల్లి సవనాశ్వము నప్పుడు సమర్పించెద ననియెను. మఱియు సురథు డిట్లు పలికెను.

శత్రుఘ్నాదీ న్ప్రవీరాం స్తా నధునా ఒహం క్షణాదపి,
జిత్వా బధ్నామి మద్గేహే నోచే ద్రామ స్సమావ్రజేత్.
శ్రుత్వా తద్వచనం ప్రాహ వాలిసూను ర్నృపం వచః,
యో మాంధాతృరిపుం దైత్యం లవణం లీలయా ఒవధీత్.
హనూమా న్యస్య నికటే రఘునాథపదాబ్జధీః,
సుగ్రీవాద్యాః కపీంద్రా యే పృథ్వీం సర్వాం గ్రసంతి యే.
తే శత్రుఘ్ననృపం సర్వే సేవంతే ప్రేక్షణోత్సుకాః,
కించ వీరమణి శ్చాస్తి రామపాదాబ్జసేవకః,
తత్ర త్వం వీరజలధౌ మశకః కో భవానితి. 23 - 27

"అంగదుడా! రామచంద్రమూర్తి రానిపక్షమున శత్రుఘ్నుడు మొదలగు వీరులను క్షణములో జయించి నాయింటిలో బంధించి వైచి యుంచెదను" అని సురథుడు పలుకగా అంగదుడు సురథునితో నిట్లు పల్కెను. రాజా! శత్రుఘ్నుడు సామాన్యుడు కాడు. మాంధాతమహారాజునకు శత్రువైన లవణాసురుని నవలీలగా జంపినవాడును, శ్రీరామపాదసేకుడ వయిన మహాబలిశాలి యయిన యాంజనేయుడు, సుగ్రీవుడు మొదలగు వానరవీరులచే సేవింపబడుచున్న వాడునునై యున్నాడు. ఇదియునుంగాక శత్రుఘ్నునకు వీరమణి సహాయుడై యున్నాడు. ఇట్టి శత్రుఘ్నుని నీవెట్లు బంధింతువు? వీరులను సముద్రములో నీవొక దోమక్రింద పరిగణింపబడుదు, వని పల్కెను.

శ్రుత్వా తద్వచనం ప్రాహ వాలిసూనుం నృప స్తదా,
గచ్ఛ త్వం నృప! శత్రుఘ్నం కథయస్వ మమోదితమ్.
సజ్జీభవంతు సుభటా ఏషయామి రణే బలీ,
ఇతి శ్రుత్వా స్మితం కృత్వా యయౌ వీరో యతో నృపః,
గత్వా నివేదయామాస యథోక్తం సురథేన వై. 28 - 29½

ఆ యంగదుని మాటలను విని సురథుడు తిరిగి యంగదునితో నిట్లు పలికెను. "వానరా! నీవు శత్రుఘ్నుని యొద్దకు వెళ్ళి నేను చెప్పిన మాటలను జెప్పుము. రణశూరు లందఱును యుద్ధ సన్నద్ధు లగుదురుగాక! ఇదిగో నేనును యుద్ధమునకై బయలుదేరుచున్నాను" అని సురథుడు చెప్పగా అంగదుడు విని శత్రఘ్నునికడకు వెళ్లి జరిగిన దంతయు జెప్పెను.

ఆశ్చర్య రామాయణే ఉత్తరకాండే వింశ స్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్య రామాయణమున ఉత్తరకాండమున యిరువదవ సర్గము సమాప్తము.



ఏకవింశస్సర్గః - ఇఱువది యొకటవ సర్గ

తచ్ఛ్రుత్వా భాషితం తస్య సురథస్యాంగదాననాత్,
సజ్జీభూతా రణే సర్వే రథస్థా రణకోవిదాః. 1

అంగదుని వలన సురథుని మాటలను విని శత్రుఘ్నుడు మొదలగు వారలందఱును రథారూఢులయి యుద్ధసంసిద్ధు లయిరి.

తతో రాజా సమాయాతో మహాసైన్యపురీవృతః,
తద్యోధా న్వీక్ష్య సుబలాః పుష్కలాద్యా రణోత్కటాః,
అభిజగ్ము స్స్యందనై స్సైన్యై ర్ధనుర్బాణకరాస్తతః. 2 ½

పిదప సురథమహారాజు గొప్పసైన్యములతో నావరింపబడి యుద్ధభూమికి వచ్చెను. మహాబలశాలు రగు పుష్కలుడు మొదలగు వారలు శత్రుసైన్యమును జూచి, ధనుర్బాణధారులయి రథముల నెక్కి శత్రుసైన్యముల నెదుర్కొనిరి.

చంపకేన మహావీరః పుష్కలః పరమాస్త్రవిత్,
ద్వైరథేనైవ యుయుధే మహావీరేణ శాలినా,
పుష్కల శ్చంపకం ప్రాహ కిం నామాసి నృపాత్మజ! 3 - 4

మహావీరు డగు భరతపుత్రు డయిన పుష్కలుడు సురథరాజ కుమారుడగు చంపకునితో యుద్ధము చేయుటకు నెదుర్కొనెను. అట్టి సమయమున పుష్కలుడు చంపకునితో నిటుల బలికెను. రాజకుమారా! నీ పేరేమిటి! యని యడుగగా చంపకుడిట్లు పుష్కలునితో జెప్పెను.

చంపకః :

న నామ్నా న కులేనేదం యుద్ధ మత్ర భవిష్యతి,
తదాపి తవ వక్ష్యేఽహం స్వనామ లలపూర్వకమ్
మన్నామ రామదాసశ్చ సదా రామస్య సేవకః,
మమ మాతా రాఘవేశో మత్పితా రాఘవ స్స్మృతః,
మమ బంధూ రామచంద్ర స్స్వజనో మమ రాఘవః. 5 - 6 ½

పుష్కలా! యిచట జరుగవలసినది యుద్ధము. కులగోత్రనామములతోఁ బనిలేదు. అయినను నా నామము నడిగితివి కానఁ జెప్పెదను, వినుము. నాపేరు రామదాసు. ఎల్లపుడు రామసేవ చేయుదును గాన నా కా నామము సార్థక మయినది. నాకు తల్లియు, తండ్రియు బంధువు స్వజన మంతయు రాముడే యని చెప్పెను.

ఇతి శ్రుత్వా మహ ద్వాక్యం పుష్కలో హృది తోషితః,
తం దుర్జయం మన్య మాన శ్శరా న్ముంచ న్రణేఽభవత్. 7½

ఆ చంపకుని మహావాక్యమును విని పుష్కలుడు మనస్సులో సంతోషించి యిట్టి రామభక్తుడు చంపకుని జయించుట దుర్లభమని తలచినను, వీరధర్మము ననుసరించి బాణముల నతనిమీదఁ బ్రయోగించు చుండెను.

చంపక స్తాం చ్ఛరా న్ముక్తా నగణయ్య మహామనాః,
రామాస్త్రం ప్రముమోచాథ పుష్కలంప్రతి దారుణమ్. 8½

చంపకుడు కూడ పుష్కలునిచేఁ బ్రయోగింపబడుచున్న బాణములను లక్ష్యముచేయక తాను దారుణ మయిన రామాస్త్రమును పుష్కలుని మీదను బ్రయోగించెను.

తన్ముక్త మస్త్ర మాలోక్య చంపకేన మహాత్మనా,
ఛేత్తుం యావన్మన శ్చక్రే తావ ద్బద్ధ శ్శరేణ సః.
బద్ధ శ్చంపకవీరేణ రథే స్వే స్థాపితః పునః,
పురం ప్రేషయితుం తావ న్మన శ్చక్రే మహామనాః. 9-10½

చంపకునిచేఁ బ్రయోగింపబడిన రామాస్త్రమును పుష్కలుడు ఛేదింపఁ బ్రయత్నించుచుండు నంతలో ఆ యస్త్రము పుష్కలుని బద్ధునిగాఁ జేసివైచెను. పిదప రామాస్త్ర బద్ధుడయిన పుష్కలుని చంపకుడు తీసికొనివెళ్ళి తనరథమునం దుంచి తన పురములోనికిఁ దీసికొని వెళ్ళుటకుఁ బ్రయత్నించుచుండెను.

హాహాకారో మహా నాసీ ద్బద్ధే పుష్కలసంజ్ఞకే,
శత్రుఘ్నం ప్రయయు ర్యోధాః పలాయనపరాయణాః. 11½

పుష్కలుడు రామాస్త్రబద్ధు డగుటవలన, చంపకునిచే రథమునందుఁ బ్రవేశపెట్టి పురములోనికి నతనిచేఁ దీసికొని పోబడుచున్నందునకు

యుద్ధభటులు హాహాకారములను జేయుచు శత్రుఘ్నునియొద్దకుఁ బరుగులిడు చుండిరి.

భగ్నాం స్తాం స్వీక్ష్య శత్రుఘ్నో హనూమంత మువాచ సః,
పుష్కలం మోచయాఽఽశు త్వం రాజపుత్రా దరిందమ! 12½

ఇట్లు యుద్ధములోఁ బరాజితులయి తనయొద్దకుఁ బరుగులిడుచు వచ్చిన యుద్ధభటులను శత్రుఘ్నుడు చూచి పుష్కలుడు చంపకునిచే బంధింపబడిన విషయము తెలిసికొనియు పరితాపపడి పిదప హనుమంతునితో నిటులఁ బలికెను. "హనుమంతా! నీవు వెంటనే వెళ్ళి చంపకుని చేతినుండి పుష్కలుని విడిపింపు"మని కోరెను.

ఏత ద్వాక్యం సమాకర్ణ్య హనూమా నో మితి బ్రువన్,
శిలాం కరే సమాధృత్య జఘాన నృపనందనమ్. 13½

శత్రుఘ్నుని మాట విని హనుమంతుడు తథాస్తని యంగీకరించి వెంటనే యొక పెద్దబండను దీసికొని వెళ్ళి దానిని చంపకునిమీద విసరి వేసెను.

మహతీం తచ్ఛిలాం ముక్తాం తిలశః కృతవాన్ఛలీ,
గజో హనూమతా ముక్తో నృపనందనమస్తకే.
సోఽప్యాహత శ్చంపకేన మృతో భూమౌ పపాత సః,
యదా ధృత్వా చంపకం తం తాడయామాస భూతలే,
హనూమంతం తు లాంగూలే ధృత్వా బభ్రామ సర్వతః. 14-16

హనుమంతునిచే నిట్లు విసరబడిన యా పెద్దబండను మహా బలిశాలియగు చంపకుడు తన శస్త్రాస్త్రములచే శకలములనుగా జేసివేయగా, హనుమంతుడు వెంటనే యొక యేనుగును బట్టుకొని దానిని చంపకునిమీద విసరగా, చంపకుడు తన శస్త్రములచే దానినిగూడ హతము చేయగా, హనుమంతు డాగ్రహము గలవాడై చంపకుని పాదములను బట్టి గిరగిర ద్రిప్పి పడవేయ నుద్యమింప చంపకుడు హనుమంతుని వాలమును బట్టుకొని వ్రేళ్లాడుచుండెను.

కపీంద్ర స్తద్బలం వీక్ష్య హస న్పాదే గ్రహీ త్పునః,
భ్రామయిత్వా శతగుణం గజోపస్థే హ్యపాతయత్.
మూర్ఛిత శ్చంపకో భూమౌ పతిత స్తద్రణాంగణే,
పుష్కలం మోచయామాస హనూమాం స్తస్య పాశతః. 17 - 18

హనుమంతుడు వానిబలమును జూచి నవ్వుచు నతని పాదములను దిరిగి పట్టుకొని శతగుణాధికముగా గిరగిర ద్రిప్పి యేనుగుమీదఁ బడవేయగా నచటనుండి చంపకుడు క్రిందపడి మూర్ఛ నొందగా, ఆ సమయములో హనుమంతుడు వేగముగ వెళ్ళి చంపకునిచే పాశబద్ధునిగాఁ జేసి అతని రథమునందుంచబడిన పుష్కలుని బాశవిముక్తు జేసి యివతలకుఁ దీసికొని వచ్చెను.

చంపకం పతితం దృష్ట్వా సురథః క్షత్రియో బలీ,
వివ్యాధ బాణై ర్బహుభి ర్మారుతిం భీమవిక్రమః.
గృహీత్వా కరయో శ్చాపం బభంజ కుపితః కపిః,
అపరం ధను రాధత్త సురథోఽపి మహ త్ప్వనః. 19-20

చంపకుడు రణరంగమునఁ బడినట్లు తంద్రియగు సురథుడు చూచి యాగ్రహముతో నచటకు వెళ్ళి శరవర్షమును హనుమంతుని మీద గురిపింపగా హనుమంతు డాగ్రహము గలవాడై సురథమహారాజు చేతిలోని ధనువును లాగుకొని విరిచి వేయగా, సురథుడు మఱియొక ధనువును గ్రహించెను.

తచ్చాపి జగృహే రోషా త్కపి శ్చాపం బభంజ తత్,
ఏవం రాజ్ఞస్తు చాపానా మశీతి ర్ద్విదలీకృతా,
హనూమాం స్తద్రథం పుచ్ఛే సంవేష్ట్య ప్రథనాంగణే.
హయసారథి సంయుక్తం బభంజ సపతాకినమ్,
ఏవ మేకోనపంచాశ ద్రథా భగ్నా హనూమతా. 21-22½

హనుమంతుడు సురథుని రెండవ ధనువును గూడ విరిచి వేసెను. ఇవ్విధముగ రథమును కూడ తనతోకకుఁ జుట్టి రణాంగణమున అశ్వసారథి పతాకసహితముగా నేలమీద గొట్టి శకలములను గాఁజేయగా సురథుడు మఱియొక రథముమీద నెక్కగా, ఆరథమునుగూడ హనుమంతుడు విరుగ గొట్టెను. ఇట్లు సురథుని నలుబదితొమ్మిది రథములను హనుమంతుడు భగ్నములను జేసెను.

తతః క్రుద్ధో మహీశోఽపి దివ్యం పాశుపతం పునః,
సందధేఽస్త్రం తతో భూతాః పిశాచా యోగినీగణాః,
ప్రాదుర్బభూవు ర్వేతాళా భీషయంత స్సమీరజమ్. 23½

పిమ్మట సురథమహారాజు మిక్కిలి క్రుద్ధుడై పాశుపతాస్త్రమును బ్రయోగింపగా, ఆ పాశుపతాస్త్ర ప్రభావముచే భూత ప్రేత పిశాచ యోగినీ భేతాళ గణములు రణరంగమున కోట్లకొలది పుట్టుకొనివచ్చి హనుమంతుని భయపెట్టుచుండెను.

కపిః పాశుపతై రస్త్రై ర్బద్ధో రామస్మృతే పునః,
స ముక్తగాత్ర స్సహసా యుయుధే సురథం నృపమ్. 25

మఱియు హనుమంతుడు పాశుపతాస్త్రముచే క్షణకాలము బద్ధుడయ్యు శ్రీరామస్మరణచే బంధవిముక్తుడై సురథునితో యుద్ధము చేయుచుండెను.

తం ముక్తగాత్రం సంవీక్ష్య సురథః పరమాస్త్రవిత్,
మహాబలం మన్యమానో బ్రాహ్మ మస్త్రం సమాదదే. 26

హనుమంతుడు బంధవిముక్తు డైనట్లు తెలిసికొని యతనిని మహాబలునిగా దలచి సురథుడు పరమాస్త్ర విదుడు కాన బ్రహ్మాస్త్రమును హనుమంతుని పై బ్రయోగించెను.

మారుతి ర్బ్రాహ్మ మస్త్రం తు నిజగాద హస న్బలీ,
తన్నిగీర్ణం నృపో దృష్ట్వా రామం సంస్మృత్య మానసే,
భక్త్యా పరమయాయుక్తో రామాస్త్రం స్వశరాననే.
సంధాయ తం జగాదేదం బద్ధోఽసి కపిపుంగవ!
ఇత్యుక్త్వా మారుతిం బద్ధం రామాస్త్రేణ చకార సః. 27-28½

పిదప హనుమంతుడు పరిహసించుచు బ్రహ్మాస్త్రమును గూడ భక్షించివేసెను. బ్రహ్మాస్త్రమునుకూడ భక్షింపగా, సురథుడు చూచి యచ్చెరువొంది యితరాస్త్రములతో మనస్సులో లాభము లేదని తలచి శ్రీరామచంద్రమూర్తిని పరమభక్తితో మనస్సులో స్మరించి యో వానరోత్తమా! యీ యస్త్రముతో నీవు బద్ధుడ వగుదు వని పలుకుచు రామాస్త్రమును బ్రయోగించి హనుమంతుని పాశబద్ధునివలె జేసెను.

ఉవాచ భూపం హనుమా న్కిం కరోమి మహాభుజ,
మత్స్వామ్యస్త్రేణ సంబద్ధో నాన్యేన ప్రాకృతేన వై. 29½

పిదప హనుమంతుడు సురథమహారాజుతో నిటుల పలికెను. రాజా! నేనేమి చేయుదును? నే నితరాస్త్రములచే బద్ధుడను గాలేదు గదా! నా స్వామియగు శ్రీరాముని యస్త్రముచే నేను బద్ధుడనై పోవలసి వచ్చినది. ఇందువలన నాకు న్యూనత లేదు.

తన్మానయామి భూపాల! నయతా త్స్వపురం తు మామ్,
మోచయిష్యతి మత్స్వామీ ఆగత్య సదయానిధిః. 30

రాజా! నేను రామాస్త్రమును మన్నింపక తప్పదు. అందువలన రామాస్త్రబద్ధుడనైతిని. నీ యిష్టము వచ్చినట్లు నీ పట్టణమునకు నన్ను గూడ నీవు తీసికొనిపొమ్ము. ఆ దయాసముద్రుడగు శ్రీరామచంద్రమూర్తి నన్ను బంధమునుండి విడిపింపగలడు.

బద్ధే సమీరజే క్రుద్ధః పుష్కలో భూమిపం యయౌ,
పుష్కలం తం సమాయాంతం వివ్యాధ బహుభి శ్శరైః. 31

హనుమంతుని సురథుడు రామాస్త్రబద్ధునిగా జేసెనని విని పుష్కలుడు కోపముతో సురథుని మీదికి యుద్ధమునకు వెళ్ళెను. తనపైకి వచ్చుచున్న పుష్కలుని మీద సురథుడు బాణవర్షము కురిపించుచుండెను.

అనేక బాణసాహస్రైర్నిజఘాన నృపం బలీ,
రాజ్ఞాఽనేకే శరా శ్ఛిన్నా స్తస్య ప్రధనమండలే. 32

మహాబలశాలి యగు పుష్కలుడుగూడ సురథుని మీదను వేలకొలది బాణములను బ్రయోగించుచుండినను వాని నన్నిటిని సురథుడు ఛేదించుచుండెను.

తయో ర్బాణై ర్గగ ద్వ్యాప్తం పుష్కలస్య నృపస్య చ,
పుష్కలం పాతయామాస నారాచేన మహీపతిః. 33

ఆ యిరువురి బాణములచే గగన మంతయు వ్యాప్త మయ్యెను. ఇట్లు కొంతసేపు యుద్ధము చేసిన పిదప సురథుడే యొక దివ్యబాణమును బ్రయోగించి దానిచేఁ బుష్కలుని రణరంగములో బడవేసెను.

పుష్కలం పతితం వీక్ష్య శత్రుఘ్నః పరమాస్త్రవిత్,
ముమోచ శరసంఘాతం ముంచంతం నృపతిం ప్రతి.
అస్త్రం ముమోచ చాగ్నేయం దాహకం విక్రమాన్వితః,
సురథో వారుణాస్త్రేణ శమయ న్శరకోటిభిః.
వివ్యాధ తం తతో వీరమోహనం మోహనాస్త్రకమ్,
శత్రుఘ్నోపి ముమోచాఽఽశు సోఽపి రామస్మృతేః పునః,
మూర్ఛాం న ప్రాప్తవాన్యస్య స్మృతే ర్మోహో వినశ్యతి 34 - 36½

ఇవ్విధముగా పుష్కలుడు సురథునిచే రణరంగమున బడవేయబడినట్లు తెలిసికొని శత్రుఘ్నుడు సురథునిమీదకి యుద్ధమునకై వచ్చి యతనిమీదను శత్రుఘ్ను డాగ్నే యాస్త్రమును బ్రయోగింపగా, సురథుడు వారుణాస్త్రముచే నాగ్నేయాస్త్రమును శాంతింపజేసెను. మఱియు సురథుడు సమ్మోహనాస్త్రమును బ్రయోగింపగా, శత్రుఘ్నుడు శ్రీరామచంద్రుని మనస్సులో స్మరించుటవలన మూర్ఛ నొందకపోయెను. (ఏమన) ఏ శ్రీరాముని స్మరించుటవలన మోహము లన్నియు నశించునో, ఆ శ్రీరాముని శత్రుఘ్నుడు స్మరియించుచుండ సమ్మోహ మెట్లు కలుగును? (కలుగ దని భావము)

లవణో యేన నిహతో మహాసురవిమర్దనమ్,
తం బాణం చాప ఆధత్త ఘోరం కాంత్యాఽనలప్రభమ్,
తేన బాణేన దుఃఖార్తో మూర్ఛాం ప్రాప నృప స్తదా 37 - 38

పిదప లవణాసురుని సంహరించి నట్టియు, రాక్షససంహారకమైనట్టి బాణమును శత్రుఘ్నుడు సురథునిమీదను ప్రయోగింపగా ఆ బాణఘాతముచే సురథుడు మూర్ఛిల్లెను.

సక్షణా త్తాం వ్యథాం తీర్త్వా శర మేకం ముమోచ హ,
తేన బాణేన సంమూర్ఛాం ప్రాప్య భూమ్యాం పపాత సః,
తతో హాహాకృతం సైన్యం భగ్నం సర్వం పరాద్రవత్. 39½

పిదప సురథుడు మూర్ఛనుండి విముక్తుడై శత్రుఘ్నుని మీద నొక బాణమును విడిచెను. ఆ బాణఘాతముచే మూర్ఛిల్లి రణరంగమున పడిపోయెను. పిదప శత్రుఘ్న సైన్యములో హాహాకారములు బయలుదేరెను. పిదప సైన్యమంతయు భంగము నొంది చెల్లాచెదరయి పరుగిడుచుండెను.

ఆశ్చర్యరామాయణే ఉత్తరకాండే ఏకవింశతి సర్గ స్సమాప్తః

ఆశ్చర్యరామాయణమున ఉత్తరకాండమున నిరువది యొకటవ సర్గము సమాప్తము.



ద్వావింశస్సర్గః - ఇఱువది రెండవ సర్గ

నిరీక్ష్య భగ్నం కటకం సూర్యపుత్రో రణాంగణే,
స్వామినం మూర్ఛితం వాపి యయౌ యోద్ధుం నృపంప్రతి. 1

రణరంగమునందున్న వీరులందఱి భంగపాటును శత్రుఘ్నుని మూర్ఛను సుగ్రీవుడు చూచి పరితాపపడుచు సురథునిమీదికి యుద్ధమునకు వెళ్ళెను.

గత్వా నగైశ్చ తరుభి శ్శిఖరై ర్గజవర్ష్మభిః,
వేగా త్సంతాడయామాస దారయ న్సురథం నఖైః,
త మప్యాశు బబంధాఽస్త్రా ద్రామసంజ్ఞా త్సుదారుణాత్. 2½

ఇట్లు సుగ్రీవుడు రణరంగమున కేగి చెట్లతోడను శిలలతోడను పర్వత శిఖరములతోడను సురథునిరథమును భిన్నము చేయుచుండెను. మఱియు సురథునిఁ దనగోళ్లచేతఁ జీల్చుచుండెను. ఇట్లు చేయుచుండ సురథుడు సుగ్రీవునిగూడ రామాస్త్రముచే బంధించెను.

బద్ధః కపివరో మేనే సురథం రామసేవకమ్,
గజో యథాఽఽయసమయీం శృంఖలాం పాదలంబితామ్
ప్రాప్య కించి న్నైవ కర్తుం శక్నోతి స త థా హ్యభూత్. 3-4

ఇట్లు తననుగూడ సురథుడు బంధింపఁగా, శత్రుఘ్నుడు సురథుని రామభక్తునిగాఁ దలచెను. ఇనుపగొలుసులచే పాదములయందు బంధింపబడిన యేనుగువలె సుగ్రీవుడు కూడ పాదములయందు శృంఖలములచే బంధింపబడి యిటునటు కదలుటకుగూడ శక్తుడు కాకుండ నుండెను.

తతో వీరా న్రథే తూర్ణం సంస్థాప్య సురథః పురీ,
గత్వా సభాయాం సమహా న్వద్ధం మారుతి మబ్రవీత్,
స్మర శ్రీరఘునాథం త్వం దయాళుం భక్తపాలకమ్,
యథా త్వాం బంధనా త్సద్యో మోచయిష్యతి తుష్టధీః. 5-6

పిదప సురథుడు వీరులను రథము మీద గూర్చుండ బెట్టుకొని సభాతలమునకు వారలను దీసికొని వెళ్ళి పిదప హనుమంతునితో నిటులఁ

బలికెను. హనుమంతా! భక్తపాలకుడును, దయాసముద్రుడు నగు నీ యిష్టదైవమును స్మరించుకొనుము. శ్రీరామచంద్రమూర్తి నీయందుఁ బ్రసన్నుడై నీ బంధమును దొలగింప గలడు. (అని పలికెను)

ఇత్యుక్త మాకర్ణ్య సమీరజ స్తదా
సుబద్ధమాత్మాన మవేక్ష్య వీరాన్,
సంమూర్ఛితాం చ్ఛత్రుశరాభిఘాతా
త్పీడాయుతా న్బంధనముక్తయే ఽస్మరత్.

శ్రీరామచంద్రం రఘువంశజాతమ్
సీతాపతిం పంకజపత్రనేత్రమ్,
స్వముక్తయే బంధనతః కృపాళుం
సస్మార సర్వైః కరణై ర్విశోకైః. 7-8

ఇట్లు సురథుడు పలుకగా విని హనుమంతుడు తాను వీరులు గూడ రామాస్త్రముచే బంధింపబడినవారలని తెలిసికొని వెంటనే, శత్రుబాణఘాతముచే మూర్ఛిల్లి బాధతో నచట నున్న వారల బంధవిముక్తికిని, తన బంధవిముక్తికిని రఘువంశసంభూతుడును, పద్మపత్రాక్షుడును, సీతమనోనాయకుడును, దయాసముద్రుడ నగు శ్రీరామచంద్రుని తన బంధవిముక్తికి నిశ్చల మనస్సుతో నిటుల స్మరించెను.

హేనాథ! హేనరవరోత్తమ హేదయాళో!
సీతాపతే! రుచిరకుండలశోభివక్త్ర!
భక్తార్తిదాహక! మనోహరరూపధారి!
న్మాం బంధనా త్సపది మోచయ మావిలంబమ్. 9

ఓ నాథా! నరవరోత్తమా! దీనదయాళూ! సీతాపతి! భక్తార్తి భంజనా! దివ్యసుందర విగ్రహా! సురథుని బంధమునుండి నన్ను విముక్తునిఁ జేయుము. ఆలస్యము చేయకుము.

నో మోచయ స్యథ యది స్మరణాతిరేకా
త్త్వం సర్వదేవవర పూజిత పాదపద్మ!
లోకో భవంత మిద ముల్లసితో ఽపహసిష్య
త్తస్మా ద్విలంబ మహ మాచర మోచయా ఽశు. 10

రామచంద్రా! సర్వదేవసమర్చిత పాదపద్మా! నిన్ను స్మరించినను గూడ నీవు బంధములనుండి నన్ను విముక్తుని జేయవేని లోకము నిన్నే పరిహాసించును. అందువలన విలంబము చేయక వెంటనే బంధమునుండి విముక్తుని౯ జేయుము.

ఇతి శ్రుత్వా జగన్నాథో రఘువీరః కృపానిధిః,
భక్తం మోచయితుం ప్రాగా త్పుష్పకేణాఽఽశు వేగినా.
లక్ష్మణేనాఽనుగేనాఽథ భరతేన సుశోభితమ్,
మునిబృందై ర్వ్యాసముఖ్యై స్సమేతం దృష్టవాన్కపిః. 11 - 12

ఇట్లు హనుమంతుడు స్తుతింపగా విని శ్రీరామచంద్రమూర్తి దయాసముద్రుడు గాన తన భక్తుని విడిపింప పుష్పక విమానారూఢుడై భరతశత్రుఘ్నులతోడను మహర్షి బృందముతోడను గూడి సురథుని సభకు రాగా హనుమంతుడు తన దైవమగు శ్రీరామచంద్రమూర్తిని౯ జూచెను.

త మాగతం నిజం నాథం వీక్ష్య భూపం సమబ్రవీత్,
పశ్య రాజ న్నిజఁ మోక్తు మాయాంతం కృపయా హరిమ్,
అనేకే మోచితాః పూర్వం స్మరణా త్సేవకా నిజాః,
తథా మాం పాశతో బద్ధం సంమోచయితు మాగతః.
శ్రీరామభద్ర మాయాంతం వీక్ష్యాఽసౌ సురథః క్షణాత్,
నతీశ్చ శతశ శ్చక్రే భక్తి పూరపరిప్లుతః. 13 - 15

తన ప్రభువయిన శ్రీరామచంద్రమూర్తియే యిట్లు రాగా హనుమంతు డిట్లు పలికెను. రాజా! తన భక్తుని బంధమును విడిపింప వచ్చిన శ్రీరామచంద్ర ప్రభుని౯ జూడుము. శ్రీరామచంద్రమూర్తి తనను స్మరించి నంతమాత్రముననే పూర్వ మనేకభక్తుల నిట్లే బంధవిముక్తులనుగా జేసెను. అట్లే నన్ను గూడ బంధ విముక్తునిగా౯ జేయ వచ్చుచుండెను చూడుమన, సురథు డా వచ్చుచున్న శ్రీరాముని జూచి భక్తి పరవశుడై శ్రీరామునకు నమస్కారములు చేసెను.

శ్రీరామ స్తం నిజై ర్దోర్భిః పరిరేభే చతుర్భుజః,
ఉవాచ ధన్యదేహోఽసి మహ త్కర్మ కృతం త్వయా.
మారుతిం మోచయామాస బంధనా ద్రాఘవ స్తతః,
మూర్ఛితా న్స్వా న్భటా న్సర్వా న్వీక్ష్య దృష్ట్వా త్వజీవయత్. 16-17

శ్రీరామచంద్రమూర్తియు చతుర్భుజములు కలవాడై తన భుజములచే సురథునిఁ గౌగిలించుకొని యిట్లు పలికెను.సురథా! నీవు ధన్యాత్ముడవు. నీవు చాలా గొప్పపని చేసితివి అని పలికి పిదప హనుమంతుని శ్రీరామచంద్రమూర్తి బంధవిముక్తునిగాఁ జేసిన పిదప మూర్ఛితు లయిన తన పక్షమువారల నందఱిని జూచి వారలను గూడ బ్రతికింపజేసెను.

అనేక వరివస్యాభి శ్శ్రీరామం సురథ స్తతః,
అతోషయ త్స్వాపరాధం క్షమస్వేతి జగాద సః.
శ్రీరామ స్తమువాచాఽథ కృతం తే వాహరక్షణమ్
క్షత్రియాణా మయం ధర్మః స్వామినాసహ సంగరః,
త్వయా సాధు కృతం కర్మ రణే వీరాః ప్రతోషితాః. 19½

శ్రీరామచంద్రమూర్తి సురథునితో నిటుల బలికెను. సురథా! నీవు సవనాశ్వమును కాపాడితివి. క్షత్రియులకు దమ ప్రభువుతో గూడ యుద్ధము చేయుట రాజధర్మము కావున నీవు చేసినది తప్పుగాదు. యుద్ధమునం దనేకులను నీవు సంతోష పెట్టితివి.

ఇత్యుక్తవంతం నృహరిం పూజయ న్సుతోఽభవత్,
రామోఽపి త్రిదినం స్థిత్వా యయౌ త మనుమంత్ర్య చ,
కామగేన విమానేన మునిభి స్సహితో మహాన్. 20-21

ఇట్లు శ్రీరామచంద్రమూర్తి పలుకగా సురథుడు తన పుత్త్రపరివారముగూడ శ్రీరామచంద్రునకు సకలోపచారములు చేయుచుండగా, మూడు దినములు శ్రీరామచంద్రమూర్తి యచ్చట నుండి సురథు నడిగి స్వేచ్ఛగాఁ బోవునట్టి పుష్పకవిమానముమీద సోదరులతోడను మునులతో గూడ నెక్కి యయోధ్యకు వెళ్ళెను.

సంస్థాప్య చంపకం పుర్యాం సురథః క్షత్రియో బలీ,
శత్రుఘ్నేన సమం యాతుం మన శ్చక్రే మహాబలః. 22

సురథుడు చంపకుని పట్టణమున నుంచి తానుకూడ శత్రుఘ్నునితో గూడ వెళ్ళుటకు మనసు గలవాడయ్యెను.

శత్రుఘ్న స్స్వహయం ప్రాప్య భేరీనాదా నకారయత్,
సురథేన నమం వీరో యజ్ఞవాహ మమూముచత్,
స బభ్రామా ఽపరాన్దేశా న్నకో ఽపి జగృహే బలీ. 23½

శత్రుఘ్నుడు సురథునివలన సవనాశ్వమును విడిపించుకొనినవాడు గావున సమస్తవాద్య ఘోషపూర్వకముగా, సవనాశ్వమును దిరిగి విడిచిపెట్టెను. ఆ సవనాశ్వముకూడ నితరములగు ననేక దేశములలో దిరిగెను. కాని యెవడును దానిని పట్టుకొనువాడు లేకపోయెను.

యత్రయత్ర గతో వాహ స్తత్ర తత్ర పరిభ్రమన్,
సైన్యేన మహతా యాతా శ్శత్రుఘ్న స్సురథేన చ.
క్రమా ద్వాల్మీకి మునిరాడాశ్రమస్యాంతికే వనమ్,
సవనాశ్వో గత స్తత్ర చరతిస్మ వనే పునః. 24 - 25½

ఆ సవనాశ్వము ఎచ్చటెచ్చటి కేగుచుండెనో అచ్చటచ్చటికి శత్రుఘ్నుడు సురథునితోడను తన గొప్పసైన్యముతోడను దిరుగు చుండెను. క్రమక్రమముగా సవనాశ్వము వాల్మీక్యాశ్రమసమీపము నందలి వనమునఁ బ్రవేశించి యచట సంచరించుచుండెను.

ఆశ్చర్య రామాయణే ఉత్తరకాండే ద్వావింశ స్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్య రామాయణమున ఉత్తరకాండము ఇరువది రెండవసర్గము సమాప్తము.



త్రయోవింశస్సర్గః - ఇరువదిమూడవ సర్గ

గతః ప్రాతః క్రియాం కర్తుం సమిధ స్తత్ర్కియార్థకాః,
ఆనేతుం జానకీసూను ర్వృతో మునిసుతైర్లవః.
దదర్శ తత్ర యజ్ఞాశ్వం స్వర్ణపత్రేణ చిహ్నితమ్,
విలోక్య జాతకుతుకో మునిపుత్రా నువాచ సః. 1-2

పిదప సీతాపుత్రుడగు లవుడు ప్రాతః కాలమున సమిధలను దెచ్చుటకై మునిబాలకులచే వారింపబడి వనమునకు వెళ్ళగా బంగరుపట్టము ముఖమందుఁ గట్టబడి యచట సంచరించుచున్న సవనాశ్వమునుఁ జూచి యుత్సాహము కలవాడై మునిబాలకులతో నిటులఁ బలికెను.

ఆగచ్ఛంతు మయా సార్థం ప్రేక్షంతాం మాభయం కృథాః,
ఇత్యుక్త్వాఽథ లవ స్తూర్ణం వాహస్య నికటే గతః. 3

మునిబాలకులారా! నాతోఁగూడ మీరలు రండు. మీరు చూచు చుండుడు. భయపడకుడు అనిచెప్పుచు సవనాశ్వమునకు లవుడు వెంటనే వెళ్ళెను.

గత్వా మునిసుతై స్సార్థం వాచయామాస పత్రికమ్,
వివస్వతో మహావంశ స్సర్వతో కేషు విశ్రుతః.
యత్ర కోఽపి పరాబాధీ నపరద్రవ్యలంపటః,
రామచంద్రో మహాభాగ స్తద్వంశ్యో దేవసంస్తుతః.
కరోతి హయమేధం సబ్రాహ్మణేన సుశిక్షితః,
మోచిత స్తేన వాహోఽయం యాజ్ఞిక స్తురగోత్తమః.
తద్రక్షకోఽస్తి మద్భ్రాతా శత్రుఘ్నో లవణాంతకః,
హస్త్యశ్వ రథ పాదాత సంఘ సేనా సమన్వితః. 4-7

ఇట్లు వెళ్ళి లవుడు మునిబాలకులతోఁగూడ సవనాశ్వముయొక్క ముఖమునందలి పత్రమును జదివెను. పత్రముమీద నిట్లుండెను. (ఏమన) సూర్యవంశము సర్వలోకములయందు ప్రసిద్ధ మయినది. ఆ సూర్యవంశములో నిష్కారణముగ పరులను బాధించు వాడుగాని, పరద్రవ్యము నపేక్షించు

వాడుకాని యెవ్వడు నుండడు. ఆ సూర్యవంశమం దుద్భవించిన శ్రీరామచంద్రమూర్తి వసిష్ఠుని యనుమతిచే నశ్వమేధమును చేయదలచి సవనాశ్వమును విడిచిపెట్టెను. ఆ సవనాశ్వము వెంట నాసహోదరుడు లవణాసురుని సంహరించిన శత్రుఘ్నుడు చతురంగ బలముతో గూడ వచ్చుచుండెను.

యస్య రాజ్ఞ ఇతి శ్రేష్ఠో మానస్తు స్యా త్స్వకాన్మదాత్,
తే గృహ్ణంతు బలా ద్వాహం రత్నమాలా విభూషితమ్,
తతో మోచయితా భ్రాతా శత్రుఘ్నో లీలయా హఠాత్. 8½

ఎవ్వరు రాజు నని గర్వముతో, మదముతో నొప్పుచుందురో, వారలు రత్నమాలికలచే నలంకరింపబడిన యీసవనాశ్వము బట్టుకొనియెదరు గాక! అట్టి వారినుండి శత్రుఘ్నుడు సవనాశ్వము నవలీలగా విడిపింప గలడు.

యే క్షత్రియాః క్షత్రియ కన్యకాయాం
జాతాశ్చ సత్క్షేత్ర కులేషు సత్సు,
గృహ్ణంతు తే తద్విపరీతదేహా
సమంతు రాజ్యం రఘువే నివేద్య. 9½

క్షత్రియకన్యకయందు క్షత్రియుని వలన బుట్టిన క్షత్రియు లయిన వార లీ సవనాశ్వమును బట్టికొనియెదరు గాక! అట్లు పట్టుకొన లేని వారలు తమరాజ్యమును శ్రీరామచంద్రునకు నొసంగి యొక సమస్కారమును చేయుదురుగాక! (అని ముఖపత్రమున నుండెను).

ఇతి సంవాచ్య కుపితో లవ శ్శస్త్రధనుర్ధరః,
ఉవాచ మునిపుత్రాం స్త్రా న్రోషగద్గదభాషితః. 10½

ఇట్లు ముఖపత్రమును లవుడు చదివి క్రుద్ధుడై శస్త్రాస్త్రములను ధరించి రోషపూరితుడై మునిబాలకులతో నిటులఁ బలికెను.

పశ్యత క్షిప్రమేతస్య దుష్టత్వం క్షత్రియస్య వై,
లిలేఖ యః ఫాలపత్రే స్వప్రతాపబలం నృపః. 11½

మునిబాలకులారా! తన ప్రతాపబలములను తెలియఁజేయుచు ముఖపత్రమును వ్రాసిన ఈ క్షత్రియుని దుష్టత్వమును మీరలు తిలకింపుడు.

క్షత్రియాణాం కులే జాతా ఏతేవ వయ ముత్తమాః,
ఇదానీం క్షత్రియత్వాది దర్శయిష్యామి సర్వతః.

యది క్షత్రియభూ రేష భవిష్యతి చ శత్రుహా,
గ్రహిష్యతి మయా బద్ధం వాహం యజ్ఞక్రియోచితమ్. 12 - 13 ½

వారలే యుత్తమ క్షత్రియులు కాని మేము కాదు కాబోలు. ఇపుడే నేను క్షత్రియుడ నగుదునో కానో నా క్షత్రియత్వమును గనబరచెదను. ఈ సవనాశ్వము వెంట వచ్చిన శత్రుఘ్నుడు నిజమైన క్షత్రియుడే యైన పక్షమున నాచే బట్టుకొనబడిన యీ సవనాశ్వమును గ్రహించుగాక!

ఇత్యాది వాక్యా న్యుచ్చార్య లతో జగ్రాహ తం హయమ్,
తృణీకృత్య నృపా న్సర్వాం శ్చాపబాణధరో వరః. 14½

ఇట్లు లవుడు పలుకుచు ధనుర్బాణములను ధరించి సవనాశ్వము వెంట వచ్చిన వారలను దృణప్రాయులనుగా దలచుచు సవనాశ్వమును బట్టుకొనెను.

తదా మునిసుతాః ప్రోచుర్లవం హయజిహీర్షకమ్,
అయోధ్యానృపతీ రామో మహాబలపరాక్రమః.
తస్య వాహం న గృహ్ణాతి శక్రోఽపి స్వబలోద్ధతః,
మా గృహాణ శృణుష్వేదం మద్వాక్యం హితసంయుతమ్,
శ్రుత్వా తేషాం వచః ప్రాహ లవోఽపి ద్విజబాలకాన్. 15 - 17

అప్పుడు మునిబాలకులు సవనాశ్వమును బట్టుకొనుచున్న లవునితో నిట్లు చెప్పిరి. లవుడా! మహాబలపరాక్రమశాలి యగు సాకేతపురాధిపతి యయిన శ్రీరామచంద్రుని సవనాశ్వమును దేవేంద్రుడు సహితము పట్టుకొన సాహసింపలేడు. కావున హితకరము లయిన మామాటలను విని సవనాశ్వమును బట్టుకొనకుము అని యిట్లు పలుకుచున్న మునిబాలకులతో లవుడిట్లు పలికెను.

యూయం బలం న జానీథ క్షత్రియాణాం ద్విజోత్తమాః,
క్షత్రియా వీరశౌండీర్యా ద్విజా భోజనశాలినః,
తస్మాద్యూయం గృహే గత్వా భుంజంతు జననీకృతమ్. 18 ½

ఓ బ్రాహ్మణబాలకులారా! క్షత్రియకుమారుల బలము మీకుఁ దెలియదు. క్షత్రియులన వీర్య శాలురు. బ్రాహ్మణులు భోజనశాలురు. కావున మరల

గృహముల కేగి తల్లులు పెట్టిన భక్ష్యభోజ్యాదులను జక్కగ భుజింపుడు;పొండని పల్కెను.

ఇత్యుక్తాస్తే ఉభవం స్తూష్ణీం ప్రేక్షంత స్తత్పరాక్రమమ్,
ఆయాతా స్తం హయం బద్ధం దృష్ట్వా ప్రోచు స్తదా లవమ్.
బబంధ కో హయ మహో ప్రాప్స్యతేక శ్శరైర్వ్యథామ్,
ఇత్యాగతా న్మోచయితుం శత్రుఘ్నస్య చ సేవకాన్.
కోదండం కరయో ర్ధృత్వా క్షురప్రా న్సమమూముచత్,
తే ఛిన్న బాహవ శ్శోకా చ్ఛత్రుఘ్నం ప్రతిసంగతాః,
పృష్టా స్తే జగదు స్సర్వే లవా త్స్వభుజకృంతనం. 19-22

ఇట్లు లవుడు పలుకగా వారలు లవుని పరాక్రమమును జూచుచు మాట్లాడకుండ నుండిరి. సవనాశ్వము వెంటనంటి వచ్చిన భటులు పిదప వచ్చి సవనాశ్వమును బంధించిన లవునితో నిట్లు పలికిరి. ఓ బాలకుడా! మా సవనాశ్వము బంధించిన వాడెవ్వడు? మాబాణ ఘాతముల వ్యథ నెవ్వడు పొందదలచెను? అని పలుకుచు సవనాశ్వమును విడిపింపవచ్చుచున్న రక్షకులమీద లవుడు ధనువునందు . వాడిగల బాణములను సంధించి వారలమీద ప్రయోగింపగా దుఃఖపడుచు శత్రుఘ్నుని యొద్దకేగి లవుడను ముని బాలకుడు సవనాశ్వమును బంధించి తమ బాహవులనుగూడ ఛేదించె నని చెప్పిరి.

సమాకర్ణ్య వచ స్తేషాం శత్రుఘ్నః ప్రాహ సేవకాన్,
న జానాతి మహామూఢో రామచంద్రబలం మహత్,
ఇదానీం దర్శయిష్యామి పరాక్రాంత్యా స్వకం బలమ్. 23½

రక్షక భటుల వాక్యములను విని శత్రుఘ్నుడు తన సేవకులతో నిట్లు పలికెను. సవనాశ్వము బంధించినవాడు మూఢుడు. శ్రీరామచంద్రుని బలపరాక్రమముల నెరుగక యిట్లు బంధించెను. ఇప్పుడు నా బలపరాక్రమములను జూపుదును.

స కుత్ర వర్తతే వీరో హయః కుత్ర మనోరమః
పృష్ట్వైవం తన్ముఖా ద్జ్ఞాత్వా సేనానిం సమచోదయత్. 24½

సవనాశ్వమును బట్టుకొనినవా డెచ్చట నుండును? సవనాశ్వ మెచ్చట నుండును? ఇట్లు శత్రుఘ్నుడు తన సేవకులవలన నడిగి సర్వము తెలిసికొని తన సేనానాయకునితో నిటుల జెప్పెను.

సజ్జీకృత్య నిజాం సేనాం వ్యూఢాం చ చతురంగిణీమ్,
ఆజ్ఞాపయ త్త్వతో వీరో యత్ర బాలో హయంధరః. 25½

సేనాపతీ! సమస్తచతురంగ సైన్యములను వ్యూహముగా బన్ని యుద్ధమునకు బంపుమని శత్రుఘ్నుడు ప్రేరేపింప వెంటనే సేనాపతి చతురంగ బలములను వ్యూహముగా జేసి లవుడున్న చోటునకుఁ బంపెను.

సేనాని స్తం దదర్శాఽథ బాలకం రామరూపిణమ్,
విచార్య రామప్రతిమ మబ్రవీ ద్వచనం హితమ్.
బాల!ముంచ హయ శ్రేష్ఠం రామస్య బలశాలినః,
త్వాం రామప్రతిమం దృష్ట్వా కృపా మే హృది జాయతే.
అన్యథా బాలకశ్రేష్ఠ న భవే జ్జీవితం తవ. 26-28

సేనాపతియు ఇట్లు చతురంగ బలముతో వెళ్ళి లవునిఁ జూడగా; ఆ బాలుడు రెండవ రామునివలె గన్పడుచుండ రామతుల్యుడగు నా బాలకునితో సేనాపతి నిట్లు పలికెను. బాలకా! నీవు శ్రీరాముని సవనాశ్వమును విడువుము. శ్రీరామునితో సమానమైన యాకారము గల నిన్ను జూచునరికి నా హృదయమున కృపారసము గలుగుచున్నది. నీవు నేను చెప్పినట్లు సవనాశ్వమును విడిచి పెట్టవేని నీకు జీవితాశ యుండదు.

ఇతి వాక్యం సమాకర్ణ్య ప్రాహైవం బాలక స్తుతమ్,
త్వత్తో బిభేమి నో శూర వాక్యేన నయశాలినా.
మమాత్ర గణనా నాస్తి త్వాదృశాః కోటయో యది,
మాతృ పాదప్రసాదేన యూయం తూలసమా మమ. 29 - 30

ఇట్టి సేనాపతి వాక్యమును విని బాలకుడు సేనాపతితో నిటులఁ బలికెను. ఓశూరా! నీ నీతివాక్యములకు నేను భయపడు వాడను కాను. నీవు నాకు గణనములో చేరినవాడవు కావు. నీ వంటి వారలింకను కోట్లకొలది

వచ్చినను వారలందఱుకూడ మాతృప్రసాదముచే నాకు దూదితో తుల్యులు. (తృణ ప్రాయము సుమా.)

ఇత్థ ముక్త్వా ధను స్సజ్యం కృత్వా వీరాంస్తు కంపయన్,
వాల్మీకిం ప్రథమం స్మృత్వా జానకీం మాతరం లవః,
ముమోచ బాణా న్నిశితా న్సద్యః ప్రాణాపహారిణః. 31½

ఇట్లు చెప్పి లవుడు వెంటనే ధనుస్సు నెక్కుపెట్టి వీరులను కంపింపజేయుచు వాల్మీకిని మొట్టమొదట మనమున ధ్యానించి పిదప సీతను స్మరించి వెంటనే ప్రాణములను దీసివేయు బాణములను సేనాపతి మీద విడిచెను.

సేనాన్యం విరథం చక్రే శరవృష్ట్వా లవః క్షణే,
గజారూఢం తు తం దృష్ట్వా దశభి స్తు శరై స్తతః,
వివ్యాధ విహస న్సర్వా నపి బాణై రతాడయన్. 32 - 33

లవుడు క్షణములో సేనాపతిని తన శరవర్షముచే విరథునిగాఁ జేయగా, ఆ సేనాపతి గజారూఢుడై యుద్ధము చేయుచుండ, పది బాణములచే సేనాపతిని గొట్టి మందహాసము చేయుచు నందఱినిగూడ బాణములచే గొట్టుచుండెను.

గదాం ముమోచ మహతీం మహాయసవినిర్మితామ్,
ముమోచ తస్మి న్సేనాన్య స్త్రిధా చిచ్ఛేద తాం లవః. 34

సేనాపతి మిక్కిలి యాగ్రహము కలవాడై యినుపగదను లవుని మీద విసిరివేయగ, లవుడు దానిని మూడు తునియలుగా జేసివైచెను.

తత్క్షణా దచ్ఛిన త్తస్య శుండాం ఖడ్గేన దంతినః,
దంతయో శ్చరణౌ ధృత్వా ఆరురోహ గజోపరి. 35

మఱియు లవుడు సేనాపతి యెక్కిన యేనుగుయొక్క తొండమును ఖడ్గముచే ఛేదించి దాని దంతములు పట్టుకొని యేనుగు మీద నెక్కెను.

మకుటం శతధా కృత్వా కవచం తు సహస్రధా,
కేశే ష్వాకృష్య సేనాన్యం పాతయామాస భూతలే.
మృతో౽భవ త్ససేనాన్యః పతనాదేవ భిన్నహృత్,
హాహాకారో మహా నాసీత్ చమూనాథే నిపాతితే. 36 - 37

పిదప లవుడు సేనాపతియొక్క కిరీటమును నూరుశకలములనుగా జేసి వానికవచమును సహస్రశకలములను జేసి సేనాపతియొక్క జుట్టుపుచ్చుకొని వానిని లాగి భూమిమీద బడవేసెను. ఇట్లు సేనాపతి రణరంగమున లవునిఁ బడవేయ గొప్ప హాహాకారములు బయలుదేరెను.

సైనికాః పరిసంక్రుద్ధా లవం హంతుం సమాగతాః
లవ స్తా న్స్వశరాఘాతైః పలాయనపరా న్వ్యథాత్
భిన్న భిన్నాంగకాః కేచి ద్గతాః కేచి ద్రణాంగణాత్,
సేనాన్యం నిహతం శ్రుత్వా భిన్న భిన్నాంగకా న్భటాన్.
నిరీక్ష్య విస్మయం ప్రాప్య శత్రుఘ్నః ప్రాహ తాన్భటాన్,
యస్సంఖ్యే వైరిబృందానాం దారుణ స్సమితింజయః,
తం కథం బాలకో జీయాద్యమస్యాపి దురాసదమ్. 38 - 40½

పిమ్మట సైనికులు మిక్కిలి క్రోధావిష్టులై లవుని జంపుటకు వేగముగ వచ్చిరి. లవుడు తనపైకి వచ్చుచున్న సైనికుల మీద శరవర్షము కురిపించుచు వారలను భిన్నాంగులనుగా జేయగా, శేషించిన వారలు పఱుగులిడుచు శత్రుఘ్నుని కడకు వెళ్ళిరి. శత్రుఘ్నుడు సేనాపతి హతుడైనట్లు వినియు సైనికులుకూడ చాల భాగము మృతి నొంది నట్లును వచ్చిన సైనికుల వలన విని యాశ్చర్యము నొంది యిట్లు తలంచెను : (ఏమన) వైరులకు పరమ దుర్జయుడగు సేనాపతినికూడ జయించిన వాడును, యమునికిగూడ దుర్జయుడుగా గన్పడుచున్న యా బాలకుని జయించుట యెట్లని శత్రుఘ్ను డా సైనికులతో బలికెను.

శ్రుత్వా త ద్వచనం ప్రాహు స్తేఽపి ప్రాంజలయో నృపమ్
ఇంద్రో భవిష్యతి పర మమర్షీ హయ మాహరత్
పురాఽరిర్వాఽన్యథా వాహం తవకస్సముపాహరత్ 41 - 42

శత్రుఘ్నుని మాటలు విని సైనికులుగూడ ప్రాంజలులయి శత్రుఘ్నునితో నిటుల బలికిరి. రాజా! సవనాశ్వము సపహరించినవాడు సామాన్య బాలుడు కాడు. దేవేంద్రుడే యీ బాలకవేషముతో వచ్చి సవనాశ్వమును బంధించెనని,లేక శివుడే యీ వేషముతో వచ్చి హరించెనో యని మాకు దోచుచున్నది. లేనియెడల నీ సవనాశ్వమును బట్టుకొన నెవడు సమర్థు డగును?

బాలం మత్వా భవా న్నాత్ర కరోతు బలసాహసమ్,
తం ప్రతి శ్రీమహారాజ గంతా కః పుష్కలాన్యతః.
అజ్ఞాపయ త్తతో రాజా పుష్కలం చతురంగిణమ్,
సోపి వీరా నృహూ న్నీత్వా చతురంగబలం మహత్.
యోద్ధుం గతో లవం దృష్ట్వా ప్రాహైత ద్వచనం మహత్ 43 - 44½

రాజా! ఎవడో సామాన్యబాలుడని తలచి నీవు సాహసింపకుము. అతనితో యుద్ధము చేయుటకు బుష్కలుడు తప్ప మఱియొక డెవడును సమర్థుడు కాడు. కాన వెంటనే చతురంగ బలముతో పుష్కలుని యుద్ధమునకు బంపుము అని సైనికులు పలుకగా శత్రుఘ్నుడు చతురంగ బలములతో గూడ బుష్కలుని బంపెను. ఆ పుష్కలుడు వీరుల ననేకులను దీసికొని యుద్ధమునకు వెళ్ళి లవునిఁ జూచి యిట్లు పలికెను.

పదాతినా త్వయా యుద్ధం కరోమి కథ మాహవే,
తస్మా త్తిష్ఠ రథే పశ్చా ద్యుధ్యేఽహం భవతా సమమ్. 45½

ఓ బాలుడా! నీవు కాలిబంటువుగాను నేను రథికుడుగా నుండి యుద్ధము చేయుట సమంజసము కాదు. నేనొక రథము నిచ్చెదను. దానిమీద నెక్కుము పిదప నీతో యుద్ధము చేసెద ననియెను.

లవః :

త్వయా దత్తే రథే స్థిత్వా యుద్ధం కుర్యా మహం రణే
న వయం బ్రాహ్మణా వీర ప్రతిగ్ర పరాయణాః.
వయంతు క్షత్రియా నిత్యం దానధర్మ క్రియారతాః,
పాదచారిణ మేవాహం కరోమి త్వాం క్షణే ధ్రువమ్. 46 - 47½

అమాటలు విని లవుడిట్లు అనెను. నీ విచ్చిన రథమును బ్రతిగ్రహించి నీతో యుద్ధము చేయుటకు మేము ప్రతిగ్రహపరులగు బ్రాహ్మణులము కాము. మేము దానధర్మముల చేయు క్షత్రియులము. నేను విరథునిగా జేసి పాదచారినిగా జేసెదను.

పుష్కల స్తద్వచ శ్శ్రుత్వా ధర్మధైర్య సమన్వితమ్,
విసిస్మాయ చిరం చిత్తే ధను స్సజ్య మథాకరోత్. 48½

పుష్కలు డా ధైర్యపుమాటలు విని మనసులో ఆశ్చర్యము నొంది ధనువు నెక్కు పెట్టెను.

తమాత్తధనుషం దృష్ట్వా లవః కోపసమన్వితః,
చాపం చిచ్చేద పాణిస్థం శరసంధాన మాచరన్. 49 ½

ధనువు నెక్కుపెట్టిన పుష్కలునిఁ జూచి లవుడు కోపము గలవాడై బాణములను తన ధనుస్సులో సంధించి ప్రయోగింప అది పుష్కలుని చేతిలో నున్న ధనువును ఛేదించెను.

స యావ త్సగుణం చాపం కురుతే తావ ధాసు సః,
రథభంగం చకారాస్య ప్రహస న్సమరే లవః. 50 ½

తిరిగి పుష్కలుడు ధనువును జేతపట్టుకొను లోపల లవుడు నవ్వుచు నవ్వుచునే పుష్కలుని రథమును భంగపరచెను.

భగ్నం రథం స్వకం వీక్ష్య ధను శ్ఛిన్నం మహాత్మనా,
మహావీరం మన్యమానః పదాతిః ప్రాద్రవ ద్రణే. 51½

లవుని వలన తన రథము భగ్న మగుటయు, తన చేతిలోని ధనువుకూడ భిన్న మగుటయుఁ జూచి పుష్కలుడు లవుని మహావీరునిగాఁ దలచి పాదచారియై రణరంగమునఁ బరుగిడుచుండెను.

ఉభౌ ధనుర్ధరౌ వీరా వన్యోన్యం చక్రతుర్యుథమ్,
ఆకర్ణాంతం సమాకృష్టా చ్చాపా ద్బాణో వినిర్గతః,
బిభేద హృదయం తస్య పుష్కలస్య మహారణే. 52-53

పుష్కలుడు లవుడుకూడ నిరువురును పాదచారులయి ధనువుల నాకర్ణాంతము లాగి బాణములను సంధించి ప్రయోగించుకొనుచు పరస్పరము యుద్ధము చేయుచుండిరి. లవుడు రణరంగమున యుద్ధము చేయుచు నొక బాణముచే పుష్కలుని హృదయమును గొట్టెను.

పతితం తం సమాలోక్య పుష్కలం పవనాత్మజః,
గృహీత్వా రాఘవభ్రాత్రే దదౌ మూర్ఛా సమన్వితమ్. 54

లవుని బాణఘాతముచే హృదయమునకు దెబ్బతగిలి భూమియందు పుష్కలుడు పడిపోగా దీసికొని శత్రుఘ్నునియొద్దకు దీసికొని వెళ్ళెను.

హనూమంతం లవం హంతుం ప్రేషయామాస సత్వరమ్. 54½

మూర్ఛలోనున్న పుష్కలునిజూచి శత్రుఘ్నుడు దుఃఖపడి వెంటనే హనుమంతుని లవునితో యుద్ధము చేయుటకుఁ బంపెను.

హనుమాం స్తరసా ప్రాగా ద్వృక్ష ముద్యమ్య శాల్మలీమ్,
వృక్షేణహతవా న్మూర్ధ్ని లవస్య హనుమా న్బలీ. 55½

హనుమంతుడొక బూరుగు చెట్టును బెల్లగించి తీసికొని వెళ్ళి యా వృక్షమును లవుని నెత్తిమీదకు విసరివేసెను.

త మాపతంతం తరసా చిచ్ఛేద శతధా లవః,
ఛిన్నే నగే పునః కోపా ద్వృక్షా నుత్పాట్య మూలతః.
తాడయామాస హృదయే మస్తకేన మహాబలః,
తాం స్తాం శ్చిచ్ఛేద తరసా బలవా న్మార్గణై ర్లవః.
లవం పుచ్ఛేన సంవేష్ట్య భ్రామయ న్హనుమా నభూత్,
స్వం పుచ్ఛేన సమావిద్ధం వీక్ష్య స్వాంబాం హృది స్మరన్,
ముష్టినా తాడయామాస లాంగూలం మారుతే ర్బలీ. 56 - 59½

తనపైకి వచ్చుచున్న యా వృక్షమును లవుడు నూరు శకలములనుగా ఛేదించెను. ఆ వృక్షము ఛేదింపబడుటచే మఱింత కోపము గలవాడై హనుమంతుడు చెట్లను బెల్లగించి తెచ్చి యా వృక్షములచే లవుని నెత్తిమీదను, హృదయము మీదను బడవేయగా, ఆ వృక్షముల నన్నింటిని లవుడు బాణములచే ముక్కలుగా ఛేదించెను. ఇక చెట్లతో బ్రయోజనము లేదని తలచి హనుమంతుడు తన తోకతో లవుని జుట్టి గిరగిర త్రిప్పుచుండెను. అపుడు లవుడు తనను హనుమంతుడు తోకతో జుట్టి త్రిప్పుచున్నట్లు తెలిసికొని చేయునది లేక తనతల్లియగు సీతామహాదేవిని హృదయమున ధ్యానించి పిడికిలితో హనుమంతుని వాలముమీదను పొడిచెను.

తన్ముష్టిఘాతవ్యథితో మారుతి స్తమమూముచత్,
స ముక్తః పుచ్ఛతో యుద్ధే శరా న్ముంచ న్నభూ ద్బలీ.

దుర్వార శరఘాతేన సంపీతతనుః కపిః,
పశ్యతాం సర్వవీరాణాం పపాత రణమండలే,
మూర్ఛితం మారుతిం శ్రుత్వా శత్రుఘ్న శ్శోక మాయయౌ. 60-61½

ఆ లవుని పిడికిలిపోటుచే హనుమంతుడు వ్యథ నొంది లవుని విడిచి పెట్టెను. ఇట్లు లాంగూలమునుండి విడువబడిన లవుడు శరవర్షమును గురిపించుచుండ, లవుని బాణఘాతములచే హనుమంతుడు పీడింపబడిన శరీరము గలవాడై యందఱు చూచుచుండ రణరంగమున బడిపోయెను. హనుమంతుడు కూడ మూర్ఛితుడై పడిపోయినట్లు శత్రుఘ్నుడు విని దుఃఖించెను.

తతో హైమరథే తిష్ఠ న్స్వీయై ర్వీరవరై స్సమమ్,
యోద్ధుం ప్రాగా ల్లవో యత్ర విచిత్రరణకోవిదమ్. 62½

పిదప బంగరురథము మీద శత్రుఘ్ను డెక్కి వీరులతో గూడ బయలు దేరి చిత్రవిచిత్రముగ యుద్ధము చేయు లవుడున్న చోటునకు వచ్చెను.

లవం సమీక్ష్య సమరే రామరూపిణ మర్భకమ్,
విచారయామాస తదా కోఽయం రామస్వరూపధృక్.
ఏష వైదేహతనుజాసుతో భవతి నాన్యథా,
ఇత్యేవం స విచార్యాథ బాలకం తు వచో బ్రవీత్.
కా తే మాతా పితా క స్త్వం సుభాగ్యో జయ మాప్తవాన్,
నామ కిం విశ్రుతం లోకే జానీయాం తే మహాబలమ్. 63 - 65½

రణరంగమున శ్రీరామునితో సమానాకారముగ లవునిజూచి శత్రుఘ్నుండు శ్రీరాముని బోలియున్న వీ డెవ్వడై యుండునని తన మనమునం గొంతతడవు విచారించి లవునితో నిటులం బలికెను. బాలకా! నీ తల్లిదండ్రుల పేరేమి? నీవు బాలుడ వయ్యు రణము నందు జయమును బొందితివి. మహాబలుడా! నీ పేరేమి! తెలిసికొన గోరుచు నడిగితిని. (అని పలికెను)

ఇత్యుక్తః ప్రాహ శత్రుఘ్నం లవః కాలాగ్నిసన్నిభః,
కిం తే నామ్నాఽథ వా పిత్రా కులేన వయసాఽపి వా.
యుధ్యస్వ సమరే వీర త్వంచే ద్బలయుతో భవేత్,
వాహం విమోచయ బలా చ్ఛక్తి స్తే విద్యతే యది,
కుశం వీరం నమస్కృత్య పాదయో ర్యాహి నాన్యథా. 66 - 68

ఇట్లు శత్రుఘ్నుడు పలుకగా, లవుడు కాలాగ్నివలె మండిపడుచు శత్రుఘ్నునితో నిటుల బలికెను. నాపేరుతోగాని నా కులముతోగాని నా వయస్సుతోగాని నీ కేమిపని? నీవు బలవంతుడ వయినచో నాతో యుద్ధము చేసి నన్ను జయించి నీ సవనాశ్వమును దీసికొని పొమ్ము? నీకు శక్తి లేకపోయినచో మహావీరుడగు నాయన్న యగు కుశుని పాదములకు బ్రణమిల్లి వెళ్లిపొమ్ము.

ఇత్యుక్త్వా శరసంధానం కృత్వా ప్రాహ నదుద్భటః,
హృదయే మస్తకే చైవ భుజయో రణమండలే. 69½

ఇట్లు పలుకుచు బాణములచే లవుడు శత్రుఘ్నుని హృదయమునను శిరస్సునను గొట్టెను.

తదా ప్రకుపితో రాజా ధను స్సజ్యం విధాయ సః,
బాణా నపరిసంఖ్యాతా న్ముమోచ బలినాం వరః. 70½

అప్పుడు శత్రుఘ్ను డాగ్రహము గలవాడై ధనువునందు బాణముల నెక్కు పెట్టి యసంఖ్యాకము లగు బాణములను లవునిమీదం బ్రయోగించెను.

బాలో బలేన చిచ్ఛేద సర్వాం స్తా న్సాయకవ్రజాన్,
లవస్యానేకధా ముక్తై ర్బాణై ర్వ్యాప్తం మహీతమ్. 71

లవుడు శత్రుఘ్నునిచే బ్రయోగింపబడుచున్న బాణముల నన్నింటిని దుత్తునియలుగా ఛేదించెను. లవుడు తనకంటె శతగుణముగ శరవర్షము గురిపించుచుండ రణభూమియంతయు బాణమయముగ నయ్యెను.

సూర్యమండల మాసాద్య ప్రవర్తంతే సమంతతః,
తద్బాణా న్విస్తృతా న్దృష్ట్వా శత్రుఘ్నో విస్మయం గతః. 72

మఱియు సూర్యమండల పర్యంతము బాణములు వ్యాపింప గగన మంతయు శరములచే వ్యాప్తమగుచుండ శత్రుఘ్ను డాశ్చర్యము నొందెను.

ధను శ్చిచ్ఛేద తరసా శత్రుఘ్నస్య లవ స్తతః,
యావ ద్ధను రుపాదాయ పరం ముంచతి సాయకాన్.
తావ ద్బభంజ సరథం సాయకై శ్శితపర్వభిః,

కరస్థ మచ్ఛిన చ్చాపం సుదృఢం గుణపూరితమ్,
సచ్ఛిన్నధన్వా విరథో హతాశ్వో హతసారథిః,
అన్యం రథం సమాస్థాయ యయౌ యోద్ధుం బలా ల్లవమ్. 73-75½

పిదప లవుడు శత్రుఘ్నుని ధనుస్సును తన బాణములచే ఛేదించెను. శత్రుఘ్నుడు మఱియొక ధనువును గ్రహించు నంతలో లవుడు శత్రుఘ్నుని రథమును భగ్నము చేసెను. పిదప లవుడు శత్రుఘ్నుని రెండవధనుస్సునుగూడ ఛేదింపగా, శత్రుఘ్నుడు విరథుడే కాక ఛేదింపబడిన ధనువును గూడ గలవాడై మఱియొక రథమునం దెక్కి యుద్ధము చేయసాగెను.

తతో లవేన బాణేన భిన్నే హృది విశాలకే,
పపాత స్యందనోపస్థే ధనుష్పాణి స్సుశోభితః. 76

పిమ్మట లవుడు తీక్ష్ణమయిన బాణముచే శత్రుఘ్నుని హృదయము నందుఁ గొట్టగా, ఆ దెబ్బతో శత్రుఘ్నుడు ధనుస్సుతోకూడ రథము మీదను బడిపోయెను.

శత్రుఘ్నం మూర్ఛితం దృష్ట్వా దుద్రువుర్లవ ముద్భటమ్,
తతో వీరమణిశ్చాపి సురథ స్సుమద స్తదా,
చతురంగబలోపేతా మహాక్రోధసమన్వితాః. 77½

శత్రుఘ్నుడు కూడ మూర్ఛిల్లి పడిపోవ వీరమణి సురథుడు సుమదుడు మొదలగు రాజులు గోపగించి తన సైన్యములతో లవునిమీదికి యుద్ధమునకు వెళ్ళిరి.

దశభి ర్దశభి ర్బాణై స్తాడయామాస తాన్లవః,
తే బాణవర్ష విహతా రణమధ్యే మహాబలాః,
కేచి త్పలాయితాః కేచి న్ముముహు ర్యుద్ధమండలే. 78-79½

పిమ్మట లవుడు తనపైకి వచ్చిన సురథుడు వీరమణి మొదలగు వారలను పదేసి బాణములతో గొట్టగా, ఆ బాణముల దెబ్బలకు రణరంగమున నిలువలేక కొందఱు పారిపోయిరి. కొందఱు రణరంగముననే మూర్ఛిల్లి పడిపోయిరి.

తావ త్సరాజా శత్రుఘ్నో మూర్ఛాం సంత్యజ్య సంగరే,
లవం ప్రాయా న్మహావీరం యోద్ధుం బలసమన్వితః
గత్వా ఘోరం శరం చాపే సంధాయా ఽతాడయల్లవమ్. 80½

ఇంతలో శత్రుఘ్నుడు మూర్ఛనుండి విముక్తుడయి మహావీరుడగు లవునితో యుద్ధము చేయుటకు చతురంగబలముతో వెళ్ళి మహా ఘోరమయిన బాణమును ధనువునందు సంధించి లవునిమీదఁ బ్రయోగించెను.

హృది లగ్నో యదా బాణో లవో మూర్ఛాం గతో ఽభవత్,
స్వమిత్రం శత్రుణా గ్రస్తమితి దుఃఖసమన్వితాః.
బాలా మాత్రే ఽస్య సీతాయై త్వరితా స్స న్యవేదయన్,
మాత ర్జానకి తే పుత్రో బలా ద్వాహ మపాహరత్.
కస్యచి ద్భూపవర్యస్య బలయుక్తస్య మానినః,
తతో యుద్ధ మభూ ద్ఘోరం తస్య సైన్యేన జానకి
తదా వీరేణ పుత్రేణ తవ సర్వం నిపాతితమ్
సంకువ్య పాతయామాస తనపుత్రం తతో నృపః 81 - 84 ½

శత్రుఘ్నుడు ప్రయోగించిన బాణము లవుని హృదయమున దగిలిన హేతువుచే వెంటనే లవుడు మూర్ఛనొందెను. ఇంతలో లవుని మిత్రులగు మునిబాలకులు దూరమునుండి చూచుచుండిరి కాన తమ మిత్రుడు శత్రువులచేఁ బడకొట్టబడినని తెలిసికొని త్వరితముగా వెళ్ళి లవుని తల్లియగు సీతతో జరిగిన సమాచారము నంతయు నిట్లు చెప్పిరి. ఏమన తల్లి జానకీ! నీ కొడుకు లవుడు చతురంగ బలసహితు డగు నొకరాజు యొక్క సవనాశ్వమును బంధింపగా పిమ్మట ఆ రాజు సైన్యమునకును నీ కుమారునకును గొప్పయుద్ధము జరిగినది. ఆ యుద్ధములో సర్వసైన్యమును నీ కొమరుడే పడవేసెను. పిదప యజమానియగు మహారాజు యుద్ధములో నీ కుమారునిఁ బడగొట్టెను, ఇది సమాచారమని బాలకులు చెప్పగా, విని సీత మిక్కిలి దుఃఖించుచుండెను.

ఆశ్చర్య రామాయణే ఉత్తరకాండే త్రయోవింశ స్సర్గః సమాప్తః
ఆశ్చర్యరామాయణమున ఉత్తరకాండమున ఇఱువదిమూడవ సర్గము సమాప్తము.



చతుర్వింశ స్సర్గః - ఇఱువది నాల్గవ సర్గ

ఏతస్మి న్నంతరే తస్యాః పుత్త్రో౽ ప్యాగా త్కుశః పునః,
మాఘసితచతుర్దశ్యాం మహాకాలం సమర్చ్య చ.
ప్రాప్య భూరివరాం స్తస్మా దగమ న్మాతృసన్నిధౌ,
పరిరభ్య కుశం దీనా సీతా ప్రాహ విలప్య చ,
లవో ధృతో నృపేణా౽త్ర కేనచి ద్ధయరక్షిణా. 1-2 ½

సీత యిట్లు దుఃఖించుచుండిన సమయమున సీతాపుత్త్రుఁడగు కుశుడు మాఘబహుళ చతుర్దశీ దినమున మహాకాళేశ్వరుని సేవించి మహాకాళేశ్వరుని వలన ననేక వరములను గూడ బొంది యచట నుండి తిరిగి మాతృ సమీపమునకు వచ్చెను. సీత కుశునిజూచి దగ్గరకుఁ దీసికొని కౌగిలించుకొని విలపించుచుఁ బుత్త్రునితో నిటులఁజెప్పెను. పుత్త్రకా! నీతమ్ముడు సవనాశ్వమును బంధింపగా అశ్వరక్షకు డగు రాజు లవుని యుద్ధములో మూర్ఛితునిఁజేసి పడవేసెనని ముని బాలకులు చెప్పిరి. (అని సీత చెప్పెను)

కుశః :

మాత ర్దానీహి తం ముక్తం లవం పాశస్య బంధనాత్,
ఇదానీం హన్మి తం బాణై స్సమగ్ర బలవాహనమ్. 3 ½

ఆ మాట విని కుశుడు తల్లి నోదార్చుచు నిట్లు పలికెను. తల్లీ! లవుని బట్టి కొట్టిన వానిని నేనిపుడే సంహరించెదను. వాని నొక్కనినే కాక వాని చతురంగబలమును గూడ నాశనము చేసెదను.

ఇత్యుక్త్వా జననీ పాదౌ నత్వా నిర్గత్య వై కుశః,
సమాగా ద్యుద్ధభూమిం తం కృతాంత మివ దుర్జయమ్.
సమాగతం వహ్నినిభం శత్రుఘ్నో౽పి నిరీక్ష్య సః,
యుద్ధాయ నిరగా త్సద్యః లవో మూర్ఛాం విసృజ్య సః.
కుశం సమాగతం వీక్ష్య ధైర్యేణ మహతాన్వితః,
కోపేన మహతా౽విష్టః రణస్తా నఖిలా న్నృపాన్.
పశ్చిమాయాం దిశి తతః వాయవ్యేన సమైరయత్,
కుశో౽పి పాతయామాస పూర్వస్యాం దిశి కాంశ్చన. 4-7½

అని యిట్లు కుశుడు చెప్పి తల్లిపాదములకుఁ బ్రణమిల్లి బయలుదేరి యుద్ధభూమికి వచ్చెను. యమునివలె దుర్జయుడైన వాడును, అగ్నివలె బ్రకాశించు చున్నవాడు నగు కుశుని జూచి శత్రుఘ్నుడు వెంటనే యుద్ధము చేయుటకు వెళ్ళెను. ఇంతలో మూర్ఛపడి యున్న లవుడు కూడ మూర్ఛనుండి విముక్తుడై తన యన్నయగు కుశుడు కూడ నచటకు వచ్చినట్లు తెలిసికొని మఱింత ధైర్యము గలవాడై మహాకోపముతో రణరంగములో నున్న యుద్ధభటుల నందఱిని వాయవ్యాస్త్రముచే పడమర దిక్కున దూరముగఁబడవేసెను. కుశుడు తూర్పుదిక్కున గొందఱను వాయవ్యాస్త్రముచేఁ బడవేయ సాగెను.

ఏతస్మి న్సమయే రాజా శత్రుఘ్నః పరమాస్త్రవిత్,
పర్వతాస్త్రేణ తద్భేదం కృత్వా యోద్ధుం సమాగతమ్.
తదా కుశో మాతృపాదౌ స్మృత్వా రోషసమన్వితః,
శరం ముమోచ శత్రుఘ్నే తేన విద్ధ శ్శరేణ సః,
పపాత భువి తం దృష్ట్వా హాహాకారో మహా నభూత్. 8 - 10

ఈసమయములో శత్రుఘ్నుడు సకలాస్త్రవిదుండు కావున పర్వతాస్త్రముచే వాయవ్యాస్త్రమును ఛేదించి యుద్ధమునకై రాగా, కుశుడు మాతృపాదములను మనస్సులో స్మరించి రోషముతో శత్రుఘ్నుని మీదను బాణమును బ్రయోగించెను. ఆ బాణముచే గొట్టబడి శత్రుఘ్నుడు వెంటనే భూమిపైఁబడెను. ఇట్లు పడిన శత్రుఘ్నునిఁ జూచి హాహాకారము సైనికులు చేసిరి.

శత్రుఘ్నం పతితం వీక్ష్య సురథః పుష్కల స్తథా,
కుశం లవం చ క్రమశో యోద్ధుం పశ్చా ద్వినిర్గతా.
సురథం విరథం చక్రే శరవృష్ట్యా కుశస్తతః,
మూర్ఛితం చాకరో త్తీవ్రశరాఘాతైః క్షణేన సః.
లవోఽపి పుష్కలం భూమౌ పాతయిత్వా శరై స్తదా,
తదీయం మకుటం చాపి జగ్రాహ చ నిరంకుశః. 11 - 13

శత్రుఘ్నుడు పడిపోగా సురథుడు కుశునితోడను పుష్కలుడు లవునితోడను యుద్ధము చేయుటకై మఱల వచ్చిరి. పిదప కుశుడు శరవర్షము గురిపించి సురథుని విరథుని గాఁజేసెను. ఇదియునుం గాక శరాఘాతములచే సురథుని

మూర్ఛితునిగా గూడ జేసెను. లవుడును తీవ్రముగా బాణములచేఁ బుష్కలునిఁగొట్టి మెల్లగా వాని యొద్దకేగి వాని శిరమునందున్న కిరీటమును గూడ నిరంకుశముగ లాగి తీసికొని వెళ్ళెను.

హనూమాంస్తు కుశం గత్వా శరవర్షం వవర్ష సః,
శిలావృష్టిం చ మహతీం వవర్ష కపిసత్తమః.
శరవృష్ట్యా వా కుశ స్సర్వాం శ్చిచ్ఛేద తిలశ స్తరూన్,
సుగ్రీవం చ లవో జిత్వా బబంధ కపిసత్తమమ్,
హనూమతం కుశ శ్చాపి శరవృష్ట్యా బబంధ సః. 14 - 15½

పిదప హనుమంతుడు కుశునిమీదికి యుద్ధమునకు వెళ్ళి తరువర్షమును (చెట్లను వర్షముగా) గురిపించు చుండెను. మఱియు, పెద్ద పెద్ద బండలను గూడ దెచ్చి కుశునిమీదను బడవేయుచుండెను. కాని కుశుడు శరవర్షము గురిపించుచు హనుమంతునిచే బ్రయోగింప బడిన చెట్లను శిలలను గూడ శకలములను జేయుచుండెను. లవుని మీదికి సుగ్రీవుడు యుద్ధమునకు వెళ్ళగా, లవుడు శరబంధముచే సుగ్రీవుని బద్ధునిగా జేసెను. కుశుడుకూడ హనుమంతుని నెట్టకేలకు శరబంధముచే బంధించివైచెను.

పశ్చాత్కుశో లవశ్చాపి సుగ్రీవం మారుతిం తథా,
పుచ్ఛే గృహిత్వా భవనం మాతుః ప్రాపతు రంజసా. 16½

పిదప కుశలవులు సుగ్రీవుని హనుమంతునిఁ గ్రమముగా తోకలు పుచ్చుకొని లాగికొని పోవుచు తల్లియగు సీతయొక్క సమీపమునకు వెళ్ళిరి.

తాభ్యాం పుచ్ఛ గృహితౌ తౌ వానరౌ వీక్ష్య జానకి,
హనూమంతం చ సుగ్రీవం సర్వవీరం కపీశ్వరమ్,
జహాస పాశబద్ధౌ తౌ వీక్షమాణా వరాంగనా. 17-18

కుశలవులచే దోకలు పుచ్చుకొని లాగికొనిరాబడిన మహాబలులయిన పాశబద్ధులగు సుగ్రీవాంగదులను సీత చూచి పక్కున నవ్వెను.

పుత్రౌ ప్రముంచ తం కీశౌ మహావీరౌ మహాబలౌ,
కిమర్థం విధృతౌ కుత్ర కిం వా కృత మనాదరాత్,
పుచ్ఛే యువాభ్యాం విధృతౌ సుమహా న్విస్మయో௨స్తి మే. 19½

పిదప సీత తనపుత్రులతో నిటులఁ బలికెను. పుత్రులారా! మీచే, దీసికొనిరాబడిన యీ వానరులు మహావీరులును, మహాబలశాలురునై యుండిరి. వీరల నిర్భరను మీరలెందునకై యెచ్చటఁ బట్టుకొంటిరి? వీరలను మీరలు తోకలు పుచ్చుకొని లాగి వచ్చుటచూడ నాకాశ్చర్యముగా నున్నది.

ఇతి మాతు ర్వచ శ్రృత్వా పుత్రకౌ ప్రాహతు స్తదా,
మాతః కశ్చన భూపాలో రామో దాశరథి ర్బలీ.
తేన ముక్తో హయ స్స్వర్ణఫాలపత్రస్సుశోభితః,
యే క్షత్రియా స్తే గృహ్ణంతు నోచే త్పాదతలార్చకాః.
తత్రైవం లిఖితం వీక్ష్య విచారోఽయం మయా కృతః,
భవతీ క్షత్రియా నోఽకిం వీరసూః కిం నవా భవేత్.
ధార్ష్ట్యం త ద్వీక్ష్య భూపస్య గృహీతోఽశ్వో మయా బలాత్,
జితం కుశేన వీరేణ సైన్యం త త్పాలితం రణే. 20 - 23½

ఇవ్విధముగా తల్లి పలుకగా, కుశలవులు సీతకు నిట్లు చెప్పిరి. తల్లీ! దశరథపుత్రుడగు రాముడను నొక రాజు అశ్వమేధమును జేయదలచి ముఖమున సువర్ణపతకముచే శోభిల్లుచున్న సవనాశ్వమును విడిచి పెట్టెను. ఆ సవనాశ్వముయొక్క ముఖపత్రమున నిట్లు వ్రాయబడి యున్నది. క్షత్రియుడైనవాడీ సవనాశ్వమును బట్టుకొనవచ్చు ననియు, అట్లు పట్టుకొన లేనివాడు శ్రీరాముని పాదములకొక నమస్కారము పెట్టవలయు ననియు ముఖపత్రమున నుండుటచే నేను గొంచె మాలోచించితిని. అతడేనా క్షత్రియుడు, నేను కాదా, నీవు క్షత్రియ స్త్రీవి కావా? వీరమాతవు కాకపోతివా? ఆ రాజుయొక్క గర్వమును నేను జూచి యతని గర్వపరిహారార్థమే యీ సవనాశ్వమును బలాత్కారముగాఁ బట్టుకొంటిని.

మకుటోఽయం భూమిపతే ర్జానీహి పతిదేవతే!
అయ మప్యన్య వీరస్య పుష్కలస్య మహాత్మనః,
ఇమౌ కీశౌ మయా రంతు మానీతౌ బలినాం వరౌ. 24 - 26

తల్లీ! మనకుశుడు రణరంగమున సైన్యమును బడవేసెను. ఈ కిరీటము రాజుసోదరునిది. తల్లీ! యీ రెండవ కిరీట మతని సోదరపుత్రునిది. ఈ వానరుల నిర్భరను మేమాడుకొనుటకుఁ దీసికొని వచ్చితి మనెను.

నిశమ్య వచనం తస్య జానకీ పతిదేవతా,
జగాద పుత్రౌ తౌ వీరౌ మోచయేథాం పునః పునః. 26

లవుని మాటలను విని సీత పుత్త్రులతో నిటులఁ బలికెను. పుత్రులారా! వీరులయిన యీ వానరులను మిరు విడిచి పెట్టుడు.

యువాభ్యా మనయ స్సృష్టో హృతో రామహయో మహాన్,
అనేకే పాతితా వీరా ఇమౌ బద్ధౌ కపీశ్వరౌ,
పితు స్తవ హయో వీరో యాగార్థం మోచితో ఽమునా. 27½

పుత్త్రులారా! మీరు చాలదుర్నయమైన పని చేసితిరి! శ్రీరాముని సవనాశ్వమును బట్టుకొనుటయు రణరంగమున ననేకులను బడగొట్ట జేయుటయు, మహావీరులగు మన యీ వానరుల నిరువురిని పాశబద్ధులను జేయుటయు నివి యన్నియును గూడని పనులే, (ఏలనన) ఈ సవనాశ్వ మెవ్వని దనుకొంటిరి. మీతండ్రిగారిది. మీతండ్రి యశ్వమేధమును జేయదలచి యీ సవనాశ్వమును విడిచిపెట్టెను.

తస్యాపి హృతవంతౌ కిం వాజినం మఖసత్తమే,
ముంచ తం ప్లవగా వేతౌ ముంచ తం వాజినం వరమ్. 28½

మీతండ్రి సవనాశ్వమును గూడ మీరలు బంధించుట యెంతదోషము. కావున మీరలు వెంటనే సవనాశ్వమును, వానర వీరులగు వీరల నిరువురిని కూడ ముందు విడిచి పెట్టుడని సీత చెప్పెను.

జనన్యా స్త ద్వచశ్శ్రుత్వా ఊచతు స్తాం బలాన్వితౌ,
త్వదాజ్ఞాతో ఽధునా చావాం దాస్యావో హయముత్తమమ్,
కీశా వేతౌ చ మోక్ష్యావః కరిష్యావో వచస్తవ. 29-30

తల్లిమాటలను విని యా బలశాలు రిరువురు సీతతో నిటులఁ దిరిగి పలికిరి. తల్లీ! నీయాజ్ఞానుసారము సవనాశ్వమును దిరిగి యిచ్చివేయుదుము. వానరులగు వీరల నిరువురునికూడ విడిచి పెట్టుదుము. నీమాట కడ్డు చెప్పమనిరి.

తత స్సీతా హృదా రామం ధ్యాత్వా ప్రాహ శుభం వచః,
యద్యహం మనసా వాచా కర్మణా రఘునాయకమ్.

భజామి నాన్యం మనసా శత్రుఘ్నః పుష్కల స్తథా,
అన్యే నృపా హతా స్సర్వే జీవంతు వచసా మమ. 31 - 32

పిమ్మట సీత హృదయములో శ్రీరామచంద్రుని ధ్యానించి యిట్లు శుభవచనమును ప్రతిన పూర్వకముగ బలికెను. నేను మనోవాక్కర్మలచేతను శ్రీరామచంద్రుని భజించుచున్న దాననే యైతినేని మఱియు నితరుని మనమునందు గూడ దలపని దాననైతినేని శత్రుఘ్నుడు పుష్కలుడు మఱియు రణరంగమున మూర్ఛనొందిన యితరరాజులు కూడ నందఱు నావాక్కుచే బ్రతుకుదురు గాక.

క్షణా న్మూర్ఛాం జహౌ వీర శ్శత్రుఘ్న స్సమరాంగణే,
అన్యేఽపి వీరా బలినో మూర్ఛాం ప్రాప్తా స్సుజీవితాః. 33

ఇచ్చట సీత యేక్షణమున నిట్లు శపథపూర్వకముగఁ బలికెనో, ఆ క్షణముననే శత్రుఘ్నుడు మూర్ఛనుండి విముక్తు డయ్యెను. పుష్కలుడు మొదలగు వారలు మూర్ఛనుండి విముక్తులయి సుజీవితు లయిరి.

శత్రుఘ్నో వాజినం శ్రేష్ఠం వాజినం పురత స్థ్సితమ్,
ఆత్మానం చ శిరస్త్రాణరహితం సైన్యజీవితమ్.
సుమతిం ప్రాహ శత్రుఘ్నో గచ్ఛామ రఘునందనమ్,
కృపాం కృత్వా హయం ప్రాదా ద్బాలో యజ్ఞస్య పూర్తయే. 34-35

శత్రుఘ్నుడు మూర్ఛనుండి లేచి చూచుసరికి సవనాశ్వము తన ముందు భాగమున నుండెను. మఱియు, తన శిరస్సుందు కిరీటము లేక పోవుటయు, మృతినొందిన సైన్యమంతయు తిరిగి జీవించుటయు, చూచి తన మంత్రియగు సుమతితో నిట్లు చెప్పెను. సుమతీ! యింక నాలస్యమేల? బాలు డయినను మనయందు దయనుంచి సవనాశ్వమును యజ్ఞపరిపూర్తికై యిచ్చెను. కాన మనము వెళ్ళుదముగాక యనెను.

ఇత్యుక్త్వా పుష్క లాద్యైస్తు సహితో రాఘవానుజః,
హయం తం పురతః కృత్వా క్రమా న్నగర మాగతః.
తూర్యఘోషబ్రహ్మఘోషపురస్సర మథో నృపః,
యజ్ఞశాలాం ప్రవిశ్యాథ ననామ రఘునందనమ్. 36- 37½

ఇట్లు చెప్పిన శత్రుఘ్నుడు పుష్కలుడు మొదలగు వారితో గూడి సవనాశ్వమును ముందుంచుకొని పరివారసహితుడై యయోధ్యాపురమునం జేరి వాద్యఘోష వేదఘోష పూర్వకముగా యాగశాలను బ్రవేశించి శ్రీరామచంద్రునకు సమస్కరించెను.

రాఘవేణానుయుక్తో ఽథ సుమతి స్తు గతం పునః,
క్రమా న్నిగద్య సురథపురనిర్గమనావధి,
తతః ప్రాహ మహారాజం ప్రాంజలి ర్విమనా వచః. 38½

శ్రీరామచంద్రమూర్తి మంత్రియగు సుమతిని జరిగిన సమాచారము నడుగగా, సుమతియు ప్రాంజలియై విమనస్కుడై సురథుని పట్టణము నుండి బయలుదేరినది మొదలు జరిగిన సమాచారమును జెప్పబూనెను.

వాల్మీకే రాశ్రమే రమ్యే హయః ప్రాప్తో మనోరమః,
తత్ర యత్కౌతుకం జాతం తంచ్ఛృణుష్వ నరోత్తమ! 39½

రామచంద్రా! సురథుని పట్టణము నుండి క్రమముగా సవనాశ్వము వాల్మీకి మహాముని యాశ్రమమునకు వచ్చెను. అచ్చట జరిగిన యద్భుత విషయమును జెప్పెదను వినుము.

తత్రార్భ స్తవ సారూప్యం బిభ్రత్షోడశవార్షికః,
జగ్రాహ వీక్ష్య పత్రాంకం వాజినం బలవత్తమః. 42

రామచంద్రా! నీతో సమాన మయిన యాకారము గల యొకపిల్లవాడు సవనాశ్వము యొక్క ముఖమందు గట్టబడిన సువర్ణఫలకమును జూచి చదివి బలాత్కారముగా సవనాశ్వమును బట్టుకొనెను.

తత్ర కాలజితా యుద్ధం మహ జ్జాతం సరోత్తమ!
నిహతా తేన వీరేణ శితధారేణ హేతినా.
అనేకే నిహతా స్సంఖ్యే పుష్కలాద్యా మహాబలా,
మూర్ఛితం చాపి శత్రుఘ్నం చక్రే వీరశిరోమణిః.
మూర్ఛాం త్యక్త్వా యదా రాజ్ఞా సబాలో మూర్ఛితః కృతః,
తదా ఽన్య స్తాదృ గభ్యేత్య మహ ద్యుద్ధం చకార సః. 41 - 43½

అచ్చట సవనాశ్వమును బట్టుకొనిన పిల్లవానికిని మనసైన్యమునకును గొప్పయుద్ధము జరిగెను. ఆ యుద్ధములో మహావీరుడగు నాబాలుడు కత్తి చేతబట్టి మనవీరులగు పుష్కలుడు మొదలగు మహాబలశాలురనుకూడ బడగొట్టెను. ఆ వీరాగ్రేసరు డగు బాలుడు మనశత్రుఘ్నుని గూడ మూర్ఛితునిగా జేసి పడవైచెను. పిదప మూర్ఛనుండి విముక్తుడయి మన శత్రుఘ్నుడు ఆ మునిబాలకునితో యుద్ధము చేసి యెట్టకేల కతనిని మూర్ఛితునిగా జేయగలిగెను.కాని వెంటనే యా బాలునితో సమానుడగు మఱియొక బాలుడు వచ్చి గొప్ప యుద్ధము చేసెను.

తేనైతేన చ సంజీవ్య నాశితం కటకం తవ,
సర్వేషాం మూర్ఛితానాం తు శస్త్రాణ్యాభరణాని చ.
గృహీత్వా వానరౌ బద్ధ్వా జగ్మతు స్స్వాశ్రమంప్రతి,
కృపాం కృత్వా పున స్తేన దత్తో ఽశ్వో యాజ్ఞికో మహాన్.
జీవనీం ప్రాపితం సర్వం కటకం నష్టజీవితం
వయం గృహీత్వా తం వాహం ప్రాప్తా స్తవ సమీపతః. 46-47-48

తిరిగి మూర్ఛ నొందిన మొదటిబాలుడు కూడ లేచెను. అబాలుడును రెండవ బాలుడు నిరువురును నీసైన్యము నంతను చెల్లా చెదరు చేసిరి. అందఱను మూర్ఛితులనుగా జేసిరి. మూర్ఛనొంది పడియున్న శత్రుఘ్నుడు పుష్కలుడు మొదలగు వారల శస్త్రముల నాభరణములను గూడ దీసికొని సుగ్రీవుని హనుమంతుని గూడ పాశబద్ధులనుగా జేసి తమ యాశ్రమమునకుఁ దీసికొనిపోయిరి. వారలు దయదలచి తిరిగి సవనాశ్వమును విడిచిపెట్టగా నష్టమయిన వీరులందఱును దైవమాయ యేమిటో కాని తిరిగి జీవించిరి. పిదప సవనాశ్వమును దీసికొని నీసమీపమునకు వచ్చితిమి.

ఆశ్చర్య రామాయణే ఉత్తరకాండే చతుర్వింశ స్సర్గః స్సమాప్తః
ఆశ్చర్య రామాయణమున ఉత్తరకాండమున యిరువది నాలుగవ సర్గము సమాప్తము.



పంచవింశస్సర్గః - ఇఱువది యైదవ సర్గ

అథ సంయమినాం శ్రేష్ఠో వాల్మీకి ర్బాలయో స్తతః,
శ్రుత్వా విజయవృత్తాంతం పరమం హర్షమాప్తవాన్. 1

పిమ్మట తాపసులలో శ్రేష్ఠుడగు వాల్మీకి మహాముని కుశలవుల విజయ వృత్తాంతమును విని మిక్కిలి సంతోషము నొందెను.

తతో ముని ర్మహీజాతాం ప్రాహైవం తుష్టమానసః,
సంయోగకరణం నామ వ్రత మస్తి మహీసుతే.
తస్మి న్కృతే పున స్స్వీయై స్సంయోగం త్వ మవాప్స్యసి,
శ్రీరామపాదుకే దివ్యే కమలై స్త్వం సహస్రశః.
సంపూజయ తతో రామ స్త్వయి తుష్టో భవే ద్ధ్రువమ్,
శ్వ ఏవ కురు కల్యాణీ! మావిలంబో౽స్తు జానకి! 2 - 4

పిమ్మట వాల్మీకి మహాముని సంతోషముతో సీతను గూర్చి యిట్లు పలికెను. జానకి! ఎడబాటుతోనున్న భార్యాభర్తలకు తిరిగి సమావేశమును సమకూర్చునట్టి సంయోగకరణ మను వ్రతము గలదు. ఆ వ్రతము చేసిన యెడల స్వీయజనునితో (భర్తతో) దిరిగి సంయోగమును బొందగలవు. అది యెట్లన దివ్యమయిన శ్రీరామ పాదుకలను నీవు సహస్రకమలములచేఁ బూజింపుము. అందువలన శ్రీరామచంద్రమూర్తి నీయందు నిశ్చయముగ సంతోషము ప్రేమయు గల వాడగును. రేపటి దినముననే ప్రారంభింపుము. అలస్యము చేయకుము.

ఇత్యుక్తా జానకీ తుష్టా బాలకా ప్రాహ వై వచః,
బహూ న్యబ్జాని సాకేతే పుష్పారామజలాశయే.
సంతి క స్తత్ర గంతుం వై సమర్థస్తిహ వర్తతే,
రామాజ్ఞయా రామదూతైః క్రియతే రక్షణం సదా. 5 - 6

ఇట్లు చెప్పుటతోడనే జానకి సంతుష్టురాలయి బాలకులనుగూర్చి యిట్లు పలికెను. పుత్త్రకులారా! అయోధ్యాపురమునందు శ్రీరాముని సరోవరమున

పద్మములు విశేషించి యుండును. అచ్చటకుఁ బోయి పద్మములను దీసికొని రాగల సమర్థు డెవ్వ డిచ్చట నున్నాడు? శ్రీరామాజ్ఞానుసార మచ్చట రక్షకభటులు సరోవరమును సర్వదా రక్షించుచుందురు.

తత్సీతావచనం శ్రుత్వా మాతరం ప్రాహ సస్మితః,
అంబాఽఽరంభం వ్రత స్యాద్య కురుష్వ త్వం ద్రుతం పునః. 7

ఇట్లు సీత పలుకగా, లవుడు నవ్వుచుఁ దల్లితో నిటులఁ బలికెను. తల్లీ! నీవు వెంటనే వ్రతారంభమును జేయుము.

ఇత్యుక్త్వా మాతరం నత్వా కుశేన సహిత స్తతః,
రథ మారుహ్య వేగేన యయౌ కుశేన సహిత స్తతః.
అవరుహ్య రథా ద్దూరే పుష్పవాట్యాం ప్రవిశ్య తౌ,
తదారామస్థితే పశ్చా త్సరసి ద్వౌ ప్రవిశ్య తౌ.
సహస్రపత్రకమలా న్యనేకాని యదా పునః,
ఛిత్వా జగ్రహతు స్తావ త్పాలకై స్తౌ నివారితౌ. 8 - 10

ఇట్లు పలికి తల్లికి నమస్కరించి లవుడు కుశునితో గూడ రథము నెక్కి వేగముగా నయోధ్యా కేగి పుష్పవాటికను గూర్చి వెళ్ళెను. దూరమునుండియే రథము దిగి వార లిరువురు పుష్పవాటికలోఁ బ్రవేశించి యా యుద్యాన వనమునందలి సరోవరములోఁ బ్రవేశించి అనేక సహస్రపత్ర కమలములను గోసి తీసికొని పోవ నుద్యమించు చుండ రక్షక భటులు వారలను నివారించిరి.

ఆకృష్యచ మహచ్చాపం శరా స్సంధాయ వేగతః,
రామాగ్రే ప్రాక్షిప ద్బాణై ర్లీలయా తు కుశ స్తతః.
శతశో రామదూతా స్తే దృష్ట్వా చక్రుః పలాయనమ్,
శ్రుత్వా తన్ముఖత స్సర్వం సహస్రానుచరా న్పునః,
రాఘవః ప్రేషయామాస రక్షణార్థం ద్రుతం తతః. 11 - 12½

పిదప కుశుడు ధనుస్సునందు బాణములను సంధించి రక్షక భటులమీదఁ బ్రయోగింపగా, ఆ బాణములు రక్షక భటులను దూరముగాఁ దీసికొని పోయి యజ్ఞవాటికయందు శ్రీరాముని పురోభాగమునఁ బడవేసెను.

సహస్రం రామదూతా సే యోద్ధుం తౌ ద్వౌ సముద్యతాః
ప్రాక్షిప త్పూర్వవ ద్రామతచ్ఛస్రౌఘం నివార్య సః.
అవసిష్టా స్సమే త్యాహు ర్గతంప్రతి రఘూద్వహమ్
విస్మితం రాఘవం దృష్ట్వా లక్ష్మణః ప్రాహ సాంజలిః.
మా చింతేయం త్వయా కార్య ధృత్వాఽహం తం శిశుం క్షణాత్,
త్వత్సన్నిధా వా యామి సింహో మృగశిశుం యథా. 13 - 15½

పిదప శ్రీరామచంద్రమూర్తి వెయ్యిమంది రక్షకభటులను యుద్ధమునకుఁ బంపగా, పూర్వమువలె కుశుడు వారల శస్త్రాస్త్రముల నన్నింటిని నివారించుటయే కాక వారలను తన బాణములచే శ్రీరాముని పురోభాగమునఁ బడునట్లు చేయగా, మిగిలిన వారలు వెళ్ళి జరిగిన సమాచారము చెప్పగా, శ్రీరామచంద్రమూర్తి యాశ్చర్యము నొందుచుండ లక్ష్మణుడు శ్రీరామచంద్రునితో నిట్లు పలికెను. అన్నా! నీవు విచారింపవలదు. నే నిపుడు సింహము లేడి పిల్లను బట్టి నట్లు యాబాలుని క్షణములోఁ బట్టి కట్టి నీ యొద్దకుఁ దీసికొని వచ్చెదను.

ఇత్యుక్త్వా రాఘవం నత్వా రథారూఢో యయౌ జవాత్,
లక్ష్మణోఽపి శరా న్దివ్యాన్ చిక్షేప చ కుశోపరి. 16½

ఇట్లు చెప్పి శ్రీరామునకు నమస్కరించి లక్ష్మణుడు రథారూఢుడై వేగముగా వెళ్ళి కుశునిమీదను శరవర్షము గురిపించు చుండెను.

అస న్వృథా జానకీయే లక్ష్మణోత్సృష్ట మార్గణాః,
ప్రయుక్తవా న్గారుడాస్త్రం లక్ష్మణే కుశబాలకః.
తద్దృష్ట్వా ఖగరాజాస్త్రం సౌమిత్రేః కుంఠితా గతిః,
భయభీతః పృథివ్యాం హి సౌమిత్రి రపత ద్రథాత్.
శ్రుత్వా తం పతితం రామో దీక్షాయుక్తోఽపి వేగవాన్,
గత్వా చాపేఽనుసంధాయ బ్రహ్మాస్త్రం గారుడోపరి
తేన తచ్ఛాంతి మగమత్ బ్రహ్మాస్త్రేణ తు గారుడమ్. 17- 20

లక్ష్మణుడు కుశునిమీదఁ బ్రయోగించిన బాణము లన్నియు వ్యర్థము లయ్యెను. కుశుడు లక్ష్మణుని బాణములను వ్యర్థము చేసెను. కుశుడు లక్ష్మణుని బాణములను ఛేదించుటయేగాక గారుడాస్త్రమును లక్ష్మణునిమీదఁ బ్రయోగింపగా లక్ష్మణుని పోకడయంతయు వ్యర్థ మయ్యెను. లక్ష్మణుడు

భయభీతుడై రథము నుండి పడిపోయెను. లక్ష్మణుడు పడినట్లు దూతలవలన విని శ్రీరామచంద్రమూర్తి దీక్షలో నుండినను బరుగిడుచు వచ్చి ధనుస్సునందు బ్రహ్మాస్త్రమును సంధించి గారుడాస్త్రముమీదను విడిచి పెట్టగా, బ్రహ్మాస్త్రముచే గారుడాస్త్రము శాంతించెను.

తతః కుశ స్సందధే చ సార్పాస్త్రం రాఘవోపరి,
ఔత్వస్త్రం ససృజే ఘోరం తేన తచ్ఛాంతి మాప వై.
సంధే సారమేయాస్త్రం కుశ స్తం రాఘవం పునః,
రామోఽపి మౌసలాస్త్రేణ సారమేయా న్న్యవారయత్.
వజ్రాస్త్రం ససృజే రామం కుశోఽపి పరమాస్త్రవిత్,
యామ్యాస్త్రేణాథ రామోఽపి వజ్రాస్త్రం త న్న్యవారయత్,
బ్రహ్మాస్త్రం ససృజే రామం సీతేయః పరమాదరాత్,
న్యవారయత్త ద్బ్రహ్మాస్త్రం వైష్ణవేన రఘూత్తమః,
ఏవం తత్తుములం యుద్ధం బభూవ ప్రహరం తయోః. 21-24½

పిమ్మట కుశుడు శ్రీరాముని మీదను సార్పాస్త్రమును ప్రయోగింపగా, శ్రీరామచంద్రమూర్తి మార్జాలాస్త్రమును బ్రయోగించి సార్పాస్త్రమును శాంతింపఁ జేసెను. కుశుడు పిమ్మట సారమేయాస్త్రమును (వేట కుక్కలను బయలుదేరి దీయునట్టి యస్త్రమును) బ్రయోగింపగా శ్రీరామచంద్రమూర్తి ముసలాస్త్రముచే దానిని శాంతింపఁజేయగలిగెను. పిదప రామచంద్రమూర్తిపై కుశుడు వజ్రాస్త్రమును బ్రయోగింపగా శ్రీరామచంద్రమూర్తి యామ్యాస్త్రముచే వజ్రాస్త్రమును నివారించెను. పిదప కుశుడు శ్రీరాముని మీదను బ్రహ్మాస్త్రమును బ్రయోగింపగా, శ్రీరామచంద్రమూర్తి వైష్ణవాస్త్రముచే దానిని మరలించెను. ఇవ్విధముగా, శ్రీరామునికిని కుశునకును సంకుల యుద్ధము ఒక జాము పర్యంతము జరిగెను.

రామచాపవినిర్ముక్తా గతా యేయే పతత్రిణః,
తేతే కుశోత్తమాంగస్య చోపరిష్టా న్మహాహవే.
పతంతి స తథా యేయే కుశచాపవినిర్గతాః,
శరాస్తే రామచంద్రస్య పతంతిస్మ పదాంతికే. 25 - 26½

పిమ్మట శ్రీరామచంద్రమూర్తి బాణములను కుశునిమీదను పరంపరలుగా బ్రయోగించుచుండగా, ఆ బాణము లన్నియు కుశుని తలపై నుండి పోవుచుండినవే కాని యొకబాణము కూడ కుశుని శిరస్సునకు దగలదయ్యెను. అవ్విధముననే కుశుడు శ్రీరాముని మీద ప్రయోగించెడి బాణము లన్నియు శ్రీరామచంద్రుని పాదములకు బ్రణమిల్లు చున్నట్లు పాదసమీపములోఁ బడుచుండెను.

ఏతస్మి న్నంతరే తత్ర శత్రుఘ్నాద్యా స్సమాగతాః,
సవనాశ్వధృతా వేతౌ వాల్మీకే రాశ్రమే పురా.
వాల్మీకిమునిశిష్యౌ ద్వౌ ప్రాహు స్తే వినయాన్వితాః,
తచ్ఛ్రుత్వా విస్మయోత్ఫుల్లలోచనో బాలకౌ ముదా.
ముమోచ తౌ జయం ప్రాప్య పద్మా న్యాదాయ సత్వరమ్,
వాల్మీకే రాశ్రమం ప్రాప్య ప్రాహతు స్తం గతాం కథామ్. 27 - 29

ఈ సమయములో నచ్చటకు శత్రుఘ్నుడు మొదలగువారలు వచ్చి శ్రీరామచంద్రునితో నిట్లు చెప్పిరి. రామచంద్రా! వాల్మీక్యాశ్రమమున సవనాశ్వమును బట్టుకొని మమ్ముల నందఱను జయించిన వారలు వీరలే. వీరు వాల్మీకి శిష్యులు అని చెప్పగా, శ్రీరామ చంద్రమూర్తి విని యాశ్చర్యము నొంది సంతోషమున కుశలవులను విడిచి పెట్టగా, కుశలవులు జయమును బొందిన వారలయి కమలములను దీసికొని తొందరగా వాల్మీక్యాశ్రమమునకు వెళ్ళి జరిగిన వృత్తాంతమునంతను వాల్మీకికి చెప్పి వారలను సంతోష పెట్టిరి.

పుత్రానీతై స్సుకమలై రభ్యర్చ్య పతిపాదుకే,
జానకీ పరిపూర్ణం త ద్వ్రతం కృత్వా ముదం గతా.
వాల్మీకిముని రేవైవం కారయిత్వా తయా వ్రతం,
శ్రీరామేణ పున శ్శీఘ్రం నీతా త్వం భవితేతి సః,
ఆశీర్వాదం చకారాథ ముమోద జనకాత్మజా. 30 - 32

ఇవ్విధముగా, తమ పుత్రులు తీసికొనివచ్చిన కమలములతో శ్రీరామ పాదుకలను సీత షోడశోపచార పూర్వకముగాఁ బూజించి వ్రతపూర్తిని జేసి సంతుష్టురా లాయెను.

*ఇట్లు వాల్మీకి మునియే సీతచే నిట్లు వ్రతపూర్తిని జేయించి శ్రీరామచంద్రునితో దిరిగి సమావేశము శీఘ్రముగ గలుగు గాత యని యాశీర్వదింపగా, సీత కూడ మిక్కిలి సంతసముతో నుండెను.

---

*షోడశసర్గప్రభృతి చతుర్వింశతిసర్గపర్యంతక కథాభాగః పాద్మకథానుసారీతి వేద్యమ్. పంచవింశతి సర్గకథాభాగ ఆనంద రామాయణకథానుసారీతి పునష్షడ్వింశతి సప్తవింశతి కథాభాగః పాద్మానుసారీతి చ వేద్యమ్.

*పదునారవ సర్గ మొదలు ఇఱువది నాల్గవ సర్గ పర్యంతము గల రామాశ్వమేధకథ పాద్మపురాణానుసారిణి యనియు, ఇరువది యైదవ సర్గములోని కథాభాగము ఆనంద రామాయణము కథ ననుసరించి వ్రాయబడినదనియు, తిరిగి ఇఱువది యాఱవ సర్గ కథయు., ఇఱువది యేడవ సర్గ కథయు పాద్మానుసారిణి యని గ్రహింప వలయును.

ఆశ్చర్య రామాయణే ఉత్తరకాండే పంచవింశస్సర్గ స్సమాప్తః

ఆశ్చర్యరామాయణమున ఉత్తరకాండమున నిఱువదియైదవ సర్గము సమాప్తము.



షడ్వింశస్సర్గః - ఇరువదియాఱవ సర్గ

కథితౌ యౌ సుమతినా వాల్మీకే రాశ్రమే శిశూ,
స్వేన దృష్టౌ చ యౌ బాలా వాత్మసారూప్య సంయుతౌ.
పుత్రౌ స్వీయా వితి జ్ఞాత్వా వాల్మీకిం ప్రతి మంత్రిణమ్,
ప్రేషయిత్వా రథా త్తూర్ణ మాహ్వ యామాస సంపమాదమ్. 1-2

వాల్మీక్యాశ్రమమున సవనాశ్వమును బాలురు పట్టుకొని రని పూర్వము సుమతి యేబాలకులను గూర్చి చెప్పియుండెనో, తనతో సమానాకారము గల యే బాలకులను తాను స్వయముగ గూడఁ జూచెనో, ఆ బాలురు నిరువురును తనపుత్రులే యని శ్రీరామచంద్రమూర్తి తెలిసికొనినను దానిని గూఢముగ నుంచి వాల్మీకి మహర్షిని గూర్చి యొక మంత్రిని బంపి వాల్మీకి మహామునిని రథము మీద తన సభకుఁ బిలిపించెను.

వాల్మీకయే నమస్కృత్య రాఘవః ప్రాహ సాంజలిః,
కౌ శిశూ మమ సారూప్యధారకౌ బలినాం వరౌ,
కిమర్థం తిష్ఠత స్తత్ర ధనుర్విద్యావిశార దౌ.
అమాత్యకథితౌ శ్రుత్వా విస్మయో మమ జాయతే,
యౌ శత్రుఘ్నం హనూమంతం లీలయైవ బబంధతుః.
స్వయం మయాఽధునా దృష్టౌ యయో ర్బలపరాక్రమౌ,
తస్మా చ్ఛంస మునే సర్వం బాలయోశ్చ విచేష్టితమ్. 3-5½

పిదప శ్రీరామచంద్రమూర్తి వాల్మీకి మహర్షికి నమస్కరించి ప్రాంజలియై యిట్లు పలికెను. వాల్మీకి మహామునీ! నాతో సమానమయిన యాకారము గల బలశాలురగు నీ శిష్యులుగా నున్న బాలురిరువురు నెవ్వరు?ఎందులకై నీ యాశ్రమమున ధనుర్విద్యా పారంగతు లగు వార లున్నారు? వారల బలపరాక్రమములను మా మంత్రి చెప్పుట వలన నేను విని యాశ్చర్యము నొందితిని. ఏలనన శత్రుఘ్నుని హనుమంతుని సుగ్రీవునికూడ నవలీలగా వారలు బంధించినారని వినుటవలననే యాశ్చర్య ముదయించెను. మఱియు వారల బలపరాక్రమములను నేను స్వయముగా గూడ జూచితిని. కావున

వారల యొక్క చరిత్రను విన గుతూహలముగా నున్నందున నాకుఁ జెప్పుమని యడిగెను.

ఇత్యుక్తః ప్రాహ వాల్మీకిః ప్రహస న్రాఘవం ప్రతి,
తవాంతర్యామిణో నృణాం కథం జ్ఞానం చ నోభవేత్.
తథా౽పి కథయామ్యత్ర తవ సంతోషహేతవే,
త్వయా యదా వనే త్యక్తా జానకీ వై నిరాగసీ.
తస్యాః పర్ణకుటీ రమ్యా రచితా మునిపుత్రకైః,
తస్యా మసూత పుత్రౌ ద్వౌ మహిజా సా మదాశ్రమే. 6 - 8½

ఇట్లు శ్రీరామచంద్రమూర్తి యడుగగా, వాల్మీకి మందహాసము చేయుచు రామచంద్రునితో నిటులఁ జెప్పెను. శ్రీరామచంద్రా! సర్వాంతర్యామిగా నున్న నీకుఁ దెలియని విషయ ముండదు. అయినను నీకు సంతోషమునకై నేను జెప్పెదను వినుము. గర్భవతియు, విలపించుచున్న సీతను నేను జూచి నాయాశ్రమమునకు దీసికొని వచ్చి యామె కొక పర్ణకుటీరము నేర్పరచితిని. ఆపర్ణశాలలో నామె యుండి కొన్ని దినములకు నీ యిరువురు బాలురను బ్రసవించెను.

తయో రకరవం నామ కుశో లవ ఇతి స్ఫుటమ్,
కాలే నోపనయాదీని సర్వాణి కృతవా నహమ్.
వేదా న్సాంగా నహం తౌ ద్వౌ ధనుర్విద్యా మపాఠయం,
తౌ ద్వౌ సంగీతకుశలౌ కారితౌ చ మయా విభో.
రామాయణం చ నిఖిలం మత్కృతం తా వుభౌ సదా,
నైకత్రావదతాం తౌ ద్వౌ లోకపాలాంతికే౽పి చ 9 - 11

పెద్దవానికి కుశుడనియు రెండవవానికి లవుడనియు నామకరణములను నేనే చేసితిని. ఆయా విధ్యుక్త కాలములలో నుపనయనాది శుభములను గూడ నేనే చేసి షడంగ సహితముగ వేదములను జెప్పి ధనుర్వేదమునుకూడ బూర్ణముగ జెప్పితిని. ఆ బాలకులకు సంగీతము నేర్పించి నాచే రచింపబడిన రామాయణమునుగూడ సంపూర్ణముగా జెప్పితిని. లోకపాలకుల సమీపమునగూడ వారలు రామాయణగానము చేసి వారల వలన సన్మానమును బొందిరి.

అద్భుతం గీతమాధుర్యం తవ రామ! కుమారయోః,
త్రైలోక్యం మోహితం తాభ్యాం రూపగాన వయోగుణైః.
ఏకరామం జగత్సర్వం పూర్వం మునివిలోకితమ్,
త్రిరామ మధునా జాతం సుతాభ్యాం తేఽఖి లేక్షితమ్. 12 - 13½

రామచంద్రా! నీపిల్లల గానమాధుర్యము కడు నద్భుత మయినది. వారలు రామాయణమును గానము చేయుచున్న యెడల ముల్లోకములు మోహితములు గావలసినదే. ఇంతియే కాదు. వారలరూపము చేతను, వారల వయస్సుచేతను, వారల గుణముల చేతను గూడ లోకము మోహితము గాక మానదు.

రామచంద్రా! పూర్వ మీలోకమంతయు నొక రాముడు కలదిగా నుండెడిది. ఇపుడు పుత్త్రు లిరువురితో గూడ త్రిరామ మయ్యెను. (ముగ్గురు రాములు గలది యయ్యెను.)

త్వయా త్రైలోక్య నాథేన గార్హస్థ్య మనుకుర్వతా,
అంగీకార్యౌ సుతౌ రామ విద్యాశీలగుణాన్వితౌ. 14½

త్రిలోకములకు ప్రభువగు నీవు గార్హస్థ్యము ననుసరించి విద్యాశీలురగు గుణాన్వితులగు నీ పుత్త్రులయిన యా యిరువురు బాలురను గ్రహింపుము.

న తౌ స్వాం మాతరం హిత్వా స్థాస్యతో భవదంతికే,
జనన్యాసహితౌ తస్మా దాకార్యౌ భవతా సుతౌ. 15½

రామచంద్రా! ఆ బాలురు తమ తల్లి యగు సీతను విడిచి నీ సమీపమున నుండరు గాన, నీవు తల్లియగు సీతతో గూడ నా బాలురను బిలిపింపుము.

దత్త ఏవ తయేదానీం సేవా సంజీవనాయ తు,
ప్రత్యయ స్సర్వలోకానాం పావనః పతతామపి. 16½

ఆ సీత తిరిగి గూడ నాయాశ్రయమున నీ సైన్యము నశించినపుడు వారలను జీవింపజేయ పవిత్రమయిన ప్రత్యయము సర్వలోకములకుఁ దన పారిశుద్ధ్యము తెలియుటకై చేసియుండెను.

ఇతి వాల్మీకినా రామ స్సర్వజ్ఞోఽ ప్యవబోధితః.
స్తుత్వా నత్వా చ వాల్మీకిం ప్రత్యువాచ స లక్ష్మణమ్. 17½

ఇట్లు వాల్మీకి రామచంద్రమూర్తి సర్వజ్ఞుడైనను లోకానుసారముగా శ్రీరామునకు బోధింపగా, వాల్మీకిని స్తుతించి వందనం బొనర్చి పిదప లక్ష్మణునితో నిటులఁ బలికెను.

గచ్ఛ తాతాధునా సీతా మానేతుం ధర్మచారిణీమ్,
సపుత్రాం రథ మాస్థాయ సుమంత్రసహిత స్సఖే. 18½

లక్ష్మణా! సీతను దీసికొని వచ్చుటకై నీవు వెళ్ళి పుత్ర సహితముగా నామెను రథమున గూర్చుండ బెట్టి తీసికొని రమ్ము. సుమంత్రుని గూడ తీసికొనిపొమ్ము అని చెప్పెను.

ఇత్యుక్తో లక్ష్మణ స్తూర్ణం సుమంత్రేణ చ సంయుతః,
రథ మారుహ్య సీతాయా ఆశ్రమంప్రతి నిర్యయౌ. 19½

ఇట్లు చెప్పుటతోడనే లక్ష్మణుడు వెంటనే సుమంత్రునిచేఁ దీసికొని రాబడిన రథము నెక్కి సీతాదేవి నివసించియున్న యాశ్రమమున కేగెను.

గత్వా సౌమిత్రి రప్యాశు భూమిజాపాదయో స్తతః,
పపాతోత్థాపితో దేవ్యా పశ్చా దాహ చ తం తు సా. 20½

లక్ష్మణుడు వెళ్ళి వెంటనే సీతయొక్క పాదములపైఁ బడగా, సీత లక్ష్మణుని లేవదీసి యిట్లు పలికెను.

కిమర్థ మాగత స్సౌమ్య వనం మునిజనప్రియమ్,
ఆస్తే సకుశలీ దేవః కౌసల్యాశుక్తిమౌక్తికః.
త్యక్తయాఽపి మయా తేన నాసౌ త్యక్తో మనాగపి.
మద్వ త్కిం త్వమపి త్యక్త స్సర్వలోకేషు కీర్తయే. 21 - 22½

లక్ష్మణా! తాపసులు నివసించెడి యీ వనమునకు నీ వెందునకై వచ్చితివి? కౌసల్యాగర్భశుక్తి ముక్తాఫల మగు మీ యన్న క్షేమముగ నున్నాడా? మీయన్న నన్ను విడిచి పెట్టినను నే నాయనను విడిచిపెట్ట నుత్సహింపను. తనకీర్తి భగ్నము కాకుండుటకై నిన్నును విడిచిపెట్టలేదు గదా! అందు వలన నీవు రాలేదు గదా!

ఇత్యేవం బహుధా పృష్ట స్తయా రామానుజస్తు తామ్,
ఉవాచ కుశలీ దేవః కుశలం త్వం తు పృచ్ఛసి.
ఆకారయతి దేవ స్త్వాం నిర్వ్యళీకేన చాత్మనా,
శూన్యా ఏవ దిశ స్సర్వా స్త్వాం వినా జనకాత్మజే.
పశ్య న్రోదితి నాథో నౌ రోదయ న్నితరా నపి,
గజారూఢౌ కుమారౌ చ పురస్కృత్య జనేశ్వరి!
మయానుగమ్యమానాచ గచ్ఛాయోధ్యాం నిజాం పురీమ్,
ఇతి విజ్ఞాపనాం దేవీ శ్రుత్వా సీతా త మాహ సా. 23 - 26½

ఇట్లనేకవిధముల సీత ప్రశ్నింపగా, లక్ష్మణు డిట్లు సీతతోఁ జెప్పెను. మాయన్న యగు శ్రీరామచంద్రమూర్తి కుశలముగానే యున్నాడు. శ్రీరామచంద్రమూర్తి నిష్కల్మష మయిన మనస్సుతో నిన్ను దీసికొని రమ్మని నన్నుఁ బంపెను. జానకీ! నిజముగ నీవు లేకపోవుటవలన శ్రీరామచంద్రమూర్తి దిక్కులన్నియు శూన్యము లయినట్లు తలచుచు నెల్లపుడు తాను దుఃఖించుచు నితరులను దుఃఖింపజేయుచున్నాడు. అందుచే రాజ్ఞి! నీ పుత్త్రులను గజారూఢులనుజేసి వారలను ముందుంచుకొని నాచే ననుసరింపబడుచు నీవు పురమునకు రమ్ము అని యిట్లు లక్ష్మణుడు విన్నవింపగా, విని సీత లక్ష్మణునితో నీ క్రింది విధముగఁ బలికెను.

నాహం కీర్తికరీ రాజ్ఞో హ్యపకీర్తికరీ త్వహమ్,
కిం మయా తస్య సాధ్యం స్యాద్ధర్మ కామార్థశూన్యయా. 27½

లక్ష్మణా! నేను మీ రామునకు గీర్తిని గలుగజేయుదానను గాను. అపకీర్తిని గలుగ జేయుదానను. కావున ధర్మ కామర్థ శూన్యురాల నగు నా వలన మీ రాజునకు సాధింపదగిన పని యేముండును?

లక్ష్మణేమౌ కుమారౌ మే తత్తేజో உంశసముద్భవౌ,
వంశాంకురౌ మహాశూరౌ ధనుర్విద్యావిశారదౌ.
నీత్వా పితుస్సమీపం తు లాలనీయౌ ప్రయత్నతః,
వాచ్యం త్వయా మహాభాగ పూజ్యపాదాభివందనమ్,
తపసా உ உరాధయిష్యామి రామం కామ మిహ స్థితా. 28-30

లక్ష్మణా! యీ బాలు రాయన కుద్భవించిన వారలు గాన వంశమున కంకురమయిన వారలును, మహాశూరులును, ధనుర్విద్యా విశారదులును నగు నీ బాలురను వారల తండ్రి సమీపమునకుఁ దీసికొనిపోయి ప్రయత్నపూర్వకముగా గాపాడదగిన వారలు. లక్ష్మణా! మీ యన్న గారి పాదములకు నా యభివందనమును నీవు మరువక మీ యన్నతో జెప్పుము. నే నిచ్చట నుండి తపస్సుచే శ్రీరామచంద్రుని నారాధించుచుందును.

పుత్రౌ సమాదిశ త్సీతా గచ్ఛతం పితురంతికమ్,
శుశ్రూషణీయ ఏవ స్యాద్ధ్రువద్వ్యాం స్వపద ప్రదః.
ఆజ్ఞప్తావ ప్యనిచ్ఛంతౌ తౌ కుమారౌ కుశీలవౌ,
వాల్మీకివచనా త్తత్ర జగ్మతుశ్చ సలక్ష్మణౌ. 31 - 32

అని యిట్లు సీత లక్ష్మణునితోఁ జెప్పి పిమ్మట కుశలవులతో నిట్లు చెప్పెను. పుత్రులారా! మీరలు మీతండ్రి సమీపమునకు వెళ్ళుడు. తన సర్వస్వము నొసగునట్టి తండ్రియొక్క శుశ్రూష మీరలు చేయవలసిన విధియై యున్నది.

ఇట్లు సీత కుశలవుల నాజ్ఞాపించినను వారలు తల్లిని విడిచి వెళ్ళుట కిచ్ఛగింపని వారలయ్యు వాల్మీకి మహర్షి యాజ్ఞ యయ్యె నని చెప్పుటచే గుర్వాజ్ఞోలంఘనము దోషము కలుగునను భయముచే కుశలవులు తల్లికి వందన మాచరించి తదనుమతిచే లక్ష్మణుని వెంట బయలుదేరిరి.

వాల్మీకే రేవ పాదాబ్జసమీపం తత్సుతౌ గతౌ,
లక్ష్మణో ఽపి నమస్కృత్య భ్రాత్రే సీతా వచో ఽబ్రవీత్.
సీతాసందేశ మాకర్ణ్య రామో మూర్ఛాం గతః క్షణమ్,
సంజ్ఞా మవాప్య సౌమిత్రిం ప్రాహైవం తు శుచాన్వితః. 33 - 34

ఇట్లు కుశలవులు రథారూఢులయి లక్ష్మణుని వెంట వెళ్ళి వాల్మీకి పాద సమీపమునకు వెళ్ళి నమస్కరించి యమ్ముని సమీపముననే యుండిరి. లక్ష్మణుడును శ్రీరామచంద్రునకు నమస్కరించి సీత చెప్పిన మాటల నన్నిటినిఁ జెప్పెను, శ్రీరామచంద్రమూర్తి సీత సందేశమును విని క్షణకాలము మూర్ఛిల్లి తిరిగి స్మృతి నొంది దుఃఖించుచు లక్ష్మణునితో నిటులఁ బలికెను.

గచ్ఛ మిత్ర పునస్తత్ర యత్నేన మహిజాం చ తామ్
శీఘ్ర మానయ భద్రం తే మద్వాక్యాని నివేద్య చ.
పూర్ణే మనోరథస్థానే కిం నాగచ్ఛసి భామిని,
సదోషం మయి పశ్యే స్త్వం స్వాత్మేచ్ఛాయా విలోకనాత్.
యాయా క్రియా కులస్త్రీణాం సా సాపత్యుః ప్రతుష్టయే,
జప స్తపో దానం వ్రతం తీర్థం పూజా దయాదికమ్,
దేవాశ్చ మయి సంతుష్టే తుష్ట మేత దశంశయమ్. 35 - 37 ½

లక్ష్మణా! పరమ మిత్రమా! నీవు తిరిగి యామె సమీపమునకు వెళ్ళి గట్టి ప్రయత్నము చేసి యెవ్విధముగ నైనను జానకి నిచ్చుటకుఁ దీసికొని రమ్ము. నేను చెప్పబోవు వాక్యములను సీతకు జెప్పుము. (ఏమన) జానకీ! తపోవనములను జూడవలయు నని నీవే కదా కోరితివి. నీ కోరికను నేను సఫలము చేసినను నీకు నామీద గోపమేల? ఏల నీ కోరిక పూర్తియయినను రాదలచుట లేదు. నా యందు నేరము బెట్టకుము. నీ కోరిక ప్రకారము జరిగినది. స్త్రీలు లోకములో నేవ్రతములు చేసినను, ఏ తపస్సు చేసినను భర్త ప్రీతికై కదా చేయుదురు. భర్తయగు నేను సంతోషించినచో నీ యాగముగాని, పూజకాని తపస్సుగాని జపముగాని వ్రతముగాని సఫల మగును.

మఱియు నేను సంతోషించినచో దేవతలుగూడ సంతుష్టు లగుదురు. (అని నేను జెప్పితినని నాసందేశమును సీతకు మరల జెప్పి యెవ్విధముగనైనను దీసికొని రమ్మని చెప్పెను).

ఇతి సందేశ మాదాయ సీతాంప్రతి జగత్పతేః,
గంతు కామస్తు సౌమిత్రి ర్నత్వా తంతు వినిర్యయౌ. 38½

పిమ్మట లక్ష్మణుడు శ్రీరామునకు నమస్కరించి రామునియొక్క సందేశమును దీసికొని బయలుదేరి సీత యొద్దకు బయలుదేరెను.

వాల్మీకి శ్శ్రియుతౌ వీక్ష్య రామపుత్రౌ తతో உవదత్,
యువాం ప్రగాయతాం పుత్రౌ రామచారిత్ర మద్భుతమ్.
ఇత్యుక్తౌ రామచరిత్రం గాయతస్తౌ సహోదరౌ,
తద్గానేన జగద్వ్యాప్తం దివి దేవా అపి స్థితాః,
కిన్నరా అపి యద్గానం శ్రుత్వా మూర్ఛాం గతాః క్షణమ్. 39 - 41

వాల్మీకిమహాముని తనయొద్దకువచ్చి నమస్కరించి నిలబడి యున్న కుశలవులను గూర్చి యిట్లు పలికెను. బాలకులారా! మీరలు రామాయణమును శ్రావ్యముగా నిచ్చట నొక పర్యాయము గానము చేయుడని చెప్పగా ఆ సహోదరు లిరువురును రామచరిత్రను గానము చేయమొదలిడిరి. వారి గానము జగత్తంతయు వ్యాపించెను. కిన్నరులు సైతము వారిగానము విని క్షణకాలము మూర్ఛిల్లిరి.

వీణాయా రణితం శ్రుత్వా తాలమానేన శోభితమ్,
నిఖిలా పరిషత్తత్ర సాలభంజీవ చిత్రితా.
తత్ర రామ స్సుతౌ దృష్ట్వా మహాగానవిమోహకౌ,
అదా త్తాభ్యాం సువర్ణస్య లక్షం లక్షం పృథక్పృథక్,
తౌ ద్వౌ దానపరం దృష్ట్వా వాల్మీకిం ప్రాహతు స్తదా. 42-43½

కుశలవులు వీణమీదను రామచరితను గానము చేయుచుండ సభయందున్న వారలు చిత్తరువులోని బొమ్మలవలె నిశ్చేష్టు లయిరి. మహాశ్రావ్య మయిన తమగానముచే సభ నంతను మోహింపజేయు చున్న తనపుత్రులను శ్రీరామచంద్రమూర్తి చూచి యానందపడి వేఱువేఱుగా లక్షసువర్ణనాణెములను వారల కివ్వబూనెను.

ఇట్లు లక్ష బంగారునాణెములను తమ కొసగబూనిన శ్రీరామచంద్రుని జూచి కుశలవులు వాల్మీకి మహామునితో నిట్లు పలికిరి.

ప్రతిగ్రహో బ్రాహ్మణానాం శస్యతే నేతరేషు వై,
ప్రతిగ్రహపరో రాజా నరకాయైవ కల్పతేన,
కథం దాతుం సువర్ణాని వాంఛతి శ్రేయసాంచితః, 44-45

వాల్మీకి మహామునీ! ఈ రాజు మాకు ధనము నిచ్చుట కుద్యమించు చున్నట్లున్నాడు. ప్రతిగ్రహము బ్రాహ్మణులకుఁ జెప్పబడినదేకాని యితరవర్ణములవారికిఁ జెప్పబడియుండ లేదుగదా! ఇట్టి స్థితిలో శ్రేయస్కాము డయిన యీ రాజిట్లు సువర్ణపు నాణెములను మాకిటుల నీయబూనుట యుక్తముగా లేదని పలికిరి.

ఇత్యుక్తవంతౌ తౌ దృష్ట్వా వాల్మీకిః కృపయాఽన్వితః,
జగాద పుత్త్రౌ పితరం జానీథా యువయోరిమమ్. 46

ఇట్లు పలుకుచున్న యా బాలురను జూచి వాల్మీకి మహాముని కృపారసము గలవాడై యిట్లు పలికెను. ఓ బాలులారా! మీకు సువర్ణనాణెముల నిచ్చుట కుద్యమించుచున్న యీతడే మీతండ్రి యని తెలిసికొనుడు.

ఇతి శ్రుత్వా మునే ర్వాక్యం బాలకౌ నృపపాదయోః,
పతితౌ భక్తిసంయుక్తౌ మాతృభక్త్యాతినిర్మలౌ. 47

ఇట్లు వాల్మీకి చెప్పగా, వెంటనే పరమభక్తితో కుశలవులు శ్రీరాముని పాదములకు బ్రణమిల్లిరి.

రామో బాలౌ దృఢం స్వాంగే పరిరభ్య ముదాన్వితః,
సీతాం సస్మార సాధ్వీం తాం జననీం బాలయో ర్ముహుః,
ఏవం ప్రేమవశో రామ స్థ్సితవా న్యజ్ఞమంటపే. 48½

పిదప శ్రీరామచంద్రమూర్తి తన పుత్రులను ఒడిలోఁ గూర్చుండ బెట్టుకొనియు గౌగిలించుకొనియు నానందించుచు వారల తల్లియగు సీతను స్మరించుచు యజ్ఞమండపమున పుత్రప్రేమతో నుండెను.

ఆశ్చర్య రామాయణే ఉత్తరకాండే షడ్వింశ స్సర్గ స్సమాప్తః
ఆశ్చర్య రామాయణమున ఉత్తరకాండమున ఇరువది యాఱవ సర్గము సమాప్తము.



సప్తవింశ స్సర్గః - ఇఱువది యేడవ సర్గ

అథ సౌమిత్రి రాగత్య జానకీం నతవా న్ముహుః,
ప్రేమ గద్గదయా వాచా రామసందేశ మాహ సః. 1

అనంతరము లక్ష్మణుడు వాల్మీక్యాశ్రమమునకు వచ్చి సీతకు నమస్కరించి ప్రేమగద్గదవాక్కుతో శ్రీరాముని సందేశమును చెప్పి తిరిగి యిట్లు చెప్పదొడగెను.

మాతః పతివ్రతే రామ స్త్వా మాకారయతే ముహుః,
పతివ్రతా పతికృతం దోషం నానయతే హృది. 2

తల్లీ! శ్రీరామచంద్రమూర్తి ప్రేమపూర్వకముగా నిన్నాహ్వానించుచున్నాడు. పతివ్రత తనభర్తయందు దోషముండినను దానిని దనమనమున దలపదు.

తస్మా దాగచ్ఛ హి మయా స్థిత్వా స్యందన ఉత్తమే,
ఇత్యాదివచనం శ్రుత్వా జానకీ పతిదేవతా,
మనోరోషం పరిత్యజ్య గంతుకామా పతిం త్వభూత్. 3½

అందువలన శ్రీరాముని దోష మేమయిన కొంచెముండినను దానిని మనమునందుఁ దలపక వెంటనే నాతో గూడ రథమునందు గూర్చుండి పురమునకు రమ్మని లక్ష్మణుడు ప్రార్థింపగా పతియే దైవముగా గల యాజానకి తన మనమునందలి రోషమును విడిచి లక్ష్మణునితో గూడ తన భర్తృసమీపమునకు వెళ్ళదలచెను.

తాపసీ స్సకలా నత్వా మునీంశ్చ నిగమోజ్జ్వలాన్,
రామం స్మరంతీ మనసా రథే స్థిత్వాగమ త్పురీమ్. 4½

పిమ్మట నచ్చటి తాపస స్త్రీలకును మహర్షులకును నమస్కరించి తత్తదాశీస్సులను బొంది శ్రీరామచంద్రులను మనస్సులో స్మరించుచు లక్ష్మణునితో గూడ రథముమీదను గూర్చుండెను.

క్రమేణ నగరీం ప్రాప్తా మహార్హాభరణాన్వితా,
సరయూం సరితం ప్రాప యత్ర రామ స్స్వయం స్థితః. 5½

సర్వాభరణభూషితు రాలయిన యాసీతాదేవి రథము నెక్కి వెళ్ళుచు క్రమముగా నయోధ్యను సమీపించి శ్రీరామచంద్రమూర్తి యజ్ఞము చేయుచున్న సరయూనదీ తీరమునకు వచ్చెను.

రథా దుత్తీర్య లలితా లక్ష్మణేన సమన్వితా,
రామస్య పాదయో ర్లగ్నా పతివ్రతపరాయణా.
ఉత్థాప్య సాంత్వయిత్వాతాం జానకీం ప్రాహ రాఘవః. 6 - 7½

సీత రథమునుండి లక్ష్మణునితో గూడ దిగి శ్రీరామచంద్రుని పాదములపైఁ బడగా శ్రీరామచంద్రమూర్తియు నామెను లేవదీసి యోదార్చి పిదప సీతతో నిట్లు పలికెను.

సాధ్వి త్వయా సహేదానీం కుర్వే యజ్ఞ సమాపనమ్.
గతం న శోచతా త్సాధ్వి త్వామహం వేద్మి సద్వ్రతామ్,
ఇత్యుక్తా జానకీ ప్రాహ ప్రాంజలి శ్శపథం వచః.
రామా దన్య మహం నూనం మనసాఽపి న చింతయే,
భూరేషా సాక్షిభూతా మే భవత్వితి జగాద సా. 8 - 9½

సాధ్వీ! యిక నాలస్యమేల! నీతో గూడ గలసి యీ యజ్ఞమును బరిపూర్తిచేసెదను. సాధ్వీ! గతము గూర్చి నీవు విచారింపకుము. నీవు పరమపవిత్రురాలవని నాకుఁదెలియును అని శ్రీరామచంద్రమూర్తి పలుకగా, సీత చేతులు జోడించి యిట్లు శపథము చేయుచుఁ బలికెను. నేను శ్రీరామునికంటె నితరుని మనమునందుగూడఁ జింతించి యుండలే దనుటకు భూదేవియే నాకు సాక్షి భూతురాలు.

రత్న సింహాసనం సద్య స్సమానీయ స్వయం మహీ,
తతో వివరమార్గేణ సమేత్యావనజాం పునః.
ఉపవేశ్యాసనే దివ్యే వస్త్రభూషాదిభి స్స్వయమ్,
సంపూజ్యాలింగ్య తాం నేతుం యత్నాఽయతత రాఘవః,
మహీం సత్కృత్య సంస్తుత్య ప్రాహైవం వినయాన్వితః. 10 - 12

ఇట్లు సీత శపథ వచనము పలుకుటతోడనే భూదేవి స్వయముగ

నిజరూపముతో రత్నసింహాసమునుగూడ వెంటదీసికొని వచ్చి సీతను రత్నసింహాసనమునందుఁ గూర్చుండ బెట్టుకొని వస్త్రభూషణాదులచే నలంకరింపజేసి పూజించి కౌగలించుకొని యామెను తనతో గూడ దీసికొనిపోవుటకుఁ బ్రయత్నించుచుండగా శ్రీరామచంద్రమూర్తి భూదేవిని గౌరవించుచు వినయముతో నిట్లు పలికెను.

జానకీ తవ కన్యేయం శ్వశ్రూ స్త్వం మేఽధునా త్వహ,
కన్యాదానం కురు ముదా త్వయా పూర్వం కృతం సహి. 13

భూదేవి! యీ జానకి నీ కొమరిత. నీవు నా కత్తవు. నీవు పూర్వము నాకుఁ గన్యాదానము చేసియుండలేదు. ఇప్పుడు నీ చేతితో నీ కొమరితను నాకిచ్చి కన్యాదానమును జేయుమని వేడెను.

ఇతి సంప్రార్థితా దేవీ సింహాసన మనుత్తమమ్,
దత్వా విదేహకన్యాయై స్తుత్వా పృష్ట్వా చ జానకీమ్,
అమంత్ర్య రాఘవం పృథ్వీ క్షణాదంతర్హితాఽభవత్. 14½

ఇట్లు రామచంద్రమూర్తి ప్రార్థింపగా భూదేవి తాను తీసికొనివచ్చిన రత్నసింహాసనమును సీత కొసగి సీతను బహువిధముల గొనియాడి యామె నడిగి పిదప శ్రీ రామచంద్రునిగూడ నడిగి వెంటనే యచ్చటనే యంతర్ధానము నొందెను.

జయశబ్దైః ప్రణేము స్తాం పూజాం చక్రు ర్జనాః పృథక్,
వవర్షు ర్జానకీం రామం దేవసంఘా ముదాన్వితాః. 15½

ఈ చిత్రమును జూచి యచ్చటి జనులందరును జయశబ్దములచే సీతకు నమస్కరించిరి. వేర్వేరుగా జనులు సీతను బహువిధముల బూజించిరి. ఆ సమయమున సంతసముతో దేవతలుగూడ గగనము నుండి సీతపై పుష్పవర్షమును గురిపించిరి.

వాల్మీకిం సా నమస్కృత్య తథాన్యా న్విప్రసత్తమాన్,
కౌసల్యాపదయోః కర్తుం నమనం గతవత్యభూత్. 16½

పిమ్మట సీతాదేవి వాల్మీకి మహామునికిని, యజ్ఞమండపము నందున్న యితర మునులకును నమస్కరించి కౌసల్య మొదలగు వారలకు నమస్కరించుటకు వారల సమీపమునకు వెళ్ళెను.

కౌసల్యా తా మథాయాంతీం వీరసూం జానకీం ప్రియామ్,
ఆశీర్భి రభిసంయుజ్య యయౌ హర్ష మనేకధా.
కైకేయీ పదయో ర్నమ్రాం వీక్ష్య వైదేహపుత్రికామ్,
భర్త్రా సహ చిరంజీవ సపుత్రే త్యాశిషం వ్యథాత్. 18½

పిమ్మట తనకు నమస్కరింప వచ్చుచున్న సీతను జూచి కౌసల్య పరమ సంతోషమును బొందెను. పిమ్మట తనపాదములకు ప్రణమిల్లుచున్న వీరమాత యగు జానకిని కౌసల్య యిట్లాశీర్వదించెను. జానకీ! నీవు భర్తతోడను నీపుత్త్రులతోడను చిరకాలము వర్ధిల్లుము.

సుమిత్రా స్వపదే నమ్రాం వీక్ష్య వైదేహపుత్రికామ్,
ఆశిషం వ్యదధా త్తస్యాః పుత్రపౌత్రప్రదాయినీమ్. 20½

సుమిత్ర తనకు నమస్కరించిన సీతాదేవిని పుత్రపౌత్రాది సంపదలతో చిరకాలము వర్ధిల్లుమని దీవించెను.

సమాగతాం వీక్ష్య పత్నీం రామచంద్రస్య కుంభజః,
సువర్ణ పత్నీం ధిక్కృత్య తా మథా ధ్ధర్మచారిణీమ్. 21½

పిమ్మట నగస్త్యుడు శ్రీరాముల సమీపమున సీతకు ప్రతినిధిగా నుంచబడిన బంగరు సీతను దీసివేసి నిజ సీతను శ్రీరాముని సమీపమున గూర్చుండ బెట్టెను.

రామ స్తదా యజ్ఞమధ్యే శుశుభే సీతయా సహ,
తత స్సీతాయుతో రామః పుత్రాభ్యాం సహితో ముదా.
యజ్ఞం విధాయ సంపూర్ణం సంపూజ్య చ మునీం స్తతః,
స్నానం విధాయావభృథం సరయూ సలిలే శుభే.
రాజేంద్ర సీతయాసాక మాగచ్ఛంతం గృహం ప్రతి,
అనేక నటగంధర్వా గాయంతో యశ ఉజ్జ్వలమ్,
అనుజగ్ము ర్మహీశానం సర్వలోక నమస్కృతమ్. 21-25

శ్రీరామచంద్రమూర్తి యజ్ఞమండప మధ్యమున సీతతో గూడ పుత్రులతో గూడి మహాసంతోషముతో శోభిల్లుచుండెను. శ్రీరామచంద్రమూర్తి యాగమును యథావిధిగఁజేబూర్తిచేసి మునులను బూజించి సరయూనది కేగి యవభృథ స్నానము చేసి తన భార్యాపుత్రులతో దిరిగి గృహమునకు మహోత్సవపూర్వకముగా వచ్చుచుండగా, అనేకులు నటులు నర్తకులు గంధర్వులు మొదలగు వారలు శ్రీరామచంద్రుని యశస్సును గానము చేయుచు సర్వలోక నమస్కృతుడగు శ్రీరామచంద్రు ననుసరించి నడుచుచుండిరి.

ఏవం సీతా మహాదేవ్యా పుత్రాభ్యాం బాంధవై స్సహ,
మునిభి స్స్వగృహం రామః ప్రవిశ్య ముదితోఽభవత్. 26

ఇవ్విధముగా శ్రీరామచంద్రమూర్తి సీతాదేవితోడను తన పుత్రులతోడను బంధువులతోడను మహర్షులతోడను తన గృహమును బ్రవేశించెను.

తదా మహోత్సవ శ్చాసీ దయోధ్యాయాం సమంతతః,
చిరకాలేన వైదేహ్యా దర్శనం యదభూ త్పురే. 27

వారలు గృహప్రవేశము చేయు సమయమున అయోధ్యాపురములో మహోత్సవములును జరిగెను. (ఎందువల్లననగా) చిరకాలమునకు సీతాసందర్శన భాగ్యము తిరిగి తమకు గలుగుటచే మిక్కిలి యానందముతో పురజను లందఱును మహోత్సవముల జేసికొనిరని తెలియదగును.

రామోఽపి సీతయా సార్ధం పుత్రాభ్యాం చ ముదాన్వితః,
సప్తద్వీపవతీం భూమిం పాలయ న్ధర్మతస్థితః.
తస్మిన్కాలే మహానందసంయుతాః కోసల ప్రజాః,
సీతారాఘవయోః పుణ్యాం పిబన్తిస్మ కథాసుధామ్. 28 - 29

శ్రీరామచంద్రమూర్తి భార్యాపుత్రులతో గూడి యానందభరితుడై యుండెను. సప్తద్వీపపరిమితమైన భూమినంతను ధర్మముగాఁ బరిపాలించుచుండెను. ఆ కాలమున కోసల దేశపు ప్రజలును శ్రీరామచంద్రుని కథామృతమును నిత్యము గ్రోలుచు మహానందముతో నుండిరి.

అశ్చర్యరామాయణే ఉత్తరకాండే సప్తవింశస్సర్గ స్సమాప్తః

ఆశ్చర్యరామాయణమున ఉత్తకాండమున ఇఱువదియేడవ సర్గము సమాప్తము.



అష్టావింశస్సర్గః - ఇఱువది యెనిమిదవ సర్గ

శ్రీరామేఽనుజ సంయుతేఽథ సచివైస్సంసేవ్యమానే తథా
జాతు స్వీయసదస్థితే సతి తదా శ్రీ భూరికీర్తి ప్రభోః,
దూతః కశ్చి దుపేత్య సంసద మథో నత్వా చ రామ ప్రభుం
దూతం ప్రేషయతిస్మ మాం తు నికటం తే భూరికీర్తిః ప్రభో. 1

పిమ్మట నొకదినమున శ్రీరామచంద్రమూర్తి సోదరసహితుడై సభాస్థలమున మంత్రులచే సేవింపబడుచుండగా, భూరికీర్తి మహారాజుయొక్క దూత సభాస్థలమునకు వచ్చి సభలో రత్నసింహాసనము మీద గూర్చుండియున్న శ్రీరామచంద్రునకు నమస్కరించి యిట్లు విన్నవించెను. రామచంద్రప్రభూ! భూరికీర్తిమహారాజు నన్ను తమ యొద్దకు దూతనుగాఁ బంపెను.

సైషా రాఘవ పత్రికాఽద్య భవతే సంప్రేషితాఽనేన తాం
పశ్యేతాం శుభపత్రికా మితి వదం స్తస్మై దదౌ తాం తు నః,
ఉద్ఘాట్యాథ రఘూద్వహో విలసితాం శ్రీ కుంకుమాద్యైరలం
దృష్ట్వా తాం శుభపత్రికాం తు ముముదే సంపఠ్యతాం మానసే. 2

రామచంద్రప్రభూ! మా ప్రభువు తమకొక శుభపత్రికను బంపెను. ఈ శుభపత్రికను జూడుడని యా పత్రికను శ్రీరామచంద్రమూర్తి చేతికి వచ్చెను. పిదప శ్రీరామచంద్రమూర్తి పరిమళద్రవ్యములచే శోభిల్లుచున్న యా శుభపత్రికను జూచి తాను మొదట మనస్సులో జదివికొని యానందించెను.

లక్ష్మణస్య కరే రామస్తతో నిక్షిప్య తాం శుభామ్,
సౌమిత్రే త్వం సదస్యానాం శ్రావయే త్యుక్తవా న్ముదా,
లక్ష్మణ స్తాం పపా ఠైవం సర్వేషాం శృణ్వతాం సతామ్. 3½

పిమ్మట శ్రీరామచంద్రమూర్తి లక్ష్మణుని చేతికి శుభపత్రిక నిచ్చి లక్ష్మణా! నీ శుభపత్రికను సభ్యులకందఱకు వినిపింపుమని చెప్పగా లక్ష్మణు డా శుభపత్రిక నందఱును వినునట్లు చదివెను.

శ్రీమాన్ శ్రీ రామచంద్రో జయతు దశముఖాద్యాశరో న్మూలనార్థమ్;
కౌసల్యాయాం తు జాతో దశరథమహిపాద్భుతలే నచ్ఛరణ్యః
తస్యాహం భూరికీర్తి శ్చరణకమలయో ర్గంధ మాఘ్రాతుకామః,
కృత్వా శీర్షం స్వకీయం భ్రమరపద మిదం ప్రార్థయామి ప్రభో! త్వామ్.4½

(ఆ శుభపత్రిలోని విషయ మిట్లుండెను.) రావణుడు మొదలగు దుష్ట రాక్షసులను సంహరించుటకై భూమియందు దశరథమహారాజు వలన కౌసల్యయం దావిర్భవించినవాడును, సాధుశరణ్యుడును, శ్రీమంతుడు నగు రామచంద్ర ప్రభువునకు జయమగుగాక. ఆ రామచంద్రప్రభుని చరణకమలముల యందలి సౌగంధ్యము నాఘ్రాణింప గోరిక కలవాడనై భూరికీర్తి యను నేను నా శిరమును నీ పాదములయందు భృంగస్థానమునుగా (తుమ్మెదనుగా) జేసి చిన్న విషయమును ప్రార్థించుచున్నాను.

పౌత్ర్యౌ రాఘవ తిష్ఠతో మమ విభో!నామ్నా పునశ్చంపికా
జ్యేష్ఠాఽన్యా సుమతి స్తయోఽస్తు భవితా స్వాయంవరస్తూత్సవః,
నైకే రాజసుతా స్సమాగు రధిప! త్వం దారపుత్రాదిభి
స్సాకం బంధుజనై స్సమేహి విఫలం మత్ప్రార్థనాం మా కురు. 5½

ఆ విషయ మేమనగా, చంపిక యని, సుమతి యని, యిర్వురు మనుమరాండ్రు నాకు గలరు. వారలకు స్వయంవరమహోత్సవము జరుగగలదు. ఇప్పటికే యనేకులు రాజపుత్రులు వచ్చియున్నారు. నీవు దారపుత్త్రబంధుమిత్ర పరివారముతో దయచేయుమని కోరుచుంటిని. నా ప్రార్థనను విఫలము చేయకుము. (అని శుభపత్రికలోని విషయమును లక్ష్మణుడు చదివి వినిపించెను.)

ఏవం తచ్ఛుభ పత్రికార్థ మఖిలం సౌమిత్రి రశ్రావయ
చ్ఛృత్వా తే సదసి స్థితాస్తు సకలా స్సంతోష మాపు స్తదా,
తద్భూమీశయశశ్శ్రుతేస్తు బహుధా పూర్వం మహీజాపతి
ర్నిర్గంతుం తదధీశ్వరస్య నగరం వాంఛ న్గురుం ప్రాహ సః. 6½

ఇవ్విధముగ శుభపత్రికార్థమును విన్పింపగా, సభలోని వారలందఱును విని సంతోషించిరి. భూరికీర్తి మహారాజుయొక్క కీర్తినిఁ బూర్వము రామచంద్రమూర్తి వినియుండిన హేతువుచే, భూరికీర్తియొక్క నగరమునకు

బయలుదేరుటకు నిశ్చయించి సభాస్థలమున నున్న వసిష్ఠమహర్షితో నమస్కారపూర్వకముగా నిట్లు పలికెను.

శ్రీభూరికీర్తినగరం ప్రతి గంతుకామ
శ్శ్వ స్తావదేవ గురవర్య దిదృక్షయాఽహమ్,
సర్వై ర్భవానపి మయాసహ నిర్గత స్స్యా
దిత్యర్థితోఽభ్యుపగమం కృతవా న్వసిష్ఠః. 7½

గురువర్యా! రేపటి దినముననే స్వయంవర మహోత్సవమును జూచుటకు భూరికీర్తినగరమునకు నేను దార పుత్త్ర బంధుపరివారముతో బయలుదేరెదను. మీ శిష్యబృందముతో మీరలు గూడ నా వెంట దయచేయవలయునని ప్రార్థింపగా, వసిష్ఠుడు తానుకూడ బయలుదేరుట కంగీకరించెను.

పశ్చా ల్లక్ష్మణ మేవ మాహ మహిజాజానిః పరస్మిన్దినే
నిర్గచ్ఛేయ మహం తదీయనగరం సర్వై స్సమం బంధుభిః,
సైన్యం చోదయతా ద్భవా న్పరిమితం త్వగ్రే జనాయాం త్వరమ్
కల్ప్యంతాం పథి తత్ర తత్ర పట గేహాదీని నస్తై ర్ద్రుతమ్. 8½

అనంతరము శ్రీరామచంద్రమూర్తి లక్ష్మణునితో నిటులఁ బలికెను. లక్ష్మణా! రేపటి దినమున భూరికీర్తి నగరమునకు సమస్తబంధుమిత్త్రాదులతో బయలుదేర నిశ్చయించితిని కావున మనకు గావలసిన పరిమితమైన సైన్యమును నీవు ముందుఁ బ్రేరేపించి పంపుము. కొందఱు మార్గ శోధనమునకై ముందు వెళ్ళుదురుగాక. మనకు మార్గములో నచ్చటచ్చటఁ బటగృహములను (డేరాలను) కూడ నేర్పాటు చేయుము.

కించాధ్వా పరిశోధ్యతాం చ బహుభి ర్గత్వా పురస్తా ద్ద్రుతం
నార్యః పుష్పక మాశ్రితాస్తు సకలా నిర్యాంతు తత్పత్త్రనమ్,
ఇత్యుక్త స్సహజ స్తథేతి నిగద న్సర్వంచ సజ్జం భటైః
భ్రాత్రా ప్రోక్త మకారయ త్పరిచరా న్యాతుం పురోఽచోదయత్. 9½

ఇదియునుంగాక ముందుగ ననేకులు పరిజనులు వెళ్ళి మార్గశోధనమును జేయుదురుగాక, స్త్రీజనము పుష్పకవిమానము మీదను బయలుదేరున ట్లేర్పాటు

గావింపుము. ఇట్లు శ్రీరామచంద్రమూర్తి చెప్పగా అట్లే చేయుదునని లక్ష్మణుడు చెప్పి భటులచే దగిన యేర్పాట్ల నన్నిటిని చేయించెను. కొందఱు పరిజనులను ముందు వెళ్ళునటుల నాజ్ఞాపించెను.

స్నాత్వా ప్రాత రధీశ్వరో రఘుపతి స్తూర్ణం పరస్మి న్దినే
కృత్వా నిత్యవిధిం తతో మహిసుతాముఖ్యా స్త్రియః పుష్పకే,
ఆరోప్యాశుగజోత్తమోపరి సమారుహ్య స్వయం నిర్గత
శ్రీమత్పూర్వదిశాధిపస్య నగరం శ్రీ భూరికీర్తే స్తతః. 10 ½

మఱుదినము ప్రాతఃకాలమున రామచంద్రమూర్తి స్నానసంధ్యాది నిత్యకృత్యముల నన్నిటిని జేసికొని సీత మొదలగు వారలను స్త్రీలను బయనము చేయించి పుష్పకము మీద నెక్కించి పిదప తాను గజారూఢుడై తూర్పుదేశమునకుఁ బయన మయ్యెను.

సమారుహ్య గజస్కంధే రామస్యాగ్రే గురు స్త్వగాత్,
పృష్ఠతో ఽనుజగామాశు గజస్థో లక్ష్మణ స్తథా,
శత్రుఘ్నో భరతశ్చానుజగ్మతు ర్గజవాహనౌ. 11 - 12

వసిష్ఠుడు కూడ నొకగజముమీద నెక్కి శ్రీరామచంద్రమూర్తికి ముందు భాగమున వెళ్ళెను. లక్ష్మణుడు గజము నెక్కి పోవుచుండెను. భరత శత్రుఘ్నులు వెనుక వారి వెంట గజారూఢులయి పోవుచుండిరి.

పశ్చా ద్రాఘవనందనౌ మదగజస్కంధాధిరూఢౌ గతౌ
పౌరా మంత్రిముఖా నృపాశ్చ సుహృదస్స్వస్వార్హయానైర్గతాః,
నానావాద్య నినాదపూర్వ మఖిలా నిర్గత్య రామాదయః
పశ్యంతో ఽధ్వని పత్తనాని చ వనాద్రీన్వయు శ్చాపగాః. 13

పిదప శ్రీ రామచంద్రమూర్తి యొక్క పుత్రులగు కుశలవులు గజారూఢులయి బయలుదేరిరి. పౌరులు మంత్రులు ఇతర సామంతరాజులు మిత్రులు మొదలగు వారలు తమతమకు దగిన వాహనముల మీద నెక్కి వాని వెనువెంట బయలుదేరిరి. ఇవ్విధముగా రామచంద్రమూర్తి మొదలగు

వారలందఱు వాద్యఘోషపురస్సరముగా బయలుదేరి మార్గమధ్యమున ననేకములగు పత్తనములను వనములను నదులను పర్వతములను జూచుచు వెళ్ళుచుండిరి.

క్రమా త్తే వివిధా న్దేశా నతిక్రమ్య పురీం శుభామ్,
భూరికీర్తినృపస్యాఽఽగుర్దినైః కతిపయై స్తతః. 14

వారలు క్రమముగా ననేక దేశములను దాటి కొన్నిదినములకు భూరి కీర్తి మహారాజుయొక్క నగరమును జేరుకొనిరి.

శ్రీరామాగమనం నిశమ్య స నృప శ్చారాననా త్త్వరం
ముక్తాతోరణభూషితాం నిజపురీం తాం కారయిత్వా భటైః,
పూర్వం స్వీయపురాగతై ర్నృపతిభి స్సాకం సుహృద్బంధుభి 15
ర్నానావాద్య పురస్సరం రఘుపతిం ప్రత్యుజ్జగామాదరాత్.

శ్రీరామచంద్రమూర్తి తనపురమునకు వచ్చుచున్నట్లు చారుల వలన విని వెంటనే తన పురమున ముత్యాలతోరణములచే నలంకరింపజేసి పూర్వమే తన పట్టణమునకు వచ్చియున్న రాజులతోడను బంధువులతోడను మిత్రపరివారముతోడను గూడి వాద్యఘోష పురస్సరముగా నాదరముతో శ్రీరామచంద్రమూర్తి కెదురుగా వెళ్లెను.

ఏవం తూత్సవ పూర్వకం నృపవర! శ్రీభూరికీర్తిర్గత
శ్శ్రీరామం సమవేక్ష్య పుత్త్రసచివభ్రాత్రాదిభి స్సంయుతమ్,
నత్వోపాయనజాత మాశు విభవే రామాయణం తద్వా తత 16
స్సంపూజ్యామితవస్త్రభూషణముఖై స్స్వీయాం పురీం నీతవాన్.

ఇవ్విధముగా నుత్సవపూర్వకముగా భూరికీర్తి మహారాజు ఎదురుగా వెళ్ళి పుత్రులతోడను సోదరులతోడను గూడి యున్న శ్రీరామచంద్రునిజూచి వెంటనే నమస్కరించి కానుకలను రామచంద్రప్రభువునకు సమర్పించి వస్త్రభూషణాలంకారములచేఁ బూజించి తనపురమునకుఁ దోడ్కొని పోయెను.

నృత్యంతీషు సురూపయౌవ నలస ద్వారాంగనా స్వగ్రతో
నానావందిజనేషు పూర్వచరితప్రస్తావకారి ష్వలమ్,
నానావాద్యరవేషు సత్సు పురత స్త్వారూఢమాతంగకః
పుర్యాం రాజపథేన రాఘవవిభు ర్యాతిస్మ సర్వై ర్వృతః. 17

రామచంద్రమూర్తిని మహోత్సవపూర్వకముగా భూరికీర్తి మహారాజు తీసికొనిపోవుచున్నపుడు రూపయౌవన వయోవిలాసములచే నొప్పుచున్న వారాంగనలు నృత్యము చేయుచుండిరి. వందిమాగధులు శ్రీరామచంద్రప్రభుని పూర్వచరిత్రలను స్తుతించుచుండిరి. అనేక విధము లయిన వాద్యములు మ్రోగుచుండెను. ఇట్లు మహోత్సవ పూర్వకముగా శ్రీరామచంద్రమూర్తి గజారూఢుడై సకలపరివారముతో పురవీథులవెంట వెళ్ళుచుండెను.

శ్రుత్వా రాఘవ మాగతం నృపపథేనాఽయాంత ముత్కంఠితా
స్సౌధాగ్రా నధిరుహ్య పౌరవనితా ద్రష్టుం త మన్వీక్ష్య తమ్,
నేత్రానందకరస్య రాఘవవిభో స్సందర్శనా త్స్వాః పున
ర్మత్వా ధన్యతమా స్త్వవాపు రధికానందం గతా స్వాత్మసు. 18

రామచంద్రమూర్తి యుత్సవపూర్వకముగా రాజమార్గము వెంట వచ్చుచున్నట్లు విని పురస్త్రీలు శ్రీరామచంద్రుని సందర్శింపఁ గుతూహలముతో మేడల పైభాగముల మీది కెక్కి నేత్రానందకర మయిన దివ్యమంగళ విగ్రహముచే నొప్పుచున్న శ్రీరామచంద్రుని జూచి తమ జన్మలు సఫలమయిన వని తలంచుచు మనస్సులలో నమితానందమును బొందుచుండిరి.

తాంబూలం దదతీ చ కాచన వధూ ర్భర్త్రే రఘూత్తంసకం
శ్రుత్వాఽఽయాంత మరం విసృజ్య మహిజాజానిం దిదృక్షుర్గతా,
త్యక్త్వా కాచన భోజనం గతవతీ ద్రష్టుం త ముత్కంఠితా
కాచి ద్రాఘవ మీక్షితుం తు కబరీహస్తా యయౌ సత్వరమ్. 19

ఒకానొక స్త్రీ శ్రీరామచంద్రమూర్తి వచ్చుచున్నట్లు విని భర్తకు తాంబూల మిచ్చుచున్న యామె యాపనిని విడిచి శ్రీరామచంద్రుని జూడవేడుకతో వెళ్ళెను. ఇంకొక పురస్త్రీ భోజనము చేయుచుండియు శ్రీరాముని రాకను విని భోజనము విడిచి పెట్టి శ్రీరామునిఁ జూడఁబరుగిడెను. ఇంకొక పురస్త్రీ తలదువ్వుకొనుచు ముడియైన వేసికొనక చేతితో కేశపాశమును బట్టుకొనియే శ్రీరామునిఁ జూచుటకు వెళ్ళెను.

నిష్కాస్య స్వపతేః కరం స్వపతినాఽఽశ్లిష్టా చ కాచి ద్గతా
కాచి త్కంచుక మేకతో నిజభుజే ధృత్వా త్వధృత్వాన్యతః,
బాహౌ రాఘవదర్శనాయతు గతా కాచిత్పదే నూపురం
త్వేకస్మి న్ధృతవ త్వరం గతవతీ తం వీక్షితుం రాఘవమ్. 20

మఱియొక స్త్రీ భర్తచే నాలింగితురాలయి యుండి శ్రీరాముని రాకను విని భర్తచేతులను తన శరీరమునుండి తీసివేసి శ్రీరాముని జూచుటకుఁ బరుగిడెను. ఇంకొకతె రవికెను నొకచేతికిఁ దొడుగుకొని రెండవ చేతియందు ధరింపకయే శ్రీరాముని సందర్శింపఁబోయెను. మఱియొక స్త్రీ యొక నూపురమును పాదాభరణమును ధరించి రెండవపాదమున ధరింపకయే శ్రీరాముని జూచుటకుఁ దొందరగా వెళ్ళెను.

త్యక్త్వాఽభ్యంగ మగాచ్చ కాచనవధూ రన్యా వినిక్షిప్య వై
కూపే రజ్జుఘటం విసృజ్యచ ఘటం కూపే యయౌ సత్వరమ్,
కాచి త్పాయయతీ వధూ ర్నిజశిశుం స్తన్యం విసృజ్యార్భకం
ప్రాగా ద్రాఘవదర్శనాయ సహసా సౌధాగ్రభాగం ప్రతి. 21

ఇంకొకతె తలయంటుకొనుచు శ్రీరామచంద్రమూర్తి పురవీథి వెంట వచ్చుచున్నట్లు విని యభ్యంగమును విడిచి శ్రీరాముని జూచుటకుఁ బరుగిడెను. మఱియొకతె నూతిలో త్రాడుతో గూడిన బొక్కెనను వేసి శ్రీరాముని రాక విని నూతిలోనే త్రాడుతో గూడ బొక్కెనను విడిచి తొందరగ శ్రీరాముని సందర్శింపఁ బరుగిడెను. ఇంకొకతె పిల్లవానికి స్తన్యమిచ్చుచు శ్రీరామచంద్రమూర్తి వచ్చుచున్నట్లు విని పిల్లవాని నచ్చటనే పడవేసి శ్రీరాముని జూచుటకై మేడపైకి వెళ్ళెను.

ఏవం తత్ర పురస్త్రియో బహువిధా న్యుత్సృజ్య కార్యాణ్యరమ్
సీతానాయక దర్శనాయ గతవంత్యోఽన్వీక్ష్య రాఘవమ్,
తస్మి న్దివ్యసుమాని భూమితనయాజానౌ వవర్షు స్తతః
ప్రోచుస్తా శ్శతశో మిథస్తు మిళితా శ్చాట్టాలకేషు క్రమాత్. 22

ఇవ్విధముగా నచ్చటకుఁ బురస్త్రీలు బహువిధము లయిన తమ పనులన్నిటిని విడిచి పెట్టి శ్రీరామచంద్రమూర్తిని సందర్శించుటకు శీఘ్రముగ వెళ్ళి శ్రీరామచంద్రమూర్తిని సందర్శించి దివ్యమయిన పుష్పములను పైనుండి

చల్లుచు మేడపైభాగమున స్త్రీలనేకలు నొక్కచోట కూడి పరస్పర మిట్లు చెప్పుకొనుచుండిరి.

ధన్యా సా జననీ రఘూత్తమ మిమం ప్రాసూత యా కించ సా
ధన్యా భూమిసుతా యయా రఘుపతిస్స్వాలింగతో ఒభూదయమ్,
కాశ్చి త్ప్రాహు రిదం వచో వయ మలం దౌర్భాగ్యయుక్తా ధ్రువమ్
యత్సీతాపరిచారికా రఘుపతే స్సేవాపరా నో వయమ్ 23

శ్రీరామచంద్రమూర్తిని గనిన యాకౌసల్య యెంత ధన్యురాలో కదా! ఏ సీత యీ శ్రీరామచంద్రమూర్తిని గౌగిలించుకొను భాగ్యము కలది యయ్యెనో, ఆ యీ సీతకూడ చాల ధన్యురాలని పలికిరి. మఱికొంద రివ్విధముగఁ బలికిరి. మనము దౌర్భాగ్యవంతులము. (ఏలనన) సీతకు బరిచారికలుగా నైనను మనము పుట్టినట్లయిన శ్రీరాముని సేవాభాగ్యమైన మనకు సంభవించెడిది అని పలికెను.

ఏవం తాసు పురాంగనాసు నిగదంతీషు క్రమా ద్రాఘవ
శ్శృణ్వం స్తద్వచనాని దివ్యభవనం తద్రాజసందర్శితమ్,
గత్వా పుత్రకళత్ర మిత్ర సహజామాత్యాదియుక్తో ముదా
తత్రా ఒసీ ద్బహుధా ఒర్చితో నృపవరేణాలం మహావైభవైః. 24

ఇవ్విధముగాఁ బురస్త్రీలు చెప్పుకొను చుండగా, వారల మాటలను వినుచున్న దార పుత్ర భ్రాతృ మిత్ర పరివారముతోగూడ భూరికీర్తి చూపించిన భవనమున బ్రవేశించి భూరికీర్తిచే బహువిధముల మహావైభవముతో శ్రీరాముడు గౌరవింపఁ బడుచుండెను.

హ్యా దన్యదినే సమేత్య నికటం శ్రీభూరికీర్తి ప్రభు
శ్శ్రీరామస్య నతిం విధాయ వినయే నైత ద్వచః ప్రాహ సః,
శ్రీ రామప్రభుచంద్ర! పుత్రసహజామాత్యాదిభి స్సంయుతో
నిర్గచ్ఛ త్వ మి తీరితో రఘుపతి శ్శ్రీరీ చకారార్థ సః. 25

పిదప మఱుదినమున భూరికీర్తి మహారాజు స్వయంవర సభ నేర్పరచి శ్రీరామచంద్రప్రభు సమీపమునకు వచ్చి నమస్కరించి వినయవిధేయతలతో నిట్లు పలికెను.

శ్రీరామచంద్రా! పుత్రభ్రాతృమిత్ర పరివారముతో స్వయంవరసభకు దయచేయుమని ప్రార్థింపగా, శ్రీరామచంద్రమూర్తియు నంగీకరించెను.

పశ్చా ద్రామ విభు స్సుతానుజయుత శ్శ్రీభూరికీర్తే స్సభామ్
ప్రాపా ఽ ఽ యాంత మవేక్ష్య తం సదసి వై తస్మిం స్థితాః పార్థివాః,
ఉత్థాయా ఽ శు నతీస్తు చక్రు రధిపస్తం జ్ఞాపయామాస తాన్
రాజన్యా న్స విడాంగవంగనృపతీ నన్యాంశ్చ దేశాధిపాన్. 26

పిమ్మట శ్రీరామచంద్రమూర్తి పుత్ర, భ్రాతృ, మిత్రాదులతో గూడి భూరికీర్తియొక్క సభాస్థలమునకు వచ్చుచుండగా, సభలో నున్న రాజులందఱు లేచి నమస్కారములను జేయుచుండ భూరికీర్తి మహారాజు శ్రీరామచంద్రమూర్తికి అంగ వంగ కళింగాది దేశాధిపతులు మొదలగు వారలను నెరుక పరచెను.

సర్వే ఽ ట్టాలక సంస్థితాః పురజనా సత్కౌతుకం వై మహత్
పశ్యంతిస్మ నదత్సు మంగళలసద్వాద్యేషు ధూపే ష్వపి
వ్యాప్తే ష్వుత్తమ వందిమాగధముఖే ష్వుచ్చై స్స్తువత్సు క్రమా
దాగాతాం శిబికాస్థితే నృపసుతే సవ్యే సభాయా స్తతః. 27

పురజను లందఱు మేడల పైభాగములయందుండి యా మహోత్సవమును జూచుచుండిరి. ఆ సమయమున మంగళవాద్యములు మ్రోగుచుండెను. పరిమళధూపములు నలుదిశల వ్యాపించుచుండెను. వందిమాగధజనులు స్తుతించుచుండిరి. ఈ సమయమున రాజకన్యకలు మేనాలలో గూర్చుండి స్వయంవర సభ కేతెంచిరి.

దివ్యాలంకృతిరమ్యచేలవిలసంత్యౌ ద్వే కుమార్యౌ నవే
పౌత్ర్యౌ సంసది భూరికీర్తినృపతే శ్శ్రీరత్న మాలాకరే,
ఆగత్యా ఽ త్మకటాక్ష వీక్షణవశాత్తా న్రాజపుత్రాం స్తదా
చాంచల్యాన్వితమానసా న కురుతాం లీలాగతీ సంసది. 28

భూరికీర్తి మహారాజ పౌత్రిక లయిన యారాజకన్యక లిరువురును దివ్య వస్త్రభూషణాదులచే నలంకరింపబడిన వారలయి దివ్యరత్నమాలలను జేతులలో నుంచుకొని సభకు వచ్చి తమ కటాక్షవీక్షణములచే రాజపుత్త్రుల నందఱను చలితమనస్కులనుగా జేసిరి.

దాసీ కాచన సర్వరాజచరిత్రప్రజ్ఞాఽఽఖ్యయో చంపికామ్
యానస్థాం నృపకన్యకా మనుగతా నవ్యాం వధూం ప్రాహ తామ్,
కన్యే రాజసుతే మదీయవచనం శ్రావ్యం త్వయా భూపతిః
పాండ్యోఽయం సరసోహ్యనుత్తమగుణ స్స్వే చ్ఛే న్మతం తం వృణు. 29

రాజులపూర్వచరిత్రలను బాగుగఁ దెలిసిన నందయను నొక వృద్ధదాసి కూడ రాజకన్యక వెంట వచ్చుచు నొకరాజు సమీపమునకు దీసికొని వచ్చి యిట్లు చెప్పెను - రాజకుమారి నామాట వినుము. ఇతడు పాండ్యదేశపు రాజు, సరసుడు, (శృంగారరసప్రియుడని గూఢార్థము.) అనుత్తమగుణుడు, (ఇంతకంటె నుత్తమగుణవంతుడు లేడని యొక విధమున యర్థము మంచిగుణము కాడనివాడని యింకొక యర్థము.) నీ కిష్టమయిన వరింపుమని చెప్పెను.

తద్భావం నృపకన్యకా మతిమతీ విజ్ఞాయ తాం చేటికామ్
గంతుం చోదయతిస్మ తాం తు పురత స్సాప్యన్యభూమీశ్వరమ్,
నీత్వా తాం సమవోచ దేవ మధిపం పశ్యేత మబ్జాననే
భావజ్ఞే నృపతి స్త్వయం వరవధూ సంసేవిత స్తం వృణు. 30

ఆ దాసి భావమును దెలిసికొని యా రాజకన్యక దాసితో ముందుకు నడువుమని ప్రేరేపింపగా, ఆ దాసి మఱియొక రాజు సమీపమునకు రాజకన్యకను దీసికొని వెళ్ళి యిట్లు చెప్పెను. బాలా! యీ రాజు ఎప్పుడును మంచిమంచి స్త్రీలతో సేవింపబడుచుండును. నీకిష్టమైన వరింపుమనియెను.

తద్భావం తు విజానతీ నృపసుతా గంతుం పుర శ్చేటికాం
పశ్చా త్ప్రేరయతిస్మ సాఽపి నృపతిం మాయాపురీశం తతః,
నీత్వా ప్రాహ నృపాత్మజాం ప్రభు రయం బాలే వరిష్ఠ స్తథా
కర్మిష్ఠశ్చ తతోఽస్య పట్టమహిషీ స్యా స్త్వంతు మాఽగ్రే వ్రజ
ప్రోక్తైవం నృపకన్యకా విదితవత్యగ్రే వ్రజేత్యాహ తామ్. 31½

రాజపుత్రిక దాసియొక్క భావమును (అనగా నతడు బహు స్త్రీ లంపటుడను భావమును) దెలిసికొని ముందుకు నడువుమని ప్రేరేపించెను. ఆ దాసియును మాయాపురాధిపతి యొద్దకుఁ దీసికొని వెళ్లి రాజపుత్రికతో

నిటుల జెప్పెను. రాజపుత్త్రీ! యీతడు వరిష్ఠుడు కర్మిష్ఠుడునై యున్నాడు. (పైకి నీ అర్థము స్ఫురించును. బాలేఽ వరిష్ఠః తథా కర్మిష్ఠః అనుచోట్ల పదవిభాగము చేసినచో అవరిష్ఠుడు, అకర్మిష్ఠుడు అని గూఢార్థము స్ఫురించును) ఇతనికిఁ బట్టమహిషివి కమ్ము (అని పైకి స్ఫురించును. మా అనునది దానికి కలిపినచో పట్టమహిషివి కావద్దని గూఢార్థము వచ్చును.

పశ్చా త్త్వా నృపకన్యకాం పరనృపం నీత్వాఽఽహ తాం కన్యకామ్,
యద్ద్వారేఽస్తి దివానిశం నృపసుతే వారాంగనానర్తనమ్,
భూపం తం వృణుతా దిమం నృపసుతే స్యా త్తే మతి శ్చే ద్ధ్రువమ్. 32

ఇట్లు దాసి చెప్పుటతోడనే రాజకుమారి ముందుకు నడువుమని ప్రేరేపింపగా, ఆ దాసి మఱియొక రాజునొద్దకు దీసికొని వెళ్ళి యిట్లు చెప్పెను. రాజకుమారి! యీరాజుయొక్క భవనములో రాత్రింబవళ్ళు వేశ్యలు నృత్యము చేయుచుందురు. నీ కిష్టమైనచో నీ వితనిని వరింపుమని చెప్పెను.

భావజ్ఞా నృపకన్యకాఽగ్రగమనం చేటీం దృశాఽసూచయత్
నందాఽన్యం నృపతిం తతో నృపసుతాం నీతాఽవదత్తాం వచః,
బాలే శౌర్యగుణో ధనుర్ధరవర స్సోఽయం ప్రతీపో నృప
స్స్యాచ్చే దిష్ట మిమం వృణు త్వ మితి సా ప్రోక్తాఽఽహ యానం పుర.33

రాజకన్యక దాసియొక్క భావమును (ఆరాజు వేశ్యాలంపటు డని భావము) దెలిసికొని ముందునకు నడువుమని కంటితో సూచించెను. పిదప నందయను దాసి రాజకన్యకను ప్రతీపుడను రాజునొద్దకుఁదీసికొని వెళ్ళి యిట్లు చెప్పెను. రాజకుమారి! యితడు శౌర్యగుణము గలవాడు. ఇతడు ధనుర్ధరుడు. నీకిష్టమైనచో వరింపుమని చెప్ప దాని భావమును తెలిసికొని (ఇతడు శూరుడు అనగా ఇతడే శూరుడా అని యర్థము. ఇతడు అశూరుడని మఱియొక యర్థము. కాన నతడు శూరుడు కాడని తెలిసి) ముందుకు నడువుమని చెప్పెను.

ఏవం నైకనృపాలకా న్నృపసుతాం నీత్వాపృథ క్తేష్వలం
స్తోత్రవ్యాజవచాం స్యుదీర్య మహిజాసూనోః కుశస్యాఽంతికం,

నీత్వా ప్రాహ నృపాత్మజాం ప్రతి, వచో బాలే కుమార స్త్వయం,
లోకాధీశ రఘూత్తమస్య తనయో, భూమ్యాత్మజాయా వృణు. 33-34

ఇవ్విధముగా అనేక రాజుల యొద్దకు రాజకన్యకను తీసికొని వెళ్ళి వారలను వ్యాజస్తుతిగా (అనగా పైకి స్తోత్రము లోపల నిందగా దాసి వర్ణించి చెప్పి) తుదకు సీతాపుత్రకు కుశుని సమీపమునకుఁ దీసికొని వెళ్ళి యిట్లు చెప్పెను. రాజపుత్రి! ఇతడు సర్వలోకాధిపతి యగు శ్రీరామచంద్రమూర్తికి సీతాదేవి యందు జన్మించినవాడు, కుమారుడు, ఇతనిని వరింపు మనియెను.

చేట్యావేదిత తత్కుమారపద సద్గూఢార్థబోధా ద్ద్రుతమ్
యానా త్సాఽప్యవరుహ్య రాజతనయా ధృత్వా కరే ణోత్తమామ్,
మాలాం రత్నమయీం కుశస్య తు గళే విన్యస్య లజ్జాభరా
క్రాంతా చానమితాననాఽఽత్మసదృశం ప్రాప్యాఽప మోదం హృది. 35

ఆదాసిచే కుమారుడని చెప్పబడుటచే (కుమారుడు) అను పదములోని గూఢార్థమును ((కు) భూమిపై (మారుడు) మన్మథుడు, అనగా దివ్యసుందర విగ్రహుడని యొకయర్థము. (కు)+ భూమియందు (మా)+ రాజ్యలక్ష్మిని (రు) + పొందువాడు-అనగా సార్వభౌముడని మఱియొక గూఢార్థము కలదు.) ఆగూఢార్థమును దెలిసికొని వెంటనే చంపిక మేనాలోనుండి దిగి తన చేతిలోని రత్నమాలను కుశుని కంఠమున నుంచి సిగ్గుచే తలవంచుకొని తనకుఁ దగిన వరుడు దొరెకెనని లోపల సంతోషించుచుండెను.

తదా సర్వవాద్య ప్రఘోషః ప్రవృత్త
మథా వారనార్యో జగు ర్నృత్త పూర్వమ్,
అథాఽకాశ సంస్థా స్సురాః పుష్పవృష్టిం
వవర్షుశ్చ దివ్యాం కుశే చంపికాయామ్. 36

ఆ సమయమున సమస్త వాద్యఘోషములు చెలరేగెను. వేశ్యాంగనలు నృత్యము చేయుచుండిరి. మఱియు గగనమునుండి దేవతలు కుశుని మీదను చంపిక మీదను పుష్పముల వర్షించుచుండిరి.

తదా భూరికీర్తి ర్ముదా చంపికాం తాం
కుశస్యాంకపీఠే ప్రవేశ్యాఽ తిమోదాత్,
నిజం జన్మ సార్థం తదా మన్యమానో
మహీజేశ సమ్రా ట్సుబాంధవ్యమూలాత్. 37

అప్పుడు భూరికీర్తి సంతసముతో తన మనుమరాలగు చంపికను కుశుని ఒడిలో కూర్చుండ బెట్టి సంతసించుచు శ్రీరామచంద్రుని బాంధవ్యము తనకు లభించుటచే తనజన్మమును సార్థకముగా దలంచెను.

ప్రాసాదే మహిజా స్థితా-నృపవధూబృందేన సాకం తదా
పశ్యంతీ కుతుకం గవాక్షవివరై స్సూనుం వృతం కన్యయా,
దృష్ట్వా మోద మవాప భూరియశసః పత్నీ స్నుషాద్యాస్త్రియ
స్తద్దాంపత్య మవేక్ష్య మోద మధికం ప్రాపు స్తదానీం పునః. 38

సీతాదేవి మేడ పైభాగమున రాజస్త్రీలతో గూడ నుండి కిటికీల రంధ్రములనుండి యా స్వయంవరోత్సవమును జూచుచు రాజకన్యక తన కొమరుని వరించిన విషయమును జూచి లోలోపల సంతసించుచుండెను. భూరికీర్తి మహారాజుయొక్క భార్యయు కోడండ్రును వారల దాంపత్యమును జూచి మిక్కిలి సంతసించిరి.

అన్యా కాచన వృద్ధచే ట్యథ మహాయష్టిం కరే కుర్వతీ
యానస్థాం సుమతిం తదాఽనుసరతీ శ్రీచంపికాసోదరీమ్,
నీత్వేశానదిశాస్థితా న్నృపవరాం స్తాం కన్యకాం తక్కథాః
వక్తుం ప్రాక్రమతైవ ఆ ధ్యచరితామూలాగ్రజ్ఞాన త్యథో. 39

పిమ్మట సునంద యను మతియొక దాని చంపికయొక్క చెల్లెలగు సుమతి వెంటనుండి యీశాన్య దిక్కునందున్న రాజులలో నొకని యొద్దకు దీసికొని వెళ్ళి రాజులచరిత్రము బాగు తెలిసిన యావృద్ధదాసి వారలను క్రిందివిధముగ వర్ణింప నారంభించెను.

బాలే మద్వచనం శృణోతు భవతీ సోఽయం త్వవంతీశ్వరో
నామా తూగ్రభుజో హ్యనుత్తమగుణో నానేన కశ్చి త్సమః,
త్వం తావ ద్వరయాఽశు మాఽద్య పురతో గచ్ఛేతి తత్ప్రేరితా
భావజ్ఞా సువాతి స్తచోదయ దరంగం తం పుర శ్చేటికామ్. 40

బాలా! నేను జెప్పు విషయమును వినుము. ఇతడవంతీశ్వరుడు. ఇతడుగ్రబాహుడను పేరుగలవాడు. ఇత డునుత్తము అనగా ఇంతకంటె నుత్తముడు లేడని యొకర్థము. ఉత్తముడు కానివాడని యింకొక యర్థము. నీవితనిని వరింపుము. (ముందు వెళ్ళకుము అని యొక అర్థము. (మా అను పదమును వెనుక కన్వయించినచో ఇతనిని వరింపకుము ముందుకు నడువుము అని యర్థమును స్ఫురించును.) ఇట్లు దాసి చెప్పగా దాని భావమును గుర్తెరిగిన రాజకన్యక ముందు నడువుమని చెప్పెను.

పశ్చాత్సాఽన్య నృపాంతికం నృపసుతాం నీత్వాఽహతాం కన్యకామ్,
బాలేఽయం నృపతి ర్విదర్భమహిప స్త్రీస్కా ముకోఽత్రాఽగతః,
త్వం తావ త్త్యజ పూర్వవ న్నృప మిమం మాఽగ్రే వ్రజేతీరితా,
తద్భావ్యంతు వ్వజానతీ నృపసుతా గంతుం పురోఽచోదయత్. 41

పిదప దాసి రాజకుమారిని మఱియొక రాజునొద్దకుఁ దీసికొని వెళ్ళి యామెతో నిట్లు చెప్పెను. రాజపుత్రీ! ఇతడు విదర్భదేశాధిపతి స్త్రీ కాముడై యిచటకు వచ్చెను. పూర్వము వేవిడువక యితనిని వరింపుము అనిచెప్పగా, (దాని భావముగ స్త్రీ కాముడు అనుటచే స్త్రీలోలుడని స్ఫురించునుగాన) దాని భావమును గ్రహించి ముందుకు నడువుమని ప్రేరేపించెను.

ఏవం నైకనృపాలకాంతిక మథోఽనీత్వా చ తాం చేటికా
తత్తద్రాజచరిత్ర వర్ణనవిధిం కృత్వా తయా ప్రేరితాఽగ్రే,
గంతు మథో రఘూత్తమసుతాభ్యాశు సమానీయ తామ్
ప్రోవాచైత ముదారధీ ర్నృపసుతాం చేటీ సునందాభిధా. 42

ఇవ్విధముగా, అనేక రాజుల యొద్దకు సుమతిని దాసి తీసికొని వెళ్ళి వ్యాజస్తుతి వచనములచే మరలించి లవుని సమీపమునకుఁ దీసికొని వెళ్ళి సునంద రాజకన్యతో నిట్లు చెప్పదొడగెను.

ఏతం పశ్య మహీసుతాజఠరజం శ్రీరామచంద్రాత్మజమ్
శ్రీవాల్మీకిసుశిక్షితం కుశసమం బుద్ధౌ తథా విక్రమే,
స్త్రీ కామం సురసంస్తుతాధికయశ శ్శౌర్యాన్వితం బాలకం
వృత్వైనం కురుతాచ్ఛుభేఽస్య తు గళే చాఽలంక తం మాలయా. 43

రాజపుత్త్రీ! ఇతడు శ్రీరామచంద్రుని వల్ల సీతయందు బుట్టిన వాడును వాల్మీకి మహర్షిచే సమస్త విద్యలయందు ధనుర్వేదమునందును బాగుగ శిక్షింపబడిన వాడును, తెలివియును పరాక్రమమునను కుశునితో సమానుడును, గృహస్థాశ్రమమును గోరుచున్న వాడును దేవతలచే గూడ గీర్తింపబడిన యశశ్శౌర్యములు గల వాడు నయి యున్నాడు. ఇతనిని వరించి యితని కంఠతలమున రత్నమాలిక నుంచు మనియెను.

శ్రుత్వా తద్వచనం స్మితాననయుతా కంఠే తదీయే శుభే
మాలాం రత్నమయీం ముమోచ సుమతి ర్వాద్యా నినేదుస్తదా,
రాజా உ உగత్య లవాంకతలగాం కృత్వాత్మజాతాత్మజాం
మోదం ప్రాప రఘూత్తమశ్చ మహిజాముఖ్యాశ్చ మోదం గతాః. 44

ఆ మాట విని సుమతి మందహాసము చేయుచు లవుని కంఠమున రత్నమాల నుంచెను. ఆ సమయమున సమస్త వాద్యములు మ్రోగింపబడెను. పిదప భూరికీర్తి మహారాజు సుమతి కడకు వచ్చి తన పౌత్రిక యగు సుమతిని లవుని యొడిలో గూర్చుండబెట్టి సంతసించెను. శ్రీరామచంద్రమూర్తియును సీత మొదలగు వారలును పరమానందము నొందిరి.

దృష్ట్వా తాన్నమితాననాన్నృపవరాం శ్ఛ్రీభూరికీర్తిప్రభుః
ప్రాహైవం వినయేన భూమిపతయ స్సర్వే భవతః పునః,
సంవీక్ష్యైవ వివాహమంగళ మథో గచ్ఛంత్వితి ప్రార్థనాం
కృత్వా ప్రాంజలిపూర్వకం మహిపతీం స్సాన్త్వయామాస సః. 45

సభలో నున్న రాజులందఱు తలవంపులు గలవారలై యుండగా, భూరికీర్తి వారలతో వినయ పూర్వకముగా నిట్లు చెప్పెను. రాజ పుత్త్రులారా! మీరలందఱును మా పిల్లల వివాహోత్సవమును గూడ జూచియే వెళ్ళుదురుగాక యని చేతులు జోడించి రాజులను బ్రార్థించెను.

పశ్చాత్తే త్రపయాన్వితా నృపవరా శ్శ్రీరాఘవాగ్రే పునః
యోద్ధుం త్వక్షమతాం గతా గతమదా உమ్లానాననా స్తే తతః,
స్వం స్వం స్థాన మవాపు రాశు మహిజాజానిః పరం తుష్ట హృత్
స్వీయై ర్విశ్రమ గేహ మాపచ తత శ్శ్రీభూరికీర్త్యాదృతః. 46

పిదప రాజపుత్త్రు లందఱు సిగ్గుపడిన వారలయి శ్రీరామునితో కయ్యము పెట్టుకొనుటకు అసమర్థులయి మదముడిగి తలలు వంచుకొని మౌనముతో తమతమ స్థానములకు వెళ్ళిపోయిరి. శ్రీరామచంద్రమూర్తి సంతుష్టాంతరంగుడై స్వజనులతో విడిదిగృహమున కేగెను.

పశ్చా ద్భూరియశో నృపో రఘుపతే రభ్యంతికం త్వాగతో
నత్వా ప్రాహ వచో ముదన్వితమనాః కృత్వాంజలిం రాఘవమ్,
ద్రష్టవ్యం శుభలగ్నమాశు మహిజాజానే భవత్సేవకం
మామంగీకురుతాద్భవానితి వచశ్శ్రుత్వా గురుం ప్రాహ సః. 47

పిమ్మట భూరికీర్తి మహారాజు రామచంద్రుని సమీపమునకు వచ్చి నమస్కరించి చేతులు జోడించి సంతసముతో నిటుల బలికెను. రామచంద్రప్రభూ! యింక నాలస్యమేల? వెంటనే శుభలగ్నము నేర్పఱుపవలయును. నన్ను నీ సేవకునిగా నంగీకరింపుమని చెప్పగా, విని శ్రీరామచంద్రమూర్తి సమీపములో నున్న గురువగు వసిష్ఠునితో నిట్లు పలికెను.

వక్తవ్యం శుభలగ్నం మార్య విభవే కృత్వా కృపాం సద్గురో
ఇత్యుక్తో గురు రప్యవేక్ష్య శుభదం లగ్నం చతుర్థేఽహని,
ప్రాహాఽథో నృపతి ర్వసిష్ఠ మధిపం శ్రీరామచంద్రం తతో
నత్వాఽపృచ్ఛ్య నిజం గృహం పరిజనై శ్శ్రీభూరికీర్తి ర్గతః. 48

గురువర్యా! శుభలగ్నమును ఆలోచించి భూరికీర్తికి చెప్పుము అని వేడగా, వసిష్ఠుడు శుభలగ్నము నాలోచించి నేటికి నాల్గవదినమున ముహూర్త మున్నదని చెప్పగా, భూరికీర్తి మహారాజు వసిష్ఠునకును శ్రీరామచంద్రునకును నమస్కరించి వారల సెలవొంది తన గృహమున కేగెను.

పశ్చా త్సోఽపినృపాలకః పరిజనై స్స్వీయాం పురం సర్వతః
ముక్తాదామవిరాజితాం నవనవాంస ద్రత్నదీపాంచితామ్,
రంభా స్తంభసుశోభితాం పరిమిళత్కర్పూరకాసేచితాం
శీఘ్రం కారయతిస్మ మంటపయుగం వైవాహికం సద్మని. 49

పిదప భూరికీర్తి మహారాజు తన పురజనములచే తన పురము నంతను ముత్యాలతోరణముల చేతను, రంభాస్తంభములచేతను, కర్పూర జలసేచనముల చేతను, రత్నదీపముల చేతను బ్రకాశించుదానినిగాఁ జేసెను. మఱియు తన భవనమున రెండు వివాహమంటపముల నేర్పరచెను.

పశ్చా ద్భూమిసుతా ముహూర్త సమయే స్వీయౌ సుతౌ మంగళే
పీఠే స్వర్ణమయే నివేశ్య ముదితా వాదిత్రపూర్వం తయోః,
తైలాభ్యంగ మరం విధాయ సుతయో రాభూషణై ర్భూషణం
కృత్వా స్వర్ణ పటైశ్చ మంగళలసద్వేషౌ చకారాఽశు తౌ. 50

పిదప సీత ముహూర్తసమయమున తన పుత్త్రులను బంగరుపీఠముల యందు గూర్చుండ బెట్టి సమస్తవాద్యఘోష పూర్వకముగా, వారలకు అభ్యంగమును జేసి వస్త్రాలంకారములతో నలంకరించి వైవాహిక వేషములతో నొప్పుచున్న వారలనుగా జేసెను.

పశ్చా త్తౌ సుకుమారకౌ కుశలవావారోప్య మాతంగయో
ర్నానావాద్యపురస్సరం రఘుపతి స్స్వీయై స్సమ స్తైర్యుతః,
శ్రీమద్రాజపథేన సోత్సవ మరం శ్రీ భూరికీర్తి ప్రభో
స్సౌధం ప్రాప్య తతో ఽవరోప్య చ సుతౌ ప్రావేశయ న్మంటపే. 51

పిదప కుశలవులను గజారూఢులనుగాఁ జేసి నానా వాద్యఘోష పూర్వకముగా, రామచంద్రమూర్తి తన పుత్త్రబంధుమిత్త్రాదులతో గూడి రాజమార్గమున నూరేగింపు మహోత్సవముతో భూరికీర్తి మహారాజు గృహమునకుఁ జేరి యచ్చట గజముల నుండి పుత్త్రులను దింపి వివాహ మంటపమునఁ బ్రవేశపెట్టెను.

పశ్చా త్తౌ పితరౌ ప్రణమ్య చ గురుం తస్యానుమత్యా గురోః
పీఠే స్వస్తికనామ్ని రత్నఖచితే హైమే స్థితౌ తౌ పృథక్,
పశ్చా త్తాపససంయుత్తో గురురపి ప్రాజ్యో వసిష్ఠః పునః
విఘ్నేశం పరిపూజ్య పుణ్యవచనా న్యాహోత్తమై స్తాపసైః 52

పిమ్మట కుశలవులు తల్లిదండ్రులకు నమస్కరించి గురువునకును నమస్కరించి గుర్వాజ్ఞచే పెండ్లిపీటమీదను కుశలవులు గూర్చుండిరి. పిదప

మహర్షులతో గూడ వసిష్ఠమహర్షి విఘ్నేశ్వరపూజ పుణ్యాహవాచనములను జేయించి స్వస్తివాచనములను జెప్పెను.

రక్షాబంధన మారచయ్య చ గురుః పశ్చాత్తయోర్బాలయోః
ఆనాయ్యాథ వధూయుగం తదను తత్పుత్రా విధానేన సః,
శ్రీమన్నవ్య వరద్వయస్య చరణౌ ప్రక్షాళయిత్వా తతః
కన్యాదాన మకారయ త్తదను వై లగ్నాష్టకా న్యాహ సః. 53

పిమ్మట వసిష్ఠుడు కుశలవులకు రక్షాబంధమును గట్టి నూతన వధువులను రప్పించి వారల తండ్రిచే కన్యాదానమును జేయించి లగ్నాష్టకములను గ్రింది విధముగఁ బఠించెను.

శ్రీసీతా రఘునందనశ్చ గిరిజా శంభు స్తథా గీ ర్విధిః
సౌమిత్రీ భరత షడాననమరుత్వంతౌ తథా విఘ్నరాట్,
సర్వే దేవమహర్షయశ్చ సవితా చంద్రో హనూమాం స్తథా
దిక్పాలాశ్చ సదా దిశంతు భవతాం సన్మంగళాని ద్విజాః. 54

సీతారాములు, గౌరీశంకరులు, వాణీహిరణ్యగర్భులు, భరత లక్ష్మణ శత్రుఘ్నులు, కుమారస్వామియు, మహేంద్రుడు, గణేశుడు, దేవతలు, మహర్షులు, సూర్యచంద్రులు, హనుమంతుడు, దిక్పాలురు, బ్రాహ్మణులు- మీకు సన్మంగళములను గలుగజేయుచుందురు గాక, (యని మంగళాష్టకములను బఠించెను)

ఏవం మంగళ మారచయ్య తు తయో స్తత్కన్యయోర్వై మిథః
వీక్షానంతర మాశు మంగళలసత్సౌవర్ణసూత్రం తతః,
తాభ్యాం బంధయతిస్మ మంత్రసహితం తత్కంఠయోర్వై పృథక్
ముక్తారోపణ మప్యభూత్తదుభయో రాశీ ర్ద్విజానా మభూత్. 55

ఇవ్విధముగా కుశలవులకు వసిష్ఠుడు మంగలములను జేసి వధూవరులు పరస్పరము చూచుకొనిన పిదప మాంగళ్యమును నూతన వధువుల కంఠముల యందు వరులచే గట్టించి పిదప ముత్యాల తలంబ్రాలు బ్రహ్మగ్రంథి మొదలగునవి జరిపి. పిదప మహదాశీర్వచనము జరిపెను.

తతో మంగళవాద్యాని ప్రవృత్తాని విశేషతః,
ననృతు ర్వారనార్యశ్చ జగుర్వందిజనా స్తదా. 56

పిదప మంగళవాద్యములు విశేషముగా మ్రోగుచుండెను. వేశ్యాంగనలు నృత్యము చేయుచుండిరి. వందిమాగధులు స్తుతించుచుండిరి.

తత్పాణిగ్రహణోత్సవే రఘుపతి శ్శ్రీభూరికీ ర్తిర్నృపో
సన్మానం మునివిప్రపండిత చయస్యాఽధికృత శ్చక్రతుః,
పశ్చా దుత్సవపూర్వకం వరవధూయుక్తో మహిజాపతి
స్స్వీయైర్బంధుజనై స్సమంతు గతవా న్విశ్రాంతి గేహం పునః. 57

ఆ వివాహ మహోత్సవ సమయమున శ్రీరామచంద్రమూర్తియు భూరికీర్తి మహారాజును మహర్షులకును బ్రాహ్మణులకును కవిపండితులకును మిక్కిలి సన్మానములను జేసిరి. పిదప మహోత్సవముతో నూతన వధూవరులను వెంట బెట్టుకొని రామచంద్రమూర్తి తన బంధు మిత్రాదులతో గూడ విడిదిగృహమునకు వెళ్ళెను.

తతో భూరికీర్తి స్సమాగత్య తూర్ణం
వరౌ రామచంద్రం తదీయాంశ్చ బంధూన్,
మహీజాదినారీ స్తదా వాద్యఘోషై
ర్భిశం భోజనార్థం గృహం నీతవాంశ్చ. 58

పిదప భూరికీర్తి మహారాజు వచ్చి శ్రీరామచంద్రమూర్తిని నూతన వరులను వారి బంధుమిత్రాదులను సీత మొదలగు స్త్రీ వర్గమునంతటిని వాద్యఘోష పూర్వకముగాఁ దనగృహమునకు భోజనమునకై తీసికొని వెళ్ళెను.

తదా కుశ శ్చంపికయా లవోఽపి, తయా సుమత్యా సహ భోజనం తు
చకార రామో నిజబంధుయుక్త, స్తథాఽకరో ద్భుజన మాధ్యగేహే. 59

ఆ భోజన సమయమున శాస్త్రాచారముల ననుసరించి వధూవరులు కలిసి భుజింపవలసిన విధి కావున కుశుడు చంపికతోను, లవుడు సుమతితోడను గూడి భోజనము చేసిరి. శ్రీరామచంద్రమూర్తియు తన బంధుమిత్రాదులతో గూడ భుజించిరి.

ఏవం మహిజా౽పి చ భూరికీర్తే స్స్నుషాభి రత్యాదరతస్తు దృష్ట్వా,
స్వీయాంగనాభి స్సహ భోజనం తు చకార హర్షాన్వితమానసా సా. 60

ఇవ్విధముగానే భూరికీర్తి మహారాజు కోడండ్రచే (వియ్యపురాండ్రచే) గౌరవింపబడుచు సీత మొదలగు వారలు చాల సంతసముతో భుజించిరి.

ఏవం పంచదినాని తత్ర నృపతే శ్శ్రీభూరికీర్తే ర్గృహే
శ్రీ వైవాహిక మంగలోత్సవవిధీ న్సంపూర్య పశ్చా ద్విభుః,
శ్రీరామో నిజబంధుమిత్రసచివైః పౌరై స్తథా సేవకైః
తత్త న్నవ్యవధూవరాదిభిరపి స్వీయం పురం నిర్యయౌ. 61

ఇవ్విధముగా శ్రీరామచంద్రమూర్తి యైదుదినములు భూరికీర్తి మహారాజుయొక్క గృహములో యథావిధిగ వివాహ మహోత్సవములను జరిపి తన బంధుమిత్ర పరివారముతోడను నూత వధూవరుల తోడను సీత మొదలగు స్త్రీ జనముతోడను, తన పురమునకు బయలుదేర నుద్యమించెను.

భూరికీ ర్తి నృపాలశ్చ రామచంద్రప్రభుం తథా,
తదీయబంధు మిత్రాదీ న్యథార్థం తా నపూజయత్.
వస్త్రభూషణసత్కారై స్తదా బహువిధై ర్భృశమ్,
తత్స్నుషాభి ర్మహీజాద్యా స్తథా సన్మానితా భృశమ్. 62 - 63

భూరికీర్తి మహారాజు రామచంద్ర మహారాజును వారి బంధు మిత్రాదులను యథార్థముగఁ బూజించి బహువిధములగు వస్త్రభూషణాదులచే సత్కరించెను. ఇటులనే భూరికీర్తి మహారాజు యొక్క కోడండ్రు సీత మొదలగు వారలను నానావిధ వస్త్రాభరణాదులచే సన్మానించిరి.

పారిబర్హం దదౌ పశ్చాద్వరయో ర్నృపతి ర్బహు,
రథానాం నియుతం రాజా గజానాం నియుతం తథా,
అశ్వాంశ్చ పంచనియుతాన్ శిబికాయుత మప్యథో.
వస్త్రభూషణదాసీశ్చ సేవకాంశ్చ నృపాలకః,
అసంఖ్యేయా న్దదౌ భూరికీర్తిః ప్రత్యేకత స్తయోః. 64 - 65½

మఱియు భూరికీర్తి మహారాజు నూతనవరులకు బహువిధములయిన పారిబర్హములను (కానుకలను) సమర్పించెను. (అవి యేవన) లక్షరథములను, లక్ష యేనుగులను, అయిదు లక్షల గుఱ్ఱములను, పదివేల మేనాలను, అసంఖ్యేయములగు దాసదాసీ వస్త్రభూషణాదులను బ్రత్యేకముగా నిచ్చెను.

భూరికీర్తి నృపే ణైవం రామచంద్రస్తు మానితః,
సపత్నీ కాత్మజాతాభ్యాం భ్రాతృబంధుజనై స్తతః,
భూజాతాద్యంగనాభిశ్చ సాకేతంప్రతి నిర్యయౌ. 66 - 67

భూరికీర్తి మహారాజుచే నివ్విధముగా సత్కరింపబడి శ్రీరామచంద్రమూర్తి నూతన వధూవరులతోడను భ్రాతృమిత్ర బంధుపరివారముతోడను సీత మొదలగు స్త్రీజనముతోడను సాకేత పురమునకు బయలుదేరెను.

రామచంద్రం సమాయాతం శ్రుత్వా పౌరజనాస్తతః,
అలంచక్రుః పురీం సర్వాం ముక్తాదామధ్వజాదిభిః. 68

శ్రీరామచంద్రమూర్తి యయోధ్యకు నూతన వధూవరులతో వచ్చుచున్నట్లు పౌరులు విని పురమునంతను రత్నదీపములచేతను, ముత్యాలతోరణముల చేతను విచిత్ర ధ్వజ పతాకాదులచేతను నలంకరించిరి.

రామచంద్రో వరవధూబంధుమిత్రాదిభి స్సమమ్,
ప్రవివేశ పురీం రమ్యాం నానాలంకారశోభితాం
ఏవం ప్రవిశ్య నగరే క్రమా దుత్సవపూర్వకమ్.
నిజే వివేశ భవనే మంగళాచార పూర్వకమ్. 69 - 70

పిదప శ్రీరామచంద్రమూర్తి నూతన వధూవరులతోడను, బంధుమిత్ర పరివారముతోడను సర్వలంకారశోభితమగు తన యయోధ్యాపురమునుఁ బ్రవేశించెను. ఇట్లు ప్రవేశించి క్రమముగా మంగళ వాద్య పూర్వకముగా మంగళాచారపూర్వకముగాఁ దన భవనమున ప్రవేశించెను.

ఏవం ప్రవిశ్య భవనే లక్ష్మీపూజాదికాః క్రియాః,
పుత్రాభ్యాం చ స్నుషాభ్యాం చ కారయామాస రాఘవః. 71

ఇట్లు ప్రవేశించి లక్ష్మీపూజ మొదలగు వానిని శ్రీరామచంద్రమూర్తి తన నూతన వధూవరులతోఁ జేయించెను.

భోజయిత్వా చ భోజ్యైస్తు బంధుమిత్రాదికా న్నృనః,
వస్త్రభూషణ తాంబూలై ర్మానయామాస రాఘవః. 72

పిదప శ్రీరామచంద్రమూర్తి సకల బంధుమిత్ర పరివారమునకు సకల భోజ్య పదార్థములతో విందులు చేసి వారల నందఱను వస్త్రాభరణాదులచే సన్మానించెను.

ఏవం రామనృపాలకో మహీసుతాపుత్ర స్నుషాద్యన్వితః
నానాభోగసుఖానుభూతి సహిత స్సాకేతపుర్యాం స్థితః,
రాజ్యం నైకసహస్రవత్సరమితం ధర్మాన్వితం పాలయన్
సర్వా న్కోసల దేశసంస్థితజనా న్సంతోషయమాస సః. 73

ఇవ్విధముగా శ్రీరామచంద్రమూర్తి దార పుత్త్రాదులతోడను, కోడండ్రతోడను బంధు మిత్రాదులతోడను గూడి నానా భోగములను నానాసౌఖ్యముల ననుభవించుచు ననేకవేల సంవత్సరముల కాల మయోధ్యలో నుండి ధర్మముగ రాజ్యపాలనము చేయుచు గోసల దేశపు ప్రజలను సంతోష పెట్టుచుండెను.

ఇత్యాశ్చర్య రామాయణే ఉత్తరకాండే
అష్టా వింశతి స్సర్గ స్సమాప్తః
ఆశ్చర్యరామాయణమున ఉత్తరకాండమున
ఇఱువదియెనిమిదవ సర్గము సమాప్తము

ఫలశ్రుతిః

సీతారామచరిత్రవర్ణనకృతౌ కోవా సమర్థో భవేత్
వాల్మీకిం తు వినా తదీయ చరితం కించి న్మయా వర్ణితమ్,
నానాశ్చర్యకథావిశేషసహితాం శ్రీసప్తకాండాన్వితామ్
యే శ్రుణ్వంతి చ మత్కృతిం భువి జనా స్తే యాంతి నిత్యం సుఖమ్. 74

సీతారాముల చరిత్రను సంపూర్ణముగా వర్ణించుటకు వాల్మీకి దప్ప నితరుడెవ్వడు సమర్థుడుండును? అయినను నాశక్త్యనుసారము కొంచెముగా రామచరిత్రను వర్ణించితిని. అనే కాశ్చర్య కథావిశేషములతో పఠించెదరో. యెవ్వరు వినియెదరో, వారలైహికసుఖముల నన్నిటి ననుభవించుటయే కాక శాశ్వత సౌఖ్య రూపమగు పరమ పురుషార్థమునుగూడ బొందగలరు.

సీతాత్మజోత్పత్తి వివాహకాండం
శ్రుణ్వంతి యే భక్తజనాస్తు భక్త్యా
స్త్రీపుత్రపౌత్రై స్సహితా స్సదా తే
మోదం గతా స్సర్వసుఖాన్వితా స్స్యుః. 75

కుశలవుల జననము వివాహము మొదలగు వానితో నొప్పుచున్న యీ యుత్తరకాండము నెవ్వరు పఠించెదరో, వారలు స్త్రీపుత్రపౌత్రాదులతో విరాజిల్లుచు సంతుష్టాంతరంగులై సకల సౌఖ్యముల ననుభవించెదరు.

ధర్మార్థీ భువి చే చ్ఛృణోతి చరితం త్వేత త్పవిత్రం మహత్
ధర్మం ప్రాప్స్యతి చా ఽధనోధన మలం ప్రాప్నోతి తత్కాముకః,
కామార్థీ యది కామనాం తు లభతే మోక్షార్థ్యరం మోక్షభాక్
స్త్రీకామ స్స్త్రియ మాప్నుతే సుతఫలం ప్రాప్నోతి తత్కాముకః. 76

పవిత్రమయిన గొప్పదియగు యీ రామాయణమును ధర్మార్థియై శ్రవణము చేసిన వానికి ధర్మసిద్ధయును, ధనార్తియై శ్రవణము చేసిన వానికి ధనప్రాప్తియు, కామార్థియై శ్రవణము చేసిన వానికి కామనాసిద్ధియును, మోక్షార్థియై శ్రవణము చేసినవానికి మోక్షఫలమును, స్త్రీకాముడై శ్రణముచేసిన వానికి స్త్రీ ప్రాప్తియును సంతానకాముడై శ్రవణముచేసిన వానికి సత్సంతానఫలమును గలుగు ననుటకు సంశయము లేదు.

భర్తృకామా కుమా రీమాం కథాం చే చ్ఛృణుతే ద్రుతమ్,
మనోహరం పతిం నూనం ప్రాప్నుయా న్నాత్ర సంశయః. 77

భర్తను గోరి యీ రామాయణమును శ్రవణము చేసిన మనోహరు డయిన భర్త లభించు ననుటకు గూడ సంశయము లేదు.

యేఽర్చయంతి రఘూత్తంసం యే పఠంతి చ తత్కథామ్,
యే తత్కృతిసహాయాశ్చ యే శ్రుణ్వంతి చ తత్కథామ్.
ఇహలోకే సుఖం భుక్త్వా చాంతే యాస్యంతి సద్గతిమ్,
ఆశ్చర్య రామచరితం యే శ్రుణ్వంతి పఠంతి చ,
సర్వా న్కామా న్ప్రాప్నువంతి దుర్లభా నపి తే జనాః. 78 - 79½

ఎవ్వరు రామచంద్రమూర్తిని భక్తితోఁ బూజించెదరో, ఎవ్వరు రామచరిత్రను బఠించెదరో, ఎవ్వరు రామచరిత్రమునకు ముద్రణాది సహాయమును జేసెదరో ఎవ్వరు సత్కృతి పోషకులుగా నుందురో, ఎవ్వరు తత్కథను వినియెదరో, వార లైహికములగు సర్వసౌఖ్యముల ననుభవించి పరమునందు వైకుంఠమును బొందగలరు. ఈ యాశ్చర్యరామాయణమును సంపూర్ణముగా శ్రవణము చేసిన వారలును, ఇతర దుర్లభము లయిన సర్వకామములను బొందగలరు.

గద్య

ఇతి శ్రీరామచంద్ర చరణకమలసేవాతత్పరేణ రామాయణ

కేసరీత్యాది బిరుదాంకితేన విశ్వామిత్రగోత్రోద్భవేన

లక్కావఝ్ఝులవంశముక్తాఫలేన సుబ్బమాంబా

జానే స్సుబ్రహ్మణ్య సిద్ధాంతిన స్తనూజేన

వేంకట కృష్ణశాస్త్రిణా విరచితే

ఆశ్చర్య రామాయణే

ఉత్తరకాండ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణం సంపూర్ణం.

శ్రీరామార్పణమస్తు.

....

గద్య

శ్రీరామచంద్ర చరణకమల సేవాతత్పరుడును, రామాయణ
కేసరీత్యాది బిరుదాంకితుడును, విశ్వామిత్ర గోత్రోద్భవుడును,

లక్కావఝ్ఝుల వంశ ముక్తాఫల భూతుడను, సుబ్బమాంబా
సుబ్రహ్మణ్య సిద్ధాంతుల పుత్త్రుడు నగు

వేంకటకృష్ణశాస్త్రిచే రచింపబడిన

ఆశ్చర్య రామాయణమునందు

ఉత్తరకాండము సమాప్తము.

ఆశ్చర్య రామాయణము సమాప్తము

శ్రీభద్రాచల రామార్పణమగు గాక.



క్షమాపణం

యదక్షరపదభ్రష్టం మాత్రాహీనం తు యద్భవేత్,
తత్సర్వం క్షమ్యతాం దేవ రామచంద్ర నమోఽస్తు తే.

ఓ రామచంద్రా! అక్షరముల పొరబాటు మొదలగు నాదు దోషము లెవ్వి యిందు సంభవించినను వానిని క్షమింప వేడెదను.


మంగళం

మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాత్మనే,
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళమ్.

కోసలదేశ ప్రభువును మహనీయ గుణగరిష్ఠుడును దశరథచక్రవర్తి పుత్త్రుడును, సార్వభౌముడు నగు శ్రీరామచంద్రమూర్తికి శుభమగు గాక!

ఋతువ స్సాగరా ద్వీపా వేదా లోకా దిశశ్చ తే,
మంగళాని మహాబాహో దిశంతు శుభమంగళమ్.

రామచంద్రా! ఋతువులు సముద్రములు ద్వీపములు లోకములు దిక్కులు మొదలగు నవన్నియు నీకు శుభమంగళములను గలుగ జేయు గాక!



ఆశీః

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః,
గోబ్రాహ్మణేభ్య శ్శుభ మస్తు నిత్యం
లోకా స్సమస్తా స్సుఖినో భవంతు

సకల ప్రజలకు శుభము గలుగు గాక.
రాజులు ధర్మముగ భూమిని పరిపాలించెదరుగాక.
గో బ్రాహ్మణులకు శుభము గలుగుగాక.
సమస్త లోకములు సుఖవంతములయి యుండు గాక.

నమస్కృతిః

రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే
రఘునాథాయ నా థాయ సీతాయాః పతయే నమః.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

దశరథునిచే రామా యని పిలువబడువాడును,
కౌసల్యచే రామభద్రా యని పిలువబడువాడును,
ప్రజలచే రామచంద్రా యని పిలువబడువాడును. బ్రహ్మర్షులచే వేధ యని పిలువబడువాడును.
మంత్రులచే రఘునాథా యని పిలువబడువాడును,
జనకమహారాజుచే సీతాపతి యని పిలువబడువాడు నగు శ్రీరామచంద్రునకు నమస్కారము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ



T.T.D. Religious Publications Series No. 683
Price : Rs. 30-00



శ్రీ లక్కావఝ్ఝుల
వేంకట కృష్ణశాస్త్రి
(1887 - 1963)

"జయంతి తే సుకృతినో..........."

కవి పండిత కుటుంబంలో జన్మించి తన సాధన, దీక్షతో సామాజిక శ్రేయస్సు కొరకు కావ్యాన్ని రచించి కీర్తిని గడించిన శ్రీ లక్కావఝ్ఝుల వేంకట కృష్ణశాస్త్రిగారు ధన్యులు. వీరు చిన్నతనంలోనే పంచ కావ్యాలు, చంపువులు, వేదం, తర్కం, వాస్తు, జ్యోతిషశాస్త్రాలను అధ్యయనంచేసి గురువుల ఆశీస్సులను పొందినారు. భారతదేశమంతటా తీర్థయాత్రలు గావించి జనజీవన నాడిని గ్రహించినారు. సంస్కృత భాషావ్యాప్తికి, వేద పరిరక్షణకొరకు తన శక్తిమేరకు ప్రయత్నాలు గావించి సఫలీకృతులైనారు. 'రామాయణ కేసరి', 'రామాయణ తీర్థ' అనే బిరుదులతో ఖ్యాతి గడించారు. కేవలం సంస్కృతంలో కావ్యాన్ని రచించిన, సామాన్యజనానికి అందుబాటులో ఉండదని గ్రహించి, చక్కటి తెలుగు వచనంలో కూడ విషయాలను సమగ్రంగా వివరించారు.

రామాయణ కథకు మూల రచయిత మహర్షి వాల్మీకియే. శ్రీ శాస్త్రిగారు సుమారు నలభైరామాయణాలను అధ్యయనంచేసి, వీటన్నిటిసారాన్ని ఈ 'ఆశ్చర్య రామాయణము' గా పొందుపరిచారు. ధర్మసూక్ష్మాలను పాఠకులకు బోధించారు. తిరుమల తిరుపతి దేవస్థానము ఈ కావ్యాన్ని ధార్మిక ప్రచురణగా స్వీకరించి ప్రస్తుతం ఏడు కాండలను మొత్తం తొమ్మిది సంపుటాలుగా ప్రచురిస్తున్నది. రామాయణ జిజ్ఞాసువులు కవులు, పండితులు, విద్వజ్జనులు సహృదయతతో ఆదరిస్తారని ఆకాంక్ష.

Published by Sri A.P.V.N. Sharma, I.A.S., Executive Officer,
Tirumala Tirupati Devasthanams , Tirupati and Printed
at Nageswara Binding Works, Kovvur, on behalf of T.T.D.